# సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్, మరియు కస్టమ్స్

## **న్యూఢిల్లీ**

# జీఎస్టీపై తరచుగా అడిగే ప్రశ్నల జాబితా (ఎఫ్ఏక్యూ)

2వ ఎడిషన్: 31, మార్చి 2017

(అప్ డేట్ చేసిన తేదీ: 1, జనవరి, 2018)

# ముందుమాట

*వస్తు, సేవల పన్నుల (GST)పై ఎక్సైజ్, కస్టమ్స్ కేంద్రీయ మండలి (CBEC) నేతృత్వంలో, కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదక ద్రవ్యాల జాతీయ అకాడమీ (NACIN)రూపొందించిన తరచూ అడిగే ప్రశ్న (ఎఫ్ఏక్యూ)లకు అద్భుతమైన స్పందన వచ్చింది. 2016 జూన్ నాటి జీ.ఎస్.టీ నమూనా చట్టం ఆధారంగా రూపొందించిన "సందేహాలు-సమాధానాలు" మొదటి ముద్రణను తొలిసారి* ***2016,*** *సెప్టెంబరు 21న గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు విడుదల చేశారు. అప్పటి నుంచి జీ.ఎస్.టీ – తరచూ అడిగే ప్రశ్నలను దేశవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు వివిధ ప్రాంతీయ భాషల్లోకి అనువాదం చేశాము.*

*2017 మార్చి 31న సవరించిన 'తరచూ అడిగే ప్రశ్నలు' రెండో ముద్రణ విడుదలైంది. 2017 జూలై 1న దీనిని మరోసారి సవరించాము. మలి సవరణ జరిగిన తర్వాత నుంచి, ముఖ్యంగా జీ.ఎస్.టీ మండలి చివరి సమావేశాల తర్వాత కీలకమైన అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. రెండో ముద్రణను 2018 జనవరి 1న మరోసారి సవరించాము, ఇందులో 24 విభాగాలు, 558 ప్రశ్నలు ఉన్నాయి. పన్ను వసూళ్ల అధికారులు, వ్యాపార వర్గాలు, సాధారణ ప్రజానీకానికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకూ, సరైన అవగాహనను కలిగించేందుకూ ఈ 'తరచూ అడిగే ప్రశ్నలు' ఉపయోగపడతాయని నేను నమ్ముతున్నాను. ఈ రంగంలోని ఆసక్తిదారులందరికీ సమాచారాన్ని అందించేందుకు ఇలాంటి ప్రచురణలు మరిన్ని వెలుగు చూడాల్సి ఉంది. నాసిన్ డైరెక్టర్ జనరల్ కీ, ఆమె బృందానికీ నా అభినందనలు.*

*- వనజా ఎన్.శార్మా*

**ఛైర్మన్, సీబీఈసీ**

# విషయ సూచిక

**1.** వస్తు ,సేవల పన్ను స్థూల పరిశీలన...... ................................................8

2 పన్ను విధింపు మరియు మినహాయింపు...................................... .40

**3.** రిజిస్ట్రేషన్....................................................................................57

**4.** సరఫరా అర్థం మరియు పరిధి........................................................ 90

**5.** సరఫరా సమయం..........................................................................104

**6.** జీఎస్‌టీ కింద విలువ లెక్కింపు.................................................... 118

**7.** జీఎస్టీ పన్ను చెల్లింపు..............................................................127

**8.** ఎలక్ట్రానిక్ కామర్స్........ ..........................................................................145

9. జాబ్ వర్క్......... ................................................................................154

10. ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్..............................................................164

**11.** జీఎస్‌టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ భావన................................183

**12.** రిటర్న్స్ సమర్పించే విధానం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను సరిపోల్చడం....192

**13.** అసెస్‌మెంట్ మరియు ఆడిట్......... ............................................212

**14.** పన్ను వాపసు ........................................................................ 226

**15.** అభ్యర్థనలు – వసూళ్లు..............................................................252

16. జీఎస్టీలో పునర్విచారణలు, సమీక్ష – సవరణ.................................. 267

17. ముందస్తు ఆదేశం........................................................................ 280

**18.** సెటిల్ మెంట్ కమిషన్ (తొలగించినది)

**19.** తనిఖీ, శోధన, స్వాధీనం, నిర్బంధం.............................................. 295

**20.** నేరాలు, జరిమానాలు, విచారణ, నివృత్తి...................................... 329

**21.** ఐజీఎస్టీ చట్టం - స్థూల పరిశీలన................................................. 353

22. వస్తుసేవల సరఫరా ప్రదేశం....................................................... 363

23. జీఎస్టీ పోర్టల్‌లో ప్రాథమిక వ్యాపార ప్రక్రియ.................................. 379

24. మధ్యంతర నిబంధనలు.............................................................. 411

***రూపొందించినవారు:*** *శ్రీ దీపక్ మాతా, అసిస్టెంట్ డైరెక్టర్, ఎన్ఏసిఐఎన్, ముంబయి; శ్రీ సంజీవ్ నాయర్, ఎగ్జామినర్, సీఈఎస్టీఏటీ, ముంబయి. పర్యవేక్షణ: శ్రీ సమీర్ బజాజ్, అడిషనల్ డైరెక్టర్ జనరల్, ఎన్ఏసిఐఎన్, ముంబయి.*

***తొలి ప్రతి సమీక్షకులు:*** *శ్రీ పి.కె.మొహంతీ, సలహాదారు, సీబీఈసీ (1వ చాప్టర్); శ్రీ విశాల్ ప్రతాప్ సింగ్, డీసీ (జీఎస్టీ), జీఎస్టీ పాలసీ విభాగం, సీబీఈసీ (2వ చాప్టర్);డాక్టర్ పి.డి. వాఘేలా, సీసీటీ, గుజరాత్ (3, 7 చాప్టర్లు); శ్రీ డి.పి.నాగేంద్ర కుమార్, పీఆర్, ఏడీజీ, డీజీసీఈఐ, బెంగళూరు (4 నుంచి 6 చాప్టర్లు); శ్రీ ఉపేందర్ గుప్తా, కమిషనర్, జీఎస్టీ, సీబీఈసీ (8 నుంచి 11 చాప్టర్లు); శ్రీ రిత్విక్ పాండే, సీసీటీ, కర్ణాటక (12వ చాప్టర్); శ్రీ అరుణ్ కుమార్ మిశ్రా, జాయింట్ సెక్రటరీ, సీటీడీ, బీహార్ (13వ చాప్టర్); శ్రీ  ఖాలిద్ అన్వర్, సీనియర్ జేసీటీ, పశ్చిమ బెంగాల్ (14, 24 చాప్టర్లు); శ్రీ అజయ్ జైన్, పీఆర్, కస్టమ్స్ కమిషనర్, అహ్మదాబాద్ (15వ చాప్టర్); శ్రీ బంకీ బేహారీ అగర్వాల్, కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్, శ్రీ శశాంక్ ప్రియ, ఏడీజీ, డీజీ, జీఎస్టీ, సీబీఈసీ (17 నుంచి 20 చాప్టర్లు), శ్రీ జి.డి.లోహానీ, సీసీఈ, ఫరీదాబాద్ (21, 22 చాప్టర్లు); శ్రీ ప్రకాష్ కుమార్, సీఈవో, జీఎస్టీఎన్ (23వ చాప్టర్).*

***చేర్చిన కొత్త ప్రశ్నల సమీక్ష:*** *జీఎస్టీ పాలసీ విభాగం, సీబీఈసీ*

***తరచూ అడిగే ప్రశ్నలపై మీ అభిప్రాయాలనూ,***

***సలహాలనూ*** dg.nacen-cbec@nic.in *కు పంపగలరు.*

***సూచన:*** *జీఎస్టీపై రూపొందించిన ఈ 'తరచూ అడిగే ప్రశ్న (ఎఫ్ఏక్యూ)'లను ఎన్ఏసీఐన్ క్రోడీకరించింది. సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీ, ఐజీఎస్టీ చట్టాల ఆధారంగా రూపొందించిన ఈ ఎఫ్ఏక్యూలను శిక్షణ నిపుణులు, జీఎస్టీ పాలసీ విభాగం నిర్ధారించాయి. ఈ ఎఫ్ఏక్యూలు శిక్షణ, విద్యాపరమైన అవసరాలకు మాత్రమే.*

*ఈ పుస్తకంలోని సమాచారం సాధారణ అవగాహన కోసమేకానీ, న్యాయ సలహాలు, లేదా అభిప్రాయాల కోసం కాదు. విస్తృత సమాచారం కోసం సంబంధిత సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీ, ఐజీఎస్టీ చట్టాలను పరిశీలించాల్సిందిగా మనవి.*

*సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ లేదా సీజీఎస్టీ చట్టం, ఎస్జీఎస్టీ చట్టం అంటూ ఎఫ్ఏక్యూల్లో చెప్పినవీ, సీజీఎస్టీ చట్టం, ఎస్జీఎస్టీ చట్టాల్లో ఉన్నవీ అంశాలపరంగా ఒకేలా ఉంటాయి. కొన్ని అంశాలు రాష్ట్రానికి ఉద్దేశించినవై ఉండొచ్చు. కానీ అవి సీజీఎస్టీ చట్టంలో కనిపించకపోయే అవకాశం ఉంది.*

***Telugu Version: By Medchal Commissionerate***
***Hyderabad Central GST Zone***

***గమనిక: తెలుగు ఎఫ్ఏక్యూల్లో అస్పష్టత ఉన్నపుడు... ఇంగ్లీషు ఎఫ్ఏక్యూల్లో ఉన్న సమాచారమే అధీకృతమైనదిగా భావించాలి.***

# వస్తు, సేవల పన్ను స్థూల పరిశీలన (GST)

## Overview of Goods and Services Tax (GST)

# 1.వస్తు, సేవల పన్ను స్థూల పరిశీలన (GST)

## ( Overview of Goods and Services Tax (GST))

**ప్రశ్న 1. వస్తువులు మరియు సేవల పన్ను (GST) అంటే ఏమిటి?**

**జవాబు:** వస్తువులు మరియు సేవలపై విధించే గమ్య ఆధారిత పన్ను ఇది. ఉత్పత్తి నుంచి అంతిమంగా వినిమయం వరకు అన్ని దశల్లో దీనిని విధించాలనిప్రతిపాదించడమైంది. మునుపటి దశలలో చెల్లించిన పన్నులను సెటాఫ్ గా చూపించడం జరుగుతుంది. క్లుప్తంగా చెప్పాలంటే విలువ జోడింపు పైన మాత్రమే పన్ను విధించడం జరుగుతుంది. అలాగే అంతిమ వినియోగదారుని పైనే పన్ను భారం పడుతుంది.

**Q 1. What is Goods and Services Tax (GST)?**

**Ans.** It is a destination based tax on consumption of goods and services. It is proposed to be levied at all stages right from manufacture up to final consumption with credit of taxes paid at previous stages available as setoff. In a nutshell, only value addition will be taxed and burden of tax is to be borne by the final consumer.

**ప్రశ్న 2. వినియోగంపై గమ్య ఆధారిత పన్ను అంటే ఏమిటి?**

**జవాబు:** వినిమయ ప్రదేశం సాధికార పరిధిలోకి వచ్చే పన్ను విభాగానికి మాత్రమే ఈ పన్ను జమ అవుతుంది. ఈ పరిధినే సరఫరా జరుగు ప్రదేశంగా కూడా పిలుస్తారు.

**Q 2. What exactly is the concept of destination based tax on consumption?**

**Ans.** The tax would accrue to the taxing authority which has jurisdiction over the place of consumption which is also termed as place of supply.

**ప్రశ్న 3. ప్రస్తుతమున్న పన్నులలో జీ.ఎస్.టీ రాకతో రద్దయ్యేవి ఏవి?**

**జవాబు:** ఈ దిగువ పన్నుల స్థానాన్ని జీ.ఎస్.టీ. ఆక్రమిస్తుంది.

(i) ప్రస్తుతం కేంద్రం వసూలు చేస్తున్న పన్నులు:

ఏ) కేంద్ర ఎక్సైజ్ సుంకం

బీ) ఎక్సైజ్ సుంకాలు (ఔషధాలు, సౌందర్య సాధనాలు)

సీ) అదనపు ఎక్సైజ్ సుంకాలు (ప్రత్యేక ప్రాముఖ్యం కలిగిన ఉత్పత్తులు)

డీ) అదనపు ఎక్సైజ్ సుంకాలు (జౌళి మరియు జౌళి ఉత్పత్తులు)

ఈ) అదనపు కస్టమ్స్ సుంకాలు (వీటిని సాధారణంగా సీవీడీ అని పిలుస్తారు)

ఎఫ్) ప్రత్యేక అదనపు కస్టమ్స్ సుంకం (ఎస్ఏడీ)

జీ) సర్వీస్ ట్యాక్స్

హెచ్) వస్తు, సేవలపై కేంద్ర సర్చార్జీలు, సెస్సులు

(ii) జీ.ఎస్.టీ వల్ల రద్దయిపోయే రాష్ట్ర పన్నులు

ఏ) విలువ ఆధారిత పన్ను రాష్ట్ర సుంకం (వ్యాట్)

బీ) కేంద్ర అమ్మకం పన్ను

సీ) విలాస సుంకం

డీ) ప్రవేశ సుంకం (అన్ని రూపాల్లో)

ఈ) వినోదం మరియు ఉల్లాసపు సుంకం (స్థానిక సంస్థలు విధించేది మినహా)

ఎఫ్) ప్రకటనలపై విధించే పన్ను

జీ) కొనుగోలు సుంకం

హెచ్) లాటరీలు, పందాలు, జూదంపై విధించే సుంకం

వస్తు, సేవలపై ఇప్పటిదాకా రాష్ట్రాలు విధిస్తున్న సర్చార్జీలు, సెస్సులు

జీ.ఎస్.టీ కింద రద్దయిపోయే కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల పన్నులు, సెస్సులు, సర్చార్జీల పై కేంద్రానికి, రాష్ట్రాలకు జీ.ఎస్.టీ కౌన్సిల్ సిఫారసులు చేస్తుంది.

**Q 3. Which of the existing taxes are proposed to be subsumed under GST?**

***Ans.*** *The GST would replace the following taxes:*

*(i) taxes currently levied and collected by the Centre:*

*a. Central Excise duty*

*b. Duties of Excise (Medicinal and Toilet*

*Preparations)*

*c. Additional Duties of Excise (Goods of Special*

*Importance)*

*d. Additional Duties of Excise (Textiles and Textile*

*Products)*

*e. Additional Duties of Customs (commonly known as CVD)*

f. Special Additional Duty of Customs (SAD)

g. Service Tax

h. Central Surcharges and Cesses so far as they relate to supply of goods and services

(ii) State taxes that would be subsumed under the GST

are:

a. State VAT

b. Central Sales Tax c. Luxury Tax

d. Entry Tax (all forms)

e. Entertainment and Amusement Tax (except when

levied by the local bodies) f. Taxes on advertisements g. Purchase Tax

h. Taxes on lotteries, betting and gambling

i. State Surcharges and Cesses so far as they relate to supply of goods and services

The GST Council shall make recommendations to the Union and States on the taxes, cesses and surcharges levied by the Centre, the States and the local bodies which may be subsumed in the GST.

**ప్రశ్న 4. పైన తెలిపిన పన్నులను జీఎస్.టీలో విలీనం చేసేందుకు ఆమోదించిన**

**సూత్రాలేవి?**

జవాబు: జీఎస్.టీలో విలీనం చేసేందుకు గల అవకాశాల నిమిత్తం వివిధ కేంద్ర, రాష్ట్ర స్థానిక సంస్థల పన్నులను పరిశీలించడం జరిగింది. ఈ దిగువ సూత్రాలనుదృష్టిలో ఉంచుకుని వీటిని గుర్తించారు.

**(i)** జీఎస్.టీలో విలీనం చేసేవి ప్రాథమికంగా వస్తువుల సరఫరా లేదా సేవల సరఫరాపై విధించే పరోక్ష పన్నులై ఉండాలి.

**(ii)** విలీనం చేసే సుంకాలు వస్తువులు మరియు సేవల యొక్క దిగుమతి/ తయారీ/ ఉత్పత్తితో ప్రారంభించి అంతిమంగా వాటి వినిమయం వరకు జరిగేలావాదేవీల పరంపర (శృంఖ)లకు చెందినవై ఉండాలి.

**(iii)** ఈ విలీనం వల్ల రాష్ట్రం లోపల, రాష్ట్రాల మధ్య పన్ను జమల ప్రవాహం సాఫీగా జరిగేలా ఉండాలి. వస్తువులు మరియు సేవలతో ప్రత్యేకించి సంబంధం లేని పన్నులు, సుంకాలు, రుసుములను జీ.ఎస్.టీలో విలీనం చేయరాదు.

**(iv)** అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రాలకు ఆదాయ పంపిణీ సజావైన రీతిలో ఉండేలా చూడాలి.

**Q 4. What principles were adopted for subsuming the above taxes under GST?**

**Ans.** The various Central, State and Local levies were examined to identify their possibility of being subsumed under GST. While identifying, the following principles were kept in mind:

I. Taxes or levies to be subsumed should be primarily in the nature of indirect taxes, either on the supply of goods or on the supply of services.

II. Taxes or levies to be subsumed should be part of the transaction chain which commences with import/ manufacture/ production of goods or provision of services at one end and the consumption of goods and services at the other.

III. The subsumation should result in free flow of tax credit in intra and inter-State levels. The taxes, levies and fees that are not specifically related to supply of goods & services should not be subsumed under GST.

Iv. Revenue fairness for both the Union and the States individually would need to be attempted.

**ప్రశ్న 5: వస్తుసేవల పన్ను-GST పరిధినుంచి మినహాయింపునకు ప్రతిపాదించిన వస్తువులేవి?**

**జవాబు**: మానవ వినియోగం కోసం ఆల్కహాల్‌తో కూడిన మద్యం సరఫరా మినహా అన్ని వస్తువులు, సేవలు లేదా రెండింటినీ సరఫరా చేయడంపై విధించే పన్నును''వస్తుసేవల పన్ను-GST''గా రాజ్యాంగ 101వ సవరణ-2016 కింద సవరించిన అధికరణం 366 (12ఎ) నిర్వచిస్తోంది. అందువల్ల రాజ్యాంగంలోని ఈ నిర్వచనం ప్రకారంమానవ వినియోగం కోసం సరఫరా చేసే ఆల్కహాల్‌తో కూడిన మద్యం జీఎస్టీ పరిధి నుంచి మినహాయించబడింది. అలాగే ఐదు పెట్రోలియం ఉత్పత్తులు.... ముడి చమురు, మోటారు ఇంధనం (పెట్రోలు), హైస్పీడ్ డీజిల్,

సహజ వాయువు, విమాన ఇంధనం (ATF) తాత్కాలికంగా మినహాయించబ
డ్డాయి. వీటిని ఏ తేదీనుంచి జీఎస్టీపరిధిలో చేర్చేదీ వస్తుసేవల పన్ను మండలి నిర్ణ
యిస్తుంది. ఇక విద్యుత్తు కూడా జీఎస్టీ పరిధి నుంచి మినహాయించబడింది.

**Q 5. Which are the commodities proposed to be kept outside the purview of GST?**

***Ans***. Article 366(12A) of the Constitution as amended by 101st Constitutional Amendment Act, 2016 defines the Goods and Services tax (GST) as a tax on supply of goods or services or both, except supply of alcoholic liquor for human consumption. So alcohol for human consumption is kept out of GST by way of definition of GST in constitution. Five petroleum products viz. petroleum crude, motor spirit (petrol), high speed diesel, natural gas and aviation turbine fuel have temporarily been kept out and GST Council shall decide the date from which they shall be included in GST. Furthermore, distribution and transmission of electricity and sale and purchase of real estate will also be kept out by way of exemptions.

**ప్రశ్న 6. జీ.ఎస్.టీ ప్రవేశం పెట్టిన తర్వాత పైన తెలిపిన సరుకుల పన్నుల పరిస్థితి ఎలా ఉంటుంది?**

**జవాబు:** పై సరుకుల విషయంలో ప్రస్తుత పన్నుల విధానం (వ్యాట్ మరియు కేంద్ర ఎక్సైజ్) యథావిధిగా కొనసాగుతుంది.

**Q 6. What will be the status in respect of taxation of above commodities after introduction of GST?**

***Ans.*** *The existing taxation system (VAT & Central Excise) will continue in respect of the above commodities.*

**ప్రశ్న 7. జీఎస్టీ వ్యవస్థ కింద పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల పరిస్థితి ఏమిటి?**

**జవాబు**: పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు జీఎస్.టీ పరిధిలోకి వస్తాయి. అదనంగా ఈ ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకం విధించే అధికారం కేంద్రానికిఉంటుంది.

**Q 7. What will be status of Tobacco and Tobacco products under the GST regime?**

***Ans.*** *Tobacco and tobacco products would be subject to GST. In addition, the Centre would have the power to levy Central Excise duty on these products.*

**ప్రశ్న 8. ఏ తరహా జీ.ఎస్.టీ విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు?**

**జవాబు:** ఉమ్మడి పన్ను పునాదిపై కేంద్రం, రాష్ట్రాలు ఏకకాలంలో విధించే ద్వంద్వ జీఎస్టీని అమలు చేయబోతున్నారు. రాష్ట్రంలో అంతర్గతంగా జరిగే వస్తువులుమరియు/లేదా సేవల సరఫరాపై కేంద్రం విధించే జీఎస్టీని కేంద్ర జీ ఎస్ టీ (CGST) అని పిలుస్తారు. అలాగే రాష్ట్రాలు విధించే జీఎస్టీని రాష్ట్ర జీఎస్.టీ (SGCT) అనిపిలుస్తారు. అదే విధంగా రాష్ట్రాల మధ్య జరిగే వస్తు, సేవల సరఫరాపై కేంద్రం ఏకీకృత జీఎస్.టీ (IGST)ని విధించి అమలు చేస్తుంది.

**Q 8. What type of GST is proposed to be implemented?**

***Ans****. It would be a dual GST with the Centre and States simultaneously levying it on a common tax base. The GST to be levied by the Centre on intra-State supply of goods and / or services would be called the Central GST (CGST) and that to be levied by the States/ Union territory would be called the State GST (SGST)/ UTGST. Similarly, Integrated GST (IGST) will be levied and administered by Centre on every inter-state supply of goods and services.*

**ప్రశ్న 9. ద్వంద్వ జీఎస్.టీ అవసరం ఎందుకు?**

**జవాబు:** భారత్ ఓ సమాఖ్య దేశం కావడంతో ఇటు కేంద్రం, అటు రాష్ట్రాలు తగిన శాసనాల ద్వారా పన్ను విధించి వసూలు చేసే అధికారం కలిగి ఉంటాయి.రెండుస్థాయిల్లోని ప్రభుత్వాలకు రాజ్యాంగం నిర్దేశించిన విధులు, అధికారాలు ఉంటాయి కనుక వాటి నిర్వహణకు ఆర్థిక వనరులు సేకరించుకోవాల్సి ఉంటుంది.అందువల్ల ద్వంద్వ జీఎస్.టీ అనేది రా

జ్యాంగం సూచించిన ద్రవ్య సమాఖ్యవాదానికి అనుగుణంగానే ఉంటుంది.

**Q 9. Why is Dual GST required?**

***Ans.*** *India is a federal country where both the Centre and the States have been assigned the powers to levy and collect taxes through appropriate legislation. Both the levels of Government have distinct responsibilities to perform according to the division of powers prescribed in the Constitution for which they need to raise resources. A dual GST will, therefore, be in keeping with the Constitutional requirement of fiscal federalism.*

**ప్రశ్న 10. జీ.ఎస్.టీ. విధించి అమలు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?**

**జవాబు:** సీజీఎస్‌టీ (CGST) మరియు ఐజీఎస్‌టీలను (IGST) కేంద్రం విధిస్తుంది. ఎస్ జీఎస్‌టీని (SGST) ఆయా రాష్ట్రాలు విధిస్తాయి.

**Q 10. Which authority will levy and administer GST?**

***Ans.*** *Centre will levy and administer CGST & IGST while respective states /UTs will levy and administer SGST/ UTGST.*

**ప్రశ్న 11: జీ.ఎస్.టీ.ని పురస్కరించుకుని భారత రాజ్యాంగంలో సవరణ ఎందుకు చేశారు?**

**జవాబు:** ప్రస్తుతం ఆదాయానికి సంబంధించి కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాలు రాజ్యాంగపరంగా చాలా స్పష్టంగా విభజితమై, ఎటువంటి అతివ్యాప్తి (ఓవరలాప్) లేకుండా ఉన్నాయి. తాగడానికి మద్యంగా వినియోగించే ఆల్కహాలు తయారీ, నల్లమందు, మాదకద్రవ్యాలు వంటివి మినహా, వస్తువుల తయారీపై పన్ను విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అయితే, వస్తువుల అమ్మకాలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలకు ఉంది. అంతరాష్ట్ర అమ్మకాలపై పన్ను (కేంద్ర అమ్మకం పన్ను) విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉన్నా, రాష్ట్రాలే ఆ పన్నును వసూలు చేసుకోవచ్చు. పూర్తిగా వాటివద్దనే ఉంచుకోవచ్చు. సేవలకు సంబంధించి సేవా పన్నులను విధించే అధికారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికే ఉన్నాయి.

జీ.ఎస్.టీ రాకతో, రాజ్యాంగంలో సవరణలు తేవడం తప్పనిసరి అయింది. ఈ పన్నును విధించేందుకూ, వసూలు చేసుకునేందుకు ఇటు కేంద్ర ప్రభుత్వానికీ, అటూ రాష్ట్ర ప్రభుత్వాలకు చట్టపరమైన అధికారాలను కల్పించాల్సి వచ్చింది. రాజ్యాంగ సవరణ (101వ సవరణ) చట్టం 2016 ద్వారా భారత రాజ్యాంగాన్ని సవరించాల్సి వచ్చింది. జీ.ఎస్.టీ. అమలుకు సంబంధించిన అధికారాలను రాజ్యాంగంలోని 246-ఎ ఆర్టికల్ కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వాలకూ అందిస్తున్నది.

**Q 11. Why was the Constitution of India amended recently in the context of GST?**

***Ans:*** *Currently, the fiscal powers between the Centre and the States are clearly demarcated in the Constitution with almost no overlap between the respective domains. The Centre has the powers to levy tax on the manufacture of goods (except alcoholic liquor for human consumption, opium, narcotics etc.) while the States have the powers to levy tax on the sale of goods. In the case of inter-State sales, the Centre has the power to levy a tax (the Central Sales Tax) but, the tax is collected and retained entirely by the States. As for services, it is the Centre alone that is empowered to levy service tax.*

*Introduction of the GST required amendments in the Constitution so as to simultaneously empower the Centre and the States to levy and collect this tax. The Constitution of India has been amended by the Constitution (one hundred and first amendment) Act, 2016 for this purpose. Article 246A of the Constitution empowers the Centre and the States to levy and collect the GST.*

**ప్రశ్న 12. సరుకులు లేదా సేవలకు సంబంధించిన ఒక లావాదేవీపై ఏక కాలంలో కేంద్ర జీ.ఎస్.టీ (సీజీఎస్టీ) మరియు రాష్ట్ర జీ.ఎస్.టీ (ఎస్జీఎస్టీ) ఎలా విధిస్తారు?**

**జవాబు:** సరుకులు మరియు సేవలకు సంబంధించిన అన్ని లావాదేవీలపై ఏకకాలంలో కేంద్ర జీఎస్.టీ, రాష్ట్ర జీఎస్.టీని విధించడం జరుగుతుంది. జీఎస్.టీపరిధికి వెలుపల ఉండే సరుకులు, సేవలు మరియు నిర్ణీత పరిమితులకు దిగువన ఉండే లావాదేవీలకు మా

త్రం దీని నుండి మినహాయింపు ఉంటుంది. అలాగే కేంద్ర వ్యాట్ చేర్చిన సరకుల విలువపై విధించే రాష్ట్ర వ్యాట్ తరహాలో కాకుండా రెండింటినీ ఒకే ధర లేదా విలువ అధారంగా విధించడం జరుగుతుంది. సరఫరాదారు, స్వీకరించేవారు దేశంలోని ఏ ప్రాంతంలో ఉన్నారనేది సీజీఎస్టీ. విధింపుతో ప్రమేయం కలిగి ఉండదు. కాగా, ఇద్దరూ రాష్ట్ర పరిధిలో ఉంటేనే ఎస్జీఎస్టీ విధించడం జరుగుతుంది.

**ఉదాహరణ 1:** వివరణ నిమిత్తం ఊహాత్మకంగా సీజీఎస్టీ 10 శాతం, ఎస్జీఎస్టీ 10 శాతం చొప్పున ఉందనుకుందాం. ఉత్తరప్రదేశ్ లోని ఒక హోల్ సేల్ డీలర్ తన రాష్ట్ర పరిధిలోని ఒక నిర్మాణ కంపెనీకి స్టీల్ బార్స్ మరియు రాడ్స్ రూ.100కు సరఫరా చేశాడని అనుకుందాం. అప్పుడు మౌలిక ధరతోపాటుగా సీజీఎస్టీ కింద రూ.10, ఎస్టీఎస్టీ కింద రూ.10 వసూలు చేస్తాడు. అతడు సీజీఎస్టీ భాగాన్ని కేంద్ర ప్రభుత్వ ఖాతాలో, ఎస్టీఎస్టీ భాగాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. అయితే అతడు ఈ మొత్తాన్నీ (రూ.10 + రూ.10=రూ.20) నగదు రూపంలో ఉన్న పళంగా చెల్లించాల్సిన పని లేదు. తాను అదివరకే జరిపిన కొనుగోళ్లపై (ఉదాహరణకు ఇన్ పుట్స్ పై) చెల్లించిన సీజీఎస్టీ, లేదా ఎస్జీఎస్టీతో ఈ లయబిలిటీని సెటాఫ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ సీజీఎస్టీ చెల్లింపునకు సంబంధించి కొనుగోళ్ల సీజీఎస్టీ క్రెడిట్ ను, అలాగే ఎస్జీఎస్టీ చెల్లింపులకు ఎస్జీఎస్టీ క్రెడిట్ మాత్రమే ఉపయోగించుకోవచ్చు. వేరే మాటల్లో చెప్పాలంటే, సీజీఎస్టీ క్రెడిట్ ను సాధారణంగా ఎస్జీఎస్టీ చెల్లింపులకు ఉపయోగించరాదు. ఆ విధంగానే ఎస్జీఎస్టీ (SGST) క్రెడిట్ ను సీజీఎస్టీ (CGST) చెల్లింపులకు ఉపయోగించరాదు.

ఉదాహరణ 2: మరో ఉదాహరణ... ఊహాత్మంగా సీజీఎస్టీ 10 శాతం, ఎస్జీఎస్టీ 10 శాతం చొప్పున ఉందని అనుకుందాం. ముంబయిలోని ఒక అడ్వర్టయిజింగ్ కంపెనీ మహారాష్ట్రలోనే ఉన్న ఓ సబ్బుల తయారీ కంపెనీ రూ.100 మొత్తానికి అడ్వర్టయిజింగ్ సేవలు అందించిందని అనుకుందాం. అప్పుడా ఆ యాడ్ కంపెనీ సీజీఎస్టీ కింద మౌలిక విలువపై రూ.10, ఎస్జీఎస్టీ కింద రూ.10 వసూలు చేస్తుంది. సదరు కంపెనీ యజమాని

సీజీఎస్టీ భాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఖాతాలో, ఎస్జీఎస్టీ భాగాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. అయితే ఇంతకుముందే చెప్పినట్లుగా అతడు ఈ నగదు మొత్తాన్ని (రూ.10 + రూ.10=రూ.20) నగదు రూపంలో ఉన్న పళంగా చెల్లించాల్సిన అవసరం లేదు. తాను అది వరికే జరిపిన కొనుగోళ్లపై (ఉదాహరణకు... స్టేషనరీ, ఆఫీసు పరికరాలు, చిత్రకారుని సేవలు వంటి ఇన్ పుట్స్ పై) చెల్లించిన సీజీఎస్టీ, లేదా ఎస్జీఎస్టీతో ఈ లయబిలిటీని సెటాఫ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ సీజీఎస్టీ చెల్లింపునకు సంబంధించి కొనుగోళ్ల సీజీఎస్టీ క్రెడిట్ ను, అలాగే ఎస్జీఎస్టీ చెల్లింపులకు ఎస్జీఎస్టీ క్రెడిట్ మాత్రమే ఉపయోగించుకోవచ్చు. వేరే మాటల్లో చెప్పాలంటే సీజీఎస్టీ క్రెడిట్ ను సాధారణంగా ఎస్జీఎస్టీ చెల్లింపులకు ఉపయోగించరాదు. ఆ విధంగానే ఎస్జీఎస్టీ క్రెడిట్ ను సీజీఎస్టీ చెల్లింపులకు ఉపయోగించరాదు.

**Q 12. How a particular transaction of goods and services would be taxed simultaneously under Central GST (CGST) and State GST (SGST)?**

***Ans.*** *The Central GST and the State GST would be levied simultaneously on every transaction of supply of goods and services made by registered persons except the exempted goods and services, goods and services which are outside the purview of GST. Further, both would be levied on the same price or value unlike State VAT which is levied on the value of the goods inclusive of CENVAT. While the location of the supplier and the recipient within the country is immaterial for the purpose of CGST, SGST would be chargeable only when the supplier and the recipient are both located within the State.*

*Illustration I: Suppose hypothetically that the rate of CGST is 10% and that of SGST is 10%. When a wholesale dealer of steel in Uttar Pradesh supplies steel bars and rods to a construction company which is also located within the same State for, say Rs. 100, the dealer would charge CGST of Rs. 10 and SGST of Rs. 10 in addition to the basic price of the goods. He would be required to deposit the CGST component into a Central Government account while the SGST portion into the account of the concerned State Government. Of course, he need not actually pay Rs. 20 (Rs. 10 + Rs. 10) in cash as he would be entitled to set-off this liability against the CGST or SGST*

*paid on his purchases (say, inputs). But for paying CGST he would be allowed to use only the credit of CGST paid on his purchases while for SGST he can utilize the credit of SGST alone. In other words, CGST credit cannot, in general, be used for payment of SGST. Nor can SGST credit be used for payment of CGST.*

*Illustration II: Suppose, again hypothetically, that the rate of CGST is 10% and that of SGST is 10%. When an advertising company located in Mumbai supplies advertising services to a company manufacturing soap also located within the State of Maharashtra for, let us say Rs. 100, the ad company would charge CGST of*

*Rs. 10 as well as SGST of Rs. 10 to the basic value of the service. He would be required to deposit the CGST component into a Central Government account while the SGST portion into the account of the concerned State Government. Of course, he need not again actually pay Rs. 20 (Rs. 10+Rs. 10) in cash as it would be entitled to set-off this liability against the CGST or SGST paid on his purchase (say, of inputs such as stationery, office*

*equipment, services of an artist etc.). But for paying CGST he would be allowed to use only the credit of CGST paid on its purchase while for SGST he can utilise the credit of SGST alone. In other words, CGST credit cannot, in general, be used for payment of SGST. Nor can SGST credit be used for payment of CGST.*

**ప్రశ్న 13. జీఎస్‌టీ నుంచి దేశానికి కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

**జవాబు:** భారత దేశంలో పరోక్ష పన్నుల సంస్కరణల దిశగా జీఎస్టీ ఒక కీలక ముందడుగు అవుతుంది. అనేక రకాల కేంద్ర, రాష్ట్రాల పన్నులను ఒకే పన్ను కింద చేర్చి, ముందస్తు దశ పన్నుల సెటాఫ్ కు అనుమతించడం వల్ల బహుళ పన్నుల దుష్ప్రభావాల నుంచి బయటపడవచ్చు. అలాగే ఒక ఉమ్మడి జాతీయ మార్కెట్ ఏర్పాటుకు మార్గం ఏర్పడుతుంది. వినియోగదారులకు దీనివల్ల ఒనగూడే అతి పెద్ద లబ్ది ఏమిటంటే, సరకులపై పన్నుల భారం తగ్గిపోవడం. ప్రస్తుతం ఇది 25%-30%వరకూ ఉంది. జీఎస్టీని ప్రవేశపెట్టడం వల్ల స్వదేశీ, విదేశీ మార్కెట్లలో మన ఉత్పత్తులకు పోటీతత్వం సమకూరుతుంది. ఇది ఆర్థిక వృద్ధికి దారితీస్తుందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పన్ను పరిధి, వాణిజ్య పరిణామాల పెరుగుదల, మెరుగైన పన్ను

చెల్లింపు వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం కూడా పెరుగుతుంది. అంతిమంగా పారదర్శక లక్షణాల కారణంగా ఈ పన్నుల అమలు సులభతరంగా ఉంటుంది.

**Q 13. What are the benefits which the Country will accrue from GST?**

***Ans.*** *Introduction of GST would be a very significant step in the field of indirect tax reforms in India. By amalgamating a large number of Central and State taxes into a single tax and allowing set-off of prior-stage taxes, it would mitigate the ill effects of cascading and pave the way for a common national market. For the consumers, the biggest gain would be in terms of a reduction in the overall tax burden on goods, which is currently estimated at 25%-30%. Introduction of GST would also make our products competitive in the domestic and international markets. Studies show that this would instantly spur economic growth. There may also be revenue gain for the Centre and the States due to widening of the tax base, increase in trade volumes and improved tax compliance. Last but not the least, this tax, because of its transparent character, would be easier to administer.*

**ప్రశ్న 14. ఐజీఎస్‌టీ (IGST) అంటే ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ కింద కేంద్ర ప్రభుత్వం అంతర్రాష్ట్ర వస్తు, సేవల సరఫరాపై సమగ్ర జీఎస్టీని (ఐజీఎస్టీ)ని విధిస్తుంది. అంతర్రాష్ట్ర వాణిజ్య, వ్యాపారాల్లో భాగంగా జరిగే సరఫరాలపై కేంద్రం విధించి, వసూలు చేసే ఈ జీఎస్టీని రాజ్యాంగంలోని 269-ఎ అధికరణం కింద వస్తు సేవల మండలి సిఫారసుల మేరకు పార్లమెంటు చట్టం ద్వారా సూచించిన పద్ధతిలో కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సి ఉంటుంది.

**Q 14. What is IGST?**

***Ans.*** *Under the GST regime, an Integrated GST (IGST) would be levied and collected by the Centre on inter-State supply of goods and services. Under Article 269A of the Constitution, the GST on supplies in the course of inter-State trade or commerce shall be levied and collected by the Government of India and such tax shall be apportioned between the Union and the States in the manner as may be provided by Parliament by law on the recommendations of the Goods and Services Tax Council.*

**ప్రశ్న 15. జీఎస్‌టీ కింద విధించాల్సిన పన్ను రేట్లను ఎవరు నిర్ణయిస్తారు?**

**జవాబు:** కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా నిర్ణయించే రేట్లు ప్రకారం జీఎస్టీ వసూలు చేస్తారు. జీఎస్టీ మండలి సిఫారసుల మేరకు ఈ రేట్లను నోటిఫై చేస్తారు.

**Q 15. Who will decide rates for levy of GST?**

***Ans.*** *The CGST and SGST would be levied at rates to be jointly decided by the Centre and States. The rates would be notified on the recommendations of the GST Council.*

**ప్రశ్న 16. జీ.ఎస్.టీ మండలి పాత్ర ఏమిటి?**

**జవాబు:** కేంద్ర ఆర్థిక మంత్రి (మండలి ఛైర్మన్ గా ఉంటారు), కేంద్ర రెవిన్యూ సహాయ మంత్రి, రాష్ట్రాల ఆర్థిక/పన్నుల శాఖా మంత్రులతో జీఎస్టీ మండలి ఏర్పాటవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ దిగువ అంశాలపై మండలి సిఫారసులు చేస్తుంది...

(i) జీఎస్టీ పరిధిలో విలీనమయ్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు విధించే పన్నులు, సెస్సులు, సర్ ఛార్జీలు

(ii) జీఎస్టీ పరిధిలోకి వచ్చే లేక మినహాయింపు పొందే సరకులు, సేవలు.

(iii) పెట్రోలియం, ముడిచమురు, హైస్పీడు డీజిల్, మోటార్ స్పిరిట్ (దీనిని పెట్రోలు అని పిలుస్తారు), సహజ వాయువు, విమానాల్లో ఉపయోగించే టర్బైన్ ఇంధనంపై జీఎస్టీ విధించే తేదీ.

(iv) నమూనా జీఎస్టీ చట్టాలు, సుంకాలకు సంబంధించిన సూత్రాలు, ఐజీఎస్టీ పంపిణీ, సరఫరా జరిగే ప్రాంతంలో పాటించాల్సిన సూత్రాలు.

(v) జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాల్సిన టర్నోవర్ పరిమితి.

(vi) పన్ను రేట్లు, జీఎస్టీ బ్యాండ్స్ తో కూడిన మౌలిక రేట్లతో సహా

(vii) ప్రకృతి విపత్తులు లేదా ఉత్పాతాల సందర్భంగా నిర్ణీత కాల వ్యవధితో అదనపు వనరుల సేకరణకు విధించే ప్రత్యేక రేటు లేదా రేట్లు

(viii) ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకాశ్మీర్, హిమాచల ప్రదేశ్, ఉత్తారాఖండ్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు

(ix) కౌన్సిల్ అభీష్టం మేరకు చేపట్టే మరే ఇతర అంశాలు.

**Q 16. What would be the role of GST Council?**

***Ans***. *A GST Council would be constituted comprising the Union Finance Minister (who will be the Chairman of the Council), the Minister of State (Revenue) and the State Finance/Taxation Ministers to make recommendations to the Union and the States on*

*(i) the taxes, cesses and surcharges levied by the Centre, the States and the local bodies which may be subsumed under GST;*

*(ii) the goods and services that may be subjected to or exempted from the GST;*

*(iii) the date on which the GST shall be levied on petroleum crude, high speed diesel, motor sprit (commonly known as petrol), natural gas and aviation turbine fuel;*

*(iv) model GST laws, principles of levy, apportionment of IGST and the principles that govern the place of supply;*

*(v) the threshold limit of turnover below which the*

*goods and services may be exempted from GST;*

*(vi) the rates including floor rates with bands of*

*GST;*

*(vii) any special rate or rates for a specified period to raise additional resources during any natural calamity or disaster;*

*(viii) special provision with respect to the North- East States, J&K, Himachal Pradesh and Uttarakhand; and*

*(ix) any other matter relating to the GST, as the*

*Council may decide.*

**ప్రశ్న 17. జీఎస్‌టీ మండలిని నడిపించే మార్గదర్శక సూత్రం ఏది?**

**జవాబు:** కేంద్రానికీ, రాష్ట్రాలకు మధ్య జీఎస్టీకి సంబంధించి సంతులనం పాటించడం జీఎస్టీ మండలి యంత్రాంగం బాధ్యతగా ఉంటుంది. జీఎస్టీ వ్యవస్థలో సంతులన నిర్మాణం ఏర్పరచాల్సిన ఆవశ్యకత మరియు సరుకులు, సేవలకు జాతీయ మార్కెట్ సమన్వయపరడం జీఎస్టీ మండలి నిర్వహించే వివిధ విధుల లక్ష్యంగా ఉంటుందని రాజ్యాంగ (నూట ఒకటవ సవవరణ) చట్టం సూచిస్తుంది.

**Q 17. What is the guiding principle of GST Council?**

***Ans.*** *The mechanism of GST Council would ensure harmonization on different aspects of GST between the Centre and the States as well as among States. It has been provided in the Constitution (one hundred and first amendment) Act, 2016 that the GST Council, in its discharge of various functions, shall be guided by the need for a harmonized structure of GST and for the development of a harmonized national market for goods and services.*

**ప్రశ్న.18. జీఎస్‌టీ మండలి నిర్ణయాలు ఎలా తీసుకుంటుంది?**

**జవాబు:** జీఎస్టీ మండలి ప్రతి నిర్ణయం సమావేశానికి హాజరై ఓటింగ్ లో పాల్గొన్న సభ్యుల వెయిటెడ్ ఓట్లలో 3/4 శాతం మెజారిటీతో జరగాలని రాజ్యాంగ (నూట ఒకటవ సవరణ) చట్టం సూచిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఓటు వెయిటేజీ మొత్తం పిడిన ఒట్లలో 1/3 వంతులు ఉంటుంది. అలాగే, మొత్తం అన్ని రాష్ట్రాల ఓటింగ్ వెయిటేజ్ ఆ సమావేశంలో పడిన మోత్తం ఓట్ల విలువలో 2/3 వంతులు ఉంటుంది. మొత్తం జీఎస్టీ మండలి సభ్యులలో సంగం మంది హాజరైన పక్షంలో సమావేశానికి కోరం ఉన్నట్లుగా భావిస్తారు.

**Q 18. How will decisions be taken by GST Council?**

***Ans.*** *The Constitution (one hundred and first amendment) Act, 2016 provides that every decision of the GST Council shall be taken at a meeting*

*by a majority of not less than 3/4th of the weighted votes of the Members present and voting. The vote of the Central Government shall have a weightage of 1/3rd of the votes cast and the votes of all the State Governments taken together shall have a weightage of 2/3rd of the total votes cast in that meeting. One half of the total number of members of the GST Council shall constitute the quorum at its meetings.*

**ప్రశ్న 19. ప్రతిపాదిత జీఎస్‌టీ కింద ఎవరు పన్ను చెల్లించాల్సి ఉంటుంది?**

**జవాబు:** సరుకులు మరియు / లేక సేవల సరఫరాపై పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తి జీఎస్‌టీ వ్యవస్థ కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి మినహాయింపు పరిమితి ఉదా: రూ.20 లక్షలు (ఈశాన్య రాష్ట్రాల్లో రూ.10 లక్షలు) దాటినప్పుడు పన్ను చెల్లించాల్సిన లయబిలిటీ ఏర్పడుతుంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఈ పరిమితి దాటకపోయినా, పన్ను చెల్లించాల్సి వస్తుంది. రాష్ట్రం లోపల జరిగే అన్ని వస్తు మరియు / లేక సేవల సరఫరాలపై సీజీఎస్టీ/ ఎస్జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్రాల మధ్య జరిగే అన్ని వస్తు మరియు/లేక సేవల సరఫరాల పై ఐజీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ మరియు ఐజీఎస్టీ పన్నుల సంబంధిత చట్టాల్లోని షెడ్యూళ్లలో నిర్దేశించిన రేట్ల ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది.

**Q 19. Who is liable to pay GST under the proposed GST regime?**

***Ans.*** *Under the GST regime, tax is payable by the registered taxable person on the supply of goods and/or services. Liability to pay tax arises when the taxable person crosses the turnover threshold of Rs.20 lakhs (Rs. 10 lakhs for NE & Special Category States) except in certain specified cases where the taxable person is liable to pay GST even though he has not crossed the threshold limit. The CGST / SGST is payable on all intra-State supply of goods and/or services and IGST is payable on all inter- State supply of goods and/or services. The CGST /SGST and IGST are payable at the rates specified in the Schedules to the respective Acts.*

**ప్రశ్న 20: జీ.ఎస్.టీ విధానం వల్ల స్వల్ప పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి?**

**జవాబు**: ఒక ఆర్థిక సంవత్సరంలో పన్ను చెల్లింపుదారుల వార్షిక వ్యాపార పరిమాణం రూ.20 లక్షలకు లోపు ఉంటే (ఈశాన్య రాష్ట్రాలు, స్పెషల్ కేటగిరీ రాష్ట్రాలయితే రూ.10 లక్షలు) జీ.ఎస్.టీ కింద నమోదు చేసుకోవాల్సిన అవసరం నుంచి మినహాయిస్తారు. ముందటి ఆర్థిక సంవత్సరంలో వార్షిక వ్యాపార పరిమాణం రూ. కోటి (స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఉన్న 9 రాష్ట్రాలు... 1. అరుణాచల ప్రదేశ్ 2. అస్సాం 3. మణిపూర్ 4. మేఘాలయ 5. మిజోరం 6. నాగాలాండ్ 7. సిక్కిం 8. త్రిపుర 9. హిమాచల ప్రదేశ్- వీటికి 75 లక్షల లోపు)కంటే తక్కువ ఉన్నట్లయితే సరళీకృత మిశ్రమ పథకాన్ని ఎంచుకుని, ఒక రాష్ట్రంలోని వార్షిక వ్యాపార పరిమాణంపై తగ్గించిన రేటుతో పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

(పన్ను విధించతగిన /మినహాయింపున్న సరఫరాలు, వస్తు/ సేవల... సరఫరా, ఎగుమతులు... జీ.ఎస్.టీ వంటి పన్నులు మినహా వార్షిక వ్యాపార పరిమాణంలో కలిసి ఉంటాయి). వార్షిక వ్యాపార పరిమాణాన్ని అఖిల భారత స్థాయిలో లెక్కించాలి. ఈశాన్య రాష్ట్రాలు, స్పెషల్ కేటగిరీలో ఉన్న రాష్ట్రాలకు మినహాయింపు పరిమితి రూ.10 లక్షలు. ఈ మినహాయింపునకు అర్హులైన పన్ను చెల్లింపుదారులు ఉత్పాదక పన్ను జమ (ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ –ITC) ప్రయోజనాలను పొందుతూ పన్ను చెల్లించవచ్చు. అంతర్రాష్ట్ర సరఫరాలను చేసే వారికీ, అలాగే సేవల్ని వినియోగించుకునే వారి నుంచి పన్ను వసూలు చేసి (రివర్స్ చార్జి) పన్ను కట్టే వారికి ఈ మినహాయింపు వర్తించదు.

**Q 20. What are the benefits available to small tax payers under the GST regime?**

***Ans.*** *Tax payers with an aggregate turnover in a financial year up to [Rs.20 lakhs & Rs.10 Lakhs for NE and special category states] would be exempt from taking registration under GST. Further, a person whose aggregate turnover in the preceding financial year is less than Rs.1 Crore (75 lakhs for*

*9 special category states viz 1. Arunachal Pradesh, 2. Assam, 3. Manipur, 4. Meghalaya, 5. Mizoram, 6. Nagaland, 7. Sikkim, 8. Tripura, and 9. Himachal Pradesh) can opt for a simplified composition scheme where tax will payable at a concessional rate on the turnover in a state.*

*[Aggregate turnover shall include the aggregate value of all taxable supplies, exempt supplies and exports of goods and/or services and exclude taxes viz. GST.] Aggregate turnover shall be computed on all India basis. For NE States and special category states, the exemption threshold shall be [Rs. 10 lakhs]. All taxpayers eligible for threshold exemption will have the option of paying tax with input tax credit (ITC) benefits. Tax payers making inter-State supplies of goods or paying tax on reverse charge basis shall not be eligible for threshold exemption.*

**ప్రశ్న 21. జీఎస్‌టీ వ్యవస్థ కింద సరుకులు మరియు సేవలను ఎలా వర్గీకరిస్తారు?**

జవాబు: జీఎస్టీ వ్యవస్థ కింద సరకులను సంతులన నామకరణ పద్ధతి (హార్మొనైజ్డ్ సిస్టమ్ ఆఫ్ నామిక్లేచర్- హెచ్ ఎస్ ఎన్ కోడ్)లో వర్గీకరిస్తారు. రూ.1.5 కోట్ల పైచిలుకు మరియు రూ.5 కోట్ల లోపు టర్నోవర్ కలిగిన పన్ను చెల్లింపుదారులు 2 డిజిట్ కోట్, రూ.5 కోట్ల పైచిలుకు టర్నోవరు కలిగిన పన్ను చెల్లింపుదారులు 4 డిజిట్ కోడ్ ఉపయోగించాల్సి ఉంటుంది. రూ.1.5 కోట్ల లోపు టర్నోవర్ కలిగిన పన్ను చెల్లింపుదారులు తమ ఇవ్వాయిసులలో ఎలాంటి కోడ్ ఉపయోగించాల్సిన అవసరం లేదు.సేవలను సర్వీసెస్ అకౌంటింగ్ కోడ్ ప్రకారం వర్గీకరిస్తారు.

**Q 21. How will the goods and services be classified under GST regime?**

***Ans.*** *HSN (Harmonised System of Nomenclature) code shall be used for classifying the goods under the GST regime. Taxpayers whose turnover is above Rs. 1.5 crores but below Rs. 5 crores shall use 2-digit code and the taxpayers whose turnover is Rs. 5 crores and above shall use 4-digit code. Taxpayers whose turnover is below Rs. 1.5 crores are not required to mention HSN Code in their invoices.*

*Services will be classified as per the Services Accounting Code (SAC)*

**ప్రశ్న 22. జీఎస్టీ కింద దిగుమతులపై పన్ను ఏవిధంగా ఉంటుంది?**

**జవాబు:** సరుకులు, మరియు సేవల దిగుమతిని అంతర్రాష్ట్ర సరఫరాలుగా పరిగణిస్తారు. దేశంలోకి దిగుమతి చేసుకునే సరుకులు, సేవలపై ఐజీఎస్టీ విధించడం జరుగుతుంది. గమ్య సూత్రం ప్రాతిపదికపై పన్ను విధింపు ఉంటుంది. ఎస్జీఎస్టీ పన్ను ఆదాయం ఆ సరకులు మరియు సేవలను ఎక్కడ వినియోగించుకుంటారో ఆ రాష్ట్రానికే చెందుతుంది. సరకుల మరియు సేవల దిగుమతిపై చెల్లించే జీఎస్టీకి పూర్తి సెటాఫ్ అందుబాటులో ఉంటుంది.

**Q 22. How will imports be taxed under GST?**

***Ans.*** *Imports of Goods and Services will be treated as inter-state supplies and IGST will be levied on import of goods and services into the country. The incidence of tax will follow the destination principle and the tax revenue in case of SGST will accrue to the State where the imported goods and services are consumed. Full and complete set-off will be available on the GST paid on import on goods and services.*

**ప్రశ్న 23: జీఎస్టీ కింద ఎగుమతులను ఎలా పరిగణిస్తారు?**

**జవాబు:** ఎగుమతులను సున్నా శాతం సరఫరాలుగా పరిగణిస్తారు. వస్తువులు లేదా సేవల ఎగుమతులపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, ఎగుమతిదారులు ఐటీసీ జమను కోరే అవకాశం ఉంటుంది. ఆ మేరకు చెల్లించిన మొత్తం వాపసు కింద వారికి అందుబాటులో ఉంటుంది. ఉత్పాదనపై పన్ను చెల్లించి సమీకృత జీఎస్టీ కింద వాపసు కోరే వెసులుబాటు లేదా బాండు కింద సమీకృత జీఎస్టీ చెల్లించకుండా ఎగుమతి చేసి, ఐటీసీ వాపసు కోరే అవకాశం ఎగుమతిదారుకు ఉంటాయి.

**Q 23. How will Exports be treated under GST?**

***Ans.*** *Exports will be treated as zero rated supplies. No tax will be payable on exports of goods or services, however credit of input tax credit will be available and same will be available as refund to the exporters. The Exporter will have an option to either pay tax on the output and claim refund of IGST or export under Bond without payment of IGST and claim*

*refund of Input Tax Credit (ITC).*

**ప్రశ్న 24: జీఎస్టీ కింద మిశ్రమ పథకం పరిధి ఏమిటి?**

**జవాబు:** మునుపటి ఆర్థిక సంవత్సరం నిర్ణీత వార్షిక వ్యాపార పరిమాణం (స్పెషల్ కేటగిరీ రాష్ట్రాలయితే రూ.75 లక్షలు-జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్ మినహా) కోటి రూపాయల పరిమితికి లోపు ఉంటే మిశ్రమ పన్ను పథకానికి అర్హులు. ఈ పథకం కింద ఒక రాష్ట్రంలో పన్ను చెల్లింపుదారు ఐటీసీ ప్రయోజనం కోరకుండా ఆ సంవత్సరంలో తన వార్షిక వ్యాపార పరిమాణ ఆధారిత శాతంలో పన్ను చెల్లించాలి. ఈ పన్నుశాతం సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీలకు సంబంధించి (షెడ్యూలు-IIలోగల పేరా 6(బి) పేర్కొంటున్న ప్రకారం తయారీదారులకు 2 శాతం, ఇతరులకు 1 శాతం, ప్రత్యేక సేవలకు 5 శాతం- ఆహారం లేదా ఇతర తినుబండారాలు అందించుట-ఉదాహరణకు హోటల్ సేవలు అందించే వారు) నిర్ణీత శాతం కంటే పన్ను మించరాదు.  మిశ్రమ పన్ను విధింపు కోరే పన్ను చెల్లింపుదారు తన ఖాతాదారుల నుంచి ఎలాంటి పన్ను వసూలు చేయరాదు.

అంతర్రాష్ట్ర సరఫరాదారులు లేదా ఆన్‌లైన్ వాణిజ్యంద్వారా సరఫరాలు చేసే పన్ను చెల్లింపుదారులు మూలంలోనే పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది గనుక మిశ్రమ పన్ను పథకానికి అనర్హులు (అంతర్రాష్ట్ర సరఫరాలు చేసే కొన్ని రకాల హస్త కళల ఉత్పత్తులకు మినహాయింపు). ఐస్ క్రీం, పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులకు కూడా ఈ మిశ్రమ పన్ను పథకం వర్తించదు.

**Q 24. What is the scope of composition scheme under GST?**

***Ans.*** *Small taxpayers with an aggregate turnover in a preceding financial year up to Rs. One Crore (75 lakhs for special category States – except Jammu & Kashmir and Uttarakhand) shall be eligible for composition levy. This scheme is basically for suppliers of goods and restaurant service providers only. Under the scheme, a taxpayer shall pay tax as a percentage of his turnover in a state during the year without the benefit of ITC. The rate of tax for CGST and SGST/UTGST shall not exceed [2% for manufacturer & 1% in other cases; 5% for specific services as mentioned in para 6(b) of*

*Schedule II viz serving of food or any other article for human consumption i.e. restaurant service providers]. A tax payer opting for composition levy shall not collect any tax from his customers.*

*Tax payers making inter- state supplies (except persons making inter-state supplies of certain specified handicraft goods) or making supplies through e-commerce operators who are required to collect tax at source shall not be eligible for composition scheme. Also manufacturers of ice-cream, pan masala and tobacco products will not be eligible for composition scheme.*

**ప్రశ్న 25. మిశ్రమ పన్ను పథకం అనేది ఐచ్చికమా? లేక తప్పనిసరి ప్రాతిపదికన ఉంటుందా?**

**జవాబు:** ఐచ్ఛికమే (ఆప్షనల్).

Q 25. Whether the composition scheme will be optional or compulsory?

*Ans. Optional.*

**ప్రశ్న 26. జీఎస్‌టీఎన్ అంటే ఏమిటి ? జీఎస్టీ వ్యవస్థలో దాని పాత్ర ఏమిటి ?**

**జవాబు:** జీఎస్టీఎన్ అంటే గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ నెట్ వర్క్ సంక్షిప్త రూపం. జీఎస్టీ అవసరాలు తీర్చేందుకు దీనిని ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేశారు. జీఎస్టీ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, పన్ను చెల్లింపుదారులకు, సంబంధింత ఇతరులకు ఐటీ మౌలిక నిర్మాణం మరియు సేవలను ఎస్టీఎన్ సమకూరుస్తుంది.

జీఎస్టీఎన్లో విధులు..

1) రిజిస్ట్రేషన్ సౌకర్యం సమకూర్చడం

2) ఐజీఎస్టీ లెక్కింపు మరియు సెటిల్మెంటు

3) పన్ను చెల్లింపు వివరాలనుబ్యాంకింగ్ నెట్వర్క్ తో సరిపోల్చి చూసుకోవడం

5) పన్ను చెల్లింపుదారు రిటర్న్ సమాచారం ఆధారంగా ఎంఐఎస్ నివేదికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకుసమకూర్చడం

6)పన్ను చెల్లింపుదారుల ప్రొఫైల్ విశ్లేషణను సమకూర్చడం

7) ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ మ్యాచింగ్, రివర్సల్ మరియు రిక్లెయిమ్కు సంబంధించిమ్యాచింగ్ ఇంజిన్ నిర్వహణ, నమోదు, చెల్లింపు, రిటర్న్ మరియు ఎంఐఎస్ నివేదికల కోసం జీఎస్టీఎన్ ఉమ్మడి జీఎస్టీ పోర్టల్ను అప్లికేషన్ను జీఎస్టీఎన్రూపొందిస్తున్న ది. ఉమ్మడి జీఎస్టీ పోర్టల్ ను ప్రస్తుత పన్ను వ్యవస్థల ఐటీ యంత్రాంగంతో అనుసంధానం చేస్తుంది. పన్ను చెల్లింపుదారుల కోసం ఇంటర్ఫేస్లుకూడా తయారు చేస్తున్న ది. 19 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల కోసం (మోడల్ 2 రాష్ట్రాలు )అసెస్మెంట్, ఆడిట్, రిఫండ్, అపీల్ మొదలైన సేవల కోసంబ్యాక్ఎండ్ మాడ్యూల్స్ కూడా అభివృద్ధి చేస్తున్న ది. సీబీఈసీ (CBEC) మరియు మోడల్ 1 రాష్ట్రాలు (15 రాష్ట్రాలు) సొంతంగా బ్యాక్ ఎండ్ సిస్టమ్స్ అభివృద్ధి చేసుకొంటున్నా యి. జీఎస్టీ ఫ్రంట్ ఎండ్ సిస్టంను బ్యాకెండ్ సిస్టంతో కలుపడం అనేది మార్పిడి సాఫీగా సాగిపోయేందుకు వీలుగా ముందుగానే పూర్తి చేసి పరీక్షించడం జరుగుతుంది.

**Q 26. What is GSTN and its role in the GST regime?**

**Ans.** GSTN stands for Goods and Service Tax Network (GSTN). A Special Purpose Vehicle called the GSTN has been set up to cater to the needs of GST. The GSTN shall provide a shared IT infrastructure and services to Central

and State Governments, tax payers and other stakeholders for implementation of GST. The functions of the GSTN

would, inter alia, include: (i) facilitating registration; (ii) forwarding the returns to Central and State authorities; (iii) computation and settlement of IGST; (iv) matching of tax payment details with banking network; (v) providing various MIS reports to the Central and the State Governments based on the tax payer return information; (vi) providing analysis of tax payers' profile; and (vii) running the matching engine for matching, reversal and reclaim of input tax credit.

The GSTN is developing a common GST portal and applications for registration, payment, return and MIS/ reports. The GSTN would also be

integrating the common GST portal with the existing tax administration IT systems and would be building interfaces for tax payers. Further, the GSTN is developing back-end modules like assessment, audit, refund, appeal etc. for 19 States and UTs (Model II States). The CBEC and Model I States (15 States) are themselves developing their GST back-end systems. Integration of GST front-end system with back-end systems will have to be completed and tested well in advance for making the transition smooth.

**ప్రశ్న 27. జీఎస్టీ వ్యవస్థలో వివాదాలు ఎలా పరిష్కరిస్తారు?**

**జవాబు:**

(ఎ) కేంద్రం ప్రభుత్వం మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య, లేదా

(బీ) కేంద్ర ప్రభుత్వం, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, లేదా

(సీ) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య

సరుకులు మరియు సేవల మండలి సిఫారసులు లేదా వాటి అమలు పర్యవసానంగా ఏ పైనా వివాదాలు తలెత్తితే సదరు వివదాల పరిష్కారానికి జీఎస్ టీ మండలితగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాజ్యాంగ 101వ సవరణ చట్టం నిర్దే శిస్తున్నది.

**Q 27. How are the disputes going to be resolved under the GST regime?**

***Ans.*** *The Constitution (one hundred and first amendment) Act, 2016 provides that the Goods and Services Tax Council shall establish a mechanism to adjudicate any dispute-*

*(a) between the Government of India and one or more*

*States; or*

*(b) between the Government of India and any State or States on one side and one or more other Sates on the other side; or*

*(c) between two or more States, arising out of the recommendations of the Council or implementation thereof.*

**ప్రశ్న 28: చట్ట నిబద్ధత ప్రమాణ యంత్రాంగం లక్ష్యమేమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 149 ప్రకారం... నమోదు చేసుకున్న ప్రతి వ్యక్తికీ నిర్దిష్ట కొలబద్దల ప్రకారం చట్ట నిబద్ధత ప్రమాణ స్థాయిని ప్రకటిస్తారు. ఆ మేరకు సదరు వ్యక్తి ఏ స్థానంలో ఉన్నదీ ప్రజలందరికీ తెలిసేలా అందుబాటులో ఉంచుతారు. ఈ ప్రమాణాలను చూశాక సదరు వ్యక్తులతో లావాదేవీలు నిర్వహించాలా లేదా అన్నది భవిష్యత్తు కక్షిదారులు తేల్చుకునే వీలుంటుంది. దీనివల్ల పన్ను పరిధిలోకి వచ్చేవారి మధ్య ఆరోగ్యకర పోటీ ఏర్పడుతుంది.

**Q 28. What is the purpose of Compliance rating mechanism?**

**Ans.** As per Section 149 of the CGST/SGST Act, every registered person shall be assigned a compliance rating based on the record of compliance in respect of specified parameters. Such ratings shall also be placed in the public domain. A prospective client will be able to see the compliance ratings of suppliers and take a decision as to whether to deal with a particular supplier or not. This will create healthy competition amongst taxable persons.

**ప్రశ్న 29: దావా హక్కుతో రాబట్టగల బాకీలు జీఎస్టీకి లోబడి ఉంటాయా?**

**జవాబు:** దావాహక్కుతో రాబట్టగల బాకీలను వస్తువులుగా పరిగణించాలని కేంద్ర జీఎస్టీ/రాష్ట్ర జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(52) చెబుతోంది. కార్యకలాపాలను లేదా లావాదేవీలను వస్తు సరఫరా లేదా సేవాప్రదానంగా పరిగణించే వీలు లేదని ఇదే చట్టంలోని సెక్షన్ 7 సంధానిత షెడ్యూల్ III పేర్కొంటోంది. దావా హక్కుతో రాబట్టగల బాకీలను లాటరీలు, బెట్టింగ్, జూదం వంటివాటికి భిన్నమైనదిగా ఈ షెడ్యూల్ పేర్కొంటోంది. అందువల్ల లాటరీ, బెట్టింగ్, జూదం వంటివాటిని మాత్రమే జీఎస్టీ వ్యవస్థ పరిధిలో సరఫరాలుగా పరిగణించాలి. ఈ జాబితాలో చేరని దావా హక్కుతో రాబట్టగల బాకీలు సరఫరాలుగా పరిగణించబడవు.

**Q 29. Whether actionable claims liable to GST?**

***Ans.*** *As per section 2(52) of the CGST/SGST Act actionable claims are to be considered as goods. Schedule III read with Section 7 of the CGST/SGST Act lists the activities or transactions which shall be treated neither as supply of goods nor supply of services. The Schedule lists actionable claims other than lottery, betting and gambling as one of such transactions. Thus only lottery, betting and gambling shall be treated as supplies under the GST regime. All the other actionable claims shall not be supplies.*

**ప్రశ్న 30: సెక్యూరిటీలలో లావాదేవీలు జీఎస్టీకింద పన్ను విధించదగినవేనా?**

**జవాబు:** వస్తువులు, సేవల నిర్వచనం నుంచి సెక్యూరిటీలను ప్రత్యేకంగా మినహాయించారు. అందువల్ల సెక్యూరిటీలలో లావాదేవీలు జీఎస్టీకి లోబడి ఉండవు.

**Q 30. Whether transaction in securities be taxable in GST?**

***Ans.*** *Securities have been specifically excluded from the definition of goods as well as services. Thus, the transaction*

*in securities shall not be liable to GST.*

**ప్రశ్న 31: సమాచార రిటర్న్ ఉద్దేశం ఏమిటి?**

**జవాబు:** స్వతంత్ర మూడో పక్ష వనరుల నుంచి సేకరించిన సమాచారం ద్వారా నమోదిత వ్యక్తుల చట్ట నిబద్ధత స్థాయిని తనిఖీ చేయడమనే ఆలోచన ఆధారంగా రూపొందినదే సమాచార రిటర్న్. కేంద్ర జీఎస్టీ/రాష్ట్ర జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 150 ప్రకారం... అనేకానేక అధికార స్థానాలలో ఉన్నవారు ఆయా అంశాలకు సంబంధించి పలు నమోదు పుస్తకాలు (రిజిస్టర్లు) నిర్వహించే బాధ్యత కలిగి ఉంటారు. ఖాతా నివేదిక లేదా పన్ను చెల్లింపు, వస్తుసేవల సంబంధిత లావాదేవీలు, బ్యాంకు ఖాతా సంబంధిత లావాదేవీలు, విద్యుత్ వినియోగం, అమ్మకాలు-కొనుగోళ్లు, వస్తు మార్పిడి, ఆస్తి లేదా అమలులో ఉన్న చట్టం మేరకు ఆస్తిపై ఆసక్తి వంటివాటి వివరాలతో కూడిన ఏదైనా నియమితకాలిక రిటర్న్ లేదా పత్రాన్ని వారు సమర్పించాల్సి ఉంటుంది. తదనుగుణంగా వారంతా ఆయా కాల వ్యవధులలోని లావాదేవీలు, వ్యవహారాల

వివరాలతో నిర్దేశిత వ్యవధిలోగా, నిర్దేశిత అధికార స్థానానికి లేదా ప్రాతినిధ్య సంస్థకు నిర్దేశిత రూపంలో, నిర్దేశిత ప్రక్రియ మేరకు సమాచార రిటర్న్ దాఖలు చేయడం తప్పనిసరి. ఈ నిబంధన మేరకు సమాచార రిటర్న్ దాఖలు చేయకపోవడం సెక్షన్ 123 ప్రకారం శిక్షార్హమవుతుంది.

**Q 31. What is the concept of Information Return?**

***Ans.*** *Information return is based on the idea of verifying the compliance levels of registered persons through information procured from independent third party sources. As per section 150 of the CGST/SGST Act, many authorities who are responsible for maintaining records of registration or statement of accounts or any periodic return or document containing details of payment of tax and other details of transaction of goods or services or both or transactions related to a bank account or consumption of electricity or transaction of purchase, sale or exchange of goods or property or right or interest in a property under any law for the time being in force, are mandated to furnish an information return of the same in respect of such periods, within such time, in such form and manner and to such authority or agency as may be prescribed. Failure to do so may result in penalty being imposed as per Section 123.*

**ప్రశ్న 32: వివిధ కంపెనీలు వివిధ రకాల ఖాతా నిర్వహణ సాఫ్ట్‌వేర్ కలిగి ఉంటాయి. రికార్డుల నిర్వహణకు నిర్దిష్ట విధానమూ ఉండదు. ఈ సంక్లిష్ట సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వ విభాగం ఎలా అర్థం చేసుకోగలదు?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 153 ప్రకారం... అటువంటి స్వభావం, సంక్లిష్టత ఎదురైతే, రెవెన్యూ వసూళ్ల దృష్ట్యా కూడా తనిఖీ, విచారణ, పరిశోధన లేదా ఇతర ప్రక్రియల ఏ దశలోనైనా నిపుణుల సాయం తీసుకోవచ్చు.

**Q 32. Different companies have different types of accounting software packages and no specific format are mandated for keeping records. How will department be able to read into these complex software?**

***Ans.*** *As per Section 153 of the CGST/SGST Act, having regard to the nature and complexity of a case and in the interest of revenue, department may take assistance from an expert at any state of scrutiny, inquiry,*

*investigation or any other proceedings.*

**ప్రశ్న 33: స్వీకర్త వస్తువులను వాపసు చేసిన సందర్భంలో పన్ను పరిగణనకు జీఎస్టీలో ఏదైనా నిబంధన ఉందా?**

**జవాబు:** ఉంది. అటువంటి పరిస్థితులలో ఏం చేయాలో సెక్షన్ 34 వివరిస్తుంది. స్వీకర్త వస్తువులను వాపసు చేసినప్పుడు నమోదిత వ్యక్తి (వస్తు సరఫరాదారు) సంబంధిత వివరాలతో జమాపత్రం (క్రెడిట్ నోట్) జారీ చేయవచ్చు. ఈ పత్రం వివరాలను వస్తు సరఫరాదారు దాన్ని జారీచేసిన నెలకు సంబంధించిన రిటర్నులో ప్రకటించాలి. అయితే, ఇది వస్తు సరఫరా చేసిన సంవత్సరం సెప్టెంబరులోగా లేదా వార్షిక రిటర్న్ సమర్పణ తేదీలోగా ఏది ముందైతే ఆ రిటర్నులో పొందుపరచాలి. అలాగే ఈ పత్రంలోని వివరాలు అదే పన్ను కాలం లేదా తదుపరి పన్ను కాలంలో స్వీకర్త సమర్పించే చెల్లుబాటయ్యే రిటర్నులో పేర్కొన్న మేరకు తాను పొందిన ఉత్పాదక పన్ను తగ్గింపు (ఐటీసీ) వివరాలతో సరిపోలాలి. అదేవిధంగా వస్తు సరఫరాదారు కోరే ఉత్పత్తి పన్ను బాధ్యత (ఓటీఎల్) తగ్గింపు వివరాలతోనూ సరిపోలాలి. ఇవి రెండూ సరిపోలినట్లు నిర్ధారణకు వచ్చిన తర్వాత వాటిని ఆమోదించి సదరు సమాచారాన్ని రెండు పక్షాలకూ అందజేస్తారు.

**Q 33. Is there any provision in GST for tax treatment of goods returned by the recipient?**

***Ans.*** *Yes, Section 34 deals with such situations. Where the goods supplied are returned by the recipient, the registered person (supplier of goods) may issue to the recipient a credit note containing the prescribed particulars. The details of the credit note shall be declared by the supplier in the returns for the month during which such credit note was issued but not later than September following the end of the year in which such supply was made or the date of filing of the relevant annual return, whichever is earlier. The details of the credit note shall be matched with the corresponding reduction in claim for input tax credit by the recipient in his valid return for the same tax period or any subsequent tax period and the claim for reduction in output tax liability by the supplier that matches with the corresponding reduction in claim for ITC by the recipient shall be finally accepted and*

*communicated to both parties.*

**ప్రశ్న 34: అక్రమ లాభార్జన కట్టడికి చర్యలేమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 171 ప్రకారం... వస్తువులు లేదా సేవల సరఫరా సందర్భంగా పన్ను శాతం తగ్గింపు లేదా ఉత్పాదక పన్ను మినహాయింపును తత్సమానంగా ధరలలో తగ్గించి సదరు లబ్ధిని కొనుగోలుదారు (స్వీకర్త)కు బదలాయించాలి. దీనిని అమలు చేసేలా చూసేందుకు ఈ చట్ట నిబంధన ప్రకారం.. అక్రమ లాభార్జన నిరోధక సంస్థ (నేషనల్ యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ-ఎన్ఏపీఏ)ను నెలకొల్పింది. వస్తువులు లేదా సేవలను అమ్మకం సందర్భంగా పన్ను శాతం తగ్గింపు లేదా ఉత్పాదక పన్ను మినహాయింపును ఉపయోగించుకున్న నమోదిత వ్యక్తి, తత్సమానంగా ధరలను తగ్గించి సదరు లబ్ధిని కొనుగోలుదారు (స్వీకర్త)కు అందిస్తున్నదీ లేనిదీ ఎన్ఏపీఏ పరిశీలిస్తుంది. నమోదిత వ్యక్తికి సంబంధించిన ఫిర్యాదులను విచారించే అధికారం ఎన్ఏపీఏకి ఉంటుంది. ఒకవేళ ధరలను తత్సమానంగా తగ్గించని పక్షంలో తగ్గించాల్సిందిగా అతన్ని ఆదేశించవచ్చు. లేదా రిజిస్ట్రేషన్ ను రద్దు చేయవచ్చు. లేదా జరీమానా విధించవచ్చు. లేదా కొనుగోలుదారుకు చెందాల్సిన లబ్ధిని వడ్డీతో సహా తిరిగి ఇచ్చివేయాల్సిందిగా ఆదేశించవచ్చు.

**Q 34. What is Anti-Profiteering measure?**

***Ans.*** *As per section 171 of the CGST/SGST Act, any reduction in rate of tax on any supply of goods or services or the benefit of input tax credit shall be passed on to the recipient by way of commensurate reduction in prices. In pursuance of the powers conferred by this section, the government has constituted the National Anti-Profiteering Authority (NAPA). NAPA is required to examine whether input tax credits availed by any registered person or the reduction in the tax rate have actually resulted in a commensurate reduction in the price of the goods or services or both supplied by him.*

*NAPA has power to investigate cases against the registered person who has not passed on the benefits by way of commensurate reduction in prices and order reduction in prices, cancel registration, impose penalty and/or return to the recipient, an amount equivalent to the amount not passed on by way of commensurate reduction in prices along with interest.*

**ప్రశ్న 35: 2017 జూలై ఒకటో తేదీకి పూర్వం తయారై, తరలింపునకు నోచని వస్తువులపై ఎలాంటి పన్ను విధిస్తారు?**

**జవాబు:** 2017 జూలై ఒకటో తేదీకి పూర్వం తయారై, తరలింపునకు నోచని వస్తువులపై సెంట్రల్ ఎక్సైజ్ పన్ను నుంచి మినహాయించారు. 2017 జూన్ 30న జారీ చేసిన ధరల ప్రకటన నెం.12/2017-సీఈ (టారిఫ్ నోటిఫికేషన్)ని చూడండి. 2017 జూలై ఒకటో తేదీ తర్వాత ఆయా వస్తువులను తరలించినపుడు వర్తింపును బట్టి జీ.ఎస్.టీని చెల్లించాలి.

**Q 35. What tax will be levied on goods manufactured but not cleared from factory before 01.07.2017?**

***Ans.*** *Goods manufactured, but not cleared from factory before 01.07.2017 have been exempted from Central Excise duty vide Tariff Notification No. 12/2017-CE dated 30.06.2017. Appropriate GST will have to be paid whenever the goods are cleared after 01.07.2017.*

**ప్రశ్న 36: జీ.ఎస్.టీ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు మిశ్రమ అధికార సంక్రమణానికి అవకాశం ఉందా?**

**జవాబు:** అవును, ఉంది. సీజీఎస్టీ చట్టం-2017 సెక్షను 6 (1) ప్రకారం, ఎస్జీఎస్టీ / యూటీజీఎస్టీ చట్టంకింద నియమితులైన అధికారులు సీజీఎస్టీ/ ఐజీఎస్టీ చట్ట ప్రయోజనాల విషయంలో అధీకృతమైన అధికారులే. అయితే మండలి సిఫారసులకు అనుగుణంగా ప్రభుత్వం జారీ చేసే ఉత్తర్వులకు లోబడి ఇది అమలవుతుంది. ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ కింద అధీకృత అధికారులుగా కేంద్ర ప్రభుత్వ అధికారులు

వ్యవహరించేందుకు ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీలో ఇదే తరహా నిబంధనలు ఉన్నాయి. వాపసు ఇవ్వాల్సిన డబ్బులకు సంబంధించిన ఆదేశాలు, సంబంధిత ప్రక్రియల అమలు కోసం మిశ్రమ అధికార సంక్రమణ రాష్ట్ర అధికారుల విషయమై... 13/10/2017 తేదీన జారీ అయిన నోటిఫికేషన్ నెం. 39/2017- సెంట్రల్ ట్యాక్స్, 13/10/2017 తేదీన జారీ అయిన నోటిఫికేషన్ నెం. 11/2017- సమీకృత పన్ను జారీ అయ్యాయి.

**Q 36. Is there any provision for cross empowerment of officers of State and Central Government under GST?**

***Ans.*** *Yes. As per Section 6 (1) of CGST Act, 2017, the officers appointed under the SGST / UTGST Act are authorised to be the proper officers for the purposes of CGST/IGST Act, subject to such conditions as the Government shall, on the recommendations of the Council, by notification, specify. Similar provisions in the SGST/UTGST Act empower the central government officials to be the proper officers under the SGST/UTGST Act. Notification no. 39/2017-Central Tax dated 13/10/2017 and Notification no. 11/2017 – Integrated Tax dated 13/10/2017 have been issued in order to cross-empower State Tax officers for processing and grant of refund.*

*****

# పన్ను విధింపు మరియు పన్ను నుండి మినహాయింపు

## 2. పన్ను విధింపు మరియు పన్ను నుండి మినహాయింపు

## (Levy of and Exemption from Tax)

### ప్రశ్న 1: జీఎస్టీ విధింపు అధికారం ఎక్కడినుంచి గ్రహించబడింది?

**జవాబు:** రాజ్యాంగ (101వ సవరణ) చట్టం-2016ద్వారా ప్రవేశపెట్టిన రాజ్యాంగంలోని 246ఎ అధికరణం ప్రకారం పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఈ ఉమ్మడి అధికారాలు సంక్రమించాయి. తదనుగుణంగా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీలకు సంబంధించి చట్టసభలు చట్టాలను రూపొందించవచ్చు. అయితే, 269ఎ అధికరణంతో సంధానించిన 246ఎ అధికరణంలోని 2వ ప్రకరణం మేరకు అంతర్రాష్ట్ర వర్తకం లేదా వాణిజ్యంపై సమీకృత వస్తుసేవల పన్ను (IGST) చట్టం చేయగల విశేష అధికారాన్ని పార్లమెంటుకు కల్పిస్తోంది.

### Q 1. Where is the power to levy GST derived from?

***Ans.*** *Article 246A of the Constitution, which was introduced by the Constitution (101st Amendment) Act, 2016 confers concurrent powers to both, Parliament and State Legislatures to make laws with respect to GST i. e. central tax (CGST) and state tax (SGST) or union territory tax (UTGST). However, clause 2 of Article 246A read with Article 269A provides exclusive power to the Parliament to legislate with respect to inter-State trade or commerce i.e. integrated tax (IGST).*

### ప్రశ్న 2: జీఎస్టీ కింద పన్ను పరిధిలోకి వచ్చే అంశాలేమిటి?

**జవాబు:** వస్తువులు, సేవలు లేదా రెండింటి సరఫరాలు జీఎస్టీ కింద పన్ను విధింపు పరిధిలోకి వస్తాయి. రాష్ట్రాల పరిధిలో సరఫరాలపై సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీలను విధిస్తారు. అంతర్రాష్ట్ర సరఫరాలపై ఐజీఎస్టీ విధిస్తారు.

### Q 2. What is the taxable event under GST?

***Ans.*** *Taxable event under GST is supply of goods or services or both. CGST and SGST/ UTGST will be levied on intra-State supplies. IGST will be levied on inter-State supplies.*

**ప్రశ్న 3: ప్రతిఫలం లేని సరఫరాలు కూడా జీఎస్టీ కింద సరఫరాలుగా పరిగణనలోకి వస్తాయా?**

**జవాబు:** అవును. అయితే, సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని షెడ్యూలు I నిర్దేశిస్తున్న కార్యకలాపాలు మాత్రమే పరిగణనలోకి వస్తాయి. ఇదే నిబంధనను ఐజీఎస్టీ, యూటీజీఎస్టీలలోనూ అనువర్తింపజేశారు. ఉత్పాదక వస్తువులు/ ముడి సరకులు ఒక పని నిమిత్తం కార్మికుని వద్దకు సరఫరా అయి, నిర్ణీత కాలవ్యవధిలో అవి తిరిగిరాని పక్షంలో సరఫరా అయిన ఉత్పాదక వస్తువులను "సరఫరాలు"గానే భావిస్తారు.

**Q 3. Whether supplies made without consideration will also come within the purview of supply under GST?**

***Ans.*** *Yes, but only those activities which are specified in Schedule I to the CGST Act / SGST Act. The said provision has been adopted in IGST Act as well as in UTGST Act also. In cases where the inputs/ capital goods sent for job work are not returned with in the specified time limit, the supplies made by the principal to job worker will also be deemed to be a supply.*

**ప్రశ్న 4: దాతృత్వ సంస్థ నిత్యావసర వస్తువులు ఇవ్వడమూ పన్ను విధించదగిన కార్యకలాపాల పరిధిలోకి వస్తుందా?**

**జవాబు:** ఆదాయపు పన్ను చట్టం -1961, సెక్షన్ 12 ఏఏ కింద నమోదైన సంస్థలు అందించే సేవలు పన్నుల పరిధిలోకి రావు. చూడండి. నోటిఫికేషన్ నెం.12/2017-సెంట్రల్ టాక్స్ (రేటు) తేదీ: 28.06.2017.

**Q 4. Will activities of charitable institutions be taxable under GST?**

***Ans.*** *Services of charitable activities by an entity registered under Section 12AA of the Income Tax Act, 1961 is exempt vide Notification no.12/2017-Central Tax (Rate) dated 28.06.2017.*

**ప్రశ్న 5: ఏదైనా లావాదేవీని వస్తు సేవల సరఫరాగా ప్రకటించే అధికారం ఎవరికుంటుంది?**

**జవాబు:** జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ అధికారం ఉంటుంది. ఆ మేరకు ఏదైనా లావాదేవీని సేవా ప్రదానం కిందకురాని వస్తు సరఫరాగానో లేక వస్తు సరఫరా కిందకు రాని సేవా ప్రదానంగానో లేక అటు వస్తు సరఫరా, ఇటు సేవా ప్రదానం రెండింటి కిందకూ రానిదిగానో కేంద్ర, రాష్ట్రాలు ప్రకటించవచ్చు.

**Q 5. Who can notify a transaction to be supply of goods or services?**

***Ans.*** *Central Government or State Government, on the recommendations of the GST Council, can notify an activity to be the supply of goods and not supply of services or supply of services and not supply of goods or neither a supply of goods nor a supply of services.*

**ప్రశ్న 6: సాముదాయిక (కాంపోజిట్), మిశ్రమ (మిక్స్ డ్) వస్తు సరఫరాలంటే ఏమిటి? ఇవి ఒకదానికొకటి భిన్నమని ఎలా చెప్పగలం?**

**జవాబు:** వ్యాపార సహజ లేదా సాధారణ నిర్వహణ క్రమంలో భాగంగా పన్ను విధించదగిన రెండు లేదా అంతకన్నా ఎక్కువ వస్తువులు/సేవలు లేదా రెండూ కలిపి లేదా ఒకదానితో మరొకటి జతగా చేసే సరఫరాలను 'సాముదాయిక సరఫరా'లుగా పరిగణిస్తారు. ఉదాహరణకు... ఒక వినియోగదారు టెలివిజన్ కొంటే దానితోపాటు పూచీ పత్రం (వారంటీ), నిర్వహణ కాంట్రాక్టు కలిసి ఉన్నప్పుడు దాన్ని సాముదాయిక సరఫరాగా పరిగణించాలి. ఇక్కడ టీవీ ప్రధాన సరఫరా కాగా, వారంటీతోపాటు నిర్వహణ సేవ అనుబంధంగా ఉంటాయి.

ఇక మిశ్రమ సరఫరా విషయానికొస్తే... సాధారణంగా విడివిడిగా సరఫరా చేయదగిన ఒకటికన్నా ఎక్కువ సమ్మేళనంతో కూడిన వస్తువులు/సేవలను లేదా రెండింటి

మిశ్రమాన్ని లేదా ఒకదానికొకటి జతగా చేసేవాటిని మిశ్రమ సరఫరాలుగా పరిగణించవచ్చు. ఉదాహరణకు... ఓ దుకాణదారు రిఫ్రిజిరేటర్‌తోపాటు పానీయాలు నిల్వచేసే సీసాలు విక్రయించడం... ఈ రెండింటినీ వాటి ధరల ప్రకారం వేర్వేరుగా కూడా సులభంగానే అమ్మవచ్చు.

**Q 6. What are composite supply and mixed supply? How are these two different from each other?**

***Ans.*** *Composite supply is a supply consisting of two or more taxable supplies of goods or services or both or any combination thereof, which are bundled in natural course and are supplied in conjunction with each other in the ordinary course of business and where one of which is a principal supply. For example, when a consumer buys a television set and he also gets warranty and a maintenance contract with the TV, this supply is a composite supply. In this example, supply of TV is the principal supply, warranty and maintenance service are ancillary.*

*Mixed supply is combination of more than one individual supplies of goods or services or any combination thereof made in conjunction with each other for a single price, which can ordinarily be supplied separately. For example, a shopkeeper selling storage water bottles along with refrigerator. Bottles and the refrigerator can easily be priced and sold separately.*

**ప్రశ్న 7: జీఎస్టీ కింద సాముదాయిక సరఫరా, మిశ్రమ సరఫరాలను ఎలా పరిగణలోకి తీసుకుంటారు?**

**జవాబు:** సాముదాయిక సరఫరాను ప్రధాన సరఫరాగా పరిగణిస్తారు. మిశ్రమ సరఫరాను అధికశాతం పన్ను విధించదగిన నిర్దిష్ట వస్తువులు లేదా సేవలుగా పరిగణిస్తారు.

**Q 7. What is the treatment of composite supply and mixed supply under GST?**

***Ans.*** *Composite supply shall be treated as supply of the principal supply. Mixed supply would be treated as supply of that particular goods or services which attracts the highest rate of tax.*

**ప్రశ్న 8: జీఎస్టీ కింద అన్ని రకాల వస్తువులు, సేవలు పన్ను విధించదగినవేనా?**

**జవాబు:** మానవ వినియోగానికి ఉద్దేశించిన ఆల్కహాల్ కలిసిన మద్యం మినహా అన్ని వస్తువులు, సేవల సరఫరాలు జీఎస్టీకింద పన్ను విధించదగినవే. అయితే, పెట్రోలియం ఉత్పత్తులైన.... ముడి చమురు, హైస్పీడ్ డీజిల్, మోటారు ఇంధనం (పెట్రోలు), సహజవాయువు, విమాన ఇంధనం (ATF)లపై పన్ను అమలు తేదీని ఇంకా నిర్ణయించలేదు. వీటిని ఏ తేదీనుంచి జీఎస్టీ పరిధిలో చేర్చేదీ జీఎస్టీ మండలి సిఫారసు మేరకు ప్రభుత్వం ప్రకటిస్తుంది.

**Q 8. Are all goods and services taxable under GST?**

**Ans.** Supplies of all goods and services are taxable except alcoholic liquor for human consumption. Supply of petroleum crude, high speed diesel, motor spirit (commonly known as petrol), natural gas and aviation turbine fuel shall be taxable with effect from a future date. This date would be notified by the Government on the recommendations of the GST Council.

**ప్రశ్న 9: ఎదురు చెల్లింపు (రివర్స్ చార్జ్) అంటే ఏమిటి?**

**జవాబు:** కొన్ని ప్రత్యేకించిన వర్గంలోని వస్తువులు, సేవలను సరఫరా చేసేవారు కాకుండా వాటిని స్వీకరించేవారిపై పన్ను చెల్లింపు బాధ్యత ఉండటాన్నే ఎదురు చెల్లింపుగా పేర్కొంటారు.

**Q 9. What is meant by Reverse Charge?**

***Ans.*** *It means the liability to pay tax is on the recipient of supply of goods and services instead of the supplier of such goods or services in respect of notified categories of supply.*

**ప్రశ్న 10: ఎదురు చెల్లింపు పద్ధతి కేవలం సేవలకే పరిమితమా?**

**జవాబు:** లేదు. జీఎస్టీ మండలి సిఫారసు ప్రకారం ప్రభుత్వ ప్రకటనకు అనుగుణంగా వస్తువులు, సేవలు రెండింటికీ ఎదురు చెల్లింపు పద్ధతి వర్తిస్తుంది. నోటిఫికేషన్ నెం.4/2017-సెంట్రల్ ట్యాక్స్ (రేటు), 13/2017-సెంట్రల్ ట్యాక్స్ (రేటు)... రెండూ 28/06/2017న జారీ అయినవే. ఐజీఎస్టీ చట్టం ప్రకారం కూడా ఇలాంటి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. నమోదుకాని వ్యక్తుల నుంచి వచ్చే సరఫరాలను తీసుకునే నమోదిత వ్యక్తులకు ఎదురు చెల్లింపు (రివర్స్ చార్జ్)లు వర్తిస్తాయి. నమోదు కాని వ్యక్తుల నుంచి తీసుకునే సరఫరాలకు ఎదురు చెల్లింపు (రివర్స్ చార్జ్)ల వర్తింపును సీజీఎస్టీ, ఐజీఎస్టీ చట్టాల్లోని సెక్షన్ 9 (4), సెక్షన్ 5 (4) ప్రకారం 31.03.2018 వరకూ అమలు చేయరు.

**Q 10. Is the reverse charge mechanism applicable only to services?**

***Ans.*** *No, reverse charge applies to supplies of both goods and services, as notified by the Government on the recommendations of the GST Council. Notification no. 4/2017-Central Tax (Rate) and 13/2017- Central Tax (Rate) both dated 28/06/2017 have been issued. Similar*

*notifications have been issued under IGST Act also. Reverse charge also applies to supplies received by a registered person from unregistered persons. However, the provision of reverse charge liability on supplies received from unregistered persons, as provided in sections 9 (4) and 5 (4) of the CGST Act and the IGST Act respectively, have been kept in abeyance till 31.03.2018.*

**ప్రశ్న 11: నమోదుకాని వ్యక్తుల నుంచి సరఫరాల స్వీకరణవల్ల తలెత్తే సమస్యలేమిటి?**

**జవాబు:** నమోదుకాని వ్యక్తి నుంచి వస్తువులు, సేవలు పొందే నమోదిత స్వీకర్తపైనే ఎదురు చెల్లింపు విధానం ప్రకారం పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. నమోదు కాని వ్యక్తుల నుంచి తీసుకునే సరఫరాలకు ఎదురు చెల్లింపు (రివర్స్ చార్జ్)ల వర్తింపును 31.03.2018 వరకూ అమలు చేయరు.

**Q 11. What will be the implications in case of receipt of supply from unregistered persons?**

**Ans**. *In case of receipt of supply from an unregistered person, the registered person who is receiving goods or services shall be liable to pay tax under reverse charge mechanism. However, this provision (of reverse charge on supplies received from unregistered persons) have been kept in abeyance till 31.03.2018*

**ప్రశ్న 12: సరఫరాదారు లేదా స్వీకర్త కాకుండా మరే ఇతర వ్యక్తిమీదనైనా జీఎస్టీ కింద పన్ను చెల్లింపు బాధ్యత ఉంటుందా?**

**జవాబు:** ఉంటుంది. ఎలక్ట్రానిక్ వాణిజ్య కార్యకలాపాల నిర్వాహకుల ద్వారా పొందే వస్తు సేవల వర్గాలను కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తాయి. తదనుగుణంగా వాటిని అందజేసే ఆయా వాణిజ్య కార్యకలాపాల నిర్వాహకులపైనే పన్ను చెల్లింపు బాధ్యత ఉంటుంది. చట్టంలోని అన్ని నిబంధనలూ అటువంటి వారికి వర్తిస్తాయి గనుక ఆయా కేటగిరీల వస్తు సరఫరాలపై పన్నులను వారే చెల్లించాల్సి ఉంటుంది. సీజీఎస్టీ, ఐజీఎస్టీ చట్టాల ప్రకారం దీనికి సంబంధించి నోటిఫికేషన్ నెం.17/2017-సెంట్రల్ ట్యాక్స్ (రేటు)- తేదీ: 28.06.2017, నోటిఫికేషన్ నెం.14/2017-సమీకృత పన్ను (రేటు) తేదీ: 28.06.2017 జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఈ కింది సేవల్ని ప్రభుత్వం ప్రకటించింది.

ఎ) రేడియో టాక్సీ, మాటార్ క్యాబ్, మాక్సీ క్యాబ్, మోటార్ సైకిలు ద్వారా ప్రయాణికుల రవాణా.

బి) హోటళ్లు, ఆహార గృహాలు, వసతి గృహాలు, క్లబ్బులు, క్యాంప్ సైట్ల ద్వారా నివాస, వసతి కల్పనా సేవల్ని అందించేవారు సీజీఎస్టీ చట్టం సెక్షన్ 22, సబ్ సెక్షన్ 1 ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఆయా సర్వీసుల్ని ఎలక్ట్రానిక్ వాణిజ్య కార్యకలాపాల ద్వారా నిర్వహించే వారిని దీని నుంచి మినహాయించారు.

సి) గృహ నిర్వహణ విధానంలో ప్లంబింగ్, కార్పెంటరీ సేవలు అందించే వారికి ఇది

వర్తిస్తుంది. సీజీఎస్టీ చట్టం సెక్షన్ 22, సబ్ సెక్షన్ 1 ప్రకారం ఆయా సర్వీసుల్ని ఎలక్ట్రానిక్ వాణిజ్య కార్యకలాపాల ద్వారా నిర్వహించే వారిని దీని నుంచి మినహాయించారు.

**Q 12. Can any person other than the supplier or recipient be liable to pay tax under GST?**

***Ans.*** *Yes, the Government can specify categories of services the tax on which shall be paid by the electronic commerce operator, if such services are supplied through it and all the provisions of the Act shall apply to such electronic commerce operator as if he is the person liable to pay tax in relation to supply of such services. Notification No. 17/2017-Central Tax (rate) dated 28.06.2017 and Notification No. 14/2017-Integrated Tax (Rate) dated 28.06.2017 have been issued under the CGST Act and the IGST Act respectively in this regard. The following categories of services have been notified for the purpose:*

*a. services by way of transportation of passengers by a radio-taxi, motorcab, maxicab and motor cycle;*

*b. services by way of providing accommodation in hotels, inns, guest houses, clubs, campsites or other commercial places meant for residential or lodging purposes, except where the person supplying such service through electronic commerce operator is liable for registration under sub-section (1) of section 22 of the CGST Act;*

*c. services by way of house-keeping, such as plumbing, carpentering etc., except where the person supplying such service through electronic commerce operator is liable for registration under sub-section (1) of section 22 of the CGST Act.*

**ప్రశ్న 13: మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) కింద ఎంచుకోగల పన్ను చెల్లింపు పరిమితి ఏమిటి?**

**జవాబు:** మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) కింద పన్ను చెల్లింపు పరిమితి మునుపటి ఆర్థిక సంవత్సరపు మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం కోటి

రూపాయలుగా ఉంటుంది. ఆ మేరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కోటి రూపాయలదాకా వార్షిక వ్యాపార పరిమాణంపై లబ్ధి పొందవచ్చు. (స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఉన్న 9 రాష్ట్రాలు... 1. అరుణాచల ప్రదేశ్ 2. అస్సాం 3. మణిపూర్ 4. మేఘాలయ 5. మిజోరం 6. నాగాలాండ్ 7. సిక్కిం 8. త్రిపుర 9. హిమాచల ప్రదేశ్- వీటికి పరిమితి 75 లక్షలు).

**Q 13. What is the threshold for opting to pay tax under the composition scheme?**

***Ans.*** *The threshold for composition scheme is Rs. 1 Crore of aggregate turnover in the preceding financial year. The benefit of composition scheme can be availed up to the turnover of Rs. 1 Crore in current financial year. (75 lakhs for 9 special category states viz 1. Arunachal Pradesh, 2. Assam, 3. Manipur, 4. Meghalaya, 5. Mizoram, 6. Nagaland, 7. Sikkim, 8. Tripura, and 9. Himachal Pradesh)*

**ప్రశ్న 14: మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) కింద పన్నుల శాతం ఎలా ఉంటుంది?**

**జవాబు:** భిన్న రంగాలకు భిన్నమైన పన్నుశాతాలున్నాయి. సాధారణ వస్తు సరఫరా వ్యాపారుల విషయంలో... రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంలో వార్షిక వ్యాపార పరిమాణంపై 0.5 శాతంగా ఉంటుంది. ఒకవేళ తయారీదారు ఈ పథకాన్ని ఎంచుకున్నట్లయితే ఇది 1 శాతంగా ఉంటుంది. రెస్టారెంటు సేవాప్రదాత ఈ పథకాన్ని ఎంచుకుంటే పన్ను 2.5 శాతంగా ఉంటుంది. ఇది ఒక చట్టం కింద మాత్రమేకాగా, మరో చట్టం కింద కూడా అదే పన్ను శాతం వర్తించవచ్చు. మొత్తంమీద చూస్తే సాధారణ సరఫరాదారు, తయారీదారు, రెస్టారెంట్ సేవప్రదాతల విషయంలో మిశ్రమ పన్ను (కంపోజిషన్ స్కీం) వరుసగా (సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీలలో సంయుక్తంగా) 1 శాతం, 2 శాతం, 5 శాతంగా ఉంటుంది.

**Q 14. What are the rates of tax for composition scheme?**

***Ans.*** *There are different rates for different sectors. In normal cases of supplier of goods (i.e. traders), the composition rate is 0.5 % of the turnover in a State or Union territory. If the person opting for composition scheme is manufacturer, then the rate is 1% of the turnover in a State or Union territory. In case of restaurant services, it is 2.5% of the turnover in a State or Union territory. These rates are under one Act, and same rate would be applicable in the other Act also. So, effectively, the composition rates (combined rate under CGST and SGST/UTGST) are 1%, 2% and 5% for normal supplier (trader), manufacturer and restaurant service respectively.*

**ప్రశ్న 15: మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) వినియోగించుకున్న వ్యక్తి ఒక ఆర్థిక సంవత్సరంలో... ఉదాహరణకు డిసెంబరులోనే రూ.కోటి వార్షిక వ్యాపార పరిమాణాన్ని దాటితే తదుపరి ఏడాది మార్చి 31తో ముగిసే సదరు ఆర్థిక సంవత్సరంలో ఆ పథకం కిందనే పన్ను చెల్లించే అనుమతి లభిస్తుందా?**

**జవాబు:** లభించదు... మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం సదరు ఆర్థిక సంవత్సరంలో ఏ రోజున రూ.కోటి పరిమితి దాటుతుందో అదే రోజున ఈ పథకం వెసులుబాటు ముగిసిపోతుంది.

**Q 15. A person availing composition scheme during a financial year crosses the turnover of Rs.1 Crore during the course of the year i.e. say he crosses the turnover of Rs.1 Crore in December? Will he be allowed to pay tax under composition scheme for the remainder of the year i.e. till 31st March?**

***Ans.*** *No. The option availed shall lapse from the day on which his aggregate turnover during the financial year exceeds Rs.1 Crore.*

**ప్రశ్న 16: పలు సంస్థలు నమోదు చేసుకున్న పన్నువిధించదగిన వ్యక్తి వాటిలో కొన్నిటికి మాత్రమే మిశ్రమ పథకాన్ని (కంపోజిషన్ స్కీం) ఎంచుకునే వీలుందా?**

**జవాబు:** ఒకే శాశ్వత ఖాతా సంఖ్య (PAN)గల నమోదిత వ్యక్తులు ఎందరున్నా మిశ్రమ పథకాన్ని ఎంచుకోవలసిందే. వారిలో ఒకరు సాధారణ పథకాన్ని ఎంచుకున్నా ఇతరులు కూడా మిశ్రమ పథకానికి అనర్హులవుతారు.

**Q 16. Will a taxable person, having multiple registrations, be eligible to opt for composition scheme only for a few of registrations?**

***Ans.*** *All registered persons having the same Permanent Account Number (PAN) have to opt for composition scheme. If one registered person opts for normal scheme, others become ineligible for composition scheme.*

**ప్ర 17: ఒక తయారీదారు, ఒక సేవా ప్రదాత మిశ్రమ పథకాన్ని వినియోగించుకునే వీలుందా?**

**జవాబు:** ఉంది. సాధారణంగా ఒక తయారీదారు మిశ్రమ పథకాన్ని ఎంచుకోవచ్చు. అయితే, జీఎస్టీ మండలి సిఫారసుల మేరకు ప్రకటించే జాబితాలోని వస్తువుల తయారీదారుకు ఈ అవకాశం ఉండదు. ప్రకటిత వస్తువుల్లో కోకో (ధరల జాబితా శీర్షిక-21069020) సహిత, లేదా రహిత ఐస్ క్రీం, తినే ఇతర ఐసులూ, పొగాకు, పొగాకు బదులుగా వాడేందుకు తయారు చేసినవి (ధరల జాబితా శీర్షిక-24). ఇక రెస్టారెంట్లు మినహా మరే ఇతర సేవా రంగానికీ ఈ పథకం వర్తించదు.

**Q 17. Can composition scheme be availed of by a manufacturer and a service supplier?**

***Ans.*** *Yes, a manufacturer can opt for composition scheme generally. However, a manufacturer of goods, which would be notified on the recommendations of the GST Council, cannot opt for this scheme. The goods so notified are ice cream and other edible ice, whether or not containing cocoa (Tariff Heading-21050000), pan masala (Tariff Heading – 21069020) & tobacco and manufactured tobacco substitutes (Tariff Heading – 24). This scheme is not available for services sector, except restaurants.*

**ప్రశ్న 18: మిశ్రమ పన్ను చెల్లింపు పథకం ఎంపికకు అనర్హులెవరు?**

**జవాబు:** విస్తృతంగా పరికిస్తే... నమోదిత వ్యక్తులలో ఈ కింది వర్గాలవారు ఈ పథకానికి అర్హులు కారు.

(i) రెస్టారెంట్ సేవలుకాని ఇతర విధాల సేవాప్రదాతలు

(ii) సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ చట్టాల కింద పన్ను విధించదగని వస్తు సరఫరాదారులు

(iii) అంతర్రాష్ట్ర వస్తు సరఫరాదారులు

(iv) ఎలక్ట్రానిక్ వ్యాపార నిర్వాహకులద్వారా వస్తు సరఫరా చేసేవారు

(v) జాబితాలో ప్రకటించిన ఐస్ క్రీం, పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తుల తయారీదారులు

(vi) సాధారణ పన్ను వర్తింపుదారులు, ప్రవాసీ భారతీయ పన్ను వర్తింపుదారులు.

**Q 18. Who are not eligible to opt for composition scheme?**

***Ans.*** *Broadly, following categories of registered person are not eligible to opt for the composition scheme:*

*(i) supplier of services other than supplier of restaurant service;*

*(ii) supplier of goods which are not taxable under the CGST Act/SGST Act/UTGST Act;*

*(iii) an inter-State supplier of goods;*

*(iv) person supplying goods through an electronic commerce operator who is required to collect tax at source under section 52;*

*(v) manufacturer of certain notified goods such as Ice Cream, Pan Masala and Tobacco products;*

*(vi)* a casual taxable person and a non-resident taxable person.

**ప్రశ్న 19: మిశ్రమ పథకం  (కంపోజిషన్ స్కీం) కింద నమోదు చేసుకున్న వ్యక్తి ఉత్పాదక పన్ను మినహాయింపు (ITC) కోరే వీలుందా?**

**జవాబు:** లేదు. మిశ్రమ పథకం కింద నమోదు చేసుకున్న వ్యక్తి ఉత్పాదక పన్ను మినహాయింపు (ITC) కోరేందుకు అనర్హుడు.

**Q 19. Can the registered person under composition scheme claim input tax credit?**

***Ans.*** *No, registered person under composition scheme is not eligible to claim input tax credit.*

**ప్రశ్న 20: మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) కింద నమోదు చేసుకున్న వ్యక్తి నుంచి కొనుగోళ్లు చేసిన ఖాతాదారు తాను చెల్లించిన మిశ్రమ పన్నును ఉత్పాదక పన్ను మినహాయింపు కింద వాపసు కోరే అవకాశం ఉందా?**

**జవాబు:** లేదు. మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) కింద నమోదు చేసుకున్న వ్యక్తి నుంచి కొనుగోళ్లు చేసిన ఖాతాదారు తాను చెల్లించిన మిశ్రమ పన్నును ఉత్పాదక పన్ను మినహాయింపు కింద వాపసు కోరే అవకాశం ఉండదు. ఎందుకంటే మిశ్రమ పన్ను పథకం కిందగల సరఫరాదారులు పన్ను రసీదు జారీ చేయలేరు.

**Q 20. Can the customer who buys from a registered person who is under the composition scheme claim composition tax as input tax credit?**

***Ans.*** *No, customer who buys goods from registered person who is under composition scheme is not eligible for composition input tax credit because a composition scheme supplier cannot issue a tax invoice.*

**ప్రశ్న 21: మిశ్రమ పన్నును వినియోగదారుల నుంచి వసూలు చేసే వీలుందా?**

**జవాబు:** లేదు. మిశ్రమ పథకం కింద నమోదైన వ్యక్తి పన్ను రసీదు జారీచేసే అవకాశం లేదుగనుక సరఫరాదారు హోదాలో వినియోగదారుల నుంచి పన్ను వసూలు చేసేందుకు అనుమతి లేదు.

**Q 21. Can composition tax be collected from customers?**

***Ans.*** *No, the registered person under composition scheme is not permitted to collect tax. It means that a composition scheme supplier cannot issue a tax invoice.*

**ప్రశ్న 22: మిశ్రమ పథకం కింద నమోదు అర్హత నిర్ధారణ కోసం మొత్తం వార్షిక వ్యాపార పరిమాణాన్ని లెక్కించడం ఎలా?**

**జవాబు:** మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం లెక్కించే పద్ధతిని చట్టంలోని సెక్షన్ 2(6) వివరిస్తుంది. దీని ప్రకారం "మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం" అంటే ఒకే శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)గల ఒక వ్యక్తి నుంచి వెలుపలికి వెళ్లే అన్ని సరఫరాలు (పన్ను విధించదగిన+మినహాయించదగిన సరఫరాలు+ఎగుమతులు+అంతర్రాష్ట్ర సరఫరాలు) పరిగణనలోకి వస్తాయి. అయితే, ఇందులోనుంచి అతడు చెల్లించిన కేంద్ర (సీజీఎస్టీ), రాష్ట్ర (ఎస్జీఎస్టీ), కేంద్రపాలిత ప్రాంత (యూటీజీఎస్టీ), సమీకృత (ఐజీఎస్టీ) పన్నును, పరిహార రుసుమును తీసివేయాలి. అలాగే మొత్తం వార్షిక వ్యాపార పరిమాణాన్ని లెక్కించేటపుడు ఎదురు చెల్లింపు పద్ధతికింద పన్ను చెల్లించి కొనుగోలు చేసిన వస్తుసేవల విలువను పరిగణనలోకి తీసుకోరాదు.

**Q 22. How to compute 'aggregate turnover' to determine eligibility for composition scheme?**

***Ans.*** *The methodology to compute aggregate turnover is given in Section 2(6). Accordingly, 'aggregate turnover' means value of all outward supplies (taxable supplies +exempt supplies +exports + inter-state supplies) of a person having the same PAN and it excludes taxes levied under central tax (CGST), State tax (SGST), Union territory tax (UTGST), integrated tax(IGST) and compensation cess. Also, the value of inward supplies on which tax is payable under reverse charge is not taken into account for calculation of 'aggregate turnover'.*

**ప్రశ్న 23: నిబంధనలకు విరుద్ధంగా మిశ్రమ పథకం కింద నమోదు చేసుకున్న వ్యక్తి ఎలాంటి శిక్షా పరిణామాలను ఎదుర్కోనాల్సి ఉంటుంది?**

**జవాబు:** పన్ను విధించదగిన వ్యక్తి తనకు అర్హత లేకపోయినా నిబంధనలను ఉల్లంఘించి మిశ్రమ పథకం కింద పన్ను చెల్లించినట్లయితే సెక్షన్ 73 నిబంధనలకింద శిక్షార్హుడవుతాడు లేదా పూర్తి పన్నుతోపాటు జరిమానా విధించేందుకు సెక్షన్ 74ను వర్తింపజేయవచ్చు.

**Q 23. What are the penal consequences if a person opts for the composition scheme in violation of the conditions?**

***Ans.*** *If a taxable person has paid tax under the composition scheme though he was not eligible for the scheme then the person would be liable to penalty and the provisions of section 73 or 74 shall be applicable for determination of tax and penalty.*

**ప్రశ్న 24: జీఎస్టీ విధింపు నుంచి ఏవైనా సరఫరాలను మినహాయించే అధికారాన్ని జీఎస్టీ చట్టం ప్రభుత్వానికి ఇచ్చిందా?**

**జవాబు:** ఇచ్చింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జీఎస్టీ మండలి సిఫారసుల మేరకు వస్తువులు, సేవలు లేదా రెండింటి సరఫరాపై కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా లేదా పాక్షికంగా కొన్ని షరతులకు లోబడి లేదా పూర్తిస్థాయిలో జీఎస్టీ విధింపును మినహాయించవచ్చు. అంతేగాక కొన్ని ప్రత్యేక స్వభావంగల పరిస్థితులున్నపుడు ప్రత్యేక ఉత్తర్వులద్వారా ఎలాంటి వస్తుసేవలనైనా పన్ను నుంచి మినహాయించవచ్చు. అలాగే సీజీఎస్టీ కింద మంజూరు చేసే మినహాయింపు ఏదైనా ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీ చట్టాల ప్రకారం కూడా వర్తించే వెసులుబాటును కల్పించింది.

**Q 24. Does the GST Law empower the Government to exempt supplies from the levy of GST?**

***Ans***. *Yes. In the public interest, the Central or the State Government can exempt either wholly or partly, on the recommendations of the GST council, the supplies of goods or services or both from the levy of GST either absolutely or subject to conditions. Further the Government can exempt,*

*under circumstances of an exceptional nature, by special order any goods or services or both. It has also been provided in the SGST Act and UTGST Act that any exemption granted under CGST Act shall be deemed to be exemption under the said Act.*

**ప్రశ్న 25: వస్తువులు, సేవలు లేదా రెండింటిపైనా వసూలు చేసిన మొత్తం పన్నుకు పూర్తిగా మినహాయింపు మంజూరు చేస్తే, ఏ వ్యక్తి అయినా పన్ను చెల్లించవచ్చా?**

**జవాబు:** లేదు... పన్ను విధింపునుంచి మినహాయించిన వస్తువులు లేదా సేవల సరఫరాదారు అమలులో ఉన్నదానికన్నా అధికశాతం పన్ను వసూలు చేసే వీల్లేదు.

**Q 25. When exemption from whole of tax on goods or services or both has been granted absolutely, can a person pay tax?**

***Ans.*** *No. Furthermore, if the goods are partly exempted, the person supplying exempted goods or services or both shall not collect the tax in excess of the effective rate.*

********

# రిజిస్ట్రేషన్

# 3. రిజిస్ట్రేషన్

# (Registration)

**ప్రశ్న 1: జీఎస్టీలో నమోదు (Registration) చేసుకుంటే ప్రయోజనమేమిటి?**

**జవాబు:** వస్తుసేవల పన్ను (GST) వ్యవస్థలో నమోదువల్ల వ్యాపారానికి కిందివిధమైన ప్రయోజనాలు సిద్ధిస్తాయి.

- వస్తువుల సరఫరాదారు లేదా సేవల ప్రదాతగా చట్టబద్ధమైన గుర్తింపు లభిస్తుంది.
- ఉత్పాదక వస్తుసేవల మీద చెల్లించిన పన్నుకు సరైన లెక్కలుంటాయి. ఈ పన్నును వ్యాపారంద్వారా సరఫరా చేసే వస్తువులు, సేవలు లేదా రెండింటిపైనా విధించే జీఎస్టీ చెల్లింపు కోసం వినియోగించుకోవచ్చు.
- వస్తుసేవల కొనుగోలుదారులు లేదా స్వీకర్తల నుంచి చట్టబద్ధంగా పన్ను వసూలు చేయడంతోపాటు వాటిపై వారు చెల్లించిన పన్నుల జమను తిరిగి వారికి సంక్రమింపజేయవచ్చు.
- జీఎస్టీ చట్టాలకింద అందుకోగల అన్ని హక్కులు, వివిధ ప్రయోజనాలు పొందే అర్హత లభిస్తుంది.

**Q 1. What is advantage of taking registration in GST?**

***Ans.*** *Registration under Goods and Service Tax (GST) regime will confer following advantages to the business:*

- *Legally recognized as supplier of goods or services.*
- *Proper accounting of taxes paid on the input goods or services which can be utilized for payment of GST due on supply of goods or services or both by the business.*
- *Legally authorized to collect tax from his purchasers and pass on the credit of the taxes paid on the goods or services supplied to purchasers or recipients.*

• *Getting eligible to avail various other benefits and privileges rendered under the GST laws.*

**ప్ర 2: జీఎస్టీలో నమోదు కాని వ్యక్తి ఉత్పాదక పన్ను జమ (ITC) కోరడం, పన్ను వసూలు చేయడం సాధ్యమా?**

**జవాబు:** సాధ్యం కాదు. జీఎస్టీలో నమోదుకాని వ్యక్తి తన ఖాతాదారులనుంచి పన్ను వసూలుకు అనర్హుడు. అలాగే తాను చెల్లించిన ఐటీసీని తిరిగి కోరడం అసాధ్యం.

**Q 2. Can a person without GST registration claim ITC and collect tax?**

***Ans.*** *No, a person without GST registration can neither collect GST from his customers nor can claim any input tax credit of GST paid by him.*

**ప్రశ్న 3: ఏ తేదీనుంచి నమోదు అమలులోకి వస్తుంది?**

**జవాబు:** నమోదు చేసుకోవాల్సిన బాధ్యత వర్తించే తేదీ నుంచి 30 రోజుల్లోగా దరఖాస్తు చేసుకున్నట్లయితే నమోదు బాధ్యత వర్తించే తేదీనుంచే అది అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు;

నమోదు బాధ్యత వర్తించే తేదీనుంచి 30 రోజుల తర్వాత దరఖాస్తు సమర్పిస్తే, నమోదు మంజూరు తేదీనుంచి అది అమలులోకి వస్తుంది;

పన్ను చెల్లింపు పరిమితి మినహాయింపు పరిధిలోనే ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి నమోదు చేసుకోవాలన్న ఆదేశాలు జారీ అయిన నాటినుంచే అమలులోకి వస్తుంది.

**Q 3. What will be the effective date of registration?**

***Ans.*** *Where the application for registration has been submitted within thirty days from the date on which the person becomes liable to registration, the effective date of registration shall be the date on which he became liable for registration.*

*Where an application for registration has been submitted by the applicant after thirty days from the date of his becoming liable to registration, the effective date of registration shall be the date of grant of registration.*

*In case of a person taking registration voluntarily while being within the threshold exemption limit for paying tax, the effective date of registration shall be the date of order of registration.*

### ప్రశ్న 4: జీఎస్టీ చట్టం కింద నమోదు చేసుకోవాల్సిన బాధ్యతగల వ్యక్తులెవరు?

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం-2017లోని సెక్షన్ 22 ప్రకారం... ఒక ఆర్థిక సంవత్సరంలో నమోదుకు నిర్దేశించిన రూ.20 లక్షల సగటు వ్యాపార పరిమాణ పరిమితి దాటినవారు, ఈ చట్టంకింద పన్ను విధించదగిన వస్తువులు లేదా సేవల సరఫరాదారు (అతడి ప్రతినిధిసహా)లైన ప్రతి ఒక్కరిపైనా ఆయా రాష్ట్ర, లేదా కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీ, పుదుచ్చేరిలో స్వయంగా నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ఉంది;

దేశంలోని 11 ప్రత్యేక హోదాగల రాష్ట్రాల విషయానికొస్తే (భారత రాజ్యాంగంలోని అధికరణం 279ఎ(4)(జి)లో పేర్కొన్న విధంగా) నమోదు బాధ్యత వ్యాపార పరిమాణం పరిమితి రూ.10 లక్షలు మాత్రమే;

దీంతోపాటు చట్టంలోని సెక్షన్ 24 పేర్కొంటున్న ప్రకారం వ్యాపార పరిమాణ పరిమితి రూ.20 లక్షలు దాటకపోయినా కొన్ని వర్గాల సరఫరాదారులు తప్పక నమోదు చేసుకోవాల్సి ఉంటుంది;

మరోవైపు సెక్షన్ 23 ప్రకారం వ్యవసాయోత్పత్తులు సరఫరా చేసే వ్యవసాయదారులు; జీఎస్టీ చట్టం కింద పన్ను విధించదగని లేదా పూర్తిగా పన్ను మినహాయించిన ప్రత్యేక జాబితాలోని వస్తుసేవలను మాత్రమే సరఫరా చేసే వ్యక్తులకు నమోదు చేసుకోవాల్సిన బాధ్యత లేదు.

**Q 4. Who are the persons liable to take a Registration under the GST Law?**

***Ans.*** *As per Section 22 of the CGST/SGST Act 2017, every supplier (including his agent) who makes a taxable supply i.e. supply of goods and / or services which are leviable to tax under GST law, and his aggregate turn over in a financial year exceeds the threshold limit of twenty lakh rupees shall be liable to register himself in the State or the Union territory of Delhi or Puducherry from where he makes the taxable supply.*

In case of eleven special category states (as mentioned in Art.279A(4)(g) of the Constitution of India), this threshold limit for registration liability is ten lakh rupees.

Besides, Section 24 of the Act mentions certain categories of suppliers, who shall be liable to take registration even if their aggregate turnover is below the said threshold limit of 20 lakh rupees.

On the other hand, as per Section 23 of the Act, an agriculturist in respect of supply of his agricultural produce; as also any person exclusively making supply of non-taxable or wholly exempted goods and/or services under GST law will not be liable for registration.

**ప్రశ్న 5: సగటు వ్యాపార పరిమాణం అంటే ఏది?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2 (6) ప్రకారం "సగటు వ్యాపార పరిమాణం"లో కింది సగటు విలువలు ఇమిడి ఉంటాయి:-

ఒకే శాశ్వత ఖాతా సంఖ్య (PAN)గల వ్యక్తి చేసిన...

(i) పన్ను విధించదగిన అన్ని సరఫరాలు;

(ii) మినహాయింపుగల అన్ని సరఫరాలు;

(iii) ఎగుమతి చేసిన వస్తుసేవలు;

(iv) అన్నిరకాలైన అంతర్రాష్ట్ర సరఫరాలు;

పైన పేర్కొన్న వాటన్నిటినీ అఖిలభారత ప్రాతిపదికన లెక్కించాలి. అందులోనుంచి సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీ, ఐజీఎస్టీ చట్టాలకింద వసూలు చేసిన పన్నుల మొత్తాన్ని తీసివేయాలి. పన్ను విధించదగిన వ్యక్తి స్వయంగాగానీ, తన ప్రతినిధులుద్వారాగానీ చేసిన అన్ని సరఫరాలూ సగటు వ్యాపార పరిమాణంలో

భాగంగా ఉంటాయి;

ఎదురు చెల్లింపు పద్ధతిలో సరఫరాలు చేసి ఉన్నా, స్వీకరించి ఉన్నా వాటి విలువ సగటు వ్యాపార పరిమాణంలో చేరదు;

చిన్నచిన్న పనులు చేసేవారు తమ పని పూర్తిచేశాక దానికి సమకూడే విలువ ఆ పనివారి వ్యాపార పరిమాణంలో చేర్చదగినది కాదు. సదరు వస్తువు లేదా సేవనందించే ప్రధాన సరఫరాదారు చేసిన సరఫరాగానే దాన్ని పరిగణించి తదనుగుణంగా వారి వ్యాపార పరిమాణంలో చేర్చాలి.

**Q 5. What is aggregate turnover?**

***Ans.*** *As per section 2(6) of the CGST/SGST Act "aggregate turnover" includes the aggregate value of:*

*(i) all taxable supplies,*

*(ii) all exempt supplies,*

*(iii) exports of goods and/or service, and,*

*(iv) all inter-state supplies*

of a person having the same PAN.

*The above shall be computed on all India basis and excludes taxes charged under the CGST Act, SGST Act, UTGST Act, and the IGST Act. Aggregate turnover shall include all supplies made by the Taxable person, whether on his own account or made on behalf of all his principals.*

*Aggregate turnover does not include value of supplies on which tax is levied on reverse charge basis, and value of inward supplies.*

*The value of goods after completion of job work is not includible in the turnover of the job-worker. It will be treated as supply of goods by the principal and will accordingly be includible in the turnover of the Principal.*

**ప్రశ్న 6: నమోదు తప్పనిసరి అయ్యే పరిస్థితులేవి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 24 పేర్కొంటున్న ప్రకారం దిగువ తెలిపిన వర్గాల వ్యక్తులు కనీస పరిమితితో నిమిత్తం లేకుండా తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది:-

(i) కొన్ని రకాల హస్తకళల వస్తువుల తయారీ, అంతర్రాష్ట్ర సరఫరాలు చేసే వ్యక్తులు మినహాయించి పన్ను విధింపునకు అవకాశం ఉన్న ఇతర అంతర్రాష్ట్ర సరఫరాలు చేసే వ్యక్తులు.

(ii) కొన్ని రకాల హస్తకళల ఉత్పత్తులు, సరఫరాలు చేసే వారిని మినహాయించి సాధారణంగా పన్ను విధించదగిన వ్యక్తులు;

(iii) ఎదురు చెల్లింపు పద్ధతిలో పన్ను చెల్లించాల్సిన వ్యక్తులు;

(iv) చట్టంలోని సెక్షన్ 9, ఉప సెక్షన్ (5) కింద పన్ను చెల్లించాల్సిన ఎలక్ట్రానిక్ వ్యాపార నిర్వహణదారులు;

(v) పన్ను విధించదగిన ప్రవాసులు;

(vi) చట్టంలోని సెక్షన్ 51కింద పన్ను కోత పెట్టాల్సినవారు;

(vii) పన్ను విధించదగిన ఇతర నమోదైన వ్యక్తుల తరఫున ప్రతినిధిగా లేదా ఇతర రూపంలో వస్తుసేవలు సరఫరా చేసేవారు;

(viii) ఉత్పాదక సేవల పంపిణీదారు (చట్టంకింద విడిగా నమోదు చేసుకోవడంతో నిమిత్తం లేకుండా);

(ix) సెక్షన్ 9 (5)లో పేర్కొనని వస్తువులను ఎలక్ట్రానిక్ వాణిజ్యం ద్వారా సరఫరా చేస్తూ... సెక్షన్ 52 ప్రకారం మూలం వద్దే పన్నును వసూలు చేయాల్సిన వ్యక్తులు.

(x) ప్రతి ఎలక్ట్రానిక్ వ్యాణిజ్య నిర్వాహకులు

**(xi)** భారతదేశంలో నమోదుకాని వ్యక్తులకు దేశం వెలుపల నుంచి ఆన్‌లైన్ సమాచారం, డేటాబేస్ పునర్లభ్యత సేవలను అందించే వ్యక్తులు. దీంతోపాటు తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన వ్యక్తి, లేదా ఏ తరగతికి చెందిన వ్యక్తులు

అన్నది ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. ఏదిఏమైనా, తప్పనిసరి నమోదు నుంచి ప్రభుత్వం కొందరిని మినహాయించింది.

నోటిఫికేషన్ నెం. 32 /2017-సెంట్రల్ ట్యాక్స్- తేదీ: 15 /09 /2017 (పన్ను వర్తింపునకు అవకాశం ఉన్న హస్తకళల వస్తువుల సరఫరాలో ఉన్న సాధారణ పన్ను వర్తింపుదారులు), నోటిఫికేషన్ నెం. 65/2017-సెంట్రల్ ట్యాక్స్- (రేటు) తేదీ: 15/11/2017 (ఎలక్ట్రానిక్ వాణిజ్య విధానంలో సేవల్ని అందించేవారు).

**Q 6. Which are the cases in which registration is compulsory?**

***Ans.*** *The following categories of persons are required to be registered compulsorily irrespective of the threshold limit:*

*i) persons making any inter-State taxable supply, except persons making inter-state supply of certain handicraft goods, and services;*

*ii) casual taxable persons except persons making supply of certain handicraft goods;*

*iii) persons who are required to pay tax under reverse charge;*

*iv) persons who are required to pay tax under sub-section (5) of section 9;*

*v) non-resident taxable persons making taxable supply;*

*vi) persons who are required to deduct tax under section 51;*

*vii) persons who make taxable supply of goods or services on behalf of other registered taxable persons whether as an agent or otherwise;*

*viii) Input service distributor (whether or not separately registered under the Act);*

*ix) persons who supply goods, other than supplies specified under Section 9(5), through such e-commerce operator who is required to collect tax at source under section 52;*

*x) every electronic commerce operator;*

*xi) every person supplying online information and data base retrieval services from a place outside India to a person in India, other than a*

*registered person; and,*

*In addition, the Government may notify other person or class of persons who shall be required to be registered mandatorily.*

*The Government, however, has granted exemption from compulsory registration vide Notification no. 32/2017-Central Tax dated 15/09/2017 (casual taxable person making taxable supplies of handicraft goods) and Notification no. 65/2017-Central Tax (Rate) dated 15/11/2017 (supplier of services through an e-commerce platform).*

### ప్రశ్న 7: జీఎస్టీ కింద నమోదుకు కాలవ్యవధి ఎంత?

**జవాబు:** నమోదు బాధ్యత వర్తించే తేదీనుంచి 30 రోజుల్లోగా ప్రతి వ్యక్తి నిర్దేశిత నమోవు షరతులు-నిబంధనల ప్రకారం నిర్దేశిత విధానంలో నమోదు చేయించుకోవాలి. సాధారణంగా పన్ను విధించదగిన వ్యక్తి, పన్ను విధించదగిన ప్రవాసీ వ్యక్తి వ్యాపార ప్రారంభానికి కనీసం 5 రోజుల ముందు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి.

### Q 7. What is the time limit for taking a Registration under GST?

***Ans.*** *A person should take a Registration, within thirty days from the date on which he becomes liable to registration, in such manner and subject to such conditions as is prescribed under the Registration Rules. A Casual Taxable person and a non-resident taxable person should however apply for registration at least 5 days prior to commencement of business.*

### ప్రశ్న 8: ఒక వ్యక్తి ఒకే శాశ్వత ఖాతా సంఖ్యతో వేర్వేరు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లయితే ఒకే ఒకసారి నమోదు సరిపోతుందా?

**జవాబు:** సరిపోదు... నమోదు చేయించుకోవాల్సిన ప్రతి వ్యక్తి తాను ఏయే రాష్ట్రాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తుంటే ఆయా రాష్ట్రాల్లో వేర్వేరుగా నమోదు చేసుకోవాల్సిందే. తదనుగుణంగా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 22, ఉప సెక్షన్

(1)కి లోబడి జీఎస్టీ చెల్లించాల్సిందే.

**Q 8. If a person is operating in different states, with the same PAN number, whether he can operate with a single Registration?**

***Ans.*** *No. Every person who is liable to take a Registration will have to get registered separately for each of the States where he has a business operation and is liable to pay GST in terms of Sub-section (1) of Section 22 of the CGST/SGST Act.*

**ప్రశ్న 9: ఒక రాష్ట్రంలో బహుళ సంస్థలతో ప్రత్యక్ష వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తి భిన్నరకాల నమోదు చేయించుకునే వీలుందా?**

**జవాబు:** వీలుంది... సెక్షన్ 25లోని ఉప సెక్షన్ (2) ప్రకారం ఒక రాష్ట్రంలో బహుళ సంస్థలతో ప్రత్యక్ష వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తి ప్రతి వ్యాపారాన్నీ నిర్దిష్ట షరతుల మేరకు విడివిడిగా నమోదు చేసుకోవచ్చు.

**Q 9. Whether a person having multiple business verticals in a state can obtain different registrations?**

***Ans.*** *Yes. In terms of the proviso to Sub-Section (2) of Section 25, a person having multiple business verticals in a State may obtain a separate registration for each business vertical, subject to such conditions as prescribed in the registration rules.*

**ప్రశ్న 10: జీఎస్టీ చెల్లించే బాధ్యత లేకపోయినా ఒక వ్యక్తి స్వచ్ఛందంగా నమోదు చేసుకోగల వెసులుబాటు ఉందా?**

**జవాబు:** ఉంది... సెక్షన్ 25లోని ఉప సెక్షన్ (3) పేర్కొంటున్న మేరకు ఒక వ్యక్తికి జీఎస్టీ చెల్లించే బాధ్యత లేకపోవడంతోపాటు సెక్షన్ 22 కింద నమోదు చేసుకోవాల్సిన అవసరం లేకపోయినా స్వచ్ఛందంగా నమోదు చేసుకోవచ్చు. నమోదు చేసుకున్న పన్ను విధించదగిన వ్యక్తులకు వర్తించే చట్ట నిబంధనలన్నీ ఇటువంటి వ్యక్తులకూ వర్తిస్తాయి.

**Q 10. Is there a provision for a person to get himself voluntarily registered though he may not be liable to pay GST?**

***Ans.*** *Yes. In terms of Sub-section (3) of Section 25, a person, though not liable to be registered under Section 22 may get himself registered voluntarily, and all provisions of this Act, as are applicable to a registered taxable person, shall apply to such person.*

**ప్రశ్న 11: నమోదు కోసం శాశ్వత ఖాతా సంఖ్య తప్పనిసరిగా కలిగి ఉండాలా?**

**జవాబు:** అవును... సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 25(6) పేర్కొంటున్న మేరకు నమోదు కోసం ప్రతి వ్యక్తి ఆదాయపన్ను చట్టం-1961 (43/1961) ప్రకారం శాశ్వత ఖాతా సంఖ్య (PAN) కలిగి ఉండాలి.

అయితే, పైన పేర్కొన్న సెక్షన్ 25(6) ప్రకారం పాన్ బదులుగా సదరు వ్యక్తికి సెక్షన్ 51 కింద పన్ను కోత చేసి ఉండాలి. సదరు ఆదాయపన్ను చట్టం కింద పన్ను కోత వసూలు ఖాతా సంఖ్య (TAN) కలిగి ఉండాలి.

అలాగే సెక్షన్ 25(7) ప్రకారం పన్ను విధించదగిన ప్రవాసీ వ్యక్తికి నమోదు కోసం పాన్ తప్పనిసరి కాదు. నిర్దేశిత ఇతర పత్రాలలో దేనితోనైనా వారు నమోదు పొందవచ్చు.

**Q 11. Is possession of a Permanent Account Number (PAN) mandatory for obtaining a Registration?**

***Ans.*** *Yes. As per Section 25(6) of the CGST/SGST Act every person shall have a Permanent Account Number issued under the Income Tax Act,1961(43 of 1961) in order to be eligible for grant of registration.*

*However as per the proviso to the aforesaid section 25(6), a person required to deduct tax under Section 51, may have, in lieu of a PAN, a Tax Deduction and Collection Account Number issued under the said Income Tax Act, in order to be eligible for grant of registration.*

*Also, as per Section 25(7) PAN is not mandatory for a non-resident taxable person who may be granted registration on the basis of self-attested copy of valid passport.*

**ప్రశ్న 12: ఈ చట్టం కింద పన్నుల విభాగం స్వయంగా సముచిత అధికారిద్వారా ఒక వ్యక్తిని నమోదు చేయవచ్చా?**

**జవాబు:** చేయవచ్చు. సెక్షన్ 25 ఉప సెక్షన్ (8) ప్రకారం... నమోదు బాధ్యతగల వ్యక్తి సకాలంలో నమోదు పొందకపోతే సముచిత అధికారి ఈ చట్టం కింద లేదా అప్పటికి అమలులో ఉన్న ఏ ఇతర చట్టం కిందనైనా ఎలాంటి పక్షపాతానికి తావులేని చర్యలో భాగంగా నమోదు నిబంధనలకు అనుగుణంగా సదరు వ్యక్తిని నమోదు చేయవచ్చు.

**Q 12. Whether the Department through the proper officer, can suo-moto proceed to register of a Person under this Act?**

***Ans.*** *Yes. In terms of sub-section (8) of Section 25, where a person who is liable to be registered under this Act fails to obtain registration, the proper officer may, without prejudice to any action which may be taken under this Act, or under any other law for the time being in force, proceed to register such person in the manner as is prescribed in the Registration rules.*

**ప్రశ్న 13: నమోదు కోసం సమర్పించిన దరఖాస్తును సముచిత అధికారి తిరస్కరించవచ్చా?**

**జవాబు:** తిరస్కరించవచ్చు... సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 25 ఉప సెక్షన్ 10 ప్రకారం... నమోదు కోసం సమర్పించిన దరఖాస్తును తగిన పరిశీలన అనంతరం తిరస్కరించవచ్చు.

**Q 13. Whether the proper officer can reject an Application for Registration?**

***Ans.*** *Yes. In terms of sub-section 10 of section 25 of the CGST/SGST Act, the proper officer can reject an application for registration after due verification.*

**ప్రశ్న 14: ఏ వ్యక్తికైనా నమోదు మంజూరు శాశ్వతమా?**

**జవాబు:** అవును... ఒకసారి నమోదు మంజూరు ధ్రువీకరణ పత్రం జారీచేసిన తర్వాత అది స్వాధీనం/రద్దు/తాత్కాలిక లేదా సంపూర్ణ తిరస్కృతికి గురైతే తప్ప శాశ్వతంగా అమలులో ఉంటుంది.

**Q 14. Whether the Registration granted to any person is permanent?**

***Ans.*** *Yes, the registration Certificate once granted is permanent unless surrendered, cancelled, suspended or revoked.*

**ప్రశ్న 15: ఐక్యరాజ్యసమితి విభాగాలు జీఎస్టీ కింద నమోదు చేసుకోవడం అవసరమా?**

**జవాబు:** అవును... సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 25(9) ప్రకారం... గుర్తింపు పొందిన ఐక్యరాజ్యసమితి విభాగాలు, విదేశీ రాయబార లేదా దౌత్యాధికారుల కార్యాలయాలు, గుర్తింపు పొందిన అదే స్థాయిలోని వ్యక్తులు జీఎస్టీ పోర్టల్ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య (UIN) పొందాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల పరిధిలో ఈ గుర్తింపు సంఖ్య స్వరూపం సరిగ్గా వస్తుసేవల పన్ను గుర్తింపు సంఖ్య (GSTIN) స్వరూపంతో సరిపోలి ఉండాలి. ఈ విధంగా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందితేనే ప్రకటిత జాబితాలోని వస్తుసేవలను స్వీకరించిన తర్వాత వాటిపై పన్నులు వాపసు కోరే వెసులుబాటుతోపాటు ఇతరత్రా ప్రకటిత అంశాల విషయంలో ఉపయుక్తంగా ఉంటుంది.

**Q 15. Is it necessary for the UN bodies to get registration under GST?**

***Ans.*** *Yes. In terms of Section 25(9) of the CGST/SGST Act, all notified UN bodies, Consulate or Embassy of foreign countries and any other class of persons so notified would be required to obtain a unique identification number (UIN) from the GST portal. The structure of the said ID would be uniform across the States in conformity with GSTIN structure and the same will be common for the Centre and the States. This UIN will be needed for claiming refund of taxes paid on notified supplies of goods and services received by them, and for any other purpose as may be notified.*

**ప్రశ్న16. ఐరాస సంస్థలకు సరఫరాలు జరిపే పన్ను చెల్లింపుదారు బాధ్యతలు ఏమిటి?**

**జవాబు:**ఈ సంస్థలకు సరఫరాలు జరిపే పన్ను చెల్లింపుదారు ఇన్వాయిస్ లపై యూఐఎన్ నంబరు వేయాల్సి ఉంటుంది. సదరు సరఫరాలను రిజిస్టర్ చేసుకొన్న మరో వ్యాపార సంసథకు జరిపినదిగా (బీ2బీ) భావించాలి. ఆ ఇన్వాయిస్

లను సరఫరాదారు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**Q 16. What is the responsibility of the taxable person supplying to UN bodies?**

***Ans.*** *The taxable supplier supplying to these organizations is expected to mention the UIN on the invoices and treat such supplies as supplies to another registered person (B2B) and the invoices of the same will be uploaded by the supplier.*

**ప్రశ్న 17. ప్రభుత్వ సంస్థలు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరా?**

**జవాబు:** బయటికి సరఫరాలు జరుపని (కనుక రిజిస్ట్రేషన్ చేయించుకోల్సిన అవసరం లేదు), అదే సమయంలో అంతర్ రాష్ట్ర కొనుగోళ్లు జరిపే ప్రభుత్వకార్యాలయాలకు, పబ్లిక్ రంగ సంస్థలకు సంబందిత రాష్ట్రాల పన్ను అధికారులు విశిష్ట గుర్తింపు సంఖ్యను జీఎస్టీ పోర్టల్ ద్వారా కేటాయిస్తారు.

**Q 17. Is it necessary for the Govt. Organization to get registration?**

***Ans.*** *A unique identification number (ID) would be given by the respective state tax authorities through GST portal to Government authorities / PSUs not making outwards supplies of GST goods (and thus not liable to obtain GST registration) but are making inter-state purchases.*

**ప్రశ్న 18: సాధారణ పన్ను విధించదగిన వ్యక్తి అంటే ఎవరు?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2 (20) నిర్వచనం ప్రకారం... దేశంలో ఎక్కడా స్థిరమైన వ్యాపార స్థానం లేకపోయినా తన వ్యాపార కార్యకలాపాల్లో భాగంగా స్వయంగా లేదా ప్రతినిధిద్వారా లేదా ఇతర రూపాల్లో అప్పుడప్పుడూ వస్తువులు లేదా సేవల సరఫరా సంబంధిత లావాదేవీలు నిర్వహించే వ్యక్తి.

**Q 18. Who is a Casual Taxable Person?**

***Ans****. Casual Taxable Person has been defined in Section 2 (20) of the CGST/SGST Act meaning a person who occasionally undertakes transactions involving supply of goods and/or services in the course or furtherance of business, whether as principal, or agent or in any other capacity, in a State*

*or a Union territory where he has no fixed place of business.*

**ప్రశ్న 19: పన్ను విధించదగిన ప్రవాస వ్యక్తి అంటే ఎవరు?**

**జవాబు:** చట్టంలోని సెక్షన్ 2 (77) నిర్వచనం ప్రకారం... దేశంలో ఎక్కడా స్థిరమైన నివాసంతోపాటు వ్యాపార స్థానం లేకపోయినా తన వ్యాపార కార్యకలాపాల్లో భాగంగా స్వయంగా లేదా ప్రతినిధిద్వారా లేదా ఇతర రూపాల్లో అప్పుడప్పుడూ వస్తువులు లేదా సేవల సరఫరా సంబంధిత లావాదేవీలు నిర్వహించే ప్రవాసీ వ్యక్తి.

**Q 19. Who is a Non-resident Taxable Person?**

***Ans.** In terms of Section 2(77) of the CGST/SGST Act, a non-resident taxable person means any person who occasionally undertakes transactions involving supply of goods and/or services whether as principal or agent or in any other capacity, but who has no fixed place of business or residence in India.*

**ప్రశ్న 20: పన్ను విధించదగిన సాధారణ, ప్రవాసీ వ్యక్తులకు జారీచేసిన నమోదు ధ్రువీకరణ చెల్లుబాటు కాలం ఎంత?**

**జవాబు:** చట్టంలోని సెక్షన్ 27 (1), ఇతర నిబంధనల ప్రకారం... "పన్ను విధించదగిన సాధారణ వ్యక్తి", లేదా "పన్ను విధించదగిన ప్రవాసీ వ్యక్తి"కి జారీచేసిన నమోదు ధ్రువీకరణ చెల్లుబాటు కాలం వారు సమర్పించిన నమోదు దరఖాస్తులో పేర్కొన్న వ్యవధి వరకూ లేదా అమలులోకి వచ్చిన తేదీనుంచి 90 రోజుల వరకూ ఏది ముందైతే అప్పటిదాకా ఉంటుంది. అయితే, వారు కోరిన పక్షంలో సముచిత అధికారి ఈ వ్యవధిని మరో 90 రోజులకు మించకుండా పొడిగించవచ్చు.

**Q 20. What is the validity period of the Registration certificate issued to a Casual Taxable Person and non- Resident Taxable person?**

***Ans**. In terms of Section 27(1) read with proviso thereto, the certificate of registration issued to a "casual taxable person" or a "non-resident taxable person" shall be valid for a period specified in the application for registration or ninety days from the effective date of registration, whichever is earlier. However, the proper officer, at the request of the said*

*taxable person, may extend the validity of the aforesaid period of ninety days by a further period not exceeding ninety days.*

**ప్రశ్న 21: ఈ ప్రత్యేక విభాగం కింద నమోదు పొందే సమయంలో సాధారణ, ప్రవాసీ పన్ను విధించదగిన వ్యక్తులు ఏదైనా ముందస్తు పన్ను చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** అవును... "సహజంగా పన్ను విధించదగిన వ్యక్తులు" నమోదు కోసం ముందస్తు పన్ను చెల్లించే అవసరం లేకపోయినా "సాధారణ, ప్రవాసీ పన్ను విధించగిన వ్యక్తులు" దరఖాస్తు సమర్పించే సమయంలో ముందస్తు పన్ను జమ చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 27 (2), ఇతర నిబంధనల మేరకు వారు కోరిన నమోదు చెల్లుబాటు వ్యవధిలో సంభావ్య పన్ను బాధ్యతకు సమానమైన మొత్తాన్ని ముందస్తు పన్నుకింద జమ చేయాల్సి ఉంటుంది. తొలి దరఖాస్తులో కోరిన వ్యవధి లేదా 90 రోజులు ముగిసిన తర్వాత పొడిగింపు కోరినప్పుడూ ఇదే తరహాలో నమోదు పొడిగింపు కాలపు లేదా 90 రోజుల సంభావ్య పన్ను బాధ్యతకు సమానమైన మొత్తం ముందస్తు పన్నుగా జమ చేయాల్సి ఉంటుంది.

**Q 21. Is there any Advance tax to be paid by a Casual Taxable Person and Non-resident Taxable Person at the time of obtaining registration under this Special Category?**

***Ans.*** *Yes. While a normal taxable person does not have to make any advance deposit of tax to obtain registration, a casual taxable person or a non-resident taxable person*

*shall, at the time of submission of application for registration is required, in terms of Section 27(2) read with proviso thereto, to make an advance deposit of tax in an amount equivalent to the estimated tax liability of such person for the period for which the registration is sought. If registration is to be extended beyond the initial period of ninety days, an advance additional amount of tax equivalent to the estimated tax liability is to be deposited for the period for which the extension beyond ninety days is being sought.*

**ప్రశ్న 22: నమోదు ధ్రువీకరణ పత్రంలో సవరణలకు అనుమతి ఉందా?**

**జవాబు:** ఉంది... సెక్షన్ 28 ప్రకారం నమోదిత వ్యక్తి ధ్రువీకరణ పత్రంలో సవరణ కోసం

సమర్పించిన దరఖాస్తులో ఇచ్చిన సమాచారం ఆధారంగా లేదా సముచిత అధికారి స్వీయ నిర్ధారణ ప్రకారం నమోదిత వివరాలలో సవరణలకు ఆమోదం తెలపవచ్చు లేదా తిరస్కరించవచ్చు. అయితే, సవరణ కోసం దరఖాస్తు స్వీకరించిన తర్వాత 15 సాధారణ పనిదినాల్లోగా ఈ నిర్ణయం తీసుకోవాలి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... ధ్రువీకరణ పత్రంలోని నిర్దిష్ట కీలకాంశాల సమాచారం సవరణకు మాత్రమే సముచిత అధికారి అనుమతి వర్తిస్తుంది. ఇతర అంశాల్లోని సమాచార సవరణ కావాలంటే జీఎస్టీ ఉమ్మడి పోర్టల్ ద్వారా దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది.

**Q 22. Whether Amendments to the Registration Certificate is permissible?**

**Ans.** *Yes. In terms of Section 28, the proper officer may, on the basis of such information furnished either by the registrant or as ascertained by him, approve or reject amendments in the registration particulars within a period of 15 common working days from the date of receipt of application for amendment.*

*It is to be noted that permission of the proper officer for making amendments will be required for only certain core fields of information, whereas for the other fields, the certificate of registration shall stand amended upon submission of application in the GST common portal.*

**ప్రశ్న 23: ధ్రువీకరణ పత్రం రద్దుకు అనుమతి ఉంటుందా?**

**జవాబు:** ఉంటుంది... సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 29లో పేర్కొన్న పరిస్థితులకు అనుగుణంగా సముచిత అధికారి నమోదు ధ్రువీకరణ పత్రం రద్దు చేయవచ్చు. పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి లేదా అతని మరణానంతరం చట్టబద్ధ వారసులు నిర్దేశిత రూపంలో సమర్పించే దరఖాస్తు మేరకు లేదా స్వీయ విచక్షణ ప్రకారం సముచిత అధికారి నిర్దేశిత వ్యవధి, విధివిధానాలకు అనుగుణంగా నమోదు ధ్రువీకరణను రద్దు చేయవచ్చు. నమోదు నిబంధనల ప్రకారం (స్వీయ నిర్ణయం మేరకు సముచిత అధికారి రద్దుకు ప్రతిపాదించిన పక్షంలో) సంజాయిషీ నోటీసుకు సమాధానం అందుకున్న తర్వాత లేదా రద్దు కోసం (పన్ను విధించదగిన

వ్యక్తి లేదా చట్టబద్ధ వారసులు) దరఖాస్తు సమర్పించిన తేదీ నుంచి 30 రోజుల్లోగా రద్దు ఉత్తర్వులు జారీచేయాల్సి ఉంటుంది.

**Q 23. Whether Cancellation of Registration Certificate is permissible?**

***Ans.*** *Yes. Any Registration granted under this Act may be cancelled by the Proper Officer, in circumstances mentioned in Section 29 of the CGST/SGST Act. The proper officer may, either on his own motion or on an application filed, in the prescribed manner, by the registered taxable person or by his legal heirs, in case of death of such person, cancel the registration, in such manner and within such period as may be prescribed. As per the Registration Rules, an order for cancellation is to be issued within 30 days from the date of receipt of reply to SCN (in cases where the cancellation is proposed to be carried out suo moto by the proper officer) or from the date of receipt of application for cancellation (in case where the taxable person/legal heir applies for such cancellation)*

**ప్రశ్న 24: సీజీఎస్టీ కింద నమోదు ధ్రువీకరణ రద్దుచేస్తే ఎస్జీఎస్టీ చట్టం కింద కూడా అది వర్తిస్తుందా?**

**జవాబు:** అవును... ఒక చట్టం (ఉదాహరణకు సీజీఎస్టీ) కింద నమోదు ధ్రువీకరణ రద్దయిన పక్షంలో ఇతర చట్టం (సెక్షన్ 29(4) ఎస్జీఎస్టీ చట్టం) కింద కూడా రద్దయినట్లే పరిగణించాలి.

**Q 24. Whether cancellation of Registration under CGST Act means cancellation under SGST Act also?**

***Ans****. Yes, the cancellation of registration under one Act (say CGST Act) shall be deemed to be a cancellation of registration under the other Act (i.e. SGST Act). (Section 29 (4))*

**ప్రశ్న 25: సముచిత అధికారి తనంతట తానుగా నమోదు ధ్రువీకరణను రద్దు చేయవచ్చా?**

**జవాబు:** చేయవచ్చు... సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 29 (2)లో పేర్కొన్న కొన్ని పరిస్థితుల్లో సముచిత అధికారి తనంతట తానుగా నమోదు ధ్రువీకరణను రద్దు చేయవచ్చు. అంటే... సీజీఎస్టీ చట్ట నిబంధనలను లేదా అందులోని  ఇతర

నియమాలను ఉల్లంఘించడం, మిశ్రమ పథకం (కంపోజిషన్ స్కీం) కింద పన్ను చెల్లించే డీలరు వరుసగా మూడు పన్ను కాలపు రిటర్నులు దాఖలు చేయకపోవడం లేదా క్రమబద్ధ పన్ను చెల్లింపుదారు వరుసగా ఆరు నెలలపాటు రిటర్నులు సమర్పించకపోవడం, స్వచ్ఛంద నమోదు తేదీ నుంచి ఆరు నెలల్లోగా వ్యాపారం ప్రారంభించకపోవడం వంటి "పరిస్థితుల"లో సముచిత అధికారి నమోదు ధ్రువీకరణ రద్దుకు స్వీయ నిర్ణయం తీసుకోవచ్చు. అయితే, దీనికి ముందు సదరు సముచిత అధికారి సహజ న్యాయ సూత్రాల (సెక్షన్ 29(2)(ఇ) నిబంధన)ను అనుసరించాల్సి ఉంటుంది.

**Q 25. Can the proper Officer Cancel the Registration on his own?**

***Ans.*** *Yes, in certain circumstances specified under section 29(2) of the CGST/SGST Act, the proper officer can cancel the registration on his own. Such circumstances include contravention of any of the prescribed provisions of the CGST Act or the rules made there under, not filing return by a composition dealer for three consecutive tax periods or non-furnishing of returns by a regular taxpayer for a continuous period of six months, and not commencing business within six months from the date of voluntary registration. However, before cancelling the registration, the proper officer has to follow the principles of natural justice. (Proviso to Section 29(2) (e))*

**ప్రశ్న 26: ఉద్దేశపూర్వక తప్పుడు ప్రకటన, మోసం లేదా నిజాలను దాచి నమోదు ధ్రువీకరణ పొందితే ఏమవుతుంది?**

**జవాబు:** అటువంటి సందర్భాలుంటే నమోదు ధ్రువీకరణను సముచిత అధకారి వెనుక తేదీనుంచి రద్దు చేయవచ్చు. (సెక్షన్ 29(2)(ఇ).

**Q 26. What happens when the registration is obtained by means of willful mis-statement, fraud or suppression of facts?**

***Ans.*** *In such cases, the registration may be cancelled with retrospective effect by the proper officer. (Section 29(2) (e))*

**ప్రశ్న 27: జీఎస్టీ చట్టం కింద సేవల కోసం కేంద్రీకృత నమోదు ధ్రువీకరణ వెసులుబాటు ఉందా?**

**జవాబు:** లేదు... పన్ను చెల్లింపుదారు తాను పన్ను విధించదగ్గ సరఫరాలు చేస్తున్న ప్రతి రాష్ట్రం నుంచి విడివిడిగా నమోదు ధ్రువీకరణ పొందాలి.

**Q 27. Is there an option to take centralized registration for services under GST Law?**

***Ans.*** *No, the tax paper has to take separate registration in every state from where he makes taxable supplies.*

**ప్రశ్న 28: ఒక రాష్ట్రంలో వేర్వేరు ప్రత్యక్ష వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే పన్ను చెల్లింపుదారు ప్రతి వ్యాపారానికీ వేర్వేరు నమోదు ధ్రువీకరణ పొందే వీలుందా?**

**జవాబు:** లేదు... అయితే, సీజీఎస్టీ చట్టం-2017లోని సెక్షన్ 25(2) నిబంధన ప్రకారం ఒక రాష్ట్రంలో బహుళ సంస్థలతో ప్రత్యక్ష వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తి ప్రతి వ్యాపారానికీ విడివిడిగా నమోదు ధ్రువీకరణ పొందే వీలుంది.

**Q 28. If the taxpayer has different business verticals in one state, will he have to obtain separate registration for each such vertical in the state?**

***Ans.*** *No, however the taxpayer has the option to register such separate business verticals independently in terms of the proviso to Section 25(2) of the CGTST Act, 2017.*

**ప్రశ్న 29: ఉత్పాదక సేవల పంపిణీదారు (ISD) అంటే ఎవరు?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(61) నిర్వచనం ప్రకారం... ISD అంటే.. ఉత్పాదక సేవల పంపిణీదారు అని అర్థం. ఇది ప్రాథమికంగా ఉత్పాదక సేవల స్వీకరణ సంబంధిత పన్ను రసీదులు అందుకునేందుకు ఉద్దేశించిన కార్యాలయం. (ఒకే పాన్ నంబరుగల) సరఫరాదారులకు నిష్పత్తి మేరకు ఉత్పాదక పన్ను జమను పంపిణీ చేయడం దీని బాధ్యత.

**Q 29. Who is an ISD?**

***Ans****. ISD stands for Input Service Distributor and has been defined under Section 2(61) of the CGST/SGST Act. It is basically an office meant to receive tax invoices towards receipt of input services and further distribute the credit to supplier units (having the same PAN) proportionately.*

**ప్రశ్న30. ఈసరికే ఉన్న పన్ను చెల్లింపుదారు రిజిస్టరేషనుతో పాటుగా విడిగా ఐఎస్డీ రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవాలా?**

**జవాబు:** అవును. ఐఎస్

డీ (ISD) రిజిస్ట్రేషన్ అనేది పన్ను చెల్లింపుదారుకు సంబంధించిన ఒక కార్యాలయానికి సంబంధించినది. సాధారణ రిజిస్ట్రేషన్‌కు ఇదిభిన్నమైనది.

**Q 30. Will ISD be required to be separately registered other than the existing tax payer** registration?

*Ans.* Yes, the ISD registration is for one office of the taxpayer which will be different from the normal registration.

**ప్రశ్న31. పన్ను చెల్లింపుదారు బహుళ ఐఎస్డీలు కలిగి ఉండవచ్చా?**

**జవాబు:** అవును. పన్ను చెల్లింపుదారుకు చెందిన వేరువేరు కార్యాలయాలు విడివిడిగా ఐఎస్‌డీ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు.

**Q 31. Can a tax payer have multiple ISDs?**

***Ans.*** *Yes. Different offices of a tax payer can apply for ISD registration.*

**ప్రశ్న 32: వ్యాపారం బదిలీ సందర్భంలో (నమోదు ధ్రువీకరణకు సంబంధించి) బాధ్యతలేమిటి?**

**జవాబు:** సెక్షన్ 22(3) ప్రకారం... బదిలీ లేదా వారసత్వంద్వారా వ్యాపారాన్ని పొందినట్లయితే అదే రోజునుంచి తన పేరిట అమలులోకి వచ్చేలా కొత్తగా నమోదు ధ్రువీకరణ పొందాల్సిన బాధ్యత సదరు వ్యక్తిపై ఉంటుంది.

**Q 32. What could be the liabilities (in so far as registration is concerned) on transfer of a business?**

***Ans.*** *The transferee or the successor shall be liable to be registered with effect from such transfer or succession and he will have to obtain a fresh registration with effect from the date of such transfer or succession. (Section 22(3)).*

**ప్రశ్న 33: ప్రస్తుత కేంద్ర సుంకం/సేవాపన్ను/విలువ ఆధారిత పన్ను చట్టాలకింద ఇప్పటికే నమోదైన పన్నుచెల్లింపుదారులు/డీలర్లు తాజాగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందా?**

**జవాబు:** లేదు... వస్తుసేవల పన్ను చట్రం (GSTN) అటువంటి వారందరినీ తన పరిధిలోకి తీసుకుని, చట్టం అమలులోకి వచ్చే తేదీ నుంచి తాత్కాలిక జీఎస్ టిన్ (GSTIN) సంఖ్యతో నమోదు పత్రం జారీచేస్తుంది. అటుపైన ఆరు నెలల్లోగా పన్నుశాఖ అధికారుల సముచిత తనిఖీల అనంతరం అది శాశ్వత ధ్రువీకరణ పత్రంగా మారుతుంది. ఇందుకోసం అవసరమైన పత్రాలను, సమాచారాన్ని నిర్దేశిత సమయంలోగా అందజేయాలని నమోదిత వ్యక్తులను అధికారులు కోరుతారు. తదనుగుణంగా అవన్నీ అందజేయడంలో విఫలమైతే తాత్కాలిక జీఎస్ టిన్ సంఖ్య రద్దవుతుంది.

కేంద్రీకృత నమోదు ధ్రువీకరణగల సేవాపన్ను చెల్లింపుదారులు తమకు వ్యాపారాలున్న సంబంధిత రాష్ట్రాల్లో నమోదు ధ్రువీకరణ కోసం తాజాగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**Q 33. Whether all assesses / dealers who are already registered under existing central excise/service tax/ vat laws will have to obtain fresh registration?**

***Ans.*** *No, GSTN shall migrate all such assessees/dealers to the GSTN network and shall issue a provisional registration certificate with GSTIN number on the appointed day, which after due verification by the departmental officers within six months, will be converted into final registration certificate. For converting the provisional registration to final registration the registrants will be asked to submit all requisite documents and information required for*

*registration in a prescribed period of time. Failure to do so will result in cancellation of the provisional GSTIN number.*

*The service tax assesses having centralized registration will*

*have to apply afresh in the respective states wherever they have their businesses.*

**ప్రశ్న 34: చిన్న పనులు చేసేవారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలా?**

**జవాబు:** లేదు... చిన్న పనులు చేసేవారు సేవల సరఫరాదారులు. అయితే, వారి సగటు వ్యాపార పరిమాణం రూ.20/10 లక్షల స్థాయిని దాటినప్పుడు మాత్రమే నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది.

**Q 34. Whether the job worker will have to be compulsorily registered?**

***Ans.*** *No, a Job worker is a supplier of services and will be obliged to take registration only when his turnover crosses the prescribed threshold of 20/10 Lakhs.*

**ప్రశ్న 35: చిన్న పనులు చేసేవారి వ్యాపార స్థలం నుంచి వస్తు సరఫరాకు అనుమతి ఉంటుందా?**

**జవాబు:** ఉంటుంది... అయితే, సదరు చిన్న పనులు చేసే వ్యక్తి నమోదు ధ్రువీకరణ పొంది ఉంటేనే ఇది సాధ్యం. లేదంటే చిన్న పనులుచేసే వ్యక్తి పని ప్రదేశాన్ని తన అదనపు కార్యకలాపాల స్థానంగా ప్రధాన వ్యాపారి ప్రకటించి ఉండాలి.

**Q 35. Whether the goods will be permitted to be supplied from the place of business of a job worker?**

***Ans.*** *Yes. But only in cases where the job worker is registered, or if not, the principal declares the place of business of the job worker as his additional place of business.*

**ప్రశ్న 36: పన్ను చెల్లింపుదారు నమోదుకు దరఖాస్తు చేసే సమయంలో తన వ్యాపార ప్రదేశాలన్నిటినీ ప్రకటించాలా?**

**జవాబు:** అవును... ప్రధాన వ్యాపార స్థానం, ఇతర వ్యాపార ప్రదేశాలను సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(89), 2(85) విడివిడిగా నిర్వచిస్తున్నాయి. కాబట్టి పన్ను చెల్లింపుదారు తన ప్రధాన వ్యాపార స్థానంతోపాటు అదనపు వ్యాపార ప్రదేశాలను కూడా నమోదు దరఖాస్తులో తప్పక వెల్లడించాలి.

**Q 36. At the time of registration will the assessee have to declare all his places of business?**

***Ans.*** *Yes. The principal place of business and place of business have been separately defined under section 2(89) & 2(85) of the CGST/SGST Act respectively. The taxpayer will have to declare the principal place of business as well as the details of additional places of business in the registration form.*

**ప్రశ్న 37. ఐటీ (IT) యంత్రాంగం అందుబాటులోలేని చిన్న వ్యాపారులు లేదా డీలర్లకు తోడ్పడేందుకు వ్యవస్థ ఏదైనా ఉంటుందా?**

**జవాబు:** ఐటీ ప్రావీణ్యం పొందిన యంత్రాంగాలు పన్ను చెల్లింపుదార్ల అవసరాల నిమిత్తం ఈ దిగువ సౌకర్యాలు సమకూర్చడమైంది.

ట్యాక్స్ రిటర్న్ ప్రిపేరర్ (టీఆర్పీ).. పన్ను చెల్లింపుదారు తన రిజిస్ట్రేషన్ దరఖాస్తు, రిటర్న్ సొంతంగా సిద్ధం చేసుకోవచ్చు లేదా సహాయం కొరకు టీఆర్పీని సంప్రదించవచ్చు. టీఆర్పీ తనకు పన్ను చెల్లింపుదారు సమకూర్చిన సమాచారం ఆధారంగా నిర్ణీత పద్ధతిలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు, రిటర్న్ సిద్ధం చేసి ఇస్తారు. అయితే అందులోని సమాచారం సరైనదా అనే విషయంలో చట్టపరమైన బాధ్యత పన్ను చెల్లింపుదారు మీదే ఉంటుంది. ఎలాంటి పొరపాట్లకు గానీ, తప్పుడు సమాచారానికి గానీ టీఆర్పీకి ఎలాంటి బాధ్యత ఉండదు.

ఫెసిలిటేషన్ సెంటర్ (ఎఫ్సీ).. అధీకృత వ్యక్తి సంతకంతో కూడిన సమ్మరీ షీటుతో పాటుగా దరఖాస్తుదారు సమర్పించే అన్ని పత్రాలు, ఫారాలు అప్లోడ్ చేసే బాధ్యత ఈ

విభాగానిదే. కామన్ పోర్టల్ పై ఎఫ్సీఐడీ (FCID) మరియు పాస్వర్డ్ ఉపయోగించి డేటా అప్లోడ్ చేసిన తర్వాత అక్నాలెడ్జ్మెంట్ ప్రింటు తీసి ఎఫ్సీ నిర్వాహకుడు సంతకం చేసి పన్ను చెల్లింపుదారు రికార్డుల నిమిత్తం అందజేస్తారు. అదే విధంగా అధీకృత వ్యక్తి సంతకం చేసిన సమ్మరీ షీటును ఎఫ్సీ స్కాన్ చేసి అప్లోడ్ చేస్తారు.

**Q 37. Is there any system to facilitate smaller dealers or dealers having no IT infrastructure?**

***Ans.*** *In order to cater to the needs of tax payers who are not IT savvy, following facilities shall be made available: -*

*GST Practitioners: A taxable person may prepare his registration application /returns himself or can approach the GST Practitioner for assistance. GST Practitioner will prepare the said registration document / return in prescribed format on the basis of the information furnished to him by the taxable person. The legal responsibility of the correctness of information contained in the forms prepared by the GST Practitioner will rest with the registered person only and the GST Practitioner shall not be liable for any errors or incorrect information.*

*Facilitation Centre (FC): shall be responsible for the digitization and/or uploading of the forms and documents including summary sheet duly signed by the Authorized Signatory and given to it by the taxable person. After uploading the data on common portal using the ID and Password of FC, a print-out of acknowledgement will be taken and signed by the FC and handed over to the taxable person for his records. The FC will scan and upload the summary sheet duly signed by the Authorized Signatory.*

**ప్రశ్న 38: జీఎస్టీఎన్ కింద డిజిటల్ సంతకం సదుపాయం ఏదైనా ఉందా?**

**జవాబు:** దరఖాస్తులు/ఇతరత్రా పత్రాల సమర్పణ కోసం పన్ను చెల్లింపుదారులు తమ చెల్లుబాటయ్యే డిజిటల్ సంతకాలు వినియోగించుకునేందుకు రెండు రకాల వెసులుబాట్లున్నాయి. అవేమిటంటే... ఆధార్ నంబరుద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఈ-సంతకం చేయడం; లేదా తన డిజిటల్ సంతకపు ధ్రువీకరణ పత్రాన్ని (DSC) జీఎస్టీ పోర్టల్లో నమోదు చేసుకోవడంద్వారా వినియోగించుకోవడం. అయితే, కంపెనీలు లేదా పరిమిత బాధ్యత భాగస్వామ్య సంస్థలు డీఎస్సీద్వారా మాత్రమే సంతకం చేయాల్సి

ఉంటుంది. ఇలాంటి సంతకాల కోసం 2వ స్థాయి, 3వ స్థాయి డిజిటల్ సంతకాల ధ్రువీకరణ పత్రాలను మాత్రమే ఆమోదిస్తారు.

**Q 38. Is there any facility for digital signature in the GSTN registration?**

***Ans.*** *Tax payers would have the option to sign the submitted application using valid digital signatures. There will be two options for electronically signing the application or other submissions- by e-signing through Aadhar number, or*

*through DSC i.e. by registering the tax payer's digital signature certificate with GST portal. However, companies or limited liability partnership entities will have to sign mandatorily through DSC only. Only level 2 and level 3 DSC certificates will be acceptable for signature purpose.*

**ప్రశ్న 39: నమోదు కోసం ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుపై నిర్ణయానికి కాల పరిమితి ఎంత?**

**జవాబు:** దరఖాస్తులో వెల్లడించిన సమాచారం, ఆన్‌లైన్‌లో పంపిన పత్రాలు సరిపోలినట్లయితే కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ విభాగాల అధికారులు 3 సాధారణ పనిదినాల్లోగా స్పందించాలి. ఏవైనా లోపాలు/పొరపాట్లు ఉన్నాయని అధికారులు తెలియజేస్తే సదరు సమాచారం అందిన తేదీనుంచి 7 రోజులలో దరఖాస్తుదారు సదరు లోపాలు/పొరపాట్లను తొలగించి నివేదించాలి. ఈ నివేదన అందుకున్న తేదీనుంచి 7 రోజుల్లోగా దరఖాస్తుకు ఆమోదం లేదా తిరస్కరణపై కేంద్ర, రాష్ట్ర అధికారులు నిర్ణయం ప్రకటించాలి. ఈ వ్యవధిలోగా వారు స్పందించని పక్షంలో పోర్టల్ తనంతట తానుగా నమోదు ధ్రువీకరణను సృష్టిస్తుంది.

**Q 39. What will be the time limit for the decision on the on line registration application?**

**Ans**. *If the information and the uploaded documents are found in order, the State and the Central authorities shall have to respond to the application within three common working days. If they communicate any deficiency or discrepancy in the application within such time, then the applicant will have to remove the discrepancy / deficiency within 7 days of such*

*communication. Thereafter, for either approving the application or rejecting it, the State and the Central authorities will have 7 days from the date when the taxable person communicates removal of deficiencies. In case no response is given by the departmental authorities within the said time line, the portal shall automatically generate the registration.*

**ప్రశ్న 40: ఆన్‌లైన్ దరఖాస్తుపై ఏదైనా సందేహం వెలిబుచ్చితే దరఖాస్తుదారు ఎంత వ్యవధిలోగా స్పందించాలి?**

**జవాబు:** దరఖాస్తు తనిఖీ ప్రక్రియ సందర్భంగా పన్ను అధికారులలో ఎవరైనా ఏదో ఒక పొరపాటును గమనించినా, ఏదైనా సందేహం కలిగినా ఆ సమాచారాన్ని 3 సాధారణ పనిదినాల్లోగా దరఖాస్తుదారుతోపాటు ఇతర పన్ను అధికార సంస్థకు జీఎస్టీ పోర్టల్ ద్వారా తెలియజేయాలి. ఈ సమాచారం అందుకున్న తేదీనుంచి 7 రోజుల్లోగా దరఖాస్తుదారు సదరు సందేహానికి జవాబివ్వాలి/పొరపాటును సరిదిద్ది పంపాలి. ఈ వివరణ లేదా అదనపు పత్రాలేవైనా అందుకున్న తర్వాత సంబంధిత పన్ను అధికార సంస్థ ఆ తేదీనుంచి 7 సాధారణ పనిదినాల్లోగా స్పందించాలి.

**Q 40. What will be the time of response by the applicant if any query is raised in the online application?**

***Ans.*** *If during the process of verification, one of the tax authorities raises some query or notices some error, the same shall be communicated to the applicant and to the other tax authority through the GST Common Portal within 3 common working days. The applicant will reply to the query/rectify the error/ answer the query within a period of seven days from the date of receipt of deficiency intimation.*

*On receipt of additional document or clarification, the relevant tax authority will respond within seven common working days from the date of receipt of clarification.*

**ప్రశ్న 41: నమోదు తిరస్కరణ ప్రక్రియ ఏమిటి?**

**జవాబు:** నమోదు మంజూరుకు తిరస్కరించిన పక్షంలో అందుకు కారణాలేమిటో సుస్పష్టంగా వివరించే సాధికారిక ఆదేశాలద్వారా దరఖాస్తుదారుకు సమాచారం

ఇవ్వాల్సి ఉంటుంది. సదరు అధికార స్థానపు తిరస్కరణ నిర్ణయంపై పునఃపరిశీలన అభ్యర్థన (అప్పీల్) దాఖలు చేసే హక్కు దరఖాస్తుదారుకు ఉంది. అయితే, సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 26 ఉప సెక్షన్ (2) ప్రకారం... నమోదు ధ్రువీకరణ కోసం వచ్చిన దరఖాస్తును ఒక అధికార స్థానం (ఉదాహరణకు (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం) తిరస్కరించినప్పుడు ఇతర (ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ/సీజీఎస్టీ) చట్టాల కింది అధికార స్థానాలు కూడా తిరస్కరించినట్లే పరిగణించాలి.

**Q 41. What is the process of refusal of registration?**

***Ans.*** *In case registration is refused, the applicant will be informed about the reasons for such refusal through a speaking order. The applicant shall have the right to appeal against the decision of the Authority. As per sub-section (2) of section 26 of the CGST Act, any rejection of application for registration by one authority (i.e. under the CGST Act / SGST Act) shall be deemed to be a rejection of application for registration by the other tax authority (i.e. under the SGST Act / UTGST Act/ CGST Act).*

**ప్రశ్న 42. దరఖాస్తును తిరస్కరిస్తే సదరు నిర్ణయాన్ని తెలియజేస్తారా?**

**జవాబు:**

దరఖాస్తు ఆమోదించినా, తిరస్కరించినా ఆ నిర్ణయాన్ని దరఖాస్తుదారుకు జీఎస్టీ ఉమ్మడి పోర్టల్ నుంచి ఈమెయిల్ మరియు ఎస్ఎంఎస్ ద్వారాతెలియపర్చబడుతుంది. ఈ దశలో జూరిస్‌డిక్షన్ పరిధి గురించి దరఖాస్తుదారుకు తెలియజేస్తారు.

**Q 42. Will there be any communication related to the application disposal?**

***Ans.*** *The applicant shall be informed of the fact of grant or rejection of his registration application through an e-mail and SMS by the GST common portal. Jurisdictional details would be intimated to the applicant at this stage.*

**ప్రశ్న 43. జీఎస్టీఎన్ (GSTN) పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను డౌన్లోడ్ చేసుకోవచ్చా?**

జవాబు: రిజిస్ట్రేషన్ మంజూరు చేసినట్టయితే జీఎస్
టీ కామన్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను దరఖాస్తుదారు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**Q 43. Can the registration certificate be downloaded from the GSTN portal?**

***Ans.*** *In case registration is granted; applicant can download the Registration Certificate from the GST common portal.*

**ప్రశ్న 44: నమోదు ధ్రువీకరణ రద్దును ఉపసంహరించే వీలుందా?**

**జవాబు:** ఉంది... అయితే, సదరు ధ్రువీకరణ రద్దు నిర్ణయం సముచిత అధికారి స్వయంగా తీసుకున్నదై ఉండాలి తప్ప పన్ను విధించదగిన వ్యక్తి లేదా వారి చట్టబద్ధ వారసుల విజ్ఞప్తి ఆధారంగా తీసుకున్నది కాకూడదు. స్వీయ నిర్ణయంతో అధికార స్థానం తన ధ్రువీకరణను రద్దు చేసినట్లయితే ఈ ఉత్తర్వు అందిన తేదీనుంచి 30 రోజుల్లోగా సదరు నిర్ణయ ఉపసంహరణ కోరుతూ సముచిత అధికారికి పన్ను చెల్లింపుదారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తు/సమాచారం/వివరణ అందిన తేదీనుంచి 30 రోజుల్లోగా సముచిత అధికారి ధ్రువీకరణ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించవచ్చు లేదా అందుకోసం వచ్చిన దరఖాస్తును తిరస్కరించవచ్చు.

**Q 44. Can cancellation of registration order be revoked?**

***Ans.*** *Yes, but only in cases where the initial cancellation has been done by the proper officer suo moto, and not on the request of the taxable person or his legal heirs. A person whose registration has been cancelled suo moto can apply to the proper officer for revocation of cancellation of registration within 30 days from the date of communication of the cancellation order. The proper officer may within a period of 30 days from the date of receipt of application for revocation of cancellation or receipt of information/clarification, either revoke the cancellation or reject the application for revocation of cancellation of registration.*

**ప్రశ్న 45: నమోదు ధ్రువీకరణ రద్దువల్ల దాన్ని కోల్పోయిన వ్యక్తిపై పన్ను చెల్లింపు బాధ్యత ఏదైనా ఉంటుందా?**

**జవాబు:** ఉంటుంది. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 29(5) ప్రకారం... నమోదు ధ్రువీకరణ రద్దయిన ప్రతి నమోదిత పన్ను చెల్లింపుదారు ఆ తేదీకి ముందురోజు తనవద్దగల ఉత్పాదకాల నిల్వ, పాక్షికంగా వినియోగించిన ఉత్పాదకాలు, పూర్తయిన వస్తువుల నిల్వ లేదా మూలధన వస్తువులు, యంత్రాలు, యంత్ర పరికరాలు తదితరాలపై జమ అయిన ఉత్పాదక పన్ను లేదా చెల్లించాల్సిన ఉత్పత్తి పన్ను.. ఏది ఎక్కువైతే దానికి సమానమైన మొత్తాన్ని తన నగదు/జమ పుస్తకాలలో నిల్వను తగ్గించుకోవడంద్వారా ఎలక్ట్రానిక్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

**Q 45. Does cancellation of registration impose any tax obligations on the person whose registration is so cancelled?**

***Ans.*** *Yes, as per Section 29(5) of the CGST/SGST Act, every registered taxable person whose registration is cancelled shall pay an amount, by way of debit in the electronic cash/credit ledger, equivalent to the credit of input tax in respect of inputs held in stock and inputs contained in semi-finished or finished goods held in stock or capital goods or plant and machinery on the day immediately preceding the date of such cancellation or the output tax payable on such goods, whichever is higher.*

**ప్రశ్న 46: పన్ను విధించదగిన సాధారణ, ప్రవాసీ వ్యక్తుల మధ్య తేడా ఏమిటి?**

**జవాబు:** పన్ను విధించదగిన సాధారణ, ప్రవాసీ వ్యక్తుల గురించి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 2(20), 2(77) వేర్వేరుగా నిర్వచించాయి. ఈ రెండు వర్గాల మధ్య కొన్ని తేడాలు కింది విధంగా ఉన్నాయి:-

| పన్ను విధించదగిన సాధారణ వ్యక్తి | పన్ను విధించదగిన ప్రవాసీ |
|---|---|
| స్థిరమైన వ్యాపార ప్రదేశమేదీ లేకుండా ఒక రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో అప్పుడప్పుడూ వస్తువులు లేదా సేవల సరఫరా లావాదేవీలు నిర్వహించేవారు. | భారతదేశంలో స్థిరమైన వ్యాపార ప్రదేశమేదీ లేకుండా ఒక రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో అప్పుడప్పుడూ సేవల సరఫరా లావాదేవీలు నిర్వహించేవారు. |
| పాన్ నంబరు ఉంటుంది. | శాశ్వత ఖాతా సంఖ్య కలిగి ఉండరు;ప్రవాసీ వ్యక్తి ఒకవేళ; పాన్ కలిగి ఉంటే పన్ను విధించదగిన సాధారణ వ్యక్తిగా నమోదుచేసుకోవచ్చు. |
| నమోదు కోసం మామూలు పన్ను చెల్లింపుదారుల తరహాలో జీఎస్టీ రిజిస్ట్రేషన్-01 దరఖాస్తు ఫారాన్నే వినియోగించవచ్చు. | ప్రవాసీ వ్యక్తి నమోదు కోసం ప్రత్యేక దరఖాస్తు (జీఎస్టీ రిజిస్ట్రేషన్-09)ను సమర్పించాల్సి ఉంటుంది. |
| వ్యాపార కార్యకలాపాల కొనసాగింపులో భాగంగా లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుంది. | నిర్వచనంలో వ్యాపార పరీక్ష లేదు |
| నిర్వచనంలో వ్యాపార పరీక్ష లేదు | GSTR- 5నమూనాలో ప్రత్యేక సరళీకృత రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. |
| కొనుగోలు చేసుకునే సరఫరాలన్నిటిపై | దిగుమతి చేసుకునే వస్తువులు లేదా |

| | |
|---|---|
| ఉత్పాదక పన్ను )ఐటీసీ(ని కోరవచ్చు. | సేవలపై మాత్రమే ఐటీసీ పొందడం సాధ్యమవుతుంది. |

**Q 46. What is the difference between casual and non-resident taxable persons?**

***Ans.*** *Casual and Non-resident taxable persons are separately defined in the CGST/SGST Act in Sections 2(20) and 2(77) respectively. Some of the differences are outlined below:*

| ***Casual Taxable Person*** | ***Non-resident Taxable Person*** |
|---|---|
| *Occasional undertakes transactions involving supply of goods or services in a state or UT where he has no fixed place of business.* | *Occasional undertakes transactions involving supply of goods or services but has no fixed place of business residence in India.* |
| Has a PAN Number | *Do not have a PAN Number; A non-resident person, if having PAN number may take registration as a casual taxable person* |
| *Same application form for registration as for normal taxable persons viz GST REG-01* | *Separate application form for registration by non-resident taxable person viz GST REG-9* |

| | |
|---|---|
| *Has to undertake transactions in the course or furtherance of business* | *Business test absent in the definition* |
| *Business test absent in the definition* | *Has to file a separate simplified return in the format GSTR-5* |
| *Can claim ITC of all inward supplies* | *Can get ITC only in respect of import of goods and /or services.* |

# సరఫరా అర్థం మరియు దాని పరిధి

## 4. సరఫరా అర్థం మరియు దాని పరిధి

(Meaning and Scope of Supply)

**ప్రశ్న 1: జీఎస్టీ కింద పన్ను విధించదగిన సందర్భం ఏది?**

**జవాబు:** వ్యాపార కార్యకలాపాల్లో భాగంగా తగిన ప్రతిఫలం స్వీకరించి వస్తువులు, సేవలు లేదా రెండు సరఫరా చేయడాన్ని జీఎస్టీ కింద పన్ను విధించదగిన సందర్భంగా పరిగణిస్తారు .ప్రస్తుత పరోక్ష పన్ను చట్టాల కింద పన్ను విధించదగిన తయారీ, అమ్మకం లేదా సేవాప్రదానం వంటి కార్యకలాపాలన్నీ ఇకపై 'సరఫరా'గా వ్యవహరించే పన్ను విధించదగిన అంశంలో భాగమవుతాయి.

**Q 1. What is the taxable event under GST?**

***Ans.*** *The taxable event under GST shall be the supply of goods or services or both made for consideration in the course or furtherance of business. The taxable events under the existing indirect tax laws such as manufacture, sale, or provision of services shall stand subsumed in the taxable event known as 'supply'.*

**ప్ర 2: జీఎస్టీ చట్టం ప్రకారం 'సరఫరా' పరిధి ఏమిటి?**

**జ :**'సరఫరా' అనే పదానికి విస్తృత అర్థం ఉంది .అన్ని రూపాల్లోని వస్తువులు, సేవలు లేదా రెండూ దీని పరిధిలోకి వస్తాయి .ఆ మేరకు ఒక వ్యక్తి వ్యాపార కార్యకలాపాల్లో భాగంగా ప్రతిఫలాపేక్షతో అమ్మకం, బదిలీ, వస్తుమార్పిడి, పరస్పర బదిలీ, లైసెన్స్, అద్దె, లీజు, విక్రయం వంటివి చేయడం ...లేదా వీటన్నిటిపైనా అంగీకారం'సరఫరా'లో భాగంగా ఉంటాయి .అలాగే సేవల ప్రదానం కూడా అంతర్భాగంగా ఉంటుంది .ప్రతిఫలాపేక్ష లేని కొన్ని లావాదేవీలను కూడా 'సరఫరా'లో భాగంగానే పరిగణించాలని జీఎస్టీ చట్టం పేర్కొంటోంది.

**Q 2. What is the scope of 'supply' under the GST law?**

***Ans.*** *The term 'supply' is wide in its import covers all forms of supply of goods or services or both that includes sale, transfer, barter, exchange, license, rental, lease or disposal made or agreed to be made for a consideration by a person in the course or furtherance of business. It also includes import of service. The GST law also provides for including certain transactions made without consideration within the scope of supply.*

**ప్ర 3: పన్ను విధించదగిన 'సరఫరా' అంటే ఏది?**

**జ :**'పన్ను విధించదగిన సరఫరా' అంటే ..జీఎస్టీ చట్టం కింద పన్ను వేయదగిన వస్తువులు, సేవలు లేదా రెండింటినీ సరఫరా చేయడం.

**Q 3. What is a taxable supply?**

***Ans.*** *A 'taxable supply' means a supply of goods or services or both which is chargeable to goods and services tax under the GST Act.*

**ప్ర 4: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద 'సరఫరా'గా పరిగణనకు అవసరమైన అంశాలేమిటి?**

**జ :**'సరఫరా'గా పరిగణనలోకి వచ్చేందుకు కింద పేర్కొన్న అంశాలన్నీ అవసరం-:

)i) వస్తువులు, సేవలు లేదా రెండింటి సరఫరాలో భాగం కాగల కార్యకలాపాలు;

)ii) ప్రత్యేకంగా పేర్కొనకపోతే తప్ప ప్రతిఫలాపేక్షతో చేసే సరఫరాలు;

)iii) వ్యాపారం కొనసాగింపులో భాగంగా సరఫరాలు చేయడం;

)iv) పన్ను విధింపు పరిధిలో చేసిన సరఫరా;

)v) పన్ను విధించదగిన సరఫరా;

)vi) పన్ను విధించదగిన వ్యక్తి చేసిన సరఫరా;

**Q 4. What are the necessary elements that constitute supply under CGST/SGST Act?**

***Ans.*** *In order to constitute a 'supply', the following elements are required to be satisfied, i.e.-*

*(i) the activity involves supply of goods or services or both;*

*(ii) the supply is for a consideration unless otherwise specifically provided for;*

*(iii) the supply is made in the course or furtherance of business;*

*(iv) the supply is made in the taxable territory;*

*(v) the supply is a taxable supply; and*

*(vi) the supply is made by a taxable person.*

**ప్ర 5: ఏదైనా లావాదేవీలో పైన వివరించిన అంశాలలో ఏదో ఒకటి, అంతకన్నా ఎక్కువ లోపించినా జీఎస్టీ కింద సరఫరాగా పరిగణించవచ్చా?**

**జ:** పరిగణించవచ్చు ...వ్యాపార కొనసాగింపులో భాగంగా కాకపోయినా కొన్ని పరిస్థితులలో ప్రతిఫలాపేక్షతో సేవలను దిగుమతి చేసుకోవడం) సెక్షన్7 (1)(బి (వంటివి లేదా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం షెడ్యూల్-Iలో నిర్దేశించిన విధంగా ప్రతిఫలాపేక్ష లేకుండా చేసిన సరఫరాలను ...4వ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నఅంశాలలో ఒకటి అంతకన్నా ఎక్కువ లోపించినా 'సరఫరా'లుగానే పరిగణించి జీఎస్టీ కింద పన్ను విధించవచ్చు.

**Q 5. Can a transaction in which any one or more of the above criteria is not fulfilled, be still considered as supply under GST?**

***Ans.*** *Yes. Under certain circumstances such as import of services for a consideration whether or not in the course or furtherance of business (Section 7(1) (b)) or supplies made without consideration, specified under Schedule-I of CGST /SGST Act, where one or more ingredients specified in answer to question no.4 are not satisfied, it shall still be treated as supply for levy of GST.*

**ప్ర 6: సెక్షన్ 7లో వస్తువుల దిగుమతి అంశానికి స్థానం లేకపోవడం ప్రస్ఫుటమవుతోంది... ఎందుకని?**

**జవాబు:** వస్తువుల దిగుమతిని కస్టమ్స్ చట్టం 1962-ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంది. ఐజీఎస్టీ, పరిహార పన్ను (ఏది వర్తిస్తే అది)ను కస్టమ్స్ టారిఫ్ చట్టం - 1975 ప్రకారం విధిస్తారు. దీనికి ప్రాథమికంగా ఉండే కష్టమ్స్ సుంకాన్ని కూడా అదనంగా చెల్లించాలి. ఐజీఎస్టీ చట్టం 2017 సెక్షన్ 5 (1)కి లోబడి దీనిని పరిశీలించవచ్చు.

**Q 6. Import of Goods is conspicuous by its absence in Section 7. Why?**

***Ans.*** *Import of goods is dealt separately under the Customs Act, 1962, wherein IGST and compensation cess (wherever applicable) shall be levied under the Customs Tariff Act, 1975 in addition to basic customs duty. Proviso to section 5(1) of IGST Act, 2017 may be referred to.*

**ప్ర 7: స్వీయ సరఫరాలు జీఎస్టీ కింద పన్ను విధించదగినవేనా?**

**జవాబు:** సరకు నిల్వ బదిలీ, శాఖాపరమైన బదిలీ వంటి అంతర్రాష్ట్ర స్వీయ సరఫరాలు లేదా సరకు అప్పగింత అమ్మకం తదితర లావాదేవీలు ప్రతిఫలాపేక్ష లేకుండా సాగినప్పటికీ ఇవన్నీ ఐజీఎస్టీ కింద పన్ను విధింపదగినవే. జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం... ఏదైనా రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం నుంచి పన్ను విధించదగిన వస్తువులు, సేవలు లేదా రెండింటినీ సరఫరా చేసే ప్రతి ఒక్కరూ ఆయా పరిధులలో నమోదు చేసుకోవాల్సిందే. అయితే, ప్రత్యేక వాణిజ్య సేవల కింద నమోదు ఎంచుకోని పక్షంలో రాష్ట్రం లోపల స్వీయ సరఫరాలను పన్ను విధించదగినవి కావు.

**Q 7. Are self-supplies taxable under GST?**

***Ans.*** *Inter-state self-supplies such as stock transfers, branch transfers or consignment sales shall be taxable under IGST even though such transactions may not involve payment of consideration. Every supplier is liable to register under the GST law in the State or Union territory from where he makes a taxable supply of goods or services or both in terms of Section 22 of the CGST Act. However, intra-state self-supplies are not taxable subject to not opting for registration as business vertical.*

**ప్ర 8: ఏదైనా లావాదేవీని వస్తు సరఫరాలో భాగంగా పరిగణించడానికి హక్కు బదిలీ/స్వాధీనం లేదా రెండూ అవసరమా?**

**జ :**ఏదైనా లావాదేవీని వస్తు సరఫరాగా పరిగణించాలంటే హక్కు, స్వాధీనం రెండింటినీ బదిలీ చేయాల్సిందే .హక్కును బదిలీ చేయని పక్షంలో ఆ లావాదేవీని షెడ్యూల్-II (1) (b) ప్రకారం సేవాప్రదానంగా పరిగణిస్తారు .కొన్ని సందర్భాలలో తక్షణ స్వాధీనం సాధ్యమైనప్పటికీ ఆమోదం ప్రాతిపదికన అమ్మకం లేదా అద్దె కొనుగోలు ఒప్పందం వంటి పరిస్థితులలో లావాదేవీ తర్వాతి తేదీన హక్కు బదిలీ కావచ్చు .అటువంటి లావాదేవీలను కూడా వస్తువుల సరఫరాగా పరిగణించవచ్చు.

**Q 8. Whether transfer of title and/or possession is necessary for a transaction to constitute supply of goods?**

***Ans***. *Title as well as possession both have to be transferred for a transaction to be considered as a supply of goods. In case title is not transferred, the transaction would be treated as supply of service in terms of Schedule II (1) (b). In some cases, possession may be transferred immediately but title may be transferred at a future date like in case of sale on approval basis or hire purchase arrangement. Such transactions will also be termed as supply of goods.*

**ప్ర 9: "వ్యాపార విస్తరణ లేదా అందులో భాగంగా చేసిన సరఫరా" అంటే అర్థమేమిటి?**

**జ :**సెక్షన్ 2(17) నిర్వచిస్తున్న ప్రకారం ...నగదు రూపేణా లబ్ధికోసం చేయకపోయినా ఏదైనా వర్తకం, వాణిజ్యం, తయారీ, వృత్తి, ఉద్యోగం వంటివన్నీ "వ్యాపారం"లో అంతర్భాగమే .అలాగే పైన పేర్కొన్న కార్యకలాపాలకు సహాయకంగా లేదా సందర్భవశాత్తూ చోటుచేసుకునే కార్యాచరణ లేదా లావాదేవీ కూడా వ్యాపారంలో భాగమే అవుతుంది .అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా స్థానిక పాలన సంస్థ ప్రభుత్వ అధికార స్థానాల హోదాలో అటువంటి కార్యాచరణను చేపట్టినా ప్రత్యేకార్థంలో వ్యాపారంగానే పరిగణించాలి .వీటన్నిటినీబట్టి వ్యాపార విస్తరణ లేదా ప్రోత్సాహానికి సంబంధించిన నిర్వచనంలో భాగంగా చేపట్టే కార్యాచరణ ఏదైనా

జీఎస్టీ చట్టం కింద సరఫరా కిందకే వస్తుందని గమనించవచ్చు.

**Q 9. What do you mean by "supply made in the course or furtherance of business"?**

**Ans.** "Business" is defined under Section 2(17) include any trade, commerce, manufacture, profession, vocation, adventure or wager etc. whether or not undertaken for a pecuniary benefit. Business also includes any activity or transaction which is incidental or ancillary to the aforementioned listed activities. In addition, any activity undertaken by the Central Govt. or a State Govt. or any local authority in which they are engaged as public authority shall also be construed as business. From the above, it may be noted that any activity undertaken included in the definition for furtherance or promoting of a business could constitute a supply under GST law.

**ప్ర 10: ఒక వ్యక్తి సొంత వాడకం కోసం కారును కొని, ఏడాది తర్వాత ఓ కార్ల వర్తకుడికి అమ్మితే ఆ లావాదేవీ సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంకింద సరఫరా అవుతుందా? అలా పరిగణించేట్లయితే కారణాలేమిటి?**

**జ:** లేదు ...వ్యాపార విస్తరణ లేదా అందులో భాగంగా సదరు వ్యక్తి సరఫరా చేయలేదు కాబట్టి ఆ విధంగా పరిగణించలేం .అంతేగాక వ్యాపారేతర వినియోగం కోసం కారు కొనుగోలు చేసినందున ఆ సమయంలో ఉత్పాదక పన్ను జమ) ఐటీసీ(ను చట్టం అనుమతించదు.

**Q 10. An individual buys a car for personal use and after a year sells it to a car dealer. Will the transaction be a supply in terms of CGST/SGST Act? Give reasons for the answer.**

***Ans.*** *No, because the sale of old and used car by an individual is not in the course or furtherance of business and hence does not constitute supply.*

**ప్ర 11: ఒక ఎయిర్ కండిషనర్ల వ్యాపారి తన వ్యాపార సరుకు నిల్వనుంచి ఓ ఎయిర్ కండిషనర్‌ను తన నివాసంలో వ్యక్తిగత వాడకం కోసం శాశ్వత బదిలీ చేశాడు ..ఈ లావాదేవీ సరఫరా కిందకు వస్తుందా?**

**జ:** అవును ...షెడ్యూలు-Iలోని వరుస సంఖ్య 1ప్రకారం ...అటువంటి వ్యాపార ఆస్తులపై ఐటీసీని వినియోగించుకున్నందున వాటి శాశ్వత బదిలీ లేదా వినియోగంలో ప్రతిఫలాపేక్ష లేకపోయినా ఆ లావాదేవీ జీఎస్టీ కింద 'సరఫరా' పరిధిలోకి వస్తుంది.

**Q 11. A dealer of air-conditioners permanently transfers an air conditioner from his stock in trade, for personal use at his residence. Will the transaction constitute a supply?**

***Ans.*** *Yes. As per Sl. No.1 of Schedule-I, permanent transfer or disposal of business assets where input tax credit has been availed on such assets shall constitute a supply under GST even where no consideration is involved.*

**ప్ర 12: ఒక సంఘం లేదా సమాజం లేదా క్లబ్బు తమ సభ్యులకు సేవలు లేదా వస్తువులు అందించడాన్ని సరఫరాగా పరిగణించాలా లేదా?**

**జ:** పరిగణించాలి ...ఒక సంఘం లేదా సమాజం లేదా క్లబ్బు లేదా ఏదైనా అటువంటి సంస్థ తమ సభ్యులకు సౌకర్యాలు కల్పించడాన్ని సరఫరాగానే పరిగణలోకి తీసుకోవాలి .సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్2 (17) కింద ఇచ్చిన నిర్వచనం దీన్ని "వ్యాపారం"గా పేర్కొంటోంది.

**Q 12. Whether provision of service or goods by a club or association or society to its members will be treated as supply or not?**

***Ans.*** *Yes. Provision of facilities by a club, association, society or any such body to its members shall be treated as supply. This is included in the definition of 'business' in section 2(17) of CGST/SGST Act.*

**ప్ర 13: జీఎస్టీ చట్టం కింద ఎన్ని రకాల సరఫరాలు ఉన్నాయి?**

**జవాబు:**

I. పన్ను విధించదగిన, మినహాయించదగిన సరఫరాలు;
II. అంతర్రాష్ట్ర, రాష్ట్రాంతర సరఫరాలు;
III. సాముదాయిక, మిశ్రమ సరఫరాలు;
IV. సున్నా రేటింగ్‌గల సరఫరాలు.

**Q 13. What are the different types of supplies under the GST law?**

***Ans.*** *(i) Taxable and exempt supplies. (ii) Inter-State and Intra-State supplies, (iii) Composite and mixed supplies and (iv) Zero rated supplies.*

**ప్ర 14: అంతర్రాష్ట్ర సరఫరాలు, రాష్ట్రాంతర సరఫరాలంటే ఏమిటి?**

**జ:** సమీకృత జీఎస్టీ(IGST) చట్టంలోని సెక్షన్లు 7(1), 7(2), 8(1), 8(2) కింద అంతర్రాష్ట్ర, రాష్ట్రాంతర సరఫరాలు నిర్దిష్టంగా నిర్వచించబడ్డాయి .విస్తృతార్థంలో...సరఫరాదారు ఉన్న ప్రదేశం, సరఫరాలు చేరే ప్రదేశం ఒకే రాష్ట్రంలో ఉన్నట్లయితే వాటిని రాష్ట్రాంతర సరఫరాలుగా పరిగణించాలి .సరఫరాదారు ఉన్న ప్రదేశం,సరఫరా చేసే ప్రదేశం వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నట్లయితే వాటిని అంతర్రాష్ట్ర సరఫరాలుగా పరిగణించాలి.

**Q 14. What are inter-state supplies and intra-state supplies?**

***Ans.*** *Inter-state and intra-state supplies have specifically been defined in Section 7(1), 7(2) and 8(1), 8(2) of the IGST Act respectively. Broadly, where the location of the supplier and the place of supply are in same state it will be intra-state and where it is in different states it will be inter-state supplies.*

**ప్ర 15: వస్తు వినియోగ హక్కు బదిలీ వస్తు సరఫరా అవుతుందా ...సేవ సరఫరా అవుతుందా ?అయితే ఎందుకు?**

**జ:** ఇటువంటి లావాదేవీలలో వస్తువులపై హక్కు కాకుండా వస్తువుల వినియోగానికి మాత్రమే హక్కు బదిలీ అయినందువల్ల ఇది సేవ సరఫరా కిందికే వస్తుంది.సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని షెడ్యూల్-II ప్రకారం ఇటువంటి లావాదేవీలను ముఖ్యంగా సేవల సరఫరాగానే పరిగణిస్తారు .

**Q 15. Whether transfer of right to use goods will be treated as supply of goods or supply of service? Why?**

***Ans.*** *Transfer of right to use goods shall be treated as supply of service because there is no transfer of title in such supplies. Such transactions are specifically treated as supply of service in Schedule-II of CGST/SGST Act.*

**ప్ర 16: పనుల ఒప్పందాలు ఆహార )కేటరింగ్ (సేవలను వస్తు లేదా సేవ సరఫరాలలో ఏదిగా పరిగణించాలి ?ఎందుకు?**

**జ:** పనుల ఒప్పందాలు, ఆహార సేవలను జీఎస్టీ చట్టం షెడ్యూల్-IIలోని వరుస సంఖ్య 6(ఎ), (బి) నిర్దేశిస్తున్న మేరకు సేవల సరఫరాగానే పరిగణించాలి.

**Q 16. Whether Works contracts and Catering services will be treated as supply of goods or supply of services? Why?**

***Ans.*** *Works contracts and catering services shall be treated*

*as supply of services as both are specified under Sl. No. 6 (a) and (b) in Schedule-II of the GST law.*

**ప్ర 17: సాఫ్ట్‌వేర్ సరఫరాను జీఎస్టీ చట్టం కింద వస్తు లేదా సేవ సరఫరాలలో ఏదిగా పరిగణించాలి?**

**జవాబు:** : సమాచార సాంకేతికత సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, రూపకల్పన, నిర్దేశీకరణ, అనుకూలీకరణ, అనుసరణం, స్థాయి పెంపు, వికాసం, ఆచరణలను జీఎస్టీ నమూనా చట్టం షెడ్యూల్-IIలోని వరుస సంఖ్య 5(2) (డి) కింద పేర్కొన్న మేరకు సేవల

సరఫరాగానే పరిగణించాలి.

**Q 17. Whether supply of software would be treated as supply of goods or supply of services under GST law?**

***Ans.*** *Development, design, programming, customization, adaptation, upgradation, enhancement, implementation of information technology software shall be treated as supply of services as listed in Sl. No. 5 (2)(d) of Schedule –II of the GST law.*

**ప్ర 18: అద్దె కొనుగోలు ప్రాతిపదికన వస్తు సరఫరా చేస్తే దాన్ని వస్తు లేదా సేవ సరఫరాలలో ఏదిగా పరిగణించాలి?**

**జవాబు :**అద్దె కొనుగోలు ప్రాతిపదికన వస్తు సరఫరా చేసినప్పటికీ ఆ తర్వాతి తేదీన సహజంగానే హక్కు బదిలీ అవుతుంది కాబట్టి సదరు లావాదేవీని వస్తువుల సరఫరాగానే పరిగణించాలి.

**Q 18. Whether goods supplied on hire purchase basis will be treated as supply of goods or supply of services? Why?**

***Ans.*** *Supply of goods on hire purchase shall be treated as supply of goods as there is transfer of title, albeit at a future date.*

**ప్ర 19. సీజీఎస్టీ / ఎస్జీఎస్టీ /యూటీజీఎస్టీ చట్టాల కింద సాముదాయిక సరఫరాలు అంటే ఏమిటి?**

జ: వ్యాపార సహజ లేదా సాధారణ నిర్వహణ క్రమంలో భాగంగా పన్ను విధించదగిన వ్యక్తి రెండు లేదా అంతకన్నా ఎక్కువ వస్తువులు/ సేవలు లేదా రెండూ కలిపి లేదా ఒక ప్రధాన వస్తువుతో మరొక వస్తువు జతగా చేసే సరఫరాలను 'సాముదాయిక సరఫరా'గా పరిగణిస్తారు. ఉదాహరణకు... వస్తువులను 'కట్టగట్టి' బీమాతో రవాణా చేసినపుడు సదరు వస్తువులు, కట్టగట్టే సామాగ్రి, రవాణా, బీమా అన్నీ కలిపి సాముదాయిక సరఫరా కిందికి వస్తాయి. ఇక్కడ వస్తువులను ప్రధాన సరఫరాగా పరిగణించాలి.

**Q 19. What is a Composite Supply under CGST/ SGST/UTGST Act?**

***Ans.*** *Composite Supply means a supply made by a taxable person to a recipient comprising two or more supplies of goods or services, or any combination thereof, which are naturally bundled and supplied in conjunction with each other in the ordinary course of business, one of which is a principal supply. For example, where goods are packed and transported with insurance, the supply of goods, packing materials, transport and insurance is a composite supply and supply of goods is the principal supply.*

**ప్ర 20: జీఎస్టీ కింద సాముదాయిక సరఫరాపై పన్ను బాధ్యతను ఎలా నిర్ధారిస్తారు?**

**జవాబు :**ఒక ప్రధాన సరఫరాతో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ సరఫరాలు కలిసి ఉన్న సాముదాయిక సరఫరాను ప్రధాన వస్తు సరఫరాగా పరిగణిస్తారు.

**Q 20. How will tax liability on a composite supply be determined under GST?**

***Ans.*** *A composite supply comprising two or more supplies, one of which is a principal supply, shall be treated as a supply of such principal supply.*

**ప్ర 21: మిశ్రమ సరఫరా అంటే ఏమిటి?**

**జ :**మిశ్రమ సరఫరా అంటే ...పన్ను విధించదగిన వ్యక్తి విడివిడిగా సరఫరా చేయదగిన రెండు అంతకన్నా ఎక్కువ సమ్మేళనంతో కూడిన వస్తువులు/సేవలను లేదా రెండింటి మిశ్రమాన్ని లేదా ఒకదానికొకటి జతగా ఒకే ధరకు సరఫరా చేస్తే దాన్ని మిశ్రమ సరఫరాగా పరిగణించవచ్చు .ఇది సంయుక్త సరఫరా కిందకు రాదు.ఉదాహరణకు ...కేన్లలో ఆహార పదార్థాలు ,మిఠాయిలు ,చాక్లెట్లు ,కేకులు, ఎండు ఫలాలు ,సోడావంటి వాయుపూరిత పానీయం ,పండ్లరసం తదితరాలను ఒకే ధరకు సరఫరా చేసినప్పుడు దాన్ని మిశ్రమ సరఫరాగా పరిగణిస్తారు .వీటిలో ప్రతిదాన్నీ విడివిడిగా సరఫరా చేసే వీలుండటమేగాక ఇవి ఒకదానితో మరొకటి ముడిపడినవి కావు .అందువల్ల వీటిని వేర్వేరుగా సరఫరా చేస్తే అది మిశ్రమ సరఫరా కిందకు రాదు.

**Q 21. What is a mixed supply?**

***Ans.*** *Mixed Supply means two or more individual supplies of goods or services or any combination thereof, made in conjunction with each other*

*by a taxable person for a single price where such supply does not constitute a composite supply. For example, a supply of package consisting of canned foods, sweets, chocolates, cakes, dry fruits, aerated drink and fruit juice when supplied for a single price is a mixed supply. Each of these items can be supplied separately and it is not dependent on any other. It shall not be a mixed supply if these items are supplied separately.*

**ప్ర 22: జీఎస్టీ కింద మిశ్రమ సరఫరాపై పన్ను బాధ్యతను ఎలా నిర్ధారిస్తారు?**

**జ:** రెండు లేదా అంతకన్నా ఎక్కువ సరఫరాలు కలిసి ఉన్న మిశ్రమ సరఫరాలో దేనిపై ఎక్కువ పన్నుశాతం వర్తిస్తుందో సదరు నిర్దిష్ట సరఫరాగా పరిగణిస్తారు.

**Q 22. How will tax liability on a mixed supply be determined under GST?**

***Ans.*** *A mixed supply comprising two or more supplies shall be treated as supply of that particular supply which attracts the highest rate of tax.*

**ప్ర 23: వస్తువుల సరఫరా లేదా సేవల సరఫరాగా పరిగణించ వీల్లేని కార్యకలాపాలు ఏవైనా ఉన్నాయా?**

**జ:** ఉన్నాయి... జీఎస్టీ నమూనా చట్టంలోని షెడ్యూలు-III ప్రకారం... (i) విధులకు సంబంధించి లేదా అందులో భాగంగా యజమానికి ఉద్యోగి అందించే సేవలు (ii) ఏదైనా చట్టం కింద ఏర్పాటైన న్యాయస్థానం లేదా ధర్మాసనం సేవలు (iii) పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభలు, స్థానిక పాలనా సంస్థల సభ్యులతోపాటు రాజ్యాంగ బాధ్యతలుగలవారు నిర్వర్తించే విధులు (iv) అంత్యక్రియలు, ఖననం, దహనశాల, శవాగారం (v) భూ విక్రయం (vi) లాటరీ, బెట్టింగ్, జూదం వంటివి మినహా దావాహక్కుతో రాబట్టగల క్లెయిములు తదితరాలన్నీ అటు వస్తు సరఫరాగా లేదా సేవల సరఫరాగా పరిగణనలోకి రావు.

**Q 23. Are there any activities which are treated as neither a supply of goods nor a supply of services?**

***Ans.*** *Yes. Schedule-III of the GST law lists certain activities such as (i) services by an employee to the employer in the course of or in relation to his employment, (ii) services by any Court or Tribunal established under any law, (iii) functions performed by members of Parliament, State Legislatures,*

*members of the local authorities, Constitutional functionaries (iv) services of funeral, burial, crematorium or mortuary and (v) sale of land and (vi), actionable claims other than lottery, betting and gambling shall be treated neither a supply of goods or supply of services.*

**ప్ర 24: జీఎస్టీ చట్టం కింద సున్నా రేటింగ్ సరఫరా అంటే ఏమిటి?**

**జ:** సున్నా రేటింగ్ సరఫరా అంటే ...వస్తువులు/సేవల లేదా రెండింటి ఎగుమతి ...లేదా ప్రత్యేక ఆర్థిక మండలి ) SEZ (యూనిట్ లేదా దాన్ని అభివృద్ధి చేసేవారికి వస్తువులు/సేవలు లేదా రెండూ అందించడం.

**Q 24. What is meant by zero rated supply under GST?**

***Ans.*** *Zero rated supply means export of goods and/or services or supply of goods and/or services to a SEZ developer or a SEZ Unit.*

**ప్ర 25: ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేని సేవల దిగుమతి జీఎస్టీ కింద పన్ను విధించదగినదేనా?**

**జ:** సహజ సూత్రం ప్రకారం ప్రతిఫలాపేక్ష లేని సేవల దిగుమతిని జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 7 సరఫరాగా పరిగణించదు. అయితే, పన్ను విధించదగిన ఒక వ్యక్తి తన వ్యాపార విస్తరణ లేదా అందులో భాగంగా సంబంధిత వ్యక్తినుంచి లేదా దేశం వెలుపలున్న తన ఇతర సంస్థల నుంచి సేవలను దిగుమతి చేసుకోవడంలో ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకపోయినా ఆ లావాదేవీలను షెడ్యూల్-I లోని వరుస సంఖ్య 4 ప్రకారం సరఫరాగానే పరిగణించాలి.

**Q 25. Will import of services without consideration be taxable under GST?**

**Ans.** As a general principle, import of services without consideration will not be considered as supply under GST in terms of Section 7. However, import of services by a

taxable person from a related person or from any of his other establishments outside India, in the course or furtherance of business, even without consideration will be treated as supply in terms of Sl. No.4 of Schedule I.

# సరఫరా సమయం

## 5. సరఫరా సమయం

## (Time of Supply)

**ప్రశ్న 1. సరఫరా సమయం అంటే ఏమిటి?**

**జవాబు:** సరఫరా సమయం అనేది పన్ను విధింపు లయబిలిటీ ఎప్పుడు చోటు చేసుకున్నదో తెలుపుతుంది. ఎప్పుడు సరఫరా జరిగినట్లు భావించాలో అది సూచిస్తుంది. జీఎస్టీ చట్టం వస్తువులు, సేవలకు విడివిడిగా సమయం సూచించే పద్ధతిని సమకూర్చుతుంది.

**Q 1. What is time of supply?**

***Ans.*** *The time of supply fixes the point when the liability to charge GST arises. It also indicates when a supply is deemed to have been made. The CGST/SGST Act provides separate time of supply for goods and services.*

**ప్రశ్న 2: వస్తు సేవల సరఫరాపై జీఎస్టీ చెల్లింపు బాధ్యత ఎప్పుడు ఏర్పడుతుంది?**

**జవాబ** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని 12, 13 సెక్షన్లు వస్తు సరఫరా సమయాన్ని నిర్దేశిస్తాయి. వస్తు సరఫరా సమయం కింద పేర్కొన్న అంశాలకు ముందుగా చోటుచేసుకున్నదై ఉండాలి:-

(i) సరఫరాదారు బిల్లు జారీచేసిన తేదీ లేదా సెక్షన్ 31 మేరకు సరఫరాలపై బిల్లు జారీకి నిర్దేశించిన చివరి తేదీ; లేదా

(ii) సరఫరాలకు సంబంధించి చెల్లింపులు స్వీకరించిన తేదీ.

ఏది ఏమైనా... నోటిఫికేషన్ నెం.66 /2017- సెంట్రల్ ట్యాక్స్- తేదీ: 15.11.2017 ప్రకారం వస్తువుల విషయంలో బయానా (అడ్వాన్సు) తీసుకున్న సమయంలోనే పన్ను తప్పక చెల్లించాలన్న బాధ్యత నుంచి మినహాయింపు ఉంది.

**Q 2. When does the liability to pay GST arise in respect of supply of goods?**

***Ans.*** *Section12 of the CGST/SGST Act provides for time of supply of goods. The time of supply of goods shall be the earlier of the following namely,*

*(i) the date of issue of invoice by the supplier or the last date on which he is required under Section 31, to issue the invoice with respect to the supply; or*

*(ii) the date on which the supplier receives the payment with respect to the supply.*

*However, vide Notification No. 66/2017-Central Tax dated 15.11.2017, liability to pay tax at the time of receipt of advance has been relaxed in case of goods.*

**ప్రశ్న 3. సేవల్ని సరఫరా చేసే విషయంలో జీ.ఎస్.టీ చెల్లించాల్సిన బాధ్యత ఎప్పుడు వస్తుంది?**

**జవాబు:** సేవల సరఫరా సమయానికి సంబంధించిన సమాచారం సీజీఎస్టీ / ఎస్జీఎస్టీ చట్టం లో  సెక్షన్ *13*లో ఉన్నది. ఈ కింద పేర్కొన్న పరిస్థితుల కంటే ముందుగానే సేవల సరఫరా ప్రారంభం కావాల్సి ఉంటుంది.  అదెలాగో చూద్దాం.

ఎ) సెక్షన్ 31 (2) ప్రకారం సరఫరాదారుడు సరుకుల పట్టీ (ఇన్వాయిస్) ఇచ్చి వుంటే, ఆ ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ. లేదా చెల్లింపుల్ని స్వీకరించిన తేదీ... లేదా ఏది ముందు అయితే అది. లేదా

బి) సెక్షన్ *31* (2) ప్రకారం ఇన్వాయిస్ ఇవ్వని పక్షంలో సేవల్ని అందించిన తేదీ, లేదా చెల్లింపుల్ని స్వీకరించిన తేదీ... లేదా ఏది ముందు అయితే అది.

సీ) పైన చెప్పిన ఏ, బీ నిబంధనలు వర్తించనపుడు, సేవలు తీసుకున్నట్లుగా స్వీకర్త తన అక్కౌంటు పుస్తకాల్లో పేర్కొన్న తేదీ.

**Q 3. When does the liability to pay GST arise in respect of supply of services?**

***Ans****. Section 13 of the CGST/SGST Act provides for time of supply of services. The time of supply of services shall be the earlier of the following namely,*

*(a) the date of issue of invoice by the supplier if the invoice is issued within*

*the period prescribed under section 31(2) or the date of receipt of payment whichever is earlier; or*

*(b) the date of provision of service, if the invoice is not issued within the period prescribed under section 31(2) or the date of receipt of payment whichever is earlier.*

*(c) the date on which the recipient shows the receipt of services in his books of account, in case where the provisions of clause (a) and (b) do not apply.*

**ప్రశ్న 4: వస్తు, సేవలకు రసీదుల (వోచర్లు)ను ఇవ్వాల్సినపుడు సరఫరా సమయం ఏది అవుతుంది?**

జవాబు: వస్తు, సేవలకు సంబంధించిన రసీదులు (వోచర్లు) ఇచ్చినపుడు సరఫరా సమయం ఇలా ఉంటుంది:

ఎ) ఆ సమయంలో సరఫరాను గుర్తించగలిగిన స్థితి ఉంటే, వోచర్ ను ఇచ్చిన తేదీ.

లేదా

బి) ఇతర సందర్భాల్లో వోచర్ కు సంబంధించిన మార్పిడి పూర్తయిన తేదీ.

**Q 4. What is time of supply in case of supply of vouchers in respect of goods and services?**

**Ans.** The time of supply of voucher in respect of goods and services shall be;

a) the date of issue of voucher, if the supply is identifiable at that point; or

b) the date of redemption of voucher in all other cases.

**ప్రశ్న 5: సీజీఎస్టీ ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 12 కింద ఉప సెక్షన్లు 2, 3, 4 లేదా సెక్షన్ 13 ప్రకారం సరఫరా సమయం నిర్ధారించలేని పక్షంలో మరే విధంగా నిర్ధారిస్తారు?**

**జవాబు:** సెక్షన్ 12 (5)తోపాటు సెక్షన్ 13 (5)లోని అవశిష్ట (చివరి) నియమం ప్రకారం నియమితకాలపు రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటే దాన్ని సమర్పించాల్సిన

తేదీయే సరఫరా సమయం అవుతుంది. ఇంతర సందర్భాల్లో సీజీఎస్టీ /ఎస్జీఎస్టీ/ ఐజీఎస్టీ వాస్తవ చెల్లింపు తేదీగా పరిగణించాలి.

**Q 5. Where it is not possible to determine the time of supply in terms of sub-section 2, 3, 4of Section 12 or that of Section 13 of CGST/SGST Act, how will time of supply be determined?**

***Ans***. There is a residual entry in Section 12(5) as well as 13 (5) which says that if periodical return has to be filed, then the due date of filing of such periodical return shall be the time of supply. In other cases, it will be the date on which the CGST/SGST/IGST is actually paid.

**ప్రశ్న 6: 'చెల్లింపులను స్వీకరించిన తేదీ' అంటే అర్థం...?**

**జవాబు:** సరఫరాదారు తన అక్కౌంటు పుస్తకంలో ఎంత ముందు వీలైతే అంత ముందుగా పేర్కొన్న తేదీ లేదా అతని బ్యాంకు అక్కౌంటులో చెల్లింపులు జమ అయిన తేదీ.

**Q 6. What does "date of receipt of payment" mean?**

*Ans. It is the earliest of the date on which the payment is entered in the books of accounts of the supplier or the date on which the payment is credited to his bank account.*

ప్రశ్న 7: ఉదాహరణకు కొంత బయనా (అడ్వాన్సు)గా వచ్చింది . లేదా అసంపూర్తి చెల్లింపునకు ఇన్వాయిస్ ఇచ్చాము. సరఫరా సమయం... పూర్తి సరఫరాకు వర్తిస్తుందా?

జవాబు: లేదు. ఇన్వాయిస్ లో పేర్కొన్నంత మేరకు లేదా అసంపూర్తి చెల్లింపు వరకూ మాత్రమే సేవల సరఫరా జరిగినట్లుగా భావిస్తారు. వస్తు సేవలకు సంబంధించి ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ తర్వాత పన్ను చెల్లించాలి. అసంపూర్తి చెల్లింపులా, లేక బయనా అన్నదేదీ ఈ విషయంలో వర్తించదు.

**Q 7. Suppose, part advance payment is made or invoice issued is for part payment, whether the time of supply will cover the full supply?**

***Ans***. *No. The supply of services shall be deemed to have been made to the extent it is covered by the invoice or the part payment. However, for goods payment of tax will need to be made upon date of issue of invoice, irrespective of the fact whether or not advance or part payment is received.*

**ప్రశ్న 8: ఎదురు చెల్లింపు పద్ధతి కింద పన్ను చెల్లించాల్సినప్పుడు వస్తు సరఫరా సమయం ఏది?**

**జ:** సరఫరా సమయం కింద పేర్కొన్న తేదీలకు ముందు తేదీన చోటుచేసుకున్నదై ఉండాలి.

ఎ (వస్తువులు స్వీకరించిన తేదీ ;లేదా

బి (చెల్లింపులు చేసిన తేదీ ;లేదా

సి (సరఫరాదారు బిల్లు జారీచేసిన తేదీనుంచి 30 రోజుల తర్వాతి తేదీ.

**Q 8. What is the time of supply of goods in case of tax payable under reverse charge?**

***Ans***. *The time of supply will be the earliest of the following dates:*

*a) date of receipt of goods; or*

*b) date on which payment is made; or*

*c) the date immediately following 30 days from the date of issue of invoice by the supplier.*

**ప్రశ్న 9: ఎదురు చెల్లింపు పద్ధతి కింద పన్ను చెల్లించాల్సినప్పుడు సేవల సరఫరా సమయం ఏది?**

**జ :** సరఫరా సమయం కింద పేర్కొన్న తేదీలకు ముందు తేదీన చోటుచేసుకున్నదై ఉండాలి

ఎ) చెల్లింపు చేసిన తేదీ; లేదా

బి) సరఫరాదారు బిల్లు జారీచేసిన తేదీనుంచి 60 రోజుల తర్వాతి తేదీ.

**Q 9. What is the time of supply of service in case of tax payable under reverse charge?**

***Ans.*** *The time of supply will be the earlier of the following dates:*

*a) date on which payment is made; or*

*b) the date immediately following sixty days from the date of issue of invoice by the supplier.*

**ప్రశ్న 10: వడ్డీ ,ఆలస్య రుసుము లేదా జరిమానా లేదా ఆలస్యంగా ప్రతిఫలం చెల్లింపువల్ల జోడించబడే అదనపు విలువకు సంబంధించి వర్తించే సరఫరా సమయం ఏది?**

**జ :**వడ్డీ ,ఆలస్య రుసుము లేదా జరిమానా లేదా ఆలస్యంగా ప్రతిఫలం చెల్లింపువల్ల జోడించబడే అదనపు విలువకు సంబంధించి అటువంటి అదనపు ప్రతిఫలాన్ని సరఫరాదారు స్వీకరించిన తేదీయే సరఫరా సమయం అవుతుంది.

**Q 10. What is the time of supply applicable with regard to addition in the value by way of interest, late fee or penalty or any delayed payment of consideration?**

***Ans.*** *The time of supply with regard to an addition in value on account of interest, late fee or penalty or delayed consideration shall be the date on which the supplier received such additional consideration.*

**ప్రశ్న 11: పన్ను శాతం మార్పునకు ముందు లేదా తర్వాతి సరఫరాల విషయంలో సరఫరా సమయం మారుతుందా?**

**జ :**మారుతుంది ...అటువంటి సందర్భాలలో సెక్షన్14 లోని నిబంధనలు వర్తిస్తాయి.

**Q 11. Is there any change in time of supply, where supply is completed prior to or after change in rate of tax?**

***Ans.*** *Yes. In such cases provisions of Section 14 will apply.*

**ప్రశ్న1 2: పన్ను శాతం మార్పునకు ముందు సరఫరా చోటు చేసుకుంటే ఏది సరఫరా సమయం అవుతుంది?**

**జవాబు :**అటువంటి సందర్భాలలో సరఫరా సమయం...

(i) పన్ను శాతం మారిన తర్వాత సదరు సరఫరాకు బిల్లు జారీచేసి ,చెల్లింపులు స్వీకరించి ఉంటే ...బిల్లు జారీచేసిన ,చెల్లింపు స్వీకరించిన తేదీలలో ఏది ముందైతే అదే సరఫరా సమయం అవుతుంది; (ఏది ఏమైనా, నోటిఫికేషన్ 66 /2017- సెంట్రల్ ట్యాక్స్- తేదీ:15.11.2017 ప్రకారం... ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ సమయానికి వస్తు సరఫరాకు పన్ను కట్టాల్సి వుంటుంది). లేదా

(ii) పన్నుశాతం మారకముందు బిల్లు జారీచేసినప్పటికీ పన్ను శాతం మారిన తర్వాత చెల్లింపులు స్వీకరించి ఉంటే ...బిల్లు జారీచేసిన తేదీయే సరఫరా సమయం అవుతుంది ;లేదా

(iii) పన్ను శాతం మారకముందు చెల్లింపులు స్వీకరించినా ,పన్ను శాతం మారిన తర్వాత బిల్లు జారీచేసి ఉంటే ...చెల్లింపు స్వీకరించిన తేదీయే సరఫరా సమయం అవుతుంది. (ఏది ఏమైనా, నోటిఫికేషన్ 66 /2017- సెంట్రల్ ట్యాక్స్- తేదీ:15.11.2017 ప్రకారం... ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ సమయానికి వస్తు సరఫరాకు పన్ను కట్టాల్సి వుంటుంది).

**Q 12. What is the time of supply, where supply is completed prior to change in rate of tax?**

***Ans.*** *In such cases time of supply will be*

*(i) where the invoice for the same has been issued and the payment is also received after the change in rate of tax, the time of supply shall be the date of receipt of payment or the date of issue of invoice, whichever is earlier; (However, for supply of goods payment of tax need to be made only at the time of issue of invoice in terms of notification 66/2017-Central Tax dated 15.11.2017) or*

*(ii) where the invoice has been issued prior to change in rate of tax but the payment is received after the change in rate of tax, the time of supply shall be the date of issue of invoice; or*

*(iii) where the payment is received before the change in rate of tax, but the invoice for the same has been issued after the change in rate of tax, the time of supply shall be the date of receipt of payment; (However for supply of goods payment of tax need to be made only at the time of issue of invoice in terms of notification 66/2017-Central Tax dated 15.11.2017)*

**ప్రశ్న 13: పన్ను శాతం మారిన తర్వాత సరఫరా చోటు చేసుకుంటే ఏది సరఫరా సమయం అవుతుంది?**

**జవాబు :**అటువంటి సందర్భాలలో సరఫరా సమయం.......

(i) పన్ను శాతం మారిన తర్వాత సదరు సరఫరాకు చెల్లింపులు స్వీకరించినా పన్ను శాతం మారక ముందు బిల్లు జారీ చేసి ఉంటే... చెల్లింపు స్వీకరించిన తేదీయే సరఫరా సమయం అవుతుంది. (ఏది ఏమైనా, నోటిఫికేషన్ 66/2017 - సెంట్రల్ ట్యాక్స్- తేదీ 15.11.2017 ప్రకారం ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ సమయానికి వస్తు సరఫరాకు పన్ను కట్టాల్సి ఉంటుంది). లేదా

పన్ను శాతం మారక ముందు బిల్లు జారీ చేసి, చెల్లింపులు కూడా స్వీకరించి ఉంటే... బిల్లు జారీ చేసిన, చెల్లింపులు స్వీకరించిన తేదీల్లో ఏది ముందైతే అదే సర ఫరా సమయం అవుతుంది (ఏది ఏమైనా, నోటిఫికేషన్ 66/2017- సెంట్రల్ ట్యాక్స్- తేదీః 15.11.2017 ప్రకారం ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ సమయానికి వస్తు సరఫరాకు పన్ను కట్టాల్సి ఉంటుంది). లేదా

(ii) పన్ను శాతం మారిన తర్వాత బిల్లు జారీచేసినా పన్ను శాతం మారకముందే చెల్లింపులు స్వీకరించి ఉంటే ...బిల్లు జారీచేసిన తేదీయే సరఫరా సమయం అవుతుంది.

(iii) పన్ను శాతం మారిన తర్వాత బిల్లు జారీచేసినా పన్ను శాతం మారకముందే చెల్లింపులు స్వీకరించి ఉంటే... బిల్లు జారీచేసిన తేదీయే సరఫరా సమయం అవుతుంది.

**Q 13. What is the time of supply, where supply is completed after to change in rate of tax?**

***Ans.*** *In such cases time of supply will be*

*(i) where the payment is received after the change in rate of tax but the invoice has been issued prior to the change in rate of tax, the time of supply shall be the date of receipt of payment; (However for supply of goods payment of tax need to be made only at the time of issue of invoice in terms of notification 66/2017-Central Tax dated 15.11.2017) or*

*(ii) where the invoice has been issued and the payment is received before the change in rate of tax, the time of supply shall be the date of receipt of payment or date of issue of invoice, whichever is earlier; or; (However for supply of goods payment of tax need to be made only at the time of issue of invoice in terms of notification 66/2017-Central Tax dated 15.11.2017)*

*(iii) where the invoice has been issued after the change in rate of tax but the payment is received before the change in rate of tax, the time of supply shall be the date of issue of invoice*

**ప్రశ్న 14: పన్ను రేటు 1.9.2017 తేదీ తర్వాత 18 శాతం నుంచి 20 శాతానికి పెరిగింది అనుకుందాం. పన్ను రేటు మార్పునకు ముందు జూలై 2017లో సేవల సరఫరా జరిగి ఇన్వాయిస్ కూడా జారీ అయినప్పటికీ చెల్లింపు 2017 సెప్టెంబరులో జరిగితే ఏ రేటు ప్రకారం పన్ను లెక్క కట్టాల్సి ఉంటుంది?**

**జవాబు:** సేవలు 1.9.2017కు ముందే సరఫరా చేయడం జరిగింది కనుక పాతరేటు 18 శాతం ప్రకారమే పన్ను లెక్కించాలి.

**Q 14. Let's say there was increase in tax rate from 18% to 20% w.e.f.1.9.2017. What is the tax rate applicable when services provided and invoice issued before change in rate in July, 2017, but payment received after change in rate in September, 2017?**

***Ans.*** *The old rate of 18% shall be applicable as services are provided prior to 1.9.2017.*

**ప్రశ్న 15: ఉదాహరణకు 1.9.2017 నుంచి పన్ను 18 నుంచి 20 శాతానికి పెరిగిందని అనుకుందాం.... సరఫరాదారు 1.9.2017 తర్వాత వస్తువుల సరఫరాతోపాటు బిల్లు జారీ చేసినా సంబంధిత చెల్లింపును మాత్రం జులై 2017లోనే స్వీకరించి ఉంటే వర్తించే పన్ను శాతం ఏది?**

**జవాబు:** వస్తువుల సరఫరాతోపాటు బిల్లును కూడా 1.9.2017 తర్వాత జారీ చేసినందున పన్ను శాతంలో మార్పు మేరకు 20 శాతం పన్ను వర్తిస్తుంది.

**Q 15. Let's say there was increase in tax rate from 18% to 20% w.e.f. 1.9.2017. What is the tax rate applicable when goods are supplied and invoice issued after change in rate in September, 2017, but full advance payment was already received in July, 2017?**

***Ans.*** *The new rate of 20% shall be applicable as goods are supplied and invoice issued after 1.9.2017*

**ప్రశ్న 16: వస్తువుల సరఫరాపై బిల్లు జారీకి నిర్దేశించిన కాల వ్యవధి ఏమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ /ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 31 ప్రకారం.. పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి తాను సరఫరా చేసిన వస్తువులు, వాటి పరిమాణం, విలువ, వాటిపై విధించిన పన్ను తదితర నిర్దేశిత వివరాలతో కింది పేర్కొన్న కార్యకలాపాలకు ముందు లేదా ఆ సమయంలో బిల్లు జారీ చేయాలి.

ఎ) మరో ప్రదేశానికి పంపాల్సి ఉన్నట్లయితే స్వీకర్తకు సరఫరా చేయడం కోసం వస్తువులు సిద్ధం చేసే తేదీ, లేదా

బీ) ఇతర సందర్భాల్లో సరకుల సరఫరా లేదా స్వీకర్తకు అందుబాటులో ఉంచే తేదీ.

**Q 16. What is the time period within which invoice has to be issued for supply of Goods?**

**Ans.** As per Section 31 of CGST/SGST Act a registered taxable person shall issue a tax invoice showing description, quantity and value of goods, tax charged thereon and other prescribed particulars, before or at the time of

(a) removal of goods for supply to the recipient, where supply involves movement of goods or

(b) delivery of goods or making available thereof to the recipient in other cases.

**ప్రశ్న 17: సేవల సరఫరాపై బిల్లు జారీకి నిర్దేశించిన కాల వ్యవధి ఏమిటి?**

జవాబు: సీజీఎస్టీ / ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 31 ప్రకారం నమోదిత వ్యక్తి... సేవలను అందించుటకు పూర్వం లేదా తర్వాత సేవలు ప్రారంభమైన తేదీ నుంచి 30 రోజుల్లోగా టాక్స్ ఇన్వాయిస్ ను జారీ చేయాలి. దానిలో సేవల వివరాలు, వస్తువుల విలువ, చెల్లించాల్సిన పన్ను, నిబంధనల ప్రకారం ఇతర వివరాలను పొందుపరచాలి. బ్యాంకులు, బీమా కంపెనీలకు ఈ కాల వ్యవధి 45 రోజులు. బ్యాంకు, బీమా, టెలికం కంపెనీలు చేసే అంతర్రాష్ట్ర స్వీయ సరఫరాలకు సంబంధించి ఇన్వాయిస్ ను సరఫరాదారు తన అక్కౌంటు పుస్తకాల్లో పేర్కొన్న సమయానికి లేదా అంతకుముందు జారీ చేయాలి. లేదా సరఫరా జరిగిన త్రైమాసికాంతం పూర్తికావడానికి ముందు జారీ చేయాలి.

**Q 17. What is the time period within which invoice has to be issued for supply of Services?**

***Ans.*** *As per Section 31 of CGST/SGST Act a registered person shall, before or after the provision of service, but within a period of 30 days from the date of supply of service, issue a tax invoice showing description, value of goods, tax payable thereon and other prescribed particulars. For Banking and Insurance companies, this period is 45 days. For inter-state self-supplies made by bang, insurance and telecom companies, invoices can be issued before or at the time such supplier records the same in his books of account or before the expiry of the quarter during which the supply was made. Further a registered person liable to pay tax on reverse charge basis is also required to issue invoice on the date of receipt of goods or services or both.*

**ప్రశ్న 18: నిరంతర వస్తు సరఫరా సాగేట్లయితే బిల్లు జారీకి నిర్దేశించిన కాల వ్యవధి ఏమిటి?**

**జవాబు :**నిరంతర వస్తు సరఫరా సాగుతూ, వరుసక్రమంలో ఖాతా నివేదికలు లేదా చెల్లింపులు అందులో భాగంగా ఉంటే... అటువంటి ప్రతి నివేదిక సమర్పణ లేదా ప్రతి చెల్లింపు స్వీకరణకు ముందు లేదా అదే సమయంలో బిల్లు జారీచేయాలి.

**Q 18. What is the time period within which invoice has to be issued in a case involving continuous supply of goods?**

***Ans.*** *In case of continuous supply of goods, where successive statements of accounts or successive payments are involved, the invoice shall be issued before or at the time each such statement is issued or, as the case may be, each such payment is received.*

**ప్రశ్న 19: నిరంతర సేవల సరఫరా సాగేట్లయితే బిల్లు జారీకి నిర్దేశించిన కాల వ్యవధి ఏమిటి?**

**జవాబు:** నిరంతర సేవల సరఫరా సాగుతున్నట్లయితే....

ఎ)ఒప్పందం ప్రకారం చెల్లింపు పరిష్కార తేదీ ఇదమిత్థంగా తెలిస్తే... సదరు చెల్లింపు బాధ్యత పూర్తికి ముందు లేదా తర్వాత స్వీకర్తకు బిల్లు జారీ చేయాల్సి ఉంటుంది.

బి) ఒప్పందం ప్రకారం చెల్లింపు పరిష్కార తేదీ ఇదమిత్థంగా తెలియనట్లయితే.... సేవల సరఫరాదారు చెల్లింపు స్వీకరించిన ప్రతిసారీ బిల్లు జారీ చేయాలి.

సీ) ఏదేని ఒక చెల్లింపు... ముగిసిన లావాదేవీకి సంబంధించినట్లుగా చూపిస్తే, లావాదేవీ ముగిసిన తేదీ, లేదా అంతకుముందు తేదీన ఇన్వాయిసు జారీ చేసి ఉండాలి.

**Q 19. What is the time period within which invoice has to be issued in a case involving continuous supply of services?**

***Ans.*** *In case of continuous supply of services,*

*(a) where the due date of payment is ascertainable from the contract, the invoice shall be issued on or before due date of payment.;*

*(b) where the due date of payment is not ascertainable from the contract, the invoice shall be issued before or at the time when the supplier of service receives the payment.;*

*(c) where the payment is linked to the completion of an event, the invoice shall be issued on or before the date of completion of that event.*

**ప్రశ్న 20: అమ్మకానికి ఆమోదం లభించాక వస్తువుల సరఫరా లేక స్వీకరణపై ఎంత వ్యవధిలో బిల్లు జారీచేయాలి?**

**జవాబు :** అమ్మకానికి ఆమోదం తర్వాత వస్తువుల సరఫరా లేదా వాపసు. స్వీకరణలకు సంబంధించి సరఫరాకు ముందు లేదా అదే సమయంలో లేదా ఆమోదిత తేదీ నుంచి ఆరు నెలల్లోగా ఏది ముందు అయితే ఆ తేదీన బిల్లు చెల్లించాలి.

**Q 20. What is the time period within which invoice has to be issued where the goods being sent or taken on approval for sale?**

*Ans. The invoice in respect of goods sent or taken on approval for sale or return shall be issued before or at the time of supply or six months from the date of removal, whichever is earlier.*

# జీఎస్టీ కింద విలువ లెక్కింపు

## 6. జీఎస్టీ కింద విలువ లెక్కింపు

**(Valuation in GST)**

**ప్రశ్న1. జీఎస్టీ కింద పన్ను చెల్లింపు జరపాల్సిన విలువ ఎలా లెక్కిస్తారు.**

**జవాబు:** పన్ను విధించాల్సిన సరుకులు మరియు సేవల సరఫరా విలువ అనేది సాధారణంగా 'లావాదేవీ విలువ'గా, అంటే ఇరు వ్యాపార పక్షాలూ పరస్పర సంబంధం కలిగి ఉండని సందర్భాల్లో మరియు ధర చెల్లింపు అనేది మాత్రమే ఏకైక ఉద్దేశమైనపుడు లావాదేవీ కింద చెల్లించిన లేదా చెల్లించాల్సిన ధర అన్నమాట. సీజీఎస్టీ ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్-15 ప్రకారం... లావాదేవీ విలువ పరిధిలో కొన్ని చేర్పులూ, కొన్ని తీసివేతలూ జరిగాయి. ఉదాహరణకు లావాదేవీ విలువలో వాపసు ఇవ్వాల్సిన ధరావతును చేర్చి ఉండరాదు. సేవల సరఫరా సమయంలోగానీ, ముందుగానీ నిబంధనలకు లోబడి డిస్కౌంటును అనుమతిస్తారు.

**Q 1. What is the value of taxable supply to be adopted for the levy of GST?**

***Ans.*** *The value of taxable supply of goods and services shall ordinarily be 'the transaction value' which is the price paid or payable, when the parties are not related and price is the sole consideration. Section 15 of the CGST/SGST Act further elaborates various inclusions and exclusions from the ambit of transaction value. For example, the transaction value shall not include refundable deposit, discount allowed subject to certain conditions before or at the time of supply.*

**ప్రశ్న 2. లావాదేవీ విలువ అంటే ఏమిటి?**

**జవాబు:** లావాదేవీ విలువ అనేది సాధారణంగా ఇరు వ్యాపార పక్షాలు పరస్పర సంబంధం కలిగి ఉండని సందర్భాల్లో మరియు ధర చెల్లింపు అనేది మాత్రమే ఏకైక ఉద్దేశమైనప్పుడు చెల్లించిన లేదా చెల్లించాల్సిన ధర లావాదేవీ విలువగా పరిగణించబడుతుంది. సరఫరాదారు చెల్లించాల్సి ఉండి, సరఫరా గ్రహీత భరించిన మొత్తం కూడా ఇందులో భాగమే.

**Q 2. What is transaction value?**

***Ans.*** Transaction value refers to the price actually paid or payable for the supply of goods and or services where the supplier and the recipient are not related and price is the sole consideration for the supply. It includes any amount which the supplier is liable to pay but which has been incurred by the recipient of the supply.

**ప్రశ్న 3. సీజీస్టీ ,ఎస్‌జీఎస్టీ ,ఐజీఎస్టీ మరియు సరుకులు మరియు సేవల కింద వేరువేరు విలువ లెక్కింపు విధానాలు ఉంటాయా?**

**జవాబు: లేదు.** మూడు పన్నులకూ సెక్షన్ 15 ఉమ్మడిగానే ఉంటుంది. అలాగే సరుకులు, మరియు సేవలకూ ఇది ఉమ్మడిగానే వర్తిస్తుంది.

**Q 3. Are there separate valuation provisions for CGST, SGST and IGST and for Goods and Services?**

***Ans.*** *No, section 15 is common for all three taxes and also common for goods and services.*

**ప్రశ్న 4. కాంట్రాక్టు ధర అనేది సరఫరా విలువ లెక్కింపునకు సరిపోతుందా.?**

**జవాబు:** కాంట్రాక్టు ధర అనేది లావాదేవీ విలువగా విశ్లేషించి పిలువబడుతుంది. పన్ను లెక్కింపునకు అదే ప్రాతిపాదికగా ఉంటుంది.

అయితే ధర అనేది వ్యాపార పక్షాల మధ్యన గల సంబంధం మీద ఆధారపడి ఉండటం, కొన్ని రకాల లావాదేవీలు ఎలాంటి ధర లేకుండానే జరిగినట్లుగా భావించడం వల్ల, లావాదేవీ విలువ సరైన అంచనాను ఈ అంశాలను జీఎస్టీ విలువ నిర్ధారణ నిబంధనల ప్రకారం నిర్ధారించాల్సి ఉంటుంది.

**Q 4. Is contract price not sufficient to determine valuation of supply?**

***Ans.*** *Contract price is more specifically referred to as 'transaction value' and that is the basis for computing tax. However, when the price is influenced by factors like relationship of parties or where certain transactions are deemed to be supply, which do not have a price, the value has to be determined in accordance with the GST Valuation Rules.*

**ప్రశ్న 5: అన్ని సందర్భాలలోనూ జీఎస్టీ మదింపు నిబంధనల అన్వయం అవసరమా?**

**జవాబు :** అవసరం లేదు... చట్టంలోని సెక్షన్ 15 ఉప సెక్షన్ (1) కింద విలువను నిర్ధారించలేని సందర్భాలలో మాత్రమే జీఎస్టీ మదింపు నిబంధనలను అన్వయించడం అవసరం.

**Q 5. Is reference to GST Valuation Rules required in all cases?**

***Ans.*** *No. Reference to GST Valuation Rules is required only in cases where value cannot be determined under sub-section (1) of Section 15.*

**ప్రశ్న 6: సెక్షన్ 15(1) కింద ప్రకటించిన లావాదేవీ విలువకు ఆమోదం ఉంటుందా?**

**జవాబు :**అవును. పేర్కొన్న నిబంధనలు అన్నింటినీ సంతృప్తిపరిచినపుడు.

**Q 6. Can the transaction value declared under section 15(1) be accepted?**

***Ans.*** *Yes, if all the conditions specified therein have been fulfilled.*

**ప్రశ్న 7: సరఫరా అనంతర రాయితీ లేదా ప్రోత్సాహకాలను లావాదేవీ విలువలో చేర్చవచ్చా?**

**జవాబు:** చేర్చవచ్చు. ఒప్పందం ప్రకారం సరఫరా అనంతర రాయితీ ఖరారైనట్లు సరఫరా సమయంలోనే సమాచారం ఉన్నపుడు, సదరు రాయితీ నిర్దిష్టంగా బిల్లుతో ముడిపడి ఉన్నపుడు, సదరు రాయితీకి వర్తించే ఉత్పాదక పన్ను జమను స్వీకర్త వాపస్ చేసిన సందర్భాల్లో సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 15 కింద సరఫరా అనంతర రాయితీని లావాదేవీ విలువలో తగ్గించేందుకు అనుమతించవచ్చు.

**Q 7. Whether post-supply discounts or incentives are to be included in the transaction value?**

***Ans.*** *Yes. where the post-supply discount is established as per the agreement which is known at or before the time of supply and where such discount specifically linked to the relevant invoice and the recipient has reversed input tax credit attributable to such discount, the discount is allowed as admissible deduction under Section 15 of the CGST Act.*

**ప్రశ్న 8: సరఫరాకు ముందు లేదా సరఫరా సమయంలో అనుమతించే ముందస్తు రాయితీలు లావాదేవీ విలువలో చేర్చదగినవేనా?**

**జ :**లేదు ...సాధారణ వర్తక వ్యవహారాలలో భాగంగా అనుమతించి ఉండి, బిల్లులో తగువిధంగా నమోదు చేసి ఉంటే తప్ప అలా చేసేందుకు వీల్లేదు.

**Q 8. Whether pre-supply discounts allowed before or at the time of supply are includible in the transaction value?**

***Ans.*** *No, provided it is allowed in the course of normal trade practice and has been duly recorded in the invoice.*

**ప్ర 9: మదింపు నియమాలలోని నిబంధనలు ఎప్పుడు వర్తిస్తాయి?**

**జ** :మదింపు నిబంధనలు ఎప్పుడు వర్తిస్తాయంటే... (i) ప్రతిఫలం పూర్తిగా లేదా పాక్షికంగా నగదు రూపంలో లేనప్పుడు; (ii) లావాదేవీలోని పక్షాల మధ్య బంధుత్వం ఉన్నపుడు లేదా సరఫరాదారు ప్రత్యేక వర్గానికి చెందినప్పుడు; (iii) ప్రకటించిన లావాదేవీ విలువ నమ్మదగినది కానప్పుడు...

**Q 9. When are the provisions of the Valuation Rules applicable?**

**Ans.** Valuation Rules are applicable when (i) consideration either wholly or in part not in money terms; (ii) parties are related or supply by any specified category of supplier; and (iii) transaction value declared is not reliable.

**ప్ర 10: లావాదేవీ విలువకు జోడించదగినవిగా సెక్షన్ 15(2)లో చేర్చిన అంశాలేవి?**

**జ :**లావాదేవీ విలువకు జోడించదగినవిగా సెక్షన్ 15(2)లో చేర్చిన అంశాలు కిందివిధంగా ఉన్నాయి:-

ఎ) సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంతోపాటు వస్తువులు-సేవల పన్ను (ఆదాయనష్టంపై రాష్ట్రాలకు పరిహారం) చట్టం-2016 కాకుండా ఇతర చట్టాల కింద స్వీకర్తపై సరఫరాదారు విధించే పన్ను, సుంకం, రుసుము, ఫీజు, ఇతర చార్జీలు;

బి) సరఫరాలకు సంబంధించి స్వీకర్త భరించిన వ్యయాన్ని అతడు పొందిన

వస్తువులు లేదా సేవలకు చెల్లించిన/చెల్లించాల్సిన వాస్తవ ధరలో చేర్చనిపక్షంలో సరఫరాదారు చెల్లించాల్సిన మొత్తం;

సి) వస్తువులు/సేవలు లేదా రెండింటి సరఫరాలో స్వీకర్తపై సరఫరాదారు విధించే కమీషన్, ప్యాకింగ్ వంటి యాదృచ్ఛిక ఖర్చులతోపాటు ఇతరత్రా సేవలు లేక సదరు వస్తుసేవల చేరవేతకు ముందు లేదా తర్వాత విధించే ఇతర చార్జీలు;

డి) వడ్డీ లేదా ఆలస్య రుసుము లేదా సరఫరాకు ప్రతిఫలం చెల్లింపులో ఆలస్యంపై జరిమానా;

ఇ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు కాకుండా ధరతో ప్రత్యక్షంగా ముడిపడిన రాయితీలు.

**Q 10. What are the inclusions specified in Section 15(2) which could be added to Transaction Value?**

***Ans.*** *The inclusions specified in Section15 (2) which could be added to transaction value are as follows:*

*a) Any taxes, duties, cesses, fees and charges levied under any statute, other than the SGST/CGST Act and the Goods and Services Tax (Compensation to the States for Loss of Revenue) Act, 2016, if charged separately by the supplier to the recipient;*

*b) Any amount that the supplier is liable to pay in relation to such supply but which has been incurred by the recipient of the supply and not included in the price actually paid or payable for the goods and/or services;*

*c) Incidental expenses, such as commission and packing, charged by the supplier to the recipient of a supply, including any amount charged for anything done by the supplier in respect of the supply of goods and/or services at the time of, or before delivery of the goods or as the case may be supply of the services;*

*d) Interest or late fee or penalty for delayed payment of any consideration for any supply; and*

*e) Subsidies directly linked to the price excluding subsidies provided by the Central and State Government.*

**ప్రశ్న 11. పాత వస్తువులను అమ్మే డీలరు నుంచి వస్తువులు సరఫరా అయినపుడు విలువను నిర్ధారించడం ఎలా?**

**జవాబు:** సీజీఎస్టీ 2017 నిబంధన 32 (5) ప్రకారం... పాత వస్తువుల్ని కొని, అమ్మే ప్రక్రియల్లో ఉన్న వ్యక్తి... పన్ను వర్తించే వస్తువులను సరఫరా చేస్తునపుడు వస్తువుల అమ్మకం ధరకూ, కొన్న ధరకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విలువగా పరిగణిస్తారు. విలువ రుణ (-) అంకెల్లో వస్తే, దానిని పట్టించుకోవాల్సిన పని లేదు.

అయితే, పాత వస్తువులను యథాతథంగా లేక చిన్న మార్పులతో (వస్తు ప్రకృతి మారనంత వరకు), సరఫరా చేయాలి. దీనికితోడు ఉత్పాదక పన్ను జమను కోరకుండా ఉండాలి.

**Q 11. How will value be determined where supply is made by a dealer dealing in second hand goods?**

***Ans.*** *As per Rule 32(5) of the CGST Rules, 2017, where a taxable supply is provided by a person dealing in buying and selling of second hand goods i.e., used goods as such or after such minor processing which does not change the nature of the goods and where no input tax credit has been availed on the purchase of such goods, the value of supply shall be the difference between the selling price and the purchase price and where the value of such supply is negative, it shall be ignored.*

**ప్రశ్న 12: రుణ ఎగవేతదారుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువను ఎలా నిర్ణయించాలి?**

**జవాబు:** సీజీఎస్టీ నిబంధనల్లోని 32 (5)లో ఇందుకు సంబంధించిన వివరణ ఉన్నది. రుణం లేదా అప్పులను తిరిగి రాబట్టే క్రమంలో, నమోదు కాని రుణ ఎగవేతదారు కొన్న వస్తువులను ఆ వ్యక్తి నుంచి తిరిగి తీసుకున్న తర్వాత, ప్రతి మూడు నెలలకోసారి 5 శాతం పాయింట్ల చొప్పున లేదా ఆ కాలమానంతో సరిసమానంగా విలువను తగ్గిస్తారు. ఈ తగ్గింపు.. వస్తువులను కొన్న తేదీ నుంచి స్వాధీనం

చేసుకున్న వ్యక్తి ఆయా వస్తువులను తిరిగి విక్రయించే వరకూ కొనసాగుతుంది.

**Q 12. How will goods re-possessed from defaulting borrowers be valued?**

***Ans.*** *The proviso to Rule 32(5) of the CGST Rules provides that in case of the purchase value of goods repossessed from an unregistered defaulting borrower, for the purpose of recovery of a loan or debt shall be deemed to be the purchase price of such goods by the defaulting borrower reduced by five percentage points for every quarter or part thereof, between the date of purchase and the date of disposal by the person making such repossession.*

**ప్రశ్న 13: బిల్డరు / డెవలపరు భవిష్యత్తులో ఫ్లాటు కొనుగోలు చేసే వ్యక్తికి అందించే పనుల ఒప్పంద సేవలను జీఎస్టీ పరంగా ఎలా విలువ కట్టాలి?**

జవాబు: నిర్మాణ సేవలు (పనుల ఒప్పందం) సరఫరాలో భూమి, అవిభాజ్య వాటా భూమి కూడా అంతర్గతంగా ఉంటుంది. ఇలా ఉన్నపుడు కొనుగోలుదారు నుంచి వసూలు చేసే మొత్తం విలువలో భూమి, అవిభాజ్య వాటా భూమి విలువను మినహాయించగా వచ్చేది.... నిర్మాణ సేవల విలువగా నిర్ణయిస్తారు. అయితే, ఈ సరఫరాలో భూమి లేదా అవిభాజ్య వాటా భూమి విలువను ఈ మొత్తం విలువలో మూడో వంతుగా తీసుకుంటారు. మొత్తం విలువ అంటే....

ఎ) పైన చెప్పిన సేవకు నిర్ణయించిన విలువ. దీంతోపాటు

బి) భూమి లేదా అవిభాజ్య వాటా భూమి బదిలీకి తీసుకునే విలువ.

**Q 13. How will works contract service provided by a builder/developer to a prospective flat buyer be valued under GST?**

***Ans.*** *In case of supply of construction service (works contract), involving transfer of property in land or undivided share of land, as the case may be, the value of supply of service and goods portion in such supply shall be equivalent to the total amount charged for such supply less the value of land or undivided share of land, as the case may be, and the value of land or undivided share of land, as the case may be, in such supply shall be*

*deemed to be one third of the total amount charged for such supply.*

"Total amount" means the sum total of, -

*(a) consideration charged for aforesaid service; and*

*(b) amount charged for transfer of land or undivided share of land, as the case may be.*

**ప్రశ్న 14: జీఎస్టీ కింద లాటరీ టిక్కెట్ల సరఫరాను ఎలా విలువ కట్టాలి?**

**జవాబు:** లాటరీ టిక్కెట్ల సరఫరా విలువను ఇలా నిర్ధారించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వమే లాటరీలను నిర్వహిస్తుంటే, అధికారిక గెజిట్ లో ప్రకటించిన ముఖ విలువ లేదా ధరలో 100 /112 ను సరఫరా విలువగా ఏది ఎక్కువగా ఉంటే దానిని తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో నడిచే లాటరీల విషయంలో అధికారిక గెజిట్ లో ప్రకటించిన ముఖ విలువ లేదా ధరలో 100/128 ను సరఫరా విలువగా ఏది ఎక్కువ ఉంటే దానిని తీసుకోవాలి.

**Q 14. How will supply of lottery tickets be valued under GST?**

***Ans.*** *Value of supply of lottery shall be 100/112 of the face value or the price notified in the Official Gazette by the organising State, whichever is higher, in case of lottery run by State Government and 100/128 of the face value or the price notified in the Official Gazette by the organising State, whichever is higher, in case of lottery authorised by State Government.*

# జీఎస్టీ పన్ను చెల్లింపు

## 7.జీఎస్టీ పన్ను చెల్లింపు

### (GST Payment of Tax)

ప్రశ్న 1: జీఎస్టీ వ్యవస్థ కింద ఏయే చెల్లింపులు ఉంటాయి?

జవాబు: జీఎస్టీ వ్యవస్థ కింద రాష్ట్రంలో అంతర్గతంగా జరిగే సరఫరాలపై కేంద్ర జీఎస్టీ (సీజీఎస్టీ కింద చెల్లించేది కేంద్రం ఖాతాలో జమ అవుతుంది) మరియు రాష్ట్ర జీఎస్టీ (ఎస్జీఎస్టీ కింద చెల్లించే పన్ను సంబంధిత రాష్ట్ర ఖాతాలో జమ అవుతుంది). అంతర్రాష్ట్ర సరఫరాలపై ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ అంశాలు ఉంటాయి. దీనికి తోడు కొన్ని తరగతులకు చెందిన రిజిస్టర్డ్ వ్యక్తులు ట్యాక్స్ డిడక్టడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) మరియు ట్యాక్స్ కలెక్టడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. దీనికి తోడుగా, అవసరమైన చోట వడ్డీ, జరిమానా, రుసుము మరియు ఇతర చెల్లింపులు జరపాల్సి ఉంటుంది.

**Q 1. What are the Payments to be made in GST regime?**

***Ans.*** *In the GST regime, for any intra-state supply, taxes to be paid are the Central GST (CGST), going into the account of the Central Government) and the State/UT GST (SGST, going into the account of the concerned State Government). For any inter-state supply, tax to be paid is Integrated GST (IGST) which will have components of both CGST and SGST. In addition, certain categories of registered persons will be required to pay to the government account Tax Deducted at Source (TDS) and Tax Collected at Source (TCS). In addition, wherever applicable, Interest, Penalty, Fees and any other payment will also be required to be made.*

**ప్రశ్న 2: జీఎస్టీ చెల్లించే బాధ్యత ఎవరిపై ఉంటుంది?**

**జవాబు:** సాధారణంగా వస్తువులు లేదా సేవలు సరఫరా చేసేవారు జీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. అయితే, దిగుమతులు, ఇతర ప్రకటిత సరఫరాల వంటి కొన్ని నిర్దిష్ట సందర్భాలలో ఎదురు చెల్లింపు వ్యవస్థ కింద జీఎస్టీ చెల్లింపు బాధ్యత సదరు వస్తుసేవల స్వీకర్తది కావచ్చు. అంతేకాకుండా రాష్ట్రాంతర సేవల సరఫరా వంటి మరికొన్ని ప్రకటిత సేవల విషయంలో జీఎస్టీ చెల్లింపు బాధ్యత అటువంటి సేవలందించే

ఆన్‌లైన్ వ్యాపార (ఈ-కామర్స్) సంస్థలది కావచ్చు. అలాగే వర్తకుల నుంచి పొందిన సరఫరాలపై ప్రభుత్వ విభాగాలు నిర్దిష్ట పరిమితి (సెక్షన్ 51(1)(డి) ప్రకారం ఒక కాంట్రాక్టుపై రూ.2.5 లక్షలు)కి మించి చెల్లించే మొత్తం నుంచి “మూలంలోనే పన్ను కోత” (TDS) పెట్టి సంబంధిత ప్రభుత్వ విభాగానికి జమచేయాలి. అదేవిధంగా ఆన్‌లైన్ వ్యాపార కార్యకలాపాల నిర్వహణదారులు సరఫరా చేసే వస్తుసేవల నికర విలువ (సీజీఎస్టీ చట్టం-2017లోని సెక్షన్ 9(5) కింద తన సేవలపై జీఎస్టీ చెల్లింపు బాధ్యతను మినహాయించాక తేలే పన్ను విధించదగిన వస్తుసేవల సగటు విలువ)పై “మూలంలోనే పన్ను వసూలు” (TCS) చేసి ప్రభుత్వానికి జమ చేయాలి.

### Q 2. Who is liable to pay GST?

***Ans.*** *In general, the supplier of goods or services is liable to pay GST. However, in specified cases like imports and other notified supplies, the liability may be cast on the recipient under the reverse charge mechanism. Further, in some notified cases of intra-state supply of services, the liability to pay GST may be cast on e-commerce operators through which such services are supplied. Also Government Departments making payments to vendors above a specified limit [2.5 lakh under one contract as per S.51(1)(d)] are required to deduct tax (TDS) and E-commerce operators are required to collect tax (TCS) on the net value [i.e. aggregate value of taxable supplies of goods and/or services but excluding such value of services on which the operator is made liable to pay GST under Section 9(5) of the CGST Act, 2017] of supplies made through them and deposit it with the Government.*

### ప్ర 3: జీఎస్టీ చెల్లింపు బాధ్యత ఎప్పుడు ఏర్పడుతుంది?

జవాబు: సెక్షన్ 12లో వివరించిన ప్రకారం వస్తువులు సరఫరా చేసినప్పుడు... సెక్షన్ 13లో వివరించిన ప్రకారం సేవాప్రదానం చేసినప్పుడు జీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత ఏర్పడుతుంది. చెల్లించాల్సిన సమయం... సాధారణంగా “ప్రతిఫలం స్వీకరణ, బిల్లు జారీ లేదా సరఫరా పూర్తి”... ఈ మూడింటిలో ఏదో ఒకదానికి ముందు. అయితే, దీనికి సంబంధించి భిన్న సంభావ్య పరిస్థితులు, భిన్న పన్ను అంశాలు పైన పేర్కొన్న విభాగాల్లో ఇప్పటికే వివరించబడ్డాయి.

**Q 3. When does liability to pay GST arises?**

***Ans.*** *Liability to pay arises at the time of supply of Goods as explained in Section 12 and at the time of supply of services as explained in Section13.*

*The time is generally the earliest of one of the three events, namely receiving payment, issuance of invoice or completion of supply. Different situations envisaged and different tax points have been explained in the aforesaid sections.*

**ప్రశ్న 4. జీఎస్టీ చెల్లింపు క్రమంలో ముఖ్యాంశాలు ఏవి?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థ కింద చెల్లింపు క్రమంలో ఈ దిగువ అంశాలుంటాయి.

- జీఎస్టీఎన్ కామన్ పోర్టల్లో రూపొందించిన ఎలక్ట్రానిక్ చలానా ద్వారా అన్ని రకాల చెల్లింపులు జరుగుతాయి. మ్యాన్యువల్ గా చలానా సిద్ధం చేయాల్సిన అవసరం లేదు.
- పన్ను చెల్లింపుదారుకు ఎలాంటి ఇబ్బందులు లేని సులభమైన, ఏ సమయంలోనైనా, ఎక్కడి నుంచైనా చెల్లింపులు కొనసాగించే సౌకర్యం ఉంది.
- ఆన్ లైన్లో చెల్లింపులు చేసే సౌలభ్యం.
- ఎలక్ట్రానిక్ రూపంలో పన్ను వసూలు డేటా అందుబాటులో ఉంటుంది.
- పన్ను వసూలు మొత్తాన్ని వేగంగా ప్రభుత్వం ఖాతాకు జమచేసే సౌకర్యం
- కాగిత రహిత లావాదేవీలు
- సత్వర అకౌంటింగ్ మరియు రిపోర్టింగ్
- అన్ని రకాల  రసీదులను ఎలక్ట్రానిక్‌గా సరిచూసుకోవడం
- బ్యాంకులకు సరళీకృత విధానం
- డిజిటల్ చాలాన్ భద్రపరచుకునే సౌకర్యం

**Q 4. What are the main features of GST payment process?**

***Ans.*** *The payment processes under GST Act(s) have the following features:*

- *Electronically generated challan from GSTN Common Portal in all modes of payment and no use of manually prepared challan;*
- *Facilitation for the tax payer by providing hassle free, anytime, anywhere mode of payment of tax;*
- *Convenience of making payment online;*
- *Logical tax collection data in electronic format;*
- *Faster remittance of tax revenue to the Government Account;*
- *Paperless transactions;*
- *Speedy Accounting and reporting;*
- *Electronic reconciliation of all receipts;*
- *Simplified procedure for banks*
- *Warehousing of Digital Challan.*

**ప్రశ్న 5. చెల్లింపులు ఎలా చేయాలి?**

జవాబు: ఈ దిగువన తెలిపిన పద్ధతుల్లో చెల్లింపులు చేయవచ్చు.

I. కామన్ పోర్టల్ లో నిర్వహించే పన్ను చెల్లింపుదారు క్రెడిట్ లెడ్జర్ డెబిట్ ద్వారా చెల్లించవచ్చు. అయితే ఈ పద్ధతిలో కేవలం పన్ను మాత్రమే చెల్లించడానికి వీలవుతుంది. వడ్డీ, జరీమానా, ఇతర రుసుములు క్రెడిట్ లెడ్జర్ డెబిట్ ద్వారా చెల్లించడం కుదరదు. ఇన్ పుట్ పై చెల్లించిన పన్నుల క్రెడిట్ పొందేందుకు అనుమతి ఉంటుంది. మరియు దీనిని అవుట్ పుట్ ట్యాక్స్ చెల్లింపునకు ఉపయోగించుకోవచ్చు. అయితే సీజీఎస్టీ ఖాతాలని క్రెడిట్ ఎస్జీఎస్టీ చెల్లింపులకు అదే విధంగా అటు నుంచి ఇటు ఉపయోగించడానికి వీల్లేదు. కాగా, ఐజీఎస్టీ క్రెడిట్ ను ఐజీఎస్టీ, సీజీఎస్టీ, మరియు ఎస్జీఎస్టీలకు, ఇదే వరుస

క్రమంలో ఉపయోగించుకునేందుకు అనుమతిస్తారు.

II. కామన్ పోర్టల్ లో పన్ను చెల్లింపుదారు నిర్వహించే క్యాష్ లెడ్జర్ ద్వారా నగదు డెబిట్ చేసి చెల్లించవచ్చు. క్యాష్ లెడ్జర్లో రకరకాల పద్ధతుల ద్వారా నగదు జమ చేయవచ్చు. అవి... ఈ పేమెంట్ (ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు). రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ఫర్ (నిఫ్ట్), జీఎస్టీ జమ చేసేందుకు అనుమతి పొందిన బ్యాంకు శాఖల్లో కౌంటర్ వద్ద నేరుగా చెల్లింపు ద్వారా.

**Q 5. How can payment be done?**

***Ans.*** *Payment can be done by the following methods:*

*(i) Through debit of Credit Ledger of the tax payer maintained on the Common Portal – ONLY Tax can be paid. Interest, Penalty and Fees cannot be paid by debit in the credit ledger. Tax payers shall be allowed to take credit of taxes paid on inputs (input tax credit) and utilize the same for payment of output tax. However, no input tax credit on account of CGST shall be utilized towards payment of SGST and vice versa. The credit of IGST would be permitted to be utilized for payment of IGST, CGST and SGST in that order.*

*(ii) In cash by debit in the Cash Ledger of the tax payer maintained on the Common Portal. Money can be deposited in the Cash Ledger by different modes, namely, E-Payment (Internet Banking, Credit Card, Debit Card); Real Time Gross Settlement (RTGS)/ National Electronic Fund Transfer (NEFT); Over the Counter Payment in branches of Banks Authorized to accept deposit of GST.*

**ప్ర 6: సరఫరాదారు పన్నులు ఎప్పుడు చెల్లించాలి?**

**జ:** సాధారణ పన్ను చెల్లింపుదారులు నెలవారీ ప్రాతిపదికన తదుపరి నెల 20వతేదీలోగా పన్నులు చెల్లించాలి. నగదు చెల్లింపులను తొలుత నగదు పుస్తకంలో నమోదు చేయాలి. అనంతరం నెలవారీ పన్ను చెల్లించే తేదీన పుస్తకంలో ఆ మొత్తాన్ని తగ్గించి చూపడంతోపాటు సంబంధిత నెలవారీ రిటర్నులో సదరు తగ్గింపు వరుస

సంఖ్యను నమోదు చేయాలి. ఇంతకుముందు పేర్కొన్నట్లుగా చెల్లింపులను జమల పుస్తకం నుంచి కూడా తగ్గించి చూపవచ్చు. ఉదాహరణకు మార్చి నెలలో చెల్లించాల్సిన పన్నులను ఏప్రిల్ 20వ తేదీలోగా జమ చేయాలి. మిశ్రమ పన్ను (కాంపోజిట్ పన్ను విధానం) చెల్లింపుదారులైతే త్రైమాసికం (3 నెలలకు ఒకసారి) ప్రాతిపదికన పన్నులు చెల్లించాలి.

**Q 6. When is payment of taxes to be made by the Supplier?**

***Ans.*** *Payment of taxes by the normal tax payer is to be done on monthly basis by the 20th of the succeeding month. Cash payments will be first deposited in the Cash Ledger and the tax payer shall debit the ledger while making payment in the monthly returns and shall reflect the relevant debit entry number in his return. As mentioned earlier, payment can also be debited from the Credit Ledger. Payment of taxes for the month of March shall be paid by the 20th of April. Composition tax payers will need to pay tax on quarterly basis.*

**ప్ర 7: పన్ను చెల్లింపు వ్యవధిని పొడిగించవచ్చా లేక నెలవారీ వాయిదాలలో చెల్లించవచ్చా?**

**జ:** వీల్లేదు... స్వీయ మదింపు బాధ్యతగల సందర్భంలో ఇందుకు అనుమతి ఉండదు. ఇతర సందర్భాలలో వ్యవధి పొడిగింపునకు లేదా వాయిదాలలో చెల్లింపును అనుమతించే అధికారం సముచిత అధికార స్థానానికి ఉంటుంది (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 80).

**Q 7. Whether time limit for payment of tax can be extended or paid in monthly installments?**

***Ans.*** *No, this is not permitted in case of self-assessed liability. In other cases, competent authority has been empowered to extend the time period or allow payment in instalments. (Section 80 of the CGST/SGST Act).*

**ప్ర 8: పన్ను విధించదగిన వ్యక్తి రిటర్ను సమర్పించినా పన్ను చెల్లించకపోతే ఏమవుతుంది?**

**జ:** అటువంటి సందర్భాలలో సదరు రిటర్న్ చెల్లుబాటు కానిదిగా పరిగణిస్తారు. సెక్షన్ 2(117) నిర్వచనం ప్రకారం... స్వీయ మదింపు పన్నును పూర్తిగా చెల్లించాక సెక్షన్ 39లోని ఉప సెక్షన్ (1) కింద సమర్పించినదే చెల్లుబాటయ్యే రిటర్నుగా పరిగణించబడుతుంది. దీని ఆధారంగానే వస్తుసేవల స్వీకర్తకు ఉత్పాదక పన్ను జమ (ITC) మినహాయింపును అనుమతిస్తారు. మరో మాటలో చెబితే సరఫరాదారు స్వీయ మదింపు పన్ను మొత్తాన్నీ చెల్లించి, రిటర్న్ సమర్పించడంతోపాటు స్వీకర్త కూడా తన రిటర్న్ దాఖలు చేస్తే తప్ప స్వీకర్తకు ఐటీసీ ఖరారు కాదు.

Q 8. What happens if the taxable person files the return but does not make payment of tax?

*Ans.* In such cases, the return is not considered as a valid return. Section 2(117) defines a valid return to mean a return furnished under sub-section (1) of section 39 on which self-assessed tax has been paid in full. It is only the valid return that would be used for allowing input tax credit (ITC) to the recipient. In other words, unless the supplier has paid the entire self-assessed tax and filed his return and the recipient has filed his return, the ITC of the recipient would not be confirmed.

**ప్రశ్న 9. ప్రభుత్వ ఖాతాలో సొమ్ము జమ కావడం లేదా చెక్కు సమర్పించడం లేదా చెల్లింపు జరగడం ఈ మూడింటిలో పన్ను బకాయిలు చెల్లించిన తేదీగా దేనిని పరిగణిస్తారు?**

**జవాబు:** ప్రభుత్వ ఖాతాకు సొమ్ము జమ అయిన తేదీని చెల్లింపు తేదీగా పరిగణిస్తారు.

**Q 9. Which date is considered as date of deposit of the tax dues – Date of presentation of cheque or Date of payment or Date of credit of amount in the account of government?**

**Ans.** It is the date of credit to the Government account.

## ప్రశ్న 10. ఈ లెడ్జర్స్ అంటే ఏమిటి?

**జవాబు:** ప్రతి రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారు యొక్క నగదు మరియు ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ స్టేట్మెంట్లను ఎలక్ట్రానిక్ లెడ్జర్లు లేదా ఈ లెడ్జర్లు అని పిలుస్తారు. దీనికి తోడు ప్రతి చెల్లింపుదారు ఎలక్ట్రానిక్ ట్యాక్స్ లయబిలిటీ రిజిస్టర్ కలిగి ఉండాలి. పన్ను చెల్లింపుదారు ఒకసారి కామన్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుంటే 2 లెడ్జర్లు (క్యాష్ మరియు ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్) మరియు ఎలక్ట్రానిక్ ట్యాక్స్ లయబిలిటీ రిజిస్టర్ ఆటోమేటిక్ గా రూపొందుతాయి. డ్యాష్ బోర్డుపై ఎల్లప్పుడూ అవి కనిపిస్తాయి.

Q 10. What are E-Ledgers?

Ans. Electronic Ledgers or E-Ledgers are statements of cash and input tax credit in respect of each registered taxpayer. In addition, each taxpayer shall also have an electronic tax liability register. Once a taxpayer is registered on Common Portal (GSTN), two e-ledgers (Cash &Input Tax Credit ledger) and an electronic tax liability register will be automatically opened and displayed on his dash board at all times.

## ప్రశ్న 11. ట్యాక్స్ లయబిలిటీ రిజిస్టర్ అంటే ఏమిటి.?

**జవాబు:** అది పన్ను చెల్లింపుదారు ఆ నెల చెల్లించాల్సిన మొత్తం ట్యాక్స్ లయబిలిటీని (నెట్టింగ్ అనంతరం) చూపిస్తుంది.

**Q 11. What is a tax liability register?**

**Ans.** Tax Liability Register will reflect the total tax liability of a taxpayer (after netting) for the particular month.

## ప్రశ్న 12. క్యాష్ లెడ్జర్ అంటే ఏమిటి?

**జవాబు:** అన్ని రకాల నగదు జమలను మరియు పన్ను చెల్లింపుదారు పేరిట జరిపిన టీడీఎస్/టీసీఎస్ మొత్తాలు అన్నీ చూపేది క్యాష్ లెడ్జర్. ఇది వాస్తవ సమయం ఆధారంగా సమాచారాన్ని ప్రదర్శిస్తుంది. జీఎస్టీకి సంబంధించిన ఎలాంటి చెల్లింపులనైనా దీని ద్వారా చేసుకోవచ్చు.

**Q 12. What is a Cash Ledger?**

**Ans.** The cash ledger will reflect all deposits made in cash, and TDS/TCS made on account of the taxpayer. The information will be reflected on real time basis. This ledger can be used for making any payment on account of GST.

**ప్రశ్న 13. ఐటీసీ లెడ్జర్ అంటే ఏమిటి?**

**జవాబు:** నెలవారీ రిటర్న్లలో సెల్ఫ్ అసెస్డ్ పద్ధతిలో అంచనా వేసిన ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను ఐటీసీ లెడ్జర్ చూపిస్తుంది. ఈ లెడ్జర్ లోని క్రెడిట్ ను కేవలం పన్ను చెల్లింపులకు మాత్రమే ఉపయోగించవచ్చు. వడ్డీ, జరీమానా, ఇతర రుసుములకు ఉపయోగించడానికి వీల్లేదు.

**Q 13. What is an ITC Ledger?**

***Ans.*** *Input Tax Credit as self-assessed in monthly returns will be reflected in the ITC Ledger. The credit in this ledger can be used to make payment of TAX ONLY and no other amounts such as interest, penalty, fees etc.*

**ప్రశ్న 14. జీఎస్టీఎన్(GSTN)కు అధీకృత బ్యాంకులకు మధ్య లింకేజీ ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీఎన్ కు, బ్యాంకు కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (సీబీఎస్) మధ్య రియల్ టైమ్ టూవే లింకేజీ ఉంటుంది. తనిఖీ మరియు చెల్లింపుల స్వీకరణకు ఉద్దేశించిన ఎలక్ట్రానిక్ స్ట్రింగ్ ద్వారా సీపీఐన్ (*CPIN*) ఆటోమేటిక్ గా బ్యాంకుకు కలపబడి ఉంటుంది. చెల్లింపును ధ్రువీకరిస్తూ చలాన్ ఐడెంటిఫికేషన్ నంబరు (*CIN*) ఆటోమేటిక్ గా బ్యాంకు నుంచి కామన్ పోర్టల్ కు చేరుతుంది. బ్యాంకు క్యాషియర్ లేదా టెల్లర్ లేదా పన్ను చెల్లింపుదారు మ్యాన్యువల్ గా ఇందులో చేసేదేమీ ఉండదు.

**Q 14. What is the linkage between GSTN and the authorized Banks?**

***Ans.*** *There will be real time two-way linkage between the GSTN and the Core Banking Solution (CBS) of the Bank. CPIN is automatically routed to the Bank via electronic string for verification and receiving payment and a challan identification number (CIN) is automatically sent by the Bank to the Common Portal confirming payment receipt. No manual intervention will be*

*involved in the process by any one including bank cashier or teller or the tax payer.*

**ప్రశ్న 15. పన్ను చెల్లింపుదారు మల్టిపుల్ సిటింగ్స్ ద్వారా చలాన్ తయారు చేసుకోవచ్చా?**

**జవాబు:** అవును. పన్ను చెల్లింపుదారు చలాన్ ఫారం పాక్షికంగా నింపి తదుపరి పూర్తి చేసుకునేందుకు వీలుగా సేవ్ చేసుకోవచ్చు. సేవ్ చేసిన చలాన్ ఫారానికి తుదిరూపు ఇచ్చే ముందు ఎడిట్ చేసుకోవచ్చు. చలాన్ ను ఫైనలైజ్ చేసిన తర్వాత జనరేట్ చేసి పన్ను చెల్లింపుల నిమిత్తం ఉపయోగించుకోవచ్చు. తన రికార్డుల నిమిత్తం చెల్లింపుదారు చలాన్ను ప్రింట్ చేసుకునే సౌకర్యం కూడా ఉంటుంది.

**Q 15. Can a tax payer generate challan in multiple sittings?**

***Ans.*** *Yes, a taxpayer can partially fill in the challan form and temporarily "save" the challan for completion at a later stage. A saved challan can be "edited" before finalization. After the tax payer has finalized the challan, he will generate the challan,* for use of payment of taxes. *The remitter will have option of printing the challan for his record.*

**ప్రశ్న 16. ఆన్ లైన్లో జనరేట్ చేసిన చలాన్ను మార్చుకోవచ్చా?**

**జవాబు:** లేదు. చలాన్ జనరేట్ చేసేందుకు జీఎస్టీఎన్ పోర్టల్ లో లాగిన్ అయిన తర్వాత పన్ను చెల్లింపుదారు లేదా అతనికి చెందిన అధీకృత వ్యక్తి చెల్లింపు వివరాలను అందులో చేర్చాల్సి ఉంటుంది. భవిష్యత్తు ఉపయోగం నిమిత్తం చలాన్ను మధ్యలో సేవ్ చేసుకోవచ్చు. అయితే ఒకసారి చలాన్ ఫైనలైజ్ చేసి సీపీఐఎన్(*CPIN*) జనరేట్ చేసిన తర్వాత పన్ను చెల్లింపుదారు సదరు చలాన్ కు మార్పులూ చేర్పులూ చేయాలంటే కుదరదు.

**Q 16. Can a challan generated online be modified?**

***Ans****. No. After logging into GSTN portal for generation of challan, payment particulars have to be fed in by the tax payer or his authorized person. He can save the challan midway for future updation. However once the challan is finalized and CPIN generated, no further changes can be made to it by the*

*taxpayer.*

**ప్రశ్న 17. చలాన్ కు చెల్లుబాటు గడువు అంటూ ఉంటుందా?**

**జవాబు:** అవును. జనరేట్ చేసిన తర్వాత పదిహేను రోజుల వరకూ చలాన్ చెల్లుబాటు అవుతుంది. ఆ తర్వాత సిస్టమ్ దాన్ని తీసివేస్తుంది. అయితే తన వీలును బట్టి చెల్లింపుదారు మరో చలాన్ జనరేట్ చేసుకోవచ్చు.

**Q 17. Is there a validity period of challan?**

***Ans.*** *Yes, a challan will be valid for fifteen days after its generation and thereafter it will be purged from the System. However, the tax payer can generate another challan at his convenience.*

**ప్రశ్న 18. సీపీఐఎన్ (CPIN) అంటే ఏమిటి?**

**జవాబు:** సీపీఐఎన్ కామన్ పోర్టల్ ఐడెంటిఫికేషన్ నెంబరు. చలాన్ జనరేట్ చేసినపుడు ఇది ఇస్తారు. చలాన్ ను గుర్తించేందుకు ఇచ్చే 14 డిజిట్ల విశిష్ట సంఖ్య ఇది. పైన తెలిపినట్లుగా సీపీఐఎన్ 15 రోజుల వరకూ చెల్లుబాటు అవుతుంది.

**Q 18. What is a CPIN?**

***Ans.*** *CPIN stands for Common Portal Identification Number (CPIN) given at the time of generation of challan. It is a 14-digit unique number to identify the challan. As stated above, the CPIN remains valid for a period of 15 days.*

**ప్రశ్న19. సీఐఎన్ (CIN) అంటే ఏమిటి. దాని ప్రాముఖ్యత ఏమిటి?**

**జవాబు:** సీఐఎన్ అంటే చలాన్ ఐడెంటిఫికేషన్ నెంబరు. ఇది 14 డిజిట్ల సీపీఐఎన్ తోపాటుగా అదనంగా మూడు డిజిట్ల బ్యాంక్ కోడ్ కలిపి 17 డిజిట్లతో ఉంటుంది. అధీకృత బ్యాంకులు లేదా రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ)కి చెల్లింపులు ముట్టి తమ దగ్గరున్న సంబంధిత ప్రభుత్వ శాఖల్లో వాస్తవికంగా జమ అయినపుడు అవి సీఐఎన్

ను జనరేట్ చేస్తాయి. చెల్లింపు జరిగింది మరియు సంబంధిత ప్రభుత్వ ఖాతాలో జమ అయిందనడానికి ఇది ఒక సూచనగా ఉంటుంది. అధీకృత బ్యాంకు ద్వారా ఇది పన్ను చెల్లింపుదారుకు అలాగే జీఎస్టీఎన్ కు తెలియజేయబడుతుంది.

**Q 19. What is a CIN and what is its relevance?**

***Ans.*** *CIN stands for Challan Identification Number. It is a 17-digit number that is 14-digit CPIN plus 3-digit Bank Code. CIN is generated by the authorized banks/ Reserve Bank of India (RBI) when payment is actually received by such authorized banks or RBI and credited in the relevant government account held with them. It is an indication that the payment has been realized and credited to the appropriate government account. CIN is communicated by the authorized bank to taxpayer as well as to GSTN.*

**ప్రశ్న 20. పన్ను చెల్లింపుదారు మునుపటి నెలల పన్ను కూడా బకాయి ఉన్నప్పుడు చెల్లింపు క్రమం ఏమిటి?**

**జవాబు:** ప్రస్తుత రిటర్న్ కాలానికి ముందు పన్ను చెల్లింపుదారు పన్ను బాధ్యత నెరవేర్చని పక్షంలో సెక్షన్ 49(8) ఒక చెల్లింపు క్రమాన్ని నిర్దేశిస్తోంది. దీని ప్రకారం... తొలుత మునుపటి పన్ను కాలపు స్వీయ మదింపు పన్ను, ఇతర బకాయిలు చెల్లించాలి. అటుపైన ప్రస్తుత కాలపు స్వీయ మదింపు పన్ను, "ఇతర బకాయిలు" చెల్లించాలి. సెక్షన్ 73 లేదా 74 కింద నిర్ధారిత పన్ను చెల్లింపు అభ్యర్థనలుసహా ఇంకా బకాయిలు ఉన్నట్లయితే ఆ తర్వాత చెల్లించాలి. ఈ వరుస క్రమాన్ని తప్పనిసరిగా పాటించాలి.

**Q 20. What is the sequence of payment of tax where that taxpayer has liabilities for previous months also?**

***Ans.*** *Section 49(8) prescribes an order of payment where the taxpayer has tax liability beyond the current return period. In such a situation, the order of payment to be followed is: First self-assessed tax and other dues for the previous period; thereafter self-assessed tax and otherdues for the current period; and thereafter any other amounts payable including any confirmed demands under section 73 or 74. This sequence has to be mandatorily followed.*

**ప్రశ్న 21. పైన పేర్కొన్న 'ఇతర బకాయిలు' అంటే ఏమిటి?**

**జవాబు:** "ఇతర బకాయిలు" అంటే.. వడ్డీ, జరిమానా, రుసుము లేదా చట్ట ప్రకారం, సంబంధిత నిబంధనల మేరకు చెల్లించాల్సిన ఇతర మొత్తాలు.

**Q 21. What does the expression "Other dues" referred to above mean?**

***Ans.*** *The expression "other dues" means interest, penalty, fee or any other amount payable under the Act or the rules made thereunder.*

**ప్రశ్న 22. ఈ-ఎఫ్‌పీబీ (E-FPB) అంటే ఏమిటి?**

**జవాబు:** ఈ-ఎఫ్‌పీబీ అంటే... ఎలక్ట్రానిక్ ఫోకల్ పాయింట్ బ్రాంచ్ (ఎలక్ట్రానిక్ వ్యవహారాల ప్రధాన శాఖ). వస్తుసేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపులను స్వీకరించేందుకు అనుమతి పొందిన అధీకృత బ్యాంకులు ఏర్పాటు చేసే శాఖనే ఈ-ఎఫ్‌పీబీగా వ్యవహరిస్తారు. ఆ మేరకు ప్రతి అధీకృత బ్యాంకు దేశవ్యాప్త లావాదేవీల నిర్వహణకు ఒకే ఒక శాఖను ఈ-ఎఫ్‌పీబీగా ప్రతిపాదిస్తుంది. సదరు ఈ-ఎఫ్‌పీబీ అన్ని ప్రభుత్వాలకూ ప్రతి ప్రధాన పద్దుకింద ఖాతాలు తెరవాలి. ఈ శాఖలలో మొత్తం 38 ఖాతాలు (సీజీఎస్టీ, ఐజీఎస్టీలకు ఒక్కొక్కటి వంతున, ఎస్జీఎస్టీ కోసం ప్రతి రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలకోసం ఒకటి చొప్పున) తెరవాలి. జీఎస్టీ చెల్లింపుల కింద ఈ శాఖలు స్వీకరించే ఏ మొత్తాన్నయినా తాము నిర్వహించే సంబంధిత ఖాతాకు జమచేయాలి. అయితే, NEFT/RTGS లావాదేవీలకు మాత్రం రిజర్వు బ్యాంకు (RBI) ఈ-ఎఫ్‌పీబీగా వ్యవహరిస్తుంది.

**Q 22. What is an E-FPB?**

***Ans.*** *E-FPB stands for Electronic Focal Point Branch. These are branches of authorized banks which are authorized to collect payment of GST. Each authorized bank will nominate only one branch as its E-FPB for pan India Transactions. The E-FPB will have to open accounts under each major head for all governments. Total 38 accounts (one each for CGST, IGST and one each for SGST for each State/UT Govt.) will have to be opened. Any amount received by such E-FPB towards GST will be credited to the appropriate account held by such E-FPB.*

*For NEFT/RTGS Transactions, RBI will act as E-FPB.*

**ప్రశ్న 23: టీడీఎస్ (TDS) అంటే ఏమిటి?**

**జవాబు:** టీడీఎస్ అంటే 'మూలంలో పన్ను కోత' (TDS). సెక్షన్ 51 ప్రకారం... ఈ నిబంధన ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర ప్రకటిత సంస్థల కోసం ఉద్దేశించినది. కాంట్రాక్టు విధానంలో చెల్లింపులు 2.5 లక్షలు దాటినపుడు ఇది వర్తిస్తుంది. కాంట్రాక్టులో భాగంగా చెల్లింపులు చేసినపుడు దాని నుంచి సంబంధిత ప్రభుత్వం /ప్రభుత్వ సంస్థ మొత్తం చెల్లింపుల నుండి 2 శాతాన్ని (ప్రతి చట్టం కింద 1 శాతం, ఐజీఎస్టీ అయితే 2 శాతం) కోత వేసి దానిని సంబంధిత జీఎస్టీ ఖాతాకు జమ చేయాలి.

**Q 23. What is TDS?**

***Ans.*** *TDS stands for Tax Deducted at Source (TDS). As per section 51, this provision is meant for Government and Government undertakings and other notified entities making contractual payments where total value of such supply under a contract exceeds Rs. 2.5 Lakhs to suppliers. While making any payments under such contracts, the concerned Government/authority shall deduct 2% of the total payment made (1% under each Act and 2% in case of IGST) and remit it into the appropriate GST account.*

**ప్రశ్న 24. రిటర్ను దాఖలు సమయంలో సరఫరాదారు ఈ టీడీఎస్‌ను తన ఖాతాల్లో ఎలా చూపుతాడు?**

**జవాబు:** టీడీఎస్ కింద చూపిన ఏ మొత్తమైనా సంబంధిత సరఫరాదారు ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంలో ప్రతిఫలిస్తుంది. ఈ మొత్తాన్ని అతడు తన పన్ను బాధ్యత నెరవేర్చేందుకు, వడ్డీ లేదా రుసుము లేదా ఇతరత్రా చెల్లింపులు చేసేందుకు వినియోగించుకోవచ్చు.

**Q 24. How will the Supplier account for this TDS? while filing his return?**

***Ans.*** *Any amount shown as TDS will be reflected in the electronic cash ledger of the concerned supplier. He can utilize this amount towards*

*discharging his liability towards tax, interest fees and any other amount.*

**ప్రశ్న 25. టీడీఎస్ తగ్గింపుదారు సదరు టీడీఎస్‌ను ఖాతాల్లో ఎలా చూపుతాడు?**

**జవాబు:** టీడీఎస్ తగ్గింపుదారు సదరు టీడీఎస్‌ను కింది విధంగా చూపుతాడు:-

1. టీడీఎస్ తగ్గింపుదారులు సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 24 కింద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.
2. ఆ విధంగా టీడీఎస్ ద్వారా ఒక నెలలో సేకరించిన సొమ్మును తదుపరి నెల 10వ తేదీలోగా జమ చేయడంతోపాటు జీఎస్టీ రిటర్న్ 7లో నివేదించాలి.
3. టీడీఎస్ కింద జమచేసిన మొత్తం సరఫరాదారు ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంలో ప్రతిఫలించాలి.
4. టీడీఎస్ కింద వసూలు చేసిన మొత్తాన్ని సరఫరాదారు ప్రభుత్వ ఖాతాకు జమచేసిన 5 రోజుల్లోగా తనవద్ద సొమ్ము కోతకు గురైనవారికి ఆ మేరకు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. ఆ విధంగా ఇవ్వని పక్షంలో రోజుకు రూ.100 వంతున రూ.5 వేలకు మించకుండా సరఫరాదారు రుసుముకింద చెల్లించాల్సి ఉంటుంది.

**Q 25. How will the TDS Deductor account for such TDS?**

***Ans.*** *TDS Deductor will account for such TDS in the following ways:*

*1. Such deductors needs to get compulsorily registered under section 24 of the CGST/SGST Act.*

*2. They need to remit such TDS collected by the 10th day of the month succeeding the month in which TDS was collected and reported in GSTR 7.*

*3. The amount deposited as TDS will be reflected in the electronic cash ledger of the supplier.*

*4. They need to issue certificate of such TDS to the deductee within 5 days of crediting the TDS to the govt a/c, failing which fees of Rs. 100 per day subject to maximum of Rs. 5000/- will be payable by such deductor.*

**ప్రశ్న 26: మూలంలో పన్ను వసూలు (TCS) అంటే ఏమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 52 కింద "మూలంలో పన్ను వసూలు"- (TCS) నిబంధన ఎలక్ట్రానిక్ వాణిజ్య నిర్వాహకులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రతి ఈకామర్స్ నిర్వహణదారు ఎవరికీ ప్రతినిధి కాదు కనుక, తమ ద్వారా నెలవారీగా సరఫరా అయ్యే వస్తు సేవలకు తాము రాబట్టే ప్రతిఫలం నుంచి 'పన్ను విధించదగిన సరఫరాల నికర విలువ'లో 1 శాతం మించకుండా తమ వద్ద అట్టిపెట్టుకోవాలి. ఇలా సేకరించిన సొమ్మును తదుపరి నెల 10వ తేదీలోగా సముచిత జీఎస్టీ ఖాతాలో సదరు ఈకామర్స్ నిర్వహణదారు జమ చేయాలి. టీసీఎస్ రూపంలో చేసిన ఈ జమ... సరఫరాదారు ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జర్ లో ప్రతిఫలిస్తుంది.

**Q 26. What is Tax Collected at Source (TCS)?**

***Ans.*** *This provision is applicable only for E-Commerce Operator under section 52 of CGST/SGST Act. Every E-Commerce Operator, not being an agent, needs to withhold an amount calculated at the rate not exceeding one percent of the "net value of taxable supplies" made through it where the consideration with respect to such supplies is to be collected by the operator. Such withheld amount is to be deposited by such E-Commerce Operator to the appropriate GST account by the 10th of the next month. The amount deposited as TCS will be reflected in the electronic cash ledger of the supplier.*

**ప్రశ్న 27. "పన్ను విధించదగిన సరఫరాల నికర విలువ" అంటే ఏమిటి?**

**జవాబు:** "పన్ను విధించదగిన సరఫరాల నికర విలువ" అంటే... ఈ-కామర్స్ వ్యాపారుల వద్ద నమోదైన పన్నువిధించదగిన వ్యక్తులు సెక్షన్ 9(5) కింద ప్రకటిత సేవలు మినహా ఏ నెలలోనైనా వారిద్వారా సరఫరా చేసిన పన్ను విధించదగిన వస్తువులు లేదా సేవల మొత్తం విలువ నుంచి ఆ నెలలో వాపసు వచ్చిన వస్తువుల విలువను తగ్గించగా మిగిలే విలువ.

**Q 27. What does the expression "Net value of taxable supplies" mean?**

***Ans.*** *The expression "net value of taxable supplies" means the aggregate value of taxable supplies of goods or services, other than services notified under Section 9(5), made during any month by all registered taxable persons through the operator reduced by the aggregate value of taxable supplies returned to the suppliers during the said month.*

**ప్రశ్న 28: జీఎస్టీ చెల్లింపుల కోసం జీఎస్టీఎన్ పోర్టల్లో క్రెడిట్ కార్డు ముందస్తు నమోదు అవసరమా?**

**జవాబు:** అవసరమే... పన్ను చెల్లింపులకు ఉద్దేశించిన క్రెడిట్ కార్డును జీఎస్టీఎన్ నిర్వహించే ఉమ్మడి పోర్టల్లో పన్ను చెల్లింపుదారు ముందస్తుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రెడిట్ కార్డు తనిఖీ దిశగా సదరు సేవాప్రదాన సంస్థ (సర్వీస్ ప్రొవైడర్) నుంచి బ్యాంకులద్వారా నిర్ధారణ పొందడానికి జీఎస్టీఎన్ ఒక విధానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తుంది. వ్యాపార సౌలభ్య కల్పనలో భాగంగా నగదు పరిమితితో నిమిత్తంలేని చెల్లింపుల కోసం ఈ క్రెడిట్ కార్డును వినియోగించుకునేందుకు అనుమతి ఉంటుంది.

**Q 28. Is the pre-registration of credit card necessary in the GSTN portal for the GST payment?**

***Ans.*** *Yes. The taxpayer would be required to pre-register his credit card, from which the tax payment is intended, with the Common Portal maintained on GSTN. GSTN may also attempt to put in a system with banks in getting the credit card verified by taking a confirmation from the credit card service provider. The payments using credit cards can therefore be allowed without any monetary limit to facilitate ease of doing business.*

****

# ఎలక్ట్రానిక్ కామర్స్

## 8. ఎలక్ట్రానిక్ కామర్స్

**(Electronic Commerce)**

**ప్రశ్న 1: ఎలక్ట్రానిక్ వర్తకం (ఈ-కామర్స్) అంటే ఏమిటి?**

**జవాబు:** ఎలక్ట్రానిక్ వర్తకం (ఈ-కామర్స్) అంటే... డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ చట్రం (నెట్‌వర్క్)ద్వారా డిజిటల్ ఉత్పత్తులుసహా వస్తువులు, సేవలు లేదా రెండూ సరఫరా చేసే వ్యాపారంగా నిర్వచించబడింది.

**Q 1. What is Electronic Commerce?**

***Ans***. *Electronic Commerce has been defined to mean the supply of goods or services or both, including digital products over digital or electronic network.*

**ప్ర 2: ఈ-కామర్స్ నిర్వహణదారు అంటే ఎవరు?**

**జ:** ఎలక్ట్రానిక్ కామర్స్ నిర్వహణదారు అంటే... ఎలక్ట్రానిక్ వ్యాపార కార్యకలాపాల కోసం డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ సదుపాయం లేదా వేదికను కల్పించే, నిర్వహించే, సొంతంగా కలిగి ఉండే వ్యక్తిగా నిర్వచించబడింది.

**Q 2. Who is an e-commerce operator?**

***Ans.*** *Electronic Commerce Operator has been defined to mean any person who owns, operates or manages digital or electronic facility or platform for electronic commerce.*

**ప్ర 3: ఈ-కామర్స్ నిర్వహణదారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలా?**

**జ:** అవును. ఈ-కామర్స్ నిర్వహణదారులకు ప్రవేశ మినహాయింపు లబ్ధి లభించదు. కాబట్టి తమ సరఫరాల విలువతో నిమిత్తం లేకుండా వారు తప్పక నమోదు చేసుకోవాలి.

**Q 3. Is it mandatory for e-commerce operator to obtain registration?**

*Ans. Yes. The benefit of threshold exemption is not available to e-commerce*

*operators and they would be liable to be registered irrespective of the value of supply made by them.*

**ప్రశ్న 4: ఈ కామర్స్ వేదిక ద్వారా వస్తువులు, సేవల సరఫరాదారులు ప్రవేశ మినహాయింపునకు అర్హులేనా?**

**జవాబు:** సీజీఎస్టీ చట్టం సెక్షన్ 9 (5) కిందికి వచ్చే సేవల మినహా మిగిలిన సేవల సరఫరాదారులందరికీ ప్రవేశ మినహాయింపు వర్తిస్తుంది. ఈకామర్స్ ద్వారా వస్తువులను సరఫరా చేసే నిర్వాహకులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**Q 4. Whether a supplier of goods or services supplying through e-commerce operator would be entitled to threshold exemption?**

***Ans.*** *The threshold exemption shall be available for supplier of services, other than supplies under section 9 (5) of the CGST Act. A person supplying goods through an e-commerce operator shall be mandatorily required to register.*

**ప్ర 5: ఎలక్ట్రానిక్ మార్గంలో వస్తుసేవల సరఫరాపై వాస్తవ సరఫరాదారుకు బదులు ఈ-కామర్స్ నిర్వహణదారుకు పన్ను చెల్లింపు బాధ్యత ఉంటుందా?**

**జ:** ఉంటుంది... అయితే, ఇది కొన్ని నిర్దిష్ట ప్రకటిత సేవలకు మాత్రమే పరిమితం. అటువంటి సందర్భాలలో తమద్వారా సాగే సరఫరాలకు ఈ-కామర్స్ నిర్వహణదారు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అటువంటి సేవల సరఫరా విషయంలో పన్ను చెల్లింపు బాధ్యత ఉన్నట్లు పరిగణిస్తూ చట్టంలోని అన్ని నిబంధనలూ వారికి వర్తిస్తాయి.

**Q 5. Will an e-commerce operator be liable to pay tax in respect of supply of goods or services made through it, instead of actual supplier?**

***Ans.*** *Yes, but only in case of certain notified services. In such cases tax shall be paid by the electronic commerce operator if such services are supplied through it and all the provisions of the Act shall apply to such electronic commerce operator as if he is the person liable to pay tax in relation to supply of such services.*

**ప్ర 6: ప్రకటిత సేవలపై ఈ-కామర్స్ నిర్వహణదారులకు ప్రవేశ మినహాయింపు లభిస్తుందా?**

**జ:** లభించదు... తమద్వారా సరఫరా అయ్యే ప్రకటిత సేవలపై పన్ను చెల్లించాల్సిన ఈ-కామర్స్ నిర్వహణదారులకు ప్రవేశ మినహాయింపు వర్తించదు.

**Q 6. Will threshold exemption be available to electronic commerce operators liable to pay tax on notified services?**

***Ans.*** *No. Threshold exemption is not available to e-commerce operator who are require to pay tax on notified services provided through them.*

**ప్ర 7: మూలంలో పన్ను వసూలు (TCS) అంటే ఏమిటి?**

**జ:** ప్రతి ఈ-కామర్స్ నిర్వహణదారు తమద్వారా నెలవారీగా సరఫరా అయ్యే వస్తుసేవలకు ప్రతిఫలాన్ని రాబట్టేట్లయితే అందులోనుంచి **"పన్ను విధించదగిన సరఫరాల నికర విలువ"**పై 1 శాతం మించకుండా వసూలు చేయాలి. ఇలా సేకరించిన సొమ్మునే "మూలంలో పన్ను వసూలు" (TCS) అంటారు. సీజీఎస్టీ 2017 చట్టంలోని సెక్షన్ 52 టీసీఎస్ గురించి చెబుతుంది. అయితే ఇదింకా అమల్లోకి రాలేదు. 31.03.2018 తేదీ వరకూ దీనిని అమలు చేయరాదని జీఎస్టీ మండలి సిఫారసు చేసింది.

**Q 7. What is Tax Collection at Source (TCS)?**

***Ans.*** *The e-commerce operator is required to collect an amount calculated at the rate not exceeding one percent of the net value of taxable supplies made through it, where the consideration with respect to such supplies is to be collected by such operator. The amount so collected is called as Tax Collection at Source (TCS). However, Section 52 of the CGST Act, 2017 which deals with TCS has not come into force as of yet and GST Council has recommended to keep this provision in abeyance till 31.03.2018.*

**ప్రశ్న 8:ఈ కామర్స్ వినియోగదారులు వస్తువులను వెనక్కి ఇచ్చివేయడం సాధారణంగా జరిగేదే. ఇలా వెనక్కి వచ్చే వస్తువులను సరిచేయడం ఎలా?**

**జవాబు:** పన్ను విధించదగిన సరఫరాల నికర విలువపైనే పన్ను వసూలు చేయాలి. పన్ను విధించదగిన మొత్తం సరఫరాల విలువలో వెనక్కి వచ్చిన సరఫరాల విలువను తగిన విధంగా సరిచేస్తారు.

**Q 8. It is very common that customers of e-commerce companies return goods. How these returns are going to be adjusted?**

***Ans.*** *An e-commerce company is required to collect tax only on the net value of taxable supplies. In other words, value of the supplies which are returned are adjusted in the aggregate value of taxable supplies.*

**ప్రశ్న 9: పన్ను విధించదగిన "సరఫరాల నికర విలువ" అంటే ఏమిటి?**

**జవాబు:** "సరఫరాల నికర విలువ" అంటే... పన్ను విధింపదగిన వస్తు సరఫరాల మొత్తం విలువ, లేదా సేవల సరఫరాల మొత్తం విలువ, లేదా రెండింటి మొత్తం విలువ నుంచి ఒక నెలలో నమోదిత వ్యక్తుల నుంచి వెనక్కి వచ్చిన సరఫరాల మొత్తం విలువను అదే నెలలో తగ్గిస్తారు. ఈ కామర్స్ నిర్వాహకులు మొత్తం పన్ను కట్టాల్సిన సేవలతో దీనికి సంబంధం లేదు.

**Q 9. What is meant by "net value of taxable supplies"?**

***Ans.*** *The "net value of taxable supplies" means the aggregate value of taxable supplies of goods or services or both, other than the services on which entire tax is payable by the e-commerce operator, made during any month by all registered persons through such operator reduced by the aggregate value of taxable supplies returned to the suppliers during the said month.*

**ప్ర 10: వాస్తవ సరఫరాదారు తరఫున ప్రతి ఈ-కామర్స్ నిర్వహణదారు పన్ను వసూలు చేయాలా?**

**జ:** అవును... సరఫరా అయిన వస్తుసేవలపై ప్రతిఫలాన్ని స్వయంగా రాబట్టే ప్రతి ఈ-కామర్స్ నిర్వహణదారు వాస్తవ సరఫరాదారు తరఫున పన్ను వసూలు చేయాలి.

**Q 10. Is every e-commerce operator required to collect tax on behalf of actual supplier?**

***Ans.*** *Yes, every e-commerce operator is required to collect tax where consideration with respect to the supply is being collected by the e-commerce operator.*

**ప్ర 11: ఈ-కామర్స్ నిర్వహణదారు పన్ను వసూలు చేయాల్సిన సమయం ఏది?**

**జ:** తమద్వారా సాగే సరఫరాలపై ప్రతి నెలవారీగా ఈ-కామర్స్ నిర్వహణదారు పన్ను వసూళ్లు చేయాలి.

**Q 11. At what time should the e-commerce operator make such collection?**

***Ans.*** *The e-commerce operator should make the collection during the month in which supply was made.*

**ప్ర 12: ఈ-కామర్స్ నిర్వహణదారు టీసీఎస్ సొమ్మును ఎప్పటిలోగా ప్రభుత్వానికి జమచేయాలి?**

**జ:** ప్రతి నెలలో ఈ-కామర్స్ నిర్వహణదారు వసూలు చేసిన టీసీఎస్ సొమ్మును తదుపరి నెల 10వ తేదీలోగా సంబంధిత ప్రభుత్వ ఖాతాలో జమచేయాలి.

**Q 12. What is the time within which such TCS is to be remitted by the e-commerce operator to Government account?**

***Ans.*** *The amount collected by the operator is to be paid to appropriate government within 10 days after the end of the month in which amount was so collected.*

**ప్ర 13: టీసీఎస్ జమను వాస్తవ సరఫరాదారులు తిరిగి పొందటం ఎలా?**

**జ:** ఈ-కామర్స్ నిర్వహణదారు సంబంధిత ప్రభుత్వానికి జమచేసిన టీసీఎస్ మొత్తం వారు సమర్పించే నివేదికలో నమోదైన ప్రకారం నమోదిత వాస్తవ సరఫరాదారు (ఎవరినుంచి వసూలైందో) నగదు పుస్తకంలోనూ ప్రతిఫలించాలి. వాస్తవ సరఫరాదారు ఈ మొత్తాన్ని తన సరఫరాలకు సంబంధించిన పన్ను బాధ్యత నెరవేర్చడంలో వాడుకోవచ్చు.

**Q 13. How can actual suppliers claim credit of this TCS?**

***Ans.*** *The amount of TCS deposited by the operator with the appropriate government will be reflected in the cash ledger of the actual registered supplier (on whose account such collection has been made) on the basis of the statement filed by the operator. The same can be used at the time of discharge of tax liability in respect of the supplies by the actual supplier.*

**ప్ర 14: ఈ-కామర్స్ నిర్వహణదారు నివేదిక సమర్పించాల్సిన అవసరముందా?... అందులో ఉండాల్సిన వివరాలేమిటి?**

**జ:** అవును... ప్రతి ఈ-కామర్స్ నిర్వహణదారు ఎలక్ట్రానిక్ రూపంలో నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. తమద్వారా సరఫరా చేసిన వస్తువులు, సేవల వివరాలతోపాటు వాపసు వచ్చిన వస్తుసేవల వివరాలనూ అందులో పొందుపరచాల్సి ఉంటుంది. సదరు నివేదికతోపాటు టీసీఎస్ ద్వారా వసూలు చేసిన పన్ను మొత్తాన్ని సదరు నెలాఖరు తర్వాత 10 రోజుల్లోగా ప్రభుత్వానికి జమచేయాల్సి ఉంటుంది. అలాగే పన్ను వసూలుచేసిన ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఆ ఏడాది డిసెంబరు 31నాడు వార్షిక నివేదికను కూడా ఈ-కామర్స్ నిర్వాహణదారు సమర్పించాల్సి ఉంటుంది.

**Q 14. Is the e-commerce operator required to submit any statement? What are the details that are required to be submitted in the statement?**

***Ans.*** *Yes, every operator is required to furnish a statement, electronically, containing the details of outward supplies of goods or services effected through it, including the supplies of goods or services returned through it,*

*and the amount collected by it as TCS during a month within ten days after the end of such month. The operator is also required to file an annual statement by 31st day of December following the end of the financial year in which the tax was collected.*

**ప్ర 15: ఈ-కామర్స్ నిబంధనల్లోని 'సరిపోల్చడం' అనే భావన ఏమిటి... అది ఎలా అమలవుతుంది?**

**జ:** ఏదైనా ఒక నెలలో తమద్వారా సాగిన సరఫరాలు, మొత్తం వసూళ్ల వివరాలతో ప్రతి ఈ-కామర్స్ నిర్వహణదారు నివేదిక ఇస్తారు. అదే నెలలో వాస్తవ సరఫరాదారు చేసిన సరఫరాలపై సమర్పించే చెల్లుబాటయ్యే రిటర్నులోని వివరాలతో దీన్ని సరిపోలుస్తారు. ఈ-కామర్స్ నిర్వహణదారు ప్రకటించిన సరఫరాలు, వాటిపై వసూలు చేసిన పన్ను వివరాలు వాస్తవ సరఫరాదారు సమర్పించిన వివరాలతో సరిపోలకపోతే రెండు పక్షాలకూ ఆ సమాచారం అందజేస్తారు.

**Q 15. What is the concept of matching in e-commerce provisions and how it is going to work?**

***Ans.*** *The details of supplies and the amount collected during a calendar month, and furnished by every operator in his statement will be matched with the corresponding details of outward supplies furnished by the concerned supplier in his valid return for the same calendar month or any preceding calendar month. Where the details of outward supply, on which the tax has been collected, as declared by the operator in his statement do not match with the corresponding details declared by the supplier the discrepancy shall be communicated to both persons.*

**ప్ర 16: వివరాలు సరిపోలకుండా ఉండిపోతే ఏమవుతుంది?**

**జ:** ఏదైనా చెల్లింపునకు సంబంధించి సరఫరా విలువ సరిపోలనప్పుడు ఆ లోపాన్ని రెండు పక్షాలకూ తెలియజేసినప్పటికీ సరఫరాదారు దాన్ని తన చెల్లుబాటయ్యే తదుపరి నెలవారీ రిటర్నులో సరిదిద్దకపోతే వారి రాబోయే నెల చెల్లింపు బాధ్యతలో దాన్ని చేరుస్తారు. అలా అదనంగా కలిసిన మొత్తంపై అదే తేదీనుంచి చెల్లింపు తేదీదాకా వడ్డీతో కలిపి సరఫరాదారు జమ చేయాల్సి ఉంటుంది.

**Q 16. What will happen if the details remain mismatched?**

***Ans.*** *The value of a supply relating to any payment in respect of which any discrepancy is communicated and which is not rectified by the supplier in his valid return for the month in which discrepancy is communicated shall be added to the output liability of the said supplier, for the calendar month succeeding the calendar month in which the discrepancy is communicated. The concerned supplier shall, in whose output tax liability any amount has been added shall be liable to pay the tax payable in respect of such supply along with interest on the amount so added from the date such tax was due till the date of its payment.*

**ప్ర 17: పన్ను అధికారులకు అదనపు అధికారాలేమైనా ఉన్నాయా?**

**జ:** డిప్యూటీ కమిషనర్ హోదాకు తగ్గని అధికారి ఎవరైనా ఈ-కామర్స్ నిర్వహణదారుకు నోటీసు జారీచేయవచ్చు. అది అందిన తేదీనుంచి 15 పని దినాల్లోగా తాను కోరిన నిర్దిష్ట వివరాలను అందజేయాలని అందులో ఆదేశించవచ్చు.

**Q 17. Are there any additional powers to tax officers available?**

***Ans.*** *Any authority not below the rank of Deputy Commissioner may issue a notice to the electronic operator to furnish specified details within a period of 15 working days from the date of service of such notice.*

****

# జాబ్ వర్క్

## 9. జాబ్ వర్క్

## (Job Work)

**ప్రశ్న 1: చిరు ఉపాధి పని (జాబ్ వర్క్) అంటే ఏమిటి?**

**జవాబు:** పన్ను విధించదగిన నమోదిత వ్యక్తికి చెందిన వస్తువుల అభివృద్ధి లేదా ప్రవర్ధన ప్రక్రియ చేపట్టడమే **చిరు ఉపాధి పని** (జాబ్ వర్క్). అలాంటి పనులు చేసే వ్యక్తినే '**చిరుద్యోగ శ్రామికుడు**' (జాబ్ వర్కర్)గా వ్యవహరిస్తారు. సదరు వస్తువుల యజమానిని '**ప్రధాన వ్యక్తి**' (ప్రిన్సిపల్)గా పిలుస్తారు.

ఈ నిర్వచనం 23 మార్చి 1986 నాటి కేంద్ర ఎక్సైజ్ నోటిఫికేషన్ నం.214/86లో పేర్కొన్నదానికన్నా విస్తృతమైనది. కాగా, 1986 నాటి నోటిఫికేషన్లో చిరు ఉపాధి పని కార్యకలాపాలను తయారీ రంగంతో సమానంగా పరిగణించాలని పేర్కొన్నారు. అందువల్ల ప్రతిపాదిత జీఎస్టీ వ్యవస్థలో చిరు ఉపాధి పనికి సంబంధించిన నిర్వచనం పన్ను విధాన రూపకల్పనలో ప్రాథమిక మార్పును ప్రతిబింబిస్తుంది.

**Q 1. What is job work?**

***Ans.*** *Job work means undertaking any treatment or process by a person on goods belonging to another registered taxable person. The person who is treating or processing the goods belonging to other person is called 'job worker' and the person to whom the goods belongs is called 'principal'.*

*This definition is much wider than the one given in Notification No. 214/86 – CE dated 23rd March, 1986. In the said notification, job work has been defined in such a manner so as to ensure that the activity of job work must amount to manufacture. Thus the definition of job work itself reflects the*

*change in basic scheme of taxation relating to job work in the proposed GST regime.*

**ప్ర 2: పన్ను విధించదగిన వ్యక్తి చిరుద్యోగ శ్రామికుడికి పంపిన వస్తువులను జీఎస్టీ విధించదగిన సరఫరగా పరిగణించాలా... అయితే ఎందుకు?**

**జ:** 'సరఫరా' అంటే అమ్మకం, బదిలీ తదితర రూపాల్లోని సరఫరా గనుక దీన్ని కూడా సరఫరాగానే పరిగణించాలి. అయితే, నమోదిత పన్ను విధించదగిన వ్యక్తి (ప్రధానవ్యక్తి) ముందస్తు సమాచారం ఇవ్వడంతోపాటు నిర్దేశిత షరతులేవైనా ఉంటే వాటికి లోబడి పన్ను చెల్లించకుండానే ఉత్పాదకాలు/మూలధన వస్తువులు లేదా రెండింటినీ సంపూర్ణ వస్తువులుగా రూపుదిద్దడం కోసం చిరుద్యోగ శ్రామికుడికి, అక్కడి నుంచి తదుపరి దశ అభివృద్ధి కోసం మరో చిరుద్యోగ శ్రామికుడు(ల)కు పంపవచ్చు. సదరు ఉత్పాదకాలు/మూలధన వస్తువులు సంపూర్ణ రూపంలోకి వచ్చిన తర్వాత లేదా ఏడాది/మూడేళ్లలోపు వెనక్కు తెచ్చుకోవచ్చు. లేదా ఏడాది/మూడేళ్లలోపు చిరుద్యోగ శ్రామికుల వ్యాపార ప్రాంగణం నుంచి దేశం పరిధిలో అయితే పన్ను చెల్లించి, ఎగుమతుల కోసమైతే పన్ను చెల్లించి లేదా చెల్లించకుండానైనా పంపవచ్చు.

**Q 2. Whether goods sent by a taxable person to a job worker will be treated as supply and liable to GST? Why?**

***Ans**. It will be treated as a supply as supply includes all forms of supply such as sale, transfer, etc. However, the registered taxable person (the principal), under intimation and subject to such conditions as may be prescribed send any inputs and/or capital goods, without payment of tax, to a job worker for job work and from there subsequently to another job worker(s) and shall either bring back such inputs/capital goods after completion of job work or otherwise within 1 year/3 years of their being sent out or supply such inputs/capital goods after completion of job work or otherwise within 1 year / 3 years of their being sent out, from the place of business of a job worker on payment of tax within India or with or without payment of tax for export.*

**ప్ర 3: చిరుద్యోగ శ్రామికులు నమోదు చేసుకోవాల్సి ఉంటుందా?**

**జ:** అవును... చిరు ఉపాధి సేవ కిందికి వస్తుందిగనుక, చిరుద్యోగ శ్రామికుల మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం నిర్దేశిత ప్రవేశ పరిమితిని అధిగమించినప్పుడు నమోదు చేసుకోవడం అవసరం.

**Q 3. Is a job worker required to take registration?**

***Ans.*** *Yes, as job work is a service, the job worker would be required to obtain registration if his aggregate turnover exceeds the prescribed threshold.*

**ప్ర 4: చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణంలోని తన వస్తువులను ప్రధాన వ్యక్తి అక్కడి నుంచి నేరుగా సరఫరా చేసినప్పుడు వాటిని చిరుద్యోగ శ్రామికుడి మొత్తం వ్యాపార పరిమాణంలో చేర్చాలా?**

**జ:** లేదు... అది ప్రధానవ్యక్తి మొత్తం వ్యాపార పరిమాణంలోనే చేర్చబడుతుంది. అయితే, తనకు అప్పగించిన పనిని పూర్తి చేసేందుకు చిరుద్యోగ శ్రామికుడు వినియోగించిన వస్తువులు లేదా సేవల విలువ అతని సరఫరా చేసే వస్తుసేవల విలువలోనే చేర్చబడుతుంది.

**Q 4. Whether the goods of principal directly supplied from the job worker's premises will be included in the aggregate turnover of the job worker?**

***Ans.*** *No. It will be included in the aggregate turnover of the principal. However, the value of goods or services used by the job worker for carrying out the job work will be included in the value of services supplied by the job worker.*

**ప్ర 5: ప్రధాన వ్యక్తి ఉత్పాదకాలు, మూలధన వస్తువులను తన ప్రాంగణానికి తరలించకుండా నేరుగా చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణానికి పంపవచ్చా?**

**జ:** పంపవచ్చు... ప్రధాన వ్యక్తికి ఆ వెసులుబాటు ఉంటుంది. అటువంటి నేపథ్యంలో ఉత్పాదకాలు లేదా మూలధన వస్తువులపై చెల్లించిన పన్ను మినహాయింపు (ఐటీసీ)ను కూడా అతడు వినియోగించుకోవచ్చు. సదరు ఉత్పాదకాలు, మూలధన

వస్తువులను అతడు ఏడాది/మూడేళ్లలోపు తిరిగి స్వీకరించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో సదరు అసలు లావాదేవీయే సరఫరాగా పరిగణించబడి, ప్రధాన వ్యక్తి తదనుగుణంగా పన్ను చెల్లింపునకు బాధ్యుడవుతాడు.

**Q 5. Can a principal send inputs and capital goods directly to the premises of job worker without bringing it to his premises?**

***Ans.*** *Yes, the principal is allowed to do so. The input tax credit of tax paid on inputs or capital goods can also be availed by the principal in such a scenario. The inputs or capital goods must be received back within one year or three years respectively failing which the original transaction would be treated as supply and the principal would be liable to pay tax accordingly.*

**ప్ర 6: చిరుద్యోగ శ్రామికుడి వద్దనుంచి ప్రధాన వ్యక్తి వస్తువులను తన ప్రాంగణానికి తరలించకుండా నేరుగా సరఫరా చేసే వీలుందా?**

**జ:** ఉంది... అయితే నమోదుకాని చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణాన్ని తన అదనపు వ్యాపార ప్రాంగణంగా ప్రధాన వ్యక్తి ప్రకటించి ఉండాలి. ఒకవేళ చిరుద్యోగ శ్రామికుడు నమోదిత వ్యక్తి అయి ఉంటే, అతడి ప్రాంగణం నుంచి నేరుగా వస్తువులను సరఫరా చేయవచ్చు. ఈ సందర్భంలో చిరు ఉపాధి పని కోసం పంపిన వస్తువులకు సంపూర్ణ రూపం ఏర్పడిన తర్వాత వాటిని చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణం నుంచే నేరుగా సరఫరా చేయవచ్చునని కమిషనర్ ప్రకటించే వీలు కూడా ఉంది.

**Q 6. Can the principal supply the goods directly from the premises of the job worker without bringing it back to his own premises?**

***Ans.*** *Yes. But the principal should have declared the premises of an unregistered job worker as his additional place of business. If the job worker is a registered person then goods can be supplied directly from the premises of the job worker. The Commissioner may also notify goods in which case goods sent for job work can be directly supplied from the premises of the job worker.*

**ప్ర 7: చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణాన్ని తన అదనపు వ్యాపార ప్రాంగణంగా ప్రధాన వ్యక్తి ప్రకటించకపోయినా ఏ పరిస్థితులలో అక్కడినుంచి నేరుగా వస్తువులను సరఫరా చేయవచ్చు?**

**జ:** రెండురకాల పరిస్థితులలో అలా చేయవచ్చు. చిరుద్యోగ శ్రామికుడు పన్ను విధించదగ్గ వ్యక్తిగా నమోదై ఉన్నట్లయితే అతడి వ్యాపార ప్రాంగణాన్ని ప్రధాన వ్యక్తి తన అదనపు వ్యాపార ప్రాంగణంగా ప్రకటించకపోయినా వస్తువులు నేరుగా సరఫరా చేయవచ్చు. అలాగే సదరు వస్తువులు కమిషనర్ ఇచ్చే నోటిఫికేషన్ పరిధిలోనివై ఉన్నా సరఫరా చేయవచ్చు.

**Q 7. Under what circumstances can the principal directly supply goods from the premises of job worker without declaring the premises of job worker as his additional place of business?**

*Ans. The goods can be supplied directly from the place of business of job worker without declaring it as additional place of business in two circumstances namely where the job worker is a registered taxable person or where the principal is engaged in supply of such goods as may be notified by the Commissioner.*

**ప్ర 8: చిరుద్యోగ శ్రామికుడికి పంపిన ఉత్పాదకాలు/మూలధన వస్తువులపై ఐటీసీ పొందడానికిగల నిబంధనలేమిటి?**

**జవాబు :**ఉత్పాదకాలు లేదా మూలధన వస్తువులను ప్రధాన వ్యక్తి తన ప్రాంగణం నుంచి చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణానికి తరలించినా లేక తన ప్రాంగణానికి తరలించకుండా నేరుగా అతడికి పంపినా ఐటీసీని పొందే హక్కు ఉంటుంది. తేదీ తర్వాత ఏడాది మూడేళ్లలోపు చిరుద్యోగ శ్రామికుడి ప్రాంగణం నుంచి అవి తిరిగి ప్రధాన వ్యక్తి ప్రాంగణానికి చేరడం లేదా అక్కడి నుంచే నేరుగా సరఫరా చేయవచ్చు.

**Q 8. What are the provisions concerning taking of ITC in respect of inputs/capital goods sent to a job worker?**

***Ans.*** *Principal shall be entitled to take credit of taxes paid on inputs or capital goods sent to a job worker whether sent after receiving them at his*

*place of business or even when such the inputs or capital goods are directly sent to a job worker without their being first brought to his place of business. However, the inputs or capital goods, after completion of job work, are required to be received back or supplied from job worker's premises, as the case may be, within a period of one year or three years of their being sent out.*

**ప్ర 9: చిరుద్యోగ శ్రామికుడికి ప్రధాన వ్యక్తి పంపిన ఉత్పాదకాలు లేదా మూలధన వస్తువులు నిర్దేశిత వ్యవధిలోగా తిరిగి చేరకపోతే లేదా అతడు వెనక్కు పంపకపోతే ఏమవుతుంది?**

**జ:** చిరుద్యోగ శ్రామికుడికి ప్రధాన వ్యక్తి పంపిన ఉత్పాదకాలు లేదా మూలధన వస్తువులు నిర్దేశిత వ్యవధిలోగా తిరిగి చేరకపోయినా లేదా అతడు వెనక్కు పంపకపోయినా ప్రధాన వ్యక్తి వాటిని అతడి ప్రాంగణానికి నేరుగా సరఫరా చేసినట్లు పరిగణించబడుతుంది. ఆ మేరకు సదరు ఉత్పాదకాలు/మూలధన వస్తువులను పంపిన తేదీన (లేదా చిరుద్యోగ శ్రామికుడు వాటిని నేరుగా అందుకున్న తేదీన) లావాదేవీ చోటుచేసుకున్నట్లు అవుతుంది. తదనుగుణంగా ప్రధాన వ్యక్తి పన్ను చెల్లింపునకు బాధ్యుడవుతాడు.

**Q 9. What happens when the inputs or capital goods are not received back or supplied from the place of business of job worker within prescribed time period?**

***Ans.*** *If the inputs or capital goods are not received back by the principal or are not supplied from the place ofbusiness of job worker within the prescribed time limit, it would be deemed that such inputs or capital goods had been supplied by the principal to the job worker on the day when the said inputs or capital goods were sent out by the principal (or on the date of receipt by the job worker where the inputs or capital goods were sent directly to the place of business of job worker). Thus the principal would be liable to pay tax accordingly.*

**ప్ర 10: బిగింపులు, అమరికల వంటి కొన్ని రకాల మూలధన వస్తువులను ఒకసారి వినియోగించాక సాధారణంగా తుక్కు కింద విక్రయించేస్తారు.. చిరుద్యోగ ఉపాధి పని నిబంధనల కింద వాటిని ఎలా పరిగణిస్తారు?**

**జ:** మూసలు, అచ్చులు, బిగింపులు, అమరికల వంటి మూలధన వస్తువులకు మూడేళ్ల తర్వాత వెనక్కు తెచ్చే షరతు వర్తించదు.

**Q 10. Some capital goods like jigs and fixtures are non-usable after their use and normally sold as scrap. What is the treatment of such items in job work provisions?**

***Ans.*** *The condition of bringing back capital goods within three years is not applicable to molds, dies, jigs and fixtures or tools.*

**ప్ర 11: చిరుద్యోగ ఉపాధి పని సాగే సందర్భంగా వెలువడే వ్యర్థాలు, తుక్కును ఎలా పరిగణిస్తారు?**

**జ:** చిరుద్యోగ శ్రామికుడు నమోదిత వ్యక్తి అయి ఉంటే సదరు వ్యర్థాలు, తుక్కుపై పన్ను చెల్లించి వాటిని తన వ్యాపార ప్రాంగణం నుంచి నేరుగా సరఫరా చేయవచ్చు. నమోదిత వ్యక్తి కానిపక్షంలో ప్రధాన వ్యక్తి వాటిపై పన్ను చెల్లించి సరఫరా చేస్తాడు.

**Q 11. What would be treatment of the waste and scrap generated during the job work?**

***Ans.*** *The waste and scrap generated during the job work can be supplied by the job worker directly from his place of business, on payment of tax, if he is registered. If he is not registered, the same would be supplied by the principal on payment of tax.*

**ప్ర 12: మధ్యంతర స్థితిలోని వస్తువులను కూడా చిరుద్యోగ ఉపాధి పనికి పంపవచ్చునా?**

**జ:** పంపవచ్చు... చిరుద్యోగ ఉపాధి పనికి ఉద్దేశించిన 'ఉత్పాదకాలు' అనే పదంలో మధ్యంతర స్థితిలోని వస్తువులు కూడా అంతర్భాగమే. ఉత్పాదకాలపై ప్రధాన వ్యక్తి

లేదా చిరుద్యోగ శ్రామికుడు చేపట్టిన ఏదైనా ప్రక్రియ సందర్భంగా అవి మధ్యంతర స్థితికి చేరి ఉండవచ్చు.

**Q 12. Whether intermediate goods can also be sent for job work?**

**Ans.** *Yes. The term inputs, for the purpose of job work, includes intermediate goods arising from any treatment or process carried out on the inputs by the principal or job worker.*

**ప్ర 13: చిరుద్యోగ ఉపాధి పని సంబంధిత ఖతాల నిర్వహణ ఎవరి బాధ్యత?**

**జ:** చిరుద్యోగ ఉపాధి పని సంబంధిత ఉత్పాదకాలు, మూలధన వస్తువులకు సంబంధించిన ఖాతాల నిర్వహణ బాధ్యత పూర్తిగా ప్రధాన వ్యక్తిదే.

**Q 13. Who is responsible for the maintenance of proper accounts related to job work?**

***Ans.*** *It is completely the responsibility of the principal to maintain proper accounts of job work related inputs and capital goods.*

**ప్ర 14: చిరుద్యోగ ఉపాధి పని సంబంధిత నిబంధనలు అన్నిరకాల వస్తువులకూ వర్తిస్తాయా?**

**జ:** వర్తించవు... పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి పన్ను విధించదగిన వస్తువులను పంపేందుకు ఉద్దేశించినపుడు మాత్రమే చిరుద్యోగ ఉపాధి పని సంబంధిత నిబంధనలు వర్తిస్తాయి. మరో మాటలో చెబితే... పన్ను మినహాయింపుగల లేదా పన్ను విధించదగని వస్తువుల విషయంలో లేదా పంపేవారు పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి కానప్పుడు ఈ నిబంధనలు వర్తించవు.

**Q 14. Are the provisions of job work applicable to all categories of goods?**

***Ans***. *No. The provisions relating to job work are applicable only when registered taxable person intends to send taxable goods. In other words, these provisions are not applicable to exempted or non-taxable goods or when the sender is a person other than registered taxable person.*

**ప్ర 15: చిరుద్యోగ ఉపాధి పని నిబంధనలను ప్రధానవ్యక్తి తప్పనిసరిగా పాటించాలా?**

**జ:** పాటించనక్కర్లేదు... జీఎస్టీ చెల్లించాక ప్రత్యేక విధానం పాటింపుతో నిమిత్తం లేకుండా ఉత్పాదకాలను లేదా మూలధన వస్తువులను ప్రధాన వ్యక్తి పంపవచ్చు. అటువంటి సందర్భాలలో చిరుద్యోగ శ్రామికుడు ఐటీసీని పొంది, తనవంతు పని ముగించాక జీఎస్టీ చెల్లించి పూర్తయిన వస్తువులను తిరిగి సరఫరా చేయవచ్చు.

**Q 15. Is it compulsory that job work provisions should be followed by the principal?**

***Ans.*** *No. The principal can send the inputs or capital goods after payment of GST without following the special procedure. In such a case, the job-worker would take the input tax credit and supply back the processed goods (after completion of job-work) on payment of GST.*

**ప్ర 16: ప్రధాన వ్యక్తి, చిరుద్యోగ శ్రామికుడు ఒకే రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంవారై ఉండాలా?**

**జ:** అవసరం లేదు... చిరుద్యోగ ఉపాధి పనికి సంబంధించిన నిబంధనలు యూటీజీఎస్టీ చట్టంతోపాటు ఐజీఎస్టీ చట్టంలోనూ అనుసరించబడ్డాయి. అందువల్ల ప్రధాన వ్యక్తి, చిరుద్యోగ శ్రామికుడు ఒకే రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం వారై ఉండాల్సిన అవసరం లేదు. వేర్వేరు రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారు కావచ్చు.

**Q 16. Should job worker and principal be located in same State or Union territory?**

***Ans.*** *No this is not necessary as provisions relating to job work have been adopted in the IGST Act as well as in UTGST Act and therefore job-worker and principal can be located either is same State or in same Union Territory or in different States or Union Territories.*

****

# ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్

## 10. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్

## (Input Tax Credit)

**ప్రశ్న 1: ఉత్పాదక పన్ను (Input Tax) అంటే ఏమిటి?**

**జవాబు:** ఉత్పాదక పన్ను అంటే... నమోదిత వ్యక్తికి సరఫరా చేసే వస్తువులు, సేవలు లేదా రెండింటిపైనా విధించే కేంద్ర పన్ను (సీజీఎస్టీ), రాష్ట్ర పన్ను (ఎస్జీఎస్టీ), సమీకృత పన్ను (ఐజీఎస్టీ) లేదా కేంద్రపాలిత ప్రాంత (యూటీజీఎస్టీ) పన్ను. ఎదురు చెల్లింపు ప్రాతిపదికన చెల్లించిన పన్ను, దిగుమతులపై విధించే సమీకృత వస్తుసేవల పన్ను కూడా ఇందులో అంతర్భాగమే. అయితే, మిశ్రమ విధింపు కింద చెల్లించిన పన్ను ఇందులో చేరదు.

**Q 1. What is input tax?**

***Ans.*** *Input tax means the central tax (CGST), State tax (SGST), integrated tax (IGST) or Union territory tax (UTGST) charged on supply of goods or services or both made to a registered person. It also includes tax paid on reverse charge basis and integrated tax goods and services tax charged on import of goods. It does not include tax paid under composition levy.*

**ప్ర 2: ఎదురు చెల్లింపు ప్రాతిపదికన చెల్లించిన జీఎస్టీని ఉత్పాదక పన్నుగా పరిగణిస్తారా?**

**జ:** పరిగణిస్తారు... ఎదురు చెల్లింపు కింద చెల్లించాల్సిన పన్ను కూడా ఉత్పాదక పన్ను నిర్వచనంలో అంతర్భాగమే.

**Q 2. Can GST paid on reverse charge basis be considered as input tax?**

***Ans.*** *Yes. The definition of input tax includes the tax payable under the reverse charge.*

**ప్ర 3: ఉత్పాదక వస్తువులు, సేవలు, మూలధన వస్తువులపై చెల్లించిన పన్ను (సీజీఎస్టీ, ఐజీఎస్టీ, ఎస్జీఎస్టీ) ఉత్పాదక పన్నులో భాగమేనా?**

**జ:** అవును... ఉత్పాదక వస్తువులు, సేవలు, మూలధన వస్తువులపై చెల్లించిన పన్ను ఉత్పాదక పన్నులో భాగమే. మూలధన వస్తువులపై చెల్లించిన పన్ను జమను ఒకే దఫాగా వాడుకునేందుకూ చట్టం అనుమతిస్తుంది.

**Q 3. Does input tax includes tax (CGST/IGST/SGST) paid on input goods, input services and capital goods?**

***Ans.*** *Yes, it includes taxes paid on input goods, input services and capital goods. Credit of tax paid on capital goods is permitted to be availed in one instalment.*

**ప్ర 4: వస్తువులు లేదా సేవల సరఫరాపై విధించిన ఉత్పాదక పన్ను మొత్తాన్నీ జీఎస్టీ కింద జమగా అనుమతిస్తారా?**

**జ:** ఒక నమోదిత వ్యక్తి తన వ్యాపార విస్తరణ లేదా అందులో భాగంగా ఉద్దేశించిన వస్తువులు లేదా రెండింటి సరఫరాపై విధించిన ఉత్పాదక పన్ను జమ(ITC)ను పొందడానికి అర్హుడే. కానీ, ఇది ఇతర షరతులు, పరిమితులకు లోబడి ఉంటుంది.

**Q 4. Is credit of all input tax charged on supply of goods or services allowed under GST?**

***Ans.*** *A registered person is entitled to take credit of input tax charged on supply of goods or services or both to him which are used or intended to be used in the course or furtherance of business, subject to other conditions and restrictions.*

**ప్ర 5: ఉత్పాదక పన్ను జమ (ITC)ను పొందడానికి పాటించాల్సిన షరతులేమిటి?**

**జ:** పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి ఐటీసీ పొందడం కోసం కింద పేర్కొన్న 4 షరతులను పాటించాల్సి ఉంటుంది:-

(ఎ) పన్ను రసీదు లేదా తగ్గింపు పత్రం (డెబిట్ నోట్) లేదా అటువంటి నిర్దేశిత

పన్ను చెల్లింపు పత్రం కలిగి ఉండాలి;

(బి) వస్తువలు లేదా సేవలు లేదా రెండింటినీ స్వీకరించి ఉండాలి;

(సి) ప్రభుత్వానికి చేసిన సరఫరాలకు సంబంధించి విధించిన పన్నును సరఫరాదారు వాస్తవంగా చెల్లించి ఉండాలి; అలాగే

(డి) సెక్షన్ 39 కింద అతడు రిటర్న్ సమర్పించి ఉండాలి.

**Q 5. What are the conditions necessary for obtaining ITC?**

***Ans.*** *Following four conditions are to be satisfied by the registered taxable person for obtaining ITC:*

*(a) he is in possession of tax invoice or debit note or such other tax paying documents (such as bill of entry or any other document prescribed under the Customs Act, ISD invoice as prescribed in Rule 36(1) of the CGST Rules).*

*(b) he has received the goods or services or both;*

*(c) the supplier has actually paid the tax charged in respect of the supply to the government; and*

*(d) he has furnished the return under section 39.*

**ప్ర 6: నమోదిత వ్యక్తి ఒక బిల్లుపై వస్తువులను కొన్ని రాశులుగా లేదా విడతలవారీగా స్వీకరించినప్పుడు అతడు ఐటీసీకి ఎలా అర్హుడవుతాడు?**

**జ:** తాను స్వీకరించాల్సిన వస్తువుల చివరి రాశి లేదా వాయిదా వస్తువులను అందుకున్న తర్వాత సదరు నమోదిత వ్యక్తి ఐటీసీ పొందడానికి అర్హుడవుతాడు.

**Q 6. Where the goods against an invoice are received in lots or instalments, how will a registered person be entitled to ITC?**

***Ans.*** *The registered person shall be entitled to the credit only upon receipt of the last lot or installment.*

**ప్ర 7: ఒక వ్యక్తి తనకందిన సరఫరాలకు ప్రతిఫలంతోపాటు పన్ను చెల్లించకపోయినా ఐటీసీ పొందగలడా?**

**జ:** పొందగలడు. అయితే, ఇందుకోసం తాను స్వీకరించిన వస్తువులకు బిల్లు జారీ అయిన తేదీనుంచి 180 రోజుల్లోగా ప్రతిఫలంతోపాటు పన్నును అతడు చెల్లించాల్సి ఉంటుంది. ఎదురు చెల్లింపు ప్రాతిపదికన పన్ను చెల్లించేట్లయితే ఈ షరతు వర్తించదు.

**Q 7. Can a person take input tax credit without payment of consideration for the supply along with tax to the supplier?**

***Ans.*** *Yes, the recipient can take ITC. But he is required to pay the consideration along with tax within 180 days from the date of issue of invoice. This condition is not applicable where tax is payable on reverse charge basis.*

**ప్ర 8: బిల్లు జారీ అయిన తేదీనుంచి 180 రోజుల్లోగా నమోదిత వ్యక్తి ప్రతిఫలంతోపాటు పన్ను చెల్లించని పక్షంలో అతడు పొందిన ఐటీసీ ఏమవుతుంది?**

**జ:** నమోదిత వ్యక్తి పొందిన ఐటీసీ మొత్తం అతడి పన్ను చెల్లింపు బాధ్యతకు జమ కావడగమేగాక దానిపై వడ్డీ కూడా చెల్లించాల్సి వస్తుంది. అయితే, ఆ తర్వాతనైనా ప్రతిఫలంతోపాటు పన్ను చెల్లిస్తే, అతడు ఐటీసీని తిరిగి పొందే వీలుంది.

**Q 8. What would happen of the ITC taken by the registered person if he has not paid the consideration along with tax within 180 days from the date of issue of invoice?**

***Ans.*** *The amount of ITC would be added to output tax liability of the person. He would also be required to pay interest. However, he can take ITC again on payment of consideration and tax.*

**ప్ర 9: పన్ను విధించదగిన వ్యక్తికి కాకుండా వస్తువులను మరొకరికి పంపినప్పుడు ('బిల్ టు, షిప్ టు' వంటి పరిస్థితుల్లో) ఐటీసీని పొందేవారెవరు?**

**జ:** పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి సూచన మేరకు సదరు వస్తువులను మూడో పక్షం స్వీకరించినప్పటికీ వాటిని అతడే స్వీకరించినట్లు పరిగణనలోకి వస్తుంది.

అందువల్ల వస్తువులను మూడో వ్యక్తికి చేర్చాల్సిందిగా ఆదేశించిన వ్యక్తే ఐటీసీని వినియోగించుకోగలడు.

**Q 9. Who will get the ITC where goods have been delivered to a person other than taxable person ('bill to'- 'ship to 'scenarios)?**

***Ans***. *It would be deemed that the registered person has received the goods when the goods have been delivered to a third party on the direction of such taxable person. So ITC will be available to the person on whose order the goods are delivered to third person.*

**ప్ర 10: ఐటీసీ పొందడానికిగల గడువు... అందుకు కారణాలు ఏమిటి?**

**జ:** తదుపరి ఆర్థిక సంవత్సరం అక్టోబరు 20 లేదా వార్షిక రిటర్ను సమర్పణ తేదీలలో ఏది ముందైతే అదే ఐటీసీ పొందడానికి తుది గడువు అవుతుంది. ఈ నిబంధనలోని అంతరార్థం ఏమిటంటే... సెక్షన్ 39 ప్రకారం నమోదిత వ్యక్తి తదుపరి ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు ఆఖరులోగా తన వార్షిక రిటర్న్ సమర్పించాలి. కాబట్టి ఆ తర్వాత అందులో మార్పులు చేసే అవకాశం లభించదు. ఒకవేళ సెప్టెంబరుకు ముందే రిటర్న్ సమర్పించినా ఆ ప్రక్రియ పూర్తయ్యాక అందులో మార్పుచేర్పులను చట్టం అనుమతించదు. కాబట్టి నమోదిత వ్యక్తి పై నిబంధనను అనుసరించని పక్షంలో ఒక ఆర్థిక సంవత్సరంలో వస్తుసేవల సరఫరాపై ఏదైనా బిల్లు లేదా తగ్గింపు పత్రాలపై తనకు లభించిన ఐటీసీని వినియోగించుకోలేడు.

**Q 10. What is the time limit for taking ITC and reasons therefor?**

***Ans.*** *A registered person cannot take ITC in respect of any invoice or debit note for supply of goods or services after the due date for furnishing the return under section 39 for the month of September following the end of financial year to which such invoice/invoice relating to debit note pertains or furnishing of the relevant annual return, whichever is earlier. So, the upper time limit for taking ITC is 20th October of the next FY or the date of filing of annual return whichever is earlier.*

*The underlying reasoning for this restriction is that no change in return is permitted after September of next FY. If annual return is filed before the month of September, then no change can be made after filing of annual return.*

**ప్ర 11: పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి ఆదాయపు పన్ను చట్టం-1961 కింద తన మూలధన వస్తువుల విలువపై తరుగుదలను సదరు పన్ను బాధ్యతనుంచి మినహాయింపుగా పొంది ఉంటే అతడికి ఐటీసీని అనుమతిస్తారా?**

**జ:** మూలధన వస్తువుల టాక్సు కాంపొనెంట్‌పై తరుగుదలను పన్ను బాధ్యతనుంచి మినహాయింపుగా పొంది ఉంటే ఐటీసీ పొందడానికి అనుమతి లభించదు.

**Q 11. Where the registered taxable person has claimed depreciation on the tax component of the cost of capital goods under the provisions of the Income Tax Act,1961, will ITC be allowed in such cases?**

***Ans***. *The input tax credit shall not be allowed on the said tax component in respect of which depreciation has been claimed.*

**ప్ర 12: పన్ను విధించదగిన వస్తువులు లేదా సేవల సరఫరా కోసం ఉపయోగించే ప్రతి ఉత్పాదకంపై చెల్లించిన పన్ను జమను పొందడానికి జీఎస్టీ చట్టం అనుమతిస్తుందా?**

**జ:** అనుమతిస్తుంది... చట్టంలో పొందుపరచిన ఓ చిన్న జాబితాలోని కొన్ని వస్తువులు మినహా మిగిలిన అన్నిటిపైనా పన్ను జమ పొందవచ్చు. ఈ జాబితాలో ప్రధానంగా వ్యక్తిగత వినియోగ వస్తువులు, స్థిరాస్తు (యంత్రాలు, యంత్రపరికరాలు మినహా)ల నిర్మాణంలో వినియోగించిన ఉత్పాదకాలు, టెలికం టవర్లు, కర్మాగార ప్రాంగణాల వెలుపల నిర్మించిన పైపులైన్లు, వంటివాటితోపాటు పన్ను ఎగవేత బయటపడటంవల్ల చెల్లించిన పన్నులు ఉన్నాయి.

**Q 12. Is credit of tax paid on every input used for supply of taxable goods or services or both is allowed under GST?**

***Ans.*** *Yes, except a small list of items provided in the law, the credit is admissible on all items. The list covers mainly items of personal consumption, inputs use of which results into formation of an immovable property (except plant and machinery), telecommunication towers, pipelines laid outside the factory premises, etc. and taxes paid as a result of detection of evasion of taxes.*

**ప్ర 13: పన్ను విధించదగిన వ్యక్తి ఒకరు సమాచార సాంకేతిక పరిజ్ఞాన వ్యాపారంలో ఉన్నాడు. అతడు తమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కోసం మోటారు వాహనం కొంటే ఈ కొనుగోలుపై చెల్లించిన జీఎస్టీని అతడు ఐటీసీకింద పొందవచ్చా?**

**జ:** పొందలేడు... పన్ను విధించదగిన వ్యక్తి ప్రయాణికుల లేదా సరకుల రవాణా వ్యాపారం చేస్తుంటే, వాహనాలను శిక్షణార్థుల సేవలకు వినియోగిస్తుంటే మాత్రమే సదరు మోటారు వాహనాల కొనుగోళ్లపై ఐటీసీని పొందగలడు.

**Q 13. A taxable person is in the business of information technology. He buys a motor vehicle for use of his Executive Directors. Can he avail the ITC in respect of GST paid on purchase of such motor vehicle?**

***Ans.*** *No. ITC on motor vehicles can be availed only if the taxable person is in the business of transport of passengers or goods or is providing the services of imparting training on motor vehicles.*

**ప్ర 14: వివిధ కారణాలవల్ల కొన్నిసార్లు వస్తువులు ధ్వంసం కావచ్చు లేదా గల్లంతు కావచ్చు.. సదరు నష్టపోయిన వస్తువుల మేరకు ఒక వ్యక్తి ఐటీసీ పొందగలడా?**

**జ:** పొందలేడు... పోగొట్టుకున్న, అపహరణకు గురైన, ధ్వంసమైన, రద్దుచేసిన వస్తువులకు సంబంధించి ఐటీసీని పొందడం సాధ్యం కాదు. దీంతోపాటు బహుమతిగా లేదా ఉచిత నమూనాలుగా ఇచ్చిన వస్తువులపైనా ఐటీసీ అనుమతించబడదు.

**Q 14. Sometimes goods are destroyed or lost due to various reasons? Can a person take ITC to the extent of such goods?**

***Ans.*** *No, a person cannot take ITC with respect to goods lost, stolen, destroyed or written off. In addition, ITC with respect of goods given as gifts or free samples are also not allowed.*

**ప్ర 15: వ్యాపారానికి ఉద్దేశించిన భవన నిర్మాణంలో వాడే వస్తుసేవలకు సంబంధించి ఒక వ్యక్తి ఐటీసీ పొందగలడా?**

**జ:** పొందలేడు... స్థిరాస్తి నిర్మాణంలో వినియోగించే (యంత్రాలు, యంత్ర పరికరాలు మినహా) వస్తువులు లేదా సేవలపై ఐటీసీ అనుమతించబడదు. యంత్రాలు, యంత్ర పరికరాలలోనూ కేవలం సాధన సంపత్తి, ఉపకరణాలు, పునాది లేదా కట్టడానికి

అమర్చిన యంత్రాలు వంటివి మాత్రమే పరిగణనలోకి వస్తాయి. భూమి, భవనం తదితర స్థిర నిర్మాణాలు పరిగణనలోకి రావు.

**Q 15. Can a registered person get ITC with respect of goods or services used for construction of a building for business purposes?**

***Ans.*** *No. ITC on goods or services by a person for construction of immovable property, other than plant and machinery, is not allowed. Plant and machinery cover only apparatus, equipment, and machinery fixed to earth by foundation or structural support, and excludes land and building, among other things.*

**ప్ర 16: కొత్తగా నమోదైన వ్యక్తికి ఐటీసీ అర్హత మాటేమిటి?**

**జ:** నమోదు కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి నమోదు మంజూరు తేదీకి ముందు రోజున తనవద్దగల ఉత్పాదకాల నిల్వ, మధ్యంతర లేదా పూర్తయిన స్థితిలోగల ఉత్పాదకాల వస్తు నిల్వలపై ఐటీసీని పొందవచ్చు. ఒక వ్యక్తి నమోదు బాధ్యత కలిగి ఉండి సదరు బాధ్యత ఏర్పడిన నాటినుంచి 30 రోజుల్లోగా నమోదుకు దరఖాస్తు చేసిన సందర్భంలో... పన్ను చెల్లింపు బాధ్యత ఏర్పడే తేదీకి ముందు రోజున తనవద్దగల ఉత్పాదకాల నిల్వ, మధ్యంతర లేదా పూర్తయిన స్థితిలోగల ఉత్పాదకాల వస్తు నిల్వలపై ఐటీసీని పొందవచ్చు.

**Q 16. What is the ITC entitlement of a newly registered person?**

***Ans.*** *A person applying for registration can take input tax credit of inputs held in stock and inputs contained in semi-finished or finished goods held in stock on the day immediately preceding the date of grant of registration. If the person was liable to take registration and he has applied for registration within thirty days from the date on which he became liable to registration, then input tax credit of inputs held in stock and inputs contained in semi-finished or finished goods held in stock on the day immediately preceding the date on which he became liable to pay tax can be taken.*

**ప్ర 17: ఒక వ్యక్తికి 2017 ఆగస్టు 1నాటికి పన్ను చెల్లింపు బాధ్యత ఏర్పడింది.. అతడు 2017 ఆగస్టు 15న నమోదు మంజూరు పొందాడు. సదరు వ్యక్తి ఏ తేదీనుంచి ఐటీసీకి అర్హుడవుతాడు? (ఎ) 2017 ఆగస్టు 1; (బి) 2017 జూలై 31; (సి) 2017 ఆగస్టు 15; (డి) గత కాలానికి అతడు ఐటీసీ పొందలేడు.**

**జ:** 2017 జూలై 31.

**Q 17. A person becomes liable to pay tax on 1st August, 2017and has obtained registration on 15th August, 2017. Such person is eligible for input tax credit on inputs held in stock as on:**

**(a)** 1st August, 2017

(b) 31st July, 2017

(c) 15th August, 2017

(d) He cannot take credit for the past period

*Ans. 31st July, 2017.*

**ప్ర 18: స్వచ్ఛంద నమోదు పొందిన వ్యక్తి వద్దగల ఉత్పాదకాలపై ఐటీసీకి అర్హత ఏమిటి?**

**జ:** స్వచ్ఛందంగా నమోదు మంజూరు చేయించుకున్న వ్యక్తి సదరు నమోదు తేదీకి ముందు రోజున తనవద్దగల ఉత్పాదకాల నిల్వ, మధ్యంతర లేదా పూర్తయిన స్థితిలోగల ఉత్పాదకాల వస్తు నిల్వలపై ఐటీసీని పొందటానికి అర్హుడవుతాడు.

**Q 18. What is the eligibility of input tax credit on inputs in stock for a person who obtains voluntary registration?**

***Ans.*** *The person who obtains voluntary registration is entitled to take the input tax credit of input tax on inputs in stock, inputs in semi- finished goods and finished goods in stock, held on the day immediately preceding the date of registration.*

**ప్ర 19: ఒక నమోదిత సంస్థ/వ్యక్తి రాజ్యాంగంలో మార్పులు చోటు చేసుకున్న సందర్భాల్లో ఐటీసీ అర్హత ఏమిటి?**

**జ:** బాధ్యతల బదిలీకి సంబంధించి నిర్దిష్ట నిబంధన ఉన్నట్లయితే సదరు సంస్థ/వ్యక్తి ఎలక్ట్రానిక్ జమల పుస్తకంలో మిగిలి ఉన్న ఐటీసీ నిల్వను కొత్త సంస్థ/వ్యక్తికి బదిలీ చేసేందుకు అనుమతి ఉంటుంది.

**Q 19. What would be input tax eligibility in cases where there is a change in the constitution of a registered person?**

***Ans.*** *The registered person shall be allowed to transfer the input tax credit that remains unutilized in its electronic credit ledger to the new entity, provided that there is a specific provision for transfer of liabilities.*

**ప్ర 20: నమోదిత పన్ను విధించదగిన వ్యక్తి తనకు అందిన వస్తుసేవలను తనవద్దగల పన్ను విధించదగిన, పన్ను విధించదగని సరఫరాలను ప్రభావితం చేయడం కోసం వినియోగిస్తే అతడికి ఐటీసీ అందుబాటులో ఉంటుందా?**

**జ:** వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికీ సంబంధించి పన్ను విధించదగిన సరఫరాలపై మాత్రమే ఐటీసీ వర్తిస్తుంది. ఈ జమ అర్హతను లెక్కించే విధానాన్ని నిబంధనలు నిర్దేశిస్తాయి.

**Q 20. Where goods or services or both received by a taxable person are used for effecting both taxable and non-taxable supplies, whether the input tax credit is available to the registered taxable person?**

***Ans.*** *The input tax credit of goods or services or both attributable only to taxable supplies can be taken by registered person. The manner of calculation of eligible credit is provided in the CGST Rules.*

**ప్ర 21: పన్ను విధించదగిన సరఫరాలను ప్రభావితం చేయడానికి వినియోగించే వస్తుసేవలకు మాత్రమే ఐటీసీని అనుమతించడంవల్ల పన్ను మినహాయింపు సరఫరాల ఎగుమతిలో ఐటీసీని నష్టపోయే పరిస్థితి ఏర్పడదా?**

**జ:** ఐటీసీని అనుమతించడం కోసం సున్నా రేటింగ్ సరఫరాలను పన్ను విధించదగ్గ

సరఫరాల్లో చేర్చడం జరిగింది. సమీకృత వస్తుసేవల పన్ను చట్టం (ఐజీఎస్టీ)లో పన్ను మినహాయింపు సరఫరాలుసహా సున్నా రేటింగ్ సరఫరాల పరిధి పేర్కొనబడింది.

**Q 21. If input tax credit is allowed only in respect of goods or services or both for effecting taxable supplies, would it not lead to loss of input tax credit on exempt supplies when exported?**

***Ans***. *No. Zero-rated supplies have been covered within taxable supplies for the purpose of allowing input tax credit. Moreover, IGST Act specifically allows availment of input tax credit for making zero rated supplies, notwithstanding that such supply may be exempt.*

**ప్ర 22: పన్ను జమను పొందడం కోసం పన్ను విధించదగిన సరఫరాల లెక్కలో చేర్చినవి ఏవి?**

**(ఎ) సున్నా రేటింగ్ సరఫరాలు; (బి) పన్ను మినహాయింపు సరఫరాలు; (సి) రెండూ....**

**జ:** సున్నా రేటింగ్ సరఫరాలు.

**Q 22. Which of the following is included for computation of taxable supplies for the purpose of availing credit?**

*(a) Zero-rated supplies*

*(b) Exempt supplies*

*(c) Both*

***Ans. Zero rated supplies.***

**ప్ర 23: నమోదిత వ్యక్తి తనకందిన వస్తుసేవలను కొంత వ్యాపారం కోసం, మరికొంత ఇతర అవసరాల కోసం వినియోగిస్తే అతడికి ఐటీసీ లభిస్తుందా?**

**జ:** వ్యాపారానికి ఉద్దేశించిన వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికీ మాత్రమే ఐటీసీ వర్తిస్తుంది కాబట్టి ఆ మేరకు నమోదిత వ్యక్తి లబ్ధి పొందవచ్చు. ఈ జమ అర్హతను లెక్కించే విధానాన్ని నిబంధనలు నిర్దేశిస్తాయి.

**Q 23. Where goods or services received by a registered person are used partly for the purpose of business and partly for other purposes, whether the input tax credit is available to the person?**

***Ans.*** *The input tax credit of goods or services or both attributable only to the purpose of business can be taken by registered person. The manner of calculation of eligible credit is provided in rules.*

**ప్ర 24: మిశ్రమ పథకం (కాంపోజిట్ స్కీం) కింద పన్ను చెల్లించే వ్యక్తి సదరు పథకం ప్రవేశ పరిమితిని దాటి పన్ను విధించదగిన వ్యక్తిగా మారితే అతడికి ఐటీసీ పొందే అర్హత ఉంటుందా? ఉంటే... ఏ తేదీనుంచి వర్తిస్తుంది?**

**జ:** మిశ్రమ పథకం కింద పరిధిని దాటిపోయే తేదీకి ముందు రోజున తనవద్దగల ఉత్పాదకాల నిల్వ, మధ్యంతర లేదా పూర్తయిన స్థితిలోగల ఉత్పాదకాల వస్తు నిల్వలు, మూలధన వస్తువుల (నిర్దిష్ట శాతం మేరకు పాయింట్లు తగ్గించిన తర్వాత)పై ఐటీసీని పొందటానికి అర్హుడవుతాడు. ఈ జమ అర్హతను లెక్కించే విధానాన్ని నిబంధనలు నిర్దేశిస్తాయి.

**Q 24. A person paying tax under compounding scheme crosses the compounding threshold and becomes a regular taxable person. Can he avail ITC and if so from what date?**

***Ans.*** *He can avail ITC in respect of inputs held in stock and inputs contained in semi-finished or finished goods held in stock and on capital goods (reduced by prescribed percentage points) on the day immediately preceding the date from which he ceases to be eligible for composition scheme. The manner of calculation of eligible credit is provided in CGST Rules.*

**ప్ర 25: బ్యాంకింగ్ కంపెనీలకు సంబంధించి ప్రత్యేక నిబంధనలేవైనా ఉన్నాయా?**

**జ:** నిర్దిష్ట సేవాప్రదాన కార్యకలాపాలు నిర్వహించే బ్యాంకింగ్ కంపెనీ లేదా ఆర్థిక సహాయ సంస్థసహా బ్యాంకింగేతర సంస్థలు ఐటీసీని సదరు సేవల దామాషా మేరకు లేదా అర్హతగల మొత్తంలో 50 శాతం వినియోగించుకోవచ్చు.

**Q 25. Are there any special provisions in respect of banking companies?**

***Ans.*** *A banking company or a financial institution including a non-banking financial company engaged in supply of specified services would either avail proportionate credit or avail 50% of the eligible input tax credit.*

**ప్రశ్న 26: ‘ఎ’ అనే నమోదిత వ్యక్తి 2017 జూలై 30 వరకూ మిశ్రమ పథకం (కాంపోజిట్ స్కీం) కింద పన్ను చెల్లిస్తూ వచ్చాడు. అయితే, 2017 జూలై 31 నుంచి క్రమబద్ధ పథకం కింద పన్ను చెల్లింపు బాధ్యతల పరిధిలోకి వస్తే ఐటీసీకి అర్హుడేనా?**

**జవాబు:** అతడు 2017 జూలై 30వ తేదీకి ముందు రోజు వరకూ తన వద్ద గల ఉత్పాదకాల నిల్వ, మధ్యంతర లేదా పూర్తయిన స్థితిలోగల ఉత్పాదకాల వస్తు నిల్వలు, మూలధన వస్తువుల (నిర్దిష్ట శాతం మేరకు పాయింట్లు తగ్గించిన తర్వాత)పై ఐటీసీని పొందడానికి అర్హుడే. మూలధన వస్తువులను కొనుగోలు చేసిన ఇన్వాయిస్ తేదీ లేదా ఇతర పత్రాల సాయంతో ఏడాదిలో మూడు నెలల కాలానికి 5 శాతం పాయింట్ల చొప్పున పన్నును తగ్గించిన తర్వాత  మూలధన వస్తువులపై చెల్లించిన పన్ను నుంచి ఉత్పాదక పన్ను జమను కోరవచ్చు.

**Q 26. Mr. A, a registered person was paying tax under composition scheme up to 30th July, 2017. However, w.e.f 31st July, 2017, Mr. A becomes liable to pay tax under regular scheme. Is he eligible for ITC?**

***Ans.*** *Mr. A is eligible for input tax credit on inputs held in stock and inputs contained in semi-finished or finished goods held in stock and capital goods (reduced by such percentage points as has been prescribed by the ITC Rules) as on 30th July, 2017. The Input Tax Credit on capital goods shall be claimed after reducing the tax paid on such capital goods by five percentage points per quarter of a year or part thereof from the date of invoice or such other documents on which the capital goods were received by the him.*

**ప్రశ్న 27: 'బి' అనే వ్యక్తి 2017 జూన్ 5న స్వచ్ఛంద నమోదు కోసం దరఖాస్తు చేయగా, జూన్ 22న మంజూరైంది. తన వద్ద ఏ తేదీ వరకూ గల ఉత్పాదకాల నిల్వపై ఐటీసీకి అతడు అర్హుడు?**

**జవాబు:** అతడు 2017 జూన్ 21వ తేదీ వరకూ తన వద్ద గల ఉత్పాదకాల నిల్వ, మధ్యంతర లేదా పూర్తయిన స్థితిలో గల ఉత్పాదకాల వస్తు నిల్వలపై ఐటీసీ పొందగలడు. అయితే, ఇది మరో నిబంధన కూడా ఉంది. ఉత్పాదకాలకు సంబంధించిన ఇన్వాయిస్ కాల వ్యవధి ఏడాదికి మించి ఉండరాదు. అయితే, మూల ధన వస్తువులపై మాత్రం ఐటీసీకి 'బి' అనర్హుడు.

**Q 27. Mr. B applies for voluntary registration on 5th July, 2017 and obtained registration on 22nd July, 2017. Mr. B is eligible for input tax credit on inputs in stock as on…………..**

***Ans.*** *Mr. B is eligible for input tax credit on inputs held in stock and inputs contained in semi-finished or finished goods held in stock as on 21st July, 2017. This is subject to the further condition that the invoices pertaining to such inputs should not be more than a year old. Mr. B cannot take input tax credit in respect of capital goods.*

ప్రశ్న **28:** ఒక నమోదిత వ్యక్తి మిశ్రమ పథకాన్ని (కాంపోజిట్ స్కీం) ఎంచుకున్నపుడు లేదా అతడు సరఫరా చేసిన వస్తువులు, సేవలు లేదా రెండూ పూర్తిగా పన్ను మినహాయింపు పొందినపుడు అతడు వినియోగించుకున్న ఐటీసీ ఏమవుతుంది**?**

జవాబు: సదరు నమోదిత వ్యక్తి తన ఎంపికను ఉపయోగించుకున్న తేదీ లేదా మినహాయింపు పొందిన తేదీలకు ముందు రోజు నాటికి తన వద్ద గల నిల్వలపై ఉత్పాదక పన్ను జమ (ఐటీసీ)తో సమానమైన మొత్తాన్ని అతడు చెల్లించాల్సి ఉంటుంది. ఐటీసీ కోసం వినియోగించుకున్న మూలధన వస్తువుల ఇన్వాయిసుల ఆధారంగా... ఐటీసీని నైష్పత్తికంగా లెక్కించాలి. ఐటీసీ కోసం వినియోగించుకున్న మూలధన వస్తువుల జీవిత కాలాన్ని 5 సంవత్సరాలుగా తీసుకుని దాన్ని దామాషా

పద్ధతిలో మిగిలిన జీవితకాలానికి నెలల్లో పంచాలి. ఉదాహరణకు మూల ధన వస్తువులు గత 4 సంవత్సరాల, 6 నెలల 15 రోజులుగా వినియోగంలో ఉన్నాయి. ఎక్కువగా ఉన్న ఒక నెలను తీసివేస్తే, ఇక మూలధన వస్తువుల జీవితకాలం 5 నెలలే అవుతుంది. ఈ మూల ధన వస్తువులపై ఉన్న ఐటీసీని 'సీ' అని అనుకుంటే, మిగిలిన కాలానికి ఐటీసీని ఇలా లెక్కించాలి. ఐటీసీ 'సీ'ని 5/60తో హెచ్చించాలి. మూల ధన వస్తువులపై చెల్లించాల్సినది ఫలితంగా వస్తుంది. సమీకృత పన్ను, సెంట్రల్ ట్యాక్స్, స్టేట్ ట్యాక్స్ లకు సంబంధించి ఐటీసీని విడిగా నిర్ణయిస్తారు.

తన ఎలక్ట్రానిక్ జమల పుస్తకంలో తగిన నిల్వలుంటే, దాన్ని తగ్గించడం ద్వారాగానీ, లేనిపక్షంలో ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంలో తగ్గించడం ద్వారాగానీ అతడు ఈ చెల్లింపులను చేయవచ్చు. అటుపైన జమల పుస్తకంలో ఇంకా ఏదైనా నిల్వ ఉంటే అది రద్దయిపోతుంది.

**Q 28. What would happen to the input tax credit availed by a registered person who opts for composition scheme or where the goods or services or both supplied by him become wholly exempt?**

***Ans.*** *The registered person has to pay an amount equal to the input tax credit in respect of stocks held and inputs contained in semi-finished or finished goods held in stock on the day immediately preceding the date of exercise of option or date of exemption. The ITC on inputs shall be calculated proportionately on the basis of corresponding invoices on which credit had been availed by the registered person on such input. In respect of capital goods held in stock the input tax credit involved in the remaining useful life in months shall be computed on pro-rata basis, taking the useful life as 5 years. Assume capital goods have been in use for 4 years, 6 months and 15 days. The useful remaining life in months will be 5 months ignoring the part of the month. If ITC on such capital goods is taken as C, ITC attributable to the remaining useful life will be C multiplied by 5/60. This would be the amount payable on capital goods. The ITC amount shall be determined separately for integrated tax, central tax and state tax. The payment can be made by debiting electronic credit ledger, if there is sufficient balance in the said ledger, or by debiting electronic cash ledger. If any balance remains in the electronic credit ledger, it would lapse.*

**ప్ర 29: ఐటీసీని వినియోగించుకునే వ్యవధికి పరిమితి ఏదైనా ఉందా?**

**జ:** కొత్తగా నమోదు, మిశ్రమ (కాంపోజిట్) పథకం నుంచి సాధారణ పథకానికి మారడం, మినహాయింపు సరఫరాల నుంచి పన్ను విధించదగ్గ సరఫరాలకు మారడం వంటి సందర్భాలలో అటువంటి సరఫరాలకు సంబంధించి పన్ను రసీదు జారీ అయిన తేదీనుంచి ఏడాది దాటి ఉంటే సదరు వ్యక్తి ఐటీసీని వినియోగించుకోవడం వీలుకాదు.

**Q 29. Is there any restriction on period for availment of ITC?**

***Ans.*** *In cases of new registration, change from composition to normal scheme, from exempt to taxable supplies, the concerned person cannot avail ITC after the expiry of one year from the date of issue of tax invoice relating to such supply.*

**ప్ర 30: సరఫరాదారు దాఖలు చేసిన చెల్లుబాటయ్యే రిటర్నులోని అమ్మకాల వివరాలు, స్వీకర్త సమర్పించిన కొనుగోళ్ల వివరాలతో సరిపోలకపోతే ఏమవుతుంది?**

**జ:** ఇలా సరిపోలకపోతే రెండు పక్షాలకూ సదరు సమాచారం అందజేస్తారు. ఆ తర్వాత ఈ వ్యత్యాసాన్ని సరిచేయకపోతే తత్సమానమైన మొత్తాన్ని స్వీకర్త తదుపరి నెలలో దాఖలు చేయబోయే నెలవారీ రిటర్నులో అతడి పన్ను బాధ్యతకు జోడిస్తారు.

**Q 30. What happens where the details of inward supplies furnished by the recipient do not match with the outward supply details furnished by the supplier in his valid return?**

***Ans.*** *In case of mismatch, the communication would be made to the both parties. If the mismatch is not rectified, then the amount will be added to the output liability of recipient in the return for the month succeeding the month in which discrepancy is communicated.*

**ప్ర 31: వివరాలు సరిపోలితేనే ఐటీసీని అనుమతిస్తారా?**

**జ:** లేదు... ఉత్పాదక పన్ను జమను రెండు నెలలపాటు తాత్కాలికంగా అనుమతిస్తారు. తర్వాత సరఫరా వివరాలను వ్యవస్థ సరిపోల్చి, తేడాలుంటే సంబంధిత సరఫరాదారు, స్వీకర్తలకు సమాచారం అందిస్తుంది. ఆ తర్వాత కూడా వివరాలు సరిపోలని పక్షంలో అప్పటికే పొందిన ఐటీసీ యథాతథంగా వెనక్కు

వెళ్లిపోతుంది.

**Q 31. Is input tax credit allowed only after matching?**

***Ans.*** *No, input tax credit is allowed provisionally for two months. The supply details are matched by the system and discrepancies are communicated to concerned supplier and recipient. In case mismatch continues, the ITC taken would be reversed automatically.*

**ప్ర 32: తాత్కాలికంగా అనుమతించిన ఐటీసీతో చెల్లింపు బాధ్యతలన్నిటినీ నెరవేర్చుకోవచ్చా?**

**జ:** లేదు... తాత్కాలికంగా అనుమతించిన ఐటీసీని తమ రిటర్నులలో పేర్కొన్న స్వీయ మదింపు పన్ను చెల్లింపునకు మాత్రమే వినియోగించుకోవడం సాధ్యం.

***Q 32.*** **Can provisionally allowed ITC be used for payment of all liabilities?**

***Ans.*** *No, provisionally allowed ITC can be used only for the payment of self-assessed output tax in the return.*

**ప్రశ్న 33: పన్ను విధించదగిన వ్యక్తి ఐటీసీని వినియోగించుకున్న మూల ధన వస్తువులను సరఫరా చేస్తే పన్ను ప్రభావం ఎలా ఉంటుంది?**

**జవాబు:** మూల ధన వస్తువుల సరఫరా, లేదా యంత్రాలు, యంత్ర పరికరాలపై నమోదిత వ్యక్తి వినియోగించుకున్న ఐటీసీకి సమానమైన మొత్తాన్నీ సీజీఎస్టీ 2017 44 (6) నిబంధనలో సూచించిన ప్రకారం తగ్గించి లేదా ఆ వస్తువుల కొనుగోలు లావాదేవీల విలువపై పన్ను లెక్కించి వీటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్నీ చెల్లించాలి. ఉష్ణ నిరోధక ఇటుకలతోపాటు మూసలు, అచ్చులు, బిగింపులు, అమరికలు వంటి వాటిని తుక్కు కింద సరఫరా చేసినపుడు సదరు వ్యక్తి ఆ లావాదేవీలపై పన్ను చెల్లించాలి.

**Q 33. What will be the tax impact when capital goods on which ITC has been taken are supplied by taxable person?**
***Ans.*** *In case of supply of capital goods or plant and machinery on which input tax credit has been taken, the registered person shall pay an amount equal to the input tax credit taken on the said capital goods or plant and*

*machinery, as reduced in the manner prescribed under sub-rule 6 of rule 44 of the CGST Rules, 2017, or the tax on the transaction value of such capital goods or plant and machinery, whichever is higher. But in case of refractory bricks, molds and dies, jigs and fixtures when these are supplied as scrap, the person can pay tax on the transaction value.*

****

# జీఎస్టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ భావన

# 11. జీఎస్టీలో ఇన్‌పుట్ సర్వీస్ డిస్ట్రిబ్యూటర్ భావన

## (Concept of Input Service Distributor in GST)

**ప్రశ్న 1: ఉత్పాదక సేవల పంపిణీదారు (ISD) అంటే ఎవరు?**

**జవాబు:** ఉత్పాదక సేవల పంపిణీదారు (ISD) అంటే... ఉత్పాదక సేవల స్వీకరణ సంబంధిత పన్ను రసీదులు అందుకునే వస్తువులు/సేవలు లేదా రెండింటి సరఫరాదారు కార్యాలయం. సదరు సేవల స్వీకర్తలు ఐఎస్డీ తరహాలో ఒకే పాన్ నంబరుగల పన్ను విధించదగిన వస్తుసేవల సరఫరాదారుకు కేంద్ర, (సీజీఎస్టీ), రాష్ట్ర (ఎస్జీఎస్టీ), కేంద్రపాలిత ప్రాంత (యూటీజీఎస్టీ), సమీకృత (ఐజీఎస్టీ) పన్నుల కింద చెల్లించగా పోగుపడిన పన్నుల జమను పంపిణీ చేసేందుకు అవసరమైన నిర్దేశిత పత్రాన్ని సదరు రసీదుల ఆధారంగా ఈ కార్యాలయం జారీచేస్తుంది.

**Q 1. What is Input Service Distributor (ISD)?**

***Ans.*** *ISD means an office of the supplier of goods or services or both which receives tax invoices towards receipt of input services and issues a prescribed document for the purposes of distributing the credit of central tax (CGST), State tax (SGST)/ Union territory tax (UTGST) or integrated tax (IGST) paid on the said services to a supplier of taxable goods or services or both having same PAN as that of the ISD.*

**ప్ర 2: ఉత్పాదక సేవల పంపిణీదారుగా నమోదుకు అవసరమైనవేమిటి?**

**జ:** వస్తుసేవల సరఫరాదారుగా అప్పటికే నమోదై ఉన్నప్పటికీ ఐఎస్డీ కోసం ప్రత్యేక నమోదు అవసరం. అయితే, ఇందుకు ప్రవేశ పరిమితి నిబంధనేదీ వర్తించదు. ప్రస్తుత వ్యవస్థ (సేవాపన్ను) కింద ఇప్పటికే ఐఎస్డీగా ఉన్నవారు కొత్తగా రాబోయే జీఎస్టీ వ్యవస్థలో విలీనమయ్యే వీల్లేదు. కాబట్టి వారంతా ఐఎస్డీలుగా కొనసాగదలిస్తే కొత్త పన్నుల వ్యవస్థ కింద తాజాగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**Q 2. What are the requirements for registration as ISD?**

***Ans.*** *An ISD is required to obtain a separate registration even though it may be separately registered. The threshold limit of registration is not applicable to ISD. The registration of ISD under the existing regime (i.e. under Service Tax) would not be migrated in GST regime. All the existing ISDs will be required to obtain fresh registration under new regime in case they want to operate as an ISD.*

**ప్ర 3: పన్ను జమ పంపిణీ కోసం ఐఎస్డీ జారీచేసే పత్రాలేమిటి?**

**జ:** ఇందుకోసమే ప్రత్యేకంగా రూపొందించిన పత్రం ద్వారా పన్ను జమల పంపిణీ జరుగుతుంది. పంపిణీ చేయాల్సిన పన్ను జమల మొత్తం గురించిన వివరాలు ఈ పత్రంలో ఉంటాయి.

**Q 3. What are the documents for distribution of credit by ISD?**

*Ans. The distribution of credit would be done through a document especially designed for this purpose. The said document would contain the amount of input tax credit being distributed.*

**ప్ర 4: సరఫరాదారులందరికీ ఉత్పాదక పన్ను జమ (ఐటీసీ)ను ఒక ఐఎస్డీ పంపిణీ చేయగలరా?**

**జ:** చేయలేరు... వ్యాపార విస్తరణలో భాగంగా ఉత్పాదక సేవలను వినియోగించుకున్న నమోదిత వ్యక్తులకు మాత్రమే సంబంధిత సేవల ఐటీసీని పంపిణీ చేయడం జరుగుతుంది.

**Q 4. Can an ISD distribute the input tax credit to all suppliers?**

***Ans***. *No. The input tax credit of input services shall be*

*distributed only amongst those registered persons who have used the input services in the course or furtherance of business.*

**ప్ర 5: ఉత్పాదక సేవలందించే చాలా సందర్భాల్లో వాటి పరిమాణం రీత్యా లేదా వ్యాపార విస్తరణలో భాగంగా సరఫరాదారుకు ముఖాముఖి సంధానం అసాధ్యం...అలాంప్పుడు ఐఎస్డీద్వారా ఐటీసీ పంపిణీ ఎలా జరుగుతుంది?**

**జ:** అటువంటి సందర్భాల్లో ఐటీసీ పంపిణీకి ఓ సూత్రం ఉంది. మొదట... ఉత్పాదక సేవల పంపిణీ వర్తించే ఐటీసీ స్వీకర్తలకు పంపిణీ జరుగుతుంది. రెండోదశలో నిర్వహణ యూనిట్ల మధ్య మాత్రమే పంపిణీ జరుగుతుంది. మూడోదశలో ఒక రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం పరిధిలోని మొత్తం ఉత్పాదక సేవా స్వీకర్తల వార్షిక వ్యాపార పరిమాణం నిష్పత్తిలో పంపిణీ చేయబడుతుంది. చివరగా పంపిణీ చేసిన పన్ను జమల మొత్తం, అందుబాటులో ఉన్న జమల మొత్తాన్ని మించరాదు.

**Q 5. It is not possible many a times to establish a one-to-one link between quantum of input services used in the course or furtherance of business by a supplier. In such situations, how distribution of ITC by the ISD is to be done?**

***Ans.*** *In such situations, distribution would be based on a formula. Firstly, distribution would be done only amongst those recipients of input tax credit to whom the input service being distributed are attributable. Secondly, distribution would be done amongst the operational units only. Thirdly, distribution would be done in the ratio of turnover in a State or Union territory of the recipient during the period to the aggregate of all recipients to whom input service being distributed is attributable. Lastly, the credit distributed should not exceed the credit available for distribution.*

**ప్ర 6: ఐఎస్డీకి పూచీగా ఉండాల్సిన వార్షిక వ్యాపార పరిమాణం ఎంత?**

**జ:** రాజ్యాంగంలోని 7వ షెడ్యూలులో జాబితా-Iలోని 84, జాబితా-IIలోని 51, 54 ఎంట్రీల కింద ఐఎస్డీ కోసం నిర్దేశించిన వ్యాపార పరిమాణంలో ఏ విధమైన సుంకాలు లేదా పన్నుల విధింపు అంతర్భాగంగా ఉండరాదు.

**Q 6. What does the turnover used for ISD cover?**

***Ans.*** *The turnover for the purpose of ISD does not include any duty or tax levied under entry 84 of List I and entry 51 and 54 of List II of the Seventh Schedule to the Constitution.*

**ప్రశ్న 7: ఐఎస్డీ రిటర్న్ సమర్పించాల్సిన అవసరం ఉందా?**

**జవాబు:** ఉంది.... ఐఎస్డీ ప్రతి నెలా GSTR-6 ఫారమ్ లో రిటర్న్ను తదుపరి నెల 13వ తేదీలోగా సమర్పించాలి.

**Q 7. Is the ISD required to file return?**

***Ans.*** *Yes, ISD is required to file monthly return by 13th of the following monthin form GSTR-6.*

**ప్ర 8: ఏదైనా కంపెనీ బహుళ ఐఎస్డీలు కలిగి ఉండవచ్చా?**

**జ:** కలిగి ఉండవచ్చు... మార్కెటింగ్ విభాగం, సెక్యూరిటీ విభాగం తదితరాల కింద వేర్వేరు కార్యాలయాలు కలిగి ఉంటే, వేర్వేరు ఐఎస్డీల నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**Q 8. Can a company have multiple ISD?**

***Ans****. Yes, different offices like marketing division, security division etc. may apply for separate ISD.*

**ప్ర 9: ఐఎస్డీ అదనంగా/పొరపాటుగా పంపిణీ చేసిన జమలను రాబట్టేందుకుగల నిబంధనలేమిటి?**

**జ:** అదనంగా/పొరపాటుగా పంపిణీ అయిన జమలను సెక్షన్ 73 లేదా 74 కింద చర్యలు చేపట్టడంద్వారా స్వీకర్తలనుంచి రాబట్టవచ్చు.

**Q 9. What are the provisions for recovery of excess/wrongly distributed credit by ISD?**

***Ans.*** *The excess/wrongly distributed credit can be recovered from the recipients of credit along with interest by initiating action under section 73 or 74.*

**ప్ర 10: సీజీఎస్టీ, ఐజీఎస్టీల కింద పన్ను జమను ఐజీఎస్టీ జమగా వివిధ రాష్ట్రాల్లోని స్వీకర్తలకు ఐఎస్డీ పంపిణీ చేయొచ్చా?**

**జ:** చేయవచ్చు... వేర్వేరు రాష్ట్రాలోని స్వీకర్తలకు సీజీఎస్టీ జమను ఐజీఎస్టీ జమకింద, ఐజీఎస్టీ జమను సీజీఎస్టీ జమకింద ఐఎస్డీ పంపిణీ చేయవచ్చు.

**Q 10. Whether CGST and IGST credit can be distributed by ISD as IGST credit to recipients located in different States?**

***Ans.*** *Yes, CGST credit can be distributed as IGST and IGST credit can be distributed as CGST by an ISD for the recipients located in different States.*

**ప్ర 11: ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీల కింద పన్ను జమను ఐజీఎస్టీ జమగా వివిధ రాష్ట్రాల్లోని స్వీకర్తలకు ఐఎస్డీ పంపిణీ చేయొచ్చా?**

**జ:** చేయవచ్చు... వేర్వేరు రాష్ట్రాలోని స్వీకర్తలకు ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ జమను ఐజీఎస్టీ జమకింద ఐఎస్డీ పంపిణీ చేయవచ్చు.

**Q 11. Whether SGST / UTGST credit can be distributed as IGST credit by an ISD to recipients located in different States?**

***Ans****. Yes, an ISD can distribute SGST /UTGST credit as IGST for the recipients located in different States.*

**ప్ర 12: సీజీఎస్టీ, ఐజీఎస్టీ జమలను సీజీఎస్టీ కింద ఐఎస్డీ పంపిణీ చేయొచ్చా?**

**జ:** చేయవచ్చు... సీజీఎస్టీ, ఐజీఎస్టీ జమను అదే రాష్ట్రంలోని స్వీకర్తలకు సీజీఎస్టీ జమకింద ఐఎస్డీ పంపిణీ చేయవచ్చు.

**Q 12. Whether the ISD can distribute the CGST and IGST Credit as CGST credit?**

***Ans.*** *Yes, CGST and IGST credit can be distributed as CGST credit by an ISD for the recipients located in same State.*

**ప్ర 13: ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ, ఐజీఎస్టీల జమలను ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీ జమల కింద ఐఎస్డీ పంపిణీ చేయొచ్చా?**

**జ:** చేయవచ్చు... ఎస్జీఎస్టీ, ఐజీఎస్టీ జమలను ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ జమల కింద అదే రాష్ట్రంలోని స్వీకర్తలకు ఐఎస్డీ పంపిణీ చేయవచ్చు.

**Q 13. Whether the SGST/ UTGST and IGST Credit can be distributed as SGST/UTGST credit?**

***Ans.*** *Yes, ISD can distribute SGST and IGST credit as SGST / UTGST credit for the recipients located in same State.*

**ప్ర 14: ఒక ఐఎస్డీ పరిధిలోని స్వీకర్తలందరికీ ఉమ్మడి జమను పంపిణీ చేయడం ఎలా?**

**జ:** ఉమ్మడి జమను వినియోగించుకునే స్వీకర్తలకు దామాషా పద్ధతిలో ఐఎస్డీ పంపిణీ చేయవచ్చు. అంటే... అందరి మొత్తం వ్యాపార పరిమాణంలో ప్రతి స్వీకర్త వ్యాపార పరిమాణ నిష్పత్తి ప్రకారం ఇది జరగాలి.

**Q 14. How to distribute common credit among all the recipients of an ISD?**

***Ans****. The common credit used by all the recipients can be distributed by ISD on pro rata basis i.e. based on the turnover of each recipient to the aggregate turnover of all the recipients to which credit is distributed.*

**ప్ర 15: సీజీఎస్టీ, ఐజీఎస్టీ జమలను ఇతర రాష్ట్రంలోని స్వీకర్తకు ఐఎస్డీ ఇలా పంపిణీ చేయవచ్చు... (ఎ) ఐజీఎస్టీ కింద (బి) సీజీఎస్టీ కింద (సి) ఎస్జీఎస్టీ కింద...**

**జ:** (ఎ) ఐజీఎస్టీ కింద పంపిణీ చేయవచ్చు.

**Q 15. The ISD may distribute the CGST and IGST credit to recipient outside the State as_______ (a) IGST**

**(b) CGST (c) SGST**

***Ans. (a) IGST.***

**ప్ర 16: సీజీఎస్టీ జమను అదే రాష్ట్రంలో ఐఎస్డీ ఇలా పంపిణీ చేయవచ్చు... (ఎ) ఐజీఎస్టీ కింద (బి) సీజీఎస్టీ కింద (సి) ఎస్జీఎస్టీ కింద (డి) పైవాటిలో దేనికిందనైనా...**

**జ:** (బి) సీజీఎస్టీ కింద పంపిణీ చేయవచ్చు.

**Q 16. The ISD may distribute the CGST credit within the State as____**

(a) IGST (b) CGST (c) SGST

(d) Any of the above.

***Ans. (b) CGST.***

**ప్ర 17: ఉత్పాదక సేవపై చెల్లించిన పన్ను జమను ఒకరికన్నా ఎక్కువ సరఫరాదారులు వినియోగించుకునేట్లయితే... (ఎ) సదరు ఉత్పాదక సేవను వినియోగించుకున్న వారందరికీ ఆ రాష్ట్రంలో వ్యాపార పరిమాణ దామాషా ప్రకారం పంపిణీ అవుతుంది; (బి) సరఫరాదారులందరికీ సమానంగా పంపిణీ అవుతుంది; (సి) ఒక సరఫరాదారుకే పంపిణీ అవుతుంది; (డి) పంపిణీ చేసే వీల్లేదు.**

**జ:** (ఎ) సదరు ఉత్పాదక సేవను వినియోగించుకున్న వారందరికీ ఆ రాష్ట్రంలో వ్యాపార పరిమాణ దామాషా ప్రకారం పంపిణీ అవుతుంది.

**Q 17. The credit of tax paid on input service used by more than one supplier is _________**

*(a) Distributed among the suppliers who used such input service on pro rata basis of turnover in such State.*

*(b) Distributed equally among all the suppliers.*

*(c) Distributed only to one supplier.*

*(d) Cannot be distributed.*

***Ans. (a) Distributed among the suppliers who used such input service on pro rata basis of turnover in such State.***

**ప్ర 18: అదనంగా పంపిణీ చేసిన పన్ను జమను పన్నుల విభాగం ఐఎస్డీ నుంచి రాబట్టగలదా?**

**జ:** రాబట్టజాలదు... అదనపు పంపిణీ జరిగినట్లయితే స్వీకర్తనుంచి వడ్డీతో రాబట్టే వీలుందిగానీ, ఐఎస్డీనుంచి కాదు... ఇలా రాబట్టడం కోసం చేపట్టే చర్యలకు సెక్షన్ 73 లేదా 74 వర్తిస్తాయి.

**Q 18. Whether the excess credit distributed could be recovered from ISD by the department?**

***Ans.*** *No. Excess credit distributed can be recovered along with interest only from the recipient and not ISD. The provisions of section 73 or 74 would be applicable for the recovery of credit.*

**ప్ర 19: చట్టాన్ని ఉల్లంఘించి జమను పంపిణీ చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయి?**

**జ:** చట్ట నిబంధనలకు విరుద్ధంగా పన్ను జమలను పంపిణీ చేస్తే, సదరు మొత్తాన్ని వడ్డీసహా స్వీకర్తల నుంచి రాబట్టుకోవచ్చు.

**Q 19. What are the consequences of credit distributed in contravention of the provisions of the Act?**

**Ans.** *The credit distributed in contravention of provisions of Act could be recovered from the recipient to which it is distributed along with interest.*

*****

# రిటర్న్లను సమర్పించే విధానం మరియు

# ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సరిపోల్చడం

## 12. రిటర్నులను సమర్పించే విధానం మరియు ఇన్ ఇన్‌పుట్ క్రెడిట్ సరిపోల్చడం

**(Returns Process and matching of Input Tax Credit)**

**ప్రశ్న 1: రిటర్నుల సమర్పణ ప్రక్రియ లక్ష్యమేమిటి?**

**జవాబు:** (ఎ) పన్ను పాలన విభాగానికి సమాచారం బదిలీ చేసే విధానం;

(బి) చట్ట నిబద్ధతపై పన్ను పాలన విభాగం తనిఖీకి నిర్దేశించిన కార్యక్రమం

(సి) నిర్దేశిత గడువుకు లోబడి పన్ను చెల్లింపుదారు పన్ను బాధ్యతలను ఖరారు చేయడం; నియమిత కాలవ్యవధిలో పన్ను బాధ్యతల ప్రకటన;

(డి) విధాన నిర్ణయానికి వీలుగా అవసరమైన సమాచారం అందించడం;

(ఇ) పన్ను పాలన విభాగం తనిఖీ, పన్ను ఎగవేత నిరోధక కార్యక్రమాల నిర్వహణ

**Q 1. What is the purpose of returns?**

***Ans.***

*a) Mode for transfer of information to tax administration;*

*b) Compliance verification program of tax*

*administration;*

*c) Finalization of the tax liabilities of the taxpayer within stipulated period of limitation; to declare tax liability for a given period;*

*d) Providing necessary inputs for taking policy decision;*

*e) Management of audit and anti-evasion programs of tax administration.*

**ప్ర 2: జీఎస్టీ వ్యవస్థలో రిటర్న్ దాఖలు చేయాల్సిన వారెవరు?**

**జ:** వస్తుసేవల పన్ను (జీఎస్టీ) కింద నమోదు చేసుకున్న ప్రతి వ్యక్తి/సంస్థ ఏదో ఒక రూపంలో రిటర్న్ దాఖలు చేయాలి. ఓ నమోదిత వ్యక్తి నెలవారీ (సాధారణ సరఫరాదారు) లేదా త్రైమాసికవారీ (మిశ్రమ పథకం ఎంచుకున్న సరఫరాదారు) రిటర్న్ సమర్పించవచ్చు. ఐఎస్డీ అయితే సంబంధిత నెలలో పన్ను జమ పంపిణీ వివరాలను పేర్కొంటూ నెలవారీ రిటర్న్ దాఖలు చేయాలి. 'మూలంలో పన్ను కోత' (TDS) విధించాల్సిన, 'మూలంవద్ద పన్ను వసూలు' (TCS) చేయాల్సిన నమోదిత వ్యక్తులు కూడా ఆ మేరకు కోతపెట్టిన/వసూలు చేసిన మొత్తాలను చూపడంతోపాటు ఇతరత్రా నిర్దేశించిన వివరాలతో నెలవారీ రిటర్నులు సమర్పించాలి. పన్ను విధించదగిన ప్రవాసీ వ్యక్తి కూడా తన కార్యకలాపాల కాలానికి అనుగుణంగా రిటర్న్ దాఖలు చేయాలి.

**Q 2. Who needs to file Return in GST regime?**

***Ans.*** *Every person registered under GST will have to file returns in some form or other. A registered person will have to file returns either monthly (normal supplier) or quarterly basis (Supplier opting for composition scheme). An ISD will have to file monthly returns showing details of credit distributed during the particular month. A person required to deduct tax (TDS) and persons required to collect tax (TCS) will also have to file monthly returns showing the amount deducted/collected* ***and other specified details.*** *A non-resident taxable person will also have to file returns for the period of activity undertaken.*

**ప్రశ్న 3 : బయటకు వెళ్లే ఏయే తరహా సరఫరాల వివరాలను రిటర్నులో చూపాలి?**

**జవాబు:** సాధారణ నమోదిత పన్ను చెల్లింపుదారు వార్షిక వ్యాపార పరిమాణం ముందు సంవత్సరంగానీ, లేదా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంగానీ రూ.1.5 కోట్లకు మించితే బయటకు పంపిస్తున్న సరఫరాల గురించి జీఎస్టీఆర్-1 ఫారమ్ లో వివరిస్తూ రిటర్ను సమర్పించాలి. అందులో నమోదిత /నమోదుకాని (వినియోగదారులు)

వ్యక్తులకు చేసిన సరఫరాలు, జమ/ తగ్గింపు పత్రాలు, సున్నా రేటింగ్-మినహాయింపు-జీఎస్టీయేతర సరఫరాలు, ఎగుమతులు, భవిష్యత్తు సరఫరాలకు సంబంధించిన బయానాలు (అడ్వాన్సులు) తదితర వివరాలన్నీ పొందుపరచాలి.

**Q 3. What type of outward supply details are to be filed in the return?**

***Ans.*** *A normal registered taxpayer having aggregate turnover in the preceding or current financial year more than Rs.1.5 Crore has to file the outward supply details in GSTR-1 in relation to various types of supplies made in a month, namely outward supplies to registered persons, outward supplies to unregistered persons (consumers), details of Credit/Debit Notes, zero rated, exempted and non-GST supplies, exports, and advances received in relation to future supply.*

ప్రశ్న 4. మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం రూ.1.5 కోట్లలోపు ఉన్నవారు నెల వారీగా జీఎస్టీఆర్ -1 సమర్పించాల్సి ఉంటుందా?

జవాబు: అవసరం లేదు. నోటిఫికేషన్ 57 –సెంట్రల్ ట్యాక్స్- తేదీ: 15.11.2017 ఇందుకోసం ఒక ప్రత్యేక విధానాన్ని సూచిస్తోంది. అలాంటి పన్ను చెల్లింపుదారులు జీఎస్టీఆర్-1ను మూడు నెలలకోసారి సమర్పించాల్సి ఉంటుంది. అలాంటి పన్ను చెల్లింపుదారులకు జులై-సెప్టెంబరు 17కి సంబంధించి 31.12.2017 చివరితేదీ. అక్టోబరు-డిసెంబరు 17 నెలలకు 15-02-2018 చివరితేదీ. 2018 జనవరి – మార్చి నెలలకు 30.04.2018 చివరితేదీ. నమోదిత వ్యక్తి వార్షిక వ్యాపార పరిమాణం రూ.1.5 కోట్లు లోపుగా ఉన్నా, జీఎస్టీఆర్-1ను ఫైల్ చేయడానికి నెలవారీ అవకాశాన్ని ఎంచుకోవచ్చని ముందే చెప్పాం.

**Q 4. Do taxpayers with an aggregate turnover less than Rs.1.5 Crores also need to file GSTR-1 on a monthly basis?**

***Ans.*** *No. A special procedure has been prescribed for such taxpayers vide notification no. 57/2017-Central Tax dated 15.11.2017. Such taxpayers need to file GSTR-1 on a quarterly basis. The last date for filing GSTR-1 for such taxpayers for the period July-Sep 17 is 31.12.2017, Oct-Dec 17 is 15.02.2018 & Jan-March 2018 is 30.04.2018. It is also clarified that the*

*registered person may opt to file FORM GSTR-1 on monthly basis if he so wishes even though his aggregate turnover is up to Rs. 1.5 Crore.*

**ప్ర 5: జీఎస్టీఆర్-1తోపాటు స్కాన్ చేసిన బిల్లుల నకళ్లను అప్‌లోడ్ చేయవచ్చా?**

**జ:** స్కాన్ చేసిన బిల్లుల నకళ్లను అప్‌లోడ్ చేయనక్కర్లేదు... బిల్లుల్లో నుంచి కొన్ని సూచించిన వివరాలను అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది.

**Q 5. Is the scanned copy of invoices to be uploaded along with GSTR-1?**

***Ans.*** *No scanned copy of invoices is to be uploaded. Only certain prescribed fields of information from invoices need to be uploaded.*

**ప్ర 6: అన్ని బిల్లులనూ అప్‌లోడ్ చేయాలా?**

**జ:** అవసరం లేదు... సదరు సరఫరాలు వ్యాపారుల మధ్య (B2B) లేదా వ్యాపారి-వినియోగదారు (B2C)లతోపాటు అంతర్రాష్ట్ర లేదా రాష్ట్రాంతర స్థాయిలో చోటుచేసుకున్నాయా అన్నదానిపై ఇది ఆధారపడి ఉంటుంది.

బీ2బీ అయిన పక్షంలో అవి అంతర్రాష్ట్ర లేదా రాష్ట్రాంతర సరఫరాలైనప్పటికీ లావాదేవీల బిల్లులన్నిటినీ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే... స్వీకర్తలు ఉత్పాదక పన్ను జమ (ఐటీసీ)ను కోరుతారు కాబట్టి ఆ వివరాలను సరిపోల్చాల్సి ఉంటుంది.

బీ2సీ సరఫరాలలో కొనుగోలుదారులు ఐటీసీ కోరరు కాబట్టి సదరు బిల్లులను సాధారణంగా అప్‌లోడ్ చేయనక్కర్లేదు. అయితే, గమ్యం ప్రాతిపదిక సూత్రం అమలుకు వీలుగా అంతర్రాష్ట్ర స్థాయిలో రూ.2.5 లక్షలకు మించిన సరఫరాల బిల్లులను అప్‌లోడ్ చేయాలి. ఈ మొత్తానికన్నా తక్కువగా ఉండే అంతర్రాష్ట్ర సరఫరాలతోపాటు రాష్ట్రాంతర సరఫరాల బిల్లులకు సంబంధించి రాష్ట్రాలవారీ సారాంశాన్ని పొందుపరిస్తే సరిపోతుంది.

**Q 6. Whether all invoices will have to be uploaded?**

*Ans. No. It depends on whether B2B or B2C plus whether Intra-state or Inter-state supplies.*

*For B2B supplies, all invoices, whether Intra-state or Inter- state supplies, will have to be uploaded. Why So? Because ITC will be taken by the recipients, invoice matching is required to be done.*

*In B2C supplies, uploading in general may not be required as the buyer will not be taking ITC. However still in order to implement the destination based principle, invoices of value more than Rs.2.5 lacs in inter-state B2C supplies will have to be uploaded. For inter-state invoices below Rs. 2.5 lacs and all intra-state invoices, state wise summary will be sufficient.*

**ప్ర 7: బిల్లులోని ప్రతి సరుకు వివరాన్నీ అప్‌లోడ్ చేయాలా?**

**జ:** అవసరం లేదు... వాస్తవానికి సరుకు వివరాలను అప్‌లోడ్ చేయనక్కర్లేదు. కేవలం వస్తు సరఫరాలకు సంబంధించి ఏకీకృత నామకరణ విధానం (HSN) కోడ్, సేవల సరఫరాకు సంబంధించి ఖాతా కోడ్‌లను పొందుపరిస్తే చాలు. రిటర్న్ దాఖలు చేసేవారు ఎన్ని అంశాలు అప్‌లోడ్ చేయాలన్నది వారి గత సంవత్సరపు వార్షిక వ్యాపార పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.

**Q 7. Whether description of each item in the invoice will have to be uploaded?**

***Ans***. *No. In fact, description will not have to be uploaded. Only HSN code in respect of supply of goods and Accounting code in respect of supply of services will have to be fed. The minimum number of digits that the filer will have to upload would depend on his turnover in the last year.*

**ప్ర 8: ప్రతి లావాదేవీ విలువనూ పొందుపరచాల్సి ఉంటుందా? ప్రతిఫలం ప్రస్తావన లేనిపక్షంలో ఏం చేయాలి?**

**జ:** అవును... ప్రతి లావాదేవీ విలువనే మాత్రమేగాక పన్ను విధించదగిన విలువను కూడా పొందుపరచాలి. కొన్ని సందర్భాలలో ఇవి రెండూ భిన్నంగా ఉండవచ్చు.

ఇక ప్రతిఫలం ప్రస్తావన లేకపోయినప్పటికీ షెడ్యూల్ 1 ప్రకారం అది సరఫరా కిందకే వస్తుంది కాబట్టి నిబంధన మేరకు పన్ను విధించదగిన విలువను లెక్కించిఅప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**Q 8. Whether value for each transaction will have to be fed? What if no consideration?**

***Ans.*** *Yes. Not only value but taxable value will also have to be fed. In some cases, both may be different.*

*In case there is no consideration, but it is supply by virtue of schedule 1, the taxable value will have to be worked out as prescribed and uploaded.*

**ప్ర 9: సరఫరాదారు వదిలేసిన సమాచారాన్ని స్వీకర్త తన రిటర్న్ జీఎస్టీఆర్-2లో పొందుపరచవచ్చా?**

**జ:** పొందుపరచవచ్చు... సరఫరాదారు అప్‌లోడ్ చేయని బిల్లుల సమాచారాన్ని స్వీకర్త తనంతటతానుగా పొందుపరచవచ్చు. అటువంటి బిల్లులపై ఐటీసీని తాత్కాలికంగా మంజూరు చేసే వీలుంది. కానీ, సరఫరాదారు బిల్లును అప్‌లోడ్ చేయలేదని రిటర్న్లల తనిఖీ సందర్భంగా తేలినప్పుడు ఇద్దరి రిటర్న్లలో తేడా కనిపిస్తుంది. ఆ విషయాన్ని రెండుపక్షాలకూ తెలియజేశాక సదరు తేడాను సరిచేస్తే ఐటీసీ తాత్కాలిక మంజూరును నిర్ధారిస్తారు. అయితే, సమాచారం అందిన తర్వాత కూడా తేడాను సరిదిద్దకపోతే తదుపరి నెల స్వీకర్త దాఖలు చేసే రిటర్న్లో అతడు చెల్లించాల్సిన పన్ను బాధ్యత మొత్తానికి దాన్ని జోడిస్తారు.

**Q 9. Can a recipient feed information in his GSTR-2 which has been missed by the supplier?**

**Ans.** Yes, the recipient can himself feed the invoices not uploaded by his supplier. The credit on such invoices will also be given provisionally but will be subject to matching. On matching, if the invoice is not uploaded by the supplier, both of them will be intimated. If the mismatch is rectified, provisional credit will be confirmed. But if the mismatch continues, the amount will be added to the output tax liability of the recipient in the returns for the month subsequent to the month in which such discrepancy was communicated.

**ప్ర 10: పన్ను విధించదగిన వ్యక్తి జీఎస్టీఆర్-2లో ఏదైనా పొందుపరచాల్సి ఉంటుందా లేక జీఎస్టీఆర్-1 నుంచి అన్నీ యథాతథంగా వచ్చి చేరుతాయా?**

**జ:** జీఎస్టీఆర్-2లో అధికశాతం దానంతట అదే నిండిపోతుంది. అయితే, దిగుమతులతోపాటు నమోదుకాని లేదా మిశ్రమ సరఫరాదారుల నుంచి కొనుగోళ్ల వివరాలుసహా మినహాయింపు/జీఎస్టీయేతర/జీఎస్టీరహిత సరఫరాలు తదితరాలను స్వీకర్త మాత్రమే నమోదు చేయగలడు.

**Q 10. Does the taxable person have to feed anything in the GSTR-2 or everything is auto-populated from GSTR-1?**

***Ans.*** *While a large part of GSTR-2 will be auto-populated, there are some details that only recipient can fill like details of imports, details of purchases from non-registered or composition suppliers and exempt/non-GST/nil GST supplies etc.*

**ప్ర 11: బిల్లులు సరిపోలకపోతే ఏమవుతుంది? ఐటీసీ మంజూరు చేస్తారా లేక తిరస్కరిస్తారా? తిరస్కరిస్తే సరఫరాదారుపై తీసుకునే చర్యలేమిటి?**

**జ:** జీఎస్టీఆర్-2లో పొందుపరచిన బిల్లులు ఎదుటి పక్షం సమర్పించిన జీఎస్టీఆర్-1లోని బిల్లులతో సరిపోలకపోతే ఆ వ్యత్యాసాన్ని సరఫరాదారుకు తెలియజేస్తారు. ఇలా సరిపోలకపోవడానికి రెండు కారణాలుండవచ్చు. ఒకటి... స్వీకర్తవైపు నుంచి పొరపాటు కావచ్చు. అలాంటి సందర్భంలో ఎలాంటి తదుపరి చర్య అవసరం లేదు. రెండోది... సరఫరాదారు సదరు బిల్లును జారీచేసినా అతడు దాన్ని అప్‌లోడ్ చేయడం, పన్ను చెల్లించకపోవడం జరిగి ఉండొచ్చు. ఇలాంటి సందర్భంలో స్వీకర్త వినియోగించుకున్న ఐటీసీని అతని పన్ను చెల్లింపు బాధ్యతకు జోడించడం జరుగుతుంది. ఒక్క మాటలో చెబితే... సరఫరా తర్వాత సదరు సరఫరాదారు దానిపై పన్ను చెల్లించని కారణంగా తలెత్తే వ్యత్యాసాలన్నీ చర్యలకు దారితీస్తాయి.

**Q 11. What if the invoices do not match? Whether ITC is to be given or denied? If denied, what action is taken against supplier?**

***Ans.*** *If invoices in GSTR-2 do not match with invoices in counter-party GSTR-1, then such mismatch shall be intimated to the supplier. Mismatch can be because of two reasons. First, it could be due to mistake at the side of the recipient, and in such a case, no further action is required. Secondly, it could be possible that the said invoice was issued by supplier but he did not upload it and pay tax on it. In such a case, the ITC availed by the recipient would be added to his output tax liability, in short, all mismatches will lead to proceedings if the supplier has made a supply but not paid tax on it.*

**ప్ర 12: సరఫరాదారు తన పొరపాటును గుర్తించి, సమాచారాన్ని పొందుపరిచినట్లయితే అప్పటికే వెనక్కు తీసుకున్న ఐటీసీ విషయంలో చట్టపరమైన పరిస్థితి ఏమిటి?**

**జ:** ఏ దశలోనైనా... అంటే తదుపరి ఆర్థిక సంవత్సరం సెప్టెంబరులోగా సరఫరాదారు బిల్లులను అప్‌లోడ్ చేసి, పన్నుతోపాటు దానిపై వడ్డీ చెల్లించి సంబంధిత జీఎస్టీఆర్-3లో దాన్ని పొందుపరచవచ్చు. ఈ విధంగా సరఫరాదారు తన పొరపాటును సరిదిద్దుకున్నట్లయితే స్వీకర్త తత్సమాన మొత్తాన్ని తన పన్ను చెల్లింపు బాధ్యతనుంచి తగ్గించుకోవచ్చు. అంతేకాకుండా ఐటీసీని వెనక్కు తీసుకున్నప్పుడు చెల్లించిన వడ్డీని కూడా అతడి ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంలో సంబంధిత పద్దుకింద జమ చేయడంద్వారా **వాపసు** చేస్తారు.

**Q 12. What will be the legal position in regard to the reversed input tax credit if the supplier later realizes the mistake and feeds the information?**

***Ans.*** *At any stage, but before September of the next financial year, supplier can upload the invoice and pay duty and interest on such missing invoices in his GSTR-3 of*

*the month in which he had earlier failed to upload the invoice. The recipient shall be eligible to reduce his output tax liability to the extent of the amount in respect of which the supplier has rectified the mis-match. The interest paid by the recipient at the time of reversal will also be* ***refunded*** *to the recipient by crediting the amount in corresponding head of his electronic cash ledger.*

**ప్ర 13: జీఎస్టీఆర్-2లో ప్రత్యేకత ఏమిటి?**

**జ:** ఎదుటిపక్షం సరఫరాదారు జీఎస్టీఆర్-1లో సమర్పించే వివరాల ఆధారంగా స్వీకర్త పొందిన వస్తుసేవల వివరాలు వాటంతట అవి చేరిపోవడమే అతడు సమర్పించే జీఎస్టీఆర్-2లో ప్రత్యేకత.

**Q 13. What is the special feature of GSTR-2?**

***Ans.*** *The special feature of GSTR-2 is that the details of supplies received by a recipient can be auto populated on the basis of the details furnished by the counterparty supplier in his GSTR-1.*

**ప్ర 14: మిశ్రమ పథకంకిందగల పన్ను చెల్లింపుదారులు కూడా జీఎస్టీఆర్-1, జీఎస్టీఆర్-2 దాఖలు చేయాలా?**

**జ:** చేయనక్కర్లేదు... మిశ్రమ పథకం కిందగల పన్ను చెల్లింపుదారులు అమ్మకాలపై, కొనుగోళ్లపై ఎటువంటి నివేదికలు దాఖలు చేయాల్సిన అవసరం లేదు. వారు మూడు నెలలకొకసారి ప్రతి త్రైమాసికం తదుపరి నెల 18వ తేదీన జీఎస్టీఆర్-4 రూపంలో రిటర్న్ దాఖలు చేస్తే సరిపోతుంది. వారు ఐటీసీకి అర్హులు కారుగనుక జీఎస్టీఆర్-2తో వారికి సంబంధం లేదు. అంతేగాక మిశ్రమ పథకం కింద చెల్లించే పన్ను జమకూ అర్హులు కారుగనుక జీఎస్టీఆర్-1తోనూ సంబంధం ఉండదు. వారు తమ రిటర్న్ ద్వారా తమ అమ్మకాలు, పన్ను చెల్లింపు వివరాల సారాంశాన్ని తెలియజేస్తే సరిపోతుంది. అలాగే త్రైమాసిక రిటర్న్ ద్వారా కొనుగోళ్ల వివరాలను కూడా వారు తెలియజేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఈ వివరాలు వారు రిటర్న్ రూపొందించేటప్పుడు వాటంతట అవే నిండిపోతాయి.

**Q 14. Do tax payers under the composition scheme also need to file GSTR-1 and GSTR-2?**

***Ans.*** *No. Composition tax payers do not need to file any statement of outward or inward supplies. They have to file a quarterly return in Form GSTR-4 by the 18th of the month after the end of the quarter. Since they are not eligible for any input tax credit, there is no relevance of GSTR-2 for them*

*and since the credit of tax paid under Composition Levy is not eligible, there is no relevance of GSTR-1 for them. In their return, they have to declare summary details of their outward supplies along with the details of tax payment. They also have to give details of their purchases in their quarterly return itself, most of which will be auto populated.*

**ప్ర 15: ఐఎస్డీలు తమ రిటర్నుతోపాటు అమ్మకాలు, కొనుగోళ్లపై ప్రత్యేక నివేదికను దాఖలు చేయాలా?**

**జ:** చేయనక్కర్లేదు... ఐఎస్డీలు జీఎస్టీఆర్-6 ఫారంలో తమ రిటర్న్ మాత్రం దాఖలు చేస్తే సరిపోతుంది. అందులో సేవప్రదాతల నుంచి వారు పొందిన పన్ను జమ వివరాలు, స్వీకర్త యూనిట్లకు తాము పంపిణీ చేసిన ఉత్పాదక పన్ను జమ లెక్కలు అందులో ఉంటాయి. ఈ అంశాలను వారి రిటర్నులే ప్రతిబింబిస్తున్నందున అమ్మకాలు, కొనుగోళ్లపై వారు ప్రత్యేక నివేదిక దాఖలు చేయనక్కర్లేదు.

**Q 15. Do Input Service Distributors (ISDs) need to file separate statement of outward and inward supplies with their return?**

***Ans.*** *No, the ISDs need to file only a return in Form GSTR-6 and the return has the details of credit received by them from the service provider and the credit distributed by them to the recipient units. Since their return itself covers these aspects, there is no requirement to file separate statement of inward and outward supplies.*

**ప్ర 16: పన్ను చెల్లింపుదారు తన తరఫున మూలంలో కోతపడిన పన్ను జమను తిరిగి ఎలా పొందగలడు? ఇందుకోసం పన్ను కోత పెట్టినవారి నుంచి అతడు టీడీఎస్ ధ్రువీకరణ పత్రం సమర్పించాలా?**

**జ:** జీఎస్టీ కింద మూలంలో పన్ను కోత పెట్టేవారు తాము ఆ నెలలో ఎవరెవరినుంచి ఎంతెంత కోతపెట్టింది తదుపరి నెల 10వ తేదీలోగా జీఎస్టీఆర్-7 ఫారం ద్వారా సమర్పించే రిటర్నులో వారు పొందుపరుస్తారు. కోతద్వారా పన్ను చెల్లించినవారు సమర్పించే జీఎస్టీఆర్-2లో ఈ వివరాలు వాటంతట అవే నిండిపోతాయి. పన్ను చెల్లింపుదారు తన జీఎస్టీఆర్-2లో సదరు వివరాలను నిర్ధారించాల్సి ఉంటుంది. ఈ

పన్ను జమను పొందాలంటే వారు ప్రత్యక్షంగాగానీ, ఎలక్ట్రానిక్ రూపంలోగానీ ఎలాంటి ధ్రువపత్రం సమర్పించాల్సిన అవసరం లేదు. సదరు ధ్రువీకరణ పత్రం పన్ను చెల్లింపుదారు స్వీయ నమోదు కోసమేగనుక దాన్ని ఉమ్మడి పోర్టల్ నుంచిడౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**Q 16. How does a taxpayer get the credit of the tax deducted at source on his behalf? Does he need to produce TDS certificate from the deductee to get the credit?**

***Ans.*** *Under GST, the deductor will be submitting the deductee wise details of all the deductions made by him in his return in Form GSTR-7 to be filed by 10th of the month next to the month in which deductions were made. The details of the deductions as uploaded by the deductor shall be auto populated in the GSTR-2 of the deductee. The taxpayer shall be required to confirm these details in his GSTR-2 to avail the credit for deductions made on his behalf. To avail this credit, he does not require to produce any certificate in physical or electronic form. The certificate will only be for record keeping of the tax payer and can be downloaded from the Common Portal.*

**ప్రశ్న 17: ఏ తరహా పన్ను చెల్లింపుదారులు వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది?**

**జవాబు:** ఐఎస్డీలు, సాధారణ/ప్రవాస భారతీయులు మినహా జీఎస్టీఆర్-1 నుంచి జీఎస్టీఆర్ -3 వరకూ దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులంతా వార్షిక రిటర్న్ను దాఖలు చేయాల్సిందే. సాధారణ/ ప్రవాస భారతీయ చెల్లింపుదారులతోపాటు ఐఎస్డీలు, టీడీఎస్/టీసీఎస్ కింద మూలంలో పన్ను కోత, వసూలు చేసేవారు వార్షిక రిటర్న్ దాఖలు చేయనవసరం లేదు.

**Q 17. Which type of taxpayers need to file Annual Return?**

***Ans***. *All taxpayers filing return in GSTR-1 to GSTR-3,*

*other than ISD's, casual/non-resident taxpayers, taxpayers under composition scheme, TDS/TCS deductors, are required to file an annual return. Casual taxpayers, non- resident taxpayers, ISDs and persons*

*authorized to deduct/collect tax at source are not required to file annual return.*

**ప్ర 18: వార్షిక రిటర్న్, తుది రిటర్న్ రెండూ ఒకటేనా?**

**జ:** కాదు... సాధారణ పన్ను చెల్లింపుదారులా పన్ను చెల్లించే ప్రతి నమోదిత వ్యక్తి వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సిందే. తమ నమోదు రద్దుకు దరఖాస్తు చేసిన నమోదిత వ్యక్తులు మాత్రమే తుది రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. నమోదు రద్దు తేదీ లేదా నమోదు రద్దుకు ఆదేశాలు జారీ అయిన తేదీల తర్వాత మూడు నెలల్లోగా వారు తుది రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

**Q 18. Is an Annual Return and a Final Return one and the same?**

***Ans***. *No. Annual Return has to be filed by every registered person paying tax as a normal taxpayer. Final Return has to be filed only by those registered persons who have applied for cancellation of registration. The Final return has to be filed within three months of the date of cancellation or the date of cancellation order.*

**ప్ర 19: రిటర్న్ దాఖలు చేశాక అందులో కొన్ని మార్పులు అవసరమైతే ఎలా నవీకరించాలి?**

**జ:** జీఎస్టీలో ప్రతి లావాదేవీ వివరాలతో నమోదవుతాయి గనుక వాటిని నవీకరించాల్సిన అవసరమేమీ ఉండదు. కొన్ని బిల్లుల, జమ/తగ్గింపు పత్రాల మార్పు చేయాల్సి వస్తే రిటర్న్ నవీకరణ అవసరం కావచ్చు. అంతేకాకుండా సమర్పించిన రిటర్న్ నవీకరణకు బదులు నిర్దిష్ట లావాదేవీల (బిల్లులు లేదా జమ/తగ్గింపు పత్రాల) వివరాలను మార్చాల్సి ఉంటే జీఎస్టీ వ్యవస్థ సదరు సవరణలు చేసేందుకు అనుమతిస్తుంది. తదుపరి దాఖలు చేయబోయే జీఎస్టీఆర్-1/2 రిటర్నులలో దేనిలోనైనా అందుకోసం కేటాయించిన ప్రదేశంలో సదరు సవరణలు చేసుకోవచ్చు.

**Q 19. If a return has been filed, how can it be revised if some changes are required to be made?**

***Ans.*** *In GST since the returns are built from details of individual transactions, there is no requirement for having a revised return. Any need*

*to revise a return may arise due to the need to change a set of invoices or debit/ credit notes. Instead of revising the return already submitted, the system will allow changing the details of those transactions (invoices or debit/credit notes) that are required to be amended. They can be amended in any of the future GSTR- 1/2 in the tables specifically provided for the purposes of amending previously declared details.*

**ప్ర 20: పన్ను చెల్లింపుదారులు రిటర్న్ ఎలా దాఖలు చేయాలి?**

**జ:** పన్ను చెల్లింపుదారులు రిటర్నులు, నివేదికలు దాఖలు చేసేందుకు చాలా పద్ధతులున్నాయి. మొదటిది... ఉమ్మడి పోర్టల్లో ఆన్‌లైన్‌ద్వారా నేరుగా రిటర్నులు, నివేదికలు దాఖలు చేయవచ్చు. అయితే, పెద్ద సంఖ్యలో బిల్లులు ఉన్న వారి విషయంలో ఇది శ్రమతో, సమయ వ్యయంతో కూడుకున్నది. అటువంటి వారికోసంఆఫ్‌లైన్ సదుపాయం కల్పిస్తారు. ఉమ్మడి పోర్టల్లో వాటంతట అవే లభించే వివరాలనుంచి తమకు అవసరమైనవాటిని డౌన్లోడ్ చేసుకుని, ఆఫ్‌లైన్‌లో రిటర్నులు, నివేదికలు తయారుచేసుకోవచ్చు. దీంతోపాటు 'జీఎస్టీ సువిధ సేవాప్రదాత'ల (GSP) పేరిట ఉమ్మడి పోర్టల్ అనుబంధంగా పనిచేసే ఒక పర్యావరణ వ్యవస్థను జీఎస్టీఎన్ అభివృద్ధి చేస్తుంది.

**Q 20. How can taxpayers file their returns?**

***Ans.*** *Taxpayers will have various modes to file the statements and returns. Firstly, they can file their statement and returns directly on the Common Portal online. However, this may be tedious and time consuming for taxpayers with large number of invoices. For such taxpayers, an offline utility will be provided that can be used for preparing the statements offline after downloading the auto populated details and uploading them on the Common Portal. GSTN has also developed an ecosystem of GST Suvidha Providers (GSP) that will integrate with the Common Portal.*

**ప్ర 21: జీఎస్టీ కింద చట్ట నిబద్ధత కోసం పన్ను చెల్లింపుదారు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలేమిటి?**

**జ:** జీఎస్టీ వ్యవస్థలో అతి ముఖ్యమైన **మొదటి** సౌలభ్యం ఏమిటంటే... అమ్మకాలకు సంబంధించిన వివరాలను తదుపరి నెల 10వ తేదీలోగా జీఎస్టీఆర్-1 ద్వారా సకాలంలో అప్‌లోడ్ చేయగలగడం. ఇది ఎంత చక్కగా పూర్తికాగలదన్నది పన్ను చెల్లింపుదారు జారీచేసే బీ2బీ బిల్లుల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. సంఖ్య తక్కువైతే సమాచారం ఒక్కసారిగా అప్‌లోడ్ అయిపోతుంది. బిల్లులు (జమ/తగ్గింపు పత్రాలు) ఎక్కువగా ఉంటే ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తూంటే సరిపోతుంది. బిల్లు వేసిన తక్షణం అప్‌లోడ్ చేయడానికీ జీఎస్టీఎన్ వ్యవస్థ అనుమతిస్తుంది. వాస్తవంగా నివేదిక సమర్పించేదాకా అప్‌లోడ్ చేసిన బిల్లుల్లో మార్పుచేర్పులకు వ్యవస్థ అనుమతిస్తుంది. ఇలా కాకుండా ఆఖరి క్షణాల్లో ఆదుర్దాపడేట్లయితే చిక్కులు ఎదురవడమేగాక విఫలమవడం, బకాయిలు నమోదైపోవడం వంటి ఇబ్బందులుంటాయి. **రెండోది**... పన్ను చెల్లింపుదారులు తమ కొనుగోళ్లపై సరఫరాదారులు ఎప్పటికప్పుడు సమాచారం అప్‌లోడ్ చేస్తున్నదీ లేనిదీ చూసుకునేందుకు వ్యవస్థ అనుమతిస్తుంది. ఆ మేరకు ఆఖరి రోజుదాకా ఆగకుండా రోజువారీగా బిల్లులు అప్‌లోడ్ చేసేవిధంగా సరఫరాదారులను ప్రోత్సహించవచ్చు. తద్వారా ఎలాంటి చిక్కులు, జాప్యం లేకుండా ఐటీసీని పొందగలగడం సాధ్యమవుతుంది. ఇక పన్ను చెల్లింపుదారు నిబద్ధత చరిత్రను జీఎస్టీఎన్ ఎప్పటికప్పుడు అందిస్తుంటుంది. ప్రత్యేకించి సకాలంలో బిల్లులు అప్‌లోడ్ చేయడం, సదరు సరఫరాదారు జారీచేసిన బిల్లులపై ఆటోమేటిక్ తిరస్కరణలు వంటి వివరాలు అందుబాటులో ఉంటాయి. జీఎస్టీ ఉమ్మడి పోర్టల్లో దేశవ్యాప్త గణాంక సమాచారం అందుబాటులో ఉంటూ పన్ను చెల్లింపుదారులకు విలువైన సేవలందిస్తుంది. ఈ సదుపాయాలన్నీ పకడ్బందీగా, సులభతరంగా అందుబాటులో ఉండే పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి కృషి ముమ్మరంగా సాగుతోంది. పన్ను చెల్లింపుదారులు ఈ పర్యావరణ వ్యవస్థను సమర్థంగా వినియోగించుకుంటూ జీఎస్టీ చట్టానికి కట్టుబడి ముందడుగు వేయాల్సి ఉంది.

**Q 21. What precautions, a taxpayer is required to take for a hassle free compliance under GST?**

***Ans.*** *One of the most important things under GST will be timely uploading of the details of outward supplies in Form GSTR-1 by 10th of next month. How best this can be ensured will depend on the number of B2B invoices that the taxpayer issues. If the number is small, the taxpayer can upload all the information in one go. However, if the number of invoices is large, the invoices (or debit/ credit notes) should be uploaded on a regular basis. GSTN will allow regular uploading of invoices even on a real time basis. Till the statement is actually submitted, the system will also allow the taxpayer to modify the uploaded invoices. Therefore, it would always be beneficial for the taxpayers to regularly upload the invoices. Last minute rush will make uploading difficult and will come with higher risk of possible failure and default. The second thing would be to ensure that taxpayers follow up on uploading the invoices of their inward supplies by their suppliers. This would be helpful in ensuring that the input tax credit is available without any hassle and delay. Recipients can also encourage their suppliers to upload their invoices on a regular basis instead of doing it on or close to the due date. The system would allow recipients to see if their suppliers have uploaded invoices pertaining to them. The GSTN system will also provide the track record about the compliance level of a tax payer, especially about his track record in respect of timely uploading of his supply invoices giving details about the auto reversals that have happened for invoices issued by a supplier. The Common Portal of GST would have pan India data at one place which will enable valuable services to the taxpayers. Efforts are being made to make regular uploading of invoices as easy as possible and it is expected that an enabling eco- system will be developed to achieve this objective. Taxpayers should make efficient use of this ecosystem for easy and hassle free compliance under GST.*

**ప్ర 22: పన్ను చెల్లింపుదారు స్వయంగా రిటర్న్ తయారు చేయాల్సిందేనా?**

**జ:** అక్కర్లేదు... కేంద్ర, రాష్ట్ర పన్ను పాలన విభాగాల అనుమతి పొందిన పన్ను రిటర్నుల తయారీదారులతో తమ రిటర్నులను పన్ను చెల్లింపుదారులు తయారు చేయించుకోవచ్చు.

**Q 22. Is it compulsory for a taxpayer to file return by himself?**

***Ans.*** *No. A registered taxpayer can also get his return filed through a Tax Return Preparer, duly approved by the Central or the State tax administration.*

**ప్ర 23: నిర్దిష్ట గడువులోగా రిటర్న్ దాఖలు చేయకపోతే పరిణామాలేమిటి?**

**జ:** నిర్దిష్ట తేదీ తర్వాత రిటర్న్ దాఖలుచేసే పన్ను చెల్లింపుదారులు రోజుకు రూ.100 వంతున రూ.5వేలకు మించకుండా ఆలస్యరుసుము చెల్లించాల్సి ఉంటుంది. అలాగే వార్షిక రిటర్నులను గడువు తేదీలోగా సమర్పించకపోతే రోజుకు రూ.100 వంతున, ఆ వైఫల్యం కొనసాగితే గరిష్ఠంగా ఒక రాష్ట్రంలో అతడి వ్యాపార పరిమాణంమీద 0.25 శాతం వంతున ఆలస్యరుసుము విధిస్తారు.

**Q 23. What is the consequence of not filing the return within the prescribed date?**

***Ans***. *A registered person who files return beyond the prescribed date will have to pay late fees of rupees one hundred for every day of delay subject to a maximum of rupees five thousand. For failure to furnish Annual returns by due date, late fee of Rs. One hundred for every day during which such failure continues subject to a maximum of an amount calculated at a quarter percent [0.25%] of his turnover in a state, will be levied.*

**ప్ర 24: ఒక పత్రం ఆధారంగా ఒకసారికన్నా ఎక్కువగా ఐటీసీ పొందితే ఏమవుతుంది?**

**జ:** ఒకే పత్రంపై ఒకసారికన్నా ఎక్కువగా (పునరావృతం) ఐటీసీ పొందినట్లు వ్యవస్థ గుర్తిస్తే, దానికి సమానమైన మొత్తం స్వీకర్త పన్ను చెల్లింపు బాధ్యత కింద అతడి రిటర్నుకు జమ అవుతుంది. (సెక్షన్ 42 (6)). మరో మాటలో చెప్పాలంటే అందుకు సరిసమానమైన మొత్తాన్నీ వడ్డీతో సహా వసూలు చేస్తారు.

**Q 24. What happens if ITC is taken on the basis of a document more than once?**

***Ans.*** *In case the system detects ITC being taken on the same document more than once (duplication of claim), the amount of such credit would be added to the output tax liability of the recipient in the return for the month*

*in which duplication is communicated. [Section 42(6)]. In other words, the same would be recovered along with interest.*

**ప్ర 25: జీఎస్టీఆర్-1, జీఎస్టీఆర్-2 రిటర్నులలోని వివరాలు సరిపోలని పన్ను జమను వ్యవస్థ కనుగొన్నప్పుడు పన్ను బాధ్యత కింద రాబట్టిన సొమ్మును తిరిగి కోరవచ్చా?**

**జ:** కోరవచ్చు... సరిపోలని పొరపాటును సరఫరాదారు తన చెల్లుబాటయ్యే నెలవారీ/త్రైమాసిక రిటర్నులోని బిల్లుల లేదా జమ/తగ్గింపు పత్రాల వివరాలను సరిదిద్దితే తదుపరి పన్ను చెల్లింపు కాలంలోని పన్ను బాధ్యత మొత్తం నుంచి తాను చెల్లించిన సొమ్మును తగ్గించుకోవడంద్వారా తిరిగి పొందవచ్చు [సెక్షన్ 42(7)]. సరఫరాదారు జారీచేసిన జమ పత్రాలకు సంబంధించి కూడా ఇదేవిధమైన నిబంధనలను చట్టంలోని సెక్షన్ 43లో పొందుపరిచారు.

**Q 24. Whether the amount of credit detected by the system on account of mis-match between GSTR-1 and GSTR-2 and recovered as output tax can be reclaimed?**

***Ans.*** *Yes, once the mismatch is rectified by the supplier by declaring the details of the invoices or debit notes, as the case may be, in his valid return for the month/quarter in which the error had been detected. The said amount can be reclaimed by way of reducing the output tax liability during the subsequent tax period. [Section 42(7)]. Similar provisions have also been made in Section 43 of the Act in respect of the credit notes issued by the supplier.*

**ప్రశ్న 26: జీఎస్టీఆర్-3బి అంటే?**

**జవాబు:** జీఎస్టీఆర్-3బీ సరళతరమైన నెలవారీ సమర్పించగల రిటర్ను. జూలై 2017 నుంచి మార్చి 2018 వరకూ పన్ను చెల్లింపుదారులందరూ దీనిని సమర్పించాల్సి ఉంటుంది. మార్చి 31 2018 వరకూ పన్ను చెల్లింపుదారులందరూ స్వీయ ధ్రువీకరణతో ఇవ్వాల్సిన సంక్షిప్తకరించిన రిటర్ను. తర్వాత నెల 20వ తేదీ లోగా దీనిని దాఖలు చేయాలి. 2017 డిసెంబరు నెలకు సంబంధించిన జీఎస్టీఆర్ -3 బిని 2018 జనవరి 20లోగా సముచితమైన పన్నులు చెల్లించిన తర్వాత సమర్పించాలి.

ఫిబ్రవరి 2018 రిటర్నును 20వ తేదీ మార్చి 2018లోగా సమర్పించాలి.

**Q 26. What is GSTR-3B?**

***Ans.*** *GSTR-3B is a simplified monthly return that all taxpayers need to file from July 2017 to March 2018. It is a summarized return form which every taxpayer will be required to file on self-declaration basis till 31st March 2018. The same needs to be filed by 20th day of next month. i.e. for the month of December,2017 GSTR-3B needs to be filed by 20th January, 2018 after paying appropriate taxes, and for the month of February, 2018 the same needs to filed by 20th March, 2018.*

**ప్రశ్న 27: జీఎస్టీఆర్-3 బీని ఆలస్యంగా సమర్పిస్తే, అందుకు లేటు ఫీజు కట్టాల్సి ఉంటుందా?**

**జవాబు:** జూలై నుంచి సెప్టెంబరు 2017 వరకూ ఆలస్యపు రుసుము (లేటు ఫీజు)ను ప్రభుత్వం రద్దు చేసింది. ఒకవేళ ఎవరైనా లేటు ఫీజు చెల్లించి ఉంటే, పన్ను చెల్లింపుదారుని ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జర్ లో ఫీజు అన్న దగ్గర కాకుండా ట్యాక్స్ దగ్గర కనిపిస్తుంది. ఎందుకంటే, భవిష్యత్తులో చెల్లించే ఫీజు బాధ్యత కోసం ఈ మొత్తం ఉపకరిస్తుంది. తర్వాతి నెలలు అంటే, అక్టోబరు 2017 నుంచి ఆ నెలకు పన్ను బాధ్యతగా ఏమీ చెల్లించని పక్షంలో ఆ నెలకు రోజుకు 20 రూపాయల (సీజీఎస్టీ, ఎస్జీఎస్టీలకు ఒక్కోదానికి రూ.10) చొప్పున, ఇతర పన్ను చెల్లింపుదారులకు రోజుకు 50 రూపాయల (సీజీఎస్టీ, ఎస్జీఎస్టీలకు ఒక్కోదానికి రూ.25) చొప్పున చెల్లించాలి.

**Q 27. Is there any late fees for late filing of GSTR-3B?**

***Ans.*** *The late fees for filing GSTR-3B for the months of July to September 2017 has been waived by the Government. Where such late fee was paid, it will be re-credited to taxpayer's Electronic Cash Ledger under "Tax" head instead of "Fee" head so as to enable them to use that amount for discharge of their future tax liabilities. For subsequent months, i.e. October 2017 onwards, the amount of late fee payable by a taxpayer whose tax liability for that month was 'NIL' will be Rs. 20/- per day (Rs. 10/- per day each under CGST & SGST Acts) and will be Rs. 50/- per day (Rs. 25/- per day each under CGST & SGST Acts) for all other taxpayers.*

**ప్రశ్న 28: ముందుగా బయానా (అడ్వాన్సులు) తీసుకున్నపుడు జీఎస్టీఆర్ -1లో వాటిని ఎలా చూపించాలి?**

**జవాబు:** అదే పన్ను కాలంలో తీసుకున్న బయానాకు ఇన్వాయిసులు ఇచ్చి వుంటే, వాటిని జీఎస్టీఆర్ -1లో విడిగా చూపించాల్సిన అవసరం లేదు. అయితే, ఇన్వాయిస్ వివరాలను ఎకాఎకి కంప్యూటర్ లోకి ఎక్కించాలి. బయానాలు తీసుకుని, పన్నుకాలం ముగిసిపోయేంత వరకూ ఇన్వాయిసులను ఇవ్వనిపక్షంలో, జీఎస్టీఆర్ -1 ఫారంలోని 11వ నెంబరు టేబులులో స్థూలంగా చెప్పాలి. ఎప్పుడైతే ఈ అడ్వాన్సులకు ఇన్వాయిసులు ఇస్తామో, అప్పుడు వాటిని జీఎస్టీఆర్-1లో చూపించాలి. జీఎస్టీఆర్-1లో ఇచ్చిన ఇన్వాయిసులకు అనుగుణంగా చెల్లించదగిన పన్నులను, బయానాలకు చెల్లించిన పన్నులతో సరి చూసుకుని, ఆ వివరాలను జీఎస్టీఆర్-1 ఫాంలోని టేబుల్ 11లో చెప్పాలి. వస్తు సరఫరాలకు సంబంధించిన లావాదేవీ అయినపుడు బయానా తీసుకున్న సమయంలో పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. చూడండి.. నోటిఫికేషన్ 66/2017 - సెంట్రల్ ట్యాక్స్ - తేదీ: 15.11.2017.

**Q 28. How does the taxpayer need to account for Advances in his GSTR-1?**

***Ans.*** *Where against an advance the invoice is issued in the same tax period, the advance need not be shown separately in Form GSTR-1 but the specified details of invoice itself can be directly uploaded on the system. Details of all advances against which the invoices have not been issued till the end of the tax period shall have to be reported on a consolidated basis in Table 11 of Form GSTR-1. As and when the invoices against these advances are issued, they have to be declared in Form GSTR-1 and the adjustment of the tax paid on advances against the tax payable on the invoices uploaded in Form GSTR-1 shall have to be done in Table 11 of Form GSTR-1. It may be noted that in terms of notification 66/2017-Central Tax dated 15.11.2017, there is no liability to pay tax at the time of receipt of advance in case of supply of goods.*

******

# అసెస్‌మెంట్ అండ్ ఆడిట్

## 13.అసెస్‌మెంట్ అండ్ ఆడిట్

## (Assessment and Audit)

**ప్రశ్న 1: చట్టం కింద చెల్లించాల్సిన పన్నును మదింపు చేసేదెవరు?**

**జవాబు:** చట్టం కింద నమోదైన వ్యక్తి ఒక పన్ను కాలంలో తాను చెల్లించాల్సిన పన్నును తానే మదింపు చేసుకుని తదనుగుణంగా సెక్షన్ 39 ప్రకారం రిటర్న్ దాఖలు చేయాలి.

**Q 1. Who is the person responsible to make assessment of taxes payable under the Act?**

***Ans.*** *Every person registered under the Act shall himself assess the tax payable by him for a tax period and after such assessment he shall file the return required under section 39.*

**ప్ర 2: పన్ను విధించదగిన వ్యక్తి తాత్కాలిక ప్రాతిపదికన ఎప్పుడు పన్ను చెల్లించవచ్చు?**

**జ:** పన్నుచెల్లింపుదారు స్వీయ మదింపు మేరకు పన్ను చెల్లించాల్సి ఉంటుందిగనుక తాత్కాలిక ప్రాతిపదికన పన్ను చెల్లింపునకు ముందుగా అభ్యర్థించాలి. ఆ తర్వాత సముచిత అధికారి అందుకు అనుమతించాలి. మరో మాటలో చెబితే తాత్కాలిక ప్రాతిపదికన పన్ను చెల్లించేందుకు తమంతటత తాముగా ఆదేశాలిచ్చే అధికారం పన్ను అధికారులెవరికీ లేదు. ఈ అంశం సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 60 పరిధిలో ఉంటుంది. సముచిత అధికారి తగు ఆదేశంద్వారా అనుమతి ఇచ్చిన తర్వాత మాత్రమే తాత్కాలిక ప్రాతిపదికన పన్ను చెల్లించవచ్చు. ఆ మేరకు పన్ను విధించదగిన వ్యక్తి తాత్కాలిక ప్రాతిపదికన పన్ను చెల్లించేందుకుగల కారణాలను వివరిస్తూ మొదట సముచిత అధికారికి లిఖితపూర్వక విజ్ఞప్తి అందజేయాలి. దిగువ పేర్కొన్న అంశాలను నిర్ధారించుకోలేని పక్షంలో ఇలా అభ్యర్థన దాఖలు చేసుకోవాలి:-

(ఎ) తాను సరఫరా చేయబోయే వస్తువులు లేదా సేవల విలువ;

(బి) తాను సరఫరా చేయబోయే వస్తువులు లేదా సేవలకు వర్తించే పన్ను శాతం ఇటువంటి సందర్భాలలో నిర్దిష్ట రూపంలో బాండుతోపాటు సముచిత అధికారి నిర్ణయించిన పూచీకత్తు లేదా హామీ సమర్పించాలి.

**Q 2. When can a taxable person pay tax on a provisional basis?**

***Ans***. *As a taxpayer has to pay tax on self-assessment basis, a request for paying tax on provisional basis has to come from the taxpayer which will then have to be permitted by the proper officer. In other words, no tax officer can suo-moto order payment of tax on provisional basis. This is governed by section 60 of CGST/SGST Act. Tax can be paid on a provisional basis only after the proper officer has permitted it through an order passed by him. For this purpose, the taxable person has to make a written request to the proper officer, giving reasons for payment of tax on a provisional basis. Such a request can be made by the taxable person only in such cases where he is unable to determine:*

*a) the value of goods or services to be supplied by him, or*

*b) determine the tax rate applicable to the goods or services to be supplied by him.*

*In such cases the taxable person has to execute a bond in the prescribed form, and with such surety or security as the proper officer may deem fit.*

**ప్ర 3: తుది మదింపు చేయాల్సిందిగా ఆదేశాల జారీకిగల వ్యవధి ఏమిటి?**

**జ:** తాత్కాలిక మదింపునకు ఆదేశాలిచ్చిన తేదీనుంచి ఆరు నెలల్లోగా తుది మదింపు ఆదేశాలను సముచిత అధికారి జారీ చేయాల్సి ఉంటుంది. అయితే, పన్ను చెల్లింపుదారు లిఖితపూర్వకంగా నమోదు చేయదగిన కారణాలను చూపితే పైన పేర్కొన్న ఆరు నెలల గడువును:-

(ఎ) సంయుక్త/అదనపు కమిషనర్ మరో ఆరు నెలలదాకా పొడిగించవచ్చు;

(బి) కమిషనర్ స్థాయిలో తాను సముచితమని భావించినట్లయితే నాలుగేళ్లకు మించకుండా పొడిగించవచ్చు.

ఆ విధంగా తాత్కాలిక మదింపు అనుమతి గరిష్ఠంగా ఐదేళ్లవరకూ కొనసాగే వీలుంది.

**Q 3. What is the latest time by which final assessment is required to be made?**

***Ans.*** *The final assessment order has to be passed by the proper officer within six months from the date of the communication of the order of provisional assessment. However, on sufficient cause being shown and for reasons to be recorded in writing, the above period of six months may be extended:*

*a) by the Joint / Additional Commissioner for a further period not exceeding six months, and*

*b) by the Commissioner for such further period as*

*he may deem fit not exceeding fours.*

*Thus, a provisional assessment can remain provisional for a maximum of five years.*

**ప్ర 4: తుది మదింపులో పన్ను బాధ్యత తాత్కాలిక మదింపుకన్నా అధికమైతే పన్ను విధించదగిన వ్యక్తి వడ్డీ చెల్లించాలా?**

**జ:** అవును... వాస్తవ పన్ను చెల్లించాల్సిన తేదీనుంచి వాస్తవ పన్ను చెల్లింపు తేదీదాకా వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

**Q 4. Where the tax liability as per the final assessment is higher than in provisional assessment, will the taxable person be liable to pay interest?**

***Ans***. *Yes. He will be liable to pay interest from the date the tax was due to be paid originally till the date of actual payment.*

**ప్ర 5: దాఖలు చేసిన రిటర్నుపై సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 61 కింద తనిఖీ సందర్భంగా కనుగొన్న వ్యత్యాసాలపై తగిన వివరణ సమర్పించని పక్షంలో సదరు అధికారి తీసుకోదగిన చర్యలేమిటి?**

**జ:** రిటర్నులో వ్యత్యాసాల గురించి సమాచారం ఇచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా (సంబంధిత అధికారి గడువు పొడిగించవచ్చు) సంతృప్తికర వివరణ ఇవ్వకపోయినా, తేడాలను అంగీకరించినప్పటికీ పన్ను విధించదగిన వ్యక్తి వాటిని సరిదిద్దకపోయినా సముచిత అధికారి కింద పేర్కొన్న నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చు:-

(ఎ) చట్టంలోని సెక్షన్ 65 కింద తనిఖీ చేపట్టవచ్చు;

(బి) కమిషనర్ ద్వారా నియమితులైన చార్టర్డ్ లేదా కాస్ట్ అకౌంటెంట్‌తో సెక్షన్ 66 కింద ప్రత్యేక తనిఖీకి ఆదేశించవచ్చు; లేదా

(సి) సెక్షన్ 67 కింద స్వయంగా తనిఖీ, శోధన, స్వాధీనం వంటి చర్యలు చేపట్టవచ్చు; లేదా

(డి) సెక్షన్ 73 లేదా 74 కింద పన్ను, ఇతర బకాయిల నిర్ధారణ చర్యలను చేపట్టవచ్చు.

**Q 5. What recourse may be taken by the officer in case proper explanation is not furnished for the discrepancy detected in the return filed, while conducting scrutiny under section 61 of CGST ACT?**

***Ans.*** *If the taxable person does not provide a satisfactory explanation within 30 days of being informed (extendable by the officer concerned) or after accepting discrepancies, fails to take corrective action in the return for the month in which the discrepancy is accepted, the Proper Officer may take recourse to any of the following provisions:*

*(a) Proceed to conduct audit under Section 65 of the Act;*

*(b) Direct the conduct of a special audit under Section*

*66 which is to be conducted by a Chartered Accountant or a Cost Accountant nominated for this purpose by the Commissioner; or*

*(c) Undertake procedures of inspection, search and*

*seizure under Section 67 of the Act; or*

*(d) Initiate proceeding for determination of tax and other dues under Section 73 or 74 of the Act.*

**ప్ర 6: పన్ను విధించదగిన వ్యక్తి సెక్షన్ 39 (నెలవారీ/త్రైమాసిక) సెక్షన్ 45 (తుది) కింద రిటర్నుల దాఖలులో విఫలమైతే పన్ను అధికారి తీసుకోదగిన చర్యలేమిటి?**

**జ: రిటర్న్ దాఖలులో విఫలమైన** పన్ను విధించదగిన వ్యక్తిని 15 రోజుల్లోగా రిటర్న్ సమర్పించాల్సిందిగా సముచిత అధికారి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 46 కింద

తొలుత నోటీసు జారీచేయాలి. ఆ గడువులోగా రిటర్న్ దాఖలుకాని పక్షంలో తనవద్దగల సంబంధిత సమాచారం ఆధారంగా సదరు రిటర్న్ దాఖలు చేయని వ్యక్తి పన్ను బాధ్యతపై సముచిత రీతిలో అధికారి స్వయంగా నిర్ణయం తీసుకోవచ్చు (సెక్షన్ 62).

**Q 6. If a taxable person fails to file the return required under law (under section 39 (monthly/quarterly), or 45 (final return), what legal recourse is available to the tax officer?**

***Ans.*** *The proper officer has to first issue a notice to the defaulting taxable person under section 46 of CGST/SGST Act requiring him to furnish the return within a period of fifteen days. If the taxable person fails to file return within the given time, the proper officer shall proceed to assess the tax liability of the return defaulter to the best of his judgement taking into account all the relevant material available with him. (Section 62).*

**ప్ర 7: పన్ను మదింపుపై సెక్షన్ 62 కింద ఇచ్చిన అత్యుత్తమ నిర్ణయ ఉత్తర్వును ఏ పరిస్థితులలో ఉపసంహరించవచ్చు?**

**జ:** అత్యుత్తమ నిర్ణయ ఉత్తర్వు జారీ అయిన 30 రోజుల్లోగా పన్ను విధించదగిన వ్యక్తి తన తప్పును సరిదిద్దుకున్న పక్షంలో (అంటే స్వీయ మదింపు పన్ను చెల్లింపుతోపాటు చెల్లుబాటయ్యే రిటర్న్ దాఖలు చేస్తే) సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 62 కింద సముచిత అధికారి ఇచ్చిన ఉత్తర్వు దానంతటదే ఉపసంహరించబడుతుంది.

**Q 7. Under what circumstances can a best judgment assessment order issued under section 62 be withdrawn?**

***Ans.*** *The best judgment order passed by the Proper Officer under section 62 of CGST/SGST Act shall automatically stand withdrawn if the taxable person furnishes a valid return for the default period (i.e. files the return and pays the tax as assessed by him), within thirty days of the receipt of the best judgment assessment order.*

**ప్ర 8: సెక్షన్ 62 (అత్యుత్తమ నిర్ణయం), 63 (రిటర్న్ దాఖలు చేయనివారికి) కింద పన్ను చెల్లింపు ఆదేశాల జారీకి కాలపరిమితి ఏమిటి?**

**జ:** వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సిన తుది గడువు తేదీనుంచి ఐదేళ్లలోగా సెక్షన్ 62 లేదా 63 కింద పన్ను చెల్లింపు ఆదేశాలు జారీ చేయవచ్చు.

**Q 8. What is the time limit for passing assessment order u/s 62 (Best Judgment) and 63 (Non-filers)?**

***Ans.*** *The time limit for passing an assessment order under section 62 or 63 is five years from the due date for furnishing the annual return.*

**ప్ర 9: పన్ను చెల్లింపు బాధ్యతగల వ్యక్తి నమోదు పొందడంలో విఫలమైతే తీసుకోగల చట్టబద్ధ చర్యలేమిటి?**

**జ:** ఇటువంటి సందర్భాల్లో సంబంధిత పన్ను కాలాలకుగాను చెల్లించాల్సిన పన్నుపై సముచిత అధికారి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 63 కింద సదరు వ్యక్తి పన్ను చెల్లింపు బాధ్యతను మదింపు చేసి అత్యుత్తమ నిర్ణయ ఆదేశాలు జారీచేయవచ్చు. అయితే, పన్ను చెల్లించని ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రిటర్న్ దాఖలుకు తుది గడువు తేదీనుంచి ఐదేళ్లలోగా ఈ ఆదేశాలను జారీ చేయాల్సి ఉంటుంది.

**Q 9. What is the legal recourse available in respect of a person who is liable to pay tax but has failed to obtain registration?**

***Ans.*** *Section 63 of CGST/SGST Act provides that in such a case, the proper officer can assess the tax liability and pass an order to his best judgment for the relevant tax periods. However, such an order must be passed within a period of five years from the due date for furnishing the annual return for the financial year to which non-payment of tax relates.*

**ప్ర 10: పన్ను అధికారి ఏ పరిస్థితులలో సంక్షిప్త మదింపు చర్యలు చేపట్టవచ్చు?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 64 కింద రాబడి ప్రయోజన రీత్యా సంక్షిప్త మదింపు చర్యలు ఎప్పుడు చేపట్టవచ్చునంటే:-

(ఎ) పన్ను విధించదగిన వ్యక్తికి చట్ట ప్రకారం పన్ను చెల్లించే బాధ్యత ఉన్నట్లు సముచిత అధికారివద్ద సాక్ష్యం ఉన్నపుడు;

(బి) పన్ను మదింపు ఆదేశాలు జారీలో ఆలస్యంవల్ల రాబడి ప్రయోజనానికి భంగం కలుగుతుందని సముచిత అధికారి విశ్వసించినపుడు;

అదనపు/సంయుక్త కమిషనర్ అనుమతి పొంది సంక్షిప్త మదింపువంటి ఆదేశాలు జారీచేయవచ్చు.

**Q 10. Under what circumstances can a tax officer initiate Summary Assessment?**

***Ans.*** *As per section 64 of CGST/SGST Act, Summary Assessments can be initiated to protect the interest of revenue when:*

*a) the proper officer has evidence that a taxable person has incurred a liability to pay tax under the Act, and*

*b) the proper officer believes that delay in passing an assessment order will adversely affect the interest of revenue.*

*Such order can be passed after seeking permission from the Additional Commissioner / Joint Commissioner.*

**ప్ర 11:** సంక్షిప్త మదింపు ఆదేశాలపై పన్ను చెల్లింపుదారుకు పునర్విచారణ కాకుండా **మరేదైనా మార్గం ఉందా?**

**జ:** సంక్షిప్త మదింపు ఆదేశాలు అందిన 30 రోజుల్లోగా పన్ను విధించదగిన వ్యక్తి వాటి ఉపసంహరణ కోరుతూ సంబంధిత అధికార పరిధిగల అదనపు/సంయుక్త కమిషనరుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆదేశాలు పొరపాటుగా జారీ అయినట్లు సదరు అధికారి నిర్ధారించుకుంటే వాటిని ఉపసంహరించవచ్చు. అటుపైన సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 73 లేదా 74కు అనుగుణంగా పన్ను బాధ్యత నిర్ధారణకు సముచిత అధికారిని ఆదేశించవచ్చు. సంక్షిప్త మదింపు ఆదేశాలు పొరపాటున జారీ అయినట్లు అదనపు/సంయుక్త కమిషనర్ భావిస్తే స్వీయ విచక్షణ మేరకు ఇదేవిధమైన చర్యలను స్వయంగా చేపట్టవచ్చు (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 64).

**Q 11. Other than appellate remedy, is there any other recourse available to the taxpayer against a summary assessment order?**

***Ans***. *A taxable person against whom a summary assessment order has been passed can apply for its withdrawal to the jurisdictional Additional/Joint Commissioner within thirty days of the date of receipt of the order. If the said officer finds the order erroneous, he can withdraw it and direct the proper officer to carry out determination of tax liability in terms of section 73 or 74 of CGST/SGST Act. The Additional/Joint Commissioner can follow a similar course of action on his own motion if he finds the summary assessment order to be erroneous (section 64 of CGST/SGST Act).*

**ప్ర 12: పన్ను విధించదగిన వ్యక్తిపై సంక్షిప్త మదింపు ఆదేశాల జారీ అవసరమా?**

**జ:** అవసరం లేదు... వస్తువులు రవాణాలో ఉండటం లేదా గోదాములో నిల్వ చేసి ఉండటంతోపాటు పన్ను విధించదగిన వ్యక్తికి సదరు వస్తువులపై సమాచార నిర్ధారణకు వీలు లేకపోవడం వంటి సందర్భాలలో ఆ సమయానికి సదరు వస్తువులు కలిగి ఉన్న వ్యక్తినే పన్ను విధించదగిన వ్యక్తిగా పరిగణించి సంక్షిప్త మదింపు ఆదేశాలు ఇవ్వవచ్చు (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 64 నిబంధనకు అనుగుణంగా).

**Q 12. Is summary assessment order to be necessarily passed against the taxable person?**

***Ans.*** *No. In certain cases, like when goods are under transportation or are stored in a warehouse, and the taxable person in respect of such goods cannot be ascertained, the person in charge of such goods shall be deemed to be the taxable person and will be assessed to tax (proviso to Section 64 of CGST/SGST Act).*

**ప్ర 13: పన్ను చెల్లింపుదారులపై తనిఖీ అధికారం ఎవరిది?**

**జ:** దీనికి సంబంధించి జీఎస్టీ చట్టం (చట్టాలు) మూడు రకాల తనిఖీలను నిర్దేశిస్తున్నాయి. అవేమిటంటే:-

**(ఎ) చార్టర్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్ చేత తనిఖీ:** వార్షిక వ్యాపార పరిమాణం రూ.2 కోట్ల పరిమితి దాటిన ప్రతి నమోదిత వ్యక్తి తన ఖాతాలను చార్టర్ అకౌంటెంట్ లేదా కాస్ట్ అకౌంటెంట్ చేత తనిఖీ చేయించుకోవాలి (సెక్షన్ 35 (5) సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ

చట్టం).

(బి) **పన్ను విభాగం చేత తనిఖీ:** ఏ నమోదిత వ్యక్తి ఖాతాలనైనా కమిషనర్ లేదా కమిషనర్ నుంచి సాధారణ లేదా నిర్దిష్ట అనుమతి పొందిన సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ అధికారులలో ఎవరైనా తనిఖీ చేయవచ్చు. (సీజీఎస్టీ/ ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 65)

(సి) **ప్రత్యేక తనిఖీ:** పరిశీలన, విచారణ, పరిశోధన లేదా ఏదైనా ఇతర చర్యలు సాగే ఏ దశలోనైనా విలువను కచ్చితంగా ప్రకటించలేదని లేదా పన్ను జమ వినియోగం సాధారణ పరిమితికి లోబడి లేదని పన్ను విభాగం అభిప్రాయపడితే... అటువంటి సందర్భాలలో తాము నియమించే చార్టర్డ్/కాస్ట్ అకౌంటెంట్ ద్వారా ప్రత్యేక తనిఖీకి ఆదేశించవచ్చు (సెక్షన్ 66 సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం).

**Q 13. Who can conduct audit of taxpayers?**

***Ans.*** *There are three types of audit prescribed in the GST Act(s) as explained below:*

*(a) Audit by Chartered Accountant or a Cost Accountant: Every registered person whose turnover exceeds Rs. Two crore, shall get his accounts audited by a chartered accountant or a cost accountant. (Section 35(5) of the CGST/SGST Act)*

*(b) Audit by Department: The Commissioner or any officer of CGST or SGST or UTGST authorized by him by a general or specific order, may conduct audit of any registered person. The frequency and manner of audit will be prescribed in due course. (Section 65 of the CGST/SGST Act)*

*(c) Special Audit: If at any stage of scrutiny, inquiry, investigations or any other proceedings, if department is of the opinion that the value has not been correctly declared or credit availed is not with in the normal limits, department may order special audit by chartered accountant or cost accountant, nominated by department. (Section 66 of the CGST/SGST Act)*

**ప్ర 14: తనిఖీ నిర్వహణ గురించి ముందస్తు సమాచారం ఇవ్వడం అవసరమా?**

**జ:** అవసరమే. తనిఖీ చేపట్టడానికి కనీసం 15 పనిదినాలు ముందుగా పన్ను విధించదగిన వ్యక్తికి సమాచారం ఇవ్వాలి.

**Q 14. Whether any prior intimation is required before conducting the audit?**

***Ans.*** *Yes, prior intimation is required and the taxable person should be informed at least 15 working days prior to conduct of audit.*

**ప్ర 15: తనిఖీ ఎంత వ్యవధిలో పూర్తి చేయాలి?**

**జ:** తనిఖీ ప్రారంభించిన తేదీనుంచి మూడు నెలల్లోగా పూర్తిచేయాలి. అయితే, ఈ వ్యవధిని కమిషనర్ గరిష్ఠంగా ఆరు నెలల వరకూ పొడిగించవచ్చు.

**Q 15. What is the period within which the audit is to be completed?**

***Ans.*** *The audit is required to be completed within 3 months from the date of commencement of audit. The period is extendable for a further period of a maximum of 6 months by the Commissioner.*

**ప్ర 16: తనిఖీ ప్రారంభించడమంటే అర్థం ఏమిటి?**

**జ:** 'తనిఖీ ప్రారంభించడం' అన్నది చాల ముఖ్యమైనది... ఎందుకంటే ప్రారంభించిన తేదీనుంచి నిర్ణీత వ్యవధిలోగా దీన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. కాబట్టి కింది అంశాలపై తనిఖీ ప్రారంభ తేదీ ఆధారపడి ఉంటుంది:-

(ఎ) ఆడిట్ అధికారులు కోరిన రికార్డులు/ఖాతాలు వారి చేతికి అందిన తేదీ; లేదా

(బి) పన్ను చెల్లింపుదారు వ్యాపార ప్రదేశంలో వాస్తవ తనిఖీ మొదలైన తేదీ.

**Q 16. What is meant by commencement of audit?**

***Ans.*** *The term 'commencement of audit' is important because audit has to be completed within a given time frame in reference to this date of commencement. Commencement of audit means the later of the following:*

*a) the date on which the records/accounts called*

*for by the audit authorities are made available to them, or*

*b) the actual institution of audit at the place of business of the taxpayer.*

**ప్ర 17: తనిఖీ నోటీసు అందుకున్నప్పుడు పన్ను విధించదగిన వ్యక్తి బాధ్యతలేమిటి?**

**జ:** పన్ను విధించదగిన వ్యక్తి ఇలా చేయాలి:

(ఎ) అందుబాటులోగల లేదా అధికారులు కోరిన ఖాతాలు/రికార్డుల తనిఖీకి సదుపాయం కల్పించాలి;

(బి) తనిఖీ నిర్వహణ కోసం అధికారులు కోరిన సమాచారం అందుబాటులో ఉంచాలి; అలాగే

(సి) సకాలంలో తనిఖీ పూర్తిచేసేందుకు సహకారం అందించాలి.

**Q 17. What are the obligations of the taxable person when he receives the notice of audit?**

***Ans.*** *The taxable person is required to:*

*a) facilitate the verification of accounts/records*

*available or requisitioned by the authorities,*

*b) provide such information as the authorities may require for the conduct of the audit, and*

*c) render assistance for timely completion of the audit.*

**ప్ర 18: తనిఖీ ముగిశాక సముచిత అధికారి తీసుకోదగిన చర్యలేమిటి?**

**జ:** తనిఖీ ముగించిన తర్వాత 30 రోజుల్లోగా తాము కనుగొన్న అంశాలను, అందుకు తగిన కారణాలను పేర్కొనడంతోపాటు పన్ను విధించదగిన వ్యక్తికిగల హక్కులు, బాధ్యతలను వివరిస్తూ సముచిత అధికారి సమాచారం అందజేయాల్సి ఉంటుంది.

**Q 18. What would be the action by the proper officer upon conclusion of the audit?**

***Ans.*** *The proper officer shall, on conclusion of audit, within 30 days inform the taxable person about his findings, reasons for findings and the taxable person's rights and obligations in respect of such findings.*

**ప్ర 19: ఏయే పరిస్థితులలో ప్రత్యేక తనిఖీకి ఆదేశించవచ్చు?**

**జ:** పరిశీలన, పరిశోధన సాగుతుండగా పరిమిత పరిస్థితులలో మాత్రమే... అంటే వ్యవహారం సంక్లిష్టమైనదని లేదా రాబడి అంశం తీవ్రమైనదని గమనించినప్పుడు ప్రత్యేక తనిఖీకి ఆదేశించవచ్చు. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 66 కింద పన్ను విభాగానికి ఈ అధికారం ఇవ్వబడింది.

**Q 19. Under what circumstances can a special audit be instituted?**

***Ans****. A special audit can be instituted in limited circumstances where during scrutiny, investigation, etc. it comes to the notice that a case is complex or the revenue stake is high. This power is given in section 66 of CGST /SGST Act.*

**ప్ర 20: ప్రత్యేక తనిఖీపై నోటీసు జారీ అధికారం ఎవరిది?**

**జ:** కమిషనర్ ఆమోదం పొందిన తర్వాత మాత్రమే సహాయ/ఉప కమిషనర్లు ప్రత్యేక తనిఖీపై నోటీసులు జారీచేయగలరు.

**Q 20. Who can serve the notice of communication for special audit?**

***Ans.*** *The Assistant / Deputy Commissioner is to serve the communication for special audit only after prior approval of the Commissioner.*

**ప్ర 21: ప్రత్యేక తనిఖీ నిర్వహించే వారెవరు?**

**జ:** కమిషనర్ నియమించే చార్టర్డ్ లేదా కాస్ట్ అకౌంటెంట్ తనిఖీ చేపట్టవచ్చు.

**Q 21. Who will do the special audit?**

***Ans.*** *A Chartered Accountant or a Cost Accountant so nominated by the Commissioner may undertake the audit.*

**ప్ర 22: ప్రత్యేక తనిఖీ నివేదిక అందజేసేందుకు గడువు ఎంత?**

**జ:** ప్రత్యేక తనిఖీ ప్రారంభించిన తేదీనుంచి 90 రోజుల్లోగా లేదా పొడిగింపు లభిస్తే మరో 90 రోజుల్లోగా తనిఖీ అధికారి తన నివేదిక సమర్పించాలి.

**Q 22. What is the time limit to submit the audit report?**

***Ans.*** *The auditor will have to submit the report within 90 days or within the further extended period of 90 days.*

**ప్ర 23: ప్రత్యేక తనిఖీ వ్యయాన్ని ఎవరు భరిస్తారు?**

**జ:** తనిఖీ అధికారికి చెల్లించాల్సిన ప్రతిఫలంసహా తనిఖీ, రికార్డుల పరిశీలన వ్యయాన్ని కమిషనర్ ఖరారు చేసి, భరించాలి.

**Q 23. Who will bear the cost of special audit?**

***Ans****. The expenses for examination and audit including the remuneration payable to the auditor will be determined and borne by the Commissioner.*

**ప్ర 24: ప్రత్యేక తనిఖీ తర్వాత పన్ను అధికారులు ఎలాంటి చర్య తీసుకునే అవకాశముంది?**

**జ:** ప్రత్యేక తనిఖీలో వెల్లడైన వాస్తవాలు/నిర్ధారిత అంశాల ఆధారంగా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 73 లేదా 74 కింద చర్యలు చేపట్టవచ్చు.

**Q 24. What action the tax authorities may take after the special audit?**

***Ans.*** *Based on the findings / observations of the special audit, action can be initiated under Section 73 or Section 74 of the CGST/SGST Act.*

******

# పన్ను వాపసు

# 14.పన్ను వాపసు

## (Refunds)

**ప్రశ్న 1: పన్ను వాపసు అంటే ఏమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54లో చర్చించబడిన ప్రకారం...

'వాపసు'లో కింది అంశాలు అంతర్భాగంగా ఉంటాయి:-

(ఎ) రిటర్నులలో క్లెయిము చేసిన ప్రకారం ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంలో మిగిలిన నిల్వ సొమ్ము;

(బి) ఉత్పాదక పన్ను జమ-ITC నుంచి (i) పన్ను చెల్లించకుండా సరఫరా చేసిన సున్నా రేటింగ్ సరఫరాల సంబంధిత ఐటీసీని వినియోగించుకోకపోవడం లేదా (ii) అమ్మకాలపై పన్నులకన్నా కొనుగోళ్లపై చెల్లించిన పన్నుల జమ అధికంగా (సున్నా రేటింగ్, పూర్తి మినహాయింపు సరఫరాలు కాకుండా) పోగుపడి ఉండటం;

(సి) ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రాతినిధ్య సంస్థ చెల్లించిన పన్ను లేదా ఏదైనా బహుళపక్ష ఆర్థిక సంస్థ లేక ఐక్యరాజ్యసమితి చట్టం-1947 కింద ప్రకటిత సంస్థలు (హక్కులు-రక్షణలు), విదేశీ రాయబార/దౌత్య కార్యాలయాలు ఏదైనా కొనుగోళ్లపై చెల్లించిన పన్ను.

Q 1. What is refund?

*Ans. Refund has been discussed in section 54 of the CGST/SGST Act.*

*"Refund" includes*

*(a) any balance amount in the electronic cash ledger so claimed in the returns,*

*(b) any unutilized input tax credit in respect of (i) zero rated supplies made without payment of tax or, (ii) where the credit has accumulated on account of rate of tax on inputs being higher than the rate of tax on output supplies (other than nil rated or fully exempt supplies),*

*(c) tax paid by specialized agency of United Nations or any Multilateral Financial Institution and Organization notified under the United Nations*

*(Privileges and Immunities) Act, 1947, Consulate or Embassy of foreign countries on any inward supply.*

**ప్ర 2: వినియోగించుకోని ఉత్పాదక పన్ను జమ వాపసును అనుమతిస్తారా?**

**జ:** చట్టంలోని సెక్షన్ 54 ఉప సెక్షన్(3)కు అనుగుణంగా కింది పరిస్థితులలో వినియోగించుకోని ఉత్పాదక పన్ను జమ సొమ్ము వాపసుకు అనుమతిస్తారు:-

(i) పన్ను చెల్లించని సున్నా రేటింగ్ సరఫరాలు;

(ii) అమ్మకాలపై పన్నులకన్నా కొనుగోళ్లపై చెల్లించిన పన్నుల జమ అధికంగా (సున్నా రేటింగ్, పూర్తి మినహాయింపు సరఫరాలు కాకుండా) పోగుపడి ఉండటం;

అయితే, దేశం వెలుపలకు రవాణా చేసిన, ఎగుమతి సుంకం విధించిన వస్తువుల విషయంలో వాడుకోని ఐటీసీ వాపసు వీలుకాదు. అలాగే ఎగుమతులపై కేంద్ర సుంకంలో రాయితీని వస్తుసేవల సరఫరాదారు వాడుకుని ఉన్నా, అటువంటి సరఫరాలపై సమీకృత పన్ను వాపసు కోరి ఉన్నా కూడా వినియోగించుకోని ఐటీసీ వాపసు అనుమతించబడదు.

**Q 2. Can unutilized Input tax credit be allowed as refund?**

***Ans****. Unutilized input tax credit can be allowed as refund in accordance with the provisions of sub-section (3) of section 54 in the following situations: -*

*(i) Zero rated supplies made without payment of tax;*

*(ii) Where credit has accumulated on account of rate of tax on inputs being higher than the rate of taxes on output supplies (other than nil rated or fully exempt supplies)*

*However, no refund of unutilized input tax credit shall be allowed in cases where the goods exported out of India are subjected to export duty, and also in the case where the supplier of goods or services or both avails of drawback in respect of central tax or claims refund of the integrated tax paid on such supplies.*

**ప్ర 3: దేశం వెలుపలకు ఎగుమతి చేసిన వస్తువులు ఎగుమతి సుంకానికి లోబడినవైతే వాడుకోని ఐటీసీ వాపసు ఇస్తారా?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని చట్టంలోని సెక్షన్ 54(3)కిందగల రెండో నిబంధన ప్రకారం దేశం వెలుపలకు ఎగుమతి చేసిన వస్తువులు ఎగుమతి సుంకానికి లోబడినవైన సందర్భంలో వినియోగించుకోని ఐటీసీ వాపసు ఇవ్వబడదు.

**Q 3. Can unutilized ITC be given refund, in case goods Exported outside India are subjected to export duty?**

***Ans.*** *Refund of unutilized input tax credit is not allowed in cases where the goods exported out of India are subjected to export duty - as per the second proviso to Section 54(3) of CGST/SGST Act.*

ప్రశ్న 4. ఆర్థిక సంవత్సరం చివరన (జీఎస్టీ ప్రవేశపెట్టిన తర్వాత) స్టాక్ లో ఉండిపోయిన సరకులపై ఐటీసీ రిఫండ్ పొందవచ్చా...?

జవాబు: లేదు. దీనిని క్యారీ ఫార్వార్డ్ చేయాలని ప్రతిపాదించడమైనది.

**Q 4. Will unutilized ITC at the end of the financial year (after introduction of GST) be refunded?**

***Ans.*** *There is no such provision to allow refund of such unutilized ITC at the end of the financial year in the GST Law. It shall be carried forward to the next financial year.*

**ప్ర 5: ఒక పన్ను విధించదగిన వ్యక్తి అంతర్రాష్ట్ర/రాష్ట్రాంతర సరఫరా విషయంలో పొరబాటున ఐజీఎస్టీ/సీజీఎస్టీ/ఎస్జీఎస్టీలను చెల్లించాడని భావిద్దాం. ఆ తర్వాత సదరు సరఫరా వాస్తవ స్వభావాన్ని నిర్ధారిస్తే, సీజీఎస్టీ/ఎస్జీఎస్టీలను అతడు పొరపాటున చెల్లించిన ఐజీఎస్టీకి లేదా ఇవి అటూఇటూ మారినా సర్దుబాటుకు అనుమతిస్తారా?**

**జ:** పన్ను విధించదగిన వ్యక్తి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ లేదా ఐజీఎస్టీలను పొరపాటున చెల్లించిన ఐజీఎస్టీ లేదా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీలకు సర్దుబాటు చేయడం కుదరదు. అయితే, పొరపాటున చెల్లించిన పన్నులను వాపసు పొందే హక్కు అతనికుంటుంది (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 77).

**Q 5. Suppose a taxable person has paid IGST/ CGST/SGST mistakenly as an Interstate/intrastate supply, but the nature of which is subsequently clarified. Can the CGST/SGST be adjusted against wrongly paid IGST or vice versa?**

***Ans***. *The taxable person cannot adjust CGST/SGST or IGST with the wrongly paid IGST or CGST/SGST but he is entitled to refund of the tax so paid wrongly - Sec.77 of the CGST/SGST Act.*

**ప్ర 6: రాయబార కార్యాలయాలు లేదా ఐక్యరాజ్యసమితి కొనుగోళ్లపై పన్ను విధిస్తారా లేక మినహాయిస్తారా?**

**జ:** రాయబార కార్యాలయాలు, ఐక్యరాజ్యసమితి సంస్థల కొనుగోళ్లపై పన్ను విధిస్తారు. ఆ తర్వాత సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54(2) కింద సదరు పన్నును అవివాపసు కోరవచ్చు. ఇందుకోసం కొనుగోలు చేసిన నెలలో చివరి తేదీనుంచి ఆరు నెలల్లోగా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ నిబంధనలు నిర్దేశిస్తున్న ప్రకారం వాపసు అభ్యర్థనను దాఖలు చేయాల్సి ఉంటుంది.

[ఐక్యరాజ్యసమితి లేదా రాయబార/దౌత్య కార్యాలయాలు విశిష్ట గుర్తింపు సంఖ్య-UINను పొందితే [సెక్షన్ 26(1) సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం] అవి చేసే కొనుగోళ్లు సదరు యూఐఎన్ సంఖ్యతో సరఫరాదారుల రిటర్నులో అమ్మకాల కింద నమోదవుతాయి]

**Q 6. Whether purchases made by Embassies or UN are taxed or exempted?**

***Ans***. *Supplies to the Embassies or UN bodies will be taxed, which later on can be claimed as refund by them in terms of Section 54(2) of the CGST/SGST Act. The claim has to be filed in the manner prescribed under CGST/SGST Refund rules, before expiry of six months from the last day of the month in which such supply was received.*

*[The United Nations Organization and Consulates or Embassies are required to take a Unique Identity Number [section 26(1) of the CGST/SGST Act] and purchases made by them will be reflected against their Unique Identity Number in the return of outward supplies of the supplier(s)]*

**ప్ర 7: పన్ను వాపసు పొందడానికి కాల పరిమితి ఏమిటి?**

**జ:** పన్నువాపసు కోరే వ్యక్తి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54కు ఇచ్చిన వివరణ ప్రకారం "సంబంధిత తేదీ"నుంచి రెండేళ్లు ముగిసేలోగా దరఖాస్తు చేసుకోవాలి.

**Q 7. What is the time limit for taking refund?**

***Ans.*** *A person claiming refund is required to file an application before the expiry of two years from the "relevant date" as given in the Explanation to section 54 of the CGST/SGST Act.*

**ప్ర 8: అక్రమార్జన సూత్రం పన్ను వాపసుకూ వర్తిస్తుందా?**

**జ:** అక్రమార్జన సూత్రం అన్నిరకాల పన్ను వాపసులకూ వర్తిస్తుంది. అయితే, దిగువ పేర్కొన్న కొన్ని సందర్భాలలో:-

i. సున్నా రేటింగ్ వస్తువులు, సేవలు లేదా రెండింటి సరఫరాతోపాటు అటువంటి సరఫరాల కోసం చేసిన వస్తుసేవల కొనుగోళ్లకు వర్తించదు;

ii. (1) పన్ను చెల్లించకుండా చేసిన సున్నారేటింగ్ సరఫరాలపైన లేదా (2) అమ్మకాలపై పన్ను శాతంకన్నా కొనుగోళ్లపై పన్నుశాతం అధికంగా ఉన్నందువల్ల పోగుపడిన జమలకు సంబంధించిన వినియోగించుకోని ఐటీసీకి వర్తించదు;

iii. సరఫరాదారు పూర్తిగా లేదా పాక్షికంగా సరఫరా చేయని, బిల్లు జారీచేయని సరఫరాలపై వాపసు చేసిన పన్నుకు వర్తించదు;

iv. పొరపాటున వసూలు చేసిన పన్నును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జమచేయగా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 77కు అనుగుణంగా వాపసు చేసినప్పుడు వర్తించదు;

v. పన్ను లేదా వడ్డీ చెల్లింపు చేసినా ఏ ఇతర వ్యక్తికీ దాన్ని బదిలీ చేయని సందర్భాల్లో వర్తించదు;

vi. ప్రభుత్వం ప్రకటించే వర్గాలు భరించిన పన్నుభారానికి వర్తించదు.

**Q 8. Whether principle of unjust enrichment will be applicable in refund?**

***Ans.*** *The principle of unjust enrichment would be applicable in all cases of refund except in the following cases: -*

*i. Refund of tax paid on zero-rated supplies of goods or services or both or on inputs or input services used in making such zero-rated supplies*

*ii. Unutilized input tax credit in respect of (i) zero rated supplies made without payment of tax or, (ii) where the credit has accumulated on account of rate of tax on inputs being higher than the rate of tax on output supplies*

*iii. refund of tax paid on a supply which is not provided, either wholly or partially, and for which invoice has not been issued;*

*iv. refund of tax in pursuance of Section 77 of CGST/SGST Act i.e. tax wrongfully collected and paid to Central Government or State Government*

*v. if the incidence of tax or interest paid has not been passed on to any other person;*

*vi. such other class of persons who has borne the incidence of tax as the Government may notify.*

**ప్ర 9: ఒకవేళ పన్ను భారం వినియోగదారుకు బదిలీ అయితే... వాపసు మంజూరవుతుందా?**

**జ:** అవుతుంది... సదరు వాపసు చేసే మొత్తం వినియోగదారుల సంక్షేమ నిధికి జమ అవుతుంది (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 57).

**Q 9. In case the tax has been passed on to the consumer, whether refund will be sanctioned?**

***Ans.*** *Yes, the amount so refunded shall be credited to the Consumer Welfare Fund - Section 57 of the CGST/SGST Act*

**ప్రశ్న 10: పన్ను వాపసు మంజూరుకు కాల పరిమితి ఏదైనా ఉందా?**

**జవాబు:** ఉంది. వాపసు కోసం దరఖాస్తు అందిన తేదీ నుంచి 60 రోజుల్లోగా అన్ని విధాలుగా మంజూరు ప్రక్రియ పూర్తికావాలి. ఈ వ్యవధిలోగా వాపసు మంజూరు కాకపోతే సీజీఎస్టీ ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 56 నిర్దేశిస్తున్న ప్రకారం వడ్డీ 6 శాతానికి మించకుండా లెక్కగట్టి చెల్లించాల్సి ఉంటుంది.

అయితే కొన్ని వర్గాల నమోదిత వ్యక్తులు చేసే సున్నా రేటింగ్ సరఫరాలపై సీజీఎస్టీ ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54, ఉప సెక్షన్ (6) ప్రకారం వాపసుకోరే పన్నులో 90 శాతాన్ని తాత్కాలిక వాపసు కింద చెల్లించవచ్చు. అభ్యర్థన అందినట్లు నిర్ధారించిన తేదీ నుంచి వారంలోగా ఈ తాత్కాలిక మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

**Q 10. Is there any time limit for sanctioning of refund?**

***Ans**. Yes, refund has to be sanctioned within 60 days from the date of receipt of application complete in all respects. If refund is not sanctioned within the said period of 60 days, interest at the rate notified not exceeding 6% will have to be paid in accordance with section 56 of the CGST/SGST Act.*

*However, in case where provisional refund to the extent of 90% of the amount claimed is refundable in respect of zero-rated supplies made by certain categories of registered persons in terms of sub-section (6) of section 54 of the CGST/SGST Act, the provisional refund has to be given within 7 days from the date of acknowledgement of the claim of refund.*

**ప్ర 11: పన్ను విభాగం వాపసును నిలిపివేయవచ్చా?**

**జ:** అవును.. సెక్షన్ 54 (3) ప్రకారం కింద పేర్కొన్న కొన్ని సందర్భాల్లో పోగుపడిన ఐటీసీ జమ వాపసును  నిలిపివేయవచ్చు.

i. రిటర్ను దాఖలు చేయని వ్యక్తి సదరు చెల్లుబాటయ్యే రిటర్ను సమర్పించేదాకా;

ii. నమోదిత పన్ను విధించదగిన వ్యక్తి ఏదైనా పన్ను, వడ్డీ, జరిమానా చెల్లించాల్సి ఉండి, దానిపై పునర్విచారణ స్థానం/ధర్మాసనం/న్యాయస్థానం ఎలాంటి నిలుపుదల ఉత్తర్వు ఇవ్వని పక్షంలో సదరు చెల్లింపులు చేసేదాకా;

అలాగే సదరు చెల్లించని పన్నులు, వడ్డీ, జరిమానా, ఆలస్యరుసుము వంటివాటిని సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54(10)(డి) ప్రకారం వాపసు చేయాల్సిన మొత్తం నుంచి కూడా సముచిత అధికారి రాబట్టుకోవచ్చు.

iii. వాపసు ఉత్తర్వుపై ఏదైనా పునర్విచారణ సాగుతున్నపుడు, తప్పిదం లేదా మోసానికి పాల్పడినందువల్ల సదరు వాపసు మంజూరుపై పునర్విచారణ రాబడిమీద ప్రతికూల ప్రభావం చూపుతుందని కమిషనర్ అభిప్రాయపడితే సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54(11) కింద వాపసును నిలిపివేయవచ్చు.

**Q 11. Can refund be withheld by the department?**

***Ans.*** *Yes, the proper officer can withhold refund of accumulated ITC under Section 54(3) in the following circumstances:*

*i. If the person has failed to furnish any return till he files such return;*

*ii. If the registered taxable person is required to pay any tax, interest or penalty which has not been stayed by the appellate authority/Tribunal/ court, till he pays such tax interest or penalty;*

*The proper officer can also deduct unpaid taxes, interest, penalty, late fee, if any, from the refundable amount – Section 54(10) (d) of the CGST/SGST Act*

*The Commissioner can withhold any refund, if, the order of refund is under appeal and he is of the opinion that grant of such refund will adversely affect revenue in the said appeal on account of malfeasance or fraud committed - Sec.54 (11) of the CGST/SGST Act.*

**ప్ర 12: పన్ను సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54(11) కింద వాపసును నిలిపివేసినప్పుడు పన్ను విధించదగిన వ్యక్తికి వడ్డీ చెల్లిస్తారా?**

**జవాబు:** పునర్విచారణలో వెలువడే నిర్ణయ ఫలితంగా లేదా తదుపరి చర్యల కారణంగా పన్ను వధించదగిన వ్యక్తి వాపసుకు అర్హత పొందినట్లయితే (సీజీఎస్టీ

ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54 (12)) నిర్దేశిత 6 శాతానికి మించకుండా వడ్డీ పొందడానికి అర్హుడవుతాడు.

**Q 12. Where the refund is withheld under Section 54(11) *of the CGST/SGST Act*, will the taxable person be given interest?**

***Ans.*** *If as a result of appeal or further proceeding the taxable person becomes entitled to refund, then he shall also be entitled to interest at the rate notified not exceeding 6% [section 54(12) of the CGST/SGST Act].*

**ప్ర 13: పన్ను వాపసుకు కనీస ప్రవేశ పరిమితి ఏదైనా ఉందా?**

**జ:** పన్ను వాపసు మొత్తం రూ.1000కి లోబడి ఉన్నట్లయితే (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54(14) ప్రకారం) మంజూరు చేయబడదు.

**Q 13. Is there any minimum threshold for refund?**

***Ans****. No refund shall be granted if the amount is less than Rs.1000/-. [Sec.54 (14) of the CGST/SGST Act]*

**ప్ర 14: ప్రస్తుత చట్టాల ప్రకారం మంజూరు చేయాల్సిన వాపసులను ఎలా చెల్లిస్తారు?**

**జ:** ప్రస్తుత చట్టాల ప్రకారం మంజూరు చేయాల్సిన వాపసులను ఆ నిబంధనలకు అనుగుణంగానే నగదు రూపంలో చెల్లిస్తారు... కాబట్టి వాటిని ఐటీసీ కింద వాడుకునే అవకాశం ఉండదు.

**Q 14. How will the refunds arising out of existing law be paid?**

***Ans.*** *The refund arising out of existing law will be paid as per the provisions of the existing law and will be made in cash and will not be available as ITC.*

**ప్ర 15: పత్రాల తనిఖీకి ముందే వాపసు మంజూరు చేసే వీలుందా?**

**జ:** సున్నా రేటింగ్ వస్తువులు, సేవలు లేదా రెండింటి సరఫరాకు సంబంధించి పత్రాలను తనిఖీ చేయకముందే నమోదిత వ్యక్తికి (నమోదు కానివారి విషయంలో ప్రకటిత నియమాల ప్రకారం) వాపసు మొత్తంలో 90 శాతాన్ని సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ

చట్టంలోని సెక్షన్ 54 ఉప సెక్షన్ 6 నిర్దేశిస్తున్న షరతులు, పరిమితులకు లోబడి తాత్కాలిక ప్రాతిపదికన మంజూరు చేయాల్సి ఉంటుంది.

**Q 15. Whether refund can be made before verification of documents?**

***Ans.*** *In case of any claim of refund to a registered person on account of zero rated supplies of goods or services or both (other than registered persons as may be notified), 90% refund may be granted on provisional basis before verification subject to such conditions and restrictions as prescribed in Refund rules in accordance with sub-section 6 of section 54 of the CGST/SGST Act.*

**ప్రశ్న 16. ఎగుమతుల కింద రిఫండ్‌లు ఇవ్వాల్సి వస్తే, రిఫండ్ మంజూరుకు బీఆర్‌సీ తప్పనిసరి అవుతుందా.?**

**జవాబు:** వస్తువుల ఎగుమతుల విషయంలో రిఫండు కోరడానికి, బీఆర్ సీ అవసరమని రింఫండు నిబంధనలు చెప్పడం లేదు. అయితే, సేవల ఎగుమతి విషయంలో మాత్రం

బీఆర్ సీ వివరాలు అవసరం అవుతాయి. రిఫండు దరఖాస్తుతోపాటే బీఆర్ సీ వివరాలను కూడా అందజేయాలి.

**Q 16. In case of refund under exports, whether BRC is necessary for granting refund?**

***Ans.*** *In case of refund on account of export of goods, the refund rules do not prescribe BRC as a necessary document for filing of refund claim. However, for export of services details of BRC is required to be submitted along with the application for refund.*

**ప్రశ్న 17. ఎగుమతులు లేదా ప్రత్యేక ఆర్థిక మండళ్ల (ఎస్ఈజెడ్)లకు చేసే సరఫరాల విషయంలో అక్రమార్జన సూత్రాన్ని వర్తింపజేస్తారా?**

**జవాబు:** సున్నా రేటున్న సరఫరా (ఎస్ఈజెడ్ లకు చేసే ఎగుమతులు, సరఫరాలు)లకు అక్రమార్జన సూత్రం వర్తించదు.

**Q 17. Will the principle of unjust enrichment apply to exports and supplies to SEZ Units?**

***Ans.*** *The principle of unjust enrichment would not be applicable to zero-rated supplies [i.e. exports and supplies to SEZ units]*

**ప్ర 18: అక్రమార్జన సూత్రం తనకు వర్తించదని దరఖాస్తుదారు ఎలా నిరూపిస్తాడు?**

**జ:** వాపసు అభ్యర్థన మొత్తం రూ.2 లక్షలకన్నా తక్కువగా ఉన్నపుడు తనవద్దగల పత్రసహిత, ఇతరత్రా ఆధారాల ప్రాతిపదికన సదరు పన్ను విధింపును మరెవరికీ బదలాయించలేదని, వాపసుకు అర్హుడినేనని దరఖాస్తుదారు స్వీయ ధ్రువీకరణను సమర్పించవచ్చు. అయితే, వాపసు అభ్యర్థన మొత్తం రూ.2 లక్షలకన్నా ఎక్కువైనప్పుడు సదరు పన్ను విధింపును మరెవరికీ బదలాయించలేదని చార్టర్డ్ లేదా కాస్ట్ అకౌంటెంట్ ద్వారా ధ్రువీకరణ సమర్పించాల్సి ఉంటుంది.

**Q 18. How will the applicant prove that the principle of unjust enrichment does not apply in his case?**

***Ans.*** *Where the claim of refund is less than Rs.2 Lakh, a self-declaration by the applicant based on the documentary or other evidences available with him, certifying that the incidence of tax has not been passed on to any other person would make him eligible to get refund. However, if the claim of refund is more than Rs.2 Lakh, the applicant is required to submit a certificate from a Chartered Accountant or a Cost Accountant to the effect that the incidence of tax has not been passed on to any other person.*

**ప్ర 19: ప్రస్తుత VAT/CSTల కింద ఎగుమతి వర్తకులు ఒక ప్రకటన సమర్పించి పన్ను చెల్లించకుండా కొనుగోళ్లు చేసే వీలుంది... ఈ పద్ధతి జీఎస్టీలోనూ కొనసాగుతుందా?**

**జ:** జీఎస్టీ చట్టంలో అటువంటి వెసులుబాటు ఏదీ లేదు. వారు పన్ను చెల్లింపుతోనే కొనుగోళ్లు చేయాలి. ఆ తర్వాత వాపసు కోసం లేదా వినియోగించుకోని ఐటీసీ కోసం సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54(1)/54(3) ప్రకారం అభ్యర్థన దాఖలు చేయాల్సి ఉంటుంది.

**Q 19. Today under VAT/CST merchant exporters can purchase goods without payment of tax on furnishing of a declaration form. Will this system be there in GST?**

***Ans.*** *There is no such provision in the GST law. They will have to procure goods upon payment of tax and claim refund of the tax paid or the unutilized input tax credit in accordance with section 54(1)/54(3) of the CGST/SGST Act.*

**ప్ర 20: ప్రస్తుత కేంద్ర చట్టం ప్రకారం ఎగుమతిదారులు సుంకం చెల్లించి కొనుగోళ్లు చేసి, దానిపై ఐటీసీని వినియోగించుకున్న తర్వాత సుంకం చెల్లించి ఎగుమతులు చేసేందుకు, అటుపైన ఎగుమతి సుంకాన్ని వాపసు పొందటానికి అనుమతి ఉంది... జీఎస్టీలోనూ ఈ పద్ధతి కొనసాగుతుందా?**

**జ:** కొనసాగుతుంది. ఐజీఎస్టీ చట్టం సెక్షన్ 16 ప్రకారం... ఓ పన్ను విధించదగిన వ్యక్తి బాండు లేదా బాధ్యత అంగీకార పత్రం సమర్పించి ఐజీఎస్టీ చెల్లించకుండానే వస్తువులు/సేవలు ఎగుమతి చేసి ఐటీసీ వాపసుకు అభ్యర్థించవచ్చు. లేదా ఐజీఎస్టీ చెల్లింపుతో వస్తువులు/సేవలు ఎగుమతి చేసి, సదరు ఐజీఎస్టీ వాపసు కోసం అభ్యర్థించవచ్చు.

**Q 20. Presently under Central law, exporters are allowed to obtain duty paid inputs, avail ITC on it and export goods upon payment of duty (after utilizing the ITC) and thereafter claim refund of the duty paid on exports. Will this system continue in GST?**

***Ans.*** *Yes. In terms of Section 16 of the IGST Act, a registered taxable person shall have the option either to export goods/services without payment of IGST under bond or letter of undertaking and claim refund of ITC or he can export goods/services on payment of IGST and claim refund of IGST paid.*

**ప్ర 21: వాపసు అభ్యర్థన అందినట్లు రసీదు ఇచ్చేందుకు ఎంత వ్యవధి ఉంటుంది?**

**జ:** సంబంధిత పన్ను కాలంలో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 49 ఉప సెక్షన్ (6)కు అనుగుణంగా రిటర్ను సమర్పించిన నేపథ్యంలో ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంద్వారా వాపసు అభ్యర్థన దాఖలైన పక్షంలో రిటర్న్ దాఖలుకాగానే రసీదు

వెళ్లిపోతుంది. ఇతరత్రా అన్ని సందర్భాల్లో సంపూర్ణ వివరాలతో సమర్పించిన దరఖాస్తు అందుకున్న తర్వాత 15 రోజుల్లోగా దరఖాస్తుదారుకు రసీదు జారీ అవుతుంది.

**Q 21. What is the time period within which an acknowledgement of a refund claim has to be given?**

***Ans****. Where an application relates to a claim for refund from the electronic cash ledger as per sub-section (6) of section 49 of the CGST/SGST Act made through the return furnished for the relevant tax period the acknowledgement will be communicated as soon as the return is furnished and in all other cases of claim of refund the acknowledgement will be communicated to the applicant within 15 days from the date of receipt of application complete in all respect.*

**ప్ర 22: తాత్కాలిక వాపసు మంజూరుకు ఎంత వ్యవధి ఉంటుంది?**

**జ:** సున్నా రేటింగ్ సరఫరాలకు సంబంధించి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 54 ఉప సెక్షన్ (6)కు అనుగుణంగా సంపూర్ణ స్థాయిలో దరఖాస్తు అందిన తేదీనుంచి 7 రోజుల్లోగా వాపసు మొత్తంలో 90 శాతాన్ని తాత్కాలిక చెల్లింపు కింద ఇవ్వాల్సి ఉంటుంది.

**Q 22. What is the time period within which provisional refund has to be given?**

***Ans.*** *Provisional refund to the extent of 90% of the amount claimed on account of zero-rated supplies in terms of sub-section (6) of section 54 of the CGST/SGST Act has to be given within 7 days from the date of acknowledgement of complete application for refund claim.*

**ప్ర 23: పన్ను వాపసు అభ్యర్థన దాఖలుకు ఏదైనా నిర్దిష్ట విధానం ఉందా?**

**జ:** పన్ను వాపసుకు దాఖలు చేసే ప్రతి అభ్యర్థననూ GST RFD-1 ఫారం ద్వారా మాత్రమే సమర్పించాలి. అయితే, ఎలక్ట్రానిక్ నగదు పుస్తకంలోని నిల్వ వాపసు కోసం సంబంధిత పన్ను కాలంలో GSTR 3, GSTR 4 లేదా GSTR 7 ఫారాల్లో దాఖలు చేసే

నెల/త్రైమాసికవారీ రిటర్న్ల ద్వారా కూడా అభ్యర్థన సమర్పించవచ్చు.

**Q 23. Is there any specified format for filing refund claim?**

***Ans***. *Every claim of refund has to be filed in Form GST RFD 1. However, claim of refund of balance in electronic cash ledger can be claimed through furnishing of monthly/quarterly returns in Form GSTR 3, GSTR 4 or GSTR 7, as the case may be, of the relevant period.*

**ప్ర 24: పన్ను వాపసు మంజూరుకు ఏదైనా నిర్దిష్ట విధానం ఉందా?**

**జ:** పన్ను వాపసు అభ్యర్థన అన్నివిధాలా సవ్యంగా ఉన్నట్లయితే సముచిత అధికారి GST RFD-06 ఫారంద్వారా వాపసు మంజూరు ఆదేశాలిస్తారు. తదనుగుణంగా GST RFD-05 ఫారంద్వారా చెల్లింపు సూచన జారీ అవుతుంది. ఆ తర్వాత వాపసు మొత్తం దరఖాస్తుదారు బ్యాంకు ఖాతాకు ఎలక్ట్రానిక్ విధానంలో జమ అవుతుంది.

**Q 24. Is there any specified format for sanction of refund claim?**

***Ans***. *The claim of refund will be sanctioned by the proper officer in Form GST RFD-06 if the claim is found to be in order and payment advice will be issued in Form GST RFD-05. The refund amount will then be electronically credited to the applicants given bank account.*

**ప్ర 25: పన్ను వాపసు అభ్యర్థనలో లోటుపాట్లుంటే ఏమవుతుంది?**

**జ:** పన్ను వాపసు అభ్యర్థనలో ఏవైనా లోటుపాట్లుంటే 15 రోజుల్లోగా ఎత్తిచూపాలి. ఆ మేరకు సముచిత అధికారి GST RFD-03 ఫారంలో ఉమ్మడి పోర్టల్ ద్వారా ఎలక్ట్రానిక్ సమాచార రూపేణా దరఖాస్తుదారుకు తెలియజేస్తూ లోటుపాట్లను సరిదిద్ది తిరిగి అభ్యర్థన సమర్పించాల్సిందిగా అందులోనే సూచిస్తారు.

**Q 25. What happens if there are deficiencies in the refund claim?**

***Ans.*** *Deficiencies, if any, in the refund claim has to be pointed out within 15 days. A form GST RFD-03 will be issued by the proper officer to the applicant pointing out the deficiencies through the common portal*

*electronically requiring him to file a refund application after rectification of such deficiencies.*

**ప్ర 26: ఏ కారణాలూ చూపకుండానే వాపసు అభ్యర్థనను తిరస్కరించవచ్చా?**

**జ:** తిరస్కరించరాదు... అభ్యర్థన ఆమోదయోగ్యంగా లేదని సముచిత అధికారి పూర్తిగా అభిప్రాయపడితే GST RFD-08 ఫారం ద్వారా దరఖాస్తుదారుకు నోటీసు జారీచేస్తూ దీనిపై GST RFD-09 ఫారంద్వారా 15 రోజుల్లోగా జవాబివ్వాలని కోరవచ్చు. ఆ మేరకు జవాబు అందిన తర్వాత అభ్యర్థనకు ఆమోదం లేదా తిరస్కృతిని తెలియజేస్తూ GST RFD-06 ఫారంద్వారా మాత్రమే ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుంది.

**Q 26. Can the refund claim be rejected without assigning any reasons?**

***Ans.*** *No. When the proper officer is satisfied that the*

*claim is not admissible he shall issue a notice in Form GST RFD-08 to the applicant requiring him to furnish a reply in GST RFD -09 within fifteen days and after consideration of the applicant's reply, he can accept or reject the refund claim and pass an order in Form GST RFD-06 only.*

**ప్రశ్న 27: పాత పన్నుల విధానంలో ఐటీసీ మిగిలిపోతే, దానిని రిఫండు చేయడానికి అవకాశం ఉంది. అయితే, దానిలో మినహాయింపులేమైనా ఉన్నాయా?**

**జవాబు:** అవును. నిర్మాణ సేవలకు సంబంధించి ఐటీసీ భారీగా మిగిలిపోయి ఉన్నా, వెనక్కి (రిఫండు) ఇవ్వడం అనుమతించరు. అలాగే, ఈ కింది వస్తువుల సరఫరా విషయంలో కూడా జమల్ని రిఫండు ఇవ్వడం సాధ్యం కాదు.

| సీ రి య ల్ నెం | టారిఫ్ వస్తువు, హెడింగ్, సబ్ హెడింగ్, చాప్టర్ | వస్తు వివరాలు |
|---|---|---|
| 1 | 5007 | సిల్కు వస్త్రాలు లేదా సిల్కు వేస్టు |
| 2 | 5111 నుంచి 5113 | వూలు వస్త్రాలు లేదా జంతువుల వెంట్రుకలు |
| 3 | 5208 నుంచి 5212 | కాటన్ వస్త్రాలు |
| 4 | 5309 నుండి 5311 | కూరగాయలతో తయారైన వస్త్ర నారలు, కాగితపు దారం |
| 5 | 5497, 5408 | మానవ తయారీ వస్త్ర పదార్థాలతో తయారైన వస్త్రాలు |
| 6 | 5512 నుండి 5516 | మానత తయారీ స్టేపుల్ ఫైబర్ వస్త్రాలు |
| 6 ఎ | 5608 | వస్త్ర పదార్థాలతో తయారైన వలలు, తాళ్లు, చేపల వలలు, ఇతర వలలు, |
| 6 బి | 5801 | కార్డురాయ్ వస్త్రాలు |
| 6 సి | 5806 | దగ్గర దగ్గరగా అల్లిన వస్త్రాలు, 5807 కిందకు రాని వస్త్రాలు, వెఫ్ట్ లేకుండా ర్యాప్ ఉన్న నారో ఫాబ్రిక్స్ (జిగురుతో కలిపినవి- బోల్డుక్స్) |
| 7 | 60 | చేతితో అల్లిన వస్త్రాలు (లేసులు) అన్ని |

| | | రకాలు |
|---|---|---|
| 8 | 8601 | బయట నుంచి విద్యుత్తుతో నడిచే రైళ్లు, బ్యాటరీతో నడిచే రైళ్లు |
| 9 | 8602 | ఇతర రకాల రైళ్లు, రైళ్ల టెండర్లు (డీజిల్-ఎలక్ట్రిక్ రైళ్లు, ఆవిరితో నడిచే రైళ్లు, టెండర్లు... వగైరా |
| 10 | 8603 | ఇంజన్లు లేకుండా నడిచే రైళ్లు, లేదా ట్రామ్ వే కోచులు, వ్యాన్లు, ట్రక్కులు, 8604 కిందికి రానివి. |
| 11 | 8604 | రైల్వే లేదా ట్రామ్ వే నిర్వహణ, సర్వీసు వాహనాలు ఇంజన్లు ఉన్నా, లేకుండానూ. (ఉదాహరణకు వర్క్ షాపులు, క్రేన్లు, బాల్లాస్ట్ టాంపర్లు, ట్రాక్ లైనర్లు, టెస్టింగ్ కోచులు, ట్రాక్ తనిఖీ వాహనాలు). |
| 12 | 8605 | ఇంజిన్ తో నడిచే రైల్వే లేదా ట్రామ్ వే ప్రయాణికుల కోచులు, లగేజ వ్యాన్లు, పోస్ట్ ఆఫీసు కోచులు, ఇంజన్లతో నడిచే ఇతర ప్రత్యేక అవసరాల కోసం వినియోగించే కోచులు, (8604 కిందికి రానివి). |
| 13 | 8606 | ఇంజినుతో నడిచే రైల్వే లేదా ట్రామ్ వే రవాణా వ్యాన్లు, వాగన్లు |
| 14 | 8607 | రైల్వే లేదా ట్రామ్ వే రైళ్ల విడిభాగాలు, లేదా బోగీలు, బైసెల్ బోగీలు, యాక్సిల్, చక్రాలు... వాటి విడి భాగాలు (రోలింగ్ స్టాక్) |

| | | |
|---|---|---|
| 15 | 8608 | రైల్వే లేదా ట్రామ్ వే ట్రాక్ ఫిక్సర్లు, ఫిట్టింగ్స్, మెకానికల్, (ఎలక్ట్రో మెకానికల్ సహా), సిగ్నలింగ్, భద్రత, రైల్వే ట్రాఫిక్ నియంత్రణ పరికరాలు, ట్రామ్ దారులు, రోడ్లు, అంతర్గత జల రవాణా, పార్కింగ్ సౌకర్యాలు, ఓడ రేవు స్థాపనలు, విమానాశ్రయాలు, |

**Q 27. Refund of accumulated ITC is allowed when such accumulation is on account of inverted tax structure. Are there any exceptions?**

***Ans.*** *Yes. Refund of accumulated ITC will not be admissible for construction services. Refund will also not be admissible where credit accumulation due to inverted tax structure is in respect of the following goods:*

| *Sr. No.* | *Tariff item, heading, sub heading or Chapter* | *Description of Goods* |
|---|---|---|
| *1* | *5007* | *Woven fabrics of silk or of silk waste* |
| *2* | *5111 to 5113* | *Woven fabrics of wool or of animal hair* |
| *3* | *5208 to 5212* | *Woven fabrics of cotton* |
| *4* | *5309 to 5311* | *Woven fabrics of other vegetable textile fibres, paper yarn* |
| *5* | *5407, 5408* | *Woven fabrics of manmade textile materials* |
| *6* | *5512 to 5516* | *Woven fabrics of manmade staple* |

| | | |
|---|---|---|
| | | *fibres* |
| *6A* | *5608* | *Knotted netting of twine, cordage or rope; made up fishing nets and other made up nets, of textile materials* |
| *6B* | *5801* | *Corduroy fabrics* |
| *6C* | *5806* | *Narrow woven fabrics, other than goods of heading 5807; narrow fabrics consisting of warp without weft assembled by means of an adhesive (bolducs)"* |

| | | |
|---|---|---|
| *7* | *60* | *Knitted or crocheted fabrics [All goods]* |
| *8* | *8601* | *Rail locomotives powered from an external source of electricity or by electric accumulators* |
| *9* | *8602* | *Other rail locomotives; locomotive tenders; such as Diesel-electric locomotives, Steam locomotives and tenders thereof* |

| | | |
|---|---|---|
| *10* | *8603* | *Self-propelled railway or tramway coaches, vans and trucks, other than those of heading 8604* |
| *11* | *8604* | *Railway or tramway maintenance or service vehicles, whether or not self propelled (for example, workshops, cranes, ballast tampers, trackliners, testing coaches and track inspection vehicles)* |
| *12* | *8605* | *Railway or tramway passenger coaches, not self-propelled; luggage vans, post office coaches and other special purpose railway or tramway coaches, not self-propelled (excluding those of heading 8604)* |
| *13* | *8606* | *Railway or tramway goods* |

| | | |
|---|---|---|
| | | *vans and wagons, not self-propelled* |
| *14* | *8607* | *Parts of railway or tramway locomotives or rolling-stock; such as Bogies, bissel-bogies, axles and wheels, and parts thereof* |
| *15* | *8608* | *Railway or tramway track fixtures and fittings; mechanical (including electro mechanical) signalling, safety or traffic control equipment for railways, tramways, roads, inland waterways, parking facilities, port installations or airfields; parts of the foregoing* |

**ప్రశ్న 28: పైన పేర్కొన్న నియంత్రణ సున్నా రేటున్న సరఫరాలకు కూడా వర్తిస్తుందా?**

**జవాబు:** లేదు. ఉత్తర్వులు నెం.18 /18 /2017-జీఎస్టీ తేదీ: 16.11.2017 పూర్వపు పన్నుల వ్యవస్థలో భారీగా మిగిలిన ఉత్పాదక పన్ను జమ రిఫండుకు సంబంధించిన నియంత్రణ సున్నా రేటున్న సరఫరాలకు వర్తించదు. ఎందుకంటే దీనికి సంబంధించిన

నోటిఫికేషన్ నెం.05/2017 –సెంట్రల్ ట్యాక్స్(రేటు)- తేదీ: 28.06.2017న జారీ అయింది. సీజీఎస్టీ చట్టం 2017 సెక్షన్ 54, సబ్ సెక్షన్ (3) రెండో నిబంధన ప్రకారం... ఉపయోగించుకోకుండా మిగిలిపోయిన ఉత్పాదక పన్ను జమను రిఫండు తీసుకోవడాన్ని నియంత్రిస్తున్నది.

**Q 28. Whether the above restriction will also be applicable for zero rated supplies?**

***Ans.*** *No. It has been clarified vide Circular No. 18/18/2017-GST dated 16.11.2017 that the restriction on refund of unutilized input tax credit in inverted tax structure is not applicable in zero rated supplies because the relevant Notification No. 05/2017-Central Tax (Rate) dated 28.06.2017 restricting refund of unutilized input tax credit has been issued under clause (ii) of the proviso to sub-section (3) of Section 54 of the CGST Act, 2017.*

**ప్రశ్న 29: ఐజీఎస్టీ చెల్లింపుల తర్వాత, వస్తువుల ఎగుమతుల విషయంలో ఎగుమతిదారుడు రిఫండు కోసం విడిగా కోరాల్సి ఉంటుందా?**

**జవాబు:** అవసరం లేదు. వస్తువులు విదేశాలకు ఎగుమతి అయినట్లు చూపే రసీదు సరిపోతుంది. దానినే సమీకృత పన్ను రిఫండు దరఖాస్తుగా భావిస్తారు. అయితే, ఈ కింది పరిస్థితుల్లోనే ఇలా జరగడానికి ఆస్కారం ఉంటుంది.

(ఎ) విదేశాలకు ఎగుమతి చేస్తున్న సరకునకు సంబంధించిన బాధ్యుడు... ఎగుమతి నెంబరుతో కూడిన నివేదిక, ఎగుమతి బిల్లల తేదీలను ఎగుమతి నివేదికతో పొందుపరిచి ఉండాలి.

(బి) జీఎస్టీఆర్ -3, లేదా జీఎస్టీఆర్ -3బీ, దీంతోపాటు జీఎస్టీఆర్-1 లేదా టేబుల్ 6ఏ ఫారాల ద్వారా చెల్లుబాటయిన రిటర్నులను దాఖలు చేసి ఉండాలి.

**Q 29. In respect of export of goods on payment of IGST, will the exporter need to file a separate refund claim?**

***Ans.*** *No. The shipping bill filed by an exporter shall be deemed to be an application for refund of integrated tax paid on the goods exported out of India and such application shall be deemed to have been filed only when:-*

*(a) the person in charge of the conveyance carrying the export goods duly files an export manifest or an export report covering the number and the date of shipping bills or bills of export; and*

*(b) the applicant has furnished a valid return in FORM GSTR-3 or FORM GSTR-3B and GSTR-1 or Table 6A of the said GSTR-1.*

**ప్రశ్న 30: సున్నా రేటున్న సరఫరాలకు సంబంధించి బాండు రాయాల్సిన అవసరం ఉన్నదా?**

**జవాబు:** లేదు. లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (LUT) కింద ఎగుమతి చేసుకునే సౌకర్యం సున్నా రేటున్న సరఫరాలకు కూడా వర్తింపజేశారు. (రూ.2.5 కోట్ల పన్ను స్థాయిలో ఏదైనా నేరం చేసినపుడు మినహా). నోటిఫికేషన్ నెం. 37/2017- సెంట్రల్ ట్యాక్స్- తేదీ: 4.10.2017. ఉత్తర్వులు నెం.8/8/2017-జీఎస్టీ తేదీ: 4.10.2017 లను మీరు చూడవచ్చు.

**Q 30. Is it necessary to execute a bond for effecting zero rated supplies?**

***Ans.*** *No. The facility to export under Letter of Undertaking (LUT) has been extended to all zero rated suppliers (barring a few exceptions such as those who have been prosecuted for an offence involving tax of Rs. 2.5 crore) vide Notification No. 37/2017 – Central Tax dated 4.10.2017. Circular No. 8/8/2017-GST dated 4.10.2017 may also be referred to.*

**ప్రశ్న 31: జీఎస్టీ కింద కంప్యూటరేతర విధానంలో రిఫండును కోరడానికి అవకాశం ఉందా?**

**జవాబు:** ఉంది. కంప్యూటరేతర విధానంలో రింఫండులను ఎలా కోరాలో స్పష్టం చేస్తూ ఉత్తర్వులు నెం. 17/17/2017న జారీ అయ్యాయి. సాధారణ పోర్టల్ లో రిఫండు

మాడ్యూలు లేనందున, జీఎస్టీ మండలి సిఫారసు మేరకు సున్నా రేటున్న సరఫరాలకు సంబంధించిన రిఫండు క్లెయిముల దరఖాస్తులు, పత్రాలు, ఫారాలను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ కంప్యూటరేతర విధానంలో పరిష్కరించాలని అధీకృతంగా నిర్ణయించారు.

**Q 31. Is there any provision for filing manual refund claims under GST?**

***Ans.*** *Yes. Circular No.17/17/2017-GST dated 15.11.2017 has been issued clarifying the procedure for filing of manual refund claims. The circular mandates that due to the non-availability of the refund module on the common portal, it has been decided by the competent authority, on the recommendations of the Council, that the applications/documents/forms pertaining to refund claims on account of zero-rated supplies shall be filed and processed manually till further orders.*

******

# అభ్యర్థనలు- వసూళ్లు

## 15.అభ్యర్థనలు- వసూళ్లు

## (Demands and Recovery)

**ప్రశ్న 1: తక్కువగా చెల్లించిన లేదా అసలు చెల్లించని పన్నును లేదా పొరపాటున వాపసు చేసిన లేదా తప్పుదోవన వాడుకున్న/వినియోగించుకున్న ఉత్పాదక పన్ను జమ (ఐటీసీ) మొత్తాలను రాబట్టేందుకు వర్తించే సెక్షన్లు ఏవి?**

**జవాబు:** మోసం/గోప్యత/తప్పుడు నివేదిక తదితరాలకు పాల్పడలేదని తేలిన సందర్భాలలో సెక్షన్ 73, మోసం/గోప్యత/తప్పుడు నివేదిక తదితరాల సంబంధిత నిబంధనలు వర్తింపజేస్తే సెక్షన్ 74 పర్యవేక్షిస్తాయి.

**Q 1. Which are the applicable sections for the purpose of recovery of tax short paid or not paid or amount erroneously refunded or input tax credit wrongly availed or utilized?**

***Ans.*** *Section 73 deals with the cases where there is no invocation of fraud/suppression/mis-statement etc. Section 74 deals with cases where the provisions related to fraud/suppression/mis-statement etc. are invoked.*

**ప్ర 2: సెక్షన్ 73కింద సంజాయిషీ నోటీసు జారీకి ముందే పన్ను విధించదగిన వ్యక్తి వడ్డీసహా పన్ను చెల్లించేస్తే ఏమవుతుంది?**

**జ:** అటువంటి సందర్భాలలో సముచిత అధికారి సంజాయిషీ నోటీసు జారీ చేయడానికి వీల్లేదు {సెక్షన్ 73(6)}.

**Q 2. What if person chargeable with tax, pays the amount along with interest before issue of show cause notice under section 73?**

***Ans.*** *In such cases notice shall not be issued by the proper officer. {sec.73 (6)}*

**ప్ర 3: సెక్షన్ 73కింద జారీచేసిన సంజాయిషీ నోటీసు అందుకున్న వ్యక్తి వడ్డీసహా పన్ను చెల్లించేస్తే విచారణ అవసరమా?**

**జ:** నోటీసు జారీ అయిన తర్వాత దాన్ని అందుకున్న వ్యక్తి 30 రోజుల్లోగా పన్ను, వడ్డీ కలిపి చెల్లించేస్తే నోటీసు తదుపరి చేపట్టే చర్యలన్నీ ముగిసినట్లే పరిగణించబడుతుంది {సెక్షన్ 73(8)}.

**Q 3. If show cause notice is issued under Section 73 and thereafter the noticee makes payment along with applicable interest, is there any need to adjudicate the case?**

***Ans***. *If the person pays the tax along with interest within 30 days of issue of notice, no penalty shall be payable and all proceedings in respect of such notice shall be deemed to be concluded. {sec.73 (8)}*

**ప్ర 4: సంజాయిషీ నోటీసు జారీ చేయదగిన తేదీ ఏది?**

**జవాబు:**

**(i)** సెక్షన్ 73 విషయంలో (మోసం/వాస్తవాల గోప్యత/ఉద్దేశపూర్వక తప్పుడు నివేదిక సందర్భాలు మినహా) పన్ను చెల్లింపు అభ్యర్థన (డిమాండ్) సంబంధిత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రిటర్న్ సమర్పించాల్సిన గడువు తేదీనుంచి లెక్కించి నోటీసు జారీ తేదీని నిర్ణయించాలి. సంజాయిషీ నోటీసుపై వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సిన తేదీనుంచి మూడేళ్లలోగా న్యాయనిర్ణయ ప్రక్రియ పూర్తికావాలి. అలాగే న్యాయ నిర్ణయానికి విధించిన కాల పరిమితికి కనీసం మూడు నెలల ముందు నోటీసు జారీ చేయాలి **{సెక్షన్ 73(2 & 10)}.**

**(ii)** సెక్షన్ 74 విషయంలో (మోసం/వాస్తవాల గోప్యత/ఉద్దేశపూర్వక తప్పుడు నివేదిక సందర్భాలుంటే) పన్ను చెల్లింపు అభ్యర్థన సంబంధిత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రిటర్న్ సమర్పించాల్సిన గడువు తేదీనుంచి లెక్కించి

నోటీసు జారీ తేదీని నిర్ణయించాలి.

సంజాయిషీ నోటీసుపై వార్షిక రిటర్న్ దాఖలు చేయాల్సిన తేదీనుంచి ఐదేళ్లలోగా న్యాయనిర్ణయ ప్రక్రియ పూర్తికావాలి. అలాగే న్యాయ నిర్ణయానికి విధించిన కాల పరిమితికి కనీసం ఆరు నెలల ముందు నోటీసు జారీ చేయాలి. **{సెక్షన్ 74(2& 10)}.**

**Q 4. What is the relevant date for issue of Show Cause Notice?**

***Ans.***

*(i) In case of section 73(cases other than fraud/ suppression of facts/willful misstatement), the relevant date shall be counted from the due date for filing of annual return for the financial year to which demand relates to. The SCN has to be adjudicated within at period of three years from the due date of filing of annual return. The SCN is required to be issued at least three months prior to the time limit set for adjudication. {sec.73(2&10)}*

*(ii) In case of section 74(cases involving fraud/ suppression of facts/willful misstatement), the relevant date shall be counted from the due date for filing of annual return for the financial year to which demand relates to. The SCN has to be adjudicated within at period of five years from the due date of filing of annual return. The SCN is required to be issued at least six months prior to the time limit set for adjudication. {sec.74(2&10)}*

**ప్ర 5: కేసులపై న్యాయ నిర్ణయానికి కాలపరిమితి ఏదైనా ఉందా?**

**జవాబు:**

**(i)** సెక్షన్ 73 విషయంలో (మోసం/వాస్తవాల గోప్యత/ఉద్దేశపూర్వక తప్పుడు నివేదిక సందర్భాలు మినహా) న్యాయ నిర్ణయ కాలపరిమితి మూడేళ్లు. పన్ను చెల్లింపు అభ్యర్థన సంబంధిత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రిటర్న్ సమర్పించాల్సిన గడువు తేదీ నుంచి లేదా తప్పుదోవన వాపసు/ఐటీసీ వినియోగించుకున్న తేదీనుంచి లెక్కించి న్యాయ నిర్ణయ తేదీని నిర్ధారించాలి **{సెక్షన్ 73**

(10)}.

**(ii)** సెక్షన్ 74 విషయంలో (మోసం/వాస్తవాల గోప్యత/ఉద్దేశపూర్వక తప్పుడు నివేదిక సందర్భాలుంటే) న్యాయ నిర్ణయ కాలపరిమితి ఐదేళ్లు. పన్ను చెల్లింపు అభ్యర్థన సంబంధిత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రిటర్న్ సమర్పించాల్సిన గడువు తేదీ నుంచి లేదా తప్పుదోవన వాపసు/ఐటీసీ వినియోగించుకున్న తేదీనుంచి లెక్కించి న్యాయ నిర్ణయ తేదీని నిర్ధారించాలి **{సెక్షన్ 74 (10)}.**

**Q 5. Is there any time limit for adjudication the cases?**

***Ans:***

*(i) In case of section 73(cases other than fraud/ suppression of facts/willful misstatement), the time limit for adjudication of cases is 3 years from the due date for filing of annual return for the financial year to which demand relates to or the date of erroneous refund/ITC wrongly availed. {sec.73(10)}*

*(ii) In case of section 74(cases of fraud/suppression of facts/willful misstatement), the time limit for adjudication is 5 years from the due date for filing of annual return for the financial year to which demand relates to or the date of erroneous refund/ITC wrongly availed. {sec.74(10)}*

**ప్ర 6: మోసం/వాస్తవాల గోప్యత/ఉద్దేశపూర్వక తప్పుడు నివేదిక వంటి సందర్భాలలో పన్ను విధించదగిన వ్యక్తి నోటీసు జారీకి ముందే వడ్డీసహా పన్ను మొత్తం చెల్లించేస్తే అతడికి రక్షణ ఉంటుందా?**

**జ:** ఉంటుంది... పన్ను, వడ్డీలతోపాటు సముచిత అధికారి మదింపు చేసిన లేదా స్వీయ మదింపు ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 15 శాతాన్ని జరిమానాకింద చెల్లించే వెసులుబాటు పన్ను విధించదగిన వ్యక్తికి ఉంటుంది. ఆ విధంగా చెల్లించిన తర్వాత అతడికి నోటీసు జారీచేసేందుకు వీల్లేదు **{సెక్షన్ 74 (6)}.**

**Q 6. Is there any immunity to a person chargeable with tax in cases of fraud/suppression of facts/ willful misstatement, who pays the amount of demand along-with interest before issue of notice?**

***Ans.*** *Yes. Person chargeable with tax, shall have an option to pay the amount of tax along with interest and penalty equal to 15% percent of the tax involved, as ascertained either on his own or ascertained by the proper officer, and on such payment, no notice shall be issued with respect to the tax so paid. {sec. 74(6)}*

**ప్ర 7: సెక్షన్ 74 కింద నోటీసు జారీచేశాక దాన్ని అందుకున్న వ్యక్తి పన్ను చెల్లించేస్తే న్యాయ నిర్ణయం అవసరమా?**

**జ:** చట్టంలోని సెక్షన్ 74 ఉప సెక్షన్ (1) కింద జారీచేసిన నోటీసును అందుకున్న వ్యక్తి పన్ను, వడ్డీలతోపాటు తాను చెల్లించాల్సిన పన్నులో 25 శాతాన్ని జరిమానా కింద చెల్లిస్తే తదుపరి చర్యలు ముగిసినట్లే **{సెక్షన్ 74 (8)}.**

**Q 7. If notice is issued under Section 74 and thereafter the noticee makes payment, is there any need to adjudicate the case?**

***Ans.*** *Where the person to whom a notice has been issued under sub-section (1) of section 74, pays the tax along with interest with penalty equal to 25% of such tax within 30 days of issue of notice, all proceedings in respect of such notice shall be deemed to be concluded. {sec.74 (8)}*

**ప్ర 8: నోటీసుపై సెక్షన్ 74 కింద న్యాయ నిర్ణయం మేరకు పన్ను, జరిమానా నిర్ధారించి ఆదేశాలు జారీచేశాక జరిమానా మొత్తం తగ్గించి జమచేసే వీలుందా?**

**జ:** ఉంది... సదరు ఆదేశాలను అందుకున్న 30 రోజుల్లోగా అందులో నిర్ధారించిన మేరకు పన్ను, వడ్డీలతోపాటు చెల్లించాల్సిన పన్నులో 50 శాతానికి సమానమైన మొత్తాన్ని అతడు జరిమానాకింద చెల్లిస్తే తదుపరి చర్యలన్నీ ముగిసినట్లే **{సెక్షన్ 74 (11)}.**

**Q 8. In case a notice is adjudicated under Section 74 and order issued confirming tax demand and penalty, does the noticee have any option to pay reduced penalty?**

***Ans.*** *Yes. if any person pays the tax determined by the order along with interest and a penalty equivalent to 50% of such tax within thirty days of the communication of order, all proceedings in respect of the said tax shall be deemed to be concluded. {sec.74 (11)}*

**ప్ర 9: సెక్షన్ 73, 74ల కింద నోటీసులు జారీచేసినా సదరు సెక్షన్లు నిర్దేశించిన గడువులోగా న్యాయ నిర్ణయ ఆదేశాలు జారీకాని సందర్భాల్లో పర్యవసానాలేమిటి?**

**జ:** ఈ రెండు సెక్షన్ల కింద నిర్దేశించిన కాల పరిమితిలోగా న్యాయ నిర్ణయ ఆదేశాలు జారీకాని పక్షంలో **సెక్షన్ 75 (10)** ప్రకారం ఆ ప్రక్రియ ముగిసినట్లే.

**Q 9. What will happen in cases where notice is issued but order has not been passed under section 73 & 74 within time specified for adjudication under these sections?**

***Ans.*** *Section 75 (10) provides for deemed conclusion of the adjudication proceedings if the order is not issued within time limit prescribed under these sections.*

**ప్ర 10: ఒక వ్యక్తి తాను మరొక వ్యక్తినుంచి వసూలు చేసిన పన్నును ప్రభుత్వానికి జమచేయకపోతే ఏమవుతుంది?**

**జ:** ఈ చట్టంకింద ఇతరుల నుంచి వసూలు చేసిన పన్నును ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం తప్పనిసరి. ఆ విధంగా చెల్లించని పక్షంలో సదరు మొత్తాన్ని దానికి సమానమైన జరిమానాసహా రాబట్టేందుకు సముచిత అధికారి సంజాయిషీ నోటీసు జారీచేయవచ్చు **{సెక్షన్ 76 (1, 2)}.**

**Q 10. What happens if a person collects tax from another person but does not deposit the same with Government?**

***Ans****.* *It is mandatory to pay amount, collected from other person representing tax under this act, to the government. For any such amount not so paid, proper officer may issue SCN for recovery of such amount and penalty equivalent to such amount. {Sec.76 (1&2)}*

**ప్ర 11: వసూలు చేసిన పన్ను జమ చేయకుండా సెక్షన్ 76 (1)కు విరుద్ధంగా వ్యవహరిస్తే తీసుకునే సముచిత చర్యలేమిటి?**

**జ:** అలాంటి సందర్భాల్లో సంజాయిషీ నోటీసు జారీ చేయవచ్చు. ఒకవేళ జారీచేసి ఉంటే ఆ తేదీనుంచి ఏడాదిలోగా సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఆదేశాలు ఇవ్వవచ్చు **{సెక్షన్ 76 ( 2 నుంచి 6దాకా)}.**

**Q 11. In case the person does not deposit tax collected in contravention of Section 76(1), what is the proper course of action to be taken?**

***Ans**. SCN may be issued and if so, an order shall be passed following Principles of natural justice within one year of date of issue of such notice. {sec.76 (2 to 6)}*

**ప్ర 12: పన్ను వసూలుచేసి ప్రభుత్వానికి జమచేయని సందర్భాల్లో సెక్షన్ 76కింద నోటీసు జారీకి కాలపరిమితి ఎంత?**

**జ:** కాల పరిమితి ఏదీ లేదు... అటువంటి ఉదంతాలను కనుగొన్నపుడు కాల పరిమితితో నిమిత్తం లేకుండా నోటీసు జారీచేయవచ్చు.

**Q 12. What is the time limit to issue notice in cases under Section 76 i.e. taxes collected but not paid to Government?**

**Ans**. *There is no time limit. Notice can be issued on detection of such cases without any time limit.*

**ప్ర 13: పన్ను వసూళ్ల కోసం సముచిత అధికారి అనుసరించగల పద్ధతులేమిటి?**

**జ:** సముచిత అధికారి కింద పేర్కొన్న విధంగా పన్ను వసూళ్లు చేయవచ్చు:-

ఎ) అటువంటి వ్యక్తులకు సంబంధించి తమవద్దగల మొత్తాన్ని తగ్గించి వారు చెల్లించాల్సిన పన్నును అధికారులు రాబట్టుకోవచ్చు;

బి) అటువంటి వ్యక్తుల వస్తువులను స్వాధీనం చేసుకుని, విక్రయించడంద్వారా రాబట్టుకోవచ్చు;

సి) అటువంటి వ్యక్తులకు బకాయిపడిన, బకాయిపడబోయే ఇతర వ్యక్తులనుంచి లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జమ చేయడం కోసం వారి

తరఫున నగదు వ్యవహారాలు చూసే వారినుంచి రాబట్టవచ్చు;

డి) సొమ్ము చెల్లించేదాకా అటువంటి వ్యక్తులకు చెందిన స్థిర, చరాస్తులను జప్తు చేయవచ్చు. ఆ తర్వాత కూడా 30 రోజులదాకా చెల్లించకపోతే సదరు ఆస్తి/ఆస్తులను విక్రయించగా వచ్చిన సొమ్మునుంచి పన్ను బకాయిలతోపాటు విక్రయ ఖర్చులను రాబట్టుకోవచ్చు;

ఇ) సదరు వ్యక్తి నివసించే, వ్యాపారంచేసే ప్రాంతంలో అతడికేపైనా ఆస్తులుంటే సంబంధిత జిల్లా కలెక్టర్ ద్వారా భూమి శిస్తుగా పరిగణిస్తూ రాబట్టుకోవచ్చు;

ఎఫ్) అతడిపై జరిమానా విధించినట్లుగా పరిగణించి వసూలుచేసే విధంగా సముచిత మేజిస్ట్రేట్ కోర్టుకు అభ్యర్థన దాఖలు చేయవచ్చు;

జి) ఈ చట్టంకింద సమర్పించిన బాండు లేదా అధికారిక పత్రం లేదా తదనుగుణంగా రూపొందించిన నియమ నిబంధనల అమలు ద్వారా రాబట్టుకోవచ్చు;

హెచ్) సీజీఎస్టీ బకాయిలను ఎస్జీఎస్టీ బకాయిల కింద లేదా ఎస్జీఎస్టీ బకాయిలను సీజీఎస్టీ కింద రాబట్టవచ్చు **{సెక్షన్ 79 ( 1, 2, 3, 4)}.**

**Q 13. What are the modes of recovery of tax available to the proper officer?**

***Ans.*** *The proper officer may recover the dues in following manner:*

*a) Deduction of dues from the amount owned by the tax authorities payable to such person.*

*b) Recovery by way of detaining and selling any goods belonging to such person;*

*c) Recovery from other person, from whom money is due or may become due to such person or who holds or may subsequently hold money for or on account of such person, to pay to the credit of the Central or a State Government;*

*d) Distrain any movable or immovable property belonging to such person, until the amount payable is paid. If the dues not paid within 30days, the said property is to be sold and with the proceeds of such sale the amount payable and cost of sale shall be recovered.*

*e) Through the Collector of the district in which such person owns any property or resides or carries on his business, as if it was an arrear of land revenue.*

*(f) By way of an application to the appropriate Magistrate who in turn shall proceed to recover the amount as if it were a fine imposed by him.*

*(g) Through enforcing the bond /instrument executed under this Act or any rules or regulations made thereunder.*

*(h) CGST arrears can be recovered as an arrear of SGST and vice-versa.*

*{sec.79 (1,2,3,4)}*

**ప్ర 14: పన్ను బకాయిలను వాయిదాలలో చెల్లించవచ్చా?**

**జ:** పన్ను బకాయిపడిన వ్యక్తి నుంచి అటువంటి అభ్యర్థన అందినప్పుడు చెల్లింపునకు కమిషనర్/చీఫ్ కమిషనర్ గడువును పొడిగించవచ్చు. లేదంటే స్వీయ మదింపు రిటర్ను ప్రకారం బకాయిపడిన పన్ను బాధ్యత మినహా ఈ చట్టంకింద బాకీపడిన మొత్తాన్ని 24 నెలవారీ వాయిదాలకు మించకుండా, సెక్షన్ 50 కింద వడ్డీసహా వర్తించే షరతులు పరిమితులు పాటిస్తూ చెల్లించేందుకు అనుమతించవచ్చు. అయితే, ఈ వాయిదాలలో ఏదైనా ఒకదాన్ని గడువు తేదీనాటికి చెల్లించకపోతే సదరు వాయిదాసహా ఆ రోజువరకూ మిగిలిన ఉన్న మొత్తం బకాయిని ఒకేసారి చెల్లించాల్సి రావడమేగాక ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా పన్ను అధికారులు రాబట్టుకోవచ్చు **{సెక్షన్ 80}.**

**Q 14. Whether the payment of tax dues can be made in installments?**
***Ans**. On receipt of any such request, Commissioner/Chief Commissioner may extend the time for payment or allow payment of any amount due under the Act, other than the amount due as per the liability self-assessed in any return, by such person in monthly installments not exceeding twenty-*

*four, subject to payment of interest under section 50with such limitations and conditions as may be prescribed. However, where there is default in payment of any one installment on its due date, the whole outstanding balance payable on such date shall become payable and recovered without any further notice. {sec.80}*

**ప్ర 15: పునర్విచారణ/సమీక్ష సందర్భంగా అభ్యర్థనలో నిర్ధారించిన పన్ను మొత్తం పెరిగితే రాబట్టుకునే మార్గమేమిటి?**

**జ:** పెరిగిన బకాయిల మొత్తం చెల్లించాల్సిందిగా మాత్రమే తాజా అభ్యర్ధన జారీ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ/సమీక్షకు ముందు ఖరారైన మొత్తం రాబట్టుకునేందుకు ప్రారంభించిన చర్యలను ఏ దశలో ఆగాయో అక్కడి నుంచి కొనసాగించవచ్చు **{సెక్షన్ 84(ఎ)}.**

**Q 15. What is the course of recovery in cases where the tax demand confirmed is enhanced in appeal/ revision proceedings?**

***Ans****. The notice of demand is required to be served only in respect of the enhanced dues. In so far as the amount already confirmed prior to disposal of appeal/revision, the recovery proceedings may be continued from the stage at which such proceedings stood immediately before such disposal of appeal/revision. (Sec.84(a))*

**ప్ర 16: పన్ను బకాయిలున్న వ్యక్తి తన వ్యాపారాన్ని మరొకరికి బదిలీ చేస్తే ఆ బకాయిల మాటేమిటి?**

**జ:** బదిలీచేసిన వ్యక్తితోపాటు వ్యాపారం ఎవరి పేరున బదిలీ అయిందో ఆ వ్యక్తి కూడా అప్పటిదాకాగల పన్ను బకాయిలు, వాటిపై వడ్డీ లేదా జరిమానా లేదా నిర్ధారిత మొత్తం చెల్లింపునకు సంయుక్తంగా, పూర్తిగా బాధ్యత వహించాలి **{సెక్షన్ 85(1)}.**

**Q 16. If a taxable person with pending tax dues, transfers his business to another person, what would happen to the tax dues?**

*Ans. The person, to whom the business is transferred, shall jointly and severally be liable to pay the tax, interest or penalty due from the taxable person up to the time of such transfer, whether such dues has been determined before such transfer, but has remained unpaid or is determined*

*thereafter.* ***{Sec. 85(1)}***

**ప్ర 17: ఒక కంపెనీ (పన్ను పరిధిలోకి వచ్చే వ్యక్తి మూసివేత (లిక్విడేషన్) పరిస్థితి ఏర్పడితే అప్పటికే చెల్లించాల్సిన పన్ను బకాయిల మాటేమిటి?**

**జ:** ఒక కంపెనీ మూసివేసినప్పుడు ఆస్తుల పర్యవేక్షణకు నియమితులయ్యే ప్రతి సంరక్షకుడు ("లిక్విడేటర్") తమ నియామకం గురించి 30 రోజుల్లోగా కమిషనరుకు వర్తమానం పంపాలి. అది అందుకున్న తర్వాత తాము రాబట్టుకోవాల్సిన పన్ను బాధ్యతలు/బకాయిలకు సమానమైన మొత్తం ఎంతన్నది కమిషనర్ 3 నెలల్లోగా లిక్విడేటర్లకు తెలియపరచవచ్చు **{సెక్షన్ 88(1, 2)}.**

**Q 17. What happens to tax dues where the Company (taxable person) goes into liquidation?**

***Ans***. *When any company is wound up, every appointed receiver of assets ("Liquidator") shall give intimation of his appointment to Commissioner within 30 days. On receipt of such intimation Commissioner may notify amount sufficient to recover tax liabilities/dues to the liquidator within 3 months. {Sec. 88(1,2)}*

**ప్ర 18: కంపెనీ మూసివేతకు గురైనప్పుడు డైరెక్టర్ల బాధ్యత ఏమిటి?**

**జ:** ఏదైనా ప్రైవేటు కంపెనీ మూసివేసినప్పుడు అంతకుముందుగానీ, ఆ తర్వాతగానీ పన్నులు, బకాయిలు వసూలు కాలేదని నిర్ధారణ అయినప్పుడు, సదరు సంస్థలో అప్పటిదాకా డైరెక్టర్లుగా ఉన్న ప్రతి ఒక్కరిపైనా సంయుక్తంగా, పూర్తిగా చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. సంస్థ వ్యవహారాలకు సంబంధించి తనపరంగా తీవ్ర నిర్లక్ష్యం, దారుణ కర్తవ్యోపేక్ష లేదా విధుల ఉల్లంఘన వంటివేవీ లేవని, అందువల్ల బకాయిలు చెల్లించకపోవడంలో తన బాధ్యతేమీ లేదని కమిషనరుకు సంతృప్తికరమైన వివరణ ఇచ్చుకోగలిగితే తప్ప అందరూ బాధ్యులవుతారు **{సెక్షన్ 88(3), 89}.**

**Q 18. What is the liability of directors of the Company (taxable person) under liquidation?**

***Ans***. *When any private company is wound up and any tax or other dues determined whether before or after liquidation that remains unrecovered,*

*every person who was a director of the company during the period for which the tax was due, shall jointly and severally be liable for payment of dues unless he proves to the satisfaction of the Commissioner that such non-recovery is not attributed to any gross neglect, misfeasance or breach of duties on his part in relation to the affairs of the company. {Sec.88(3),89}*

**ప్ర 19: ఒక భాగస్వామ్య సంస్థ (పన్ను విధించదగిన వ్యక్తి) పన్ను బకాయిల చెల్లింపులో భాగస్వాముల బాధ్యత ఏమిటి?**

**జ:** ఏ భాగస్వామ్య సంస్థలోని సభ్యులైనా పన్ను, వడ్డీ లేదా జరిమానా చెల్లింపులో సంయుక్తంగా, పూర్తిగా బాధ్యులవుతారు.

భాగస్వాములలో ఎవరైనా విరమించుకునేట్లయితే సంస్థ/భాగస్వామి ఆ విషయాన్ని లిఖితపూర్వక నోటీసుద్వారా కమిషనరుకు తెలియజేయాల్సి ఉంటుంది.

అలా విరమించుకునే నాటికి చెల్లించాల్సిన పన్ను, వడ్డీ లేదా జరిమానాను ఆ తేదీన, లేదా తర్వాతి తేదీన నిర్ధారించినప్పటికీ వాటిని చెల్లించే బాధ్యతను విరమించుకునే భాగస్వామి కూడా పంచుకోక తప్పదు.

విరమించుకున్న నెలలోగా సదరు సమాచారం ఇవ్వకపోతే కమిషనరుకు ఆ వ్యవహారం గురించి ఎరుకపరిచే తేదీదాకా సదరు భాగస్వామిపై సంస్థ పన్ను బకాయిల చెల్లింపు బాధ్యత కొనసాగుతుంది **{సెక్షన్ 90}.**

**Q 19. What is the liability of partners of a partnership firm (Taxable person) to pay outstanding tax?**

*Ans. Partners of any firm shall jointly and severally be liable for payment of any tax, interest or penalty.*

*Firm/ partner shall intimate the retirement of any partner to the Commissioner by a notice in writing.*

*Liability to pay tax, interest or penalty up to the date of such retirement, whether determined on that date or subsequently, shall be on such partner.*

*If no intimation is given within one month from the date of retirement, the liability of such partner shall continue until the date on which such intimation is received by the Commissioner. {Sec.90}*

**ప్ర 20: వ్యాపారాన్ని సంరక్షకుడు/ధర్మకర్త/ బాల్యదశలోని వ్యక్తి ప్రతినిధి నిర్వహిస్తున్నట్లయితే పన్ను విధించదగిన వ్యక్తి పన్ను చెల్లింపు బాధ్యత ఏమవుతుంది?**

**జ:** బాల్యదశలోనివారు లేదా అశక్తుల తరఫున వారి లబ్ధికోసం సదరు వ్యాపారాన్ని సంరక్షకుడు/ధర్మకర్త/ బాల్యదశలోని వ్యక్తి ప్రతినిధి నిర్వహిస్తున్నట్లయితే ఆ వ్యాపారానికి సంబంధించి బకాయిపడిన పన్ను, వడ్డీ లేదా జరిమానా తదితరాలను సంరక్షకుడు/ధర్మకర్త/ బాల్యదశలోని వ్యక్తి ప్రతినిధిపైనే విధించాల్సి ఉంటుంది**{సెక్షన్ 91}.**

**Q 20. What happens to the tax liability of a taxable person, whose business is carried on by any guardian/ trustee or agent of a minor?**

***Ans.*** *Where the business in respect of which any tax is payable is carried on by any guardian / trustee / agent of a minor or other incapacitated person on behalf of and for the benefit of such minor/incapacitated person, the tax, interest or penalty shall be levied upon and recoverable from such guardian / trustee / agent. {Sec.91}*

**ప్ర 21: పన్ను విధించదగిన వ్యక్తికిగల హక్కుభుక్తమైన ఆస్తి (ఎస్టేట్) సంరక్షక/మైనర్ వివాదాల న్యాయస్థానం (Court of Wards) నియంత్రణలో ఉన్నపుడు ఏమవుతుంది?**

**జ:** పన్ను విధించదగిన వ్యక్తికి వ్యాపారం ఉండి, దానికి సంబంధించిన పన్ను, వడ్డీ లేదా జరిమానా బకాయి పడి ఉంటే అతడికి హక్కుభుక్తమైన ఆస్తి (ఎస్టేట్)ని నియంత్రిస్తున్న సంరక్షక/మైనర్ వివాదాల న్యాయస్థానం/పరిపాలన జనరల్/అధికారిక ధర్మకర్త/సంరక్షకుడు లేదా ఏదైనా న్యాయస్థానం ఆదేశాల మేరకు నియమితుడైన నిర్వాహకుడు తదితరులపైనే పన్ను, వడ్డీ లేదా జరిమానాలను విధించి రాబట్టాల్సి ఉంటుంది **{సెక్షన్ 92}.**

**Q 21. What happens when the estate of a taxable person is under the control of Court of Wards?**

***Ans.*** *Where the estate of a taxable person owning a business in respect of which any tax, interest or penalty is payable is*

*under the control of the Court of Wards/ Administrator General / Official Trustee / Receiver or Manager appointed under any order of a Court, the tax, interest or penalty shall be levied and recoverable from such Court of Wards/Administrator General / Official Trustee / Receiver or Manager to the same extent as it would be determined and recoverable from a taxable person****. {Sec.92}***

****

# జీఎస్టీలో పునర్విచారణలు,

# సమీక్ష- సవరణ

# 16. జీఎస్టీలో పునర్విచారణలు, సమీక్ష- సవరణ

(Appeals, Review and Revision in GST)

**ప్రశ్న 1. తనకు వ్యతిరేకంగా జారీ అయిన ఆదేశం లేదా నిర్ణయం వల్ల నష్టపోయిన బాధిత వ్యక్తికి పునర్విచారణ కోరే హక్కు ఉందా?**

**జవాబు:** ఉంటుంది. జీఎస్టీ చట్టాల కింద తనకు వ్యతిరేకంగా జారీ అయిన ఆదేశం లేదా నిర్ణయం వల్ల నష్టపోయినట్లు భావిస్తే, బాధిత వ్యక్తికి పునర్విచారణ కోరే హక్కు సెక్షన్ 107 ప్రకారం ఉంది. అయితే, సదరు ఆదేశం లేదా నిర్ణయం 'యాడ్ జుడికేటింగ్ అధారిటీ' నుంచి జారీ చేసినదై ఉండాలి. (సెక్షన్ 121లో పేర్కొన్న) ఆదేశాలు లేదా నిర్ణయాలపై మాత్రం పునర్విచారణ కోరేందుకు వీలు లేదు.

Q 1. Whether any person aggrieved by any order or decision passed against him has the right to appeal?

*Ans. Yes. Any person aggrieved by any order or decision passed under the GST Act(s) has the right to appeal to the Appellate Authority under Section 107. It must be an order or decision passed by an "adjudicating authority".*

*However, some decisions or orders (as provided for in Section 121) are not appealable.*

**ప్ర 2: పునర్విచారణాధికారి (AA) ఎదుట పునర్విచారణ అభ్యర్థన (Appeal) దాఖలుకు కాల పరిమితి ఎంత?**

**జ:** తనపై జారీ అయిన ఆదేశం లేదా నిర్ణయంపై సమాచారం అందుకున్న తేదీనుంచి మూడు నెలల్లోగా బాధిత వ్యక్తి పునర్విచారణ అభ్యర్థన దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. పన్ను (రాబడి) విభాగానికైతే ఈ వ్యవధి ఆరు నెలలుగా ఉంటుంది. ఆలోగా సమీక్ష ప్రక్రియ పూర్తిచేసి AA ఎదుట అభ్యర్థన దాఖలు చేయాలి.

**Q 2. What is the time limit to file appeal to Appellate Authority (AA)?**

***Ans***. *For the aggrieved person, the time limit is fixed as 3 months from the date of communication of order or decision. For the department (Revenue), the time limit is 6 months within which review proceedings have to be completed and appeal filed before the AA*

**ప్ర 3: పునర్విచారణ అభ్యర్థన దాఖలులో ఆలస్యాన్ని అనుమతించే అధికారం పునర్విచారణాధికారికి ఉందా?**

**జ:** ఉంది... సెక్షన్ 107(4) నిర్దేశిస్తున్న మేరకు “సహేతుక కారణం” ఉన్నట్లయితే నిర్దేశిత (3/6నెలల) వ్యవధి ముగిసిన తేదీనుంచి నెల (3+1/6+1) వరకూ అభ్యర్థన దాఖలులో ఆలస్యాన్ని అనుమతించవచ్చు.

**Q 3. Whether the appellate authority has any powers to condone the delay in filing appeal?**

***Ans***. *Yes. He can condone a delay of up to one month from the end of the prescribed period of 3/6 months for filing the appeal (3+1/6+1), provided there is “sufficient cause” as laid down in the section 107(4).*

**ప్ర 4: పునర్విచారణ నిర్దేశక పత్రంలోనివి కాకుండా అదనపు విచారణాంశాలను అనుమతించే అధికారం AAకి ఉందా?**

**జ:** ఉంది... సదరు అదనపు విచారణాంశాలు ఉద్దేశపూర్వకంగా విస్మరించినవి లేదా అహేతుకమైనవి కావని సంతృప్తి చెందితే వాటిని అనుమతించే అధికారం AAకి ఉంది.

**Q 4. Whether the appellate authority has any powers to allow additional grounds not specified in the appeal memo?**

***Ans.*** *Yes. He has the powers to allow additional grounds if he is satisfied that the omission was not willful or unreasonable.*

**ప్ర 5: తాను జారీచేసే ఆదేశం గురించి పునర్విచారణాధికారి ఎవరికి తెలియజేయాల్సి ఉంటుంది?**

**జ:** పునర్విచారణాధికారి తన ఆదేశం నకలును అభ్యర్థనదారుకు, ప్రతివాదికి, న్యాయ నిర్ణయాధికార స్థానంతోపాటు సంబంధిత అధికార పరిధిగల సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ కమిషనర్లకు అందజేయాలి.

**Q 5. The order passed by Appellate Authority has to be communicated to whom?**

***Ans.*** *Appellate Authority has to communicate the copy of order to the appellant, respondent and the adjudicating authority with a copy to jurisdictional Commissioner of CGST and SGST / UTGST.*

**ప్ర 6: ప్రతి పునర్విచారణ అభ్యర్థనతో తప్పనిసరి ముందస్తు-ధరావతు మొత్తం ఎంత?**

**జ:** అభ్యర్థనదారు అంగీకరించిన ఆక్షేపణాదేశం ప్రకారం పూర్తి పన్ను మొత్తంతోపాటు వడ్డీ, అపరాధ రుసుము, ఇతర రుసుము, జరిమానాసహా వివాదంలోని మిగిలిన పన్నులో 10 శాతానికి సమానమైన మొత్తాన్ని జమచేయాలి.

**Q 6. What is the amount of mandatory pre-deposit which should be made along with every appeal before Appellate Authority?**

***Ans.*** *Full amount of tax, interest, fine, fee and penalty arising from the impugned order as is admitted by the appellant and a sum equal to 10% of remaining amount of tax in dispute arising from the order in relation to which appeal has been filed.*

**ప్రశ్న 7: ముందస్తు-ధరావతును పెంచాలని కోరుతూ ప్రభుత్వ విభాగం ఏఏకి వెళ్లవచ్చా?**

జవాబు: లేదు.

Q 7. Can the Department apply to AA for ordering a higher amount of pre-deposit?

*Ans. No*

**ప్రశ్న 8: మిగులు సొమ్మును వెనక్కి తెచ్చుకోవడం గురించి....?**

**జవాబు:** పైన చెప్పిన విధంగా ముందస్తు-ధరావతు చెల్లించినపుడు సెక్షన్ 107 (7) నిబంధన ప్రకారం మిగులు సొమ్ము వెనక్కి రాకుండా అలాగే ఉండిపోతుంది.

**Q 8. What about the recovery of the balance amount?**

**Ans.** On making the payment of pre-deposit as above, the recovery of the balance amount shall be deemed to be stayed, in terms of section 107(7)

**ప్ర 9: వాస్తవ అధికారి ఆదేశాలలో నిర్దేశించిన సుంకం/అపరాధ రుసుము/జరిమానాను పెంచడంతోపాటు పన్ను వాపసు/ఐటీసీ మొత్తాన్ని తగ్గిస్తూ పునర్విచారణ సందర్భంగా AA ఆదేశాలు జారీ చేయవచ్చా?**

**జ:** జప్తు లేదా వాపసు మొత్తం లేదా ఐటీసీ తగ్గింపునకు బదులుగా రుసుము లేదా జరిమానా లేదా అపరాధ రుసుమును పెంచుతూ ఆదేశం జారీచేసే అధికారం AAకి ఉంది. అయితే, తనపై ప్రతిపాదిత నష్టదాయక ఆదేశాలమీద సంజాయిషీ ఇచ్చుకునేందుకు అభ్యర్థనదారుకు తగిన అవకాశం ఇచ్చి ఉండాలి (సెక్షన్ 107 (11) తొలి నిబంధన).

సుంకం పెంపు లేదా ఐటీసీని తప్పుగా వినియోగించుకున్నట్లు నిర్ణయించటానికి సంబంధించి సదరు ఆదేశాలకు ముందు అభ్యర్థనదారుకు తగిన సంజాయిషీ నోటీసు జారీచేసిన తర్వాత మాత్రమే AAకి ఆ అధికారం ఉంటుంది. అంతేగాక సదరు ఆదేశాలను సెక్షన్ 73 లేదా 74 కింద నిర్దేశించిన కాల పరిమితిలోపు మాత్రమే జారీచేయాలి (సెక్షన్ 107 (11) రెండో నిబంధన).

**Q 9. Whether in an appeal the AA can pass an order enhancing the quantum of duty/ fine/ penalty/ reduce the amount of refund/ITC from the one passed by the original authority?**

***Ans.*** *The AA is empowered to pass an order enhancing the fees or penalty or fine in lieu of confiscation or reducing the amount of refund or input tax credit provided the appellant has been given reasonable opportunity of showing cause against the proposed detrimental order. (First Proviso to*

*Section 107(11)).*

*In so far as the question of enhancing the duty or deciding wrong availment of ITC is concerned, the AA can do so only after giving specific SCN to the appellant against the proposed order and the order itself should be passed within the time limit specified under Section 73 or Section 74. (Second Proviso to Section 107(11)).*

**ప్రశ్న 10: పూర్వపు న్యాయాధికారి దగ్గరికి కేసును తిప్పి పంపే అధికారం ఏఏకి ఉన్నదా?**

**జవాబు:** లేదు. సెక్షన్ 107 (11) ప్రకారం... అవసరానుగుణంగా విచారించిన తర్వాత, తనకు న్యాయంగా ఉందని, సముచితంగా ఉందని భావించిన తర్వాత, ధ్రువీకరిస్తూగానీ, మార్పులతోగానీ, లేదా నిర్ణయం చెల్లదనిగానీ, లేదా అభ్యర్థనకు వ్యతిరేకంగాగానీ ఆదేశాలు ఇవ్వవచ్చును. అంతేగానీ, అంతకు ముందు ఆదేశాలను ఇచ్చిన న్యాయాధికారి వద్దకు కేసును పంపడానికి వీలు లేదు.

**Q 10. Does the AA have the power to remand the case back to the adjudicating authority for whatever reasons?**

***Ans.*** *No. Section 107(11) specifically states that the AA shall, after making such inquiry as may be necessary, pass such order, as he thinks just and proper, confirming, modifying or annulling the decision or order appealed against,* ***but shall not refer the case back to the authority that passed the decision or order.***

**ప్ర 11: జీఎస్టీ చట్టం కింద తమ కిందిస్థాయి అధికారులు జారీచేసిన ఏదైనా ఆదేశాన్ని సవరించే అధికారం సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారులకు ఉందా?**

**జ:** సెక్షన్ 108లో పేర్కొన్న నిర్ణయాలు లేదా ఆదేశాల సవరణకు సంబంధించి జీఎస్టీ చట్టం ప్రకారం నియమితులైన లేదా అనుమతిగల అధికార స్థానాన్నే "సవరణాధికార స్థానం"గా సెక్షన్ 2(99) నిర్వచిస్తోంది. తదనుగుణంగా కిందిస్థాయి అధికారులు జారీచేసిన ఎలాంటి ఆదేశాలనైనా తనకు సమర్పించాల్సిందిగా ఆదేశించి, పరిశీలించే అధికారాన్ని సెక్షన్ 108 సదరు "సవరణాధికారి"కి దఖలుపరచింది. అలాగే వారి

ఆదేశాలు పొరపాటున ఇచ్చినవని, రాబడికి ఆటంకం కలిగించగలవని, చట్టవిరుద్ధం లేదా సరైనవి కావని లేదా ఆ సమయంలో అందుబాటులోగల నిర్దిష్ట భౌతిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకోలేదని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా వ్యాఖ్యల పర్యవసానంగా/వాటితో నిమిత్తం లేకుండా ఇచ్చినవని 'సవరణాధికారి' భావిస్తే నోటీసు అందుకున్న వ్యక్తికి జవాబిచ్చే అవకాశం కల్పించిన తర్వాత సదరు ఆదేశాలను సవరించవచ్చు.

**Q 11. Can any CGST/SGST authority revise any order passed under the Act by his subordinates?**

***Ans.*** *Section 2(99) of the Act defines "Revisional Authority" as an authority appointed or authorised under this Act for revision of decision or orders referred to in section 108. Section 108 of the Act authorizes such "revisional authority" to call for and examine any order passed by his subordinates and in case he considers the order of the lower authority to be erroneous in so far as it is prejudicial to revenue and is illegal or improper or has not taken into account certain material facts, whether available at the time of issuance of the said order or not or in consequence of an observation by the Comptroller and Auditor General of India, he may, if necessary, he can revise the order after giving opportunity of being heard to the noticee.*

**ప్ర 12: సదరు సవరణ ప్రక్రియ కొనసాగుతుండగానే తన దిగువస్థాయి అధికారులిచ్చిన ఆదేశాల అమలు నిలిపివేతకు సవరణాధికారి ఆదేశించవచ్చా?**

జ: ఆదేశించవచ్చు.

**Q 12. Can the "revisional authority" order for staying of operation of any order passed by his subordinates pending such revision?**

***Ans.*** *Yes.*

**ప్ర 13:** దిగువస్థాయి అధికారుల ఆదేశాల సవరణలో జీఎస్టీ చట్టంకింద 'సవరణాధికారి' అధికారాలకు అవరోధాలు ఏవైనా ఉన్నాయా?

**జ:** ఉన్నాయి... ఏదైనా ఆదేశాన్ని సవరణాధికారి కింద పేర్కొన్న సందర్భాల్లో సవరించడం వీలుకాదు:-

(ఎ) సదరు ఆదేశంపై సెక్షన్ 107 లేదా సెక్షన్ 112 లేదా సెక్షన్ 117 లేదా సెక్షన్ 118ల కింద పునర్విచారణ కోరే అవకాశం ఉన్నప్పుడు; లేదా

(బి) సదరు ఆదేశం లేదా నిర్ణయం జారీ చేశాక సెక్షన్ 107(2) ప్రకారం నిర్దేశిత వ్యవధి ఇంకా ముగియనప్పుడు లేదా మూడేళ్లు దాటిపోయాక సవరణ కోరినప్పుడు;

(సి) 108 సెక్షన్ ప్రకారం సదరు ఆదేశంపై పునర్విచారణ అప్పటికే చేపట్టినపుడు;

(డి) సీజీఎస్టీ చట్టం 2017 సెక్షన్ 108 (1) ప్రకారం... ఆదేశాలు పునర్విచారణలో భాగంగా వచ్చిన ఆదేశాలయినపుడు.

**Q 13. Are there any fetters to the powers of "revisional authority" under GST to revise orders of subordinates?**

***Ans.*** *Yes. The "revisional authority" shall not revise any order if*

*(a) the order has been subject to an appeal under section 107 or under section 112 or under section 117 or under section 118 of the CGST Act, 2017; or*

*(b) the period specified under section 107(2) of the CGST Act, 2017 has not yet expired or more than three years have expired after the passing of the decision or order sought to be revised.*

*(c) the order has already been taken up for revision*

*under Section 108 at any earlier stage.*

*(d) The order is an order in revision passed under Section 108(1) of the CGST Act, 2017.*

**ప్ర 14: ఏయే సందర్భాల్లో పునర్విచారణ అభ్యర్థన స్వీకరణకు ట్రిబ్యునల్ తిరస్కరించవచ్చు?**

**జ:** పునర్విచారణ అభ్యర్థనలో కింది అంశాలు భాగంగా ఉన్నపుడు...

- పన్ను మొత్తం లేదా ఉత్పాదక పన్ను జమ (ఐటీసీ); లేదా
- పన్ను మొత్తంలో వ్యత్యాసం లేదా ఐటీసీ మొత్తంలో వ్యత్యాసం; లేదా
- అపరాధ రుసుం లేదా రుసుము లేదా జరిమానా రూ.50వేలకన్నా తక్కువ విధిస్తూ ఆదేశాలిచ్చినపుడు...

సదరు పునర్విచారణ అభ్యర్థన స్వీకరణకు తిరస్కరించే విచక్షణాధికారం ట్రిబ్యునల్‌కి ఉంటుంది (సెక్షన్ 112(2).

**Q 14. When the Tribunal is having powers to refuse to admit the appeal?**

***Ans***. *In cases where the appeal involves –*

- *tax amount or input tax credit or*
- *the difference in tax or the difference in input tax credit involved or*
- *amount of fine, fees or amount of penalty determined by such order,*

*does not exceed Rs 50,000/-, the Tribunal has discretion to refuse to admit such appeal. (Section 112(2) of the Act)*

**ప్ర 15: ట్రిబ్యునల్ ఎదుట పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు కాలపరిమితి ఎంత?**

**జ:** ఆదేశాలు అందిన తేదీనుంచి 3 నెలల్లోగా బాధిత వ్యక్తి పునర్విచారణ అభ్యర్థన దాఖలు చేసుకోవాలి. సవరణకు ఆదేశాల జారీ తేదీనుంచి 6 నెలల్లోగా పన్ను విభాగం దానిపై సమీక్ష పూర్తిచేసి పునర్విచారణకు అభ్యర్థించవచ్చు.

**Q 15. What is the time limit within which appeal has to be filed before the Tribunal?**

***Ans.*** *The aggrieved person has to file appeal before Tribunal within 3 months from the date of receipt of the order appealed against. Department has to complete review proceedings and file appeal within a period of six months from the date of passing the order under revision.*

**ప్ర 16: పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు 3 నెలల కాలపరిమితి దాటితే ఆలస్యాన్ని మన్నించే అధికారం ట్రిబ్యునల్‌కి ఉందా? ఉన్నట్లయితే ఆ పరిమితి ఎంత?**

**జ:** ఉంది... 3/6 నెలల వ్యవధి దాటిన తర్వాత అభ్యర్థనదారులు సహేతుక కారణాలు చూపితే మరో 3 నెలల ఆలస్యాన్ని మన్నించే అధికారం ట్రిబ్యునల్‌కి ఉంది.

**Q 16. Can the Tribunal condone delay in filing appeal before it beyond the period of 3/6 months? If so, till what time?**

***Ans.*** *Yes, the Tribunal has powers to condone delay of a further three months, beyond the period of 3/6 months provided sufficient cause is shown by the appellant for such delay.*

**ప్రశ్న 17. ట్రిబ్యునల్ ఎదుట పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు కాలపరిమితి ఎంత?**

జవాబు: ఆదేశాలు అందిన తేదీ నుంచి దానిపై అభ్యర్థన దాఖలుదాకా 45 రోజుల కాలం.

**Q 17. What is the time limit for filing memorandum of cross objections before Tribunal?**

*Ans. 45 days from the date of receipt of appeal.*

**ప్ర 18: ధరావతు సొమ్ము వాపసు సందర్భంగా వడ్డీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జ:** అవును... అభ్యర్థనదారు సెక్షన్ 107 ఉప సెక్షన్ (6) లేదా సెక్షన్ 112 ఉప సెక్షన్ (8) కింద జమచేసిన మొత్తాన్ని AA లేదా పునర్విచారణ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు వాపసు చేసే సందర్భంలో సెక్షన్ 115 ప్రకారం వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థనదారు సొమ్ము జమచేసిన నాటినుంచి దాన్ని వాపసు చేసే తేదీదాకా సెక్షన్ 56 నిర్దేశిస్తున్న ప్రకారం వడ్డీ 6 శాతానికి మించకుండా లెక్కగట్టి చెల్లించాలి.

**Q 18. Whether interest becomes payable on refund of pre-deposit amount?**

***Ans.*** *Yes. As per Section 115 of the Act, where an amount deposited by the appellant under sub-section (6) of section 107 or under sub-section (8) of section 112 is required to be refunded consequent to any order of the Appellate Authority or of the Appellate Tribunal, as the case may be, interest at the rate specified under section 56 not exceeding 6% shall be*

*payable in respect of such refund from the date of payment of the amount till the date of refund of such amount.*

**ప్ర 19:** ట్రిబ్యునల్ ఆదేశాలపై పునర్విచారణార్హతగల వేదిక ఏది?

**జ:** రాష్ట్రస్థాయి లేదా ప్రాదేశిక ట్రిబ్యునళ్లు జారీచేసే ఆదేశాలపై హైకోర్టులో పునర్విచారణ కోరవచ్చు. కానీ, సదరు అభ్యర్థనలో (సెక్షన్ 117(1) కింద) చట్టపరమైన ప్రశ్న తలెత్తినట్లు హైకోర్టు సంతృప్తి చెందాల్సి ఉంటుంది. అయితే, జాతీయ, ప్రాంతీయ ట్రిబ్యునళ్లు జారీచేసే ఆదేశాలపై పునర్విచారణాధికారం సుప్రీం కోర్టుకు మాత్రమే ఉంటుంది. (వివాదాంశాల్లో సరఫరా ప్రదేశానికి సంబంధించింది ఏదైనా ఉన్నపుడు చట్టంలోని సెక్షన్ 109(5) కింద పునర్విచారణ అభ్యర్థనలపై ఆదేశాలిచ్చే అధికారం జాతీయ లేదా ప్రాంతీయ ట్రిబ్యునళ్లకు మాత్రమే ఉంటుంది.)

**Q 19. An appeal from the order of Tribunal lies to which forum?**

***Ans**. Appeal against orders passed by the State Bench or Area Benches of the Tribunal lies to the High Court if the High Court is satisfied that such an appeal involves a substantial question of law. (Section 117(1)). However, appeal against orders passed by the National Bench or Regional Benches of the Tribunal lies to the Supreme Court and not High Court. (Under section 109(5) of the Act, only the National Bench or Regional Benches of the Tribunal can decide appeals where one of the issues involved relates to the place of supply.)*

**ప్రశ్న 20: హైకోర్టు ముందు అప్పీలు చేసుకునేందుకు కాల వ్యవధి ఎంత?**

**జవాబు:** వివాద పరిష్కార ఆదేశాలు వచ్చిన తదీ నుంచి 180 రోజులు. ఇంకా ఆలస్యమైన సందర్భంలో సహేతుకమైన కారణాలుంటే, కేసును విచారణకు తీసుకునే అధికారం హైకోర్టుకు ఉన్నది.

**Q 20. What is the time limit for filing an appeal before the High Court?**

***Ans.** 180 days from the date of receipt of the order appealed against. However, the High Court has the power to condone further delay on sufficient cause being shown.*

**ప్రశ్న 21: సీజీఎస్టీ అధికారి ఇచ్చిన ఆదేశాలపై ఎవరికి అప్పీలు చేసుకోవాలి?**

జవాబు: సీజీఎస్టీ చట్టం కింద నియమితులైన అధికారుల వద్దకే వెళ్లాలి. పునరుద్ధరణ, అప్పీలు, పున:సమీక్ష వంటి ఏ ఆదేశాలయినా వర్తించే ప్రతి సందర్భంలోనూ సీజీఎస్టీ అధికారి ఆదేశాల గురించి ఎస్జీఎస్టీ లేదా యూటీజీఎస్టీ చట్టం కింద నియమితులైన అధికారుల వద్దకు వెళ్లరాదని సీజీఎస్టీ చట్టం సెక్షన్ 6 (3) చాలా స్పష్టంగా చెప్పింది. ఎస్జీఎస్టీ, యూటీజీఎస్టీ చట్టాల్లోనూ ఇలాంటి ఆదేశాలు ఉన్నాయి.

**Q 21. To whom shall an appeal against the order passed by an officer of CGST lie?**

***Ans.*** *The appeal shall lie only to an officer appointed under the CGST Act. Section 6 (3) of the CGST Act specifically mandates that any proceedings for rectification, appeal and revision, wherever applicable, of any order passed by an officer appointed under CGST Act shall not lie before an officer appointed under the SGST or UTGST Act. Similar provisions exist in SGST/UTGST Act also.*

**ప్రశ్న 22: సీజీఎస్టీకి చెందిన ఒక అధికారి ఒక ఆదేశం ఇచ్చినపుడు, అదే అధికారి మరో రాష్ట్ర చట్టం లేదా యూటీజీఎస్టీ చట్టం కింద ఆదేశాలు జారీ చేయవచ్చా?**

జవాబు: చేయవచ్చును. సీజీఎస్టీ చట్టం కింద ఒక ఆదేశాన్ని ఇచ్చిన అధికారి ఎవరైనా, ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ చట్టం కింద ఆయా రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంత న్యాయ పరిధిలోని అధికారికి సమాచారం ఇచ్చి ఆదేశాలను జారీ చేయవచ్చును. ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ చట్టం ఇందుకు అనుమతిని ఇస్తున్నది.
ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ చట్టాల్లో ఇలాంటి నిబంధనలు ఉన్నాయి.

**Q 22. If the proper officer of CGST passes an order under the Act, can such proper officer issue an order under the corresponding state/UT GST Act?**

***Ans.*** *Yes. Where any proper officer issues an order under the CGST Act, he shall also issue an order under the SGST/UTGST Act, as authorised by the SGST/UTGST Act, under intimation to the jurisdictional officer of State tax or Union territory tax. Similar provisions exist under the SGST/UTGST Act also.*

********

# ముందస్తు ఆదేశం

# 17. ముందస్తు ఆదేశం

## (Advance Ruling)

**ప్రశ్న 1: ముందస్తు ఆదేశం (Advance Ruling) అంటే ఏమిటి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 95తోపాటు యూటీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం 'ముందస్తు ఆదేశం' అంటే... సెక్షన్ 97(2) లేదా 100(1)లో వివరించబడిన మేరకు ప్రతిపాదిత వస్తువులు/సేవలు లేదా రెండింటి సరఫరా చేపట్టే ముందు లేదా కొనసాగుతున్నప్పుడు సంబంధిత అంశాలు, సందేహాలపై దరఖాస్తుదారుకు సముచిత అధికార స్థానం లేదా పునర్విచారణాధికారి (AA) అందజేసే నిర్ణయమని అర్థం.

**Q 1. What is the meaning of Advance Ruling?**

***Ans**. As per section 95 of CGST/SGST Law and section 12 of UTGST law, 'advance ruling' means a decision provided by the authority or the Appellate Authority to an applicant on matters or on questions specified in section 97(2) or 100(1) of CGST/SGST Act as the case may be, in relation to the supply of goods and/or services proposed to be undertaken or being undertaken by the applicant.*

**ప్ర 2: ముందస్తు ఆదేశం కోరదగిన అంశాలేవి?**

**జ:** దిగువ పేర్కొన్న అంశాలపై ముందస్తు ఆదేశం కోరవచ్చు:-

ఎ) వస్తువులు/సేవలు లేదా రెండింటి వర్గీకరణ;

బి) జీఎస్టీ చట్ట నిబంధనల మేరకు జారీ చేయబడిన అధికార ప్రకటన అన్వయం;

సి) వస్తువులు/సేవలు లేదా రెండింటి సరఫరా సమయం, విలువ నిర్ధారణ;

డి) చెల్లించిన లేదా చెల్లించినట్లు పరిగణించిన పన్నులో ఐటీసీకిగల అంగీకార యోగ్యత;

ఇ) చట్టంకింద ఇంకా ఏపైనా వస్తువులు లేదా సేవలపై పన్ను బాధ్యత నిర్ధారణ;

ఎఫ్) చట్టం కింద దరఖాస్తుదారు నమోదుపై సందేహ నివృత్తికోసం;

జి) ఏపైనా వస్తువులు లేదా సేవలకు సంబంధించి దరఖాస్తుదారు ప్రత్యేకంగా ఏదైనా చేసినప్పుడు అది సదరు అంశం ప్రకారం 'సరఫరా' అర్థం వర్తిస్తుందా అన్న సందేహం ఉన్నప్పుడు.

**Q 2. Which are the questions for which advance ruling can be sought?**

***Ans***. *Advance Ruling can be sought for the following questions:*

*(a) classification of any goods or services or both;*

*(b) applicability of a notification issued under provisions of the GST Act(s);*

*(c) determination of time and value of supply of goods or services or both;*

*(d) admissibility of input tax credit of tax paid or deemed to have been paid;*

*(e) determination of the liability to pay tax on any goods or services under the Act;*

(f) *whether applicant is required to be registered under the Act;*

*(g) whether any particular thing done by the applicant with respect to any goods or services amounts to or results in a supply of goods or services, within the meaning of that term.*

**ప్రశ్న 3: ముందస్తు ఆదేశక యంత్రాంగం కలిగి ఉండటంలోని లక్ష్యమేమిటి?**

**జవాబు:** అటువంటి యంత్రాంగం ఏర్పాటుకుగల విస్తృత లక్ష్యం ఏమిటంటే:-

I. దరఖాస్తుదారు చేపట్టబోయే ప్రతిపాదిత కార్యకలాపాల సంబంధిత పన్ను బాధ్యతపై ముందస్తు స్పష్టత ఇవ్వడం;

II. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు (FDI)లను ఆకర్షించడం;

III. వివాదాలను తగ్గించడం;

IV. పారదర్శక, చౌకైన పద్ధతిలో వేగంగా ఆదేశాలివ్వడం.

**Q 3. What is the objective of having a mechanism of Advance Ruling?**

*Ans. The broad objective for setting up such an authority*

*is to:*

*i. provide certainty in tax liability in advance in relation to an activity proposed to be undertaken by the applicant;*

*ii. attract Foreign Direct Investment (FDI);*

*iii. reduce litigation;*

*iv. pronounce ruling expeditiously in transparent and inexpensive manner.*

**ప్ర 4: జీఎస్టీ కింద 'ముందస్తు ఆదేశక యంత్రాంగం' (AAR) కూర్పు ఎలా ఉంటుంది?**

**జ:** 'ముందస్తు ఆదేశక యంత్రాంగం' (AAR)లో సీజీఎస్టీ నుంచి ఒకరు,

ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీల నుంచి ఒకరు వంతున సభ్యులుండాలి. వీరిని కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు నియమిస్తాయి.

**Q 4. What will be the composition of Authority for advance rulings (AAR) under GST?**

***Ans.*** *'Authority for advance ruling' (AAR) shall comprise one member CGST and one member SGST/ UTGST. They will be appointed by the Central and State government respectively.*

**ప్ర 5: ముందస్తు ఆదేశం కోరే వ్యక్తి అందుకోసం నమోదు చేసుకోవాల్సి ఉంటుందా?**

**జ:** ఉండదు... జీఎస్టీ చట్టాల కింద నమోదైన లేదా నమోదు మంజూరు కోరే

వ్యక్తులెవరైనా ముందస్తు ఆదేశం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు (సెక్షన్ 95(బి).

**Q 5. Is it necessary for a person seeking advance ruling to be registered?**

*Ans. No, any person registered under the GST Act(s) or desirous of obtaining registration can be an applicant. (Section 95(b))*

**ప్ర 6: ముందస్తు ఆదేశం కోసం ఏ సమయంలో దరఖాస్తు చేసుకోవాలి?**

**జ:** ఒక లావాదేవీ (ప్రతిపాదిత వస్తువులు లేదా సేవల సరఫరా)ని చేపట్టడానికి ముందుగానీ, సరఫరా కొనసాగుతుండగానైనా ముందస్తు ఆదేశం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, దరఖాస్తుదారుకు సంబంధించిన సదరు సందేహంపై ఏదైనా విచారణ సాగడంలేదన్న లేదా నిర్ణయం వెలువడలేదన్న షరతుకు లోబడి ఉండాలి.

**Q 6. At what time an application for advance ruling be made?**

***Ans.*** *An applicant can apply for advance ruling even before taking up a transaction (proposed supply of goods or services) or in respect of a supply which is being undertaken. The only restriction is that the question being raised is already not pending or decided in any proceedings in the case of applicant.*

**ప్ర 7: ముందస్తు ఆదేశక యంత్రాంగం ఎంతకాలంలోగా తన ఆదేశాలను వెలువరించాలి?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 98(6) ప్రకారం... దరఖాస్తు స్వీకరించిన తేదీ నుంచి 90 రోజుల్లోగా AAR తన ఆదేశాలను లిఖితపూర్వకంగా వెలువరించాలి.

**Q 7. In how much time will the Authority for Advance Rulings have to pronounce its ruling?**

***Ans.*** *As per Section 98(6) of CGST/SGST Act, the Authority shall pronounce its ruling in writing within ninety days from the date of receipt of application.*

**ప్ర 8: ముందస్తు ఆదేశక యంత్రాంగ ఉత్తరాధికార సంస్థ (అప్పిలేట్ అథారిటీ ఫర్ అడ్వాన్స్డ్ రూలింగ్-AAAR) అంటే ఏమిటి... దాని కూర్పు ఎలా ఉంటుంది?**

**జ:** ముందస్తు ఆదేశక యంత్రాంగ ఉత్తరాధికార సంస్థ (AAAR)ను ఎస్జీఎస్టీ లేదా యూటీజీఎస్టీ చట్టాల కింద ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సీజీఎస్టీ చట్టం కింద సదరు AAARను సంబంధిత రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన పునర్విచారణ స్థానంగా పరిగణిస్తారు. ముందస్తు ఆదేశాలవల్ల బాధితులయ్యామని భావించే దరఖాస్తుదారు లేదా సదరు పరిధిగల అధికారి ఈ పునర్విచారణ స్థానాన్ని

ఆశ్రయించవచ్చు.

**Q 8. What is the Appellate authority for advance ruling (AAAR)?**

***Ans.*** *Appellate authority for advance ruling (AAAR), shall be constituted under the SGST Act or UTGST Act and such AAAR shall be deemed to be the Appellate Authority under the CGST Act in respect of the respective state or Union Territory. An applicant, or the jurisdictional officer, if aggrieved by any advance ruling, may appeal to the Appellate Authority.*

**ప్రశ్న 9: జీఎస్టీ కింద ఎన్ని AARలను, ఎన్ని AAARలను ఏర్పాటు చేయవచ్చు?**

జవాబు: ప్రతి రాష్ట్రానికీ ఒక AAR, ఒక AAAR వంతున మాత్రమే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. AAR కి చెందిన పూర్తి వివరాలతో కూడిన చిరునామాలు, సంప్రదింపుల సమాచారం, ఈమెయిలు చిరునామాలు ఈ కింది పేర్కొన్న *http://www.gstcouncil.gov.in/sites/default/files/Details-of-AAR-as-on_22-11-2017.pdf* వెబ్ చిరునామాలో సంప్రదించవచ్చు.

**Q 9. How many AAR and AAAR will be constituted under GST?**

• *Ans. There will be one AAR and AAAR for each State. Details of addresses, contact details along with emails of AAR are available at* *http://www.gstcouncil.gov.in/sites/default/files/Details-of-AAR-as-on_22-11-2017.pdf*

**ప్ర 10: ముందస్తు ఆదేశం ఎవరికి వర్తిస్తుంది?**

**జ:** చట్టంలోని సెక్షన్ 103 ప్రకారం AAR, AAARలు ఇచ్చే ముందస్తు ఆదేశాలు సెక్షన్ 97(2)లో ప్రస్తావించిన ఏ అంశంమీదనైనా దరఖాస్తుదారు, అతడిపై అధికారపరిధిగల పన్ను అధికారికి మాత్రమే వర్తిస్తాయి. రాష్ట్రంలో సదరు దరఖాస్తుదారువంటి ఇతర పన్ను విధించదగిన వ్యక్తులకు ఈ ఆదేశాలు వర్తించవన్నది స్పష్టం. దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి మాత్రమే సదరు ముందస్తు ఆదేశాలు పరిమితం.

**Q 10. To whom will the Advance Ruling be applicable?**

***Ans.*** *Section 103 provides that an advance ruling pronounced by AAR or AAAR shall be binding only on the applicant who sought it in respect of any matter referred to in 97 (2) and on the jurisdictional tax authority of the applicant. This clearly means that an advance ruling is not applicable to similarly placed taxable persons in the State. It is only limited to the person who has applied for an advance ruling.*

**ప్ర 11: హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల తరహాలో ముందస్తు ఆదేశానికి భవిష్యత్ అనుసరణ విలువ ఉంటుందా?**

**జ:** ఉండదు... ప్రస్తావించిన అంశానికి మాత్రమే ముందస్తు ఆదేశం పరిమితం. దానికి అనుసరణ విలువ ఉండదు. అయితే, దరఖాస్తుదారు కాకుండా ఇతర వ్యక్తుల విషయంలో దానికి పరిశీలన విలువ ఉంటుంది.

***Q 11.*** **Whether the advance ruling have precedent value of a judgment of the High Court or the Supreme Court?**

***Ans***. *No, the advance ruling is binding only in respect of the matter referred. It has no precedent value. However, even for persons other than applicant, it does have persuasive value.*

**ప్ర 12: ముందస్తు ఆదేశం వర్తింపునకుగల కాలపరిమితి ఎంత?**

**జ:** ముందస్తు ఆదేశం వర్తింపునకు ఎలాంటి కాలపరిమితిని చట్టం పేర్కొనలేదు. దానికి బదులుగా వాస్తవ ముందస్తు ఆదేశానికి మద్దతునిచ్చే చట్టం, వాస్తవాలు లేదా పరిస్థితులు మారేదాకా అది అమలులో ఉంటుందని సెక్షన్ 103(2) నిర్దేశిస్తోంది. అందువల్ల లావాదేవీ కొనసాగినంతకాలం, చట్టంలో లేదా వాస్తవాలు, పరిస్థితులలో మార్పు లేనంతకాలం అది చెల్లుబాటవుతుంది.

**Q 12. What is the time period for applicability of Advance Ruling?**

***Ans.*** *The law does not provide for a fixed time period for which the ruling shall apply. Instead, in section 103(2), it is provided that advance ruling shall be binding till the period when the law, facts or circumstances supporting the original advance ruling have changed. Thus, a ruling shall continue to be in force so long as the transaction continues and so long as*

*there is no change in law, facts or circumstances.*

**ప్ర 13: ముందస్తు ఆదేశం రద్దుకు అవకాశం ఉందా?**

**జ:** ఉంది... దరఖాస్తుదారు మోసపూరితంగా లేదా వాస్తవాలను దాచి లేదా వక్రీకరించి ముందస్తు ఆదేశం పొందినట్లు AAR లేదా AAAR కనుగొన్న పక్షంలో సెక్షన్ 104(1) ప్రకారం దాన్ని 'జారీ చేసిన నాటినుంచే రద్దు' (ab initio void) చేసినట్లు ప్రకటించే వీలుంది. అటువంటి పరిస్థితులలో ముందస్తు ఆదేశమే జారీకాలేదని భావించి జీఎస్టీ చట్టాల్లోని అన్ని నిబంధనలను దరఖాస్తుదారుకు వర్తింపజేయవచ్చు (అయితే, ముందస్తు ఆదేశం ఇచ్చిన తేదీనుంచి రద్దు ఆదేశం జారీచేసిన తేదీ మధ్య కాలాన్ని మినహాయించాలి). కానీ, దరఖాస్తుదారు వాదనను విన్న తర్వాత మాత్రమే ముందస్తు ఆదేశం రద్దు ఉత్తర్వు జారీచేయాల్సి ఉంటుంది.

**Q 13. Can an advance ruling given be nullified?**

***Ans.*** *Section 104(1) provides that an advance ruling shall be held to be ab initio void if the AAR or AAAR finds that the advance ruling was obtained by the applicant by fraud or suppression of material facts or misrepresentation of facts. In such a situation, all the provisions of the GST Act(s) shall apply to the applicant as if such advance ruling had never been made (but excluding the period when advance ruling was given and up to the period when the order declaring it to be void is issued). An order declaring advance ruling to be void can be passed only after hearing the applicant.*

**ప్ర 14: ముందస్తు ఆదేశం పొందే ప్రక్రియ ఏమిటి?**

**జ:** ముందస్తు ఆదేశం పొందే ప్రక్రియను సెక్షన్ 97, 98 వివరిస్తున్నాయి. ముందస్తు ఆదేశం పొందగోరే దరఖాస్తుదారు నిర్దేశిత ఫారం, పద్ధతులలో AARకు దరఖాస్తు చేసుకోవాలని సెక్షన్ 97 పేర్కొంటోంది. దరఖాస్తు చేసుకునే సవివర ప్రక్రియ, ఫారం స్వరూపం నిర్దేశిత నిబంధనలలో ఉన్నాయి.

ముందస్తు ఆదేశం కోసం దరఖాస్తు తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియను సెక్షన్ 98 వివరిస్తుంది. దరఖాస్తుదారు ఎవరి పరిధిలోకి వస్తారో సదరు అధికారికి AARదరఖాస్తు నకలును పంపి, సంబంధిత రికార్డుల సమర్పణ కోరాల్సి ఉంటుంది. అవి అందిన

తర్వాత వాటితోపాటు అవసరమైతే దరఖాస్తుదారు వివరణను తీసుకుని సదరు దరఖాస్తును AAR పరిశీలిస్తారు. ఆ తర్వాత దరఖాస్తుకు ఆమోదం లేదా తిరస్కృతి తెలియజేస్తూ ఆదేశం జారీచేస్తారు.

**Q 14. What is the procedure for obtaining Advance Ruling?**

***Ans***. *Section 97 and 98 deals with procedure for obtaining advance ruling. Section 97 provides that the applicant desirous of obtaining advance ruling should make application to AAR in the prescribed form. The format of the form and the detailed procedure for making application is prescribed in the CGST Rules.*

*Section 98 provides the procedure for dealing with the application for advance ruling. The AAR shall send a copy of application to the officer in whose jurisdiction the applicant falls and call for all relevant records. The AAR may then examine the application along with the records and may also hear the applicant. Thereafter AAR will pass an order either admitting or rejecting the application.*

**ప్ర 15: ముందస్తు ఆదేశం కోసం వచ్చిన దరఖాస్తును తోసిపుచ్చక తప్పని పరిస్థితులేమిటి?**

**జ:** దరఖాస్తులో లేవనెత్తిన అంశానికి సంబంధించి విచారణ సాగుతున్నా లేదా జీఎస్టీ చట్ట నిబంధనల కింద దానిపై ఇతరత్రా నిర్ణయం వెలువడి ఉన్నా దరఖాస్తును తప్పనిసరిగా తిరస్కరించాల్సిందే. ఆ మేరకు తిరస్కరిస్తే అందుకు దారితీసిన కారణాలను సదరు ఆదేశాలు స్పష్టంగా వివరించాలి.

**Q 15. Under what circumstances will the application for Advance Ruling be compulsorily rejected?**

***Ans.*** *Application has to be rejected if the question raised in the application is already pending or decided in any proceedings in the case of applicant under any of the provisions of GST Act(s)*

*If the application is rejected, it should be by way of a speaking order giving the reasons for rejection.*

**ప్ర 16: దరఖాస్తు స్వీకరణ తర్వాత ఏఏఆర్ అనుసరించాల్సిన ప్రక్రియ ఏమిటి?**

**జ:** దరఖాస్తును స్వీకరించినట్లయితే అది అందిన తేదీనుంచి 90 రోజుల్లోగా AAR తన ఆదేశాలను ప్రకటించాలి. ఆదేశం ఇచ్చేముందు దరఖాస్తును, దానితోపాటు దరఖాస్తుదారు అందజేసిన ఇతర సమాచారాన్ని తాను లేదా సంబంధిత శాఖాపరమైన అధికారి క్షుణ్నంగా పరిశీలించాలి.

అలాగే ఆదేశాలిచ్చే ముందు దరఖాస్తుదారు లేదా వారి అధీకృత ప్రతినిధితోపాటు సదరు అధికార పరిధిగల సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీ అధికారుల వివరణను కూడా AAR తప్పక తీసుకోవాలి.

**Q 16. What is the procedure to be followed by AAR once the application is admitted?**

***Ans.*** *If the application is admitted, the AAR shall pronounce its ruling within ninety days of receipt of application. Before giving its ruling, it shall examine the application and any further material furnished by the applicant or by the concerned departmental officer.*

*Before giving the ruling, AAR must hear the applicant or his authorized representative as well as the jurisdictional officers of CGST/SGST/UTGST.*

**ప్రశ్న 17: AAR లోని సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే ఏమవుతుంది?**

**జవాబు:** AARలోని సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలుంటే... ఏయే అంశాలపై తాము విభేదిస్తున్నదీ ఏఏఏఆర్ పరిశీలనకు నివేదించాలి. AARలోని సభ్యులు కూడాAAR నివేదించిన అంశాలపై ఏకాభిప్రాయం సాధించలేకపోతే ఏ అంశంలో సదరు భేదాభిప్రాయం తొలగలేదో దానిపై ఆదేశం ఇచ్చే వీలు లేదు.

**Q 17. What happens if there is a difference of opinion amongst members of AAR?**

***Ans.*** *If there is difference of opinion between the two members of AAR, they shall refer the point or points on which they differ to the AAAR for hearing the issue. If the members of AAAR are also unable to come to a common conclusion in regard to the point(s) referred to them by AAR, then it shall be deemed that no advance ruling can be given in respect of the question on*

*which difference persists at the level of AAAR.*

**ప్ర 18:** AAR **ఆదేశాలపై పునర్విచారణ కోరేందుకుగల నిబంధనలేమిటి?**

**జ:** AAAR సమక్షంలో పునర్విచారణ అభ్యర్థన దాఖలుకు సంబంధించి జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 100, 101 లేదా సెక్షన్ 14, యూజీఎస్టీ చట్టం వివరిస్తున్నాయి. AAR పరిశీలనాంశాలవల్ల బాధితుడైన దరఖాస్తుదారు పునర్విచారణ కోరుతూ AAARకు అభ్యర్థన దాఖలు చేసుకోవచ్చు. అలాగే AAR పరిశీలన ఫలితాలతో ఏకీభవించని సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ/యూటీజీఎస్టీలలోని సంబంధిత పరిధిగల అధికారి కూడా AAARలో పునర్విచారణ అభ్యర్థన దాఖలు చేయవచ్చు. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ 'నిర్దేశిత అధికారి' అంటే ముందస్తు ఆదేశాల దరఖాస్తులకు సంబంధించి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ పాలన యంత్రాంగం ద్వారా నియమితుడైన అధికారి. సదరు అధికారి సాధారణంగా దరఖాస్తుదారు ఉన్న ప్రదేశపు అధికార పరిధిగలవారై ఉంటారు. అలాంటి సందర్భాల్లో సంబంధిత అధికారి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికార పరిధిగల వారవుతారు.

ఇక ఎలాంటి పునర్విచారణ అభ్యర్థనైనా ముందస్తు ఆదేశం అందిన తేదీ నుంచి 30 రోజుల్లోగా దాఖలు చేయాలి. అది నిర్దేశిత రూపంలో ఉండటంతోపాటు నిర్దేశిత పద్ధతిలో దానిపై పరిశీలన సాగాలి. ఈ మేరకు సీజీఎస్టీ 2017 నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.

పునర్విచారణ అభ్యర్థనపై వాదనలు విన్న అనంతరం అది దాఖలైన తేదీ నుంచి 90 రోజుల్లోగా పునర్విచారణ స్థానం ఆదేశాలు జారీచేయాలి. పునర్విచారణ అభ్యర్థనలోని ఏ అంశంతోనైనా AAARలోని సభ్యులు ఏకాభిప్రాయానికి రాలేకపోతే సదరు అభ్యర్థన కింద దానిపై ఎలాంటి ముందస్తు ఆదేశం ఇవ్వరాదని నిర్ణయించాలి.

**Q 18. What are the provisions for appeals against order of AAR?**

***Ans.*** *The provisions of appeal before AAAR are dealt in section 100 and 101 of CGST/SGST Act or section 14 of the UTGST Act.*

*If the applicant is aggrieved with the finding of the AAR, he can file an appeal with AAAR. Similarly, if the concerned or jurisdictional officer of*

*CGST/SGST/UTGST does not agree with the finding of AAR, he can also file an appeal with AAAR. The word concerned officer of CGST/SGST means an officer who has been designated by the CGST/SGST administration in regard to an application for advance ruling. In normal circumstances, the concerned officer will be the officer in whose jurisdiction the applicant is located. In such cases the concerned officer will be the jurisdictional CGST/SGST officer.*

*Any appeal must be filed within thirty days from the receipt of the advance ruling. The appeal has to be in prescribed form and has to be verified in manner as prescribed in the CGST Rules, 2017*

*The Appellate Authority must pass an order after hearing the parties to the appeal within a period of ninety days of the filing of an appeal. If members of AAAR differ on any point referred to in appeal, it shall be deemed that no advance ruling is issued in respect of the question under appeal.*

**ప్ర 19: AAAR ఆదేశాలపై హైకోర్టు లేదా సుప్రీం కోర్టులలో పునర్విచారణ అభ్యర్థన దాఖలు చేయవచ్చా?**

**జ:** AAAR జారీచేసిన ఆదేశాలపై పునర్విచారణ కోరేందుకు సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం ఎలాంటి వెసులుబాటు కల్పించలేదు. అందువల్ల తమకు సంబంధించి AAARఇచ్చిన ఆదేశాలకు దరఖాస్తుదారుతోపాటు సదరు పరిధిగల అధికారి కట్టుబడాల్సిందే. అయితే, సదరు ఆదేశం హైకోర్టు, సుప్రీం కోర్టులకు రిట్ దాఖలు పరిధిలో ఉంటుంది.

Q 19. Whether Appeal can be filed before High Court or Supreme Court against the ruling of Appellate Authority for Advance Rulings?

*Ans. The CGST /SGST Act do not provide for any appeal against the ruling of Appellate Authority for Advance Rulings. Thus no further appeals lie and the ruling shall be binding on the applicant as well as the jurisdictional officer in respect of applicant.*

*However, Writ Jurisdiction may lie before Hon'ble High Court or the Supreme Court.*

**ప్ర 20: ఆదేశాలలో పొరపాట్ల దిద్దుబాటుకు AAR, AAARలు ఉత్తర్వు ఇవ్వవచ్చా?**

**జ:** ఇవ్వవచ్చు. రికార్డుల ప్రకారం అందులో ఏవైనా పొరపాట్లుంటే వాటిని ఆదేశాలిచ్చిన తేదీ నుంచి 6 నెలల్లోగా వాటిని సరిదిద్దటానికి AAR, AAARలు ఉత్తర్వులు ఇవ్వవచ్చు. సదరు పొరపాట్లను వారే స్వయంగా గుర్తించి ఉండవచ్చు లేదా దరఖాస్తుదారు లేదా నిర్దేశిత అధికారపరిధిగల సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి వారి దృష్టికి తెచ్చి ఉండవచ్చు. అయితే, సదరు దిద్దుబాటువల్ల దరఖాస్తుదారు పన్ను బాధ్యత పెరగడం లేదా ITC పరిమాణం తగ్గటం వంటి ప్రభావం పడేట్లయితే ఉత్తర్వు జారీకి ముందు దరఖాస్తుదారు లేదా పునర్విచారణ అభ్యర్థనదారు వాదన వినడం తప్పనిసరి (సెక్షన్ 102).

**Q 20. Can the AAR & AAAR order for rectification of mistakes in the ruling?**

***Ans**. Yes, AAR and AAAR have power to amend their order to rectify any mistake apparent from the record within a period of six months from the date of the order. Such mistake may be noticed by the authority on its own accord or may be brought to its notice by the applicant or the concerned or the jurisdictional CGST/SGST officer. If a rectification has the effect of enhancing the tax liability or reducing the quantum of input tax credit, the applicant or the appellant must be heard before the order is passed. (Section 102)*

*****

# 18. సెటిల్మెంట్ కమిషన్ (వదిలివేయబడింది)

## (Settlement Commission [Omitted])

*Omitted as the chapter is no longer there in the Final GST Act(s)*

# తనిఖీ, శోదన, స్వాధీనం, నిర్బంధం

# 19. తనిఖీ, శోదన, స్వాధీనం, నిర్బంధం

## (Inspection, Search, Seizure and Arrest)

### ప్రశ్న 1. 'శోధన' (Search) అనే పదానికి అర్థమేమిటి?

**జవాబు:** న్యాయ శాస్త్ర నిఘంటువు ప్రకారం, వివిధ న్యాయ స్థానాల తీర్పుల మేరకు, సాధారణ పరిభాషలో 'శోధన' అంటే... గుప్త సత్యాల వెలికితీత, నేరానికి సాక్ష్యాధారాల అన్వేషణవంటి ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం ఏదైనా స్థలం, ప్రదేశాలను సందర్శించి వాటితోపాటు వ్యక్తులు, వస్తువులను సునిశితంగా సోదా చేయడం లేదా శోధించడమని నిర్వచించవచ్చు. ఒక వ్యక్తి లేదా వాహనం లేదా ప్రదేశం వంటివాటి శోధనను సరైన, ప్రామాణిక చట్టబద్ధ అధికారంగల సంస్థ మాత్రమే నిర్వహించగలదు.

### 1. What is the meaning of the term "Search"?

***Ans.*** *As per law dictionary and as noted in different judicial pronouncements, the term 'search', in simple language, denotes an action of a government machinery to go, look through or examine carefully a place, area, person, object etc. in order to find something concealed or for the purpose of discovering evidence of a crime. The search of a person or vehicle or premises etc. can only be done under proper and valid authority of law.*

### ప్రశ్న 2: 'తనిఖీ' (Inspection) అనే పదానికి అర్థమేమిటి?

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలో 'తనిఖీ' అన్నది కొత్త నిబంధన. 'శోధన'కన్నా ఇది సరళమైనది. పన్ను విధించదగిన వ్యక్తి, వస్తు రవాణా నిర్వాహకుడు, భాండాగారం (warehouse) లేదా గిడ్డంగి (godown) యజమాని లేదా వాటి నిర్వాహకుల వ్యాపార ప్రాంగణాలు లేదా ప్రదేశాల్లో అధికారుల ప్రవేశానికి ఇది వీలు కల్పిస్తుంది.

**Q 2. What is the meaning of the term “Inspection”?**

***Ans.*** *‘Inspection’ is a new provision under the CGST/SGST Act. It is a softer provision than search to enable officers to access any place of business of a taxable person and also any place of business of a person engaged in transporting goods or who is an owner or an operator of a warehouse or godown.*

**ప్ర 3: ‘తనిఖీ’ నిర్వహణకు ఏయే సందర్భాల్లో, ఎవరు ఆదేశించవచ్చు?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 67 ప్రకారం... సంయుక్త కమిషనరు లేదా అంతకన్నా ఉన్నతాధికారి లిఖితపూర్వక అనుమతితో మాత్రమే సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి తనిఖీ చేయవచ్చు. సంబంధిత వ్యక్తి కింద పేర్కొన్న అంశాలలో దేనికైనా బాధ్యుడైనట్లు నమ్మదగిన కారణాలుంటేనే సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి సదరు తనిఖీకి అనుమతి ఇవ్వవచ్చు.

i) సరఫరా లావాదేవీని గోప్యంగా ఉంచితే;

ii) చేతిలో ఉన్న సరుకు నిల్వలను గోప్యంగా ఉంచితే;

iii) ఉత్పాదక పన్ను జమ (ITC)ను అదనంగా కోరితే;

iv) సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాల్లోని ఏదైనా నిబంధనను అతిక్రమించి పన్ను ఎగవేతకు యత్నిస్తే;

v) రవాణాదారు లేదా భాండాగారం యజమాని పన్ను ఎగవేసిన వస్తువులను ఉంచుకున్నప్పుడు లేదా తమ ఖాతాలు, వస్తువులను పన్ను ఎగవేతకు దారితీసేలా దాచినప్పుడు.

**Q 3. Who can order for carrying out “Inspection” and under what circumstances?**

***Ans****. As per Section 67 of CGST/SGST Act, Inspection can be carried out by an officer of CGST/SGST only upon a written authorization given by an officer of the rank of Joint Commissioner or above. A Joint Commissioner or an officer higher in rank can give such authorization only if he has reasons to believe that the person concerned has done one of the following:*

*i. suppressed any transaction of supply;*

*ii. suppressed stock of goods in hand;*

*iii. claimed excess input tax credit;*

*iv. contravened any provision of the CGST/SGST Act to evade tax;*

*v. a transporter or warehouse owner has kept goods which have escaped payment of tax or has kept his accounts or goods in a manner that is likely to cause evasion of tax.*

**ప్రశ్న 4. వ్యక్తులకు చెందిన ఆస్తులు/ప్రాంగణాల తనిఖీకి నిర్దేశిత అధికారి ఈ సెక్షన్ కింద అనుమతి ఇవ్వవచ్చా?**

**జవాబు:** వీల్లేదు. కింద పేర్కొన్నవాటిలో దేనిలోనైనా తనిఖీ చేసేందుకే సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారికి అనుమతి ఇవ్వవచ్చు.

I. పన్ను విధించదగిన వ్యక్తి వ్యాపార నిర్వహణ ప్రదేశాలు;

II. వస్తు రవాణా కార్యకలాపాల్లో ఉన్న వ్యక్తి పన్ను విధించదగినవాడు కాకపోయినా అతడి వ్యాపార నిర్వహణ ప్రదేశాలు;

III. భాండాగారం లేదా గిడ్డంగుల యజమానులు లేదా నిర్వాహకుల వ్యాపార ప్రదేశాలు.

**Q 4. Can the proper officer authorize Inspection of any assets/premises of any person under this Section?**

***Ans.*** *No. Authorization can be given to an officer of CGST/ SGST to carry out inspection of any of the following:*

*i. any place of business of a taxable person;*

*ii. any place of business of a person engaged in the business of transporting goods whether or not he is a registered taxable person;*

*iii. any place of business of an owner or an operator of a warehouse or godown.*

**ప్ర 5: సీజీఎస్టీ చట్ట నిబంధనల కింద 'శోధన-స్వాధీనం' కోసం ఎవరు ఆదేశించవచ్చు?**

**జ:** వస్తువులు, పత్రాలు, పుస్తకాలు, పదార్థాల శోధన-స్వాధీనం కోసం సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి తన కిందిస్థాయి అధికారికి లిఖితపూర్వక అనుమతి ఇవ్వవచ్చు. జప్తు చేయదగిన వస్తువులను లేక నిర్దిష్ట విచారణకు సంబంధించిన పత్రాలు లేదా పుస్తకాలు లేదా పదార్థాలను ఏదైనా ప్రదేశంలో దాచినట్లు నమ్మదగిన కారణాలుంటేనే సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి అటువంటి అనుమతి ఇవ్వవచ్చు.

**Q 5. Who can order for Search and Seizure under the provisions of CGST Act?**

***Ans.*** *An officer of the rank of Joint Commissioner or above can authorize an officer in writing to carry out search and seize goods, documents, books or things. Such authorization can be given only where the Joint Commissioner has reasons to believe that any goods liable to confiscation or any documents or books or things relevant for any proceedings are hidden in any place.*

**ప్రశ్న 6. 'నమ్మదగిన కారణాలు' అంటే అర్థమేమిటి?**

**జవాబు:** నమ్మదగిన కారణం అంటే ప్రత్యక్షంగా తెలియకపోయినా వాస్తవాలను ఎరిగి ఉండటం... సదరు వాస్తవాలు తెలిసి ఉన్న సముచిత వ్యక్తి సదరు విషయంలో సహేతుక నిర్ణయానికి రాగలరు. భారత శిక్షాస్మృతి-1860లోని సెక్షన్ 26 ప్రకారం... "ఒక వ్యక్తికి ఒక విషయంపై 'నమ్మదగిన కారణం' ఉందని ఎలా చెప్పగలమంటే సదరు విషయాన్ని నమ్మడానికి తగిన కారణం ఉన్నప్పుడే తప్ప మరో విధంగా కాదు." నమ్మదగిన కారణమంటే... పూర్తి ఆత్మాశ్రయ పరిశీలన ఆధారంగా బుద్ధి కుశలతగల జాగ్రత్తతో కూడిన అర్థ నిర్ణయంద్వారా నిష్పాక్షిక నిర్ధారణకు రావడమే. అది కచ్చితంగా సంబంధిత సమాచారం, పరిస్థితుల ఆధారంగా నిజాయితీగల, సహేతుక వ్యక్తి నిర్ధారణగా ఉండాలి.

**Q 6. What is meant by ‘reasons to believe’?**

***Ans**. Reason to believe is to have knowledge of facts*

*which, although not amounting to direct knowledge, would cause a reasonable person, knowing the same facts, to reasonably conclude the same thing. As per Section 26 of the IPC, 1860, “A person is said to have ‘reason to believe’ a thing, if he has sufficient cause to believe that thing but not otherwise.” ‘Reason to believe’ contemplates an objective determination based on intelligent care and evaluation as distinguished from a purely subjective consideration. It has to be and must be that of an honest and reasonable person based on relevant material and circumstances.*

**ప్రశ్న 7.‘తనిఖీ లేదా శోధన, స్వాధీనం’ కోసం అనుమతి జారీకి ముందు ‘నమ్మదగిన కారణాలను’ తప్పని సరిగా సంబంధిత అధికారి లిఖితపూర్వకంగా నమోదు చేయాలా?**

**జవాబు:** శోధనకు అనుమతి జారీచేసే ముందు సదరు అధికారి తన నమ్మకానికి మూలమైన కారణాలను ప్రకటించాల్సిన అవసరం లేదు. అయితే, ఏ ఆధారాలు, సమాచారంవల్ల తనకు ఆ నమ్మకం ఏర్పడిందో దానిగురించి వెల్లడించాలి. ప్రతి కేసులోనూ నమ్మదగిన కారణాల నమోదు తప్పనిసరి కాదు. కానీ, శోధనాధికార పత్రం (search warrant) జారీకి ముందు ఆధారాలు/సమాచారం వగైరాలను నమోదు చేయడం మంచిది.

**Q 7. Is it mandatory that such ‘reasons to believe’ has to be recorded in writing by the proper officer, before issuing authorization for Inspection or Search and Seizure?**

***Ans.** Although the officer is not required to state the reasons for such belief before issuing an authorization for search, he has to disclose the material on which his belief was formed. ‘Reason to believe’ need not be recorded invariably in each case. However, it would be better if the materials / information etc. are recorded before issue of search warrant or before conducting search.*

**ప్రశ్న 8. 'శోధనాధికార పత్రం' అంటే ఏమిటి.. అందులో ఏయే అంశాలుంటాయి?**

**జవాబు:** శోధన నిర్వహణకు ఇచ్చే లిఖితపూర్వక అనుమతినే సాధారణంగా శోధనాధికార పత్రం అంటారు. సంయుక్త కమిషనర్ లేదా అంతకన్నా ఉన్నతాధికారి దీన్ని జారీచేయగల సముచిత అధికారులు. శోధనకు దారితీసిన సహేతుక నమ్మకం ఉన్నట్లు సదరు పత్రం సూచించాలి. శోధనాధికార పత్రంలో దిగువ పేర్కొన్న వివరాలు తప్పక ఉండాలి:-

I. సంబంధిత చట్ట నిబంధనల ఉల్లంఘన స్వభావం;
II. శోధించాల్సిన ప్రదేశం;
III. శోధనకు అనుమతి పొందిన వ్యక్తి పేరు, హోదా;
IV. శోధనాధికార పత్రం జారీచేసిన అధికారి పేరు, హోదా, గుండ్రని అధికార ముద్ర (round seal);
V. జారీచేసిన ప్రదేశం, తేదీ;
VI. శోధనాధికార పత్రం వరుస సంఖ్య;
VII. చెల్లుబాటు కాలం... (ఒకరోజు, రెండు రోజులు వగైరా వివరం)

**Q 8. What is a Search Warrant and what are its contents?**

***Ans.*** *The written authority to conduct search is generally called search warrant. The competent authority to issue search warrant is an officer of the rank of Joint Commissioner or above. A search warrant must indicate the existence of a reasonable belief leading to the search. Search Warrant should contain the following details:*

*i. the violation under the Act, ii. the premise to be searched,*

*iii. the name and designation of the person authorized for search,*

*iv. the name of the issuing officer with full designation along with his round seal,*

*v. date and place of issue,*

*vi. serial number of the search warrant,*

*vii. period of validity i.e. a day or two days etc.*

**ప్ర 9: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్ట నిబంధనల కింద వస్తువుల జప్తు పరిస్థితి ఎప్పుడు ఏర్పడుతుంది?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 130 ప్రకారం ఒక వ్యక్తి కిందివిధంగా చేసినప్పుడు వస్తువుల జప్తు పరిస్థితి ఏర్పడుతుంది:-

I. ఈ చట్టంలోని నియమాలు లేదా నిబంధనలకు విరుద్ధంగా పన్ను ఎగవేతకు దారితీసే విధంగా ఏవైనా వస్తువుల సరఫరా లేదా స్వీకరణకు పాల్పడినప్పుడు;

II. ఈ చట్టం కింద పన్ను విధించదగిన ఏవైనా వస్తువులను లెక్కల్లో చూపనప్పుడు;

III. నమోదుకు దరఖాస్తు చేసుకోకుండానే ఈ చట్టం కింద పన్ను విధించదగిన వస్తువులను సరఫరా చేసినప్పుడు;

IV. పన్ను ఎగవేసే ఉద్దేశంతో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాలు, వాటిలోని నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా చర్యలకు పాల్పడినప్పుడు.

**Q 9. When do goods become liable to confiscation under the provisions of CGST/SGST Act?**

***Ans***. *As per section 130 of SGST/SGST Act, goods become liable to confiscation when any person does the following:*

*(i) supplies or receives any goods in contravention of any of the provisions of this Act or rules made thereunder leading to evasion of tax;*

*(ii) does not account for any goods on which he is*

*liable to pay tax under this Act;*

*(iii) supplies any goods liable to tax under this Act*

*without having applied for the registration;*

*(iv) contravenes any of the provisions of the CGST/ SGST Act or rules made*

*thereunder with intent to evade payment of tax.*

**ప్ర 10: ప్రామాణిక శోధన సందర్భంగా సంబంధిత అధికారి ఏయే అధికారాలను వినియోగించుకోవచ్చు?**

**జ:** నిర్దేశిత ప్రాంగణంలో శోధనతోపాటు అక్కడి వస్తువులు (జప్తు చేయదగినవి), పత్రాలు, పుస్తకాలు, పదార్థాలను (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద విచారణకు వచ్చేవి) స్వాధీనం చేసుకునే అధికారం శోధనాధికారికి ఉంది. శోధనకు అనుమతించిన ప్రదేశంలో ప్రవేశానికి ప్రతిఘటన ఎదురైనప్పుడు తలుపులు బద్దలు కొట్టే అధికారం ఉంది. అలాగే శోధన సమయంలో ఏవైనా వస్తువులు, ఖాతా-రికార్డు పుస్తకాలు లేదా పత్రాలు దాచినట్లు కనిపించే అలమరలు లేదా పెట్టెల తనిఖీకి తిరస్కరించినప్పుడు వాటిని బద్దలు కొట్టే అధికారం కూడా ఉంది. ఒకవేళ ప్రాంగణంలోకి ప్రవేశాన్ని నిరాకరిస్తే దాన్ని సీల్ చేయవచ్చు.

**Q 10. What powers can be exercised by an officer during valid search?**

***Ans.*** *An officer carrying out a search has the power to search for and seize goods (which are liable to confiscation) and documents, books or things (relevant for any proceedings under CGST/SGST Act) from the premises searched. During search, the officer has the power to break open the door of the premises authorized to be searched if access to the same is denied. Similarly, while carrying out search within the premises, he can break open any almirah or box if access to such almirah or box is denied and in which any goods, account, registers or documents are suspected to be concealed. He can also seal the premises if access to it denied.*

**ప్ర 11: శోధన నిర్వహణ ప్రక్రియ ఎలా ఉంటుంది?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 67 (10) నిర్దేశిస్తున్న ప్రకారం నేరశిక్షా స్మృతి (Cr.P.C)-1973 నిబంధనలకు అనుగుణంగా శోధన నిర్వహించాలి. శోధన నిర్వహణ ప్రక్రియను Cr.P.Cలో సెక్షన్ 100 వివరిస్తుంది.

**Q 11. What is the procedure for conducting search?**

***Ans.*** *Section 67(10) of CGST/SGST Act prescribes that searches must be carried out in accordance with the provisions of Code of Criminal Procedure, 1973. Section 100 of the Code of Criminal Procedure describes the procedure for search.*

**ప్ర 12: శోధన కార్యకలాపాల్లో ప్రాథమికంగా పాటించాల్సిన అంశాలేమిటి?**

**జ:** శోధన సందర్భంగా కింది సూత్రావళిని తప్పక పాటించాలి:-

- సముచిత అధికారి జారీచేసిన ప్రామాణిక శోధనాధికార పత్రం లేకుండా ఏ ప్రాంగణాన్నీ శోధించరాదు.
- నివాసాల్లో శోధన సందర్భంగా సదరు బృందంలో ఒక మహిళా అధికారి తప్పనిసరిగా ఉండాలి.
- శోధన ప్రారంభానికి ముందు ప్రాంగణ బాధ్యునికి తమ గుర్తింపు కార్డులను చూపడంద్వారా తామెవరో అధికారులు తప్పక తెలియజేయాలి.
- శోధన ప్రారంభానికి ముందు శోధనాధికారపత్రాన్ని ప్రాంగణ బాధ్యునికి చూపడంద్వారా దాన్ని అమలు చేయాలి. సదరు పత్రాన్ని చూసినందుకు రుజువుగా దానిపై ఆ వ్యక్తి సంతకం తీసుకోవాలి. అలాగే కనీసం ఇద్దరు సాక్షులతోనూ సంతకాలు చేయించాలి.
- స్థానిక నివాసులైన కనీసం ఇద్దరు స్వతంత్ర సాక్షుల సమక్షంలో శోధన నిర్వహించాలి. అటువంటి వ్యక్తులు అందుబాటులో లేకపోయినా/ఉండి కూడా అంగీకరించకపోయినా ఇతర ప్రాంతానికి చెందిన నివాసులను సాక్షులుగా ఉండాలని కోరవచ్చు. దీనికిముందే శోధన లక్ష్యాన్ని వారికి తప్పక వివరించాలి.
- శోధన ప్రక్రియ ప్రారంభానికి ముందు అధికారుల బృందంతోపాటు వారివెంట ఉన్న సాక్షులు కూడా సదరు ప్రాంగణ బాధ్యుడు తమను తనిఖీ చేసుకునే వీలు కల్పించాలి. అలాగే శోధన పూర్తయ్యాక కూడా మరోసారి తమను తనిఖీ చేయాల్సిందిగా ప్రాంగణ బాధ్యుడిని తప్పక కోరాలి.

- శోధన ప్రక్రియ ముగియగానే పంచనామా/మహజరును అక్కడికక్కడే తయారుచేయడం తప్పనిసరి. స్వాధీనం/అదుపులోకి తీసుకున్న అన్ని వస్తువులు, పత్రాల జాబితా రూపొందించి పంచనామా/మహజరుతో జతపరచాలి. పంచనామా/మహజరుతోపాటు స్వాధీనం/అదుపులోని వస్తువులు/పత్రాల జాబితాపై సాక్షులు, ప్రాంగణ యజమాని/బాధ్యులతో తప్పక సంతకాలు చేయించాలి. అటుపైన శోధనానుమతి ఇచ్చిన అధికారి/అధికారులు కూడా వాటిపై సంతకం చేయాలి.
- శోధన ముగిశాక దాని ఫలితాలపై నివేదికతోపాటు తాము అమలు చేసిన శోధనాధికారపత్రాన్ని అధికారుల బృందం యథాతథంగా దాన్ని జారీచేసిన అధికారికి తిరిగి సమర్పించాలి. శోధనలో పాల్గొన్న అధికారుల పేర్లను ఆ పత్రం వెనుక రాయవచ్చు.
- శోధనాధికార పత్రం జారీచేసే అధికారి వాటికి సంబంధించి జారీ/వాపసు పత్రాల వివరాలతో నమోదు పుస్తకాన్ని తప్పక నిర్వహించాలి. అలాగే అమలుచేసిన శోధనాధికార పత్రాలను నమోదుచేసి, భద్రపరచాలి.
- శోధనను నిర్ధారిస్తూ పంచనామా/మహజరు నకలును దాని అనుబంధంసహా ప్రాంగణ యజమాని/బాధ్యులకు అందజేసి, ఆ మేరకు రసీదు పొందాలి.

**Q 12. What are the basic requirements to be observed during Search operations?**

***Ans.*** *The following principles should be observed during*

*Search:*

*• No search of premises should be carried out without a valid search warrant issued by the proper officer.*

*• There should invariably be a lady officer accompanying the search team to residence.*

*• The officers before starting the search should disclose their identity by showing their identity cards to the person in-charge of the premises.*

*• The search warrant should be executed before the start of the search by showing the same to the person in-charge of the premises and his signature should be taken on the body of the search warrant in token of having seen the same. The signatures of*

*at least two witnesses should also be taken on the body of the search warrant.*

*• The search should be made in the presence of at least two independent witnesses of the locality. If no such inhabitants are available*

*/willing, the inhabitants of any other locality should be asked to be witness to the search. The witnesses should be briefed about the purpose of the search.*

*• Before the start of the search proceedings, the team of officers conducting the search and the accompanying witnesses should offer themselves for their personal search to the person in-charge of the premises being searched. Similarly, after the completion of search all the officers and the witnesses should again offer themselves for their personal search.*

*• A Panchnama / Mahazar of the proceedings of the search should necessarily be prepared on the spot. A list of all goods, documents recovered and seized/detained should be prepared and annexed to the Panchnama/Mahazar. The Panchnama / Mahazar and the list of goods/ documents seized/detained should invariably be signed by the witnesses, the in-charge/ owner of the premises before whom the search is conducted and also by the officer(s) duly authorized for conducting the search.*

*• After the search is over, the search warrant duly executed should be returned in original to the issuing officer with a report regarding the outcome of the search. The names of the officers who participated in the search may also be*

*written on the reverse of the search warrant.*

*• The issuing authority of search warrant should maintain register of records of search warrant issued and returned and used search warrants should be kept in records.*

*• A copy of the Panchnama / Mahazar along with its annexure should be given to the person in- charge/owner of the premises being searched under acknowledgement.*

**ప్ర 13: ఇతరత్రా పరిస్థితులలో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి వ్యాపార ప్రాంగణంలో ప్రవేశించవచ్చా?**

**జ:** ప్రవేశించవచ్చు. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 65కు అనుగుణంగానూ ప్రవేశం పొందవచ్చు. ఈ నిబంధన కింద సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ లేదా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (C&AG) తనిఖీ బృందానికి... లేదా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 66 కింద నియమితుడైన కాస్ట్ అకౌంటెంట్ లేదా చార్టర్డ్ అకౌంటెంట్‌లకు ఏ వ్యాపార ప్రాంగణంలోనికైనా అనుమతి ఉంటుంది. రాబడి ప్రయోజన రక్షణార్థం శోధనాధికార పత్రం జారీతో నిమిత్తం లేకుండా ఆడిట్, పరిశీలన, నిర్ధారణ, తనిఖీల నిర్వహణకు వీలు కల్పిస్తుంది.  అయితే, ఇందుకు సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ కమిషనర్ స్థాయిగల అధికారి లిఖితపూర్వక అనుమతిని జారీచేయాల్సి ఉంటుంది. పన్ను విధించదగిన వ్యక్తి తన ప్రధాన లేదా అదనపు వ్యాపార ప్రదేశంగా నమోదు చేయని వ్యాపార ప్రాంగణంలో ఆడిట్ లేదా ఖాతాల నిర్ధారణ చేయవలసిన ఖాతా పుస్తకాలు, పత్రాలు, కంప్యూటర్లు వంటివి కలిగి ఉంటే అక్కడ ప్రవేశించేందుకు ఈ నిబంధన వెసులుబాటు కల్పిస్తుంది.

**Q 13. Can a CGST/SGST officer access business premises under any other circumstances?**

***Ans.*** *Yes. Access can also be obtained in terms of Section 65 of CGST/SGST Act. This provision of law is meant to allow an audit party of CGST/SGST or C&AG or a cost accountant or chartered accountant nominated under section 66 of CGST/SGST Act, access to any business premises without issuance of a search warrant for the purposes of carrying out any audit, scrutiny, verification and checks as may be necessary to safeguard the interest of revenue. However, a written authorization is to be issued by an officer of the rank of Commissioner of CGST or SGST. This provision facilitates access to a business premise which is not registered by a taxable person as a principal or additional place of business but has books of accounts, documents, computers etc. which are required for audit or verification of accounts of a taxable person.*

**ప్ర 14: 'స్వాధీనం' (Seizure) అనే పదానికి అర్థమేమిటి?**

**జ:** జీఎస్టీ చట్టంలో 'స్వాధీనం' అనే పదాన్ని ఇతమిత్థంగా నిర్వచించలేదు. 'లా లెక్సికాన్ నిఘంటువు' నిర్వచనం ప్రకారం 'స్వాధీనం' అంటే... ఎవరైనా వ్యక్తికి చెందిన సొత్తును ఒక అధికారి చట్టబద్ధ ప్రక్రియద్వారా తన అదుపులోకి తీసుకోవడమే. సాధారణంగా యజమాని లేదా సంరక్షకుడుగా వ్యవహరించే వ్యక్తులు సదరు ఆస్తిని వదిలిపెట్టడానికి నిరాకరించే పక్షంలో వారి అభీష్టానికి విరుద్ధంగా బలప్రయోగంతో దాన్ని స్వాధీనం చేసుకోవడంగా దీన్ని అర్థం చేసుకోవచ్చు.

**Q 14. What is meant by the term 'Seizure'?**

***Ans.*** *The term 'seizure' has not been specifically defined in the GST Law. In Law Lexicon Dictionary, 'seizure' is defined as the act of taking possession of property by an officer under legal process. It generally implies taking*

*possession forcibly contrary to the wishes of the owner of the property or who has the possession and who was unwilling to part with the possession.*

**ప్ర 15: వస్తువులు, రవాణా సాధనాలను అదుపులోకి తీసుకునే అధికారమేదైనా జీఎస్టీ చట్టాలకు ఉందా?**

**జ:** ఉంది... సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 129 కింద ఒక అధికారికి రవాణా సాధనాలు (లారీ లేదా మరేదైనా వాహనం)సహా వాటిలో తరలిస్తున్న వస్తువులు/సరుకులను స్వాధీనం చేసుకునే అధికారం ఉంది. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ నిబంధనలకు విరుద్ధంగా రవాణా లేదా మార్గమధ్యంలో నిల్వ చేసిన అటువంటి వస్తువులను ఇలా స్వాధీనం చేసుకోవచ్చు. అదేవిధంగా ఖాతాల్లో చూపకుండా దాచిన లేదా నిల్వచేసిన వస్తువులను కూడా స్వాధీనం చేసుకోవచ్చు. వాటిపై వర్తించే పన్ను చెల్లింపు లేదా అందుకు సమానమైన మొత్తానికి హామీని సమర్పించిన తర్వాత అటువంటి వస్తువులు, వాహనాలను విడుదల చేయవచ్చు.

**Q 15. Does GST Act(s) have any power of detention of goods and conveyances?**

**Ans.** *Yes, under Section 129 of CGST/SGST Act, an officer has power to detain goods along with the conveyance (like a truck or other types of vehicle) transporting the goods. This can be done for such goods which are being transported or are stored in transit in violation of the provisions of CGST/SGST Act. Goods which are stored or are kept in stock but not accounted for can also be detained. Such goods and conveyance shall be released after payment of applicable tax or upon furnishing security of equivalent amount.*

**ప్రశ్న 16: స్వాధీనం (సీజర్), అదుపులో ఉంచుకోవడం (డిటెన్షన్) అన్న చట్టపరమైన పదాలకు తేడా ఏమిటి?**

**జవాబు:** ఒక నిర్ణీత సమయంలో ఒక ఆస్తిపై దాని యజమానికీ లేదా అధీనంలో ఉన్న వ్యక్తికీ ఉన్న స్వీకార హక్కును చట్టపరమైన ఆదేశాలు /నోటీసు ద్వారా తిరస్కరిస్తే దానిని అదుపులో ఉంచుకోవడం (డిటెన్షన్) అని అంటాం. స్వాధీనం (సీజర్) అంటే ఆస్తిని డిపార్టుమెంటు పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవడమే. వస్తువులను స్వాధీనం చేసుకోవాల్సి రావచ్చన్న సందేహం వచ్చినపుడు డిటెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తారు. విచారణ, పరిశోధనల తర్వాత స్వాధీనం తప్పదన్న నమ్మకానికి  వచ్చినపుడు స్వాధీన (సీజర్) ఆదేశాలను ఇస్తారు.

**Q 16. What is the distinction in law between 'Seizure' and 'Detention'?**

***Ans***. *Denial of access to the owner of the property or the person who possesses the property at a particular point of time by a legal order/notice is called detention. Seizure is taking over of actual possession of the goods by the department. Detention order is issued when it is suspected that the goods are liable to confiscation. Seizure can be made only on the reasonable belief which is arrived at after inquiry/investigation that the goods are liable to confiscation.*

**ప్ర 17: 'శోధన లేదా స్వాధీనం'పై జీఎస్టీ చట్టాల్లో కల్పించిన రక్షణలేమిటి?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 67 కింద శోధన, స్వాధీనాలకు సంబంధించిన రక్షణలేమిటంటే:-

i) స్వాధీన వస్తువులు లేదా పత్రాలను వాటి పరిశీలనకు అవసరమైనదానికన్నా ఎక్కువ కాలం అదుపులో ఉంచుకోరాదు;

ii) ఏ వ్యక్తినుంచి పత్రాలను స్వాధీనం చేసుకున్నారో ఆ వ్యక్తి వాటి ఫొటో నకళ్లను తీసుకోవచ్చు;

iii) వస్తువుల స్వాధీనం తర్వాత ఆరు నెలల్లోగా సంబంధిత వ్యక్తికి నోటీసు జారీచేయని పక్షంలో ఆ వస్తువులను వాపసు చేయాల్సి ఉంటుంది. ఈ 6 నెలల వ్యవధిని సమర్థనీయ కారణాలుంటే గరిష్ఠంగా మరో 6 నెలలదాకా పొడిగించవచ్చు;

iv) స్వాధీనం చేసుకున్న వస్తువుల జాబితాను సదరు స్వాధీనాధికారి రూపొందించాలి;

v) సీజీఎస్టీ నిబంధనల కింద నిర్దేశించే నిర్దిష్ఠ వర్గాల వస్తువులలో (త్వరగా పాడయ్యేవి, ప్రమాదకరమైనవి) ఉంటే స్వాధీనం చేసుకున్న తక్షణం వాటి వ్యవహారాన్ని పరిష్కరించాల్సి ఉంటుంది;

vi) Cr.P.C-1973లో శోధన, స్వాధీనాలకు సంబంధించిన నిబంధనలను వర్తింపజేయాలి. అయితే, Cr.P.Cలోని సెక్షన్ 165కిందగల ఉప సెక్షన్ (5)కు సంబంధించి ఓ ముఖ్యమైన సవరణ ఏమిటంటే... శోధనలో భాగంగా తయారుచేసిన రికార్డు నకళ్లను నేర విచారణ సాధికారతగల సమీపంలోని మేజిస్ట్రేట్‌కు పంపటానికి బదులుగా వాటిని సీజీఎస్టీ ముఖ్య కమిషనర్/కమిషనర్‌తోపాటు ఎస్జీఎస్టీ కమిషనర్‌కు పంపాలి.

**Q 17. What are the safeguards provided in GST Act(s) in respect of Search or Seizure?**

***Ans.*** *Certain safeguards are provided in section 67 of CGST/SGST Act in respect of the power of search or seizure. These are as follows:*

*i. Seized goods or documents should not be retained beyond the period necessary for their examination;*

*ii. Photocopies of the documents can be taken by the person from whose custody documents are seized;*

iii. *For seized goods, if a notice is not issued within six months of its seizure, goods shall be returned to the person from whose possession it was seized. This period of six months can be extended on justified grounds up to a further period of maximum six months;*

*iv. An inventory of seized goods shall be made by the seizing officer;*

*v. Certain categories of goods to be specified under CGST Rules (such as perishable, hazardous etc.) can be disposed of immediately after seizure;*

*vi. Provisions of Code of Criminal Procedure 1973 relating to search and seizure shall apply. However, one important modification is in relation to sub-section (5) of section 165 of Code of Criminal Procedure – instead of sending copies of any record made in course of search to the nearest Magistrate empowered to take cognizance of the offence, it has to be sent to the Principal Commissioner/ Commissioner of CGST/ Commissioner of SGST.*

**ప్ర 18: పన్ను విధించదగిన వస్తువుల రవాణా సందర్భంగా ప్రత్యేక పత్రాలేవైనా రవాణాదారు తనవద్ద ఉంచుకోవాలా?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 68 కింద రవాణా వాహన బాధ్యుడు అప్పగించాల్సిన వస్తువుల (consignment) విలువ నిర్దిష్ట మొత్తంకన్నా ఎక్కువైతే వాటికి సంబంధించి నిర్దేశిత పత్రాన్ని తనవద్ద ఉంచుకోవాల్సి రావచ్చు.

**Q 18. Is there any special document required to be carried during transport of taxable goods?**

***Ans.*** *Under section 68 of CGST /SGST Act, a person in charge of a conveyance carrying any consignment of goods of value exceeding a specified amount may be required to carry a prescribed document as prescribed in the E way Bill Rules.*

**ప్ర 19: 'నిర్బంధం' (Arrest) అనే పదానికి అర్థమేమిటి?**

**జ:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలో 'నిర్బంధం' అనే పదాన్ని నిర్వచించలేదు. అయితే, న్యాయస్థానాల తీర్పుల మేరకు... 'ఏదైనా చట్టబద్ధ సంస్థ లేదా ఆజ్ఞానుసారం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం'గా పరిగణించవచ్చు. మరో మాటలో చెబితే... అధికారంద్వారా లేదా చట్టబద్ధ అనుమతి పత్రం లేకుండానైనా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, స్వేచ్ఛను అరికట్టడాన్ని 'నిర్బంధం'గా చెప్పవచ్చు.

**Q 19. What is meant by the term "arrest"?**

***Ans.*** *The term 'arrest' has not been defined in the CGST/SGST Act. However, as per judicial pronouncements, it denotes 'the taking into custody of a person under some lawful command or authority'. In other words, a person is said to be arrested when he is taken and restrained of his liberty by power or colour of lawful warrant.*

**ప్ర 20: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద ఎవరినైనా 'నిర్బంధం'లోకి తీసుకునే అనుమతిని సముచిత అధికారి ఏ సందర్భాల్లో ఇవ్వగలరు?**

**జ:** ఎవరైనా వ్యక్తి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాల్లోని సెక్షన్ 132 (1) (ఎ), (బి), (సి), (డి) లేదా 132(2) నిబంధన కింద నిర్దిష్ట శిక్షార్హ నేరం చేసినట్లు నమ్మదగిన కారణాలున్న పక్షంలో అతడి నిర్బంధం కోసం సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ కమిషనర్ తమ కింది సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారికి అనుమతి ఇవ్వవచ్చు. ఒక వ్యక్తి పన్ను ఎగవేత మొత్తం రూ.2 కోట్లకన్నా ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ఏదైనా నేరంపై సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద దోషిగా తేలితేనే నిర్బంధించడం సాధ్యమని దీని అర్థం.

**Q 20. When can the proper officer authorize 'arrest' of any person under CGST / SGST Act?**

***Ans.*** *The Commissioner of CGST/SGST can authorize a CGST/SGST officer to arrest a person if he has reasons to believe that the person has committed an offence attracting a punishment prescribed under section 132(1) (a), (b), (c), (d) or Sec 132(2) of the CGST/SGST Act. This essentially means that a person can be arrested only where the tax evasion is more than 2 crore rupees or where a he has been convicted earlier under CGST Act.*

**ప్రశ్న 21: నిర్బంధంలో ఉన్న వ్యక్తికి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద కల్పించిన రక్షణలు ఏమిటి?**

**జవాబు: నిర్బంధంలో ఉన్న వ్యక్తికి సెక్షన్ 69 కింద నిర్దేశిత రక్షణలేమిటంటే:-**

**ఎ) విచారణార్హమైన నేరానికి పాల్పడినందుకు నిర్బంధితుడైతే అతని నిర్బంధానికిగల కారణాలేమిటో లిఖిత పూర్వకంగా తెలియజేయాలి. అలాగేనిర్బంధించిన 24 గంటల్లోగా కోర్టులో హాజరుపరచాలి;**

**(i) విచారణార్హం కాని, బెయిలు ఇవ్వదగిన నేరానికి నిర్బంధితుడైతే సీజీఎస్టీ/ఎఎస్ఎస్టీ ఉప/సహాయ కమిషనర్ అతడిని విడుదల చేయవచ్చు. ఈ సందర్భంగా Cr.P.C-1973లోని సెక్షన్ 436 కింద ఒక పోలీసు స్టేషన్ ఇన్చార్జ్ అధికారి అనుసరించాల్సిన నిబంధనలనే పాటించాలి.**

**(ii) అన్ని రకాల నిర్బంధాలకూ సంబంధించి Cr.P.C-1973ను తప్పక అనుసరించాలి.**

**Q 21. What are the safeguards provided under CGST /SGST Act for a person who is placed under arrest?**

***Ans.*** *There are certain safeguards provided under section 69 for a person who is placed under arrest. These are:*

a. *If a person is arrested for a cognizable offence, he must be informed in writing of the grounds of arrest and he must be produced before a magistrate within 24 hours of his arrest;*

i. *If a person is arrested for a non-cognizable and bailable offence, the Deputy/ Assistant Commissioner of CGST/SGST can release him on bail and*

*he will be subject to the same provisions as an officer in-charge of a police station under section 436 of the Code of Criminal Procedure, 1973;*

ii. *All arrest must be in accordance with the provisions of the Code of Criminal Procedure, 1973 relating to arrest.*

### ప్రశ్న 22. నిర్బంధానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?

**జవాబు:** నిర్బంధానికి సంబంధించి Cr.P.C-1973 (2 of 1974)లోని నిబంధనల తోపాటు ఆ తదుపరి ప్రక్రియకు తప్పక కట్టుబడాలి. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ క్షేత్రస్థాయి అధికారులందరూ Cr.P.C-1973 నిబంధనలను పూర్తిగా తెలుసుకుని ఉండాలి. వీటిలో సెక్షన్ 57 కింద కీలకమైన నిబంధన ఒకటి ఉంది. నిర్బంధానుమతి పత్రం (Warrant) లేకుండా నిర్బంధించిన వ్యక్తిని కేసు పరిస్థితులు నిర్దేశించే సహేతుక కాలానికి మించి అదుపులో ఉంచుకోరాదు. అంటే ఈ వ్యవధి (నిర్బంధించిన ప్రదేశం నుంచి కోర్టులో హాజరుపరచేందుకు పట్టే ప్రయాణ కాలంసహా) 24 గంటలు మించ రాదు. వారంట్ లేకుండా అరెస్టు చేసిన అధికారి సదరు నిర్బంధితుడిని Cr.P.Cసెక్షన్ 56 నిర్దేశిస్తున్న ఈ వ్యవధిలోగా సంబంధిత అధికార పరిధిగల మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి. డి.కె.బసు-పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య 1997 నాటి (1) SCC 416 కేసులో గౌరవనీయ సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇస్తూ అరెస్టుల సమయంలో అనుసరించాల్సిన నిర్దిష్ట మార్గదర్శకాలను జారీచేసింది. ఇవి పోలీసులను ఉద్దేశించి జారీచేసినవే అయినా అరెస్టు అధికారంగల అన్ని శాఖలూ వీటిని పాటించాల్సి ఉంది. అవేమిటంటే:-

i. నిర్బంధంతోపాటు నిర్బంధితులను ప్రశ్నించే (interrogation) బాధ్యతలుగల పోలీసు సిబ్బంది తమతమ పేర్లు, హోదాలతో కూడిన కచ్చితమైన గుర్తింపు స్పష్టంగా కనిపించేలా చొక్కాలపై ప్రదర్శించాలి. ఆ బాధ్యతలలోగల పోలీసు బృందంలోని అందరి వివరాలనూ రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

ii. అరెస్టు చేసే సమయంలో సదరు పోలీసు అధికారి ‘నిర్బంధం మహజరు’ తయారుచేసి అరెస్టు తేదీ, సమయం నమోదుతోపాటు కనీసం ఒక సాక్షితో దానిపై సంతకం చేయించాలి. సాక్షి సంతకం చేసేవారు నిర్బంధితుడి కుటుంబసభ్యుడు లేదా గౌరవనీయుడైన ఆ ప్రాంత నివాసి అయి ఉండవచ్చు. అంతేగాక దానిపై నిర్బంధితుడు ధ్రువీకరణ సంతకం చేయాలి.

iii. అరెస్టయిన లేదా అదుపులోకి తీసుకోబడిన వ్యక్తిని పోలీసు స్టేషన్ లేదా ప్రశ్నించే కేంద్రం లేదా స్టేషన్ నిర్బంధపు గది (లాకప్)లో బంధించే పక్షంలో అరెస్టు సమాచారంసహా ఎక్కడుంచిందీ వీలైనంత త్వరగా కనీసం ఒక్క వ్యక్తికైనా ఎరుకపరచాలి. ఆ ఒక్క వ్యక్తి నిర్బంధం మహజరులో సాక్షి సంతకం చేసిన స్నేహితుడు లేదా బంధువు లేదా పరిచయస్థుడు లేదా శ్రేయోభిలాషి కానిపక్షంలో అలాంటివాడై ఉండాలి.

iv. నిర్బంధితుడి తదుపరి స్నేహితుడు, బంధువు.. ఆ జిల్లా లేదా పట్టణం వెలుపల నివసిస్తున్నట్లయితే అరెస్టు చేసిన 8 నుంచి 12 గంటల్లోగా సదరు సమయం, ప్రాంతం, నిర్బంధించే ప్రదేశం గురించి పోలీసులు తప్పనిసరిగా వారితోపాటు సంబంధిత పోలీసు స్టేషనుకు జిల్లా న్యాయసహాయ సంస్థద్వారా టెలిగ్రాఫిక్ పద్ధతిలో సమాచారం అందించాలి.

v. నిర్బంధించే ప్రదేశంలోని దినచర్య పుస్తకంలో సదరు వ్యక్తి అరెస్టు వివరాలతోపాటు ఆ సమాచారం తెలియపరచిన అతడి తదుపరి

స్నేహితుడుసహా ఏయే పోలీసు అధికారుల అదుపులో ఉన్నదీ తెలిపేలా వారి పేర్లు, ఇతర వివరాలు కూడా నమోదు చేయాలి.

vi. అరెస్టు సమయంలో నిర్బంధితులను తప్పక, లేదా వారి విజ్ఞప్తి మేరకు కూడా పరీక్షించి అతని/ఆమె శరీరంపై చిన్నాపెద్ద గాయాలేవైనా కనిపిస్తే వాటిని అక్కడికక్కడే నమోదు చేయాలి. దీనిపై 'తనిఖీ మహజరు' తయారుచేసి నిర్బంధితులతోపాటు పోలీసు అధికారి కూడా సంతకం చేశాక, నకలును వారికి అందజేయాలి.

vii. అరెస్టు చేసిన అధికారులు అతడిని తమ అదుపులో ఉంచుకున్న పక్షంలో సుశిక్షితుడైన వైద్యుడితో ప్రతి 48 గంటలకొకసారి వైద్య పరీక్షలు చేయించాలి. సదరు వైద్యుడు సంబంధిత రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ఆరోగ్య సేవల సంచాలకుడు నియమించిన ఆమోదిత వైద్యుల బృందంలోని వారై ఉండాలి. అంతేకాకుండా సంచాలకుడు ఇలాంటి వైద్యుల బృందాన్ని తాలూకా, జిల్లాస్థాయిలో కూడా నియమించి జాబితాను రూపొందించాలి

viii. నిర్బంధ మహజరుసహా పైన పేర్కొన్న అన్ని పత్రాల నకళ్లను మేజిస్ట్రేట్ రికార్డుల కోసం పంపాలి.

ix. ప్రశ్నించే సమయం మొత్తం కాకపోయినా ఎంతో కొంత సమయంపాటు నిర్బంధితుడు తన న్యాయవాదిని కలుసుకునేందుకు అనుమతించాలి

x. అన్ని రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లో పోలీసు కంట్రోలు రూము ఉండాలి. అరెస్టు చేసే అధికారులు నిర్బంధితులకు సంబంధించిన అరెస్టు, నిర్బంధిత ప్రదేశాల సమాచారాన్ని 12 గంటల్లోగా అక్కడికి

అందజేయాలి. సదరు సమాచారాన్ని కంట్రోలు రూములు

ప్రస్ఫుటంగా కనిపించేలా నోటీసు బోర్డులో ప్రదర్శించాలి.

**Q 22. What are the precautions to be taken during arrest?**

***Ans.*** *The provisions of the Code of Criminal Procedure,*

*1973 (2 of 1974) relating to arrest and the procedure thereof must be adhered to. It is therefore necessary that all field officers of CGST/SGST be fully familiar with the provisions of the Code of Criminal Procedure, 1973.*

*One important provision to be taken note of is section 57 of Cr.P.C., 1973 which provides that a person arrested without warrant shall not be detained for a longer period than, under the circumstances of the case, is reasonable but this shall not exceed twenty-four hours (excluding the journey time from place of arrest to the Magistrate's court). Within this period, as provided under section 56 of Cr.PC. the person making the arrest shall send the person arrested without warrant before a Magistrate having jurisdiction in the case.*

*In a landmark judgment in the case of D.K. Basu v. State*

*of West Bengal reported in 1997 (1) SCC 416, the Hon'ble Supreme Court has laid down specific guidelines required to be followed while making arrests. While this is in relation to police, it needs to be followed by all departments having power of arrest. These are as under:*

*i. The police personnel carrying out the arrest and handling the interrogation of the arrestee should bear accurate, visible and clear identification and name tags with their designations. The particulars of all such police personnel who handle interrogation of the arrestee must be recorded in a register.*

*ii. The police officer carrying out the arrest shall prepare a memo of arrest at the time of arrest and such memo shall be attested by at least one witness, who may be either a member of the family of the arrestee or a respectable person of the locality from where the arrest is made. It shall also be counter signed by the arrestee and shall contain the time and date*

*of arrest.*

*iii. A person who has been arrested or detained and is being held in custody in a police station or interrogation center or other lock up, shall be entitled to have one friend or relative or other person known to him or having interest in his welfare being informed, as soon as practicable, that he has been arrested and is being detained at the particular place, unless the attesting witness of the memo of arrest is himself such a friend or a relative of the arrestee.*

*iv. The time, place of arrest and venue of custody of an arrestee must be notified by the police where the next friend or relative of the arrestee lives outside the district or town through the Legal Aid*

*Organization in the District and the police station of the area concerned telegraphically within a period of 8 to 12 hours after the arrest.*

*v. An entry must be made in the diary at the place of detention regarding the arrest of the person which shall also disclose the name of the next friend of the person who has been informed of the arrest and the names and particulars of the police officials in whose custody the arrestee is.*

*vi. The arrestee should, where he so requests, be also examined at the time of his arrest and major and minor injuries, if any present on his/her body, must be recorded at that time. The 'Inspection Memo' must be signed both by the arrestee and the police officer effecting the arrest and its copy provided to the arrestee.*

*vii. The arrestee should be subjected to medical examination by the trained doctor every 48 hours during his detention in custody by a doctor on the panel of approved doctors appointed by Director, Health Services of the concerned State or Union Territory, Director, Health Services should prepare such a panel for all Tehsils and Districts as well.*

*viii. Copies of all the documents including the memo of arrest, referred to above, should be sent to the Magistrate for his record.*

*ix. The arrestee may be permitted to meet his lawyer during interrogation, though not throughout the interrogation.*

*x. A police control room should be provided at all district and State headquarters where information regarding the arrest and the place of custody of the arrestee shall be communicated by the officer causing the*

*arrest, within 12 hours of effecting the arrest and at the police control room it should be displayed on a conspicuous notice board.*

**ప్రశ్న 23. అరెస్టుపై కేంద్ర ఎగుమతి-దిగుమతి సుంకాల బోర్డు (CBEC) అనుసరించే విస్తృత మార్గదర్శకాలేమిటి?**

**జవాబు:** కేసుల స్వభావం, నేర తీవ్రత, ఎగవేసిన సుంకం లేదా తప్పుదోవన వినియోగించుకున్న పన్ను మినహాయింపు పరిమాణంతోపాటు ఆధారాల స్వభావం, సాక్ష్యాలు తారుమారుచేసే అవకాశాలు, సాక్షులను ప్రభావితం చేయడం, దర్యాప్తులో సహకారం వగైరాలన్నటినీ ప్రతి కేసులోనూ దేనికదిగా పరిగణించి అరెస్టుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అరెస్టు అధికారం ప్రయోగించే ముందు జాగ్రత్తగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలివే:-

I. నేరంపై సముచిత దర్యాప్తు జరిగిందని నిర్ధారించుకోవాలి;
II. అటువంటి వ్యక్తి అదృశ్యం కాకుండా చూడాలి;
III. వస్తువుల వ్యవస్థీకృత దొంగరవాణా, గోప్యతద్వారా దిగుమతి సుంకం ఎగవేతతో ముడిపడిన కేసులు;
IV. దొంగపేర్లతో, ఉనికిలో లేని వ్యక్తులు/సంస్థల పేర్లతో ప్రచ్ఛన్న/బినామీ, ఎగుమతి/దిగుమతులకు పాల్పడే ఘరానా మోసగాళ్లు లేదా కీలక ఆపరేటర్లు వగైరా;
V. సుంకం ఎగవేత ఉద్దేశం ప్రస్ఫుటం కావడం, అపరాధచింతన/నేర మనస్తత్వం, స్పష్టంగా తెలిసే సందర్భాలు;
VI. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశాలను తప్పించడం;
VII. సాక్షులను బెదిరించడం లేదా ప్రభావితం చేయడం;
VIII. భారీస్థాయిలో సుంకం లేదా సేవాపన్ను... కనిష్ఠంగా కోటి

రూపాయలకు మించి.. ఎగవేత

**Q 23. What are the broad guidelines for arrest followed in CBEC?**

***Ans.*** *Decision to arrest needs to be taken on case-to- case basis considering various factors, such as, nature and gravity of offence, quantum of duty evaded or credit wrongfully availed, nature and quality of evidence, possibility of evidences being tampered with or witnesses being influenced, cooperation with the investigation, etc. Power to arrest has to be exercised after careful consideration of the facts of the case which may include:*

*i. to ensure proper investigation of the offence;*

*ii. to prevent such person from absconding;*

*iii. cases involving organized smuggling of goods or*

*evasion of customs duty by way of concealment;*

*iv. master minds or key operators effecting proxy/ benami imports/exports in the name of dummy or non-existent persons/IECs, etc.;*

*v. where the intent to evade duty is evident and element of mensrea/guilty mind is palpable;*

*vi. prevention of the possibility of tampering with*

*evidence;*

*vii. intimidating or influencing witnesses; and*

*viii. large amounts of evasion of duty or service tax at least exceeding one crore rupees.*

**ప్రశ్న 24. కేసు పెట్టదగిన (cognizable) నేరమంటే ఏది?**

**జవాబు:** కేసు పెట్టదగిన నేరమంటే సాధారణంగా తీవ్ర నేరాల విభాగంలోకి వచ్చేవన్న మాట. ఇటువంటి వాటిపై పోలీసు అధికారికి నిర్బంధ అనుమతి పత్రం లేకుండా అరెస్టు చేయగల, కోర్టు అనుమతితో నిమిత్తం లేకుండా దర్యాప్తు ప్రారంభించగల అధికారాలుంటాయి. జీఎస్టీ ప్రత్యేక చట్టం కనుక, ఈ చట్టం కింద అధికారం ఉన్నవారు

మాత్రమే పై విధంగా చర్యలు తీసుకోగలుగుతారు.

**Q 24. What is a cognizable offence?**

***Ans.*** *Generally, as per Cr. PC, cognizable offence means serious category of offences in respect of which a police officer has the authority to make an arrest without a warrant and to start an investigation with or without the permission of a court. However, GST being a special legislation, only the officers, duly empowered under the Act can act as above.*

**ప్రశ్న 25: కేసు పెట్టనవసరం లేని నేరం అంటే?**

**జవాబు:** కేసు పెట్టనవసరం లేని నేరాలు అంటే... తక్కువ తీవ్రత ఉన్న నేరాలు చేయడం. ప్రత్యేక చట్టాలు అనుమతిస్తే తప్ప, ముందస్తు అనుమతి (వారెంటు) లేకుండా పోలీసు అధికారి ఒక వ్యక్తిని అరెస్టు చేయడంగానీ, కోర్టు అనుమతి లేనిదే, విచారణ నిర్వహించడంగానీ చేయలేరు.

**Q 25. What is a non-cognizable offence?**

***Ans****. Non-cognizable offence means relatively less serious offences in respect of which a police officer does not have the authority to make an arrest without a warrant and an investigation cannot be initiated without a court order, except as may be authorized under special legislation.*

**ప్రశ్న 26: సీజీఎస్టీ చట్టం కింద విచారణార్హమైన (cognizable), విచారణార్హం కాని (Non-cognizable) నేరాలంటే ఏవి?**

**జవాబు:** సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 132 ప్రకారం... పన్ను విధించదగిన వస్తువులు, సేవలు లేదా రెండింటిమీదా ఎగవేసిన పన్నుమొత్తం లేదా తప్పుదోవలో వినియోగించుకున్న ఐటీసీ మొత్తం లేదా తప్పుదోవన పొందిన పన్ను వాపసు మొత్తం రూ.5 కోట్లకు మించితే అది విచారణార్హమైన, బెయిలుకు వీల్లేని నేరంగా పరిగణించాలి. ఇలాంటివి మినహా ఇతరత్రా నేరాలు విచారణార్హం కానివి, బెయిలు ఇవ్వదగినవిగా పరిగణనలోకి వస్తాయి.

**Q 26. What are cognizable and non-cognizable offences under CGST Act?**

***Ans.*** *In section 132 of CGST Act, it is provided that the offences relating to taxable goods and /or services where the amount of tax evaded or the amount of input tax credit wrongly availed or the amount of refund wrongly taken exceeds Rs. 5 crores, shall be cognizable and non-bailable. Other offences under the act are non-cognizable and bailable.*

**ప్రశ్న 27: సీజీఎస్టీ చట్టం కింద సముచిత అధికారి హాజరు ఉత్తర్వు (summons) ఎప్పుడు ఇవ్వగలరు?**

**జవాబు:** ఏ వ్యక్తినైనా తన ఎదుట హాజరు కావాల్సిందిగా సమన్లు జారీచేసేందుకు సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధీకృత అధికారికి సదరు చట్టంలోని సెక్షన్ 70 అధికారమిచ్చింది. సాక్ష్యమివ్వడానికి లేదా ఏదైనా పత్రం, వస్తువు సమర్పణకు లేదా సదరు అధికారి నిర్వహించే విచారణకు హాజరు కావాలంటూ ఇలా సమన్లు ఇవ్వవచ్చు. పత్రాలు, ఇతర వస్తువులను కలిగి ఉన్న, నియంత్రిస్తున్న వ్యక్తి వాటిలో నిర్దేశిత పత్రాలను, వస్తువులను సమర్పించడానికి లేదా నిర్దేశిత అంశానికి సంబంధించిన అన్ని పత్రాలను, వస్తువులను సమర్పించేందుకూ సమన్లు జారీచేయవచ్చు.

**Q 27. When can the proper officer issue summons under CGST Act?**

***Ans.*** *Section 70 of CGST/SGST Act gives powers to a duly authorized CGST/SGST officer to call upon a person by issuing a summon to present himself before the officer issuing the summon to either give evidence or produce a document or any other thing in any inquiry which an officer is making. A summons to produce documents or other things may be for the production of certain specified documents or things or for the production of all documents or things of a certain description in the possession or under the control of the person summoned.*

**ప్రశ్న 28. తన ముందు హాజరుకావాల్సిందిగా ఉత్తర్వులు అందుకున్న వ్యక్తి బాధ్యతలు ఏమిటి?**

**జవాబు:** సమన్లు అందుకున్న వ్యక్తి... స్వయంగా హాజరుకావడంగానీ, లేదా తన ప్రతినిధిని పంపడంగానీ చెయ్యాలి. ఇది చట్టపరమైన బాధ్యత. సమన్లు జారీ చేసిన

అధికారి ముందు పరిశీలనలో ఉన్న అంశానికి సంబంధించి నిజం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది. అందుకు సంబంధించిన పత్రాలు, ఇతరాలను అవసరమైతే సమర్పించాలి.

**Q 28. What are the responsibilities of the person so summoned?**

***Ans.*** *A person who is issued summon is legally bound to attend either in person or by an authorized representative and he is bound to state the truth before the officer who has issued the summon upon any subject which is the subject matter of examination and to produce such documents and other things as may be required.*

**ప్రశ్న 29: హాజరు ఉత్తర్వులు అందుకున్నా గైర్హాజరైతే పరిణామాలేమిటి?**

**జవాబు:** సమన్లు జారీచేసిన అధికారి సమక్షంలో నడిచే ప్రక్రియను న్యాయ విచారణతో సమానంగా పరిగణించాల్సి ఉంటుంది. సమన్లలో పేర్కొన్న తేదీన సహేతుక కారణం లేకుండా గైర్హాజరైతే భారత శిక్షాస్మృతి (IPC) సెక్షన్ 174 కింద విచారణను ఎదుర్కోనాల్సి ఉంటుంది. సమన్ల స్వీకరణ నుంచి తప్పించుకునే ఉద్దేశంతో అదృశ్యమైతే సెక్షన్ 172 కింద విచారణను ఎదుర్కోనక తప్పదు. అలాగే కోరిన పత్రాలు, ఎలక్ట్రానిక్ రికార్డులు సమర్పించకపోతే సెక్షన్ 175 కింద, తప్పుడు సాక్ష్యమిస్తే సెక్షన్ 193 కింద విచారణను ఎదుర్కోనాల్సి ఉంటుంది. ఇవికాకుండా సమన్లు జారీచేసిన సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారి ఎదుట హాజరుకాకపోతే సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122(3)(డి) కింద రూ.25 వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

**Q 29. What can be the consequences of non- appearance to summons?**

**Ans.** *The proceeding before the official who has issued summons is deemed to be a judicial proceeding. If a person does not appear on the date when summoned without any reasonable justification, he can be prosecuted under section 174 of the Indian Penal Code (IPC). If he absconds to avoid service of summons, he can be prosecuted under section 172 of the IPC and in case he does not produce the documents or electronic records required to be produced, he can be prosecuted under section 175 of the IPC. In case he*

*gives false evidence, he can be prosecuted under section 193 of the IPC. In addition, if a person does not appear before a CGST/ SGST officer who has issued the summons, he is liable to a penalty up to Rs 25,000/- under section 122(3) (d) of CGST/SGST Act.*

**ప్రశ్న 30. హాజరు ఉత్తర్వుల జారీకి మార్గదర్శకాలేమిటి?**

**జవాబు:** క్షేత్రస్థాయిలో సమన్ల నిబంధనల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని రెవెన్యూ విభాగంలోగల సీబీఈసీ సమయానుకూలంగా మార్గదర్శకాలు జారీ చేస్తోంది. వీటిలో ముఖ్యమైన కొన్నిటిని దిగువన చూడవచ్చు:-

i. పన్ను చెల్లింపుదారులు సహకరించని సందర్భాల్లో చివరి మార్గంగా మాత్రమే సమన్లు జారీచేయాలి. అయితే, ఉన్నతస్థాయి పాలకవర్గంపై వీటి వినియోగానికి వీలులేదు.

ii. సమన్లలో భాష కఠినంగా, న్యాయప్రక్రియానుసారంగా ఉండకూడదు. అలా ఉంటే వాటిని అందుకున్నవారు చిరాకు, మానసిక ఒత్తిడులకు లోనవుతారు.

iii. పర్యవేక్షకులు (Superintendents) సమన్లు జారీచేసేట్లయితే అందుకు దారితీస్తున్న కారణాలేమిటో లిఖితపూర్వకంగా వివరించి, సహాయ కమిషనర్ స్థాయికి తగ్గని అధికారి నుంచి లిఖితపూర్వక ముందస్తు అనుమతి పొందాలి.

iv. నిర్వహణ పరమైన కారణాలవల్ల లిఖితపూర్వక ముందస్తు అనుమతి పొందడం సాధ్యంకాకపోతే మౌఖిక/ ఫోన్‌ద్వారా సదరు అధికారి నుంచి అనుమతి తీసుకోవచ్చు. అలాగే సదరు అనుమతిని లిఖితరూపంలోకి మార్చి అధికారికి తెలియజేయడంద్వారా సత్వర అనుమతి సాధించవచ్చు.

v. సమన్లు జారీచేసిన అన్ని కేసులలో వాటిని జారీచేసిన అధికారి ఒక నివేదిక లేదా విచారణ ప్రక్రియను క్లుప్తంగా కేసు ఫైలులో

నమోదుచేసి, సమన్ల జారీకి అనుమతించిన ఉన్నతాధికారికి సమర్పించాలి.

vi. ఒక పెద్ద కంపెనీ లేదా ప్రభుత్వరంగ సంస్థలకు చెందిన సీఈవో, సీఎఫ్వో, జనరల్ మేనేజర్ వంటి ఉన్నతస్థాయి పాలకవర్గ అధికారులకు ప్రాథమిక స్థాయిలో సాధారణంగా సమన్లు జారీచేయకూడదు. దర్యాప్తు సందర్భంగా నిర్ణయం తీసుకోవడంలో వారి పాత్రవల్ల రాబడికి నష్టం వాటిల్లినట్లు సూచనప్రాయ ఆధారాలు లభించినప్పుడు మాత్రమే వారికి సమన్లు జారీచేయవచ్చు.

**Q 30. What are the guidelines for issue of summons?**

***Ans***. *The Central Board of Excise and Customs (CBEC) in the Department of Revenue, Ministry of Finance has issued guidelines from time to time to ensure that summons provisions are not misused in the field. Some of the important highlights of these guidelines are given below:*

*i. summons is to be issued as a last resort where assesses are not co-operating and this section should not be used for the top management;*

*ii. the language of the summons should not be harsh and legal which causes unnecessary mental stress and embarrassment to the receiver;*

*iii. summons by Superintendents should be issued after obtaining prior written permission from an officer not below the rank of Assistant Commissioner with the reasons for issuance of summons to be recorded in writing;*

*iv. where for operational reasons, it is not possible to obtain such prior written permission, oral/ telephonic permission from such officer must be obtained and the same should be reduced to writing and intimated to the officer according such permission at the earliest opportunity;*

*v. in all cases, where summons are issued, the officer issuing summons should submit a report or should record a brief of the proceedings in the*

*case file and submit the same to the officer who had authorized the issuance of summons;*

*vi. senior management officials such as CEO, CFO, General Managers of a large company or a Public Sector Undertaking should not generally be issued summons at the first instance. They should*

*be summoned only when there are indications in the investigation of their involvement in the decision making process which led to loss of revenue.*

**ప్రశ్న 31: సమన్లు జారీ చేసే సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు...?**

**జవాబు:** ఒక వ్యక్తికి సమన్లు జారీ చేస్తున్నపుడు ఈ కింది పేర్కొన్న జాగ్రత్తలు తీసుకోవాలి.

i) సమర్థించుకోవడానికి వీలుకాని సందర్భంలో ప్రత్యక్షంగా హాజరుకావాలంటూ సమన్లు జారీ చేయరాదు. విచారణ కొనసాగుతున్న సమయంలో స్వయంగా వ్యక్తి హాజరు అవసరమని భావించినపుడు మాత్రమే ఈ చర్య తీసుకోవాలి.

ii) సాధారణంగా ఎవరూ పదే పదే సమన్లను జారీ చేయరు. నిందితుడు లేదా సాక్షి ప్రకటనను సాధ్యమైనన్ని తక్కువ సార్లుగా నమోదు చేయాలి.

iii) సమన్లలో పేర్కొన్న సమయాన్ని గౌరవించాలి. వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్న నిర్ణయం తీసుకున్నపుడు తప్ప, ప్రకటన నమోదు కోసం ఏ వ్యక్తినీ ఎక్కువ సమయంపాటు వేచి ఉండేలా చేయరాదు.

iv) ప్రకటనలను సాధ్యమైనంతగా కార్యాలయ పని వేళల్లోనే నమోదు చేసుకోవాలి. ప్రకటన నమోదు కోసం కేసులో ఉన్న నిజాల ఆధారంగా సమయం, ప్రాంతం విషయంలో కొంత వెసులుబాటు తీసుకోవచ్చు.

**Q 31. What are the precautions to be observed while issuing summons?**

***Ans.*** *The following precautions should generally be observed when summoning a person: -*

*(i) A summon should not be issued for appearance where it is not justified. The power to summon can be exercised only when there is an inquiry being undertaken and the attendance of the person is considered necessary.*

*(ii) Normally, summons should not be issued repeatedly. As far as practicable, the statement of the accused or witness should be recorded in minimum number of appearances.*

*(iii) Respect the time of appearance given in the summons. No person should be made to wait for long hours before his statement is recorded except when it has been decided very consciously as a matter of strategy.*

*(iv) Preferably, statements should be recorded during office hours; however, an exception could be made regarding time and place of recording statement having regard to the facts in the case.*

**ప్రశ్న 32: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారులకు సహాయపడేందుకు ఏ స్థాయి అధికారులు అవసరమౌతారు?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 72 కింద సదరు చట్టం అమలులో సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ అధికారులకు సహాయపడేందుకు దిగువ పేర్కొన్న స్థాయులలోని అధికారులకు సాధికారత కల్పించారు. ఈ మేరకు పేర్కొన్న కేటగిరీలు ఇలా ఉన్నాయి:-

I. పోలీస్;
II. రైల్వేలు;
III. కస్టమ్స్;
IV. కేంద్ర/రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలలోని జీఎస్టీ వసూళ్ల అధికారులు;
V. కేంద్ర/రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలలోని భూమి శిస్తు వసూళ్ల అధికారులు;
VI. గ్రామాధికారులు;
VII. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఇతర కేటగిరీల అధికారులు.

**Q 32. Are there any class of officers who are required to assist CGST/SGST officers?**

***Ans**. Under section 72 of CGST/SGST Act, the following officers have been empowered and are required to assist CGST/SGST officers in the execution of CGST/SGST Act. The categories specified are as follows:*

*i. Police;*

*ii. Railways*

*iii. Customs;*

*iv. Officers of State/UT/ Central Government engaged in collection of GST;*

v. *Officers of State/UT/ Central Government engaged in collection of land revenue;*

vi. *All village officers;*

vii. *Any other class of officers as may be notified by the Central/State Government.*

******

# నేరాలు, జరిమానాలు, విచారణ, నివృత్తి

# 20. నేరాలు, జరిమానాలు, విచారణ, నివృత్తి

**(Offences, Penalties, Prosecution and Compounding)**

**ప్రశ్న 1: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద ప్రకటించిన జాబితాలోని నేరాలేమిటి?**

**జవాబు:** నేరాలు, జరిమానాల గురించి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని 16వ (XVI) అధ్యాయం క్రోడీకరిస్తుంది. ఇందులో సెక్షన్ 122 కింద 21 నేరాల జాబితాతోపాటు నివృత్తికి అర్హతలేని పన్ను విధించదగిన వ్యక్తి దాన్ని పొందడం కోసం చెల్లించాల్సిన జరిమానా గురించి సెక్షన్ 10 సూచిస్తుంది. నేరాల జాబితా కిందివిధంగా ఉంది:-

1) బిల్లు లేకుండా లేదా తప్పుడు/అసమగ్ర బిల్లుతో వస్తు సరఫరా;

2) సరఫరా చేయకుండానే బిల్లు జారీ;

3) వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా జమ చేయకపోవడం;

4) వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా చెల్లించకుండా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం ఉల్లంఘన;

5) సెక్షన్ 51 కింద మూలం నుంచి పన్ను కోతను అమలు చేయకపోవడం లేదా కోత మొత్తం తగ్గించడం లేదా మూలంలో కోతపెట్టిన సొమ్మును జమ చేయకపోవడం;

6) సెక్షన్ 52 కింద మూలం వద్ద పన్ను వసూలు చేయకపోవడం, వసూలు మొత్తాన్ని తగ్గించడం లేదా వసూలు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించకపోవడం;

7) వస్తువులు, సేవల వాస్తవ రసీదులు లేకుండానే ఉత్పాదక పన్ను జమ (ITC) లబ్ధి పొందడం లేదా వాడుకోవడం;

8) మోసపూరిత పద్ధతులలో పన్ను వాపసు పొందడం;

9) సెక్షన్ 20కి విరుద్ధంగా ఐటీసీ సేవా పంపిణీదారు స్వయంగా సదరు లబ్ధి పొందడం/ఐటీసీని పంపిణీ చేయడం;

10)పన్ను ఎగవేత ఉద్దేశంతో తప్పుడు సమాచారం ఇవ్వడం, ఆర్థిక వ్యవహారాల రికార్డులలో అవాస్తవాల నమోదు లేదా తప్పుడు ఖాతాలు/పత్రాల సమర్పణ;

11) పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఉన్నా నమోదులో వైఫల్యం;

12)నమోదుకు ఇవ్వాల్సిన తప్పనిసరి వివరాల్లో దరఖాస్తు చేసే సమయంలోనే కాకుండా ఆ తర్వాత కూడా అవాస్తవ సమాచారం ఇవ్వడం;

13)అధికారి విధులకు ఆటంకం కలిగించడం లేదా పూర్తిగా అడ్డుకోవడం;

14)నిర్దేశిత పత్రాలు లేకుండా వస్తువుల రవాణా;

15)పన్ను ఎగవేతకు దారితీసే విధంగా వార్షిక వ్యాపార పరిమాణంపై గోప్యత;

16)చట్టం పేర్కొంటున్న పద్ధతిలో ఖాతాలు/పత్రాలు నిర్వహించడంలో వైఫల్యం లేదా చట్టం నిర్దేశిస్తున్న మేరకు నిర్ణీత కాలంపాటు వాటిని భద్రపరచకపోవడం;

17) ఏదైనా విచారణ సందర్భంలో చట్టం/నిబంధనలకు అనుగుణంగా అధికారి కోరిన సమాచారం/పత్రాలు సమర్పించకపోవడం లేదా తప్పుడు సమాచారం/పత్రాలు అందజేయడం;

18) జప్తు చేయదగిన వస్తువుల సరఫరా/రవాణా/నిల్వ చేయడం;

19) మరొక వ్యక్తికి చెందిన 'వస్తుసేవల పన్ను చెల్లింపుదారు గుర్తింపు సంఖ్య' (GSTIN)ను ఉపయోగించి బిల్లు లేదా పత్రం జారీచేయడం;

20)భౌతిక సాక్ష్యాలను తారుమారు/నాశనం చేయడం;

21)చట్టం కింద అదుపు/స్వాధీనం/అనుసంధానంలోని వస్తువులను అమ్మివేయడం/తారుమారు చేయడం.

**Q 1. What are the prescribed offences under CGST/SGST Act?**

***Ans.*** *The CGST/SGST Act codifies the offences and penalties in Chapter XVI. The Act lists 21 offences in section 122, apart from the penalty prescribed under section 10 for availing compounding by a taxable person who is not eligible for it. The said offences are as follows: -*

*1) Making a supply without invoice or with false/ incorrect invoice;*

*2) Issuing an invoice without making supply;*

*3) Not paying tax collected for a period exceeding*

*three months;*

*4) Not paying tax collected in contravention of the*

*CGST/SGST Act for a period exceeding 3 months;*

*5) Non deduction or lower deduction of tax deducted at source or not depositing tax deducted at source under section 51;*

*6) Non collection or lower collection of or non- payment of tax collectible at source under section 52;*

*7) Availing/utilizing input tax credit without actual receipt of goods and/or services;*

*8) Fraudulently obtaining any refund;*

*9) Availing/distributing input tax credit by an Input*

*Service Distributor in violation of Section 20;*

*10) Furnishing false information or falsification of financial records or furnishing of fake accounts/ documents with intent to evade payment of tax;*

*11) Failure to register despite being liable to pay tax;*

*12) Furnishing false information regarding registration particulars either at the time of applying for registration or subsequently;*

*13) Obstructing or preventing any official in discharge of his duty;*

*14) Transporting goods without prescribed*

*documents;*

*15) Suppressing turnover leading to tax evasion;*

*16) Failure to maintain accounts/documents in the manner specified in the Act or failure to retain accounts/documents for the period specified in the Act;*

*17) Failure to furnish information/documents required by an officer in terms*

*of the Act/Rules or furnishing false information/documents during the course of any proceeding;*

*18) Supplying/transporting/storing any goods liable to confiscation;*

*19) Issuing invoice or document using GSTIN of another person;*

*20) Tampering/destroying any material evidence;*

*21) Disposing of /tampering with goods detained/ seized/attached under the Act.*

**ప్రశ్న 2: 'జరిమానా' (penalty) అనే పదానికి అర్థమేమిటి?**

**జవాబు:** 'జరిమానా' గురించి సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం నిర్వచించలేదు. కానీ, న్యాయస్థానాల తీర్పులు, న్యాయశాస్త్ర మీమాంస దీని స్వభావాన్ని ఇలా సూచిస్తున్నాయి:-

- ఏదైనా నేరం చేసినందుకు చట్టం విధించే తాత్కాలిక శిక్ష లేదా శిక్షకింద చెల్లించాల్సిన నగదు మొత్తం;
- కర్తవ్య నిర్వహణలో భాగంగా విధిని నిర్వర్తించకపోవడంపై చట్టం లేదా ఒప్పందం ప్రకారం విధించే శిక్ష.

**Q 2. What is meant by the term penalty?**

***Ans.*** *The word "penalty" has not been defined in the CGST/SGST Act but judicial pronouncements and principles of jurisprudence have laid down the nature of a*

*penalty as:*

*• a temporary punishment or a sum of money imposed by statute, to be paid as punishment for the commission of a certain offence;*

*• a punishment imposed by law or contract for doing or failing to do something that was the duty of a party to do.*

**ప్రశ్న 3: 'జరిమానా' విధింపులో అనుసరించాల్సిన సాధారణ సూత్రాలేమిటి?**

**జవాబు:** న్యాయ శాస్త్రం, సహజ న్యాయం-అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల అమలు సూత్రావళి ప్రాతిపదికన నిర్దిష్ట క్రమశిక్షణ యంత్రాంగం విధించే శిక్షనే జరిమానాగా పేర్కొనవచ్చు. ఈ సాధారణ క్రమశిక్షణ చర్యను చట్టంలోని సెక్షన్ 126 వివరిస్తోంది. దీని ప్రకారం...

- ఏదైనా అంశంపై ఒక వ్యక్తికి నోటీసు జారీచేయకుండా వారి వాదనను పరిగణనలోకి తీసుకోకుండా జరిమానా విధించరాదు. విచారణలో భాగంగా తనపై వచ్చిన ఆరోపణలు తప్పని నిరూపించుకునే అవకాశాన్ని తోసిపుచ్చరాదు.
- కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలు, పరిస్థితుల మొత్తం ప్రాతిపదికన జరిమానా విధించాలి.
- చట్టం, నియమాలు లేదా నిబంధనల ఉల్లంఘన తీవ్రతకు అనుగుణంగానే జరిమానా విధించాలి.
- జరిమానా విధింపు ఆదేశాలలో ఉల్లంఘన స్వభావాన్ని స్పష్టంగా పేర్కొనాలి.
- జరిమానా విధించేందుకు ప్రాతిపదికగా తీసుకున్న చట్ట నిబంధనలను కూడా స్పష్టంగా వివరించాలి.

**ఇక దిగువన పేర్కొన్న సందర్భాల్లో జరిమానా గణనీయంగా ఉండరాదని సెక్షన్ 126 నిర్దేశిస్తోంది...**

- ఏదైనా స్వల్ప ఉల్లంఘన (ఏదైనా నిబంధనల ఉల్లంఘన కేసులో పన్ను ఎగవేత మొత్తం రూ.5వేలకన్నా తక్కువగా ఉన్నపుడు) లేదా
- చట్టంలోని విధానపరమైన అవసరం.. లేదా
- మోసగించే ఉద్దేశంలేని, తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణించదగని, పత్రాలలో సులభంగా సరిదిద్దగల పొరపాటు/విస్మరణ (రికార్డులలో కనిపించే పొరపాట్లుగా చట్టం వీటిని పేర్కొంటోంది) జరిగినప్పుడు...

అంతేగాక ఎక్కడెక్కడ జరిమానా మొత్తాన్ని లేదా నిర్ణీత శాతాన్ని సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ

చట్టం నిర్దేశిస్తున్నదో అక్కడ అదే వర్తించాలి.

**Q 3. What are the general disciplines to be followed while imposing penalties?**

***Ans.*** *The levy of penalty is subject to a certain disciplinary regime which is based on jurisprudence, principles of natural justice and principles governing international trade and agreements. Such general discipline is enshrined in section 126 of the Act. Accordingly—*

*• no penalty is to be imposed without issuance of a show cause notice and proper hearing in the matter, affording an opportunity to the person proceeded against to rebut the allegations levelled against him,*

*• the penalty is to depend on the totality of the facts and circumstances of the case,*

*• the penalty imposed is to be commensurate with the degree and severity of breach of the provisions of the law or the rules alleged,*

*• the nature of the breach is to be specified clearly in the order imposing the penalty,*

*• the provisions of the law under which the penalty has been imposed is to be specified.*

*Section 126 further specifies that, in particular, no substantial penalty is to be imposed for —*

*• any minor breach (minor breach has been defined as a violation of the provisions in a case where the tax involved is less than Rs.5000), or*

*• a procedural requirement of the law, or*

*• an easily rectifiable mistake/omission in documents (explained in the law as an error apparent on record) that has been made without fraudulent intent or gross negligence.*

*Further, wherever penalty of a fixed amount or a fixed percentage has been provided in the CGST/SGST Act, the same shall apply.*

**ప్రశ్న 4: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలో నిర్దేశించిన జరిమానా పరిమాణం ఎంత?**

**జవాబు:** పన్ను విధించదగిన వ్యక్తి సెక్షన్ 122లో వివరించిన ఏదైనా నేరానికి పాల్పడితే అతడికి విధించాల్సిన జరిమానా దిగువ తెలిపిన మొత్తాలకన్నా ఎక్కువగా ఉండాలని సెక్షన్ 122 (1) చెబుతోంది:-

- ఎగవేసిన పన్ను మొత్తం, మోసపూరితంగా వాపసు పొందిన సొమ్ము; క్రెడిట్ ద్వారా పొందిన లబ్ధి లేదా మూలంలో పన్ను తక్కువ కోతపెట్టడం లేదా వసూలు చేయకపోవడం లేదా
- పదివేల రూపాయల మొత్తం.

ఇక నమోదు చేసుకున్న పన్ను విధించదగిన వ్యక్తి పన్ను చెల్లించకపోవడం లేదా సరఫరాలపై చెల్లించాల్సిన దానికన్నా తక్కువ పన్ను చెల్లిస్తుంటే జరిమానా విధించాలని, ఇది కింద పేర్కొన్న మొత్తాలకన్నా ఎక్కువగా ఉండాలని సెక్షన్ 122(2) చెబుతోంది:

- చెల్లించాల్సిన పన్ను మొత్తం లేదా తక్కువగా చెల్లించిన పన్నులో పది శాతం; లేదా
- పదివేల రూపాయలు.

**Q 4. What is the quantum of penalty provided for in the CGST /SGST Act?**

***Ans.*** *Section 122(1) provides that any taxable person who has committed any of the offences mentioned in section 122 shall be punished with a penalty that shall be higher of the following amounts:*

*• The amount of tax evaded, fraudulently obtained as refund, availed as credit, or not deducted or collected or short deducted or short collected, or*

*• A sum of Rs. 10,000/-.*

*Further Section 122(2) provides that any registered person who has not paid tax or makes a short payment of taxon supplies shall be a liable to penalty which will be the higher of:*

- 10% of the tax not paid or short paid, or
- Rs. 10,000/-

**ప్రశ్న 5: పన్ను విధించదగిన వ్యక్తులు కాకుండా ఇతరులకు జరిమానా విధింపును చట్టం సూచిస్తోందా?**

**జవాబు:** అవును. సెక్షన్ 122(3) ఇతరులకు రూ.25 వేలదాకా జరిమానా విధింపును సూచిస్తోంది. దీన్ని ఎవరిపై విధిస్తారంటే:-

- పైన పేర్కొన్న 21 నేరాలలో దేనికైనా పాల్పడేవారికి సహాయపడే, ప్రోత్సహించే వారు;
- జప్తు చేయదగిన వస్తువుల (స్వీకరించడం, సరఫరా చేయడం, నిల్వ లేదా రవాణా) వ్యవహారాలతో ప్రమేయం ఉన్నవారు;
- చట్టానికి విరుద్ధంగా సేవలు స్వీకరించేవారు, సదరు వ్యవహారాలతో ప్రమేయం ఉన్నవారు;
- సమన్లు జారీచేసిన అధికారి ఎదుట హాజరుకాని వారు;
- సరఫరాపై చట్ట ప్రకారం బిల్లు జారీచేయని, బిల్లులను ఖాతాల్లో చూపని వ్యక్తులు.

**Q 5. Is any penalty prescribed for any person other than the taxable person?**

*Ans. Yes. Section 122(3) provides for levy of penalty extending to Rs. 25,000/- for any person who-*

- *aids or abets any of the 21 offences,*
- *deals in any way (whether receiving, supplying, storing or transporting) with goods that are liable to confiscation,*
- *receives or deals with supply of services in contravention of the Act,*
- *fails to appear before an authority who has issued a summon,*
- *fails to issue any invoice for a supply or account for any invoice in his books of accounts.*

**ప్రశ్న 6: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద ప్రత్యేకంగా జరిమానా సూచించని చట్ట ఉల్లంఘునలపై విధించే జరిమానా ఎంత?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద జరిమానాను ప్రత్యేకంగా సూచించని ఇతర చట్ట ఉల్లంఘునలకు పాల్పడే వ్యక్తులను రూ.25 వేలదాకా జరిమానాతో శిక్షించవచ్చునని సెక్షన్ 125 పేర్కొంటోంది.

**Q 6. What is the penalty provided for any contravention for which no separate penalty has been prescribed under *CGST/SGST Act*?**

***Ans.*** *Section 125 of the CGST/SGST Act provides that any person who contravenes any provision of the Act or the rules made under this Act for which no separate penalty has been prescribed shall be punishable with a penalty that may extend to Rs. 25,000/-*

**ప్రశ్న 6 ఎ : ప్రామాణిక పత్రాల్లేని వస్తురవాణా లేదా పుస్తకాలలో సవ్యంగా నమోదు చేయని వస్తువుల తరలింపుపై తీసుకోదగిన చర్య ఏమిటి?**

**జవాబు:** ఎవరైనా వ్యక్తి చట్టం ప్రకారం తగిన పత్రాలు (బిల్లు, ప్రకటన) లేకుండా వస్తువులు రవాణా చేసినా లేదా అటువంటి వస్తువులను మార్గమధ్యంలో నిల్వచేసినా లేదా పుస్తకాలలో నమోదు చేయకుండా సరఫరా/నిల్వ చేసినా రవాణా చేసే వాహనంసహా వస్తువులను అదుపులోకి తీసుకోవచ్చు.

**వాహన యజమాని ముందుకొస్తే:** సదరు వస్తువులకు 100 శాతం పన్నుతో సమానంగా వర్తించే పన్ను, జరిమానాలను చెల్లించాక లేదా సదరు సొమ్ముకు సమానమైన మొత్తానికి హామీపత్రం సమర్పించాక వస్తువులను, వాహనాలను విడుదల చేయవచ్చు. పన్ను మినహాయింపుగల వస్తువులైతే వాటి విలువలో 2 శాతం లేదా రూ.25వేలు ఏది తక్కువైతే అది చెల్లించాలి.

**వాహన యజమాని ముందుకు రాకపోతే:** సదరు వస్తువులకు 50 శాతం పన్నుతో

సమానంగా వర్తించే పన్ను, జరిమానాలను చెల్లించాక లేదా సదరు సొమ్ముకు సమానమైన మొత్తానికి హామీపత్రం సమర్పించాక వస్తువులను విడుదల చేయవచ్చు. పన్ను మినహాయింపుగల వస్తువులైతే వాటి విలువలో 5 శాతం లేదా రూ.25 వేలు ఏది తక్కువైతే అది చెల్లించాలి.

**Q 6 A. What action can be taken for transportation of goods without valid documents or attempted to be removed without proper record in books?**

**Ans.** *If any person transports any goods or stores any such goods while in transit without the documents prescribed under the Act (i.e. invoice and a declaration) or supplies or stores any goods that have not been recorded in the books or accounts maintained by him,*

*then such goods shall be liable for detention along with any vehicle on which they are being transported.*

*Where owner comes forward: - Such goods shall be released on payment of the applicable tax and penalty equal to 100% tax or upon furnishing of security equivalent to the said amount.*

*In case of exempted goods, penalty is 2% of value of goods or Rs 25,000/- whichever is lesser.*

*Where owner does not come forward: - Such goods shall be released on payment of the applicable tax and penalty equal to 50% of value of goods or upon furnishing of security equivalent to the said amount.*

*In case of exempted goods, penalty is 5% of value of goods or Rs 25,000/- whichever is lesser.*

**ప్రశ్న 7: 'మిశ్రమ పన్ను లెక్కింపు పథకా'నికి (composition scheme) అనర్హుడైన వ్యక్తి దాని వర్తింపు కోసం విజ్ఞప్తి చేస్తే విధించదగిన జరిమానా ఎంత?**

**జవాబు:** ఎవరైనా వ్యక్తి మిశ్రమ పథకం కింద పన్ను చెల్లిస్తే, ఆ తర్వాత అతడు దానికి అనర్హుడని తేలినప్పుడు సాధారణ పన్ను చెల్లింపుదారులు చెల్లించే పన్నుకు సమానమైన మొత్తాన్ని జరిమానాగా విధించవచ్చునని సెక్షన్ 10(5) చెబుతోంది.

అంటే చట్ట నిబంధనల ప్రకారం అతడు పూర్తి పన్ను తోపాటు అదనంగా దానికి సమానమైన మొత్తాన్ని జరిమానా కింద చెల్లించాల్సి వస్తుంది.

**Q 7. What is the penalty prescribed for a person who opts for composition scheme despite being ineligible for the said scheme?**

***Ans.*** *Section 10(5) provides that if a person who has paid under composition levy is found as not being eligible for compounding then such person shall be liable to penalty to an amount equivalent to the tax payable by him under the provisions of the Act i.e. as a normal taxable person and that this penalty shall be in addition to the tax payable by him.*

**ప్రశ్న 8: 'జప్తు' (confiscation) అంటే అర్థమేమిటి?**

**జవాబు:** 'జప్తు' అనే పదాన్ని చట్టంలో నిర్వచించ లేదు. ఈ భావన రోమన్ల చట్టం నుంచి స్వీకరించినది. వారి అర్థం ప్రకారం ఇది 'స్వాధీనం చేసుకోవడం లేదా చక్రవర్తి అధీనంలోకి వెళ్లడం', ఆ తర్వాత రాచరిక 'ఫిస్కస్' లేదా ఖజానాకు జమ చేయడం అన్న మాట. అయ్యర్ న్యాయశాస్త్ర నిఘంటువు లా లెక్సికాన్ దీన్ని "జరిమానా కింద ప్రభుత్వ ఖజానాకు కేటాయించిన ప్రైవేటు ఆస్తి, రాజ్యానికి ధారపోసిన ఆస్తి"గా నిర్వచించింది. ఒక్కమాటలో చెబితే ఈ వస్తువలపై హక్కు ప్రభుత్వానికి బదిలీ అయింది.

**Q 8. What is meant by confiscation?**

***Ans.*** *The word 'confiscation' has not been defined in the Act. The concept is derived from Roman law wherein it meant seizing or taking into the hands of emperor, and transferring to Imperial "fiscus" or Treasury. The word "confiscate" has been defined in Aiyar's Law Lexicon as to "appropriate (private property) to the public treasury by way of penalty; to deprive of property as forfeited to the State." In short in means transfer of the title to the goods to the Government.*

**ప్రశ్న 9: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ కింద ఏయే పరిస్థితులలో వస్తువులను 'జప్తు' చేయవచ్చు?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 130 కింద వస్తువులను ఎప్పుడెప్పుడు జప్తు చేయవచ్చునంటే:-

- పన్ను ఎగవేతకు దారితీసేలా చట్టంలోని ఏదైనా నిబంధనను ఉల్లంఘించి వస్తువుల సరఫరా; లేదా
- చట్టం నిర్దేశించిన మేరకు ఏ వస్తు సరఫరానూ నమోదు చేయకపోవడం; లేదా
- నమోదుకు దరఖాస్తు కూడా చేయకుండానే పన్ను విధించదగిన వస్తువుల సరఫరా; లేదా సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ నిబంధనలకు విరుద్ధంగా రవాణా సాధనాన్ని (యజమానికి తెలియకుండా) వస్తు రవాణాకు వినియోగించడం;
- పన్ను ఎగవేసే ఉద్దేశంతో చట్టం లేదా నిబంధనలను ఉల్లంఘించడం.

**Q 9. Under which circumstances can goods be confiscated under CGST/SGST Act?**

***Ans.*** *Under Section 130 of the CGST Act, goods shall be liable to confiscation if any person:*

*• supplies or receives any goods in contravention of any provision of this Act and such contravention results in evasion of tax payable under the Act, or*

*• does not account for any goods in the manner required under the Act, or*

*• supplies goods that are liable to tax under the Act without applying for registration, or*

*• uses any conveyance as a means of transport for carriage of goods in contravention of the provisions of CGST/SGST Act (unless used without knowledge of owner)*

*• contravenes any provision of the Act/Rules with the intention of evading payment of tax.*

**ప్రశ్న 10: అధీకృత అధికారి వస్తువులను జప్తు చేసిన తర్వాత వస్తువుల సంగతి ఏమవుతుంది?**

**జవాబు:** జప్తు చేసిన తర్వాత వస్తువుల యాజమాన్య హక్కు ప్రభుత్వం వద్ద ఉంటుంది. జప్తు చేసేందుకు సంబంధిత అధికారి సహకరించాలని కోరినపుడు ప్రతి పోలీసు అధికారీ అందుకు సహకరించాల్సి ఉంటుంది.

**Q 10. What happens to the goods upon confiscation of goods by the proper officer?**

***Ans.*** *Upon confiscation, the title in the confiscated goods shall vest in the Government and every Police officer to whom the proper officer makes a request in this behalf, shall assist in taking possession of the goods.*

**ప్రశ్న 11: వస్తువుల జప్తు తర్వాత సదరు వ్యక్తికి వాటిని తిరిగి పొందే అవకాశం ఇవ్వాలా?**

**జవాబు:** ఇవ్వాలి... వస్తువుల జప్తునకు బాధ్యుడైన వాటి యజమాని లేదా సంరక్షకుడికి సెక్షన్ 130(2) ప్రకారం జప్తు స్థానంలో జరిమానా (వస్తువుల మార్కెట్ ధరకు మించకుండా) చెల్లించే అవకాశం ఇవ్వాలి. సదరు వస్తువులపై చెల్లించాల్సిన పన్ను, ఇతర రుసుములకు ఈ జరిమానా అదనం.

**Q 11. After confiscation, is it required to give option to the person to redeem the goods?**

***Ans.*** *Yes. In terms of section 130(2), the Owner or the person in-charge of the goods liable to confiscation is to be given the option for fine (not exceeding market price of confiscated goods) in lieu of confiscation. This fine shall be in addition to the tax and other charges payable in respect of such goods.*

**ప్రశ్న 12: తగిన పత్రాలు లేని వస్తువులను రవాణా చేస్తున్న వాహనం కూడా జప్తు పరిధిలోకి వస్తుందా?**

**జవాబు:** వస్తుంది... చట్టం నిర్దేశిస్తున్న సరైన పత్రాలు లేదా వివరాలు లేకుండా వస్తువులను రవాణా చేసే వాహనం కూడా సెక్షన్ 130 ప్రకారం జప్తు పరిధిలోకి వస్తుంది. అయితే, ఆ వస్తువులకు సంబంధించిన సరైన పత్రాలేవీ లేవన్నది తనకు తెలియదని, వస్తువుల యజమానితో తానుగానీ, తన ప్రతినిధిగానీ ఎలాంటి రహస్య ఒప్పందం కుదుర్చుకోలేదని వాహన యజమాని నిరూపించుకోవాలి. అలా చేయగలిగితే వాహనం జప్తు పరిధిలోకి రాదు.

**Q 12. Can any conveyance carrying goods without cover of prescribed documents be subject to confiscation?**

***Ans****. Yes. Section 130 provides that any conveyance carrying goods without the cover of any documents or declaration prescribed under the Act shall be liable to confiscation. However, if the owner of the conveyance proves that the goods were being transported without cover of the required documents/declarations without his knowledge or connivance or without the knowledge or connivance of his agent then the conveyance shall not be liable to confiscation as aforesaid.*

**ప్రశ్న 13: విచారణ (Prosecution)అంటే ఏమిటి?**

**జవాబు:** విచారణ అంటే... న్యాయపరమైన ప్రక్రియను ప్రారంభించడం. నేరం చేసిన వ్యక్తికి సంబంధించిన అభియోగాలను అధికారికంగా నమోదు చేస్తారు. 'విచారణ' అంటే ఒక వ్యక్తికి వ్యతిరేకంగా న్యాయపరమైన ప్రక్రియను ప్రారంభించడమని నేర శిక్షా స్మృతి సెక్షన్ 180 నిర్వచించింది.

**Q 13. What is Prosecution?**

***Ans.*** *Prosecution is the institution or commencement of legal proceeding; the process of exhibiting formal charges against the offender. Section 198 of the Criminal Procedure Code defines "prosecution" as the institution and carrying on of the legal proceedings against a person.*

**ప్రశ్న 14: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద విచారణార్హమైన నేరాలేవి?**

**జవాబు:** సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద నేర విచారణకు వీలున్న నేరాలను చట్టంలోని సెక్షన్ 132 వివరిస్తోంది. ఈ మేరకు సదరు 12 ప్రధాన నేరాల జాబితా కిందివిధంగా ఉంది:-

1) బిల్లు లేకుండా వస్తువుల సరఫరా లేదా తప్పుడు/అసమగ్ర బిల్లు జారీ;
2) వస్తు సరఫరా లేకుండానే బిల్లు జారీ;
3) వసూలు చేసిన పన్నును మూడు నెలలు దాటినా చెల్లించకపోవడం;
4) వస్తువులు, సేవల వాస్తవ రసీదులు లేకుండానే ఉత్పాదక పన్ను జమ

(ITC)నుంచి లబ్ధి పొందడం లేదా వాడుకోవడం;

5) పన్ను ఎగవేత, మోసపూరితంగా ఐటీసీ వినియోగం లేదా మోసపూరితంగా పన్ను వాపసు పొందడం మరియు పైన పేర్కొన్న 'ఎ నుంచి ఇ' వరకూగల నిబంధనల పరిధిలోకి రాని నేరంద్వారా పన్ను వాపసు పొందడం;

6) పన్ను ఎగవేత ఉద్దేశంతో తప్పుడు సమాచారం ఇవ్వడం, ఆర్థిక వ్యవహారాల రికార్డులలో అవాస్తవాల నమోదు లేదా తప్పుడు ఖాతాలు/పత్రాల సమర్పణ;

7) అధికారి విధులకు ఆటంకం కలిగించడం లేదా పూర్తిగా అడ్డుకోవడం;

8) జప్తు చేయదగిన వస్తువుల సరఫరా/రవాణా/నిల్వ చేయడం వంటి వ్యవహారాలతో ప్రమేయం;

9) చట్టానికి విరుద్ధంగా సేవలు స్వీకరించడం, సదరు వ్యవహారాలతో ప్రమేయం;

10) భౌతిక సాక్ష్యాలు/పత్రాలను తారుమారు/నాశనం చేయడం;

11) చట్టం/నిబంధనల ప్రకారం అందజేయాల్సిన సమాచారం ఇవ్వకపోవడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం;

12) పైన పేర్కొన్న నేరాల్లో 'ఎ నుంచి ఎల్' దాకా దేనికైనా పాల్పడే ప్రయత్నం లేదా అందుకు పాల్పడేవారిని ప్రోత్సహించడం.

**Q 14. Which are the offences which warrant prosecution under the CGST/SGST Act?**

***Ans.*** *Section 132 of the CGST/SGST Act codifies the major offences under the Act which warrant institution of criminal proceedings and prosecution. 12 such major offences have been listed as follows:*

*1) Making a supply without issuing an invoice or upon issuance of a false/incorrect invoice;*

*2) Issuing an invoice without making supply;*

*3) Not paying any amount collected as tax for a period exceeding 3 months;*

*4) Availing or utilizing credit of input tax without* actual receipt of goods and/or services;

*5) evades tax, fraudulently avails ITC or* fraudulently *obtains refund and*

*by an offence not covered under clause (a) to (d);*

*6) Furnishing false information or falsification of financial records or furnishing of fake accounts/ documents with intent to evade payment of tax;*

*7) Obstructing or preventing any official in the discharge of his duty;*

*8) Dealing with goods liable to confiscation i.e. receipt, supply, storage or transportation of goods liable to confiscation;*

*9) Receiving/dealing with supply of services in contravention of the Act;*

*10) tampers with or destroys any material evidence or documents*

*11) Failing to supply any information required of him under the Act/Rules or supplying false information;*

*12) Attempting to commit or abetting the commission of any of the offences at (1) to (11) above.*

**ప్రశ్న 15: సీజీఎస్టీ /ఎస్జీఎస్టీ చట్టం కింద విచారణార్హత ఉన్న, విచారణార్హత లేని నేరాలు ఏవి?**

**జవాబు: సీజీఎస్టీ /ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 132 (4), సెక్షన్ 132 (5) ప్రకారం....**

- పన్ను ఎగవేత రూ.5 కోట్లకన్నా తక్కువగా ఉన్నపుడు అవి విచారణార్హం కాని, బెయిలు ఇవ్వదగిన నేరాలు;
- పన్ను ఎగవేత రూ.5 కోట్లకు మించినప్పుడు విచారణార్హమైన, బెయిలుకు వీల్లేని నేరాలు.

**Q 15. What are cognizable and non-cognizable offences under CGST/SGST Act?**

***Ans.*** *In terms of Section 132(4) and 132(5) of CGST/SGST Act*

- *all offences where the evasion of tax is less than Rs.5 crores shall be non-cognizable and bailable,*

- *all offences where the evasion of tax exceeds Rs.5 crores shall be cognizable and non- bailable.*

**ప్రశ్న 16: విచారణ ప్రారంభించడానికి ముందస్తు అనుమతి అవసరం ఉంటుందా?**

**జవాబు: ఉంది. నేరం ఏదైనా, సంబంధిత అధికారి అనుమతిలేనిదే, విచారణను ప్రారంభించడానికి వీలు లేదు.**

**Q 16. Is prior sanction of competent authority mandatory for initiating prosecution?**

***Ans.*** *Yes. No person shall be prosecuted for any offence without the prior sanction of the designated authority.*

**ప్రశ్న 17: దోష నిర్ధారణ తర్వాత సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద సూచించిన శిక్ష ఏమిటి?**

**జవాబు:** చట్టంలోని సెక్షన్ 132 (1) కింద శిక్షల ప్రణాళిక కిందివిధంగా ఉంటుంది:

| నేర స్వభావం | శిక్ష (కారాగారవాస కాలం) |
|---|---|
| పన్ను ఎగవేత రూ.5 కోట్లు మించితే లేదా రూ.250 లక్షలు మించి పదే పదే పన్ను ఎగవేసే వ్యక్తులు | ఐదేళ్ల వరకూ జైలు, జరిమానా |
| రూ.2 కోట్లు-రూ.5 కోట్ల మధ్య ఎగవేత | మూడేళ్ల వరకూ జైలు, జరిమానా |
| రూ.కోటి-రూ.2 కోట్ల మధ్య ఎగవేత | ఏడాది వరకూ జైలు, జరిమానా |
| తప్పుడు రికార్డులు; అధికారిని అడ్డుకోవడం; రికార్డులను తారుమారు చేయడం | ఆరు నెలల కారాగార వాసం |

**Q 17. What is the punishment prescribed on conviction of any offence under the CGST/SGST Act?**

***Ans.*** *The scheme of punishment provided in section 132(1)*

*is as follows:*

| ***Offence involving--*** | ***Punishment (Imprisonment extending to--)*** |
|---|---|
| *Tax evaded exceeding Rs. 5 crore or repeat offender250 lakh* | *5 years and fine* |
| *Tax evaded between Rs. 2 crore and Rs.5 crore* | *3 years and fine* |
| *TaxevadedbetweenRs.1 crore and Rs.2 crore* | *1 years and fine* |
| •□False records<br>•□Obstructing officer<br>•□Tamper records | *6 months* |

**ప్రశ్న 17 ఎ: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద విచారణ చేపట్టేందుకు నిందితులలో 'అపరాధ చింతన' (mensrea) లేదా నేరపూరిత మానసిక స్థితి ప్రస్తావన అవసరమా?**

**జవాబు:** అవసరమే... అయితే, నేరపూరిత మనఃస్థితి లేనిదే నేరం జరగదని, అటువంటి మానసిక స్థితి ఉనికి (అంటే నేరపూరిత మనస్తత్వం లేదా అపరాధ చింతన) ఉంటుందని సెక్షన్ 135 భావిస్తుంది.

**Q 17 A. Is 'mensrea' or culpable mental state necessary for prosecution under CGST/SGST Act?**

***Ans.*** *Yes. However, Section 135 presumes the existence of a state of mind (i.e. "culpable mental state" or mensrea) required to commit an offence if it cannot be committed without such a state of mind.*

**ప్రశ్న 18: మానసిక అపరాధ భావనా స్థితి అంటే?**

**జవాబు: ఒక పని చేసినపుడు, మానసిక అపరాధ భావనా స్థితి ఉందని ఎప్పుడు చెబుతామంటే....**

- **వాంఛితంగా చేయడం**
- **పర్యవసానాలు తెలిసీ, నిగ్రహించుకోవాలని తెలిసినా చేయడం**
- **ఇతరుల ప్రోద్బలం లేకుండా ఒక వ్యక్తి చేసిన పని వల్ల కలిగిన ఇబ్బందుల్ని అధిగమించడం**
- **చేసిన పని చట్టానికి విరుద్ధమని ఒక వ్యక్తి నమ్మినా, లేదా అందుకు తగిన కారణాలు ఉన్నాయని భావించినపుడు.**

**Q 18. What is a culpable state of mind?**

***Ans.*** *While committing an act, a "culpable mental state" is a state of mind wherein-*

*• the act is intentional;*

*• the act and its implications are understood and controllable;*

*• the person committing the act was not coerced and even overcomes hurdles to the act committed;*

*• the person believes or has reasons to believe that the act is contrary to law.*

**ప్రశ్న 19: సిజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద ఏ కంపెనీకైనా వ్యతిరేకంగా చర్యలు లేదా ఏదైనా నేరం కింద విచారణ చేపట్టవచ్చా?**

**జవాబు:** చేపట్టవచ్చు. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 137 అందుకు అవకాశం కల్పిస్తుంది. ఒక కంపెనీకి బాధ్యులుగా లేదా దాని వ్యాపార కార్యకలాపాల నిర్వహణకు బాధ్యులుగా ఉన్న ప్రతి వ్యక్తితోపాటు సదరు కంపెనీపైనా చర్యలు లేదా విచారణ చేపట్టవచ్చు. సదరు కంపెనీకి బాధ్యుడైన వ్యక్తి వ్యవహారాలు నడుపుతున్నందున ఆ కంపెనీ చేసే నేరానికీ అతడు బాధ్యుడవుతాడు కాబట్టి విచారించి శిక్షించవచ్చు. కంపెనీ ఏదైనా నేరం చేస్తే-

- అది అనుమతి/రహస్య ఒప్పందంతో చేసినదిగా; లేదా
- నిర్లక్ష్యానికి నిదర్శనంగా-

సదరు కంపెనీలోని ఎవరైనా అధికారి నిర్లక్ష్యమే అందుకు కారణమని పరిగణిస్తే ఆ నేరంలో సదరు అధికారి దోషి అవుతారు. కాబట్టి విచారణ ప్రారంభించి తదనుగుణంగా శిక్షించవచ్చు.

**Q 19. Can a company be proceeded against or prosecuted for any offence under the CGST/SGST Act?**

***Ans.*** *Yes. Section 137 of the CGST/SGST ACT provides that every person who was in-charge of or responsible to a company for the conduct of its business shall, along-with the company itself, be liable to be proceeded against and punished for an offence committed by the company while such person was in-charge of the affairs of the company. If any offence committed by the company—*

- *has been committed with the consent/ connivance of, or*
- *is attributable to negligence of— any officer of the company then such officer shall be deemed to be guilty of the said offence and liable to be proceeded against and punished accordingly.*

**ప్రశ్న 20. నేరాల నివృత్తి (compounding of offences) అంటే ఏమిటి?**

**జవాబు:** 'నేరాల నివృత్తి' అంటే పరిశీలన లేదా ఏదైనా ప్రైవేటు ఉద్దేశంతో విచారణ నుంచి మినహాయించడంగా నేర శిక్షాస్మృతి (Cr.P.C)లోని సెక్షన్ 320 నిర్వచిస్తుంది.

**Q 20. What is meant by compounding of offences?**

*Ans. Section 320 of the Code of Criminal Procedure defines "compounding"*

*as to forbear from prosecution for consideration or any private motive.*

**ప్రశ్న 21: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద నేరాల నివృత్తి సాధ్యమేనా?**

**జవాబు:** సాధ్యమే. సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 138 ప్రకారం... దిగువ పేర్కొన్నవి మినహా ఇతర ఏ నేరమైనా నిర్దేశిత నగదు చెల్లింపు (compounding)తో నివృత్తి చేయవచ్చు. విచారణ ప్రారంభానికి ముందు, ఆ తర్వాత కూడా అటువంటి నేర నివృత్తి ఆమోదయోగ్యమే:-

- పైన పేర్కొన్న 12 ప్రధాన నేరాలలో '1' నుంచి '6' వరకూ (14వ ప్రశ్నలో సూచించినవి) ఉన్నవాటిలో నిందితుడైన వ్యక్తి అంతకు ముందు నివృత్తి పొంది ఉంటే;
- పైన పేర్కొన్న నేరాలలో '1' నుంచి '6' వరకూ ఉన్నవాటికి పాల్పడినవారికి తోడ్పడి/ప్రోత్సహించిన వ్యక్తి అంతకుముందు నివృత్తి పొంది ఉంటే;
- ఎస్జీఎస్టీ/ఐజీఎస్టీ చట్టాల కింద రూ.కోటికి మించి విలువైన సరఫరాలకు సంబంధించి (పైన పేర్కొన్నవాటిలోనిది కాకుండా) ఏదైనా నేరానికి పాల్పడినట్లు ఆరోపణలున్న వ్యక్తి అంతకుముందు పైన పేర్కొన్న నేరాలలో నివృత్తి పొంది ఉంటే;
- సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టాలు కాకుండా NDPSA లేదా FEMAలతోపాటు ఇతర చట్టాల కింద నేరంగా పరిగణించే ఏదైనా నేరానికి పాల్పడి ఉంటే;

దీనికి సంబంధించి సూచించబడిన ఇతర నేరవర్గాలు లేదా వ్యక్తులు. పన్ను, వడ్డీ, జరిమానా, నివృత్తి రుసుము చెల్లించిన తర్వాతే నివృత్తి లభిస్తుంది. అలాగే నివృత్తి ఫలితంగా అంతకుముందు ఏదైనా చట్టం కింద కొనసాగుతున్న నేర విచారణలకు ఎలాంటి భంగం కలగదు.

**Q 21. Can offences under CGST/SGST Act be compounded?**

***Ans.*** *Yes. As per section 138 of the CGST/SGST Act, any offence, other than the following, may upon payment of the prescribed (compounding) amount be compounded and such compounding is permissible either before or after the institution of prosecution:*

- *Offences numbered 1 to 6 of the 12 major offences (outlined in Q. 16 above), if the person charged with the offence had compounded earlier in respect of any of the said offences;*
- *Aiding/abetting offences numbered 1 to 6 of the 12 major offences, if the person charged with the offence had compounded earlier in respect of any of the said offences;*
- *Any offence (other than the above offences) under any SGST Act/IGST Act in respect of a supply with value exceeding Rs.1 crore, if the person charged with the offence had compounded earlier in respect of any of the said offences;*
- *Any offence which is also an offence under NDPSA or FEMA or any other Act other than CGST/SGST;*

*Compounding is to be permitted only after payment of tax, interest and penalty and compounding shall not affect any proceeding already instituted under any other law.*

**ప్రశ్న 22. నేర నివృత్తికి నగదుపరమైన పరిమితులేవైనా ఉన్నాయా?**

**జవాబు:** ఉన్నాయి. నివృత్తికి కనిష్ఠ పరిమితి దిగువ పేర్కొన్న మొత్తాలకన్నా ఎక్కువగా ఉండాలి:-

- 50 శాతం పన్నుతో ముడిపడినవి లేదా;
- రూ.10,000... నివృత్తికి గరిష్ఠ పరిమితి దిగువ పేర్కొన్న మొత్తాలకన్నా ఎక్కువగా ఉండాలి:-
- 150 శాతం పన్నుతో ముడిపడినవి లేదా
- రూ.30,000.

**Q 22. Are there any monetary limits prescribed for compounding of offence?**

***Ans.*** *Yes. The lower limit for compounding amount is to be the greater of the following amounts: -*

- *50% of tax involved, or*
- *Rs. 10,000.*

*The upper limit for compounding amount is to be greater*

*of the following amounts: -*

- *150% of tax involved or*
- *Rs. 30,000.*

**ప్రశ్న 23: సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం కింద నేర నివృత్తి జరిగిన తర్వాత ఏం జరుగుతుంది?**

**జవాబు: సెక్షన్ 138 సబ్ సెక్షన్ (3) ప్రకారం... నేర నివృత్తి కి సంబంధించిన డబ్బులు కట్టేసిన తర్వాత, ప్రారంభించిన విచారణను ఆపివేస్తారు. నేర విచారణ కూడా ఆగిపోతుంది.**

**Q 23. What is the consequence of compounding of an offence under CGST/SGST Act?**

*Ans. Sub-section (3) of section 138 provides that on payment of compounding amount no further proceeding to be initiated under this Act and criminal proceeding already initiated shall stand abated.*

****

# ఐజీఎస్టీ చట్టం- స్థూల పరిశీలన

## 21. ఐజీఎస్టీ చట్టం- స్థూల పరిశీలన

(Overview of the IGST Act)

**ప్రశ్న 1. ఐజీఎస్టీ (IGST) అంటే ఏమిటి?**

**జవాబు:** "సమగ్ర వస్తుసేవల పన్ను" (Integrated Goods and Services Tax-IGST) అంటే- అంతర్రాష్ట్ర (రాష్ట్రాల మధ్య) వ్యాపారం లేదా వాణిజ్యంలో భాగంగా వస్తువులు, సేవల సరఫరాపై ఐజీఎస్టీ చట్టం కింద విధించే పన్ను.

**Q 1. What is IGST?**

***Ans.*** *"Integrated Goods and Services Tax" (IGST) means tax levied under the IGST Act on the supply of any goods and/ or services in the course of inter-State trade or commerce.*

**ప్రశ్న 2:** అంతర్రాష్ట్ర సరఫరాలంటే ఏమిటి?

**జవాబు:** అంతర్రాష్ట్ర వ్యాపారం లేదా వాణిజ్యంలో భాగంగా వస్తువులు, సేవల సరఫరా అంటే- సరఫరాదారు ఉన్న ప్రదేశం, సరఫరాచేసే ప్రదేశం రెండు వేర్వేరు రాష్ట్రాల్లో, రెండు వేర్వేరు కేంద్రపాలిత ప్రాంతాల్లో లేదా ఒక రాష్ట్రం, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఉండటం. అలాగే ప్రత్యేక ఆర్థిక మండలి (SEZ)లోని పరిశ్రమలు లేదా అభివృద్ధి సంస్థ వస్తుసేవలను దిగుమతి చేసుకోవడం లేదా రాష్ట్రాంతర సరఫరాలు కానివి కూడా అంతర్రాష్ట్ర సరఫరా కిందకు వస్తాయి **(సెక్షన్ 7 ఐజీఎస్టీ చట్టం).**

**Q 2. What are inter-state supplies?**

***Ans.*** *A supply of goods and/or services in the course of inter-State trade or commerce means any supply where the location of the supplier and the place of supply are in different States, two different union territory or in a state and union territory Further import of goods and services, supplies to SEZ units or developer, or any supply that is not an intra state supply. (Section 7 of the IGST Act).*

**ప్రశ్న 3. అంతర్రాష్ట్ర వస్తుసేవల సరఫరాపై వస్తుసేవల పన్ను (GST) చట్టం కింద పన్నును ఎలా విధిస్తారు?**

**జవాబు:** అంతర్రాష్ట్ర వస్తుసేవల సరఫరాపై కేంద్ర ప్రభుత్వం ఐజీఎస్టీ విధించి వసూలు చేస్తుంది. రాష్ట్రాలమధ్య సరఫరా అయ్యే పన్ను విధించదగిన వస్తుసేవలపై సీజీఎస్టీ+ఎస్జీఎస్టీల విస్తృత రూపంగా ఐజీఎస్టీని విధిస్తారు. వస్తుసేవలకు తాను జోడించిన విలువపై అంతర్రాష్ట్ర అమ్మకందారు ఐజీఎస్టీని చెల్లిస్తాడు. దీనికి ముందు ఉత్పాదకాల కొనుగోళ్లపై ఐజీఎస్టీ, సీజీఎస్టీ, ఎస్జీఎస్టీల కింద తాను చెల్లించిన పన్నును సర్దుబాటు (ITC) చేసుకుంటాడు. ఐజీఎస్టీ చెల్లింపులో వర్తకుడు వినియోగించుకున్న ఎస్జీఎస్టీలోని ఐటీసీ జమను ఎగుమతి చేసే రాష్ట్రం కేంద్రానికి బదిలీ చేస్తుంది. దిగుమతి చేసుకున్న వర్తకుడు తన సొంత రాష్ట్రంలో ఉత్పత్తి పన్ను బాధ్యతను నెరవేర్చే సమయంలో ఐజీఎస్టీకి జమ అయిన ఐటీసీ మొత్తాన్ని కోరుతాడు. ఎస్జీఎస్టీ చెల్లింపులో వినియోగించిన ఐజీఎస్టీలోని ఐటీసీని దిగుమతి చేసుకునే రాష్ట్రానికి కేంద్రం బదిలీ చేస్తుంది. సదరు వ్యవహారాలను పరిష్కరించే యంత్రాంగంగా పనిచేసే కేంద్రప్రభుత్వ సంస్థకు ఈ సమాచారాన్ని సమర్పిస్తారు. ఈ లావాదేవీలన్నిటిపై క్లెయిములను సదరు సంస్థ పరిశీలించి నిధులు బదిలీ చేయాల్సిందిగా సంబంధిత రాష్ట్రాలకు సమాచారం పంపుతుంది.

**Q 3. How will the Inter-State supplies of Goods and Services be taxed under GST?**

***Ans.*** *IGST shall be levied and collected by Centre on inter-state supplies. IGST would be broadly CGST plus SGST and shall be levied on all inter-State taxable supplies of goods and services. The inter-State seller will pay IGST on value addition after adjusting available credit of IGST, CGST, and SGST on his purchases. The Exporting State will transfer to the Centre the credit of SGST used in payment of IGST. The Importing dealer will claim credit of IGST while discharging his output tax liability in his own State. The Centre will transfer to the importing State the credit of IGST used in payment of SGST. The relevant information is also submitted to the Central Agency which will act as a clearing house mechanism, verify the claims and inform*

*the respective governments to transfer the funds.*

**ప్రశ్న 4: సమీకృత వస్తుసేవల పన్ను (IGST) చట్టంలోని ప్రధానాంశాలేమిటి?**

**జవాబు:** ఐజీఎస్టీ చట్టంలో 9 అధ్యాయాలు, 25 విభాగాలు ఉన్నాయి. ఇతర అంశాల్లో భాగంగా వస్తు సరఫరా ప్రదేశాన్ని/స్థానాన్ని నిర్ధారించే నిబంధనలను ఈ ముసాయిదా నిర్ణయిస్తుంది. సరఫరా కోసం వస్తువులను రవాణా చేయాల్సినప్పుడు స్వీకరించే వ్యక్తికి అందజేసేందుకు వాటిని చేరవేసిన ప్రదేశమే సరఫరా స్థానం అవుతుంది. సరఫరా చేసే వస్తువులను రవాణా చేయాల్సిన అవసరం లేనప్పుడు స్వీకరించే వ్యక్తికి అందజేసేటప్పుడు అవి ఎక్కడుంటాయో ఆ ప్రదేశమే సరఫరా స్థానమవుతుంది. ఒక చోట వస్తువుల కూర్పు (assembly) లేదా స్థాపన (installation) అవసరమైన పక్షంలో ఆ ప్రదేశమే సదరు వస్తువులకు సరఫరా స్థానమవుతుంది. అంతిమంగా... రవాణా సాధనంద్వారా సరఫరా చేసే వస్తువులకు వాటిని నింపే ప్రదేశమే సరఫరా స్థానమవుతుంది.

అంతేకాకుండా సేవల సరఫరా విషయంలో సరఫరాదారు, స్వీకర్త ఇద్దరూ దేశంలోనే ఉన్నా (దేశీయ సరఫరాలు) లేక సరఫరాదారు లేదా స్వీకర్త దేశం వెలుపల ఉన్నా (అంతర్జాతీయ సరఫరాలు) సేవల సరఫరా స్థానాన్ని నిర్ధారించడంలోనూ ఈ చట్టం తోడ్పడుతుంది. దీనిపై తదుపరి అధ్యాయంలో సవివరంగా చర్చించబడింది.

అలాగే ఆన్‌లైన్ సమాచారంద్వారా పన్ను చెల్లింపు, నమోదుకాని వ్యక్తికి దేశం వెలుపలి సేవాప్రదాత ఐజీఎస్టీ చట్టం కింద నమోదు చేసుకుని డేటాబేస్ సేవలందించడం తదితరాలకు సంబంధించిన కొన్ని నిర్దిష్ట నిబంధనలు కూడా ఇందులో ఉన్నాయి **(సెక్షన్ 14 ఐజీఎస్టీ చట్టం).**

**Q 4. What are the salient features of the draft IGST Law?**

***Ans.*** *The draft IGST law contains 25 sections divided into9 Chapters. The law, inter alia, sets out the rules for determination of the place of supply of goods. Where the supply involves movement of goods, the place of supply shall be the location of goods at the time at which the movement of goods terminates for delivery to the recipient. Where the supply does not involve movement of goods, the place of supply shall be the location of such goods*

*at the time of delivery to the recipient. In the case of goods assembled or installed at site, the place of supply shall be the place of such installation or assembly. Finally, where the goods are supplied on board a conveyance, the place of supply shall be the location at which such goods are taken on board.*

*The law also provides for determination of place of supply of service where both supplier and recipient are located in India (domestic supplies) or where supplier or recipient is located outside India (international supplies). This is discussed in details in the next Chapter.*

*It also provides for certain other specific provisions like payment of tax by online information and database access service provider located outside India to an unregistered person in India, upon taking registration in India, under the IGST Act, following a simplified provision (section 14 of the IGST Act).*

**ప్రశ్న 5. ఐజీఎస్టీ నమూనా ప్రయోజనాలేమిటి?**

**జవాబు:** ఐజీఎస్టీ నమూనావల్ల ప్రధాన ప్రయోజనాలేమిటంటే:-

ఎ. అంతర్రాష్ట్ర లావాదేవీలలో ఐటీసీ శృంఖలాన్ని నిరంతరాయంగా నిర్వహించవచ్చు;

బి. అంతర్రాష్ట్ర అమ్మకందారు లేదా కొనుగోలుదారుకు ముందస్తు పన్ను చెల్లింపు, గణనీయ నిధుల ప్రతిష్టంభన బెడద ఉండదు;

సి. పన్ను చెల్లింపులో ఐటీసీ వినియోగంవల్ల ఎగుమతి రాష్ట్రంలో వాపసు కోరాల్సిన అవసరం ఉండదు;

డి. స్వీయ పర్యవేక్షణ నమూనా;

ఇ. సరళమైన పన్ను పాలన యంత్రాంగంతోపాటు తటస్థ పన్నుకు భరోసా;

ఎఫ్. పన్ను చెల్లింపుదారుపై అదనపు భారంలేని, సరళ ఖాతాల నిర్వహణ వెసులుబాటు;

జి. పన్ను విధానానికి ఉన్నతస్థాయిలో కట్టుబాటువల్ల అత్యధిక

వసూళ్ల సామర్థ్యం. 'వ్యాపారం-వ్యాపారం మధ్య, వ్యాపారం-
వినియోగదారు మధ్య లావాదేవీల నిర్వహణ సామర్థ్యం.

**Q 5. What are the advantages of IGST Model?**

***Ans***. *The major advantages of IGST Model are:*

*a. Maintenance of uninterrupted ITC chain on inter-State transactions;*

*b. No upfront payment of tax or substantial blockage of funds for the inter-State seller or buyer;*

*c. No refund claim in exporting State, as ITC is used up while paying the tax;*

*d. Self-monitoring model;*

*e. Ensures tax neutrality while keeping the tax regime simple;*

*f. Simple accounting with no additional compliance burden on the taxpayer;*

*g. Would facilitate in ensuring high level of compliance and thus higher collection efficiency. Model can handle 'Business to Business' as well as 'Business to Consumer' transactions.*

**ప్రశ్న 6: జీఎస్టీ కింద దిగుమతి/ఎగుమతులపై పన్ను ఎలా విధిస్తారు?**

**జవాబు:** జీఎస్టీ (ఐజీఎస్టీ) విధింపునకు వీలుగా అన్ని దిగుమతులు/ఎగుమతులను అంతర్రాష్ట్ర సరఫరాలుగా పరిగణిస్తారు. సంభావ్య పన్ను విధింపు నిమిత్తం గమ్యం సూత్రాన్ని అనుసరిస్తారు. ఎస్జీఎస్టీ విషయంలో దిగుమతి చేసుకున్న వస్తువులు వినియోగించే రాష్ట్ర ఖాతాలోకి పన్ను రాబడి వెళుతుంది. దిగుమతి చేసుకున్న వస్తుసేవలపై చెల్లించిన ఐజీఎస్టీకి బదులుగా ఐటీసీ అందుతుంది గనుక సంపూర్ణ లబ్ధి చేకూరుతుంది. ఇక వస్తుసేవల ఎగుమతి సున్నా శాతం పన్ను పరిధిలో ఉంటుంది. ఎగుమతిదారు బాండు సమర్పించి సుంకం చెల్లించకుండా ఎగుమతి చేసి ఐటీసీ వాపసు కోరవచ్చు... లేదా ఎగుమతి సమయంలో ఐజీఎస్టీ చెల్లించి ఆ తర్వాత సదరు పన్ను వాపసు కోరవచ్చు. ఇక దిగుమతుల మీద కస్టమ్స్ టారిఫ్ యాక్ట్ (CTA)

నిబంధనలను అనుసరించి ఐజీఎస్టీ విధించాల్సి ఉంటుంది. ఆ మేరకు దిగుమతులు చేసుకున్న సమయంలో కస్టమ్స్ చట్టంకింద సుంకంతోపాటు పన్ను విధిస్తారు **(సెక్షన్ 5 ఐజీఎస్టీ చట్టం).**

**Q 6. How will imports/exports be taxed under GST?**

***Ans.*** *All imports/exports will be deemed as inter-state supplies for the purposes of levy of GST (IGST). The incidence of tax will follow the destination principle and the tax revenue in case of SGST will accrue to the State where the imported goods and services are consumed. Full and complete set-off will be available as ITC of the IGST paid on import on goods and services. Exports of goods and services will be zero rated. The exporter has the option either to export under bond without payment of duty and claim refund of ITC or pay IGST at the time of export and claim refund of IGST. The IGST on imports is leviable under the provisions of the Customs Tariff Act and shall be levied at the time of imports along with the levy of the Customs Act (Section 5 of the IGST Act).*

**ప్రశ్న 7: ఐజీఎస్టీ చెల్లించే విధానమేమిటి?**

**జవాబు:** ఐటీసీని వినియోగించుకోవడం ద్వారా లేదా నగదు రూపేణా ఐజీఎస్టీని చెల్లించవచ్చు. అయితే, ఐజీఎస్టీ చెల్లింపు కోసం ఐటీసీ వినియోగ క్రమం కిందివిధంగా ఉంటుంది:-

- ఐజీఎస్టీ కింద తొలుత అందుబాటులోకి వచ్చిన ఐటీసీని ఐజీఎస్టీ చెల్లింపులో వినియోగించుకోవాలి;
- ఐజీఎస్టీలోని ఐటీసీని సరిపెట్టిన తర్వాత సీజీఎస్టీ కిందగల ఐటీసీని వినియోగించుకోవాలి;
- ఈ రెండు ఐటీసీలను సర్దుబాటు చేసుకున్న తర్వాత మాత్రమే ఎస్జీఎస్టీ కిందగల ఐటీసీని వాడుకునేందుకు వర్తకుడికి అనుమతి ఉంటుంది.

ఇవన్నీ వినియోగించుకున్న తర్వాత కూడా ఐజీఎస్టీ కింద ఇంకా పన్ను చెల్లించాల్సి ఉంటే మాత్రమే నగదు రూపేణా చెల్లించేందుకు అనుమతి లభిస్తుంది. వివిధ ఐటీసీల

వినియోగంద్వారా ఐజీఎస్టీ చెల్లింపు క్రమం సజావుగా సాగిపోయేలా జీఎస్టీ వ్యవస్థ చూసుకుంటుంది.

**Q 7. How will the IGST be paid?**

***Ans.*** *The IGST payment can be done utilizing ITC or by cash. However, the use of ITC for payment of IGST will be done using the following hierarchy, -*

- *First available ITC of IGST shall be used for payment of IGST;*
- *Once ITC of IGST is exhausted, the ITC of CGST shall be used for payment of IGST;*
- *If both ITC of IGST and ITC of CGST are exhausted, then only the dealer would be permitted to use ITC of SGST for payment of IGST.*

*Remaining IGST liability, if any, shall be discharged using payment in cash. GST System will ensure maintenance of this hierarchy for payment of IGST using the credit.*

**ప్రశ్న 8: కేంద్రం, ఎగుమతి/దిగుమతి రాష్ట్రాల మధ్య పరిష్కారం ఏ విధంగా చేస్తారు?**

**జవాబు:** కేంద్రం, రాష్ట్రాల మధ్య పరిష్కారం కింద పేర్కొన్న రెండు పద్ధతులలో ఉంటుంది:-

- **కేంద్రం – ఎగుమతి రాష్ట్రం:** సరఫరాదారు వినియోగించుకున్న ఎస్జీఎస్టీలోని ఐటీసీకి సమానమైన మొత్తాన్ని ఎగుమతి రాష్ట్రం కేంద్రానికి చెల్లిస్తుంది.
- **కేంద్రం – దిగుమతి రాష్ట్రం:** రాష్ట్రం లోపల సరఫరాలపై ఎస్జీఎస్టీ చెల్లింపు సందర్భంగా వర్తకుడు వాడుకున్న ఐజీఎస్టీలోని ఐటీసీకి సమానమైన మొత్తాన్ని కేంద్రం చెల్లించాల్సి ఉంటుంది.

పరిష్కార కాలంలో వర్తకులందరూ సమర్పించే వివరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఒక రాష్ట్ర పరిధిలో సంచిత ప్రాతిపదికన పరిష్కారం సాగుతుంది. సీజీఎస్టీ, ఐజీఎస్టీ ఖాతాల విషయంలోనూ పరిష్కారం ఇదే తరహాలో ఉంటుంది.

**Q 8. How will the settlement between Centre, exporting state and importing state be done?**

***Ans.*** *There would be settlement of account between the Centre and the states on two counts, which are as follows-*

*• Centre and the exporting state: The exporting state shall pay the amount equal to the ITC of SGST used by the supplier in the exporting state to the Centre.*

*• Centre and the importing state: The Centre shall pay the amount equal to the ITC of IGST used by a dealer for payment of SGST on intra- state supplies.*

*The settlement would be on cumulative basis for a state taking into account the details furnished by all the dealer in the settlement period. Similar settlement of amount would also be undertaken between CGST and IGST account.*

**ప్రశ్న 9: ప్రత్యేక ఆర్థికమండలి (SEZ)లోని పరిశ్రమలకు లేదా అభివృద్ధిదారుకు సరఫరాలను ఎలా పరిగణిస్తారు?**

**జవాబు:** ప్రత్యేక ఆర్థిక మండలి అభివృద్ధిదారుకు లేదా అందులోని పరిశ్రమలకు సరఫరాలను కూడా భౌతిక వస్తు ఎగుమతుల తరహాలోనే సున్నా శాతం పన్ను సరఫరాలుగా పరిగణిస్తారు. పన్నులు చెల్లించకుండానే సెజ్‌లకు సరఫరాలు చేసి, వాటిపై ఐటీసీ వాపసు కోరే వెసులుబాటు సరఫరాదారుకు ఉంటుంది **(సెక్షన్ 16 ఐజీఎస్టీ చట్టం).**

**Q 9. What treatment is given to supplies made to SEZ units or developer?**

***Ans.*** *Supplies to SEZ units or developer shall be zero rated in the same manner as done for the physical exports. Supplier shall have option to make supplies to SEZ without payment of taxes and claim refunds of input taxes on such supplies (section 16 of the IGST Act).*

**ప్రశ్న 10: ఐజీఎస్టీ, సీజీఎస్టీ చట్టాల్లో వ్యాపార సంవిధానం, నిబంధనల అనువర్తన అవసరాలు ఒకేలా ఉంటాయా?**

**జవాబు:** రిజిస్ట్రేషన్, రిటర్నుల దాఖలు, పన్ను చెల్లింపుల విషయంలో సంవిధానం, నిబంధనల అనువర్తన అవసరం ఒకేలా ఉంటాయి.. అంచనా, ఆడిట్, విలువ నిర్ధారణ, సరఫరా సమయం, ఇన్వాయిసు, అకౌంట్లు, రికార్డులు, వివాద పరిష్కారం, అప్పీళ్లు వగైరా విషయంలో ఐజీఎస్టీ చట్టం... సీజీఎస్టీ చట్టం నుంచి కొన్ని

నిబంధనలను తెచ్చుకున్నది. (ఐజీఎస్టీ చట్టం సెక్షన్ 20)

**Q 10. Are business processes and compliance requirement same in the IGST and CGST Acts?**

*Ans. The procedure and compliance requirement are same for processes likes registration, return filing and payment of tax. Further, the IGST act borrows the provisions from the CGST Act as relating to assessment, audit, valuation, time of supply, invoice, accounts, records, adjudication, appeal etc. (Section 20 of the IGST Act).*

******

# వస్తు సేవల సరఫరా ప్రదేశం

# 22.వస్తు సేవల సరఫరా ప్రదేశం

## (Place of Supply of Goods and Service)

**ప్రశ్న 1: జీఎస్టీ కింద వస్తుసేవల 'సరఫరా స్థానం'తో అవసరమేమిటి?**

**జవాబు:** సరఫరా అయ్యే వస్తువులకు వినియోగస్థానమైన గమ్యంలో లేదా వినియోగ ప్రదేశంలో పన్ను విధింపును సమర్థంగా అమలు చేయడమే జీఎస్టీ ప్రాథమిక సూత్రం. అందువల్ల సరఫరా నిబంధన సదరు స్థానాన్ని అంటే పన్ను రాబడి చేరాల్సిన పన్ను విధింపు పరిధిని నిర్ణయిస్తుంది. సదరు లావాదేవీ అదే రాష్ట్రంలోనిదా లేక అంతర్రాష్ట్ర పరిధికి చెందినదా అన్న అంశాన్ని నిర్ణయించేది సరఫరా స్థానమే. మొత్తంమీద సరఫరాలు సంబంధిత రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో ఉమ్మడిగా ఎస్జీఎస్టీ+సీజీఎస్టీల కిందకు వస్తాయా లేక అంతర్రాష్ట్ర సరఫరాగా ఐజీఎస్టీ కిందకు వస్తాయా అన్నది నిర్ణయించేందుకు వస్తుసేవల సరఫరా స్థానాన్ని నిర్ధారించడం అవసరం.

**Q 1. What is the need for the Place of Supply of Goods and Services under GST?**

***Ans.*** *The basic principle of GST is that it should effectively tax the consumption of such supplies at the destination thereof or as the case may at the point of consumption. So place of supply provision determines the place i.e. taxable jurisdiction where the tax should reach. The place of supply determines whether a transaction is intra-state or inter-state. In other words, the place of Supply of Goods or services is required to determine whether a supply is subject to SGST plus CGST in a given State or union territory or else would attract IGST if it is an inter-state supply.*

**ప్రశ్న 2. వస్తువులు, సేవల విషయంలో సరఫరా నిబంధనలు భిన్నంగా ఎందుకుంటాయి?**

**జవాబు:** వస్తువుల స్వరూపం సాకారం (కంటికి కనిపించేది) కనుక వినియోగ గమ్యం నిర్ధారణలో ఎటువంటి సమస్య ఉండదు. అయితే సేవలు నిరాకారం (కంటికి

కనిపించనిది) కాబట్టి సరఫరా గమ్య నిర్ధారణలో ప్రధానంగా కింది అంశాల వల్ల సమస్యలు ఎదురవుతాయి:-

(i) సేవా ప్రదాన (అందించే) పద్ధతిని సులభంగా మార్చవచ్చు. ఉదాహరణకు టెలిఫోన్ సేవలను ముందుగా చెల్లింపు/తర్వాత చెల్లింపు వంటి విధానాలకు పరస్పరం మార్చుకోవచ్చు. బిల్లు విధించాల్సిన చిరునామా మార్చవచ్చు. బిల్లు విధించేవారి చిరునామా మారవచ్చు. సాఫ్ట్ వేర్ మరమ్మతు లేదా నిర్వహణ పద్ధతి ఆన్‌సైట్ (ప్రదేశం) నుంచి ఆన్‌లైన్ (ఇంటర్నెట్)కు మారవచ్చు. బ్యాంకుల సేవల కోసం లోగడ ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లాల్సి రాగా, నేడు ఎక్కడినుంచయినా ఖాతాదారు సేవలు పొందే విధానం అమలులోకి వచ్చింది;

(ii) అందించే సేవ, సేవా ప్రదాత (Service provider) సేవా గ్రహీత (Service receiver)ల ప్రదేశ నిర్ధారణ సాధ్యం కాకపోవచ్చు లేదా కదలికలేవీ కనిపించవుగనుక జాడ కనుగొనడం దాదాపు అసాధ్యమైనందువల్ల గోప్యత పాటించడం కూడా చాలా సులువు;

(iii) సేవలందించేందుకు సేవా ప్రదాతకు నిర్దిష్ట ప్రాంతం తప్పనిసరి కాదు.. అలాగే సేవాగ్రహీత కూడా ఎక్కడున్నా సేవలు పొందగలిగే వీలుంది. బిల్లు విధించే చిరునామాను తెల్లవారేలోగా మార్చగల వీలుంది;

(iv) కొన్ని సందర్భాల్లో ప్రధాన మూలం ఒకటికి మించిన ప్రదేశాలకు విస్తరించవచ్చు. ఉదాహరణకు రైలు మార్గం, జాతీయ రహదారి లేదా నదిపై వంతెన నిర్మాణం వంటివి ఒక రాష్ట్రంలో మొదలై మరో రాష్ట్రంలో ముగియవచ్చు. అదేవిధంగా ఒక సినిమా పంపిణీ, ప్రదర్శనలపై ముద్రాపక హక్కు (copy right)ను ఒకేఒక లావాదేవీతో సంక్రమింపజేయవచ్చు. లేదా ఒక వాణిజ్య ప్రకటన లేదా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఒకే సమయంలో ప్రసారం చేయవచ్చు. ఒక విమాన సంస్థ

దేశంలోని ఏ రెండు ప్రాంతాలమధ్యనైనా ప్రయాణానికి వాడుకునేలా సుమారు పది పత్రాలతో టికెట్లు (seasonal tickets) జారీచేయవచ్చు. ఢిల్లీ మెట్రో జారీచేసిన కార్డును ఆ సంస్థకు తెలియకుండా ఒక వ్యక్తి ఢిల్లీ లేదా నోయిడా లేదా ఫరీదాబాద్ లో వినియోగించవచ్చు. కార్డు జారీ సమయంలో చెల్లింపు సందర్భంగా ప్రదేశాలు, ప్రయాణాలను ఢిల్లీ మెట్రో కనుగొనలేదు గనుక ఇవన్నీ సాధ్యమే;

(v) సేవలన్నీ నిరంతర పరిణామానికి గురయ్యేవేగనుక కొత్త సవాళ్లను విసురుతుంటాయి. ఉదాహరణకు 15-20 ఏళ్ల కిందట ఇంటికే నేరుగా (DTH) టీవీ ప్రసారాల గురించి ఎవరూ ఊహించి ఉండరు. ఇంటినుంచే సకల సమాచారం, బ్యాంకు వ్యవహారాలు, టికెట్ల జారీ, అంతర్జాలం (ఇంటర్నెట్), సంచార టెలిఫోన్ (మొబైల్) వగైరా కూడా ఇలాంటివే;

**Q 2. Why are place of supply provisions different in respect of goods and services?**

***Ans.*** *Goods being tangible do not pose any significant problems for determination of their place of consumption. Services being intangible pose problems w.r.t determination of place of supply mainly due to following factors:*

*(i) The manner of delivery of service could be altered easily. For example, telecom service could change from mostly post-paid to mostly pre-paid; billing address could be changed, billers address could be changed, repair or maintenance of software could be changed from onsite to online; banking services were earlier required customer to go to the bank, now the customer could avail service from anywhere;*

*(ii) Service provider, service receiver and the service provided may not be ascertainable or may easily be suppressed as nothing tangible moves and there would hardly be a trail;*

*(iii) For supplying a service, a fixed location of service provider is not mandatory and even the service recipient may receive service while on the*

*move. The location of billing could be changed overnight;*

*(iv) Sometime the same element may flow to more than one location, for example, construction or other services in respect of a railway line, a national highway or a bridge on a river which originate in one state and end in the other state. Similarly, a copy right for distribution and exhibition of film could be assigned for many states in single transaction or an advertisement or a programme is broadcasted across the country at the same time. An airline may issue seasonal tickets, containing say 10 leafs which could be used for travel between any two locations in the country. The card issued by Delhi metro could be used by a person located in Noida, or Delhi or Faridabad, without the Delhi metro being able to distinguish the location or journeys at the time of receipt of payment;*

*(v) Services are continuously evolving and would thus continue to pose newer challenges. For example, 15-20 years back no one could have thought of DTH, online information, online banking, online booking of tickets, internet, mobile telecommunication etc.*

**ప్రశ్న 3. ఒక లావాదేవీలో సరఫరా ప్రదేశం నిర్ధారణకు ఉపయోగించే ప్రత్యామ్నాయ, సంభావ్య అంశాలేవి?**

**జవాబు:** సేవలతో ముడిపడిన వివిధ అంశాలను సరఫరా ప్రదేశ నిర్ధారణకు ప్రత్యామ్నాయం మార్గంగా వినియోగించవచ్చు. ఇతర మార్గాలతో పోలిస్తే సరఫరా ప్రదేశ నిర్ధారణలో ఈ మార్గాలు మరింత మెరుగైన ఫలితాన్నిస్తాయి. అవేమిటంటే:-

(ఎ) సేవా ప్రదాత ఉన్న ప్రాంతం;

(బి) సేవాగ్రహీత ఉన్న ప్రాంతం;

(సి) సదరు కార్యాచరణ ప్రదేశం/పని సాగే ప్రదేశం;

(డి) సేవా వినియోగ ప్రాంతం;

(ఇ) వాస్తవ లబ్ధి పొందే వ్యక్తి లేదా చేరుతున్న ప్రదేశం

**Q 3. What proxies or assumptions in a transaction can be used to determine the place of supply?**

***Ans.*** *The various element involved in a transaction in services can be used as proxies to determine the place of supply. An assumption or proxy which*

*gives more appropriate result than others for determining the place of supply, could be used for determining the place of supply. The same are discussed below:*

*(a) location of service provider;*

*(b) the location of service receiver;*

*(c) the place where the activity takes place/ place of performance;*

*(d) the place where it is consumed; and*

*(e) the place/person to which actual benefit flows*

**ప్రశ్న 4. వ్యాపార సంస్థల (నమోదిత వ్యక్తుల) మధ్య (B2B); వ్యాపారం-వినియోగదారు (B2C) మధ్య లావాదేవీలలో సరఫరా ప్రదేశం నిర్ధారణకు వేర్వేరు నిబంధనల అవసరం ఏమిటి?**

**జవాబు:** వ్యాపార సంస్థల మధ్య లావాదేవీలలో గ్రహీత తాను చెల్లించిన పన్నులను జమ కింద పరిగణిస్తాడు కాబట్టి ఆ లావాదేవీలు సర్వసాధారణం. వ్యాపారాల మధ్య సరఫరాల్లో వసూలు చేసిన వస్తుసేవల పన్ను ప్రభుత్వానికి ఒక బాధ్యతను, గ్రహీతకు ఒక సొత్తును సృష్టిస్తుంది. సదరు సరఫరాల వల్ల భవిష్యత్తు పన్నుల చెల్లింపు సమయంలో ఉత్పాదక పన్ను మినహాయింపునకు గ్రహీత అర్హుడవుతాడు. ఇటువంటి లబ్ధి పొందే వీలున్నందున వ్యాపార సంస్థల మధ్య లావాదేవీలలో దాదాపు అన్ని సందర్భాల్లోనూ గ్రహీత ఉన్న ప్రదేశం కీలకమవుతుంది. గ్రహీత సాధారణంగా సదరు వస్తువులను లేదా వాటికి విలువ జోడించిన ఉత్పత్తులను వినియోగదారుకు సరఫరా చేస్తాడు. బి2బి లావాదేవీ తదుపరి బి2సి లావాదేవీగా మారినప్పుడు మాత్రమే సరఫరా అన్నది వినియోగంగా మారినట్లు లెక్క. ఇక బి2సి లావాదేవీల్లో సరఫరా అన్నది అంతిమంగా వినియోగంగా మారి చెల్లించిన వాస్తవ పన్నులు ప్రభుత్వానికి దఖలుపడతాయి.

**Q 4. What is the need to have separate rules for place of supply in respect of B2B (supplies to registered persons) and B2C (supplies to unregistered persons) transactions?**

***Ans.*** *In respect of B2B transactions, the taxes paid are taken as credit by the recipient so such transactions are just pass through. GST collected on B2B supplies effectively create a liability for the government and an asset for the recipient of such supplies in as much as the recipient is entitled to use the input tax credit for payment of future taxes. For B2B transactions the location of recipient takes care in almost all situations as further credit is to be taken by recipient. The recipient usually further supplies to another customer. The supply is consumed only when a B2B transaction is further converted into B2C transaction. In respect of B2C transactions, the supply is finally consumed and the taxes paid actually come to the government.*

**ప్రశ్న 5: వస్తువులు తొలగించిన సందర్భాల్లో సరఫరా స్థానం ఏదవుతుంది?**

**జవాబు:** స్వీకర్తకు అందజేయడం కోసం ఎక్కడైతే వస్తువుల కదలిక ఆగిపోతుందో అదే సరఫరా స్థానం అవుతుంది **(సెక్షన్ 10 ఐజీఎస్టీ చట్టం).**

**Q 5. What would be the place of supply where goods are removed?**

***Ans.*** *The place of supply of goods shall be the location of the goods at the time at which the movement of goods terminates for delivery to the recipient. (Section 10 of IGST Act)*

**ప్రశ్న 6: మూడోపక్షం సూచనమేరకు సరఫరాదారు వస్తువులను ఒక వ్యక్తికి అందజేస్తే సరఫరా స్థానం ఏదవుతుంది?**

**జవాబు:** మూడోపక్షాన్నే ఆ వస్తువుల స్వీకర్తగా భావించి అవి చేరిన ప్రదేశాన్నే సదరు వ్యక్తి ప్రధాన వ్యాపార స్థానంగా పరిగణిస్తారు. **(సెక్షన్ 10 ఐజీఎస్టీ చట్టం).**

**Q 6. What will be the place of supply if the goods are delivered by the supplier to a person on the direction of a third person?**

***Ans.*** *It would be deemed that the third person has received the goods and the place of supply of such goods shall be the principal place of business of such person. (Section 10 of IGST Act)*

**ప్రశ్న 7: నౌక, విమానం, రైలు లేదా మోటారు వాహనంవంటి రవాణా సాధనాల ద్వారా సరఫరా చేసినప్పుడు సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** వస్తువుల విషయంలో వాటిని ఎక్కించిన ప్రాంతాన్నే సరఫరా ప్రదేశంగా పరిగణిస్తారు **(సెక్షన్ 10 ఐజీఎస్టీ చట్టం).** అయితే, సేవల విషయంలో రవాణాలో భాగంగా సదరు సాధనం తొలుత బయల్దేరే ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది **(సెక్షన్ 12, 13 ఐజీఎస్టీ చట్టం).**

**Q 7. What will be the place of supply where the goods or services are supplied on board a conveyance, such as a vessel, an aircraft, a train or a motor vehicle?**

***Ans.*** *In respect of goods, the place of supply shall be the location at which such goods are taken on board. (Section 10 of IGST Act)*

*However, in respect of services, the place of supply shall be the location of the first scheduled point of departure of that conveyance for the journey. (Section 12 and 13 of IGST Act)*

**ప్రశ్న 8. వ్యాపార సంస్థల మధ్య (B2B) సేవల సరఫరాలో సరఫరా ప్రదేశంపై సాధారణ సంభావ్యత ఏది?**

**జవాబు:** ఐజీఎస్టీ చట్టంలో వినియోగించిన పదాలు నమోదిత పన్ను చెల్లింపుదారులు, నమోదుకాని పన్ను చెల్లింపుదారులు. నమోదిత వ్యక్తికి సరఫరా చేసినప్పుడు అతడున్న ప్రాంతమే సరఫరా ప్రదేశం. గ్రహీత కూడా నమోదితుడే కనుక అతడి చిరునామా ఎల్లప్పుడూ అక్కడే ఉంటుంది కాబట్టి దాన్నే ప్రత్యామ్నాయ సరఫరా ప్రదేశంగా పరిగణించవచ్చు.

**Q 8. What is the default presumption for place of supply in respect of B2B supply of services?**

***Ans.*** *The terms used in the IGST Act are registered taxpayers and non-registered taxpayers. The presumption in case of supplies to registered person is the location of such person. Since the recipient is registered,*

*address of recipient is always there and the same can be taken as proxy for place of supply.*

**ప్రశ్న 9. నమోదుకాని గ్రహీతల మధ్య సరఫరాలో సరఫరా ప్రదేశంపై సాధారణ సంభావ్యత ఏది?**

**జవాబు:** నమోదుకాని గ్రహీతల విషయంలో సాధారంగా గ్రహీత ఉన్నదే సరఫరా ప్రదేశం అవుతుంది. అయితే, అనేక సందర్భాల్లో గ్రహీత చిరునామా లభ్యం కాదు. అటువంటి కేసులలో సేవల సరఫరాదారు ఉన్న ప్రాంతమే ప్రత్యామ్నాయ సరఫరా ప్రదేశం అవుతుంది.

**Q 9. What is the default presumption for place of supply in respect of unregistered recipients?**

***Ans.*** *In respect of unregistered recipients, the usual place of supply is location of recipient. However, in many cases, the address of recipient is not available, in such cases, location of the supplier of services is taken as proxy for place of supply.*

**ప్రశ్న10: స్థిరాస్తి సరఫరా ప్రదేశం అది ఉన్న ప్రాంతమే... మరి ఢిల్లీ-ముంబై మధ్య వివిధ రాష్ట్రాలగుండా రహదారి నిర్మిస్తే దేన్ని సరఫరా స్థానంగా గుర్తించాలి?**

**జవాబు:** స్థిరాస్తి ఒకటికన్నా ఎక్కువ రాష్ట్రాల్లో ఉన్నట్లయితే సేవల సరఫరా ప్రతి రాష్ట్రంలోనూ సాగినట్లు భావించాలి. ఈ సందర్భంగా కుదిరిన ఒప్పందం ప్రకారం లేదా అంగీకరించిన షరతుల మేరకు లేదా ఇతర ఏర్పాటుకు తగినట్లు వేర్వేరుగా వసూలు చేసిన సేవల మొత్తం విలువలో నిష్పత్తి ప్రకారం ఆయా రాష్ట్రాల సేవల సరఫరాను ప్రత్యేకంగా నిర్ణయించాలి. ఇలాంటి ఒప్పందాలు, అంగీకారాలు, ఏర్పాట్లవంటివి లేకపోతే మరేదైనా సహేతుక ప్రాతిపదికన నిర్ధారించాలి **(దేశీయ సరఫరాలకు సంబంధించి ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 12(3)కు వివరణతో ఉప నిబంధన).**

**Q 10. The place of supply in relation to immovable property is the location of immovable property. Suppose a road is constructed from Delhi to Mumbai covering multiple states. What will be the place of supply?**

***Ans.*** *Where the immovable property is located in more than one State, the supply of service shall be treated as made in each of the States in proportion to the value for services separately collected or determined, in terms of the contract or agreement entered into in this regard or, in the absence of such contract or agreement, on such other reasonable basis as may be prescribed in this behalf. (The Explanation clause to section 12(3) of the IGST Act, for domestic supplies)*

**ప్రశ్న 11: వివిధ రాష్ట్రాల్లో నిర్వహించే ఓ కార్యక్రమం (ఐపీఎల్ క్రికెట్ సిరీస్ వంటిది) విషయంలో సరఫరా స్థానం ఏది?**

**జవాబు:** క్రీడలు, తదితర కార్యక్రమాల విషయంలో సేవా గ్రహీత నమోదైన వ్యక్తి లేదా సంస్థ అయితే సదరు కార్యక్రమ నిర్వహణ కోసం సేవలందించే ప్రదేశమే సేవల సరఫరా స్థానం అవుతుంది.

అయితే, గ్రహీత నమోదుకాని వ్యక్తి లేదా సంస్థ అయినప్పుడు సదరు కార్యక్రమం లేదా వేడుక నిర్వహించే ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది. క్రికెట్‌ను వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తారుగనుక, సేవలకు నిర్దేశిత ఏకీకృత మొత్తం చెల్లిస్తారు కాబట్టి ఆయా రాష్ట్రాల్లో విలువను నిష్పత్తి ప్రకారం నిర్దేశించి లెక్కించాలి **(ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 12(7)కు వివరణతో ఉప నిబంధన).**

**Q 11. What would be the place of supply of services provided for organizing an event, say, IPL cricket series which is held in multiple states?**

***Ans.*** *In case of an event, if the recipient of service is registered, the place of supply of services for organizing the event shall be the location of such person.*

*However, if the recipient is not registered, the place of supply shall be the place where event is held. Since the event is being held in multiple states and a consolidated amount is charges for such services, the place of supply shall be taken as being in each state in proportion to the value of services so provided in each state. (The Explanation clause to section 12(7) of the IGST Act)*

**ప్రశ్న 12: కొరియర్ సేవలద్వారా వస్తువులు రవాణా చేస్తే సరఫరా స్థానం ఏది?**

**జవాబు: దేశీయ సరఫరాలైతే..:** గ్రహీత నమోదిత వ్యక్తి అయితే, అతడున్న ప్రాంతమే సరఫరా స్థానం. అయితే, నమోదిత వ్యక్తి కానప్పుడు రవాణాకోసం వస్తువులు అప్పగించిన ప్రాంతమే సరఫరా స్థానమవుతుంది **(సెక్షన్ 12 ఐజీఎస్టీ చట్టం).**

**అంతర్జాతీయ సరఫరాలైతే..:** రవాణా సేవల విషయంలో వస్తువుల గమ్యస్థానమే సదరు సేవల సరఫరా స్థానం అవుతుంది. కొరియర్ సేవల విషయంలో రవాణా కోసం వస్తువులను కొరియర్‌కు అప్పగించిన ప్రదేశమే సరఫరా స్థానం అవుతుంది. అయితే, సదరు కొరియర్ సేవలు దేశం లోపల పాక్షికంగా అందించినప్పటికీ సేవల సరఫరా స్థానాన్ని భారతదేశంగానే పరిగణించాలి **(సెక్షన్ 13(3), 13(6), 13(9) ఐజీఎస్టీ చట్టం).**

**Q 12. What will be the place of supply of goods services by way of transportation of goods, including mail or courier?**

***Ans**. In case of domestic supply: If the recipient is registered, the location of such person shall be the place of supply.*

*However, if the recipient is not registered, the place of supply shall be the place where the goods are handed over for transportation (section 12 of the IGST Act.*

*For international supplies: The place of supply of transport*

*services, other than the courier services, shall be the destination of goods. For courier, the place of supply of services is where goods are handed over to courier. However, if the courier services are performed even partially in India, the place of supply shall be deemed as India (section 13(3), 13(6) and 13(9) of the IGST Act).*

**ప్రశ్న13: ఒక వ్యక్తి ముంబై నుంచి ఢిల్లీ, తిరిగి ముంబై మధ్య ప్రయాణిస్తే సరఫరా ప్రదేశం ఏదవుతుంది?**

**జవాబు:** సదరు వ్యక్తి నమోదితుడైతే గ్రహీత ఉన్న ప్రాంతమే సరఫరా ప్రదేశం అవుతుంది. నమోదితుడు కాని పక్షంలో ముంబై-ఢిల్లీ ప్రయాణంలో బయల్దేరిన ప్రాంతంగా ముంబైని, ఢిల్లీ నుంచి తిరిగి పయనమైనప్పుడు తాజా ప్రయాణంగా పరిగణించి ఢిల్లీని సరఫరా ప్రదేశాలుగా పరిగణించాలి **(ఐజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 12(9)కి వివరణతో ఉప నిబంధన).**

**Q 13. What will be the place of supply of passenger transportation service, if a person travels from Mumbai to Delhi and back to Mumbai?**

***Ans.*** *If the person is registered, the place of supply shall be the location of recipient. If the person is not registered, the place of supply for the forward journey from Mumbai to Delhi shall be Mumbai, the place where he embarks.*

*However, for the return journey, the place of supply shall be Delhi as the return journey has to be treated as separate journey. (The Explanation clause to section 12(9) of the IGST Act)*

**ప్రశ్న 14: ఒక వ్యక్తి దేశంలో ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఎయిరిండియా సంస్థ టికెట్/పాస్ ఇస్తే సరఫరా స్థానం ఏదవుతుంది?**

**జవాబు:** ఈ ఉదంతంలో భవిష్యత్ ప్రయాణానికి టికెట్/పాస్ జారీ చేస్తున్నందున ఆ సమయంలో ప్రయాణారంభ ప్రదేశం తెలియదు. కాబట్టి ప్రయాణారంభ ప్రదేశం సరఫరా స్థానం కాబోదు. ఇటువంటి సందర్భాల్లో నిర్ధారిత నిబంధన వర్తిస్తుంది **(ఐజీఎస్టీ చట్టం సెక్షన్ 12(9)కి ఉప నిబంధన జోడింపు).**

**Q 14. Suppose a ticket/ pass for anywhere travel in India is issued by M/s Air India to a person. What will be the place of supply?**

***Ans.*** *In the above case, the place of embarkation will not be available at the time of issue of invoice as the right to passage is for future use. Accordingly,*

*place of supply cannot be the place of embarkation. In such cases, the default rule shall apply. (The proviso clause to section 12(9) of the IGST Act)*

**ప్రశ్న 15: మొబైల్ ఫోన్ కనెక్షన్‌కు సరఫరా స్థానం ఏది? సరఫరాదారు ఉన్నదే అవుతుందా?**

**జవాబు: దేశీయ సరఫరా అయితే..:** మొబైల్ ఫోన్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్నందున, ఆ సేవల్లో అధికశాతం అంతర్రాష్ట్ర పరిధిలో ఉన్నందువల్ల వారున్న ప్రదేశాన్ని సరఫరా స్థానంగా గుర్తించలేం. అలా చేస్తే వినియోగ సూత్రం భంగమై రాబడి మొత్తం సరఫరాదారులున్న కొన్ని రాష్ట్రాలకు వెళ్లిపోతుంది. కాబట్టి సదరు కనెక్షన్ ముందుగా చెల్లింపు (prepaid)/తర్వాత చెల్లింపు (postpaid) విభాగాల్లో దేనికిందకు వస్తుందో చూడాలి. పోస్ట్ పెయిడ్ కనెక్షన్ అయితే సేవా గ్రహీత చిరునామాగల బిల్లింగ్ ప్రాంతం సరఫరా స్థానం అవుతుంది. ప్రీపెయిడ్ కనెక్షన్ అయితే దీనికి చెల్లింపులు సాగే ప్రాంతాన్ని లేదా సదరు కార్డులు/వోచర్ల విక్రయ ప్రాంతాన్ని సరఫరా స్థానంగా గుర్తించాలి. అయితే, ఇంటర్నెట్ లేదా ఆన్‌లైన్ చెల్లింపు చేస్తే సేవా గ్రహీత ఉన్న ప్రాంతాన్నే సరఫరా స్థానంగా పరిగణించాలి.

అంతర్జాతీయ సరఫరా అయితే..: సేవా గ్రహీత ఉన్న ప్రాంతమే టెలికం సేవల సరఫరా స్థానం అవుతుంది.

**Q 15. What will be the place of supply for mobile connection? Can it be the location of supplier?**

***Ans.*** *For domestic supplies: The location of supplier of mobile services cannot be the place of supply as the mobile companies are providing services in multiple states and many of these services are inter-state. The consumption principle will be broken if the location of supplier is taken as place of supply and all the revenue may go to a few states where the suppliers are located.*

*The place of supply for mobile connection would depend on whether the connection is on postpaid or prepaid basis. In case of postpaid connections, the place of supply shall be the location of billing address of the recipient of*

*service.*

*In case of pre-paid connections, the place of supply shall be the place where payment for such connection is received or such pre-paid vouchers are sold. However, if the recharge is done through internet/e-payment, the location of recipient of service on record shall be the taken as the place of service.*

*For international supplies: The place of supply of telecom services is the location of the recipient of service.*

**ప్రశ్న 16. గోవాలోని ఒక వ్యక్తి ఢిల్లీలోగల దళారి (బ్రోకర్)ద్వారా ఎన్ఎస్ఈ (ముంబై)లో షేర్లు కొన్నట్లయితే సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** సేవాప్రదాత (దళారి) రికార్డులలో నమోదైన మేరకు సేవాగ్రహీత ఉన్న ప్రాంతమే పరిగణలోకి వస్తుంది కాబట్టి సరఫరా ప్రదేశం గోవా అవుతుంది.

**Q 16. A person in Goa buys shares from a broker in Delhi on NSE (in Mumbai). What will be the place of supply?**

***Ans.*** *The place of supply shall be the location of the recipient of services on the records of the supplier of services. So Goa shall be the place of supply.*

**ప్రశ్న 17. ఒక వ్యక్తి ముంబై నుంచి కుల్లూ-మనాలి వెళ్లి మనాలిలోగల ఐసీఐసీఐ బ్యాంకు సేవలు పొందితే సరఫరా ప్రదేశం ఏది?**

**జవాబు:** సదరు సేవ ఆ వ్యక్తి ఖాతాకు ముడిపడినది కాకపోతే సేవాప్రదాత ఉన్న మనాలి సరఫరా ప్రదేశం అవుతుంది. అదే అతడికి ఖాతాతో ముడిపడినదైతే సేవాప్రదాత (బ్యాంకు) రికార్డుల ప్రకారం అతడి చిరునామాగల ముంబై సరఫరా ప్రదేశమవుతుంది.

**Q 17. A person from Mumbai goes to Kullu-Manali and takes some services from ICICI Bank in Manali. What will be the place of supply?**

***Ans.*** *If the service is not linked to the account of person, place of supply shall be Kullu i.e. the location of the supplier of services. However, if the service is linked to the account of the person, the place of supply shall be Mumbai, the location of recipient on the records of the supplier.*

**ప్రశ్న 18: గుర్గావ్‌లోని ఒక వ్యక్తి ఎయిరిండియా విమానంలో ముంబై నుంచి ఢిల్లీ వెళ్లాడు... అతడు తన ప్రయాణ బీమాను ముంబైనుంచి పొందినట్లయితే సరఫరా స్థానం ఏదవుతుంది?**

**జవాబు:** సదరు సేవలందించిన బీమా కంపెనీ రికార్డులలోని సేవా గ్రహీత చిరునామాగల ప్రాంతమే సరఫరా స్థానం అవుతుంది కాబట్టి గుర్గావ్‌నే పరిగణనలోకి తీసుకోవాలి **(ఐజీఎస్టీ చట్టం సెక్షన్ 12(13)కు ఉప నిబంధన జోడింపు).**

**Q 18. A person from Gurgaon travels by Air India flight from Mumbai to Delhi and gets his travel insurance done in Mumbai. What will be the place of supply?**

***Ans.*** *The location of the recipient of services on the records of the supplier of insurance services shall be the place of supply. So Gurgaon shall be the place of supply. (Proviso clause to section 12(13) of the IGST Act)*

*****

# జీఎస్టీ పోర్టల్ లో ప్రాథమిక వ్యాపార ప్రక్రియ

# 23. జీఎస్టీ పోర్టల్ లో ప్రాథమిక వ్యాపార ప్రక్రియ

## (GSTN and Frontend Business Process on GST Portal)

**ప్రశ్న 1: జీఎస్టీఎన్ (GSTN) అంటే ఏమిటి?**

**జవాబు:** వస్తుసేవల పన్ను చట్రం (GSTN) లాభాపేక్ష లేని ఓ ప్రభుత్వ సంస్థ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పన్ను చెల్లింపుదారులుసహా ఇతర భాగస్వాములకు పరస్పర భాగస్వామ్య సమాచార సాంకేతిక పరిజ్ఞాన (IT) మౌలిక సదుపాయాలు, సేవలు అందిస్తుంది. పన్ను చెల్లింపుదారులందరికీ ప్రాథమిక (Frontend)మైన రిజిస్ట్రేషన్, రిటర్నులు, చెల్లింపులు తదితర సేవలందిస్తుంది. ప్రభుత్వం-పన్ను చెల్లింపుదారులకు సమన్వయ కర్తగా వ్యవహరిస్తుంది.

**Q 1. What is GSTN?**

***Ans.*** *Goods and Services Tax Network (GSTN) is a not-for-profit, non-government company promoted jointly by the Central and State Governments, which will provide shared IT infrastructure and services to both central and state governments including tax payers and other stakeholders. The Frontend services of Registration, Returns, Payments, etc. to all taxpayers will be provided by GSTN. It will be the interface between the government and the taxpayers.*

**ప్రశ్న 2: జీఎస్టీఎన్ (Goods & Services Tax Network-GSTN)ను ఎందుకు సృష్టించాల్సి వచ్చింది?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థ పథకం ఒక విశిష్ట, సంక్లిష్ట సమాచార సాంకేతిక కార్యారంభం. దేశంలో తొలిసారిగా పన్ను చెల్లింపుదారుకోసం ఏకరూప సమన్వయ యంత్రాంగం ఏర్పాటుకు ప్రయత్నిస్తుంది కాబట్టే ఇది విశిష్టమైనది. అంతేకాదు... కేంద్ర-రాష్ట్రాల మధ్య పరస్పర భాగస్వామ్య, ఉమ్మడి ఐటీ మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల పన్ను పాలన భిన్న చట్టాలు, నియంత్రణలు, ప్రక్రియలు, స్వరూపాల సమాహారంగా ఉండటంవల్ల వాటి ఐటీ వ్యవస్థలు స్వతంత్ర సంస్థల్లా

పనిచేస్తున్నాయి. వస్తుసేవల పన్ను అమలు కోసం వీటన్నిటినీ సమీకృతం చేయడం సంక్లిష్ట కార్యమే. పన్ను పాలన యంత్రాంగాలను (కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల) ఒకేస్థాయి ఐటీ పరిజ్ఞాన పరిణతి స్థాయికి చేరుస్తూ మొత్తం పరోక్ష పన్నుల పర్యావరణ వ్యవస్థను ఏకీకృతం చేయాల్సి రావడమే ఇందుకు కారణం. ఇందులో భాగంగా పన్ను చెల్లింపుదారులు, ఇతర బాహ్య భాగస్వాముల కోసం స్వరూప, సమన్వయాలను ఏకరీతికి తేవాల్సి ఉంది. దీంతోపాటు 'జీఎస్టీ' అన్నది గమ్యం ప్రాతిపదికగా విధించే పన్ను కాబట్టి, అంతర్రాష్ట్ర వస్తుసేవల వాణిజ్యానికి (ఐజీఎస్టీ) వీలుగా కేంద్ర, రాష్ట్రాల మధ్య వేగవంతమైన పరిష్కార యంత్రాంగం అవసరం. బలమైన ఐటీ మౌలిక సదుపాయాల వ్యవస్థతోపాటు భాగస్వాముల (పన్ను చెల్లింపుదారులు, రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం, బ్యాంకులు, రిజర్వు బ్యాంకుసహా) మధ్య సమాచారాన్ని సేకరించి, పరిష్కరించి, ఆదానప్రదానానికి సిద్ధంచేయగల వెన్నెముక వంటి సేవా వ్యవస్థ కూడా ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యం. ఈ లక్ష్యాలను సాధించడం కోసమే జీఎస్టీఎన్ సృష్టించబడింది.

**Q 2. What was need to create GSTN?**

*Ans. The GST System Project is a unique and complex IT initiative. It is unique as it seeks, for the first time to establish a uniform interface for the tax payer and a common and shared IT infrastructure between the Centre and States. Currently, the Centre and State indirect tax administrations work under different laws, regulations, procedures and formats and consequently the IT systems work as independent sites. Integrating them for GST implementation would be complex since it would involve integrating the entire indirect tax ecosystem so as to bring all the tax administrations (Centre, State and Union Territories) to the same level of IT maturity with uniform formats and interfaces for taxpayers and other external stakeholders. Besides, GST being a destination based tax, the inter-state trade of goods and services (IGST) would need a robust settlement mechanism amongst the States and the Centre. This is possible only when there is a strong*

*IT Infrastructure and Service back bone which enables capture, processing and exchange of information amongst the stakeholders (including*

*taxpayers, States and Central Government, Bank and RBI). To achieve these objectives GSTN was created.*

**ప్రశ్న 3: జీఎస్టీఎన్ ఆవిర్భావ క్రమం (Genesis) ఏమిటి?**

**జవాబు:** ఈ అంశంపై 21/7/2010నాటి రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార సంఘం (EC) తన 4వ సమావేశంలో చర్చించింది. ఈ సందర్భంగా "జీఎస్టీ కోసం ఐటీ మౌలిక సదుపాయాలపై సాధికార బృందం" (EG) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీనికి అధ్యక్షుడు డాక్టర్ నందన్ నీలేకని కాగా- కేంద్ర రెవెన్యూ శాఖ అదనపు కార్యదర్శి, సీబీఈసీ సభ్యుడు (B&C), డైరెక్టర్ జనరల్ (సిస్టమ్స్-సీబీఈసీ), ఆర్థిక వ్యవహారాల సలహాదారు (కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ), ఈసీ సభ్య కార్యదర్శి, ఐదు రాష్ట్రాల (మహారాష్ట్ర, అస్సాం, కర్ణాటక, పశ్చిమబెంగాల్, గుజరాత్) వాణిజ్య పన్నుల కమిషనర్లు ఇందులో సభ్యులుగా నియమితులయ్యారు. జీఎస్టీఎన్ పేరిట ఉమ్మడి పోర్టల్ ఏర్పాటుతోపాటు 'జాతీయ సమాచార వ్యవస్థ'/'ప్రత్యేక ప్రయోజన సంస్థ' (NIU/SPV) ఏర్పాటుకు విధివిధానాలు, సమగ్ర అమలు వ్యూహం రూపొందించే బాధ్యతను ఈజీకి అప్పగించింది. అలాగే NIU/SPV నిర్మాణ స్వరూపం, పరిశీలనాంశాల (terms of reference)ను సిఫారసు చేయాలని కోరింది. దీని సృష్టి, సమగ్ర అమలుకు వ్యూహం, మార్గ ప్రణాళిక (road map) తదితరాల రూపకల్పనతోపాటు శిక్షణ, విస్తరణ వంటివాటిపైనా దృష్టి సారించాలని సూచించింది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'విశిష్ట పథకాల సాంకేతిక సలహా బృందం' (TAGUP) 2010 మార్చి నెలలో ప్రజా ప్రయోజనం దృష్టితో NIUను ప్రైవేటు కంపెనీగా ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. జీఎస్టీసహా భారీ, సంక్లిష్ట ప్రభుత్వ ఐటీ పథకాల అమలుకు ఇది అవసరమని పేర్కొంది. జీఎస్టీ, టిన్ (TIN), ఎన్పీఎస్(NPS) వంటి వివిధ ఐటీ పథకాలకు సంబంధించి సాంకేతిక, వ్యవస్థాపరమైన సమస్యల పరిశీలన బాధ్యతలతో TAGUP ఏర్పాటైంది.

సాధికార బృందం (EG) 2010 ఆగస్టు 2వ తేదీ నుంచి 2011 ఆగస్టు 8వ తేదీ మధ్య విధివిధానాలపై చర్చించడానికి ఏడుసార్లు సమావేశమైంది. అన్ని అంశాలపైనా

తగువిధంగా చర్చలు సాగిన తర్వాత జీఎస్టీ వ్యవస్థ పథకం అమలుకోసం SPV సృష్టికి సిఫారసు చేసింది. అవసరాలు పెరుగుతున్న వాతావరణంలో సమర్థ, విశ్వసనీయ సేవలందించే దిశగా GSTN SPVని ప్రభుత్వేతర సంస్థగా ఏర్పాటు చేయాలని EG సిఫారసు చేసింది. నిర్వహణ స్వేచ్ఛ, ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణ, వ్యవస్థాగత నిర్మాణంలో సరళత, నిర్ణయ వేగం, సమర్థ మానవ వనరుల నియామకం-నిలబెట్టుకునే సమర్థత వంటి కీలక పరామితులను పరిశీలించాక ఇందులో 49 శాతం ప్రభుత్వ వాటా (కేంద్రం- 24.5%, రాష్ట్రాలు- 24.5%) ఉండాలని సూచించింది.

జీఎస్టీఎన్ సున్నిత పాత్ర, అందులో లభ్యమయ్యే సమాచారం దృష్ట్యా దానిపై ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణ అంశాన్ని EG పరిగణనలోకి తీసుకుంది. ఆ మేరకు ఎస్పీవీపై ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణకు సిఫారసు చేసింది. ఈ దిశగా బోర్డు కూర్పు, ప్రత్యేక పరిష్కార యంత్రాంగాలు, భాగస్వాముల ఒప్పందం, డిప్యుటేషన్ మీద ప్రభుత్వాధికారుల నియామకంతోపాటు జీఎస్టీఎన్ ఎస్పీవీతో ప్రభుత్వాల ఒప్పందాలు వంటి చర్యలు తీసుకోవాలని నొక్కిచెప్పింది. అదే సమయంలో వ్యష్టిగా కేంద్రం (24.5%), సమష్టిగా రాష్ట్రాలు (24.5%) ఏ ఇతర ప్రైవేటు సంస్థకన్నా అధికంగా 49 శాతం వాటాతో అతిపెద్ద భాగస్వాములుగా ఉండేలా భాగస్వామ్య నిర్మాణ క్రమాన్ని కూడా సూచించింది.

వందశాతం ఫలితాలు రాబట్టే విధంగా కంపెనీని నడిపేందుకు తగిన సాంకేతికత ప్రమాణాల అవసరాన్ని కూడా స్పష్టం చేస్తూ, దీని వ్యాపార పరిజ్ఞానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారుల చేతిలో ఉండాలని EG పేర్కొంది. అయితే, NSDL తరహాలో వృత్తి నైపుణ్యంపరంగా దీటైన పద్ధతులతో ఈ కంపెనీని స్వతంత్రంగా నడిపేందుకు తగిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వృత్తి నిపుణుల అవసరం ఎంతయినా ఉంది. మరోవైపు నిర్వహణ స్వేచ్ఛ సౌలభ్యం దృష్ట్యా ప్రభుత్వేతర కంపెనీ ఏర్పాటుకూ EG సిఫారసు చేసింది.

ఈ సిఫారసులను 2011 ఆగస్టు 19నాటి మంత్రుల సాధికార సంఘం (EC) మూడో సమావేశం ముందుంచారు. ఆ తర్వాత 2011 అక్టోబరు 14నాటి నాలుగో

సమావేశంలోనూ సమర్పించారు. జీఎస్టీఎన్‌కు సంబంధించి జీఎస్టీ కోసం ఐటీ మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ నియంత్రణలో లాభాపేక్ష లేని సెక్షన్ 25 కంపెనీ స్థాపనకు EG చేసిన సిఫారసులను నాలుగో సమావేశంలో EC ఆమోదించింది.

అనంతరం ఎస్పీవీ ఏర్పాటుపై రెవెన్యూశాఖ పంపిన పత్రంలో దాన్ని పైన వివరించిన తరహాలో వస్తుసేవల పన్ను నెట్‌వర్కు (GSTN)గా పిలవాలని పేర్కొంది. అనంతరం 2012 ఏప్రిల్ 12నాటి కేంద్ర మంత్రిమండలి సమావేశం ఈ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలిపింది. దీంతోపాటు మంత్రివర్గం ఆమోదించిన మరికొన్ని అంశాలు కిందివిధంగా ఉన్నాయి:-

i. జీఎస్టీఎన్-ఎస్పీవీ (GSTN-SPV) ఏర్పాటుకు ముందుగా అందులో పెట్టుబడి పెట్టేందుకు సమ్మతించే తగిన ప్రభుత్వేతర సంస్థలను ఆర్థిక మంత్రిత్వశాఖ గుర్తించి సమీకరించాలి.

ii. ఎస్పీవీపై ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణకు బోర్డు కూర్పు, ప్రత్యేక పరిష్కార యంత్రాంగాలు, భాగస్వాముల ఒప్పందం, డిప్యుటేషన్ మీద ప్రభుత్వాధికారుల నియామకంతోపాటు జీఎస్టీఎన్-ఎస్పీవీతో ప్రభుత్వాల ఒప్పందాలు వంటి చర్యలు తీసుకోవాలి.

iii. జీఎస్టీఎన్-ఎస్పీవీ డైరెక్టర్ల బోర్డులో 14 మంది డైరెక్టర్లు ఉండాలి. వీరిలో కేంద్రం నుంచి ముగ్గురు, రాష్ట్రాల నుంచి ముగ్గురు వంతున ఉండాలి. చైర్మన్‌ను కేంద్ర, రాష్ట్రాల సంయుక్త ఆమోద యంత్రాంగం ద్వారా నియమించాలి. మరో ముగ్గురు డైరెక్టర్లను ప్రైవేటు భాగస్వాముల నుంచి, ముగ్గురు స్వతంత్ర డైరెక్టర్లను లబ్ధ ప్రతిష్ఠుల నుంచి ఎంపిక చేసి నియమించాలి. జీఎస్టీఎన్-ఎస్పీవీ CEOను బహిరంగ ఎంపిక ప్రక్రియద్వారా ఎంపిక చేయాలి.

iv. వ్యూహాత్మక నియంత్రణ, అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించడానికి వీలుగా జీఎస్టీఎన్ ఎస్పీవీలో ప్రభుత్వాధికారులను డిప్యుటేషన్ మీద నియమించడానికి సంబంధిత నిబంధనలను సడలించాలి.

v. జీఎస్టీఎన్ ఎస్పీవీకి స్వీయాధార రాబడి నమూనా దిశగా తన సేవలను

వినియోగించుకునే పన్ను అధికార సంస్థలు, పన్ను చెల్లింపుదారులపై వినియోగ రుసుము విధించే వెసులుబాటు ఉండాలి.

vi. అనేక పన్నుల సంస్థలతో ముడిపడిన సమగ్ర పరోక్ష పన్ను సేవలు అందించే బాధ్యతాయుత విశేష జాతీయ సంస్థగా జీఎస్టీఎన్ ఎస్పీవీ రూపొందాలి. తదనుగుణంగా ఇతర సేవాప్రదాత సంస్థలు ఇదే రకమైన సమగ్ర సేవలందించే యోచన చేసేట్లయితే జీఎస్టీఎన్ ఎస్పీవీ సేవల కోసం అధికారిక ఒప్పందం చేసుకునేలా ఉండాలి.

vii. జీఎస్టీఎన్ ఎస్పీవీ ప్రారంభం, ఆ తర్వాత మూడేళ్లపాటు విధి నిర్వహణ ఖర్చుల నిమిత్తం సహాయనిధి కింద ఒక్కసారి రూ.315 కోట్లను పునరావృతం కాని సాయంకింద కేంద్రం మంజూరు చేస్తుంది.

**Q 3. What is the genesis of GSTN?**

***Ans:*** *Requirements of strong IT Infrastructure was discussed in the 4th meeting of 2010 of the Empowered Committee of State Finance Ministers held on 21/7/2010. In the said meeting the EC approved creation of an 'Empowered Group on IT Infrastructure for GST' (referred to as EG) under the chairmanship of Dr. Nandan Nilekani with Additional Secretary (Rev), Member (B&C) CBEC, DG (Systems), CBEC, FA Ministry of Finance, Member Secretary EC and five state commissioners of Trade Taxes (Maharashtra, Assam, Karnataka, West Bengal and Gujarat) as members. The Group was mandated to suggest, inter alia, the modalities for setting up a National Information Utility (NIU/ SPV) for implementing the Common Portal to be called GST Network (GSTN) and recommend the structure and terms of reference for the NIU/ SPV, detailed implementation strategy and the road map for its creation in addition to other items like training, outreach etc.*

*In March 2010, TAGUP constituted by the Ministry of Finance had recommended that National Information Utilities should be set up as private companies with a public purpose for implementation of large and complex Government IT projects including GST. Mandate of TAGUP was to examine the technological and systemic issues relating to the various IT projects such as GST, TIN, NPS, etc.*

*The EG had seven meetings between 2nd August 2010 and 8th August 2011*

*to discuss the modalities. After due deliberations, the EG recommended creation of a Special Purpose Vehicle for implementing the GST System Project. To enable efficient and reliable provision of services in a demanding environment, the EG recommended a non- Government structure for the GSTN SPV with Government equity of 49% (Centre – 24.5% and States – 24.5%) after considering key parameters such as independence of management, strategic control of Government, flexibility in organizational structure, agility in decision making and ability to hire and retain competent human resources.*

*In view of the sensitivity of the role of GSTN and the information that would be available with it, the EG also considered the issue of strategic control of Government over GSTN. The Group recommended that strategic control of the Government over the SPV should be ensured through measures such as composition of the Board, mechanisms of Special Resolution and Shareholders Agreement, induction of Government officers on deputation, and agreements between GSTN SPV and Governments. Also, the shareholding pattern would ensure that the Centre individually and States collectively are the largest stakeholders at 24.5% each. In combination, the Government shareholding at 49% would far exceed that of any single private institution.*

*EG also brought out the need to have technology specification to run this company so that there is 100 percent matching of returns. The business knowledge resides with the officials of Government of India and States. However, professionals with sophisticated technology knowledge will be required to run this company independently, similar to NSDL which is working professionally and independently. EG also recommended a non-government company as that will have operational freedom.*

*These recommendations were presented before the Empowered Committee of State Finance Ministers in its 3rd meeting of 2011 held on 19th August 2011 and in the 4th meeting of 2011 of the EC held on 14th Oct 2011. The proposal of the EG on IT infrastructure for GST regarding GSTN and formation of a not-for-profit section 25 company with the strategic control of the Government were approved by the Empowered Committee of State Finance Ministers (EC) in its meeting held on14.10.11.*

*The note of Department of Revenue for setting up a Special Purpose Vehicle to be called Goods and Services Tax Network (GSTN-SPV) on the lines mentioned above was considered by the Union Cabinet on 12th April 2012*

*and approved. The Union cabinet also approved the following:*

*i. Suitable and willing non-government institutions will be identified and firmed up by the Ministry of Finance to invest in GSTN-SPV prior to its incorporation.*

*ii. The strategic control of the Government over the SPV would be ensured through measures such as composition of the Board, mechanisms of Special Resolution and Shareholders Agreement, induction of Government officers on deputation, and agreements between GSTN SPV and Governments.*

*iii. The Board of Directors of GSTN SPV would comprise 14 Directors with 3 Directors from the Centre, 3 from the States, a Chairman of the*

*Board of Directors appointed through a joint approval mechanism of Centre and States, 3 Directors from private equity stake holders, 3 independent Directors who would be persons of eminence and a CEO of the GSTN SPV selected through an open selection process.*

*iv. Relaxation in relevant rules to enable deputation of Government officers to the GSTN SPV for exercise of strategic control and for bringing in necessary domain expertise.*

*v. GSTN SPV would have a self- sustaining revenue model, where it would be able to levy user charges on the tax payers and the tax authorities availing services.*

vi. GSTN SPV to be the exclusive national agency responsible for delivering integrated indirect Tax related services involving multiple tax authorities. Accordingly, any other service provider seeking to deliver similar integrated services would be required to enter into a formal arrangement with GSTN SPV for the services.

vii. A one- time non- recurring Grant- in aid of Rs. 315 crores from the Central Government towards functioning of the SPV for a three-year period after incorporation.

**ప్రశ్న 4: జీఎస్టీఎన్ వాటాల స్వరూపం, రాబడి నమూనా ఏమిటి?**

**జవాబు: (ఎ) వాటాల స్వరూపం:** మంత్రిమండలి నిర్ణయాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న వాటాల క్రమంతో కంపెనీల చట్టం-1956 సెక్షన్ 8 కింద లాభాపేక్ష లేని ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా జీఎస్టీఎన్ నమోదైంది:-

| | |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం | 2 |
| రాష్ట్ర ప్రభుత్వాలు | 2 |
| హెచ్‌డీఎఫ్‌సీ | 1 |
| హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు | 1 |
| ఐసీఐసీఐ బ్యాంకు | 1 |
| ఎన్ఎస్ఈ స్ట్రటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ | 1 |
| ఎల్ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ | 1 |

సుదీర్ఘకాలం పాటు తగువిధంగా చర్చలు సాగిన అనంతరం రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సాధికార సంఘం (EC), కేంద్ర ప్రభుత్వాల ఆమోదంతో GSTN ప్రస్తుత రూపం సంతరించుకుంది.

**(బి) రాబడి నమూనా:** జీఎస్టీఎన్-ఎస్పీవీని ప్రారంభించడం కోసం 2013లో కేంద్ర ప్రభుత్వం **రూ.315 కోట్ల** ఆర్థిక సహాయానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో 31/03/2013 నుంచి 31.03.2016 వరకు **రూ.143.96 కోట్లు** విడుదల చేసింది. ఈ వ్యవధిలో కంపెనీ ఏర్పాటు, విధుల ప్రారంభం కోసం ఈ మొత్తం నుంచి **రూ.62.11 కోట్లు** మాత్రమే ఖర్చుచేయగా, మిగిలిన నిధులను ప్రభుత్వానికి వాపసు చేశారు. ఆ తర్వాత 2016-17 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీఎన్ కోసం ఒక వాణిజ్య బ్యాంకు రుణం మంజూరు చేసింది. జీఎస్టీ పోర్టల్ ద్వారా కేంద్ర,

రాష్ట్రాలకు సేవలందించే సమాచార, సాంకేతిక పరిజ్ఞాన వేదిక ఏర్పాటుతోపాటు 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు తదనంతర సేవలందించే సదుపాయాల అభివృద్ధికి ఈ రుణాన్ని వినియోగిస్తారు. జీఎస్టీఎన్ రాబడి నమూనాను **రాష్ట్ర ఆర్థికమంత్రుల సాధికార సంఘం** (EC) ఇప్పటికే ఆమోదించింది. దీని ప్రకారం జీఎస్టీ పోర్టల్ సేవల వినియోగం కింద పన్ను చెల్లింపుదారులు, ఇతర భాగస్వాముల తరఫున కేంద్రంతోపాటు రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు సమానంగా వినియోగ రుసుము చెల్లిస్తాయి. ఆయా రాష్ట్రాల్లో నమోదయ్యే పన్ను చెల్లింపుదారుల సంఖ్య ఆధారంగా వినియోగ రుసుములో అవి చెల్లించాల్సిన భాగాన్ని నిర్ణయిస్తారు.

**Q 4. What is the equity structure and Revenue Model of GSTN?**

***Ans***. *(a)* ***Equity Structure****: - In compliance of the Cabinet decision, GST Network was registered as a not-for-profit, non-Government, private limited company under section 8 of the Companies Act, 1956 with the following equity structure:*

| | |
|---|---|
| *Central Govt* | *2* |
| *State Govts* | *2* |
| *HDFC* | *1* |
| *HDFC Bank* | *1* |
| *ICICI Bank* | *1* |
| *NSE Strategic Investment Co* | *1* |
| *LIC Housing Finance Ltd* | *1* |

*The GSTN in its current form was created after taking approval of the Empowered Committee of State Finance Ministers and Union Government after due deliberations over a long period of time.*
***(b) Revenue Model****: An amount of 315 Cr. was approved by the Govt. of India as Grants-in-Aid for initial setting up of the GSTN-SPV in 2013. During the period 31.03.2013 to 31.03.2016, an amount of* ***Rs 143.96*** *Crores was released as Grant-In-Aid to GSTN out of Rs 315 Crores approved by Govt of India. Out of the grant-in-aid received, only Rs****. 62.11 Cr*** *was spent during this period in setting of the Company and making it functional. The balance grant was returned to Govt. of India. During FY 2016-17, GSTN has got loan sanctioned from a commercial bank to meet expenditure over setting up the IT Platform to provide services to the Center and States through GST portal and developing the backend for 27 States and Union Territories. The Revenue model for GSTN has been approved by* ***the Empowered Committee of State Finance Ministers*** *under which user charges will be paid by the Centre and States/UTs equally on behalf of taxpayers and other stakeholders for availing services from the GST Portal. The user charges will be shared equally by the Centre and the States. The user charges for States will be apportioned amongst them based on number of registered taxpayers.*

**ప్రశ్న 5: జీఎస్టీఎన్ అందించే సేవలేమిటి?**

**జవాబు:** ఉమ్మడి జీఎస్టీ పోర్టల్ ద్వారా జీఎస్టీఎన్ కింది సేవలు అందిస్తుంది:-

(ఎ) నమోదు (ప్రస్తుత పన్ను చెల్లింపుదారు ప్రవేశంసహా పాన్ ఆధారిత రిజిస్ట్రేషన్ సంఖ్య జారీ; 2016 నవంబరు నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమైంది);

(బి) చెల్లింపు ప్రవేశమార్గాలు, బ్యాంకింగ్ వ్యవస్థలతో వాటి అనుసంధానంసహా చెల్లింపుల నిర్వహణ;

(సి) రిటర్నుల దాఖలు, పరిశీలన;

(డి) ఖాతాలు, నోటిఫికేషన్లు, సమాచారం, వ్యవహారాల ప్రగతి అనుసరణ (status tracking)సహా పన్ను చెల్లింపుదారుల నిర్వహణ;

(ఇ) పన్ను పాలన సంస్థ ఖాతా, ఆవర్జా(ledger)ల నిర్వహణ;

(ఎఫ్) కేంద్రం, రాష్ట్రాల మధ్య (ఐజీఎస్టీ పరిష్కారంసహా), ఐజీఎస్టీ

పరిష్కార కార్యాలయం (Clearing house) సంబంధిత పరిష్కార గణన;

(జి) దిగుమతులపై జీఎస్టీ విశ్లేషణ-సమన్వయం, కస్టమ్స్ విభాగ EDI వ్యవస్థలతో సంధానం;

(హెచ్) MISసహా అవసరం ప్రాతిపదికన సమాచారం, వ్యాపార నైపుణ్యం;

(ఐ) ఉమ్మడి జీఎస్టీ పోర్టల్, పన్ను పాలన వ్యవస్థల మధ్య సమన్వయ నిర్వహణ;

(జె) భాగస్వాములకు శిక్షణ అందించడం;

(కె) పన్ను అధికార సంస్థలకు విశ్లేషణలు, వ్యాపార నైపుణ్యం అందించడం;

(ఎల్) పరిశోధన, ఉత్తమ కార్యాచరణలపై అధ్యయనం.

**Q 5. What services will be rendered by GSTN?**

*Ans. GSTN will render the following services through the Common GST Portal:*

*(a) Registration (including existing taxpayer migration, a process which began on 8th Nov 2016);*

*(b) Payment management including payment Gateways and integration with banking systems;*

*(c) Return filing and processing;*

*(d) Taxpayer management, including account management, notifications, information, and status tracking;*

*(e) Tax authority account and ledger Management;*

*(f) Computation of settlement (including IGST Settlement) between the Centre and States; Clearing house for IGST;*

*(g) Processing and reconciliation of GST on import and integration with EDI systems of Customs;*

*(h) MIS including need based information and business intelligence;*

*(i) Maintenance of interfaces between the Common GST Portal and tax administration systems;*

*(j) Provide training to stakeholders;*

*(k) Provide Analytics and Business Intelligence to tax authorities; and*

*(l) Carry out research and study best practices.*

**ప్రశ్న 6: జీఎస్టీఎన్, రాష్ట్రాలు/సీబీఈసీల మధ్య సమన్వయ వ్యవస్థ ఏది?**

**జ:** వస్తుసేవల పన్ను అమలులో పన్ను చెల్లింపుదారు ప్రాముఖ్యంగల సేవలు... రిజిస్ట్రేషన్, బిల్లుల అప్‌లోడింగ్, రిటర్నులు నింపడం, పన్ను చెల్లింపులు తదితరాలను జీఎస్టీ వ్యవస్థ నిర్వహిస్తుంది. తదనుగుణంగా కేంద్ర, రాష్ట్రాల పరిధిలోని పన్ను పాలన సంస్థలు తమ చట్టబద్ధ విధులన్నిటినీ (రిజిస్ట్రేషన్లకు ఆమోదం, రిటర్నుల పరిశీలన, పరిశోధన-తనిఖీ నిర్వహణ వగైరా) నిర్వర్తించాల్సి ఉంటుంది.

అంటే... ప్రాథమిక (frontend) సేవలను జీఎస్టీఎన్ అందిస్తే తదుపరి విభాగాల (backend)ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమంతటత తామే అభివృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, 27 రాష్ట్రాలు (2వ నమూనా రాష్ట్రాలు) తమ తదుపరి విభాగాలను కూడా అభివృద్ధి చేసి ఇవ్వాలని జీఎస్టీఎన్‌ను కోరాయి. సీబీఈసీతోపాటు మిగిలిన 9 రాష్ట్రాలు (1వ నమూనా) తదుపరి విభాగాలను తామే అభివృద్ధి చేసుకుని, నిర్వహించాలని నిర్ణయించాయి. నమూనా-1 రాష్ట్రాలు/సీబీఈసీ కోసం పన్ను చెల్లింపుదారులు సమర్పించే పూర్తి గణాంకాలలో (నమోదు, రిటర్న్, చెల్లింపు వగైరా) అవసరమని భావించిన వాటిని సమాచారం, విశ్లేషణ కోసం వాటితో పంచుకుంటారు.

**Q 6. What is the interface system between GSTN and the States/CBEC?**

***Ans.*** *In GST regime, while taxpayer facing core services of applying for registration, uploading of invoices, filing of return, making tax payments shall be hosted by GST System, all the statutory functions (such as approval of registration, assessment of return, conducting investigation and audit etc.) shall be conducted by the tax authorities of States and Central governments.*

*Thus, the frontend (GST Portal services) shall be provided by GSTN and the backend modules shall be developed by states and Central Government themselves. However, 27 states (termed as Model-2 states) have asked GSTN to develop their backend modules also. The CBEC and rest of the 9 states (Model 1) have decided to develop and host the back-end modules themselves. For Model 1 states/ CBEC full data (registration, return, payment etc.) submitted by taxpayers will be shared with them for information and analysis as deemed fit by them.*

**ప్రశ్న 7: నమోదులో జీఎస్టీఎన్ పాత్ర ఏమిటి?**

**జవాబు:** నమోదు కోసం దరఖాస్తును జీఎస్టీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. పాన్, వ్యాపార నియమావళి (Business Constitution), ఆధార్, CIN/DIN వగైరా (వర్తించేవిధంగా)లను CBDT, UID, MCA తదితర సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో నిర్ధారిస్తారు. తద్వారా కనీస పత్ర సమర్పణతో ఆ వ్యవహారాలు పూర్తవుతాయి.

దరఖాస్తుల సమాచారాన్ని స్కాన్ చేసిన వాటి మద్దతు పత్రాలను జీఎస్టీఎన్ కేంద్ర/రాష్ట్రాలకు పంపుతుంది. అటుపైన ఏవైనా సందేహాలు, ఆమోదం/తిరస్కృతుల సమాచారంతోపాటు పన్ను చెల్లింపుదారుల డౌన్‌లోడ్‌కు వీలుగా డిజిటల్ సంతకాలతో కూడిన రిజిస్ట్రేషన్ పత్రాలను అవి తిరిగి జీఎస్టీఎన్‌కు పంపుతాయి.

Q 7. What will be the role of GSTN in registration?

*Ans. The application for Registration will be made Online on GST Portal.*

*Some of the key data like PAN, Business Constitution, Aadhaar, CIN/DIN etc. (as applicable) will be validated by the GST Portal online with the respective agency i.e. CBDT, UID, MCA etc., thereby ensuring minimum need for submission of documentation.*

*The application data along with supporting scanned documents shall be sent by GSTN to states/ Centre, which in turn shall send the query, if any, or approval or rejection intimation and digitally signed registration to GSTN for eventual download by the taxpayer.*

**ప్రశ్న 8: జీఎస్టీఎన్‌లో ఇన్ఫోసిస్ (Infosys) సంస్థ పాత్ర ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ వ్యవస్థ రూపకల్పన, అభివృద్ధి, విస్తరణల కోసం ఐటీ సాంకేతిక సంస్థ ఇన్ఫోసిస్‌ను ఏకైక 'నిర్వహణ సేవా ప్రదాత' (Managed Service Provider-MSP)గా జీఎస్టీఎన్ నియమించింది. అనువర్తన సాఫ్ట్‌వేర్, ఉపకరణాలు, మౌలిక సదుపాయాల కల్పనసహా వ్యవస్థ ప్రారంభం నుంచి ఐదేళ్లపాటు కార్యకలాపాలు, నిర్వహణ బాధ్యతను కూడా అప్పగించింది.

**Q 8. What is the role of Infosys in GSTN?**

***Ans.*** *GSTN has engaged M/S Infosys as a single Managed Service Provider (MSP) for the design, development and deployment of GST system, including all application software, tools and Infrastructure and for operating & maintaining the system for a period of 5 years from the Go-Live date.*

**ప్రశ్న 9: జీఎస్టీఎన్ ఉమ్మడి పోర్టల్ ప్రాథమిక లక్షణాలేమిటి?**

**జవాబు:** జీఎస్టీ పోర్టల్ (www.gst.gov.in) ఇంటర్నెట్ ద్వారా పన్ను చెల్లింపుదారులు, వారి ఖాతాలు నిర్వహించే నిపుణులు/పన్ను సలహాదారులకు అందుబాటులో ఉంటుంది. అలాగే పన్ను పాలనాధికారులకు అంతర్గత నెట్ సదుపాయంద్వారా అందుబాటులో ఉంటుంది. కింద పేర్కొన్న జీఎస్టీ సంబంధిత సేవలన్నిటికీ ఇది ఒకేఒక ఉమ్మడి పోర్టల్:-

i. పన్ను చెల్లింపుదారుల నమోదు (కొత్త రిజిస్ట్రేషన్, పాతది స్వాధీనం/రద్దు వగైరాలకోసం);

ii. బిల్లుల అప్‌లోడ్, కొనుగోళ్ల పుస్తకం యాంత్రిక నమోదు, నిర్దేశిత తేదీల్లో జీఎస్టీ రిటర్నుల (GSTR-1, 2, 3, 4, 5 వగైరా) దాఖలు;

iii. చలానా సృష్టిద్వారా పన్ను చెల్లింపుసహా ప్రాతినిధ్య బ్యాంకులతో అనుసంధానం;

iv. ఐటీసీ, నగదు ఆవర్జా, రుణబాధ్యత పుస్తకాలు;

v. పన్ను చెల్లింపుదారులు, పన్ను అధికారులు, ఇతర భాగస్వాముల

కోసం MIS నివేదన;

vi. పన్ను అధికారుల కోసం వ్యాపార నైపుణ్యం(BI)/విశ్లేషణ.

**Q 9. What are the basic features of GST common portal?**

***Ans.*** *The GST portal (www.gst.gov.in ) is accessible over Internet (by Taxpayers and their CAs/Tax Advocates etc.) and Intranet by Tax Officials etc. The portal is going to be one single common portal for all GST related services e.g.–*

*i. Tax payer registration (New, surrender, cancelation, amendment etc.);*

*ii. Invoice upload, auto-drafting of Purchase register of buyer, GST Returns filing on stipulated dates for each type of return (GSTR [1, 2, 3, 5, 9.etc];*

*iii. Tax payment by creation of Challan and integration with agency Banks;*


*iv. ITC and Cash Ledger and Liability Register;*

*v. MIS reporting for tax payers, tax officials and other stakeholders;*

*vi. BI/Analytics for Tax officials.*


**ప్రశ్న 10: జీఎస్టీ పర్యావరణ వ్యవస్థ మూలభావన ఏమిటి?**

**జవాబు:** ఈ ఉమ్మడి వస్తుసేవల పన్ను వ్యవస్థ అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వాణిజ్య పన్నుల శాఖలు, కేంద్ర పన్ను పాలన సంస్థలు, పన్ను చెల్లింపుదారులు, బ్యాంకులు, ఇతర భాగస్వాములకు అనుసంధానం కల్పిస్తుంది. పన్ను చెల్లింపుదారు నుంచి పన్నుల వృత్తి నిపుణులు, పన్ను అధికారులు, జీఎస్టీ పోర్టల్, బ్యాంకులు, ఖాతాల నిర్వహణ సంస్థలు వంటి భాగస్వాములంతా ఈ పర్యావరణ వ్యవస్థలో ఇమిడి ఉంటారు. దిగువ ఇచ్చిన రేఖాపటం జీఎస్టీ పర్యావరణ వ్యవస్థ మొత్తాన్నీ సూచిస్తుంది.



**Q 10. What is the concept of GST Eco-system?**

***Ans**. A common GST system will provide linkage to all State/UT Commercial Tax departments, Central Tax authorities, Taxpayers, Banks and other stakeholders. The eco-system consists of all stakeholders starting from taxpayer to tax professional to tax officials to GST portal to Banks to accounting authorities. The diagram given below depicts the whole GST eco-system.*



**ప్రశ్న 11: జీఎస్టీ సువిధ ప్రొవైడర్ (GSP) అంటే ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ సంబంధిత అన్ని కార్యకలాపాలను పూర్తి చేసుకోవడం కోసం సదరు వ్యవస్థ పన్ను చెల్లింపుదారులకు ఒక జీఎస్టీ పోర్టల్‌ను అందుబాటులో ఉంచుతుంది. అయితే, విస్తృత వర్గాల (చిన్న-మధ్యతరహా, భారీ, సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలు) పన్ను చెల్లింపుదారులు ఉన్న నేపథ్యంలో భిన్నమైన సేవలను అందించాల్సి వస్తుంది. ఆ మేరకు వారి కొనుగోళ్లు/అమ్మకాల ఆవర్జాలను జీఎస్టీ అనుకూల రూపంలోకి మార్చడం, వారు ఖాతాలు తయారుచేసే భిన్నరకాల సాఫ్ట్‌వేర్‌ను తన వ్యవస్థతో సమీకృతం చేసుకోవడం... ఐటీసీ అభ్యర్థనల సరిపోలిక/తేడాలు, పన్ను బాధ్యత, రిటర్నుల దాఖలు వగైరాలను ఎప్పటికప్పుడు చూసుకోగలిగే వెసులుబాటు కల్పించాలి. బిల్లులు సమర్పణ అవసరంగనుక భారీ లావాదేవీలున్న పెద్ద సంస్థలు అలా చేయడం అసాధ్యం కాబట్టి జీఎస్టీ వ్యవస్థతో యాంత్రిక సమన్వయం కోసం తగు మార్గాలు అవసరం. అటువంటి పన్ను చెల్లింపుదారుల కోసం ఒక పర్యావరణ వ్యవస్థ అవసరం.

జీఎస్టీ వ్యవస్థ విజయవంతం కావడంలో పన్ను చెల్లింపుదారు సౌలభ్యం కీలకం కాబట్టి ఈ పర్యావరణ వ్యవస్థ సదరు మూడోపక్షం అనువర్తనాలను డెస్క్ టాప్/మొబైల్ వేదికలద్వారా అందిస్తుంది.

ఈ కారణాలన్నిటి రీత్యా జీఎస్టీతో అనుసంధానం, తదనుగుణ అనువర్తనాలు రూపొందించుకోగల సామర్థ్యం ఉన్న మూడో పక్షపు పర్యావరణ వ్యవస్థ అవసరం. ఇటువంటి సేవలందించేవారికే ఉమ్మడిగా "జీఎస్టీ సువిధ ప్రొవైడర్" లేదా GSPగా నామకరణం చేశారు.

**Q 11. What is GSP (GST Suvidha Provider)?**

***Ans.*** *GST System will provide a GST portal for taxpayers to access the GST System and do all the GST compliance activities. But there will be wide variety of tax payers (SME, Large Enterprise, Micro Enterprise etc.) which may require different kind of facilities like converting their purchase/sales register data in GST compliant format, Integration of their Accounting Packages/ERP with GST System etc., various kind of dashboards to view*

*Matched/Mismatched ITC claims, Tax liability, Filing status etc. As invoice level filing is required, so large organizations may require an automated way to interact with GST system as it may be practically impossible for them to upload large number of invoices through a web portal. So an eco-system is required, which can help such taxpayers in GST compliance.*

**ప్రశ్న 12: జీఎస్టీ సువిధ ప్రొవైడర్ల పాత్ర ఎలా ఉంటుంది?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారుల కోసం జీఎస్పీలు అభివృద్ధి చేసే అనువర్తనాలతో... రిటర్నుల దాఖలు, సమాచార యాంత్రిక విస్తరణ సదుపాయంతో కొనుగోలు పుస్తకాల సమన్వయం, జీఎస్టీ సంబంధిత కార్యకలాపాలకు ఆమోదం/తిరస్కృతి/ మార్పుచేర్పులకు అనువైన తక్షణ వేదిక (dash board)లు వంటివి ఏర్పాటవుతాయి. భారీ సంఖ్యలో బిల్లుల అప్‌లోడ్, ఒకే కంపెనీలో భిన్నరకాల అనువర్తనాల వినియోగం (మధ్యతరహా, భారీ సంస్థలకు అవసరం) వంటి అవసరాలు తీర్చేందుకు ఇలాంటి వ్యవస్థ అవసరం. అలాగే పన్నుల వృత్తి నిపుణులు తమ కక్షిదారుల జీఎస్టీ కార్యకలాపాలను నిర్వహించాల్సి ఉండటంతోపాటు ప్రస్తుత ఖాతాల తయారీ అనువర్తనాలు/ERP వంటివాటిని ఏకీకృతం చేసుకోవాల్సి ఉంటుంది.

**Q 12. What will be the role of GST Suvidha Providers (GSP)?**

***Ans.*** *GSP will be developing applications having features like return filing, reconciliation of purchase register data with auto populated data for acceptance/rejection/Modification, dashboards for taxpayers for quick monitoring of GST compliance activities. they may also provide role based access to divide various GST related activities like uploading invoice, filing returns etc., among different set of users inside a company (medium or large companies will need it), Applications for Tax Professional to manage their client's GST compliance activities, Integration of existing accounting packages/ERP with GST System, etc.*

**ప్రశ్న13: జీఎస్పీల వినియోగంతో పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనమేమిటి?**

**జవాబు:** పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ కింద నిర్వహించాల్సిన విధులన్నిటినీ జీఎస్టీ పోర్టల్లో పూర్తి చేయవచ్చు. అయితే, కొన్ని విధుల నిర్వహణకు అదనపు మార్గంగా జీఎస్పీలు ఉపయోగపడతాయి. వాటి సేవల వినియోగంపై నిర్ణయం పూర్తిగా పన్ను

చెల్లింపుదారులదే. ఈ నేపథ్యంలో జీఎస్పీలు అందించే నిర్దిష్ట సేవలు కిందివిధంగా ఉంటాయి:-

1. పీడీఎఫ్, సీఎస్వీ, వర్డ్ తదితర అప్లికేషన్లతో రూపొందించిన బిల్లులను జీఎస్టీ అనుకూల రూపంలోకి మార్చడం;
2. జీఎస్టీ పోర్టల్ నుంచి యాంత్రికంగా విస్తరించిన కొనుగోళ్ల పుస్తకంలోని సమాచార సమన్వయం (పోర్టల్/వ్యాపారి ఇందుకోసం వేర్వేరు అనువర్తనాలు వినియోగించి ఉండవచ్చు);
3. అనేక శాఖలు కలిగి ఉన్న సంస్థ ఆయా శాఖలవారీ బిల్లులను జీఎస్టీ వ్యవస్థకు చేర్చాల్సి ఉంటుంది. అయితే, జీఎస్టీ వ్యవస్థ ఒక్క వినియోగదారు గుర్తింపు-పాస్ వర్డ్ మాత్రమే ఇస్తుందిగనుక ఇందుకో మరో మార్గం అవసరం. ఆ మేరకు ఆయా శాఖలు, ఆయా విధులకు తగిన అనువర్తనంతో సంధానం కావాల్సి ఉంటుంది.
4. పలు రాష్ట్రాల్లో నమోదైన కంపెనీ అన్ని శాఖల వ్యవహారాలను ఒకేసారి ఒకే తెరపై చూసుకోవాలని భావించవచ్చు;
5. పన్ను చెల్లింపుదారులైన తమ కక్షిదారుల కోసం పన్నుల వృత్తి నిపుణులు ఒకే డ్యాష్ బోర్డుద్వారా చక్కబెట్టేందుకు ప్రత్యేక అనువర్తనాలు అవసరమవుతాయి.

పైన పేర్కొన్నవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే. రకరకాల పన్ను చెల్లింపుదారులకు భిన్న విధాలైన అవసరాలు ఉంటాయి. ఇటువంటి అవసరాలన్నటినీ జీఎస్పీల ద్వారా నెరవేర్చుకోవచ్చు.

**Q 13. What are the benefits to taxpayers in using the GSPs?**

***Ans.*** *At the outset it is clarified that all required functions under GST can be performed by a taxpayer at the GST portal. GSP is an additional channel being made available for performing some of the functions and use of their services is optional. Some of the specific solution(s) which could be offered by the GSPs to meet specific requirements of Taxpayers for GST compliance*

*are given below:*

*1. Conversion of their current invoice format generated by their existing accounting software, which could be in csv, pdf, excel, word format, into GST compliant format.*

*2. Reconciliation of auto populated data from GST portal with their purchase register data, where purchase register data can be on excel, csv or in any proprietary database and uploaded data from GST format could be in json/csv.*

*3. Organization having various branches will need a way to upload branch wise invoices, as GST System will only provide one user-id/password for GST system access. An application having role based access and different view for different branches will be needed.*

*4. A company registered in multiple States may require unified view of all branches in one screen,*

*5. GST professionals will need some specific applications to manage and undertake GST compliance activities for their client Tax payers from one dashboard, etc.*

*Above are just a few illustrations. There will be many more requirements of different sets of Tax payers. These requirements of taxpayers can be met by GSPs.*

**ప్రశ్న 14: జీఎస్టీఎన్ రూపొందించి నిర్వహించే ఉమ్మడి జీఎస్టీ పోర్టల్లో పన్ను చెల్లింపుదారుల పాత్ర ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీఎన్ ఉమ్మడి పోర్టల్‌ను పన్ను చెల్లింపుదారుల అన్ని అవసరాలూ తీర్చే ఏకైక ప్రదేశంగా భావించవచ్చు. ఈ పోర్టల్ ద్వారా జీఎస్టీఎన్ నిర్వహించే కొన్ని కార్యకలాపాలు కిందివిధంగా ఉంటాయి:-

- నమోదు కోసం దరఖాస్తు/నమోదు రద్దు/సవరణ, స్వీయ వివరాల నిర్వహణ;
  - వడ్డీలు, జరిమానాలు, రుసుములుసహా పన్నుల చెల్లింపు (బ్యాంకు పోర్టల్లో లేదా బ్యాంకు ప్రాంగణంలో చెల్లింపు జరుగుతుంది గనుక

తదనుగుణంగా చలానా రూపకల్పన);

- సాధారణ స్థాయినుంచి మిశ్రమ, తదితర పన్ను వర్గాల్లోకి పన్ను

చెల్లింపుదారు హోదా మార్పు

- బిల్లుల సమాచారం అప్‌లోడ్, రిటర్నులు/వార్షిక నివేదికల సమర్పణ;

- పోర్టల్ సృష్టించే విశిష్ట అనువర్తన సంకేత సంఖ్య (ARN) సాయంతో

రిటర్న్/పన్ను ఆవర్జా/నగదు ఆవర్జాల ప్రగతిపై సమీక్ష;

- పన్ను వాపసు తదితరాల కోసం దరఖాస్తు దాఖలు;

- రిటర్న్/పన్ను/ఆవర్జా/నగదు పుస్తకం తదితరా స్థితిగతుల సమీక్ష.

**Q 14. What are the functions which a taxpayer will perform at the GST Common Portal being developed and maintained by GSTN for the taxpayers?**

***Ans.*** *GST Common Portal is envisaged as one-stop-*

*shop for all requirements under GST for the taxpayers. Illustrative list of functions that can be performed by taxpayers through GST Portal managed by GSTN are:*

- *Application for registration as well as amendment in registration, cancellation of registration and profile management;*

- *Payment of taxes, including penalties, fines, interest, etc. (in terms of creation of Challan as payment will take place at bank's portal or inside a bank premises);*

- *Change of status of a taxpayer from normal to Compounding and vice-versa;*

- *Uploading of Invoice data & filing of various statutory returns/Annual statements;*

- *Track status of return/tax ledger/cash ledger etc. using unique Application Reference Number (ARN) generated on GST Portal.*

- File application for refund etc.

- *Status review of return/tax ledger/cash ledger*

**ప్రశ్న 15: జీఎస్టీఎన్ అభివృద్ధి చేసే జీఎస్టీ వ్యవస్థలో కేంద్ర, రాష్ట్రాల  పన్ను అధికారుల పాత్ర ఏమిటి?**

**జవాబు:** జీఎస్టీ పోర్టల్ ద్వారా పన్ను చెల్లింపుదారులు సమర్పించే సమాచారం/దరఖాస్తులను కింది అధికార విధుల కోసం పన్ను అధికారులు వినియోగించుకుంటారు:-

- పన్ను చెల్లింపుదారుల నమోదు/ఆమోదం/రద్దు/తిరస్కృతి;
- పన్ను పరిపాలన (మదింపు/తనిఖీ/వాపసు/పునర్విచారణ/పరిశోధన);
- వ్యాపార విశ్లేషణ, MIS ఇతర అధికార విధులు.

**Q 15. What will be the role of tax officers from State and Central Govt in respect of the GST system being developed by GSTN?**

***Ans.*** *The officers will use information/ application submitted by taxpayer on GST Portal for following statutory functions:*

- *Approval/rejection for enrollment/registration of taxpayers;*
- *Tax administration (Assessment / Audit /Refund / Appeal/ Investigation etc.);*
- *Business Analytics, MIS and other statutory functions.*

**ప్రశ్న 16: ప్రతి బిల్లు వరుసకూ జీఎస్టీఎన్ విశిష్ట గుర్తింపును సృష్టిస్తుందా?**

**జవాబు:** సృష్టించదు... జీఎస్టీఎన్ ఎలాంటి కొత్త గుర్తింపును సృష్టించదు. సరఫరాదారు GSTIN, బిల్లు నంబరు, ఆర్థిక సంవత్సరం సమ్మేళనమే ప్రతి బిల్లు వరుసనూ ప్రత్యేకం చేస్తుంది.

**Q 16. Will GSTN generate a unique identification for each invoice line in GSTN system?**

***Ans****. No, GSTN will not generate any new identification. The combination of Supplier's GSTIN, Invoice no and Financial year will make each Invoice unique.*

**ప్రశ్న 17: బిల్లుల సమాచారాన్ని ఏ రోజుకారోజు అప్‌లోడ్ చేయవచ్చా?**

**జవాబు:** చేయవచ్చు. బిల్లుల సమాచారాన్ని ఏ సమయం ప్రాతిపదికగానైనా స్వీకరించగల వెసులుబాటు జీఎస్టీ పోర్టల్లో ఉంది. పన్ను చెల్లించే సరఫరాదారు బిల్లులను ఎంత త్వరగా అప్‌లోడ్ చేస్తే పన్ను చెల్లించే గ్రహీత అంతే త్వరగా తన కొనుగోలు పుస్తకంలో దాన్ని సమన్వయం చేసుకోవచ్చు. అలాగే సరఫరాదారు చివరి నిమిషంలో ఆదుర్దా పడాల్సిన పరిస్థితి ఉండదు.

**Q 17. Can invoice data be uploaded on day to day basis?**

***Ans.*** *Yes, GST Portal will have functionality for taxpayers to upload invoice data on any time basis. Early upload of invoices by supplier taxpayer will help receiver taxpayer in early reconciliation of data in Invoices as well as help supplier taxpayer in avoiding last minute rush of uploading returns on the last day.*

**ప్రశ్న 18: జీఎస్టీ పోర్టల్లో బిల్లుల సమాచారం అప్‌లోడ్‌కు జీఎస్టీఎన్ ఉపకరణాలు అందిస్తుందా?**

**జవాబు:** అవును. స్ప్రెడ్‌షీట్ (Microsoft Excel)వంటి ఉపకరణాలను జీఎస్టీఎన్ ఉచితంగా అందిస్తుంది. వీటి సాయంతో పన్ను చెల్లింపుదారులు బిల్లుల సమాచారాన్ని అందులో నింపి ఒకేసారి అప్‌లోడ్ చేయవచ్చు. ఇది ఆఫ్‌లైన్ ఉపకరణం కాబట్టి కొనుగోళ్లు/బిల్లుల సమాచారం పొందుపరచి ఉంచుకోవచ్చు. ఆ తర్వాత జీఎస్టీ పోర్టల్లో అప్‌లోడ్ చేయటానికి అనువైన తుదిరూపంలోకి మార్చుకోవచ్చు.

**Q 18. Will GSTN provide tools for uploading invoice data on GST portal?**

***Ans.*** *Yes, GSTN will provide spreadsheet like tools (such as Microsoft Excel), free of cost, to taxpayers to enable them to compile invoice data in the same and generate files which can then be uploaded on GST portal. This will be an offline tool which can be used to input/capture invoice data without being online and then generate final files in compatible format for uploading to GST portal.*

**ప్రశ్న 19: ఆవర్జాలు, ఇతర ఖాతాలు చూసుకోగల మొబైల్ యాప్‌లను కూడా జీఎస్టీఎన్ అందిస్తుందా?**

**జవాబు:** అందిస్తుంది... ఏ స్మార్ట్ ఫోన్లోనైనా సంబంధిత సమాచారాన్ని చూసుకోగల విధంగా జీఎస్టీ పోర్టల్ రూపొందించబడుతోంది. కాబట్టి నగదు, రుణబాధ్యత, ఐటీసీ వగైరా ఆవర్జాలను మొబైల్ ఫోన్లోనూ చూసుకోవచ్చు.

**Q 19. Will GSTN be providing mobile based Apps to view ledgers and other accounts?**

***Ans.*** *The GST portal is being designed in such a way that it can be seen on any smart phone. Thus ledgers like cash ledger, liability ledger, ITC ledger etc. can be seen on a mobile phone using compatible browsers.*

**ప్రశ్న 20: పన్ను చెల్లింపుదారుల పక్షాన వారి వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌తో నిమిత్తం లేకుండా జీఎస్టీ వ్యవహారాల నిపుణులకు ప్రత్యేక వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌లను జీఎస్టీఎన్ ఇస్తుందా?**

**జవాబు:** ఇస్తుంది. పన్ను చెల్లింపుదారులను వారి వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్ కోరే అవసరం లేకుండా పన్ను వ్యవహారాల నిపుణులకు ప్రత్యేక వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌లను జీఎస్టీఎన్ అందజేస్తుంది. తద్వారా వారు తమ కక్షిదారుల తరఫున చట్టం అనుమతించిన మేరకు పని చేయవచ్చు.

**Q 20. Will GSTN provide separate user ID and password for GST Practitioner to enable them to work on behalf of their customers (Taxpayers) without requiring user ID and password of taxpayers, as happens today?**

***Ans****. Yes, GSTN will be providing separate user ID and Password to GST Practitioner to enable them to work on behalf of their clients without asking for their user ID and passwords. They will be able to do all the work on behalf of taxpayers as allowed under GST Law.*

**ప్రశ్న 21: పైన పేర్కొన్న సదుపాయం కింద పన్ను చెల్లింపుదారు తన వ్యవహారాలు చూసే పన్ను నిపుణులను మార్చుకోగలరా?**

**జవాబు:** మార్చుకోగలరు. జీఎస్టీఎన్ పోర్టల్లో పన్ను నిపుణుల పేరు ముందుగల ఎంపికను తొలగించి, కొత్త నిపుణుల పేరును సూచిస్తే సరిపోతుంది.

**Q 21. Will tax payer be able to change the GST Practitioner once chosen in above mentioned facility?**

***Ans.*** *Yes, a taxpayer may choose a different GST Practitioner by simply unselecting the previous one and then choosing a new GST Practitioner on the GST portal.*

**ప్రశ్న 22:** ప్రస్తుతం సెంట్రల్ ఎక్సైజ్, సేవాపన్ను లేదా రాష్ట్ర వ్యాట్ కిందగల పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ కింద తాజా నమోదు కోసం దరఖాస్తు చేయాలా?

**జవాబు:** అవసరం లేదు... సీబీడీటీ సమాచార మూలం నుంచి పాన్ నిర్ధారణ పూర్తయితే అలాంటి పన్ను చెల్లింపుదారులు తాజాగా దరఖాస్తు చేయనక్కర లేదు. జీఎస్టీ పోర్టల్ వారికి తాత్కాలిక GSTIN ఇస్తుంది. జీఎస్టీ నమోదు ఫారం ప్రకారం సంబంధిత సమాచారం ఇచ్చేందుకు వీలుగా ఇది ఆరు నెలలపాటు చెల్లుబాటులో ఉంటుంది. ఆ ప్రక్రియను పూర్తిచేయగానే పన్ను చెల్లింపుదారు హోదా జీఎస్టీకి మారినట్లు చూపుతుంది. చట్టం అమలు మొదలయ్యే రోజున దానంతట అదే అమలులో ఉన్నట్లు కనిపిస్తుంది. అటుపైన పన్ను చెల్లింపు, రిటర్న్ దాఖలు తదితరాలను జీఎస్టీ పోర్టల్ ద్వారా నిర్వహించుకోవచ్చు.

జీఎస్టీఎన్ ఇప్పటికే కొందరికి తాత్కాలిక వినియోగ గుర్తింపు (user ID), పాస్‌వర్డ్‌లను మంజూరు చేయడంతోపాటు ఈ విషయాన్ని పన్ను చెల్లింపుదారులకు తెలియజేసేందుకు వీలుగా పన్ను అధికారులకు అందజేసింది. ప్రస్తుత పన్ను చెల్లింపుదారులు జీఎస్టీకి మారడం కోసం పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే ప్రక్రియను 2016 నవంబరు 8న ప్రారంభించారు. ఈ మేరకు 2017 మార్చి నెలాఖరునాటికి నమోదు చేసుకున్నవారిలో చాలామంది తమ తాత్కాలిక ఐడీని అందుకోవడంతోపాటు

కొత్త విధానంలోకి మారిపోయినవారు కూడా చాలామంది ఉన్నారు. మరిన్ని వివరాల కోసం ఇంటర్నెట్లో https://www.gst.gov.in//helpను చూడవచ్చు.

**Q 22. Will existing taxpayers under Central Excise or Service Tax or State VAT have to apply for fresh registration under GST?**

***Ans.*** *No, the existing taxpayers under taxes which are to be subsumed under GST and whose PAN have been validated from CBDT database will not be required to apply afresh. They will be issued provisional GSTIN by GST portal, which will be valid for six months. Such taxpayers will be required to provide relevant data as per GST enrollment form online on GST Portal. On completion of data filing the status of taxpayer will change to Migrated. On appointed day the status of taxpayer will change to Active and he will be able to comply with requirements of GST regime for payment of taxes, filing of returns etc., on GST Portal.*

*GSTN has issued Provisional IDs and passwords to all such taxpayers and the same has been shared with tax authorities for conveying the same to the taxpayers. Enrolment of existing taxpayers for GST started at GST portal on 8th November 2016 and by end of March 2017 a large number of them have activated the Provisional ID and many have completed the migration process. More details are available at https://www.gst.gov.in/help*

**ప్రశ్న 23: జీఎస్టీ పోర్టల్ పనితీరుకు సంబంధించిన అంశాలపై పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం ఎలాంటి సరంజామాను జీఎస్టీఎన్ అందుబాటులో ఉంచుతుంది?**

**జవాబు:** జీఎస్టీ పోర్టల్లో ప్రతి ప్రక్రియకు సంబంధించి వీడియోలతో కూడిన కంప్యూటర్ ఆధారిత శిక్షణ సరంజామా (CBT)ను జీఎస్టీఎన్ రూపొందిస్తోంది. వీటిని జీఎస్టీ పోర్టల్‌సహా పన్ను పాలన సంస్థల వెబ్‌సైట్‌లలో ఉంచుతుంది. సీబీటీలతోపాటు పన్ను చెల్లింపుదారుల అవగాహన కోసం పలు రకాల వినియోగ సూచిక (యూజర్ మాన్యువల్)లు, తరచూ అడిగే ప్రశ్నలు (FAQ) వగైరాలను కూడా పోర్టల్లో ఉంచుతుంది. ఇవేకాకుండా ఇప్పటికే ఒక సహాయ వేదిక (helpdesk@gst.gov.in)ను కూడా ప్రారంభించింది. పన్ను చెల్లింపుదారులు

దీనిద్వారాగానీ లేదా ఫోన్ (నం.0124-4688999) చేసి కూడా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇక నమోదు ప్రక్రియపై సమాచారం కోసం CBT, FAQ, వినియోగ సూచికలకోసం https://www.gst.gov.in//helpను చూడవచ్చు.

**Q 23. What material will be provided by GSTN, on various aspects of working on GST portal, for the benefit of taxpayers?**

***Ans.*** *GSTN is preparing Computer Based Training materials (CBT's) which have videos embedded into them for each process to be performed on the GST portal. These will be put on the GST portal as well as on the website of all tax authorities. Apart from CBT's, Various User Manuals, FAQ's etc., will also be placed on GST Portal for education of the taxpayers. Apart from it, a helpdesk has been set up for the taxpayers for logging of their tickets via mail (helpdesk@gst.gov.in) or phone (0124-4688999). CBT, FAQ and User Manual for enrolment process are available at https://www.gst.gov.in/help.*

**ప్రశ్న 24: పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ పోర్టల్లో సమర్పించే రిటర్నులు, నమోదు సమాచారానికి గోప్యత ఉంటుందా?**

**జవాబు:** ఉంటుంది... పన్ను చెల్లింపుదారులు జీఎస్టీ ఉమ్మడి పోర్టల్లో సమర్పించే వ్యక్తిగత, వ్యాపార సంబంధ సమాచారం పూర్తి రహస్యంగా ఉండేవిధంగా జీఎస్టీఎన్ అన్ని చర్యలూ తీసుకుంది. 'పాత్ర ఆధారిత ప్రవేశ నియంత్రణ' (Role Based Access Control-RBAC) పద్ధతిలో ఈ చర్యలు తీసుకుంటుంది. అలాగే పన్ను చెల్లింపుదారుల కీలక సమాచారం బట్వాడా, నిల్వ సందర్భంగా దాన్ని సురక్షితం చేస్తుంది. అధీకృత పన్ను పాలనాధికారులకు మాత్రమే ఆ సమాచారాన్ని చూడటం, చదవడం సాధ్యం.

**Q 24. Will the return and registration data furnished by the taxpayers on the GST Common Portal will remain Confidential?**

***Ans.*** *Yes, all steps are being taken by GSTN to ensure the confidentiality of personal and business information furnished by the taxpayers on GST Common Portal. This will be done by ensuring Role Based Access Control (RBAC) and encryption of critical data of taxpayers both during transit and in storage. Only the authorized tax authorities will be able to see and read the data.*

**ప్రశ్న 25: జీఎస్టీ వ్యవస్థ భద్రత కోసం జీఎస్టీఎన్ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది?**

**జవాబు:** సమాచార, సేవా భద్రత కోసం జీఎస్టీ వ్యవస్థ పథకం అత్యాధునిక భద్రత చట్రాన్ని వినియోగిస్తుంది. అధునాతన నిరోధకాలు (firewall), చొరబాటు పట్టివేత (intrusion detection), అన్ని సందర్భాల్లోనూ సమాచార రహస్య సంకేతీకరణ (data encryption), అనుపానుల సంపూర్ణ తనిఖీ (complete audit trail), నూతన పరివర్తక ప్రక్రియద్వారా నిరంతర మార్పులతో తారుమారు నిరోధం (tamper proofing), నిర్వహణ సాఫ్ట్‌వేర్-ఆతిథ్య కాఠిన్యం (OS and host hardening) తదితర రూపాల్లో జీఎస్టీఎన్ అత్యంత పటిష్ఠ జాగ్రత్తలు తీసుకుంటుంది. దీంతోపాటు ప్రాథమిక, మాధ్యమిక కార్యకలాపాల ఆదేశక-నియంత్రణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తోంది. ఇవి నిరంతర పర్యవేక్షణద్వారా హానికరమైన దాడులను ఎప్పటికప్పుడు ముందస్తుగానే అడ్డుకుంటాయి. సాధారణ, అసాధారణ ముప్పుల నుంచి రక్షణ కోసం మూల సంకేతాన్ని (source code) నిరంతరం స్కాన్ చేయడంద్వారా సురక్షిత సంకేతీకరణ పద్ధతులను కూడా జీఎస్టీఎన్ ప్రవేశపెట్టనుంది.

**Q 25. What are the security measures being taken by GSTN to ensure security of the GST system?**

***Ans.*** *GST Systems project has incorporated state of art security framework for data and service security. Besides high end firewalls, intrusion detection, data encryption at rest as well as in motion, complete audit trail, tamper proofing using consistent hashing algorithms, OS and host hardening etc., GSTN is also establishing a primary and secondary Security Operations Command & Control center, which will proactively monitor and protect malicious attack in real time. GSTN is also ensuring secure coding practices through continuous scanning of source code & libraries being used in GST system to protect against commonly known and unknown threats.*

*As Tax payer convenience will be the key to success of GST regime, this eco-system will also provide Tax payer options of using third party applications, which can provide different kind of interfaces on desktop/mobile for them to be GST compliant.*

*All above reasons require an eco-system of third party service providers, who have access to GST System and capability to develop such applications. These service providers have been given a generic name, GST Suvidha Providers or GSP.*

**********

# మధ్యంతర నిబంధనలు

# 4. మధ్యంతర నిబంధనలు

# (Transitional Provisions)

**ప్రశ్న 1: జీఎస్టీకి ముందునాటి చట్టం కింద చివరి రిటర్న్ ప్రకారం జమ అయిన సెన్‌వ్యాట్/ఐటీసీ (CENVAT/ITC)లు జీఎస్టీ కింద ఐటీసీగాలభ్యమవుతాయా?**

**జవాబు:** పన్ను చెల్లింపునకు మిశ్రమ పథకాన్ని ఎంచుకోని నమోదిత వ్యక్తి  కొత్త చట్టం అమలు తేదీకి ముందున్న జమలు పొందడానికి అర్హుడే. జీఎస్టీకి ముందునాటి చట్టం కింద చివరి రిటర్న్ ప్రకారం సదరు మొత్తాలను వారి ఎలక్ట్రానిక్ జమల ఆవర్జాలో జమ చేస్తారు. ఇందుకు కొన్ని షరతులు కూడా ఉంటాయి. (సీజీఎస్టీ/ఎస్జీఎస్టీ చట్టం సెక్షన్ 140 (1)).

**Q 1. Will CENVAT credit (or VAT credit) carried forward in the last return prior to GST under existing law be available as ITC under GST?**

***Ans.*** *A registered person, other than a person opting to pay tax under composition scheme, shall be entitled to take credit in his electronic credit ledger the amount of CENVAT (or VAT credit) credit carried forward in the return of the last period before the appointed day, subject to the conditions stated therein. (Section 140(1) of the CGST/SGST Act)*

**ప్రశ్న 2: ఆ షరతులేమిటి?**

**జవాబు:** ఆ షరతులేమిటంటే:-

(i) ఈ చట్టం కింద పైన పేర్కొన్న జమ మొత్తం ఉత్పాదక పన్ను జమ (ఐటీసీ) కింద అనుమతించబడాలి.

(ii) ప్రస్తుత చట్టాల (కేంద్ర సుంకం, వ్యాట్) ప్రకారం జీఎస్టీ అమలులోకి వచ్చిన తేదీనుంచి ఆరు నెలల ముందు కాలానికి సంబంధించిన అన్ని రిటర్నులను నమోదిత వ్యక్తి సమర్పించి ఉండాలి;

(iii) పైన చెప్పుకున్న జమ.. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల

ప్రకారం వస్తువుల తయారీ, మరియు క్లియర్ చేసినవి కాకూడదు.

**ఎస్జీఎస్టీ చట్టం కిందగల మరొక షరతును దిగువన చూడవచ్చు:-**

సదరు జమ మొత్తం కేంద్ర అమ్మకపు పన్ను చట్టం-1956లోని సెక్షన్ 3, సెక్షన్ 5లోని ఉపసెక్షన్ (3), సెక్షన్ 6, సెక్షన్ 6A లేదా సెక్షన్ 8లోని ఉప సెక్షన్ 8లకు సంబంధించిన ఏదైనా క్లెయిముకు వర్తింపజేయదగినదైనా అది కేంద్ర అమ్మకపు పన్ను (రిజిస్ట్రేషన్-టర్నోవర్) నిబంధనలు-1957లోని నిబంధన 12 నిర్దేశిస్తున్న విధంగా, సదరు గడువులోగా నిర్ధారణ చేసుకోకపోతే ఆ మొత్తం ఎలక్ట్రానిక్ జమల పుస్తకంలో జమకు అర్హమైనది కాదు;

అయితే, కేంద్ర అమ్మకపు పన్ను (రిజిస్ట్రేషన్-టర్నోవర్) నిబంధనలు-1957లోని నిబంధన 12 నిర్దేశిస్తున్న విధంగా నిర్ధారణ చేసుకున్న పక్షంలో పైన పేర్కొన్న జమకు సమానమైన మొత్తాన్ని ప్రస్తుత చట్టం ప్రకారం వాపసు చేయాల్సి ఉంటుంది.

**Q 2. What are those conditions?**

***Ans.*** The conditions are that: -

(i) the said amount of credit is admissible as input tax credit under this Act;

(ii) the registered person has furnished all the returns required under the existing law (i.e. Central Excise and VAT) for the period of six months immediately preceding the appointed date;

(iii) the said amount of credit does not relate to goods manufactured and cleared under such notifications as are notified by the Central Government.)

*Under SGST law there will be one more condition as given below: -*

*So much of the said credit as is attributable to any claim related to section*

*3, sub-section (3) of section 5, section 6, section 6A or sub-section (8) of section 8 of the Central Sales Tax Act, 1956 that is not substantiated in the manner, and within the period, prescribed in rule 12 of the Central Sales Tax (Registration and Turnover) Rules, 1957 shall not be eligible to be credited to the electronic credit ledger:*

*However, an amount equivalent to the credit specified above shall be*

*refunded under the existing law when the said claims are substantiated in the manner prescribed in rule 12 of the Central Sales Tax (Registration and Turnover) Rules, 1957.*

**ప్రశ్న 3: నమోదిత పన్ను చెల్లింపుదారు 2017-18 జూన్ త్రైమాసికంలో ప్రస్తుత చట్టం )సెంట్రల్ ఎక్సైజ్( ప్రకారం మూలధన వస్తువులు (capital goods) కొనుగోలు చేశాడనుకుందాం... దీనిపై బిల్లు జూన్ 30వ తేదీకి ముందే స్వీకరించినా సదరు మూలధన వస్తువులు 2017 జూలై 5వ తేదీన అందుకున్నాడు (అంటే జీఎస్టీ కాలంలో)... అటువంటపుడు సదరు వ్యక్తి జీఎస్టీ కాలంలో సెన్‌వ్యాట్ (CENVAT) పూర్తి జమ పొందగలడా?**

**జవాబు:** పొందగలడు... సదరు వ్యక్తి 2017-18లో పూర్తి జమ పొందడానికి అర్హుడే-కాకపోతే సదరు జమ ప్రస్తుత చట్టం మేరకు సెన్‌వ్యాట్ కింద జమకు లోబడి ఉండటంతోపాటు సీజీఎస్టీ చట్టం లోని సెక్షన్ 140(2) ప్రకారం కూడా జమకు అర్హమైనదై ఉండాలి.

**Q 3. A registered person, say, purchases capital goods under the existing law (Central Excise) in the June quarter of 2017-18. Though the invoice has been received within 30th June but the capital goods are received on 5th July, 2017 (i.e. in GST regime). Will such a person get full credit of CENVAT in GST regime?**

***Ans.*** *Yes, he will be entitled to credit in 2017-18 provided such a credit was admissible as CENVAT credit in the existing law and is also admissible as credit in CGST - section 140(2) of the CGST Act.*

**ప్రశ్న 4: 'X, Y' అనే వస్తువులకు ప్రస్తుత చట్టం )సెంట్రల్ ఎక్సైజ్( ప్రకారం మూలధన వస్తువులుగా వ్యాట్ జమ వర్తించదు. కానీ, వాటికి జీఎస్టీలో స్థానం కల్పించినందువల్ల నమోదిత పన్ను చెల్లింపుదారు ఇప్పుడు జమ కోరగలడా?**

**జవాబు:** అటువంటి వస్తువుల మీద జీఎస్టీలోనే కాకుండా మునుపటి చట్టం కింద కూడా ఐటీసీ లభించేట్లయితేనే ఇప్పుడు జమ పొందడానికి అర్హుడవుతాడు. సదరు రెండు వస్తువులకు మునుపటి చట్టంలో ఆ వెసులుబాటు లేదుగనుక జీఎస్టీలో దాన్ని

కోరే వీల్లేదు **(సెక్షన్ 140(2) కింద వివరణతో షరతు).**

**Q 4. VAT credit was not available on items 'X' & 'Y' as capital goods in the existing law (Central Excise). Since they are covered in GST, can the registered taxable person claim it now?**

***Ans.*** *He will be entitled to credit only when ITC on such goods are admissible under the existing law and is also admissible in GST. Since credit is not available under the existing law on such goods, the said person cannot claim it in GST – proviso to section 140(2) of the SGST Act.*

**ప్రశ్న 5: ఒక వ్యక్తి తప్పుడు పద్ధతిలో ఐటీసీ పొందాడనుకుందాం (ప్రశ్న 4 చూడండి)... అటువంటప్పుడు ప్రస్తుత చట్టం లేదా జీఎస్టీ చట్టం కింద దాన్ని తిరిగి రాబట్టగలరా?**

**జవాబు:** ఆ విధంగా తప్పుడు మార్గంలో పొందిన ఐటీసీని ప్రస్తుత చట్టం కింద రాబట్టి ఉండకపోతే జీఎస్టీ చట్టం కింద పన్ను బకాయిగా పరిగణించి రాబడతారు.

**Q 5. Assuming the registered person has wrongly enjoyed the credit (Refer to Q4) under the existing law, will the recovery be done under the GST Law or the existing law?**

***Ans.*** *The recovery relating to ITC wrongfully enjoyed, unless recovered under the existing law, will be recovered as arrears of tax under GST.*

**ప్రశ్న 6: నమోదితులైన పన్ను విధించదగిన వ్యక్తులకు ప్రస్తుత చట్టం (సెంట్రల్ ఎక్సైజ్/వ్యాట్) ప్రకారం నమోదు బాధ్యత లేకపోయినా జీఎస్టీ కింద నమోదు కావాల్సిన అవసరంపై రెండు ఉదాహరణలివ్వండి?**

**జవాబు:** ఒక ఉత్పత్తిదారు రూ.60 లక్షల వార్షిక వ్యాపార పరిమాణం గలవాడనుకుందాం. మునుపటి చట్టం ప్రకారం అతడు చిన్నతరహా పరిశ్రమ (SSI) కింద నమోదునుంచి మినహాయింపు పొందినా జీఎస్టీ కింద ప్రవేశ వ్యాపార పరిమాణ పరిమితి రూ.20 లక్షలకన్నా అది ఎక్కువ కాబట్టి ఇప్పుడు నమోదు తప్పదు. **(సెక్షన్ 22).**

ఒక వ్యాపారి వార్షిక వ్యాపార పరిమాణం వ్యాట్ పరిమితికన్నా తక్కువగా

ఉన్నప్పటికీ ఈ-కామర్స్ నిర్వాహకులద్వారా వ్యాపారం చేస్తున్నట్లయితే జీఎస్టీ కింద నమోదై తీరాల్సిందే. అటువంటి వ్యక్తులకు కనిష్ఠ ప్రవేశ పరిమాణ పరిమితి ఏదీ ఉండదు **(సెక్షన్ 24).**

**Q 6. Give two examples of registered taxable persons who are not liable to be registered under the existing law (Central Excise / VAT) but are required to be registered under GST?**

***Ans.*** *A manufacturer having a turnover of say Rs 60 lakh who is enjoying SSI exemption under the existing law will have to be registered under GST as the said turnover exceeds the basic threshold of Rs 20 lakh - section 22.*

*A trader having turnover below the threshold under VAT but, making sales through e-commerce operator will be required to be registered in GST. There will be no threshold for such person(s) – section 24.*

**ప్రశ్న 7: జీఎస్టీ అమలులోకి వచ్చేనాటికి ఒక సేవా ప్రదాత వద్ద వ్యాట్ చెల్లించిన కొనుగోళ్ల నిల్వ ఉంటే అతడికి ఐటీసీని అనుమతిస్తారా?**

**జవాబు:** అనుమతిస్తారు... జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 140(3) ప్రకారం అతడు ఐటీసీ పొందడానికి అర్హుడే.

**Q 7. Will ITC be allowed to a service provider on VAT paid inputs held as stock on the appointed day?**

***Ans.*** *Yes, he will be entitled to input tax credit on inputs held in stock in accordance with the provisions of section 140(3).*

**ప్రశ్న 8: జీఎస్టీ అమలులోకి వచ్చిన తేదీకి ముందు రోజున ఒక నమోదిత వ్యక్తికి అతడి చివరి వ్యాట్ రిటర్నులో రూ.10,000 మేర అదనపు ఐటీసీ ఉందనుకుందాం. జీఎస్టీ కింద అతడు మిశ్రమ పన్ను లెక్కింపు పథకానికి మారాడనుకుందాం. అలాంటి సందర్భంలో అతడు ఐటీసీని జీఎస్టీకి బదిలీ చేసుకోగలడా?**

**జవాబు:** చేసుకోలేడు... అతడు మిశ్రమ పన్ను లెక్కింపు పథకానికి మారితే వ్యాట్ కిందగల ఐటీసీని జీఎస్టీకి బదిలీ చేసుకోవడం కుదరదు **(సెక్షన్ 140(1).**

Q 8. A registered person has excess ITC of Rs 10, 000/- in his last VAT return for the period immediately preceding the appointed day. Under GST he opts for composition scheme. Can he carry forward the aforesaid excess ITC to GST?

*Ans. The registered person will not be able to carry forward the excess ITC of VAT to GST if he opts for composition scheme – Section 140(1).*

**ప్రశ్న 9: సీఎస్టీ (CST Act) చట్టం కింద అమ్మకాల వాపసును ఆరు నెలల్లోగా వార్షిక వ్యాపార పరిమాణం నుంచి తగ్గించవచ్చు. అయితే, జీఎస్టీ అమలైన ఆరు నెలల తర్వాత కొనుగోలుదారు వస్తువులు వాపసు చేస్తే, వాటిపై పన్నును జీఎస్టీ కింద లెక్కించవచ్చా?**

**జవాబు:** జీఎస్టీ అమలులోకి వచ్చే తేదీకి ఆరు నెలల్లోపు పాత చట్టం ప్రకారం సదరు వస్తువుల అమ్మకంపై పన్ను చెల్లించి ఉంటే, జీఎస్టీ అమలులోకి వచ్చాక కొనుగోలుదారు ఆ వస్తువులను వాపసు చేసినప్పుడు వాటిని అతడు విక్రయించినట్లు పరిగణించి జీఎస్టీ కింద పన్ను విధించడమన్నది కింది పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది:-

(i) సదరు వస్తువులు జీఎస్టీ కింద పన్ను విధించదగినవో, కాదో రూఢి చేసుకోవాలి;

(ii) కొనుగోలుదారు జీఎస్టీ చట్టంకింద నమోదైనదీ, లేనిదీ చూడాలి;

అయితే, కొనుగోలుదారు జీఎస్టీ కింద నమోదుకాని వ్యక్తి అయినప్పుడు, సదరు వస్తువులను జీఎస్టీ అమలు తేదీ నుంచి ఆరు నెలల్లోపు (లేదా గరిష్ఠంగా మరో రెండు నెలల పొడిగింపు వ్యవధికి లోబడి) వాపసు చేసి ఉంటే, అవి గుర్తించగలిగిన స్థితిలో ఉన్నపుడు అమ్మకందారు సదరు పన్ను వాపసుకు (సీఎస్టీ కింద) అర్హుడే **(సెక్షన్ 142(1).**

**Q 9. Sales return under CST (i.e. Central Sales Tax Act) is allowable as deduction from the turnover within six months? If, say, goods are returned in GST regime by a buyer within six months from appointed day, will it become taxable in GST?**

***Ans.** Where tax has been paid under the existing law [CST, in this case] on any goods at the time of sale, not being earlier than six months prior to the appointed day, and such goods are returned by the buyer after the appointed day, the sales return will be considered as a supply of the said buyer in GST and tax has to be paid on such supply, if, –*

*(i) the goods are taxable under the GST Law; and*

*(ii) the buyer is registered under the GST Law.*

*However, the seller is entitled to refund of such tax [CST, in this case] paid under the existing law if the aforesaid buyer is an unregistered person under GST and the goods are returned within 06(six) months (or within the extended period of maximum two months) from the appointed day and the goods are identifiable - Section 142(1).*

**ప్రశ్న 10: ముడి వస్తువులు లేదా పాక్షికంగా తయారైన వస్తువులను ప్రస్తుత చట్టం కింద చిరుద్యోగ ఉపాధి పనికోసం పంపగా, వాటి పని పూర్తయ్యాక జీఎస్టీ అమలులోకి వచ్చిన తేదీ తర్వాత అందుకుంటే తయారీదారు లేదా చిరుద్యోగ శ్రామికుడు పన్ను చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** అవసరం లేదు... కింది పరిస్థితులలో తయారీదారు లేదా నిపుణుడు ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదు:-

(i) ముడి వస్తువులు/పాక్షికంగా తయారైన వస్తువులను మునుపటి చట్ట నిబంధనల కింద, జీఎస్టీ ప్రవేశ తేదీకి ముందే చిరుద్యోగ శ్రామికుడికి పంపినప్పుడు;

(ii) పూర్తయిన వస్తువులను చిరుద్యోగ శ్రామికుడు జీఎస్టీ ప్రవేశ తేదీ తర్వాత ఆరు నెలల్లోపు (లేదా పొడిగించిన రెండు నెలల వ్యవధిలోగా) తిరిగి పంపినప్పుడు;

(iii) చిరుద్యోగ శ్రామికుడి వద్దగల ముడి పదార్థాల నిల్వ వివరాలను అతడితోపాటు తయారీదారు కూడా నిర్దేశిత ఫారం ద్వారా జీఎస్టీ ప్రవేశపెట్టే తేదీన ప్రకటించినప్పుడు;

**దీనికి సంబంధించిన సెక్షన్లు 141(1), 141(2), 141(4).**

అయితే, సదరు ముడి వస్తువులను/పాక్షికంగా తయారైన వస్తువులను ఆరు నెలల్లోగా (లేదా పొడిగించిన రెండు నెలల వ్యవధిలోగా) తిప్పి పంపనప్పుడు వినియోగించుకున్న ఐటీసీని తిరిగి రాబట్టవచ్చు.

**Q 10. Shall a manufacturer or a job worker become liable to pay tax if the inputs or semi-finished goods sent for job work under the existing law are returned after completion of job work after the appointed day?**

***Ans.*** *No tax will be payable by the manufacturer or the job worker under the following circumstances: –*

*(i) Inputs/ semi-finished goods are sent to the job worker in accordance with the provisions of the existing law before the appointed day.*

*(ii) The job worker returns the same within six months from the appointed day (or within the extended period of maximum two months).*

*(iii) Both the manufacturer and the job worker declare the details of inputs held in stock by the job worker on the appointed day in the prescribed form.*

*The relevant sections are 141(1), 141(2) & 141 (4).*

*However, if the said inputs/semi- finished goods are not returned within six months (or within the extended*

*period of maximum two months), the input tax credit availed is liable to be recovered.*

**ప్రశ్న 11: నిర్దిష్ట వ్యవధిలోగా చిరుద్యోగ శ్రామికుడు వస్తువులను తిరిగి పంపకపోతే ఏమవుతుంది?**

**జవాబు:** ఉత్పాదక పన్ను జమ కోసం ఉపయోగించుకున్న వస్తువులు తయారీదారుని వద్దకు కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తేదీ నుంచి ఆరు నెలల్లోగా (పొడిగింపు గరిష్ఠంగా మరో 2 నెలలు) తిరిగిరాని పక్షంలో తయారీదారుడు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

జీఎస్టీ ప్రవేశ తేదీ తర్వాత ఆరు నెలల్లోపు (లేదా పొడిగించిన రెండు నెలల వ్యవధిలోగా) వస్తువులను తయారీదారు వ్యాపార ప్రదేశానికి పంపకపోతే చిరుద్యోగ శ్రామికుడే పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**Q 11. What happens if the job worker does not return the goods within the specified time?**

***Ans.*** *Input tax credit availed by manufacturer will be payable by said manufacturer on the said goods if they are not returned to the place of business of the manufacturer within six months (or within the extended period of maximum two months) from the appointed day –*

**ప్రశ్న 12: పన్ను విధించదగిన వ్యక్తి ప్రాంగణానికి పూర్తయిన వస్తువులను పరీక్షకోసం ఉత్పత్తిదారు పంపినప్పుడు వాటిని అతడికి బదిలీ చేయవచ్చా?**

**జవాబు:** చేయవచ్చు. పరీక్ష కోసం పంపిన సదరు వస్తువులను నమోదిత పన్ను విధించదగిన వ్యక్తి ప్రాంగణానికి పంపినప్పుడు జీఎస్టీ ప్రవేశపెట్టిన ఆరు నెలల్లోగా (లేదా పొడిగించిన రెండు నెలల వ్యవధిలోగా) దేశంలోనే అయితే పన్ను చెల్లించి, ఎగుమతి కిందనైతే పన్ను చెల్లించకుండా బదిలీ చేయవచ్చు **(సెక్షన్ 141(3).**

**Q 12. Can a manufacturer transfer have finished goods sent for testing purpose to the premises of any other taxable person?**

***Ans.*** *Yes, a manufacturer can transfer finished goods sent for testing purpose to the premise of any other registered person on payment of tax in India or without payment of tax for exports within six months (or within the extended period of maximum two months)– section 141(3)*

**ప్రశ్న 13: ఒక ఫ్యాక్టరీ నుంచి పూర్తయిన వస్తువులను నిర్ణీత ప్రక్రియ కోసం మునుపటి చట్ట కాలంలో పంపగా అవి జీఎస్టీ మొదలైన రోజు లేదా ఆ మరునాడు తిరిగి వస్తే జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** లేదు... నిర్ణీత ప్రక్రియ కోసం పూర్తయిన వస్తువులను జీఎస్టీ ప్రవేశానికి ముందే పంపినందున, జీఎస్టీ ప్రవేశం తర్వాత 6 నెలల్లోగా (లేదా పొడిగించిన గడువు 2 నెలల్లోగా) అవి మళ్లీ తిరిగి వచ్చినందున జీఎస్టీ చెల్లించనక్కర్లేదు **(సెక్షన్ 141(3).**

**Q 13. If finished goods removed from a factory for carrying out certain processes under existing law are returned on or after the appointed day, whether GST would be payable?**

***Ans***. *No tax under GST will be payable if finished goods removed from factory prior to the appointed day to any other premise for carrying out certain processes are returned to the said factory after undergoing tests or any other process within six months (or within the extended period of maximum two months) from the appointed day - section 141(3).*

**ప్రశ్న 14: ప్రస్తుత చట్ట కాలంలో తయారైన వస్తువులను తయారీ ప్రక్రియ పరిధిలోకి రాని ఏదైనా పరీక్షల కోసం చిరుద్యోగ శ్రామికుడికి పంపిన సందర్భంలో జీఎస్టీ కింద పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఎప్పుడు ఏర్పడుతుంది?**

**జవాబు:** సదరు తయారైన వస్తువులను జీఎస్టీ అమలు ప్రారంభానికి ముందు రోజున చిరుద్యోగ శ్రామికుడి వద్దకు పరీక్షల కోసం పంపిన సందర్భంలో జీఎస్టీ అమలు తేదీనుంచి ఆరు నెలల్లోగా (లేదా పొడిగించిన వ్యవధి రెండు నెలల్లోగా) అవి తిరిగి తయారీదారు ప్రాంగణానికి చేరకపోతే తయారీదారు పొందిన ఐటీసీని అతడి నుంచి తిరిగి రాబట్టాల్సి ఉంటుంది **(సెక్షన్ 141 (3)).**

**Q 14. When tax shall become payable in GST on manufactured goods sent to a Job worker for carrying out tests or any other process not amounting to manufacture under the existing law?**

***Ans.*** *Where manufactured goods are sent to a job worker prior to the appointed day for carrying out tests or any process not amounting to manufacture under the existing law and if such goods are not returned to the manufacturer within six months (or within the extended period of maximum two months) from the appointed day, the input tax credit availed by the manufacturer will liable to be recovered if the aforesaid goods are not returned within six months from the appointed day. – Section 141(3)*

**ప్రశ్న 15: రెండు నెలల గడువు పొడిగింపు సెక్షన్ 141 కింద  దానంతటదే అమలవుతుందా?**

**జవాబు:** లేదు. అది దానంతటదిగా వర్తించేది కాదు. తగిన కారణాలు చూపినప్పుడు కమిషనర్ గడువు పొడిగిస్తారు.

**Q 15. Is extension of two months as discussed in section 141 automatic?**

***Ans.*** *No, it is not automatic. It may be extended by the Commissioner on sufficient cause being shown.*

**ప్రశ్న 16: ధరల సవరణ కోసం తగ్గింపు/జమ పత్రం (డెబిట్/క్రెడిట్ నోట్) జారీకి కాలపరిమితి ఉందా?**

**జవాబు:** ధరల సవరణ తర్వాత 30 రోజుల్లోగా పన్ను విధించదగిన వ్యక్తి  డెబిట్/క్రెడిట్ నోట్ జారీచేయవచ్చు. దిగువస్థాయికి ధరల సవరణ జరిగితే పన్ను విధించదగిన వ్యక్తి తన పన్ను బాధ్యతను తగ్గించుకునేందుకు అనుమతి లభిస్తుంది. అయితే, బిల్లు లేదా క్రెడిట్ నోట్ గ్రహీత సదరు ధరల తగ్గుదలకు అనుగుణంగా తన ఐటీసీని తగ్గించుకున్నపుడు మాత్రమే ఇది సాధ్యం **(సెక్షన్ 142(2).**

**Q 16. What is the time limit for issue of debit/credit note(s) for revision of prices?**

***Ans.*** *The taxable person may issue the debit/credit note(s) or a supplementary invoice within 30 days of the price revision.*

*In case where the price is revised downwards the taxable person will be allowed to reduce his tax liability only if the recipient of the invoice or credit note has reduced his ITC corresponding to such reduction of tax liability– section 142(2).*

**ప్రశ్న 17:** ప్రస్తుత చట్టం కింద పెండింగ్‌లో ఉన్న వాపసు రావాల్సిన పన్ను/వడ్డీ పరిస్థితి ఏమిటి?

**జవాబు:** ప్రస్తుత చట్టంలోని నిబంధనల ప్రకారమే సదరు పెండింగ్ క్లెయిములను పరిష్కరించాల్సి ఉంటుంది **(సెక్షన్ 142(3).**

Q 17. What will be the fate of pending refund of tax/interest under the existing law?

*Ans. The pending refund claims will be disposed of in accordance with the provisions of the existing law – section 142(3).*

**ప్రశ్న 18: ప్రస్తుత చట్టం కింద పెండింగ్‌లో ఉన్న సెన్‌వ్యాట్/ఐటీసీ వాపసు అభ్యర్థనలపై అప్పీలు లేదా సమీక్ష సంగతి ఏమవుతుంది? ఒకవేళ అది సొంత అమ్మకాలపై బాధ్యత అయితే ఏమవుతుంది?**

**జవాబు:** జీఎస్టీ ఉనికిలోకి వచ్చేనాటికి అమలులో ఉన్న చట్టం కింద క్లెయిమ్ సంబంధిత పునర్విచారణ, సవరణ, సమీక్ష వంటివి కొనసాగుతున్నట్లయితే ఆ చట్ట నిబంధనల ప్రకారమే సదరు వ్యవహారాలను పరిష్కరించాల్సి ఉంటుంది. అలాగే సెన్‌వ్యాట్/ఐటీసీ లేదా అమ్మకపు పన్ను వాపసు అనుమతించాల్సి ఉన్నా అదే చట్టం ప్రకారమే వాపసు చేయాలి. అయితే, సదరు చట్టం కింద రాబట్టాల్సినవేమైనా ఉంటే వాటిని మాత్రం జీఎస్టీ కింద పన్ను బకాయిలుగా పరిగణించి రాబట్టాలి**(సెక్షన్ 142(6)/142(7).**

**Q 18. What will be fate of any appeal or revision relating to a claim of CENVAT/ITC on VAT which is pending under the existing law? If say, it relates to output liability then?**

***Ans.*** *Every proceeding of appeal, revision, review or reference relating to a claim for CENVAT/input tax credit or any output tax liability initiated whether before, on or after the appointed day, will be disposed of in accordance with the existing law and any amount of credit of CENVAT/ input tax credit or output tax found admissible for refund will have to be refunded in accordance with the existing law. However, any amount which becomes recoverable will have to be recovered as arrears of tax under the*

*GST Law---Section 142(6)/142(7).*

**ప్రశ్న 19: పునర్విచారణ లేదా సవరణ ఉత్తర్వులు పన్ను చెల్లింపుదారుకు అనుకూలమైతే జీఎస్టీకింద వాపసు ఉంటుందా? ఉత్తర్వు అతడికి ప్రతికూలమైతే ఏమవుతుంది?**

**జవాబు:** వాపసు ప్రక్రియ అప్పటి చట్టం ప్రకారం మాత్రమే కొనసాగుతుంది. రాబట్టాల్సింది ఏదైనా ఉండి, అప్పటి చట్టం ప్రకారం రాబట్టి ఉండకపోతే మాత్రం జీఎస్టీకింద బకాయి పన్నుగా రాబడతారు **(సెక్షన్ 142(6)/142(7).**

**Q 19. If the appellate or revisional order goes in favour of the assessee, whether refund will be made in GST? What will happen if the decision goes against the assessee?**

***Ans.*** *The refund will be made in accordance with the provisions of the existing law only. In case any recovery is to be made then, unless recovered under existing law, it will be recovered as an arrear of tax under GST – sections 142(6) & 142(7)*

**ప్రశ్న 20: ప్రస్తుత చట్టం ప్రకారం సవరించిన రిటర్నుల సమర్పణ వల్ల వాపసు చెల్లించాల్సి వస్తే జీఎస్టీ కింద దాన్నెలా పరిష్కరిస్తారు?**

**జవాబు:** రిటర్నుల సవరణ వల్ల వాపసు చెల్లించాల్సి ఉంటే జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత కూడా పాత చట్టం మేరకే వాపసు చేయాల్సి ఉంటుంది **(సెక్షన్ 142(9)(బి).**

**Q 20. How shall the refund arising from revision of return(s) furnished under the existing law be dealt in GST?**

***Ans.*** *Any amount found to be refundable as a consequence of revision of any return under the existing law after the appointed day will be refunded in cash in accordance with the provisions of the existing law – section 142(9)(b).*

**ప్రశ్న 21: మునుపటి చట్టం కింద కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జీఎస్టీ కాలంలో వస్తుసేవలు సరఫరా చేసినట్లయితే ఏ చట్టం కింద పన్ను చెల్లించాల్సి ఉంటుంది?**

**జవాబు:** అటువంటి సరఫరాల మీద జీఎస్టీనే చెల్లించాల్సి ఉంటుంది **(సెక్షన్ 142(10)**

**సీజీఎస్టీ చట్టం).**

**Q 21. If any goods or services are supplied in GST, in pursuance of contract entered under existing law, which tax will be payable?**

***Ans.*** *GST will be payable on such supplies– section 142(10) of the CGST Act.*

**ప్రశ్న 22: మునుపటి చట్టం కింద నిర్దిష్ట వస్తుసేవల సరఫరాకు అంగీకరించి, ఆ మేరకు పన్ను కూడా చెల్లించాక, వాటిని జీఎస్టీ కాలంలో సరఫరా చేస్తే జీఎస్టీ కూడా చెల్లించాల్సి వస్తుందా?**

**జవాబు:** లేదు... వస్తు, సేవల సరఫరాల విషయంలో పాత చట్టం ప్రకారం విధించిన పన్నుల కంటే ఎక్కువ... జీఎస్టీ ప్రకారం చెల్లించాల్సిన అవసరం లేదు. సెక్షన్ 142 (11).

**Q 22. Tax on a particular supply of goods/services is leviable under the existing law. Will GST be also payable if the actual supply is made in GST regime?**

**Ans.** No tax will be payable on such supply of goods/services under GST to the extent the tax is leviable under the existing law – section 142(11).

**ప్రశ్న 23: జీఎస్టీ అమలులోకి వచ్చాక పాత చట్టం కింద ఏదైనా మదింపు లేదా న్యాయ నిర్ణయం ప్రకారం పన్ను మొత్తం, వడ్డీ, అపరాధ రుసుము లేదా జరిమానా వాపసు చేయదగినవే. జీఎస్టీ చట్టం కింద కూడా అటువంటి మొత్తం వాపసు చేయదగినదేనా?**

**జవాబు:** లేదు... ప్రస్తుత చట్టం ప్రకారం నగదు రూపేణా ఆ మొత్తం వాపసు కుదరదు **(సెక్షన్ 142(8)(బి) సీజీఎస్టీ చట్టం).**

**Q 23. In pursuance of any assessment or adjudication proceedings instituted, after the appointed day, under the existing law, an amount of tax, interest, fine or penalty becomes refundable. Shall such amount be refundable under the GST law?**

***Ans.*** *No refund of such amount will be made in cash under the existing law – section 142(8)(b) of the CGST Act.*

**ప్రశ్న 24: మునుపటి చట్టం ప్రకారం ISD కింద సేవలు పొందినట్లయితే దానికి సంబంధించి ఐటీసీని జీఎస్టీ ప్రవేశానంతరం పంపిణీ చేస్తారా?**

**జవాబు:** చేస్తారు... అటువంటి సేవలకు సంబంధించిన బిల్లులు జీఎస్టీకి ముందు లేదా అమలులోకి వచ్చిన తేదీన అందాయన్నదానితో నిమిత్తం లేకుండా పంపిణీ చేస్తారు **(సెక్షన్ 140(7) సీజీఎస్టీ చట్టం).**

**Q 24. If services are received by ISD under the earlier law, can the ITC relating to it be distributed in GST regime?**

***Ans.*** *Yes, irrespective of whether the invoice(s) relating to such services is received on or after the appointed day – section 140(7) of the CGST Act.*

**ప్రశ్న 25: రాష్ట్ర వ్యాట్ చట్టం కింద మూలంలో పన్ను కోత విధించాల్సిన వస్తువులను విక్రయించి, బిల్లు కూడా జారీచేసి ఉంటే, జీఎస్టీ అమలులోకి వచ్చాక బిల్లుపై చెల్లింపు చేసినప్పుడు కొత్త చట్టం ప్రకారం మూలంలో కోత పెడతారా?**

**జవాబు:** లేదు... అటువంటి సందర్భంలో జీఎస్టీ చట్టం కింద మూలంలో పన్ను కోతను అమలు చేయరు.

**Q 25. Where any goods are sold on which tax was required to be deducted at source under State VAT law and an invoice was also issued before the appointed day, shall deduction of tax at source shall be made under this Act if the payment is made after the appointed day?**

*Ans. No, in such case no deduction of tax at source shall be made under GST.*

**ప్రశ్న 26: జీఎస్టీ రాకముందు అధికారిక ఆమోదంతో పంపిన వస్తువులు కొత్త చట్టం అమలులోకి వచ్చిన ఆరు నెలల తర్వాత అమ్మకందారుకు తిరిగి వస్తే వాటిపై జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందా?**

**జవాబు:** అవును. సదరు వస్తువులు జీఎస్టీ కింద పన్ను విధించదగినవైతే వాటిని తిరస్కరించిన వ్యక్తి జీఎస్టీ అమలులోకి వచ్చిన తేదీనుంచి ఆరు నెలల తర్వాత (లేదా

2 నెలల గరిష్ఠ పొడిగింపు తర్వాత) వాటిని తిప్పి పంపిన సందర్భంలో సదరు వస్తువులను ఆమోదంతో పంపిన వ్యక్తే పన్ను చెల్లించాల్సి ఉంటుంది **(సెక్షన్ 142(12)).**

**Q 26. Goods were sent on approval not earlier than six months before the appointed day but are returned to the seller after 6 months from the appointed day, will tax be payable under GST?**

***Ans.*** *Yes, if such goods are liable to tax under GST and the person who has rejected or has not approved the goods, returns it after 6 months (or within the extended period of maximum two months) from the appointed day. In that case tax shall also be payable by the person who has sent the goods on approval basis- section 142(12).*

******